

Mr. & Mrs.Sundara Rao Ts.

**ఈ** పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"భూదిగంత సాక్షులు' అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు.
శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పదకొండవ పుస్తకమిది.


పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను.
నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అతనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం.
ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు.

ఈ పుస్తకం అనేకులకు రక్షణార్ధముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను.
రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలంనుడి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

డా॥ దేవసహాయం దండల
ఎడిటర్, స్పందన
విజయవాడ

# భూదిగంత
# యేసు సాక్షులు

శ్రీమతి గ్రేస్ విజయ




*In Loving Memory of*
David Ravi Tsappidi.

# భూదిగంత సాక్షులు

(అనుభవ సాక్ష్య మాలిక)

సేకరణ

శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.

ప్రచురణ
ఫిలిప్ పబ్లికేషన్స్
27-2-7. లూర్దు నగర్,గుణదల
విజయవాడ - 520004,
ఫోన్ (0866) 2451783



WITNESSES IN WHOLE WORLD
(Bhudiganta Sakshulu- Telugu)
by
Mrs. Grace Vijaya Ts

Donation Rs.50/-

For Copies
Philips Publications,
D.No.47-2-7, Lourdu nagar,
Gunadala,
Vijayawada - 520 004.

Spandana Spiritual Monthly Magazine,
E.S.I.Hospital Road,
Gunadala,
Vijayawada - 520 004.

Printed at
Spandana Offset Printers,
Vijayawada 2, Ph 2430148

# MANNA GROUP OF MINISTRIES

- MANNA FULL GOSPEL MINISTRIES
- MIRIAM CHILDRENS HOME
- ARUNODAYA MINISTRIES
- PARAMJYOTI EDUCATIONAL FOUNDATION
- ROCK CHURCH MINISTRIES
- ROCK CHURCH EDUCATIONAL FOUNDATION
- REV. K.S. J. MEMORIAL HOSPITAL
- MANNA INTERNATIONAL

Bishop Ernest & Rachel Komanapalli
Founders / Chairman



To

Mrs. T. Grace Vijaya,

It is exciting to know that you are publishing another book of testimonies for the glory of God.

We are amazed at your zeal and commitment to write the stories of those who are transformed , healed and delivered by the power of ourLord Jesus Christ.

There is power in the testimony. A witnessing person is a living being who draws people to the power of the Gospel of Jesus Christ.

When Jesus healed ten lepers only one came back with thankful heart glorifying God and fell prostrate at the feet of Jesus. The Lord is doing great and mighty deeds to many but only few are coming out to be His witnesses. when so many are going to Christ less eternity, there is great need to tell the stories of the transforming power of Jesus Christ.

We are thankful to God for your dedication and determination to take time to make known the wonderful works of our Lord and Savior Jesus Christ.

May the Lord bless your efforts and bring many to the saving knowledge of our Lord and use these testimonies to glorify God.

May the Lord bless you and reward you as you continue to be the chosen vessel to make known His wondrous deeds!

Best Regards

Bishop Ernest & Rachel Komanapalli

10-5-7/6/1, 1st Lancer Road, Hyderabad-500 028. A.P. INDIA
Phone: +91-40-23394344, Fax : +91-40-23392217, E-mail : manna7hyd@gmail.com



# UNITED TELUGU CHRISTIAN FELLOWSHIP OF VIRGINIA

3236 Sydenham Street, Fairfax, Virginia - 22031
Phone: 703-343-5310 www.UTCFVA.org



Dear Aunty Grace,

We rejoice in the Lord as you bring one more book in your series of publications. We praise the Lord for your zeal, commitment and dedication! I take this opportunity to congratulate you on behalf of the United Telugu Christian Fellowship of Virginia (www.UTCFVA.org), on adding another jewel in your crown!

You have adopted the modern technology to the cause of Great Commission given by the Lord Jesus Christ - Go ye into all the world, and preach the gospel to every creature (Mark 16:15). You make use of Internet, Email and Telephone to the fullest extent in addition to the traditional way of publishing books.

Through your books, many are blessed to see the precious souls come to trust our Lord Jesus for their Salvation. Lord Jesus said there is joy in the presence of the angels of God over one sinner that repenteth (Luke 15:10). These powerful testimonies of people not only bring joy to the angels but also touch the hearts of many around the world. It's amazing to see how the lives are being transformed through Christ!

I marvel at your steadfast dedication and increased faith while sustaining the pain of losing the loved one in the family. We pray that God will strengthen you and bless you as you continue the ministry for His glory.

I am grateful to your encouragement to me and also to the fellow believers during the annual Christian Family Conferences in Virginia. Your email network has certainly helped in bringing people together.

I deem it a privilege to proof read your Holy Land Tour book and your other published books. I am blessed to be a small part of your wonderful work.

It's our prayer that God will richly bless you and use your ministry mightily for the expansion of His kingdom.

Syam Pilli

October 26, 2010



**Rev T.D.Prasann Kumar**
**Krupa Gadialu, T.V.Speaker.**

Dear sister in Christ,

Greetings in the most precious and highly exalted name of our Lord and Saviour Jesus Christ.

On coming to know that you are publishing one more book I felt so thankful to God for His high calling concerning you because the recent tragic developments in your family though shook you as a dear mother , failed to shake your faith and consistency in serving the Lord. The One who called you to serve Him has really proved that His calling is unchanging and never ceasing. That you are constantly marching towards the goal for which you are called is clearly proving that you are following Phil.3;12.

I am personally blessed by reading your books for they are not only informative but also strengthening the readers spiritually.

May God bless this new venture of yours and make it a blessing to many and add a feather in your cap. Whatever we do on this earth, may it be for His glory for He is the One to be glorified for ever and ever Amen.

Yours in His vineyard,
T.D.PRASANNA KUMAR,
KRUPA MINISTRIES,
KADAPA



'Go ye into all the world, and preach the gospel to every creature' - Mark 16: 15

**United Evangelical Christian Fellowship**



## ముందు మాట


**శ్రీమతి గ్రేస్ విజయ** గారి సాక్ష్యాల సంకలనంలో మరో కలికితు రాయి చేరడం మాకెంతో ముదావహం. అవిరళ కృషితో, వినూత్న బాణీలో ప్రభువు పరిచర్యలో ముందుకు సాగుతున్న శ్రీమతి గ్రేస్ విజయ గార్కి యీ పుస్తక ప్రచురణ తరుణాన మా హృదయ పూర్వక శుభాభినందనం!

వీరు తమ రచనల ద్వారా అనేకులను ఉత్తేజ పరుస్తూ వారి ఆత్మీయ ఎదుగుదలకు ఇతోధికంగా తోడ్పడుతున్న తీరు అత్యంత శ్లాఘనీయం. వీరి రచనా శైలి సామాన్య క్రైస్తవ మరియు క్రైస్తవేతరులకు అర్థమయ్యే సరళ మధుర భాషా మిళితం. ఆత్మల రక్షణకై క్రైస్తవేతరుల మధ్య కొనసాగిస్తున్న వీరి పరిచర్య ఫలప్రదం మరియు నిజమైన దైవాశీర్వాదం.

ఈ పుస్తకం లోని ప్రతి సాక్ష్యం ఒక్కొక్కరి జీవితాల్లో మన ప్రభువైన యేసు క్రీస్తు కనపరచిన మిక్కుటమైన కృపకు ప్రబల నిదర్శనం. ఇతర విశ్వాసులకిది స్ఫూర్తి దాయకం మరియు చదువరులకు ఆశీర్వాదకరం. పుస్తక ప్రచురణకే పరిమితమౌక ఈ-మెయిల్ పరిచర్యలో కొత్త పుంతలు తొక్కుతున్న వైనం మిక్కిలి అమోఘం.

న్యూ జెర్సీ లోని **యునైటెడ్ ఇవాంజిలికల్ క్రిస్టియన్ ఫెలోషిప్** సహవాసాన్ని ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా వెబ్ సైట్ (**WWW.UECF.NET**) అభివృద్ధికి తగు సూచనలిస్తున్న వీరి రచనలను వెబ్ సైట్ లో పొందు పరచడం మా మహద్భాగ్యం. తద్వారా వెబ్ సైట్ ట్రాఫిక్ బహుగా పెరగడమే దీనికి తగిన తార్కాణం. ఇందుకు పరిశుద్ధ దేవునికే స్తోత్రం, మహిమ ఘనత ప్రభావం.

**"మందలో చేరని గొర్రెలెన్నో కోట్లకోలదిగా కలవు యిల - ఆత్మల కొరకై వేదనతో వెదకెదము రమ్ము ఓ సంఘుమా "** అనే పాటను పాడుతూ ఉంటాం కానీ, శ్రీమతి గ్రేస్ విజయ గారి పరిచర్య లోని విజయ రహస్యం యీ పాటను ఆచరణలో చూపడమే అనేది నిస్సందేహం. ఇట్టి పరిచర్యను యింకా గట్టిగా నిర్వర్తించడానికి, యింకా బలపడడానికి ప్రభువు కృప వీరిపై సమృద్ధిగా ఉండాలని దేవాధిదేవుని ప్రార్థిస్తున్నాం.



జాషువా(ఫణి) పిల్లి
ప్రెసిడెంట్

United Evangelical Christian Fellowship(UECF), 150 Lake Avenue, Metuchen, NJ-08840, USA
Website: www.uecf.net, Phone: 732-476-8899

# "భూదిగంత సాక్షుల పరిచయం"

ప్రభువు దివ్యనామముతో గొప్ప దేవుని దీన సాక్షులుగా క్రీస్తు పరిశుద్ధాత్మచే స్పందించి వివిధ రీతులుగా రక్షణానుభవాన్ని పొంది బహిరంగంగా పుస్తకరూపంలో వేదికగా నిలిచి దేవుని మహిమార్గం తెలిపే యీ సాక్ష్యాలు అనేకుల హృదయాలను తాకి క్రీస్తు అనుచరులై పరిశుద్ధ దేవుని పరిచారకులతో నిత్యత్వంలో నిలిచి ప్రభువుని కొనియాడాలనే నా ఆకాంక్ష.

**1) శ్రీ రవీంద్ర - విజయవాడ :**

నా పుస్తకములలో సాక్ష్యాల పరిచయం వెబ్ సైట్ ద్వారా మారుమూలల్లో అందుకున్న వ్యక్తులలో శ్రీరవీంద్రగారు ఇంజనీరుగా విజయవాడలో ఇమెయిల్ ద్వారా నాకు పరిచయం కల్గగా, స్వయంగా దర్శించి కుటుంబమంతా క్రీస్తుకు బేతనీలో అలసట తీర్చుకుని ఆప్యాయత నందుకున్న రీతిగా వీరి ప్రేమ మాకు మరువలేనిది.

నా దీన పరిచర్యకు సుస్పష్టమైన గుర్తింపు ప్రోత్సాహాన్నిచ్చిన ప్రభువు వాడుకున్న యిద్దరు వ్యక్తులు www.uecf.net అధినేత జాషువా ఫణిగారి అభిమానులను పొందు ధన్యతలో ప్రథమ అభిమాని రవీంద్రగారి సాక్ష్యము ప్రప్రథమముగా వ్రాయుటకిష్టపడ్డాను. వారి సత్యాన్వేషణ, వారికి విలువైన బోధనలందించు కృపాధిసంఘంలో గాంధీనగర్, విజయవాడలో పాస్టర్ జాకబ్ జాన్ గారి ఆత్మీయ నడిపింపులో 6 నెలలలో బాప్తీస్మ అనుభవం పొందుట గొప్ప మలుపు. వీరి కుటుంబ అనేకులకు ఆదర్శం కావాలని నా ఆకాంక్ష.

**2) మిక్కిలినేని రమేష్ - అమెరికా :**

అమెరికాలో ప్రముఖులు దర్శించి దైవవాక్యం అందించు సందర్భాల్లో హిందూమతం నుండి క్రీస్తును వెంబడించి, బైబిలు విద్య నభ్యసించి, రెండు దేశాలలో ఇండియా, అమెరికాలలో గణనీయ సేవలు చేయు రమేష్ మిక్కిలినేని గారు డాక్టరు టి.డి. ప్రసన్న కుమార్ గారు uecf సంఘ కాపరి నాకు పరిచయమయ్యారు. క్రీస్తును ద్వేషించే వీరు, పిన్నిగారి భక్తి వారి నమ్రత, వినయం, పత్రికగా చదివి ప్రభావితమైన రీతి ప్రశంసనీయాలు.

**3) జయశీల - అమెరికా :**

శ్రీ రాజశేఖరరెడ్డి గారి అల్లుడు అనిల్ కుమార్ గారి పాటలు, వాక్యం వినాలని 4 గంటలు వర్జీనియా నుండి పసిపాపతో ప్రయాణించి uecf ను దర్శించి, జయశీల నన్ను కలిసారు. వెబ్‌సైట్ ద్వారా నన్ను గుర్తించి నన్ను ఆలింగనం చేసుకొని, నా పెద్దబాబు డేవిడ్ రవిని కోల్పోయిన దుఃఖంలో కన్నీరు కార్చి, ఓదార్చి, నాతో పరిచయం ఇ-మెయిల్ ద్వారా పెంచుకొని, గంజి త్రాగే పేదరికం నుండి పాకలో జీవిస్తూన్న భక్తిని ప్రభువు గుర్తించి, అమెరికా చేర్చినతీరు ఎస్తేరు జీవితాన్ని జ్ఞప్తికి తెస్తుంది. వీరి అత్తగారి ఆదర్శం క్రియాత్మకంగా క్రీస్తును వెంబడించు రీతి, అంతస్తు అందము, కట్నం ఆశించే అత్తగార్లకు మేల్కొలుపు కావాలి. జయశీల అత్తగారి మాట మేము పాకలో నివసించే పేదలమమ్మా, అనగా, క్రీస్తు జన్మించిందెక్కడ? ప్రభువును ప్రేమించే హృదయమే మాకు చాలు అన్నారు. ఎంత ఆదర్శం!!

**4. సుని - కంబోడియా :**

ప్రతి సంవత్సరము డేవిడ్ చిగురుపాటి అన్నయ్యగారు నిర్వహించే ఫ్యామిలీ కాన్ఫరెన్సులో ప్రార్థించిన వాల్టర్ గారి భార్య కంబోడియా నివాసులు. సుని చిరునవ్వు నన్ను ఆకర్షించింది. అమెరికా అబ్బాయిని ఏలూరు అమ్మాయి పెండ్లి చేసుకొని కంబోడియాలో గొప్ప సేవ చేయుట నన్ను ఆశ్చర్యపరిచింది. ఇ-మెయిల్ ద్వారా వెంటనే గొప్ప సాక్ష్యాన్ని పంపారు. నేటి సామాన్య పరిచర్యలో తృప్తిపడి ఇదే భక్తి అని భ్రమపడే క్రైస్తవ పరిచర్యలో సైతాను ఉనికి, బెదిరింపు, సమర్పణ గొప్పగా అనుభవంతో తెల్పారు. నాకు ఆత్మీయ చైతన్యాన్ని కల్గించిన గొప్ప సాక్ష్యము అన్ని భ్రమలు తొలగి సైతాను శక్తుల నెదురించు మెళకువల నిస్తుంది. దేవునికే మహిమ. హల్లెలూయ.

**5. వెంకట్ - అమెరికా సాక్ష్యం :**

నాకు దీనస్థితిలో ప్రభువు కునుకక కాపాడి ఆదరించే గొప్ప దేవుడని తెల్పారు. దూరప్రాంతంలో చికాగోలో పరిచర్యలో నున్న శశికళగారు అజరయ్య గారి ప్రేమ రాష్ట్రాలను తాకి వెంకట్‌ను ఆదరించిన తీరు ప్రశంసనీయం. క్రీస్తు ప్రేమ తొందర చేస్తే అది మారుమూల వ్యక్తులను ప్రభావితం చేయగలదన్న తీరు గొప్పది.

**6. విశాఖ : భోగి శాంతారామ్‌గారు**

అమెరికా దర్శించి తెలుగు వారికి ఎంతో ఆశ్చర్యం కల్గించు సాక్ష్యం ద్వారా హృదయాలను దోచుకున్నారు. వీరు రచించిన పుస్తకములు, సిడిలన్నీ నేను చూచాను. దుఃఖ సమయంలో నా యిల్లు దర్శించి ఓదార్చి సేవలో సాగిపోవాలని ప్రోత్సహించారు.

బిల్డింగు నిర్మాణంలో భయంకర ప్రమాదంలో క్రీస్తు మెల్లని స్వరం విన్నారు. దర్శనాన్ని చూచారు. అద్భుతంగా జైలు నుండి విడుదల పొంది భూదిగంతాలలో సాక్షిగా నిలుచుట ప్రభువు కృపయే.

**7. మైఖేల్ విజయకుమార్ – భూదిగంతాల సాక్షి :**

బాంబులు పట్టిన చేయి బైబిలు పట్టుకొను భాగ్యం కలిగింది. భార్య మంచితనం ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకోగలవేమో అన్న మాట నిరూపించబడి ప్రభువుకు మహిమ కల్గింది.

**8 విజయ్‌బెనెడిక్స్ – భూదిగంతాల సాక్షి :**

బాలీవుడ్‌లో 35 సినిమాలలో పాటలు ద్వారాపేరు పొందారు. గొప్ప తలాంతులను వినియోగించుటకై ప్రభువు తమ్ముడి అకాలమరణం, ఆలోచింపచేయగా క్రీస్తుని నమ్మారు. నేడు గొప్ప సాక్షిగా తలాంతులన్నీ వాడి ఘనపర్చుట ఆశ్చర్యము.

**9. నగ్మాసాక్ష్యము – ముంబాయి :**

నగ్మా తెలుగు, హిందీ చిత్రాలలోనే కాక అనేక భాషలలో నటన ద్వారా అలరించింది. బంధువైన ఆంటీ ప్రేరణ హెచ్చరికలలో నేడు బహిరంగంగా సాక్ష్యం చెప్పటం ఆశ్చర్యము.

**10. పండిట్ ధరమ్ ప్రకాష్ శర్మ – ఉత్తర భారతదేశం :**

సూటిగా నమ్మగల సత్యం కనుగొని వెంబడించిన గొప్ప భక్తుడు నేనే మార్గం, సత్యం, జీవం అని ప్రబోధమును వెంబడించారు.

**11. రవి మహావీర్ – ఉత్తర భారతదేశం :**

ఆచార పూజలు వ్యర్ధమని నిజదేవుని నమ్మి, శ్రద్ధగా క్రీస్తును వెంబడించి, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న గొప్ప సాక్షి.

**12. కె.వి.యస్. స్వామి – ఆంధ్రప్రదేశ్ :**

గొప్పవ్యాధి ద్వారా శ్రమలో క్రీస్తును కనుగొనిన గొప్ప విశ్వాసి. బాల్యంలో కాక యవ్వనంలో విద్యావంతుడై క్రీస్తును వెంబడించి భాగ్యాన్ని పొందాడు.

**13. యస్.కుమారిగారు :**

అజరయ్య గారు, శశికళా గారు సెల్‌ఫోన్ ప్రార్ధనలు, శుభవార్త పరిచర్యలో పరిచయమైన యస్. కుమారి గారు అపురూప సాక్షి. భూదిగంతాలలో సాక్షిగా నుండుటకు వంటగదితో పరిమితమయిన సాధారణ స్త్రీగా ప్రభువు స్వరం ద్వారా అనేక దేశాలు, రాష్ట్రాలు, పల్లెటూర్ల పేర్లు తెల్పి, విజ్ఞాపన ప్రార్ధన చేయు ఘనురాలు. బండ సందుల్లో నిలిచి, ప్రార్ధించేవారు దేవునికి కావాలి. యిర్మియా యెహుషువా వలె "ప్రభూ, ఒంటరిగా నేను నీకొరకే మారుమూల సేవ చేయగలనని నిరూపించిన ఆత్మీయ వీరవనిత. వారు నాకెందరో సాక్ష్యాలనందించారు. ప్రభాగారు, దుర్గగారు, మేరీగారు, వెంట్, రెబక్కా, పూర్ణిమా, జయశీల, వీరంతా సెల్‌ఫోన్‌ల ద్వారా నాకు స్నేహితులు.



**14. మూర్తిగారు విశాఖ :**

నాకు అపరిచితులే గానీ నా సోదరుడు జీవజలాల అధినేత పరిచయం చేయగా విలువైన సాక్ష్యాన్ని పొందుపర్చాము.

**15. నిస్సార్ గారు – విశాఖ :**

ముస్లిం మతం నుండి క్రీస్తును వెంబడించే నిస్సార్ గారు 19.11.2010 యీ పుస్తకము ముద్రించు సమయములో నా సోదరుడు బాబూ గంటా దుబాయి నుండి ఫోను ద్వారా తెల్పిన ఆకస్మిక మరణవార్త నన్ను చాలా ఖిన్నురాల్ని చేసింది. బాబు గంటా నిర్వహించిన పాస్టర్ల సదస్సులో నేను చూచాను. అతి ఉత్సాహంతో సేవ చేస్తూ పుస్తకాలు సరిచేసి దిద్దుటలో దిట్ట. నా మొదటి పుస్తకానికి మెరుగులు దిద్దారు. ఒక మంచి క్రైస్తవ యువతి సాహచర్యంలో నిస్సార్ క్రీస్తు కొరకు నిలబడే గొప్ప సాక్షిగా నిలిచి మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచి పోతారని నా దృఢనమ్మకం. వారి సతీమణి ఆదర్శాన్ని అభినందిస్తూ, వారికి ప్రభువే అండగా ఉండాలని నా ప్రార్ధన.

**16. కుర్మాన్ – ఇరాన్ :**

కుర్మాన్ సాక్ష్యము ద్వారా జాతిమత కుల విబేధాలు లేని క్రీస్తు ప్రేమ వర్ణించతరమా? నేటి యువతీ యువకులు తమ జీవత భాగస్వామిని ఎన్నుకొనుటలో క్రీస్తు స్వరాన్ని వినగలరని దృఢంగా చెప్పిన వీరి సాక్ష్యం నన్ను విభ్రాంతికి గురిచేసింది.

**17. కుర్మాన్ సతీమణి సుజ – అమెరికా :**

అమెరికా వనితగా దురభ్యాసాలతో నలిగిపోయిననూ క్రీస్తు నన్ను నాశనకరమైన గుంటలో నుండి పైకి లేవనెత్తి క్రీస్తనే బండపై అడుగులు స్థిరపరచి "ఇతనే నీకాబోయే

భర్త.” అని క్రీస్తు పరిచయం చేయుట వింతైన సాక్ష్యముగా ప్రతి యువతి నేర్చుకోగల అనుభవాలున్నాయి.

**18. షేక్ భాషా గారు – వరంగల్ :**

రక్షణ తర్వాత పేరు మార్చుకొని క్రీస్తు కొరకై నిందలు భరిస్తాను. హింసల్లో పౌలు నాకాదర్శమని ఎంత వివరంగా తెల్పారు. నాకు చిన్న బాధ కల్గినా ఎంతో ఆవేదన దుఃఖం కల్గుతుంది. నావారే నను ద్వేషించినా, వెలివేసి నా మరణంకు అప్పగించినా క్షమిస్తానన్నారు. యిదే క్రీస్తు కోరే సాక్ష్యం.

**19. మస్తాన్ బీ, విజయవాడ :** మస్తాన్‌బీ నా శిష్యురాలు. నేను నా ఉద్యోగంలో వున్నప్పుడు ముస్లింగానే ఉంది. కొన్ని కష్టాలలో ప్రభువు ప్రేమతో పిలిచారు. భర్త ఆరడులు ధైర్యంగా భరించి, క్రీస్తుకై సాక్షిగా నిలిచి దర్శనాలు పొందుట, స్వరం వినుట, వాక్య పరిచర్య, పరిశుద్ధాత్మతో భాషలు మాట్లాడి గొప్ప కౌన్సిలర్‌గా యింటింటికీ సువార్త తెల్పుచూ, సువార త ప్రకటించు పాదాలు సుందరములనే వాక్యం నిజము చేస్తున్న సాక్షి.

**20. ప్రభాగారు – అమెరికా :**

హైదరాబాదు, అమెరికా సెల్‌ఫోన్ ప్రార్థనల ద్వారా యస్. కుమారి గారి స్నేహితురాలు ప్రభాగార్ని పరిచయం చేసారు. ఆమె స్నేహం నాకు ఎడారిలో ఒయాసిస్సులా ఉండేది. తీయని కోకిల కంఠంతో ఆత్మ నేర్పించిన సృజనాత్మక భావాల పాటలు నన్ను మైమరిపించాయి. ఆమె నా ప్రియమైన గొప్ప విశ్వాసి.

**21. కేటీ – అమెరికా :**

భర్త లేని జీవితంలో భర్త ఆదర్శాలు స్ఫూర్తినిచ్చాయిన దుఃఖితులకు చిరునవ్వుగా, ఓదార్పుగా నిల్చిన గొప్ప మనస్సున్న మహిళ సాక్ష్యం నాకెంతో యిష్టం.

**22. సువార్త గాయిని, సేవకురాలు అంశుమతి మేరి :**

ఆంధ్రలోకంలో మంచి పాటలు పాడే మహిళ, శుభవార్తలో సువార్త ప్రకటించే సుందరపాదాలు గల కన్యామణి అంశుమతి మేరీ. గతం, బాల్యం, ఆ స్ఫూర్తి తెలియనివారికి ఆసక్తి కల్గించే యీ సాక్ష్యం ప్రభువు మెచ్చేది అని గ్రహించాను.

**23. యాస్మిన్ సూరి :** ప్రముఖ సంగీత గాయకురాలిగా అమెరికాలో పేరుపొందినను నా ప్రభుని కీర్తించుట గొప్ప భాగ్యమని నమ్మి, కీర్తించు వనిత.



**24. జాన్ మోజెస్ దూసి :** ఎక్కడో మారుమూల ప్రాంతం నుండి అమెరికా దర్శించే భాగ్యం కల్గిన యువకుడే జాన్‌మోజెస్. టెక్సాస్, న్యూజెర్సీలో తెలుగు వారి ప్రేమ పాత్రుడయ్యాడు. పాటలు, సాక్ష్యం బాగున్నాయి.

**25. దుర్గ :** హవీలా డాక్టరు ప్రభాకర్ ఫిలడెల్ఫియా వాస్తవ్యులు పరిచయం చేసిన స్త్రీగా నాకు ఆనందాన్నందించారు. ఆమె చదువు చాలా తక్కువ. వెఱ్ఱివారిని జ్ఞానవంతుల్ని చేసే ప్రభుని సాక్షిగా నేడు ఆంధ్రప్రదేశ్‌లో, తనవారిమధ్య సంఘంలో మంచి సాక్షిగా ఉన్నారు.

**26. పద్మ :** శ్రీమతి దుర్గ అనే అమెరికా విచ్చేసిన స్త్రీగా ఒక ప్రార్థనా సహవాసంలో పరిచయము కాగా, హవీలా ప్రభాకర్ గార్కి సుపరిచితురాలైన దుర్గ వూరిలో మంచి సాక్ష్యాన్ని అందించగా, సహనం అంటే పద్మగారని నమ్మాను.

**27. జయ :** మరనాతా విశ్వాస పరిచరయ్యలో గాన పరిచర్య చేసే జయగారి సుదీర్ఘ సాక్ష్యంలో ఏ మాటను దూరం చేయలేము. ప్రతి అనుభవం ప్రతి విశ్వాసికి అవసరం అనిపిస్తుంది. నాపుస్తకంలో యిట్టి సాక్ష్యం యిముద్చుట నా భాగ్యం. దేవునికే స్తుతి.

**28. పూర్ణిమ :** అత్తగారి వినయము సాక్ష్యం ద్వారా ప్రభావితమైన కోడలి జీవితం. రూతు, నయోమి జీవితాలను గుర్తు తెస్తుంది. ఉన్నతవిద్య, ఉన్నతకులం, ఉన్నతాశయాల కన్నా క్రీస్తు,ప్రేమ మిన్న అని సూటిగా అతి సున్నితంగా మంచి భావాలతో బోధిస్తారు.

**29. రమ శ్రీనివాస్ :** చికాగో శశికళ అజరయ్య గారి పరిచర్యలో అతి సన్నిహితంగా నుండే రమ్య శ్రీనివాస్ ప్రేమ అపురూపం. ప్రేమకు నిర్వచనమే వీరి కుటుంబం. వీరి అన్యోన్యత, ఆదర్శ దాంపత్యం చూస్తే అనుమానించే భార్యాభర్తలకుసిగ్గు కల్గించగలదు. ఎందరో విశ్వాసులకు ఆలంబనగానున్న వీరు నాకు అతి సన్నిహితులు. దేవుడందించిన ఆప్యాయత గల దంపతులు.

**30. ఇర్ని్ట్రాకాస్ :** గ్రీకు దేశం భూదిగంతాలలో సాక్షిగా నుండుట సేవా దృక్పథం వీరి సాక్ష్యాన్ని బట్టి నేర్చుకోగలము.

**31. హరిత ముంగర** – అమెరికా : క్రీస్తును ఎలా ప్రేమించాలి? ఎలా వెంబడించాలి తెలిసికొనే గొప్ప సాక్ష్యము డాక్టర్ అనంత కుమార్ గారు. నాకు యిమెయిల్ ద్వారా అందించిన విలువైన సాక్ష్యము.

**32. అరుణ కాకరాల – అమెరికా:** సెల్‌ఫోన్ ప్రార్థనలంటే నాకు పిచ్చిప్రేమ. చాలామంది

వ్యక్తులు వ్యక్తిగతంగా చూచుకోలేదు. స్వరమే ఆధారం. అరుణ గొప్పసాక్ష్యము. యువతీయువకులకు విద్యలో ఉద్యోగంలో గొప్ప స్ఫూర్తినిస్తుంది.

**33. బేతనీ – అమెరికా :** సర్ఫ్ అనే ఆవిలో చేప చేయి కొరికినా కిక్కురుమనక ఓర్చుకొని, ప్రభుని ప్రేమించే బాలిక గాథ.

**34. జయలక్ష్మి , అమెరికా / హైదరాబాద్ :** ఎందరో విశ్వాసులు పరిచయము. ప్రభువు నా పట్ల చూపు అపారప్రేమ ప్రతి సాక్షి పరిచయం నాలో నూతనశక్తి, ఉత్సాహాన్ని కల్గిస్తూ వారికి దేవుడిని పరిచయం చేసిన వారిని గుర్తించి ప్రశంసించుటలో ప్రత్యేక ఆనందం ఉంది. uecf సంఘంలో నెట్ ద్వారావాని కనుగొని నన్ను పరిచయం చేసుకుని సాక్ష్యమందించారు.

**35. టైటన్ – నేపాల్ :** మంచి బాల్యం, తల్లిదండ్రుల గారాబంతో జీవిస్తూ అంధుడై,అనాధయై, ప్రభుసేవలో ధైర్యంగా ఠీవిగా సాగే విశ్వాసి. కళ్ళున్న మాకు మార్గదర్శి కాగలడు.

**36. అనిల్‌కాంత్ ఉత్తర అమెరికా :** ప్రముఖ సినిమా పాటలతో మ్యూజిక్ ద్వారా చిరపరిచితుడు, సత్యాన్వేషణలో విజేతగా భార్యాబిడ్డలతో ప్రభుని సేవిస్తూ పరమానంద భరితుడైన గొప్పసాక్షి. ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచారు.

**37. హోసన్న – ఆంధ్రప్రదేశ్ :** ఇమెయిల్ పరిచర్యలో ఎవరో విశ్వాసి అందించిన సాక్ష్యం నాకు నచ్చింది. హిందూ మతంలో నుండి క్రీస్తును నమ్ముటే కాదు. సర్వం సమర్పించి, తన జీవితాన్ని క్రీస్తుకే అంకితం చేసిన సాక్షి గాథ నాకు ఆదర్శం.

**38. శాయకుమారి :** మహాసాధ్విగా భర్తను కోల్పోయి, నలుగురు అమ్మాయిలతో కఠిన పేదరికంలో జీవిస్తూ అనారోగ్యం వల్ల సీతారత్నమ్మ గారి ప్రేమ సాక్ష్యం ద్వారా దర్శనాలు పొంది బిడ్డలను రక్షణ లోకి నడిపించి జయశీల వంటి భర్తను యుతిని సాక్ష్యంగా అందించిన గొప్ప విశ్వాసి కొనియాడబడే స్త్రీగా అభినందిస్తాను.

**39. శ్రీకుమారి – అమెరికా / హైదరాబాద్ :** నా పుస్తక పరిచర్యను అభినందిచే మా చెల్లి కృప తన పొరుగువారింట్లో ప్రార్ధనా సహవాసంలో సాక్ష్యం చెప్పిన శ్రీకుమారిని పరిచయం చేసుకొని ఇ-మెయిల్, ఫోను ద్వారా నాకు సన్నిహితమయ్యారు. ప్రతిరోజూ వారంతా 7 రోజులూ ఉద్యోగం తర్వాత సేవ చేయు తీరును బట్టి నాకు సమయం లేదనే క్రైస్తవులకు చురకగా ఉంటుంది.

**40. మేరీ – అమెరికా / హైదరాబాద్ :** అమెరికాలో పరిచయమైన యస్.కుమారి గారు న్యూయార్క్‌లో గృహ కూడికల్లో పరిచయమైన కొందరు విశ్వాసలు భాను, శాంతి, ప్రసాద్, అరుణ మరియు రాధిక వీరంతా ప్రతివారం కలిసి ఉజ్జీవంతో ప్రభుప్రేమను పంచుకొను తీరు ఎందరో క్రైస్తవులను ఉజ్జీవపరచగలదు. ఒకరోజు స్పీకరుగా మేరీ, భర్త ప్రకాష్‌గారు క్యాన్సర్‌నుండి స్వస్థత సాక్ష్యమే యీ మంచి భక్తి గల ఆదర్శమూర్తుల గాథ.



**41. రాల్ఫ్, అంకుర్ శ్యామ్ :** రావే సంఘం నిర్వహించే సెల్‌ఫోను ప్రార్ధనలో పరిచయమైన శ్యామ్ చురుకైన విశ్వాసి. మంచి ప్రార్ధనాత్మ గలవాడై తను ముందు మాటా రాల్ఫ్ అంకుర్ గారి పుస్తకము, విజ్ఞాపన గూర్చిన వివరాల్లో సేకరించాను.

**42. విజయసుధ – విశాఖ :** నా ప్రియ స్నేహితురాలు రేచెల్ కోమానపల్లి వారి ఆడపడుచు కుమార్తె విజయసుధ ప్రముఖ డాక్టరు. రోగానికి డిగ్రీలు తెలియవు. కేన్సరు వ్యాధిలో నేడు బాధపడ్తూ, గొప్ప సాక్ష్యాన్నందిస్తున్నారు.

**43. లలాని – శ్రీలంక :** అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ పత్రికలో చదివిన శ్రీలంక వనితసాక్ష్యం నన్ను అమితంగా ఆకర్షించిన లలాని విధవగా పసిపాలలలో కష్టాలు అనుభవిస్తూ సేవ చేస్తున్నారు.

**44. రెబక్కా – జాన్సన్ :** వివాహ జీవితం నూరేళ్ళ పంట. దైవచిత్తంతో వివాహాలు ఎంత అద్భుతంగా వుంటాయో స్వీయ చరిత్రలు అత్యంత ఆశ్చర్యకరంగా ఆసక్తిగా వుంట ాయి. నేడు ఈ దంపతులు టెలీకాన్ఫరెన్స్‌లో తమ కాలాన్ని వినియోగించుట గొప్ప భాగ్యంగాభావిస్తారు.

**45. రవిప్రకాష్, మెర్సి ప్రకాష్ :** విజయవాడలో చిన్న పరిచర్యను దీవించి అమెరికా విచ్చేసి మంచి స్వరంతో వాక్యంలో ప్రభువును మహిమపర్చే గొప్ప విశ్వాసులు.

**46. యేసుమణి – నాగాయలంక :** దైవ సేవకుడు, జాన్ వెస్లీగారి పరిచయంలో రక్షణ నందుకున్నసాక్షి. సాక్షి జీవితం చదువరులకు మేల్కొలుపు కాగలదు.

**47. జాన్‌వెస్లీ – నల్గొండ :** గత సంవత్సరం పుస్తక ముద్రణ స్థానంలో పరిచయమయ్యారు. ఉన్నతకులంలో నుండి క్రీస్తును నమ్మి అటవీకుల మధ్య సేవలో తరిస్తున్నారు.

**48. లూధియా – అమెరికా / విశాఖ :** ఉన్నతకులంలో అన్యప్రాంతాల్లో జీవిస్తూ, తోటివారి ప్రేరణతో ప్రభువే మార్గము తెలుసుకొని ఉద్యోగం సమర్పించి సేవలో నున్నారు.

**49. గ్రేస్ విజయ :** శ్రీమతి శశికళగారు రక్షణస్వరం మాసపత్రికలో వ్రాసిన వాక్యం

# ముందుగా వ్రాసే ముందు మాటలు

ప్రభుని పవిత్ర నామములో మీకు నా శుభములు. ఎల్లవేళలా నా ప్రభువు స్తుతి నొందాలని మహిమార్చబడాలనే నా ఆకాంక్ష.

2009 లో క్రొత్త సాక్షుల పరిచయాలు గొప్ప భక్తులతో అనుబంధం మరపురాని రోజులు. ఇప్పుడు నేను నా గర్భంలో కత్తి దూసుకొని పోయిన చేదు అనుభవములో ఉన్నాను. నా గురిని గమ్యాని పూర్తిగా ప్రభువు మార్చివేసాడు.

సెప్టెంబరు 4వ తేదీ నా ప్రథమ పుత్రుడను దేవిడ్ రవికుమార్ అకాల మరణం, మమ్ములను దిగ్భ్రాంతులను చేసి చెట్టంత ఎదిగిన కొడుకును పోగొట్టుకున్న దుఃఖంలో కూడా విలువైన సాక్షాలను సేకరించి ప్రభుసేవలో తరించే ధన్యత లభించింది.

దేవునికి జేష్ఠ పుత్రుని సేవకై అంకితం చేసిన ప్రమాణమెక్కడ ప్రభూ! అన్నీ నా ఉచ్చరింప శక్యము కాని మూల్గుల ధ్వనిలో జనముల నిందను జ్ఞాపకం చేసికో అనే ప్రార్థన బైబిలులో ముద్రించబడి నిన్ను స్తుతిస్తానన్న మాటలతో నా జీవితం తెప్పరిల్లింది.

ఒక భక్తుడు ప్రభుని మాటగా యిర్మియా 36:10లో ఏడ్పు మానుము అనే హెచ్చరిక ఆదరించింది. కొన్ని వందల వేల ఫోన్లు, ఇమెయిల్స్‌తో పాటు ప్రత్యక్షంగా నా కన్నీరు తుడిచి మా కుటుంబీకులను ఆదరించిన ప్రతి వ్యక్తికి ప్రభువు నిండైన దీవెనలు మెండుగా దండిగా అందించాలని నా హృదయాంతరంగాల్లో నిండిన కన్నీటితో చేస్తున్న దీన ప్రార్థన.

నా కన్నీటి లోయలో కష్టాల నిశలో కీర్తించిపాడే ధన్యత నిచ్చి, యాత్రికులం, పరదేశులం, పరలోకం నా దేశం, నా బాబున్న దేశమని నిరీక్షణతో ఉన్నాను. శ్రీ జెర్రి పోతుల మీనాక్షమ్మ గారు నాకు కలలో కన్పించి మీ రవిబాబు మంచి ఉద్యోగంలో ఉన్నాడు. వారే దుస్తులు యిచ్చారని ఆయనతో నున్నాడన్నారు. యిదే మాట 13వ తేదీ నవంబరు 30లో మొదటి వార్షిక జ్ఞాపకార్థకూటలో ఆంటీగారి ఉన్నత ప్రేమను గూర్చి సాక్షమిచ్చే ధన్యతలో నా బిడ్డను గూర్చి ఓదార్పు పొందాను. దేవుని పరిచర్యలో ముమ్మరంగా మూడు సెల్‌ఫోన్ ప్రార్థనా గుంపులతో అన్యోన్య సహవాసంతో క్రొత్త విశ్వాసుల సాక్షాలు పొంది ఆత్మీయుగా చూడపడ్డాను.

రావే సంఘం నిర్వహించే సులోచన గారు ఆధ్వర్వములో ప్రముఖుల బోధనలు నన్ను ఆధ్యాత్మిక శిఖరాలు చేర్చాయి. ప్రార్థన, వాక్యం, సహవాసం, కన్నీరు ఆత్మీయ లంగరులై పోషించాయి. రిబ్కాగారు, శుభవార్త స్వీకర్లగా అజరయ్య, శశికళల ఆధ్యాత్మిక వర్తమానాలు తపనల విశ్వాసులను బల పర్చుటను బట్టి దేవుని ఘనపరుస్తున్నాను. నన్ను గత సంవత్సర తీపి చేదు అనుబంధాల మిళితమయ్యాయి.

1) గతంలో నన్ను స్పందన పత్రికద్వారా ఆంధ్రలోకానికి పరిచయము చేస్తూ నీ రచనలకు సాక్షాలను స్పందన పత్రికలో ముద్రించి నన్ను వెలుగులోనికి తెచ్చిన ఆచార్య R.R.K. గారు డాక్టరు దేవసహాయం దండల గారు వందనములందుకోగల అర్హులు.

నా కుమారుడైన ఈ దేవిడ్ రవికి అంకితమిచ్చే పుస్తకానికి వీరి ఆశీస్సులు కోరి ముద్రించుటకు ఎన్నుకోగా, అపూర్వ సహోదరులు డా॥ దేవా గారు, ఎఫ్రాయిమ్ గారు దేవిడ్‌గారు, విజయ్ నన్ను ప్రేమలో ఆదరించి తగిన రీతిగా సహాయమందించారు. డి.టి. పి.కి సహకరించిన నాగరాజుగారికి నా కృతజ్ఞతలు. ఆర్థికంగా సహాయపడిన డాక్టరు ప్రభాకర్ వాచీల గారు, శ్రీ విశాల్ మణిగారు, నా అల్లుడు కుమార్తె డాక్టర్లు హేమంత బ్యూలా గార్కి నా నిండు కృతజ్ఞతలు.

2) నా ప్రియమిత్రులు, అభిమానులు నా కొరకు మంచి మాట వ్రాసి నన్ను ఆనందింప జేసారు. దేశ విదేశాలలో ఎంతో విలువైన సేవలందించే బిషప్‌గారు ఎర్నెస్టు కోమానపల్లి గారు, సతీమణి నా ప్రియ స్నేహితురాలైన రేచల్ జ్యోతికి నా నిండు కృతజ్ఞతలు.

3) కృపాఘడియల పరిచర్యలో పరిశుద్ధాత్మ నిండిన సందేశాలందించే డా॥ టి.డి. ప్రసన్న కుమార్ గారి ప్రేమాభిమానాలకై మాటలలో చెప్పుతూ కృతజ్ఞతలు.

4) నా కన్నీరు తుడిచి పిల్లి సోదరులమైన శ్యామ్, జాషువా, ఫణి నీకు కుమారులమే ఆంటీ అంకుల్ అని మమ్ములను అక్కున చేర్చుకొని ఆదరించి కన్నీరు తుడిచిన ప్రియ బిడ్డలు అడిగిన వెంటనే అందించిన గొప్ప మాటలకు నా ప్రేమను కృతజ్ఞతను వ్యక్తం చేస్తున్నాను.

యిట్టి గొప్ప అనుభవాల్లో మరణమైన హింసయైన కరవైన మరేదయిన క్రీస్తు ప్రేమ నుండి ఎడబాప నేరదని నమ్ముచూ మరొక పుస్తకము సాక్షాలతో నింపుటకు ప్రభువు కృప నిచ్చారు. నాయీ పుస్తక రచనను గుర్తించి ప్రోత్సాహాన్ని ప్రేరణ నిచ్చిన నా ప్రియ ప్రభువునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. యీ పుస్తకము కన్నీటి లోయలో నుండి వ్రాసినది కావున సంతోషంలో పంట కోయగలననే నిరీక్షణతో ఈ పుస్తకం ప్రభువు చేతుల్లో పెడుతున్నాను.

క్రీస్తుపరిచర్యలో



# 1. సత్యాన్వేషణలో క్రీస్తు విజయమిచ్చారు.

- శ్రీ రవీంద్ర, విజయవాడ.

యెషయ : 46 : 13 : "నా రక్షణ ఆలస్యము చేయలేదు."

పరిచయము : నా పేరు రవీంద్ర. రైల్వేలో డివిజనల్ అ.ఇంజనీరుగా నున్నాను. నా భార్య విజయ, యిద్దరు అమ్మాయిలతో నేడు క్రీస్తు ప్రేమలోను, భక్తిగల క్రీస్తు సహవాసంలో సాగిపోతున్నాను.

నేను బాల్యము నుండి నిజదేవుని కనుగొనవలెననే తీవ్ర తపనలో నుంటూ, యిహలోక మతపరమైన సనాచారాల పట్ల విముఖునిగా ఉండేవాడిని. ఎన్నో మతాలుద్భవించగా దేవుడు ఏదో ఒక మతానికి చెందియున్నచో ఎందుకీ అసమానతలు? సంతోష విహీనమైన జీవన మెందుకు? నాస్తికులు సహితం ఆనందంగానే జీవిస్తున్నారు కదా! దేవుడంటే, ఈ విశ్వానికి సృష్టికర్త మాత్రమే కాదు. సర్వజీవులకు దేవుడు. అదేవుడ్ని కేవలము ఒక చిన్న పట్టణానికి, రాష్ట్రానికి, దేశానికి మతానికి మాత్రమే పరిమితం చేస్తూ సంరక్షకునిగా భావించుట భావ్యం కాదని భావించేవాడిని. నా మనస్సులో ఎప్పుడూ విశ్వాన్ని శాసించే అద్వితీయ (Super Power) శక్తి ఉన్నదని నా దృఢ నమ్మకము.

సర్వసృష్టిని సదుద్దేశంలో ప్రత్యేక ప్రణాళికలో, క్రమబద్ధంగా సజీవులను నిర్జీవులను నిర్దేశించేది దేవుని శక్తియేనని గట్టి నమ్మకం. ఒకరీతిగా నిర్జీవశక్తులు జీవులకు సహకారాన్నిస్తూ, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ భూమిపై జీవాన్నిస్తున్నాయి. యీ రీతిగా ఎన్నో ప్రశ్నలు నా మనస్సులో దోబూచులాడేవి. దేవుడెక్కడ నివసిస్తారు? భూమిపై వాస్తవక్రియలను పలికిస్తారా? ఎందుకు కొందరు గ్రుడ్డివాళ్ళగా, చెవిటి, మూగవారుగా ఉంటున్నారు? యీ మంచి చెడు సంఘటనలకు బాధ్యులెవరు? ఎందరినో ప్రశ్నించినను విధి రాత అనేవారు. సరియైన సూటైన సమాధానం పొందలేదు. ప్రతి అనుభవం ముందే ప్రణాళికతో నుంటే మన చేతిలో మిగిలినది మంచి చెడులు నిర్ణయించే ఎన్నుకునే అవకాశముందా? మన కర్మను బట్టి మన క్రియలకు మనము బాధ్యులము కామని నా భావం. యీ భావన నన్ను ఒప్పించలేదు. ఎపుడూ ఒకే భయం నన్ను వెన్నంటి వుండేది. మరణము తర్వాత జరిగేదేమి? నీతిమంతులకు పరలోకముం టుంది. అవినీతి గలవారికి నరకముంటుందని ప్రజాభిప్రాయము. పాపమంటే హత్య, వ్యభి చారము, దొంగతనము, దూషణ, అపవిత్రత మొదలైనవి. అట్లయిన నేనేమియూ



చేయుట లేదు కదా! నరకం గూర్చి బాధపడు ప్రసక్తే లేదని భావించాను. యీ ఆలోచనలతో నేను సివిల్ ఇంజనీరింగు విద్యను పూర్తిచేసి ఉద్యోగాన్ని పొంది, సమభావాలతో అన్యోన్యంగా మెలిగే సతీమణిని పొంది, యిద్దరు అమ్మాయిలతో నా జీవితం సవ్యంగా సాగిపోతుంది.

కలల ద్వారా దేవుని ఉనికి తెలుసుకొనుట మొదటి కల : ఒక రాత్రివేళ 2004 సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీ నాకతి సన్నిహితులు గుండెపోటుతో మరణించినట్లు కలలో గ్రహించాను. అంతగా పట్టించుకోలేదు. సరిగ్గా రెండు రోజుల తర్వాత మా బావ గారికి గుండెపోటు వచ్చినట్లు తెలిసింది. సరిగా ఫిబ్రవరి 15వ తేదీన ఆయన మరణించారు. ఆ తర్వాత కాలంలో ఆందోళన చెందే అయిష్టత కూడిన కలలు నన్ను వేధించేవి.

రెండవ కల ఒక భయంకరమైన ఆకారం నల్లగా కన్పించింది. దీనికి పెద్ద రెక్కలున్నాయి. నా చేతులు మడిచి కట్టిపడేసి పెద్ద సిరంజిలో ఏదో ఒక పదార్థాన్ని నా నోటిలోనికి త్రోయుటకు ప్రయత్నిస్తుంది. నేను అసహాయుడనై ఏడ్చుట కారంభించాను. తక్షణమే ఒక వ్యక్తి అతి తెల్లని వస్త్రములలో నిలిచి నల్లని ఆకారాన్ని తరిమివేసాడు. వెనువెంటనే ఆ సైతాను శక్తి పారిపోవుట చూచాను. ఏదో కీడు ఎదుర్కోగలననే ఊహించాను. యీ రీతిగా ఒక నెల తర్వాత నేను పనిచేయు ఆఫీసులో అతి దారుణమైన ఆర్థికపరంగా దోపిడీ వంటి గలిబిలి ఆరంభమై అలజడి లేపింది. నా డిపార్టుమెంటులో ఫ్రాడ్ (Fraud) పొరపాటు జరుగుట నా బాధ్యతగా శ్రమను ఎదుర్కొనవలసి వచ్చింది. అది నా క్రింద పనిచేయు సిబ్బంది బాధ్యతారహిత క్రియలే యీ తప్పు జరుగుటకాధారమైనది. అది కోట్ల కొలది రూపాయల పంపిణీలో అవకతవకలు జరిగాయి. వెనువెంటనే (CBI) బృందము జోక్యం కల్గించుకున్నారు. వారంతా సస్పెండ్ అయ్యారు. నేరము మోపబడింది. ఎంతో అద్భుతరీతిగా ఆ కాగితాలపై నా బదులు వేరొక ఆఫీసరు సంతకముండుట వల్ల నేను నేరము నుండి వైదొలగాను. నేటికీ ఆ కేసు నడుస్తుంది.

మానసికంగా నాకు యీ సంఘటన తీరని వ్యధ కలిగించింది. ఏ శక్తి నన్ను భయంకర ప్రమాదస్థితుల నుండి నన్ను తప్పిస్తుందోనని ఆలోచించసాగాను. నిజదేవుని కనుగొనాలనియు ఆయనను ఆరాధించాలని కాంక్షించాను. ఈ ప్రపంచంలో ఎన్నో మతాలు, విభిన్న నమ్మకాలున్న వారున్నారు. కాస్త ఆసక్తితో ప్రాముఖ్యమైన మతాలు, వాటి సిద్ధాంతాలు, వివరాలు చదివి తెలుసుకోదలచాను. బైబిలు గూర్చి పట్టించుకోనేలేదు. మతగ్రంథాలు చదివిన కొలది చాల నిరుత్సాహంతో పాటు ఆందోళన గలిబిలి ఆరంభమయింది.

అన్ని నదులు ఒకే సముద్రంలో కలుస్తాయి. అనే సామెత ఆధారంగా అన్ని మతాలు చివరకు ఒకేదేవుని యొద్దకు చేరునని ప్రజాభిప్రాయంగా నాకు తెలుసు. యీ సత్యంతో

నేనంగీకరించలేను. ఒక మతమేమో మరణం తర్వాత పునర్జన్మ వుంటుందంటారు. కొందరైతే మరణము తర్వాత మోక్షము, నరకము రెండు స్థానాలలో ఒకదాన్ని చేరాలి, అయితే మరొక మతం మరొక సత్యాన్ని తెల్పుతుంది. ఏదో ఒక్కటే నిజము కాగలదు. యీ రీతిగా మతగ్రంథాలలో వ్యతిరేక భావాలవల్ల కాస్త గాబరా చెందాను. నిజదేవుడు దృష్టిలో ఖండించు వివరాలు గాని తారుమారను భావాలుండవు. లోకంలో ఎవరూ నమ్మిన మతాన్ని వారు గౌరవిస్తూ, అదే నిజమం టారు. అలాగైతే సామాన్య మానవునికి నిజదేవుని గూర్చి గ్రహించే జ్ఞానమేది? చివరకు బైబిలులో సరియైన జవాబు కనుగొన్నాను.

రోమా : 1 : 18-23 : చెడు అనేది సత్యాన్ని గ్రహించనీయక వ్యతిరేకిస్తుంది. దేవుడు మానవుడు గ్రహించేరీతిగా నిజసత్యాన్ని స్పష్టంగా వెల్లడి చేసారు. దీన్ని గూర్చి సాకులు చెప్పి తప్పించుకొనే పద్ధతి సరికాదు. మానవ హృదయం ఘోరమైన వ్యాధి కలది. దానిని గ్రహించుట దేవునికే సాధ్యము. దేవునికివ్వవలసిన మహిమ ఘనత నివ్వాలి. కృతజ్ఞతతో ఉండుటకు మారుగా చెత్తాభిప్రాయాలతో మనస్సు నింపుకొని చీకటిలో జీవించుట విచారకరము. అట్టివారంతా మేము జ్ఞానులను భావిస్తారు కానీ, వారంతా అజ్ఞానులే. సృష్టికర్తను పూజించుటకు బదులు సృష్టిలో పాములు, జంతువులు, పక్షులును పూజించుట శోచనీయము. నిత్యుడైన దేవుని మాత్రమే ఆరాధించుట మన కర్తవ్యము. నాకెపుడూ నా భవిష్యత్తులో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలనే కుతూహలం ఉండేది. కొన్ని జాతకములు సత్యంగా తోచాయి. ఏదో అతీతశక్తితో వారు భవిష్యత్తు చెప్పుచున్నారని తలంచేవాడిని. కంప్యూటరులో (ఆన్‌లైన్) జాతకాలు చెప్తారని స్నేహితులు సలహా యిచ్చారు. కొన్ని వెబ్‌సైటులు చూచాను. మనస్సులో ప్రశ్న వేసుకుంటే జవాబు చెప్పుట గమనించాను. రాత్రి పగలు యిదే పద్ధతిలో కాలం గడుపుట నా జీవితంలో అతి బాధాకరమైన విషయంగా తోచేది. వెబ్‌సైట్ తెరవగానే ఎముకలు లేని ఆకారాలు స్క్రీనుపై కదలుట చూచి చాలా వికారం కలిగేది. యీ అవిరామంగా నున్న మానసిక ఆలోచనా స్థితిలో గొప్ప దేవుడైన యేసుక్రీస్తును ఉదయకాల సమయములో స్పష్టంగా చూచాను.

మూడవ కల తలలోని గాయాలతో రక్తము స్రవిస్తూనే ఉంది. "నేనీ బాధను భరించలేను. నేను వెళ్ళిపోతాను."యీ స్వరంను విన్నాను. అది గంభీరమైనది. యిదేమాట రెండుసార్లు పలికారు. యీ కలను చాల ఆసక్తిగా గమనించి ఆలోచించాను. మాటలు పలికి తర్వాత అదృశ్యమయ్యాడు. గతంలో ఎన్నో కలలు కన్నాను గానీ ఈ కలమాత్రం చాలా ప్రత్యేకత గలదిగా భావించాను. నా జీవితంలో యింతవరకు అంత మధురమైన స్వరాన్ని ఎన్నడూ వినలేదు. ఎంతో ప్రశాంతతతో కూడిన స్వరమే అది. సరిగ్గా వారం తర్వాత బైబిలు చదవాలని ఆరంభించాను. ఈ నిర్ణయాన్ని తీసికొన్న తర్వాత నా ఆత్మీయ నేత్రాలు తెరువబడగా నాలో గల ప్రశ్నలకు సూటిగా జవాబులన్నీ వాక్యం ద్వారా పొందాను. హల్లెలూయ. నా హృదయ దర్పణంలో నా పాపాలన్నీ స్పష్టంగా కన్పించాయి. అనవసరమైన విషయాలన్నీ విసర్జించాను. ఏదైనా మంచివి పొందాలంటే కొన్ని వదులుకొనుట తప్పదు. అత్యంత విలవైనవి. అమూల్యమైనవి పొందుటకు యిహజీవితంలో యితర విషయాలు లక్ష్యపెట్టరాదు. దేవుని వాక్యంలో దివారాత్రులు ఆనందించుట ధ్యానించుటలో ధన్యత ఉందని గ్రహించాను. బైబిల్లో పరస్పర వ్యతిరేక భావాలు లేవు. ఆదియందు, అంతమందు జరిగే విషయాలన్నీ సుస్పష్టంగా వ్రాయబడ్డాయి. పాప స్వభావము గూర్చి తెలుపబడింది. దానిని ప్రక్షాళన చేసుకొను పద్ధతులన్నీ బైబిలులో దేవుడు దాచాడు. దేవుడే దిగివచ్చి మానవునిగా జన్మించి మన పాపాలకై త్యాగం చేశారు. లేకపోతే మనకు రక్షణ లేదు. మన పాప పరిహారార్థం తన పవిత్రరక్తమర్పించారు. గతంలో మన ఖర్మ అనుకున్న భావాలన్నీ నేడు మన భవిష్యత్తులో మన క్రియలు మన వెంట వస్తాయనిగ్రహించాను. జగత్తు పునాది ముందే మన జీవితాలను దేవుడు దేవుడే నిర్దేశించారు. సైతాను లోకంలో లోకస్తులు విజేతలుగా తాత్కాలికంగానే జీవిస్తారు. నీతిమంతులు దేవుని వలననే ప్రతి సమస్యనుండి విడిపింప బడగలరు. లోకాన్ని జయించిన క్రీస్తు మనతోనున్నారు. దుష్టులు అకస్మాత్తుగా నశిస్తారు. నిత్యనరకమే వారి అంతమగును.

మత్తయి 7 : 2 : ఏ కొలతలో యితరులను కొలుస్తామో అదే కొలతతో కొలవబడతాము. హిజ్కియా తన వ్యాధి నుండి స్వస్థత కొరకు కన్నీటితో ప్రార్థించగా 15 సంవత్సరాలు ఆయుశ్శు పొడిగించారు. అదే దయగల దేవుడు మనలను కూడా ప్రేమిస్తారు. దయ చూపిస్తారు. దేవుని సంతోష పెట్టగల్గితే మనకు తెలియని శాపాలనుండి ప్రస్తుత పాపాలనుండి విడుదల పొంద గలము. దేవుడు మన నిజాయితీని చూస్తారు. మన హృదయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. తలంపులన్నీ చదవగలరు.

నాల్గవ కల కొన్ని నెలల తర్వాత మరొక ప్రోత్సాహకరమైన కల వచ్చింది. మా యింటి వెనుకభాగంలో ప్రాతఃకాల సమయంలో నేరేడుచెట్టు పండ్లు క్రింద రాలిపడ్డాయి. వాటిని తీసుకొన్నాను. ఒక్క పండు తీసుకొని దానిని శుభ్రపరచి తిన్నాను. చాలా రుచిగా అద్భుతంగా ఉంది. మాటల్లో వర్ణింపలేను. ఎంతో ఆనందంగా కేరింతలు కొట్టాను. దాని ఎర్రని రంగు రసం నా పచ్చని చొక్కాపై పడి ఎర్రరంగుగా మారింది. నా కండ్లు తెరచి చూడకనే కాంతిగల ఒక సిలువ స్వచ్ఛమైన వెండిలో చేయబడినది. నాకు సూర్యకాంతిలో కన్పించింది.

గతంలో నేను 8వ తరగతి చదివేరోజుల్లో బైబిలుకు వ్యతిరేకంగా వ్రాసిన పుస్తకాన్ని చదివాను. నేను 2006 నాటివరకు బైబిలు పట్ల సరియైన సద్భావనలేదు. ఎందుకనగా జ్యోతిష్య శాస్త్ర సంబంధంగా నాకు చాలా సంశయాలుండేవి. భవిష్యత్తును వారు తెలుపు రీతి ఆశ్చర్యపర్చేది. ప్రతి జ్యోతిష్యుడు సహితం ఖచ్చితమైన సత్యాలను తెలుపలేరు. కొందరు ప్రముఖ జ్యోతిష్కులు ఏ పార్టీ గెలుస్తుందో తెలిపుతారు. ఎంతో డబ్బుతో పందాలు వేసారు. తీరాచూస్తే వేరే పార్టీ గెలుస్తారు. యిదేరీతిగా సైతానుకు కొన్ని రహస్యాలు మాత్రమే తెలియును. బైబిలునందు చాలామంది దీర్ఘదర్శులుగా నున్నారు. దేవుని దృష్టిలో జ్యోతిష్కులను సంప్రదించుట ఏమాత్రమూ ఇష్టపడరు?

ఐదవ కల : మరొక పర్యాయము నాకొక కలవచ్చింది. రోడ్డుపై ఒంటరిగా నడుస్తున్నాను. కొంత దూరము వెళ్ళాక చాల రౌద్రంగా నున్న ఏనుగు కూర్చుండుట చూడగా నేను భయపడ్డాను. కాళ్ళు ఏమాత్రమూ కదలలేదు. అది నన్ను గమనిస్తుంది. భయంతో అసహాయంగా వణుకుటకు ప్రారంభించాను. అదే సమయంలో రిక్షా ప్రక్కగా వెళ్ళుట చూచాను. రిక్షాను పిలిచాను. అది వచ్చింది. రిక్షాలాగే వ్యక్తిని గమనిం చాను. చాల ఎత్తుగా నున్నాడు. అతని శరీరభాగమంతా లేత గంధపు చెక్క రంగు ఉన్నట్లుంది. ముక్కు పొడవుగా ఉంది. అతని ముఖం చాలా ఆకర్షణీయంగా ఉంది. అతని చేతులు బంగారంలా మెరుస్తున్నాయి. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రిక్షాలో కూర్చొనుటకు అనుమతిచ్చారు. యింటికి వచ్చాక డబ్బులివ్వాలని చూస్తే నిరాకరించాడు. అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. అతనిని యేసుగా గుర్తించాను. నా జీవితంలో జరిగిన నిజ సంఘటనలను వ్రాస్తున్నాను. యీ అనుభవాలలో సరిగ్గా మూడు సంవత్సరాలు గడిపాను. నేను ఏ సంఘానికి వెళ్ళలేదు. బైబిలు సంబంధించిన విషయాలు కంప్యూ టరు ద్వారా చదువుటకు వెదికేవాడిని. ఆధ్యాత్మికంగా ఏదైనా దైవ సందేశాలు లభిస్తా యని చూడగా www.uecf.net అనే వెబ్‌సైట్‌తో గ్రేస్ విజయ మేడమ్ గారి సాక్ష్యాల పుస్తకాలు చూచి చదివాను. చాలా ఆశ్చర్యం కలిగింది. అత్యంత ఆనందభరితుడనై మొత్తము పుస్తకాలన్నీ చదివేశాను.

ఇమెయిల్ ద్వారా పరిచయం చేసుకోవాలని ఆశించి సంప్రదించదలచాను. సరిగ్గా 2010 నవంబరులో వారిని ఆశ్చర్యంగా విజయవాడలో నేనున్న ప్రాంతంలోనే ఉన్నారని తెలిసి ఆరోజే దర్శించాను. నా జీవితంలో గొప్పదినంగా నేను భావించి, దేవుడు తన అనామక కృషికి అదృశ్య అభిమానుడిగా నన్ను చాల గౌరవించారు. నా కుటుంబాన్ని దర్శించారు. మాతో వారి భర్త సుందరరావు గారితో కలిసి విచ్చేసి మంచి అనుబంధాన్ని ఏర్పరచుకోగలిగాం. అద్భుతసేవను అభినందిస్తూ నా అనుభవాలన్నీ వివ రిస్తూ చాలా గంటలు గడిపాను. ఆమె కలలన్నిటికి ప్రభువు కృపతో సరియైన భావాలు నడిపింపు తెల్పి నన్ను మంచి ఆత్మీయ పోషణ గల ఎ.జి. చర్చికి పరిచయము చేశారు. గాంధీనగర్ శాంతి సినిమా హాలు ఎదురు సందులోనున్న కృపానిధి సంఘంలో కాపరి జాకబ్ జాన్ గారికి పరిచయం చేయగా మంచి కాపరిగా నన్ను మా కుటుంబాన్ని ఆత్మీయతల్లోకి నడిపించారు. నా కుమార్తె కూడా పరిశుద్ధాత్మాభిషేకంతో దర్శనాలతో క్రీస్తును నూతనరీతిగా ప్రేమించుట నేను చాలా ఆనందించాను. అది నిజమైన క్రైస్తవ విలువలున్న సంఘము. అద్భుతసాక్షుల సహవాసంతో పరలోకానందం దానిలో వుంది. కేరళ పాస్టరుగారు అంకితభావంతో తెలుగులో అందించే వర్తమానాలు సూటిగా నాగుండెల్ని తాకి ఆత్మీయంగా గొప్పరీతిగా బలపర్చుట ప్రభుని కృప గ్రేస్ విజయ గారి ఇ మెయిల్ సేవ ద్వారా, ఫోనుల ద్వారా ఎంతో ప్రోత్సాహాన్ని, ఆత్మీయ పరిణతను పొందుకొని 6 నెలలలో ముంచడం బాప్తీస్మం ద్వారా సంఘ సభ్యుడనై ప్రార్థన, వాక్యము, సహవాసం, రొట్టె విరుచుట అనుభవాల్లో ఉపవాస దీక్షలో గొప్ప చెప్పనశక్యమైన ఆనందాన్ని ప్రభుని సన్నిధిలో సాగిపోతున్నాను.

గ్రేస్ విజయ మేడంగారు తో సహా ఏడుగురు సాక్షుల సముదాయంతో క్రీస్తు స్వరంతో తెల్పిన రీతిగా కృపానిధిగా ఆ సంఘమునకు, ఆమె మూలస్తంభంగా నుండి నేటివరకు సహ విశ్వాసులను కనిపెట్టి దర్శించి ప్రోత్సహించు సేవను బట్టి దేవుని ఘనపరుచుచున్నాను బాప్తీస్మం యొక్క ఆవశ్యకతను సాక్షుల అనుభవం ద్వారా ప్రభావితం కావడం నా భాగ్యం చదువరీ, ప్రజలు నిన్ను చేయు ఒత్తిడిని బట్టి ప్రభువును నమ్మవద్దు. నీకు నీవే స్వయంగా సత్యా న్వేషణ చేయాలి. ఆతర్వాత ధృఢంగా నమ్మాలి. ఏదైనా విలువైన క్రొత్త వస్తువును కొనుగోలు చేయదలిస్తే ఎన్నో కోణాల నుండి సంప్రదించి, తరచి పరిశీలించి చూస్తాము కదా! అత్యంత విలువైన నీ జీవితాన్ని నిరాశతో లోకాశలతో జారవిడుచుకోరాదు. మనము యీ లోకంలో యాత్రికులము పరదేశులము. ఒకరోజు మనము మరణాన్ని ఎదుర్కొంటాము. యీ లోకాన్ని అకస్మాత్తుగా విడిచి వెళ్ళవలసి వస్తుందని తెలుసుకో వాలి. మనకు మన ప్రభువెంతో చేసారు. నీవు ప్రభువు కొరకేమి చేయగలవో నీకున్న ఒక్క జీవితంలో ఆలోచించుకో. ప్రతిక్షణ ం మనలను కనిపెడ్తూ కునకక నిద్రపోని దేవుడున్నారు. ఒకరోజు ఆయనను ఎదుర్కొనుటకు నీవు నిలబడాలి. అది ఎట్లుంటుందో వ్యగ్గా ఆలోచించ గలవా? ఈ జీవితంలో ఎన్నో అనుకోని సంఘటనలను అన్ని వైపుల ఎదుర్కోవాలి. యోబు జీవితాన్ని మన ముందుంచారు. గొప్పగా సేవ చేసే క్రీస్తు పరిచారకులకు కూడా కన్నీటి మయమగును. శ్రమలు తప్పవు. ఎందుకని? దేవుని విలువైన పాఠాలు నేర్పుటకే అనుమతిస్తారు. దేవుని బిడ్డలకు ఆయన దాచిన మేలు మనము తెలుసుకొనలేము.

అవి కంటికి కనబడవు. మనుష్యుల హృదయానికి గోచరము కాదు. అందుకే ఈ జీవిత గమనము దేవుని చిత్తంతో సాఫీగా సాగిపోవుటకు అనుమతిద్దాం. నీ జీవితంలో నీ హృదయానికి కాపలా కాసుకొని జాగ్రత్త వహించు. ఆచారబద్ధంగా, నిర్లిప్తంగా, యాదృచ్ఛికంగా క్రైస్తవ జీవితం సాగించుట నిర్జీవస్థితిగా గ్రహించు.

మేలుకో చదువరీ. నా యీ సత్యాన్వేషనలో నా విరామ తపనతో క్రీస్తులో సత్యాన్ని గ్రహించి, సరియైన మార్గంతో జీవం కనుగొన్న ధన్యతనిచ్చిన నా ప్రియప్రభునకు మనసారా కృతజ్ఞతలు తెల్పి ఘనపర్చుచచన్నాను. నా యీ అనుభవం మీరంతా పొంది ఆనందయాత్రగా మీ జీవితాన్ని కొనసాగించాలని నా నిరంతర ప్రార్ధన. ప్రభు దీవెన సదా వుండుగాక ఆమెన్. "నీ రక్తమే, నీ రక్తమే నను శుద్ధీకరించున్ నీ రక్తమే నా బలము." హల్లెలూయ.





## 2. అన్యజనాంగములో నుండిన నన్ను వెదకి క్రీస్తు రక్షించారు.

**- శ్రీ రమేష్ మిక్కిలినేని**

యేసుక్రీస్తు అందరికీ ప్రభువు. అపొ 10:36

బాల్యము – క్రీస్తుతో పరిచయం :

దక్షిణ భారతదేశంలో విజయవాడకు సమీపంగా ఆంధ్రప్రదేశ్‌లో నున్న గ్రామంలో నా బాల్యాన్ని గడిపాను. నా తల్లిదండ్రులకు ఏకైక వారసుడిని. నా తల్లి విగ్రహ పూజలు, ఆచారాలు పాటిస్తూ విగ్రహారాధనతో పాటుగా హిందూ మతగ్రంథాలు చదవాలని నేర్పించింది. అవన్నీ ఉగ్గుపాలలో నేర్చుకున్న విద్యలుగా అలవాటు ప్రకారము అన్ని ఆచారాలు ఆచరించాను. కానీ వీటిని బట్టి నాలో నిజమైన ఆనందం కలుగలేదు. నా మూఢాచారాలతో పాటుగా నాలో పాప నైజము వృద్ధి కాసాగింది. నేనొక మంచి బాలుడనని తల్లిదండ్రులు నమ్మేవారు. నా స్నేహితులైతే, నన్ను మంచి స్నేహితునిగా పరిగణించి గౌరవించేవారు. నా టీచర్లు అభిప్రాయంలో కూడా నేను చాలా విధేయతగల విద్యార్థిగా భావించేవారు. నా మనసాక్షి దృష్టిలో నాది దుష్ట హృదయమే ననే అవగాహన ఉంది. ఆ రోజుల్లో నా జీవితాన్ని క్రీస్తు ప్రేమలో ప్రభావితం చేస్తూ క్రీస్తును పరిచయము చేసిన నా పిన్నిగారు చెరుకూరి భానుమతిగారు. ఆమె గతంలో క్రీస్తును స్వయ రక్షకునిగా స్వీకరించి, తానున్న గ్రామంలో గణనీయమైన క్రీస్తు సేవలు చేస్తున్నారు. ఆమె నాకు చేసిన ప్రబోధాల్లో, "బాబూ, యేసు క్రీస్తు మాత్రమే రక్షకుడగు దేవుడై యున్నాడు. మనము ఆరాధించే విగ్రమాలు వ్యర్థము అనే భావం తెల్పింది. ఆ విగ్రహాలకు జీవం లేదు."

కీర్తనలు 115:4-7. ఈ విగ్రహాలు మన ప్రార్థనలకు జవాబివ్వలేవు అని చెప్పగా ఆ మాటలన్నీ నా మత పరమైన అహాన్ని దెబ్బతీసాయి. వెంటనే సూటిగా జవాబిచ్చాను. "ఆ క్రీస్తు పడమర దేశస్తులకు పరిమితము. మన హిందూ మతస్తులకు కాదమ్మా" అన్నారు. నా దృష్టిలో క్రైస్తవ్యం పట్ల ఏహ్యాభావము వుండేది. నా దృక్పథంలో క్రైస్తవ మతంపట్ల స్వల్పమైన, సంకుచిత న్యూనతా భావంతో ప్రపంచ వైఖరిపట్ల దురభిప్రాయాలుండేవి. అంతేకాదు. హిందూ దేశ సంస్కృతిని దాని పురాతన ప్రతిభగల దేశంగా గత వైభవాన్ని బట్టి చాలా అతిశయించే వాడిని.

క్రీస్తులో పయనానికి ఆరంభం:

అజేయ దేవుని అద్భుతశక్తి నన్ను తాకింది. మా పిన్నితో మాట్లాడిన మాటలన్నీ అత్యంత

ఆకర్షణలో ఆసక్తికరంగా తోచాయి. ఆ తర్వాత నా 16వ యేట 1980 సంవత్సరములో నా జీవిత విధానంలో గణనీయమైన మార్పు కన్పించింది. ఒకరోజు భానుమతి పిన్నిని దర్శించుటకై వెళ్లి ఆమెను కలిసాను.

నా పిన్నిగారి పిల్లలతో మేమంతా చురుగ్గా సంభాషణలు కొనసాగించాము. ఆమె నన్ను ఒక ప్రశ్న అడిగింది. "బాబు రమేష్, ఒకవేళ నీవు నమ్మిన విగ్రహాలు, వాటి ప్రక్కన క్రీస్తు నిలబడ్డారనుకో, నీవు ఎట్లు ఆరాధిస్తావో చెప్పగలవా?" తక్షణమే నేనామికిచ్చిన జవాబు ఏదనగా, "నా హిందూమత దేవుళ్ళందరినీ బంగారంతో పూజిస్తే నీవు తెల్పిన యేసును మట్టితో పోలుస్తానండీ" అన్నాను. నా గర్వం నిండిన జవాబును బట్టి నా పిన్ని ఏమీ కంగారు పడలేదు. నా హృదయం క్రీస్తు పట్ల తృణీకారముందని గ్రహించి, వెంటనె యిదే నీ జవాబైనట్లయిన, బంగారము దేని నుండి లభిస్తుందో చెప్ప గలవా? వెంటనే మట్టి నుండి లభిస్తుందన్నాను ఎందుకో నేను పరాజయం పొందానన్న భావం కల్గింది.

నేను ఆ చోటు వదిలి వెళ్తూ వుండగా, జరిగిన మాటల భావాలు నా హృదయాన్ని మెల్లగా స్పందించాయి. తిరిగి మా పిన్నిని ఆశ్రయించాను. నాలో క్రీస్తు కొరకైన తపన వివరించాను. క్రీస్తు గూర్చి మరెక్కువ తెలుసుకోవాలనే ఆశను బయలు పర్చాను. ఆమె తన దైన శైలిలో తనకు క్రీస్తుతో గల సన్నిహిత అనుభవం ద్వారా క్రీస్తే మార్గం సత్యం, జీవమనియు ఆయన కన్యక గర్భం వింతైనదనియు, ఆయన సుబోధలు, మరణానుభవాలు పునరుద్ధానుండై తిరగి లేచిన విశేషాలన్నీ తెల్పింది. ఎందుకో క్రీస్తు నన్ను క్షమించి దర్శించి మాట్లాడగలరనే నిరీక్షణ అంకురించింది.

ఆ రోజుల్లో నేను ఇంటరు పరీక్షు వ్రాసి ముగించిన వెంటనే మరలా పిన్నిని చేరి "నేను ఏం చెయ్యాలి? నేను చనిపోయిన తర్వాత నాకు మోక్షము కావాలి" అని మాట్లాడగా, నా పిన్ని ప్రార్థనకై ప్రత్యేకించిన చిన్న గదిలో నాతో చేరి ప్రార్థించాను.

క్రీస్తును స్వీకరించుట :-

ఓ యేసయ్యా మీరు నా కొరకై పలు బాధలు పొంది సిలువలో మరణించారని మా పిన్ని తెల్పింది. నా కొరకై చేసిన త్యాగానికి కృతజ్ఞతలు. మీరు నాతో మాట్లాడండి. నా పాపాలన్నీ క్షమించండి. నన్ను నీ బిడ్డగా స్వీకరించండి అంటూ దీనంగా ప్రార్థించాను. వెనువెంటనే నా అంత రంగంలో దాగిన భయంకర పాపస్థితిని గుర్తించాను. అలలుగా పశ్చాత్తాపభావం పొంగి పొర్లింది. మోకరించి మోకాళ్ళపై అవిరామంగా 7 గంటలు కన్నీటితో ప్రార్థించాను. ఆ ప్రార్థన ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో వెలువడింది. వెంటనె బైబిలులోగల వాక్యభాగము నాకు జ్ఞాపకమొచ్చింది. అప్పట్లో నాకి బైబిలు వివరాలు తెలియదు గానీ పిన్ని మాటలలో గ్రహించగల్గాను

కీర్తనలు 103 :2.యిది ఒక పాటలో భావం. దేవ సంస్తుతి చేయవే మనసా పడమటికి తూర్పెంతో ఎడమూ పాపములకు మనకు మంత ఎడము గలుగ జేసియున్నాడు. ఆ కృపోన్నతుడు నీపై నెపుడు కోపముంచడు. ఆ కారణముచే దేవసంస్తుతి చేయవే మనసా నా మనస్సంతా యేసే. నా హృదము దైవ స్తుతిలో నిండి పోయింది. చెప్పన శక్యము గాని శాంతి సమాధానము నన్నావరించింది. హల్లెలూయా..

క్రీస్తులో జీవించుట :

ఆ తర్వాత సమీపంలో నున్న క్రైస్తవ మందిరాన్ని దర్శించి క్రమంగా ప్రార్థన, వాక్యం సహవాసంలో ఎడతెగక ఉండు ధన్యత పొందాను. నాలో కోరికలు, స్నేహాలు, అలవాట్లు అన్ని కొట్టొచ్చినట్లు మర్పు చెందాయి. క్రీస్తుతో నూతన జీవితాన్ని ఆరంభించాను. నా జీవిత గమ్యం, నా ఆశయము ఒక్కటే, నాయీ మరణతుల్యమైన జీవితాన్ని నిత్యజీవానికి చేరు యాత్రికునిగా మంచి నిరీక్షణలో క్రీస్తులో ఠీవిగా సాగిపోవాలని నా ఆకాంక్ష. నాలో క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా అనేకుల మధ్య నా సాక్ష్యాన్ని వివరించాను. మరెక్కువగా క్రీస్తును గూర్చిన జ్ఞానం పొందాలని వేదాంత విద్యనభ్యసించాను ఆ కోర్సును బట్టి నాలో ధైర్యం కల్గి కొన్నిప్రాంతలలో సెమినార్లు నిర్వహించు భాగ్యం కల్గి క్రీస్తు పరిచర్యలో స్వదేశీ విదేశాలలో ప్రభువు సేవచేయగల్గుట నా భాగ్యం.

నేటి ఆత్మీయ స్థితికి నడిపించిన నా రక్షకుడైన క్రీస్తుకే మహిమ ఘనత సర్వదా కల్గాలని నా అభిలాష ప్రియ చదువరీ, క్రీస్తు నా రక్షకుడు అందరికీ ప్రభువే. అన్ని దేశాల వారికి అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి క్రీస్తేదేవుడు. ఆయనే సత్యదేవుడు.

ప్రియనేస్తమా, క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించావా? రక్షణ స్థిరత నీకుందా? క్రీస్తుకై సాక్షిగా ఉండాలనే తృష్ణనీలో వుందా? నీ గమ్యమేమి? నీ గురియేమి? నన్ను క్రీస్తు తన స్వంత బిడ్డగా స్వీకరించి శాంతితో నింపి అమెరికా దేశంలో లోకాశలకు లొంగక క్రీస్తును ప్రేమించే ధన్యత నాకిచ్చారు. నా అనుభవం మీలో చైతన్యాన్ని కల్గించి క్రీస్తును చేరాలనే నా మనవి. అదే నా ప్రార్థన. అట్టి ధన్యత పొంది మనమంతా పరలోక వాసులమైనవయుగ సైనికులంకావాలి. ప్రభువు దేవెన మనపై ఉండాలని ప్రార్థిస్తూ..

ప్రభువు నందు రమేష్ "యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసములో సాగెదము. మనమందరమునూ ఆయన సేవలో ఏకమై కీర్తింతుము. హల్లెలూయ.



## 3. చదువులో వెనకబడిననూ, ఆత్మీయ జ్ఞానములో ముందుంచి దీవించారు.

**- శ్రీమతి జయశీల**

"ఆయన తన దీనురాలి దీనస్థితిని కటాక్షించెను". మత్తయి 1:47. నేను బాల్యంలో $2^1/_2$ సంవత్సరముల వయస్సులో తండ్రిని కోల్పోయి పేదస్థితిలో పెరిగాను. మేము నలుగురు అక్కచెల్లెళ్ళము. నా తల్లి ఎంతో శ్రద్ధతో మమ్ములను పైకితెచ్చింది. నేను 10వ తరగతి చదివే వయస్సులో చాలా తెలివిహీనంగా ఉంటూ No, మరియు Know "నో" అనే పలుకుతాము గానీ కాదు, తెలిసికొనుట అర్ధాలు న్నాయని తెలియదు. దేవుని కృపనుబట్టి 10వ తరగతి ఉత్తీర్ణురాలినయ్యాను. మేము క్రైస్తవులము కాము, అన్యులుగా విగ్రహారాధన చేసేవారము. ఇంటరువరకు తెలుగులో చదివి డిగ్రీ, బి.కాం, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశించాను. ప్రతిపదానికి తెలుగులో చెప్పించుకొని తర్జుమాకు శ్రమపవలసి వచ్చేది. స్నేహితులంతా చాలా చిరాకు పడేవారు. కొందరు స్నేహితుల సహకారంతో క్రీస్తును తెలిసికొని మేమంతా ప్రార్థన చేసికొనేవారము. స్టడీ చేయవలసిన సమయంలో గోడపై ఆనుకొని ఏడ్చి క్రీస్తును ప్రార్థించు కొనేదాన్ని. క్రీస్తుపైగల అచంచల విశ్వాసమే నన్ను అంచలంచలుగా ఉన్నత స్థలంలో నిలబెట్టింది. దేవునికే స్తుతి, ఘనత, చెల్లిస్తూ తగ్గింపుతో జీవించేదాన్ని .

ప్రభువా, ఇంగ్లీషులో చదువుట నాకు అతిక్లిష్టంగా తోచుచున్నది గనుక నాపై దయచూపి సరిగా అర్ధముచేసికొనే ధన్యత నీయండి" అని ప్రార్థించుకున్నాను. నాతో చదివే ఒక క్రైస్తవ స్నేహితురాలు నన్ను ఇంగ్లీషు, తెలుగు బైబిళ్ళను ప్రక్క నుంచి చదువుకోమని సలహాయిచ్చింది. మత్తయి సువార్త నుండి ఆరంభించి, ఉపమానాలు, అన్నీ చదువగా చాలా మార్పు వచ్చి జ్ఞానోదయం కల్గింది. యిది అద్భుత కృప, డిగ్రీలో ఉత్తీర్ణురాలనై విజయవాడలో మేరీస్టెల్లా కాలేజీలో ఎం.ఎ ఇంగ్లీషులో చదువుటకు సాహసించాను. చదువుటకు క్లాసులకు వెళ్లుచున్ననూ తోటివారివలె ఇంగ్లీషులో మాట్లాడుటకు గానీ, ఎవరైనా ప్రశ్నిస్తే, జవాబు చెప్పుటకు నాకు చేతకాలేదు. స్లిప్ టెస్టులలో, 2 లేదా 3 మార్కులు మొత్తం 10 మార్కులకు వచ్చేవి. మా లెక్చరర్లు చాలా హీనపర్చుచూ "అమ్మా, నీకు చదువెందుకు? యింట్లో కూర్చోరాదా? అనేవారు. దేవుడు తనను నమ్మిన వారినెంత మాత్రమూ సిగ్గుపర్చడు. నేను 53% మార్కులతో పాస్అయ్యాను ఆ తర్వాత శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థులకు జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం దొరికింది. నా



పనంతా పేపర్లు దిద్దుట, స్టడీ సమయంలో వివరించుట. నాకు మాట్లాడే సామర్థ్యం లేదు. సరియైన యింగ్లీషు మాటలు రావు గనుక తెలుగులో చెప్పే వివరాలన్నీ గమనించి విద్యార్థులే నన్ను ప్రశ్నించ సాగారు. మేడమ్, మాకు తెలుగు రాదు. కొందరము పూనా, డిల్లీ ప్రాంతాల వారం. హిందీలో గ్రహించగలము గనుక అందరికీ అర్థమగునట్లు ఇంగ్లీషులోనే చెప్పాలన్నారు. ప్రతి క్లిష్ట సమయాల్లో క్రైస్తవులనే నాకు సహాయకులుగా దేవుడే వుంచేవారు నాతో పనిచేసే క్రైస్తవ లెక్చరరు నాకు వివరాలు తెల్పేది. అతి సులభంగా వివరించే నోట్సు ఇంగ్లీషులో వ్రాసి యిచ్చి, గ్రామరు వివరిస్తూ స్వల్పపద్ధతిలో సమర్ధతతో వివరణ ఎట్లు చేయాలో చాలా శ్రద్ధతో ఓర్పుతో నేర్పించింది. దేవుడే ఆమెకా ప్రేమ నాపై కల్గించారు. నాకు లభించిన ఖాళీ సమయాల్లో కేవలము దైవవాక్యాన్ని పఠించేదాన్ని.

<u>వివాహము - అమెరికా ప్రవేశము</u>

నేను ఉద్యోగం చేస్తున్న రోజుల్లో నాకు వివాహం చేసికోవాలనే ప్రయత్నాలు చేయనప్పుడు వింతగా హైదరాబాదునుండి ఒక సంబంధం వచ్చింది. వారు మా కులంలోని వారే క్రీస్తును నమ్మిన విశ్వాసులు, కేవలం లోకాశలు లేనివారై, మంచి విశ్వాసిగా నున్న అమ్మాయి, ప్రార్థన యిష్టపడేవాళ్ళే కావాలని మమ్ములను సంప్రతించారు. మా పేదస్థితిని బట్టి కట్నం యివ్వలేమనియు, పెండ్లి ఖర్చులకు సొమ్ములేదని చాలా భయంతో వున్నాము. మధ్యతరగతి కుటుంబంలో తండ్రిలేడు అంతా ఆడవారమున్నాము. యీ పరిస్థితంతా వివరించాము. మా అమ్మ మా కాబోయే అత్తగారితో ఆమె పరిస్థితి తెల్పింది. "అమ్మా, మేము చాలా పేదవారము, చిన్నయింటిలో వుంటున్నాము. మీ అబ్బాయి అమెరికాలో ఉద్యోగిగా నుంటూ ఉన్నతస్థాయిలో జీవిస్తున్నారు. మీకు మాకు ఎట్లు పొత్తు కుదురుతుందండీ" భక్తిగల ఆమె జవాబు నన్ను చాలా ఆశ్చర్యపర్చింది. "అమ్మా, మన రక్షకుడైన క్రీస్తు ఎక్కడ జన్మించారో మీకు తెలుసుకదా! నా కేమీ కట్నకానుకలు అవసరము లేదు. మీ అమ్మాయి కేవలము మేము ప్రేమించే క్రీస్తును నమ్మిన విశ్వాసిగా నుంటే అంతే చాలు. ఏ కట్నకానుకలపై మాకు ఆశలేదు. దైవ భయమే మాకు విలువైన అర్హతగా భావిస్తామన్నారు. పెండ్లి ఖర్చులకై మీరేమీ ప్రయాసపడవద్దు. విజయవాడలో ఒక హోటల్లో పెండ్లి జరుపుకుంటాము. మేమే మా ఖర్చులన్నీ భరించగలము. మీకెలాంటి చింత వద్దు అన్నారు. దేవునికే స్తుతి హల్లెలూయ. సామాన్యంగా గొప్పవారు కట్నము తీసికోని ఆదర్శం చూపించిననను, పెండ్లి ఖర్చులకు ఆశించే వారుంటారు. అయితే పూర్తిగా అన్ని ఖర్చులూ భరించి పెండ్లి చేసికొనే వారు చాలా అతి కొద్దిమంది మాత్రమే ఉండగలరు. అరుదుగా ఉంట ారు. నా పట్ల సంపూర్ణంగా నా అవసరాలన్నీ ప్రభువే వారి ద్వారా తీర్చారు. కేవలం దేవుని

అద్వితీయ ప్రేమ సంకల్పం వర్ణించతరమా నా క్రీస్తు ప్రేమను? అని పాడుకున్నాము.

సంతాన ఫలము అద్భుతక్రియ

నా పెండ్లి చాలా జయకరంగా జరిగింది. అనేక మంది విశ్వాసులు హాజరయి దీవించారు. క్రీస్తు ప్రప్రథమంగా మా వివాహాన్ని జరిపించారు. అద్భుతంగా ప్రేమగల ఆదర్శాలున్న విశ్వాసి భర్తతో అమెరికాలో నివసించుటకు చేరాను. ఎంత అద్భుతము, ఎన్నికలేని నన్ను కటాక్షించిన దయ ఎంత గొప్పది? అనుదినము, అనుక్షణమూ క్రీస్తు స్మరణయే నా ఊపిరిగా జీవిస్తూ కాలము గడుపుచుండగా, ఎన్నో విలువైన వివరాలు పాటలు సందేశాలున్న వారు నిర్వహించే కంప్యూటరులో చూచాను. ఎంతో ఆశ్చర్యంతో పుస్తకాలు చదువుటకు ఆరంభించాను. పెండ్లయిన 2 1/2 సంవత్సరాల వరకు నాకు సంతానం కలుగలేదు. ఎన్నో ఆటంకాల నెదుర్కున్నాను. గ్రేస్ విజయ ఆంటీ పుస్తకాలు ఆసక్తిగా నుండుటచే చాలా సాక్ష్యాలు సేకరించి వ్రాసారు. గనుక చదువుట కారంభించాను. ఈ తరంలో యేసుసాక్షులు అనే మొదటి పుస్తకంలో మొదటి సాక్షముగా డాక్టరు షీలా గారు, డాక్టరు రామ్‌గారు కలిసి 16 సుదీర్ఘ సంవత్సరాలు సంతానం లేకుండా గడిపారు. వారిద్దరి ఆదర్శం నన్ను ఆకర్షించింది.

“మనకు పిల్లలను దేవుడివ్వలేదు, పర్వాలేదు. నీకు నేను, నాకు నీవు క్రీస్తుకొరకై జీవిస్తూ హబక్కుకులో చివరి వచనం నమ్ముదాం. అంజూరపు చెట్లు పూయకుండిననూ ద్రాక్షాచెట్లు ఫలించకపోయినా, ఏదీ లేకపోయినా యెహోవాయందు ఆనందిద్దాం” యీ మాటలు నాలో జీవం పోసాయి. నిరీక్షణతో కనిపెట్టాను. ప్రార్థించాను. రెబ్కా అక్కయ్య ప్రెయర్‌సెల్ వారు యింకా ఎందరో విశ్వాసులు నాకై ప్రార్థించారు. డాక్టర్ దంపతులకు బాబు పుట్టాడు. సామ్యూల్ అబిషేక్ అని పేరుపెట్టి నేటికి 5 సంత్సరాలయింది. వీరి జీవితం నాకు స్ఫూర్తినిచ్చింది. నాకు ప్రభువు దయతో నా గర్భఫలంకై ఆసక్తి కల్గి నన్ను దయతో నా దీన స్థితిలో జ్ఞాపకముంచుకొని ఒక చక్కని పాపను బహుమతిగా యిచ్చారు. హల్లెలూయ.

యిటీవల న్యూ జెర్సీలో ప్రార్థనా సమావేశాలకు అనిల్‌గారు వస్తున్నారని తెలిసి కుటుంబంలో 4 గంటలు వర్జీనియా నుండి ప్రయాణం చేసి వెళ్ళాము ఎంతో విలువైన పాటలు ప్రసంగం మాకు ఆనందాన్ని కలుగజేసాయి. అద్భుతంగా గ్రేస్ విజయాంటీని మీటింగ్‌లో చూచాను. వారి బాబు అకస్మిక మరణం వివరాలు ఫోటోలు చూచి దుఃఖపడి, ఆమెను పలుకరించి ఓదార్చినప్పుడు నా సాక్షము చెప్పాను. డాక్టరు షీలాగారు ఎవరోకాదు ఆమె స్వంత అక్కయ్య లేటు డాక్టరు వసంతమ్మగారి కుమార్తెగా తెలిసికొని ఫోనునంబరు తీసికొని యిండియాలో నున్న డాక్టర్ షీలా గారితో మాట్లాడగా ఎంతో స్తుతించి ఆనందించారు. ప్రియ చదువరీ, దేవునికసాధ్యమైన దేదైనా కలదా? ఎవరిని మనకు పరిచయాలు చేస్తారో, విశ్వాసుల సాక్ష్యాలు స్వయంగా గానీ పుస్తకరూపంలో చదువుట మన విశ్వాసాన్ని పెంచుతుందని గ్రహించాలని నా దీనమనవి. నాలో క్రీస్తు నిలిపిన దీనస్థితినిబట్టి గొప్ప సంబంధాన్ని దేవుడిచ్చారు. గొప్ప విశ్వాసుల సహవాసాన్నిస్తున్నారు. నీకు కూడా అట్టి ధన్యత దేవుడిస్తారు. దైవ వాక్యము, ప్రార్థన, కన్నీరు, పరిశుద్ధాత్మ, క్రైస్తవ సహవాసం నీకు నాకు ఎప్పుడూ కావాలని గ్రహించు రాకడ అతి సమీపంగా ఉంది. ప్రార్థనలో సమయాన్ని గడపాలి.



దేవుని ఆరాధించుటకు ఆటంకం కల్గించే ప్రభుత్వము పరిస్థితులు రాకముందే మేలుకో. క్రీస్తును ప్రేమించు – వెంబడించు.

నా కుమార్తె పేరు షైనీ. దేవుని వెలుగులో కాంతిలో పెరగాలని నా ఆకాంక్ష నా భర్త నేను యెహోషువా వలె నేను నా కుటుంబము నిరంతరము యెహోవానే సేవిస్తాము. దేవుని ఆశీర్వాదము నొంది నిత్యము నా కుటుంబము ఆశీర్వదింపబడును గాక. నా జీవితమంత ఆశీర్వాదము నొందుటకు నేనేపాటిదానను? దీనులకు దేవుడు ఆదరణ అండగా నిలుస్తారు. నా జీవితం ఎన్నో అవమానాలు, ఒంటరి తనం, అసహాయ స్థితులెన్నో ఎదుర్కున్నాను. నా భయములన్నిటినీ తప్పించిన గొప్ప దేవుడే నా రక్షకుడైన క్రీస్తు. నా తల్లి పేరు సాయకుమారి. మా సిస్టర్లు రమ, రజిని, విజయ నా పేరు జయశీల మా అందరికై ప్రార్థించమనవి. నన్ను ప్రేమతో అంగీకరించిన మా అత్తగారి కుటుంబీకులు అభినందనీయులు వారికై ప్రార్థించండి. నేను నా భర్త పాపతో క్రీస్తు సేవలో తరించే ధన్యత దేవుడివ్వాలని నా నిరంతర దీన ప్రార్థన.

దయగల వారిపై దయచూపించును
కఠినుల యెడల వికటము చూపును
గర్విష్టు యొక్క గర్వము నణచును
యెహోవా నా బలమా యదార్థమైనది నీ నామం నీ మార్గము.

# 4. కంబోడియా దేశ సేవకై నన్ను క్రీస్తు పిలిచారు

- శ్రీమతి సుని



హెబ్రీ 11 : 26. అల్పకాలము పాప భోగము అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలు.

పరిచయము :

ప్రభు యేసు నామమునకు స్తుతి, వందనాలు చెల్లిస్తున్నాను. నా పేరు సుని. దైవ సేవకుని. అమెరికా దేశస్తుని. వివాహము చేసుకొని అన్యప్రాంతమైన కంబోడి యాలో సేవకై ప్రభువు నన్ను పిలిచారు. హల్లెలూయ. ఈ సాక్ష్యము చదువుతున్న మీకంద రికీ నా హృదయపూర్వక వందనాలు. నా పేరు యేలూరి సువర్ణ సునీయము.

ప్రకటన 21 : 20. పరలోక పట్టణము విలువగల ప్రాకారములోనున్న పదవ రాయిని వర్ణించారు. మాది పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరులో రెవ. లూకరాజుగారు, ఎలిజిబెత్తు గారి మూడవ అమ్మాయిని. మేము ఆరుగురం. మా నాన్నగారు ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ పని చేస్తూ దేవుని పిలుపునందుకొని సంపూర్ణ సేవ చేసేవారు. హిందూ కుటుంబమునుండి క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. తన బిడ్డలు విలువగల రాళ్ళుగానుండాలని నాకు మంచి పేరు పెట్టారు. మా నాన్నగారి ఆశయము మేరకు విలువైన దైవ సేవల్లో నుండుట నా భాగ్యమని భావించి దేవుని స్తుతించి కుటుంబముతో సహా సేవలో దేవుని ఘనపర్చు భాగ్యము పొందాను. మా అమ్మ మంచి విశ్వాసి. స్టాఫ్ నర్సింగు కోర్సు మంచి సంస్థలో చదివారు. రాజమండ్రి లూథరన్ మిషన్ ఆస్పత్రిలో ట్రయినింగులో దేవుని పిలువు గ్రహించారు. ఒక్క సంవత్సరం పనిచేసి వెంటనే సేవలో నాన్నగారి భార్యగా స్థిరపడి నమ్మకమైన భక్తిగల తల్లిగా స్థిరపడ్డారు.

బాల్యము, రక్షణ :

తల్లిదండ్రులు దైవ దర్శనంతో ఉద్యోగాలు త్యజించి దైవ సేవలో సువార్త బోధించు వారి పాదాలు సుందరములని గ్రహించినవారు గనుక మా తోబుట్టువులందరినీ మంచి క్రమశిక్షణ, భక్తి భావాలతో పెంచారు. మారు మనస్సు ఆవశ్యకతను గూర్చి, వివరంగా చెప్పి కుటుంబ ప్రార్థనలతో బోధించేవారు. నా తల్లి నా రక్షణ స్థిరత గూర్చి చాలా ప్రయాసపడి ప్రార్థించేది. నాకైతే ఆ అనుభవాలేమీ అర్థమయ్యేవి కాదు. నా కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు సేవలో నాన్నగారెదుర్కొనే శ్రమ జీవితము నాకు భారంగా తోచేది. ఈ శోధనలన్నీ జయించాలని ప్రతి శుక్రవారము ఉపవాస ప్రార్థనలు ఆరంభించాము. మూడవ వారంలో నాన్నగారి ప్రసంగంలో లాజరుతో పల్కిన మాట “సునీ నీ ఆలోచనలు నీ పాత జీవితం నుండి బయటకు రా అని పిలిచిన భావం కల్గింది. నాలో లోకాశలకు స్వంత ఆలోచనలనే కట్లతో బందీగానుండగా, నన్ను ఆ కట్ల నుండి బంధాలనుండి నన్ను విడిపించారు. జీవ గ్రంథంలో నా పేరున్నట్లు నాకు కలంద్వారా నిశ్చయత కల్గింది. ఇదే రక్షణానుభవమని గ్రహించి ప్రభుని సన్నిధిలో ఆనందంతో నిండైన శాంతితో నిలిచాను.

సేవ – పిలుపు :

మా నాన్నగారు విశ్వాసంమీద ఆధారపడి 6మంది పిల్లలను పెంచు భారములో చాలా శ్రమలు ఎదుర్కొన్నారు. గ్రామాలలో సేవ. సైకిలుమీద ప్రయాణించి సేవలో వచ్చిన అతి స్వల్ప సొమ్ముతో మా చదువులు, అవసరాలు తీర్చుట సామాన్యమైన పనికాదు. దేవుని సేవలోనున్న వారు పేదవారు కారు అనే వాగ్దానముచొప్పున మా అవసరాలకు ఏనాడూ లోటు లేదు. సమయోచితంగా అందుచున్న సహాయంతో ప్రతి పండుగకు క్రొత్త బట్టలు కొనేవారు. నేను మా తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులన్నీ గమనిస్తూ సేవ చేయాలంటే ఇన్ని బాధలు ఎదుర్కోవాలా? నేను సేవ చేయలేను అనే దురభిప్రాయము నాలో నాటుకుంది. ఒకసారి గుణదల పనిమీద వెళ్ళిన మా నాన్నగారు ప్రశాంతంగా ప్రార్థించుటకై కొండ ఎక్కి ప్రార్థన ముగించే సమయంలో దర్శనములో కనకదుర్గ గుడి కన్పించింది. వెలుగులోనున్న ఆ విగ్రహాన్ని చూస్తూ “ఓ సైతానా, లూసీఫర్, నిజమైన వెలుగు, సత్యము, జీవమైన క్రీస్తు మా రక్షకునిగా మాకున్నాడు. నీవు ఎందుకు వివిధ దేవతలపేరున ప్రజలను మోసగిస్తున్నావు. నా రక్షకుని కొండపై గతంలో శోధించావు. వాక్యము ద్వారా ఆయన నిన్ను ఓడించారు. మా ప్రక్కనే జయించిన క్రీస్తు వున్నారు. నీవు మమ్ములను బెదిరించలేవు” అంటూ చాలా గద్దించారు. దెబ్బతిన్న సైతాను మా నాన్నగారి సేవలో కుటుంబంలో ఎన్నో బాధలు, శోధనలు అనుమతించింది. సైతాను శక్తి, చేతబడుల బలము గొప్పది. అనేకులు వీటిచే పీడించబడుచూ గ్రహింపు లేనివారిగా నున్నారు. బలమైన పరిశుద్ధతతో కూడిన సైతాను ఎదిరింపు ప్రార్థనలే దీనికి తాళము. కొన్ని వాక్య భాగాలలో వివరాలు చదువుట అవసరము (నిర్గమ 8 : 18, ప్రకటన 20:8, ప్రకటన 22 : 13, యెషయా 2 : 6, 3 : 3, 8 : 19, 47 : 9–13, 53 : 7, యోబు 2 : 6)

దేవుని సెలవు లేకుండా సైతాను విశ్వాసినేమీ చేయలేదు. ఈ శోధనలన్నీ జయించిన తర్వాత సైతానును ఎదిరించుటకు ఎంత ప్రార్థన అవసరమో మాకు గ్రహింపుకు రావాలని మా సేవలో జయము చూపాలని ప్రభువే అనుమతించారని స్వయంగా నాన్నగారితో మాట్లాడి ఆదరించిన ప్రభువును ఘనపరిచాము. విశ్వాసికి శ్రమలు హోరాలు. మానవుడు శ్రమలు పొందకుండా దైవమానవుడెట్లు కాగలడు? భయపడరాదు, క్రీస్తు విశ్వాసి, భయపడి దిగులు పడరాదు సుమీ. భయపడుటెందుకు? బైబిలు నందున నయమగు వాగ్దానంబులు కలవు. 366 వాగ్దానాలు వున్నాయి. "భయపడకు"

నాన్నగారు పనిచేసే సంఘంలో అలజడులు, అవమానాలు, హేళనలు, నిందలు ఇట్టి శ్రమలతో నలిగిపోయాము. ఉపవాస ప్రార్థనలు చేసుకునేవారము. ఆ రోజుల్లో గుడివాడ, మచిలీపట్నము ప్రాంతంలో దైవసేవ చేస్తున్న దైవజనులు సోదరుడు మహదేవన్ గారు ఏలూరులో మీటింగులు నిర్వహించారు. మేము కుటుంబంతోసహా వెళ్ళాము. ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నాము. మా శోధనలు, బాధలు ఎట్లు సంభవి స్తున్నాయో ఎవరివల్ల వస్తున్నాయో, స్థలాలు, సందర్భాలు, విరోధులందరిని గూర్చిన వివరాలు తెలిపారు. అంతేకాదు మేము చేస్తున్న ప్రార్థనలను బట్టి దేవుడే జయమిస్తున్న విధానాన్ని వివరించారు. మేము చాలా ఆశ్చర్యపడ్డాము. అంతేకాదు దేవుని నామాన్ని బట్టి బహు ధైర్యము కలిగింది.

ఈ పరిస్థితులలో నేను చాలా కష్టపడి చదవాలని నిర్ణయించుకున్నాను. అచ్చు పుస్తకాలు చదవడానికి కొనుక్కునే డబ్బులు లేనందున స్నేహితులవద్ద అడిగి, కాపీ వ్రాసుకుని చదివేదాన్ని. కాస్త మొండితనం నాలో ఎక్కువగా ఉండేది. మా అమ్మ దృష్టిలో నేను నర్సింగు చదివితే, ఓర్పు, క్రమము వస్తాయని తెలిపేది. తగ్గింపు కావాలని హెచ్చరించేది. వారి ఆశయాల మేరకు చాలా శ్రద్ధగా చదివి పేరు తేవాలని ఆశ ఉండేది. బి.యస్సీ నర్సింగు కొరకై సైన్సు గ్రూపుతో ఇంటరులో చేరాను.

మా నాన్నగారు ఒకసారి నాతో, అమ్మా డాక్టరు కోర్సుకు ఎంట్రన్స్ పరీక్ష వ్రాస్తావా? అని అడిగారు. కోచింగు తీసుకునేందుకు డబ్బు లేనందున స్నేహితుల సహకారంతో స్వయంగా చదివి వ్రాయగా 9000 ర్యాంకు వచ్చింది. ఒక సంవత్సరం చదివి వ్రాస్తే మంచిదని సంఘస్తులలో ఒక విద్యార్థి సలహా ఇచ్చాడు. సరేనని మరొక సంఘస్తుని సిఫార్సుతో K.G.H. హాస్పటల్‌లో నర్సింగుకై దరకాస్తు పెట్టాను. అది 1988వ సంవత్సరము. ఆ రోజుల్లో ఎక్కువ మార్కులు వస్తేనే సీటువచ్చే అవకాశముందని నన్ను నిరాకరిం చారు. నాకు చాలా దుఃఖం, బాధ కలిగి ఏడ్చాను. డాక్టరు కోర్సుకు చదవాలనిపించలేదు. కాలేజీలో చేరలేదు. చాలామంది ఇంటరు ఫెయిల్ అయ్యానని భావిస్తారని బాధ, భయము ఆవరించగా బియస్సీలో సైన్సు గ్రూపులో చదువుటనారంభించాను. సెయింట్ థెరిస్సా కాలేజీలో శ్రద్ధగా చదువుట వల్ల మంచి డిగ్రీతో M.Sc., ఆ తర్వాత డాక్టరేటు చేయాలనే గురి కల్గియున్నాను. 10వ తరగతి, ఇంటరులో ప్రథమ స్థానంలో పాసయ్యాను. ఈసారి కాలేజీ ఫస్టు రావాలని ఆశించాను. ఎన్ని తలచినా ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే అన్నట్లు నా తలంపులు మీ తలంపులవంటివి కాదని ప్రభువు మాట ఉంది. మా జీవితాలన్నీ తల్లక్రిందులు చేసిన ప్రభువు. భూమిని తల్లక్రిందులు చేసే శిష్యులుగా మార్చారు. హల్లేలూయా.

అది 1990వ సంవత్సరం, నాన్నగారి సేవలు చాలా గొప్ప అద్భుతాలు ఆరంభమయ్యాయి. నాకా రోజుల్లో కాలేజీకి రిజర్వేషన్ల గొడవల్లో సెలవులిచ్చారు. ఆ కాలంలో సేవలోనున్న నాన్నగారి సహవాస ప్రార్థనలతో పూర్తిగా ఏకీభవించి ప్రార్థనలో గడిపాను. అబద్ధ ప్రవక్తలు, బోధకుల పట్ల అతి జాగ్రత్త వివేకము కావాలని క్రీస్తు స్పష్టంగా తేల్చారు. పాములవలె వివేకంగా, పావురాలవలె నిష్కల్మషంగా ఉండాలని హెచ్చరిక మాకు అనుభ వంలో చాలా గొప్ప విలువైన పాఠాలు. ప్రభువు అద్భుతంగా క్రియాత్మకంగా నేర్పించారు.

మా సహవాసంలో విద్యావంతులైన హెడ్‌మాస్టరుగారు తండ్రి, హెడ్ నర్స్ తల్లి కల్గిన యువకుడు 21 సంవత్సరాల వయస్సులో "ఆత్మ పొందాను" అని ప్రవచనాలు చెప్పుటనారంభించాడు. గతాన్ని, భవిష్యత్తును చెప్పుటవల్ల అందరమూ ఆశ్చర్యంతో అమాయకంగా నమ్మాము. వివరాలన్నీ జరిగినట్లు తెల్పుటవల్ల భక్తసింగుసహవాసంలో ఈ అనుభవాలు లక్ష్యపెట్టరని తెలిసినను మేము అమాయకత్వంతో అంగీకరించినను, మా నాన్నగారు దైవ జనుడు, గొప్ప ప్రార్థనాపరుడైనందున సైతానుకు యుక్తిని గ్రహించ గలిగారు. 1990వ సంవత్సరం నవంబరులో ప్రతి రాత్రి పది గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రార్థించేవారము. ఈ రీతిగా ఒక వారం చేశాము. ఆ యువకుడు హిప్నాటిజము చేసినట్లుగా మమ్ములను నడిపించేవాడు. సైతాను తిరిగే సమయములో గజ్జెల చప్పుడు, కుక్కల అరుపులు, కాకి కూతలు, కప్ప అరుపులు వినిపించాయి. "మీకు విన్పిస్తుందా?" అనగానే మాకు వినపడిన భావం కలిగేది. అది భ్రమ. ఉదాహరణగా ఒకరు మిరపకాయ నోటిలో పెట్టుకొనగా, ఇది చెఱకుగడ, తీయగా ఉంటుంది అని పదే పదే చెప్తే, తీయగా ఉందనే భ్రమ కలిగించుట హిప్నటైజ్ చేయుట అంటారు. ఆ వారంలో ఒకరోజు ఆ అబ్బాయి ఇంటివద్ద ప్రార్థన జరిపాడు. అకస్మాత్తుగా సైతాను ద్వారా ప్రభావితమైన పరిస్థితి అతి స్పష్టంగా బయటపడింది. పాముపలె ప్రాకుట, మాటలన్నీ విపరీత ధోరణితోనుండగా మా నాన్న ధైర్యంగా ఆ కుర్రవాని జుట్టు

పట్టుకుని "ఎవరు నీవు?" అని ప్రశ్నించారు. ఆ అబ్బాయిలోనున్న లూసిఫర్ మాట్లాడింది.

"నేనే లూసిఫర్‌ను. ఈ వారమంతా మిమ్ములను మోసం చేసింది నేనే. మీ బిడ్డ లిద్దరిలో ఆవరించి నాశనము చేయదలచాను. నీ ప్రార్ధనలవల్ల నాకు కుదరనందున ఈ కుర్రవానితో ప్రయోగించాను. గతంలో 1974లో నన్ను గుణదల కొండపై ఎదిరిం చావు. ఆ కక్షతో నిన్ను చాలా శ్రమలపాలు చేశాను. నిన్ను, నీ కుటుంబాన్ని, సంఘాన్ని 16 సంవత్సరాలు బాధించసాగాను. ఈ శ్రమలు, శోధనలు రానిచ్చిన నేను పారిపోవా లంటే నీవు నమ్మిన యేసు దిగి రావాలి అంతే" అని బెదిరించాడు.

మేము పరిస్థితి గ్రహించి క్రీస్తును ఆహ్వానించుటకు ఎలుగెత్తి కన్నీటితో ప్రార్థించాము. రావయ్యా యేసునాధా వేగమే రావయ్యా, రావయ్యా యేసయ్యా వేగమే రావయ్యా అని పాడాము, ప్రార్థించాము. నేటి క్రైస్తవ సంఘాలలో ఉజ్జీవము కరువైంది. దేవుని సన్నిధిలేదు. సైతాను లోపర్చుకొని లోకాశలచే భ్రమపెట్టు రోజుల్లో వున్నాను. సంఘంలో అత్యాసక్తిగల ప్రార్థనాపరులు రావాలి, లేవాలి. ఆశ్చర్యపడే విశ్వాసం, సందేహ పడని విశ్వాసమే క్రియాత్మకమైన విశ్వాసం కావాలి. సైతాను బెదిరింపులు గ్రహించే వివేకం కావాలి.

"మీరు ఏడ్చినంత మాత్రాన ప్రభువు వస్తాడా? మీ పాపాలు ఒప్పుకుని పరిశుద్ధంగా ఉంటేనే యేసు వస్తాడని మీకు తెలియదా" అని హేళన చేస్తూ కలికాడు.

మా నాన్నతోపాటు ఏడుగురు పెద్దలు ఆ అబ్బాయిని చితకబాదారు.

గాయాలతో మళ్ళీ మాట్లాడాడు.

"మీరు కొట్టి బాధిస్తే వెళ్తానా. క్రీస్తు మీ మధ్యకు వస్తేనే నేను వెళ్తాను" అన్నాడు.

ఆమోసు 4 : 12

"ఇశ్రాయేలీయులారా, మీ సన్నిదిని కనబడుటకై సిద్ధపడుడి"

ఈ హెచ్చరిక బైబిలులో ఎన్నో సందర్భాల్లో గమనించినను, సిద్ధపడుచున్నామా?. సిద్ధపడుమా, ఓ సంఘమా, యేసు వచ్చు వాళాయె వేచియుండుమా అని పాటలు నోటితో పాడినను, సిద్ధపాటు లేదని సైతాను బాగా గ్రహించగలడు. మా నాన్నపై పౌలు, పేతురుపై ఆవరించిన ఆత్మాభిషేకము బలముగా రాగా "సైతానా వెళ్ళిపో నాతో నా ప్రభువున్నాడు" అనగానే దేవుని సన్నిధి గుర్తించిన సైతాను పారిపోయింది. నాన్నగారు ప్రార్థన చేశారు.

"ప్రభువా మమ్ములనెందుకింత కాలము పరీక్షించారు? సైతానునెందుకు అనుమ తించారు? అని చాలా బాధతో ప్రశ్నించగా ప్రభువు చాలా సౌమ్యంగా జవాబిచ్చారు. "నీవే స్వయంగా సైతాను భ్రమపర్చు రీతిని, నా శక్తిని స్వయంగా గ్రహించాలని అనుమ తిచ్చాను. వెలుగుదూత రూపంలో గతము భవిష్యత్తు తెల్పుట ద్వారా అనేకులను మోస పుచ్చు అపవాదిని గుర్తించుటకు ప్రజలలో అవగాహన కల్గించు సమర్ధత నీకుంది. పెడత్రోవను పెట్టు సైతాను



తంత్రాలను యుద్ధోపకరణాలతో ఎదుర్కోవాలి. నీ కుటుంబము నాకిష్టమైన ప్రార్థనాత్మగల ప్రియులు" అన్నారు.

అది నవంబరు నెల 7వ తేదీ 1990వ సంవత్సరములో సైతానుపై గొప్ప విజయాన్ని చ్చిన సంతోషంతో ఆదివారంనాడు సంఘంలో గొప్ప సంబరంతో ఆరాధన చేసుకొని దేవుని స్తుతించి ఘనపర్చాము. మా సంఘంలో రక్షణ పొందిన 10మంది సభ్యులతో సహా దురాత్మ పట్టిన యవ్వనుడుకూడా బాప్తీస్మము తీసుకొని దేవుని ఘనపర్చాము. నేను మా సహవాసంలోనే రక్షణ స్థిరత బాప్తీస్మానుభవం ఆత్మీయంగా ఎదుగుటనారం భించాను. గతంలో చలనాన్ని కలిగించిన యవ్వనస్తుడు దేవుని సేవకు సమర్పణ చేసుకొన్నాడు. ఆ తర్వాత నవంబరు 12వ తేదీ సోమవారంనుండి అందరమూ కాలేజీ చదువులలో పడిపోయినను నా మనస్సు గతంలో జరిగిన జ్ఞాపకాలు మర్చిపోలేక పోయాను. ఈ లోక విషయాలేమీ పట్టించుకోవాలనిపించలేదు. నా పరీక్షలు సమీపిం చాయి. చాలా తరగతులు కోల్పోయాను. ఒక పుస్తకము కావాలి, కొనాలని మా నాన్నతో చెప్పి 80 రూపాయలు అడిగి తీసుకొని బాగా చదువుకోవాలని ఆశించాను. కాని నా జీవితానికొక గొప్ప మార్పు మలుపు ఎదుర్కొన్నాను. మా నాన్నగారితో ప్రభువు స్వయంగా మాట్లాడి చాలా అమూల్యమైన విషయాలెన్నో వివరించారు.

"మీ కుటుంబాన్ని ప్రత్యేక ఉద్దేశ్యముతో ఎన్నుకున్నాను. ఎన్నో శ్రమలు బాధలతో మీరు ప్రార్థించగా విజయాన్నిచ్చాను. నీ పిల్లలందరినీ నా సేవలో వుంచాలి, గొలుసు ప్రార్థన వారితో చేయించాలి. రాబోవు దినాల్లో గొప్ప కార్యాలు సాధించే ప్రార్థనాపరులుగా గొప్ప సాక్షులుగా నిలవాలి. అంత్యదినాల్లో నా కొరకు గొప్ప భక్తులుగా నా సేవ విజయ వంతంగా కొనసాగించాలి" మా నాన్న చెప్పిన విషయాలన్నీ గ్రహించాము. ఎన్నో అద్భుతా లను చూచిన మేము కాదనలేక మేమంతా 6మంది బిడ్డలము సంపూర్ణంగా దేవుని సేవకే అంకితం చేసుకోగలిగాము. 1990, నవంబరు 14వ తేదీ ఉదయం 10 గంటల నుండి ప్రార్థనలు ప్రారంభించాము. ఇద్దరిద్దరి చొప్పున ప్రార్థించాము. మేమీ నిర్ణయము తీసుకొని ప్రార్థనలు చేస్తున్నట్లు స్నేహితులు, ఊరివారు తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు. మా నాన్నగారి ప్రార్థనలవల్ల ఎంతోమందికి అద్భుతాలు జరుగుట, బిడ్డలు లేనివారు బిడ్డలను పొందుట, రక్షణ స్వీకరించి బాప్తీస్మము తీసుకొనుట గమనించేవారు. మా నాన్నకు మతి భ్రమించి పసిబిడ్డలను బంగారు భవిష్యత్తు లేకుండా చదువు ఉద్యోగాలకు దూరంగా వుంచుచున్నారని హేళన చేయసాగారు. నాలోకూడా అపనమ్మకము ప్రవేశించి, నేను సంపూర్ణ సేవకు సమర్పించుకోగలనా? నిజం కాదేమో. నా భవిష్యత్తు ఎట్లుంటుంది? ఇదికూడా సైతాను మోసంలో ఒక భాగమేమోనని

భావించాను. ఆరంభ ములోనున్న సంతోషము నాలో లేదు. నా చిన్నతనంవల్ల ఆత్మీయంగా పరిపక్వతతో చేరనందున నాకీ భావాలు కలిగాయని తర్వాత గ్రహించాను.

1991 సెప్టెంబరు 2వ తేదీ నా పుట్టినరోజున ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నాను. ఆ రోజు వాక్యము ద్వారా ప్రభువు సూటిగా మాట్లాడారు. అదే నా జీవితంలో హృదయ పూర్తిగా ఇష్టంగా గ్రహింపుతో దేవుని సేవకై సమర్పణ చేసుకోగలిగాను.

హెబ్రీ 11 : 24 – 29.

మోషె పెద్దవాడయినపుడు విశ్వాసమును బట్టి ఐగుప్తుధనము కంటె అల్పకాలము పాపభోగము అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించాడు. నాలో ఆలోచన ఆరంభమయింది. అమ్మ, నాన్నలు కూడా నన్ను సేవకై ప్రోత్సహించారు. “నీవు పెద్ద ఉద్యోగము చేసి చాలా డబ్బు సంపాదించిననూ అల్పకాలము మాత్రమె సుఖపడగలవు. ఈ లోక ధనము నశించిపోతుంది. శాశ్వతమైన నిధి విశ్వాసికి పరలోకంలో వుంటుంది. దేవుని సేవలో సంపూర్ణ ఆనందం శాంతి మిగులుతుంది. ఈ భావాలన్నీ నన్ను కన్నీటితో క్రీస్తు పాదాలవద్ద నా జీవితాన్ని సమర్పించాను. ఆనాటి నుండి వెనుతిగిరగని అచంచల విశ్వాసంతో సాగిపోతున్నాను. నాన్నగారి సహవాసంతో ఎన్నో ఆత్మీయపాఠాలు నేర్చుకున్నాను. ఎన్నటికీ నా నిర్ణయంనుండి వెనుతిరిగే ప్రసక్తిలేదు. యవ్వనస్తుల రిట్రీటులలో పాల్గొని ఎన్నో బహుమతులు పొందాను. 1998వ సంవత్స రంలో బైబిలు కోర్సు చదవాలని ఆశించి Baptist Bible కాలేజీలో వేదాంత విద్యనభ్యసించి 2002లో Batchelors of Divinity కోర్సు ముగించాను. ఒక క్రైస్తవవ అనాధశరణాలయానికి వార్డెనుగా నుండి ఓర్పుతో సేవచేశాను. నా ఇంగ్లీషు ఉచ్చారణ మంచిగానుండుటచే స్కూలు టీచరుగా నియమించగా 3 నెలలు పనిచేశాను. ఆర్ధికంగా సరిలేక స్కూలు మూయుట ద్వారా ఇల్లు చేరి, AMG, OM లలో సేవ చేయుటకు ప్రయత్నించే రోజుల్లో నాకు వివాహ సంబంధాన్ని ఒక కేరళ పాస్టరుగారు తెచ్చారు. ఆయన జరిగించే మీటింగులకు ఒక అమెరికా యువకుని ఆహ్వానిస్తున్నట్లు తెలిపి, ఇంగ్లీషు మాట్లాడగల్గిన నాకు వివాహము చేసుకొనుటకు ఇష్టమైతే ప్రయత్నించ గలనని తెలిపారు. నాకు అమెరికా వ్యక్తితో ఇంగ్లీషులో మాట్లాడుట కాస్త థ్రిల్లింగ్‌గా, ఆసక్తిగా సరదాగా భావించి మాట్లాడాను. 2003వ సంవత్సరము ఫిబ్రవరిలో మొదటి సారిగా ప్రత్యక్షంగా చూశాను. ఆయన పేరు Walter Poole. మంచి విశ్వాసి. ఇంగ్లీషులో ప్రసంగిస్తారు. మిషనరీ సేవ చేయాలనే దేవుని పిలుపు వున్న వ్యక్తి.

Walter కేరళ పాస్టరుగారి మీటింగులో ప్రసంగించారు. మొదటిసారి చూచిన పుడు నాకు నచ్చలేదు. కానీ అమెరికా సంబంధము వదులుకోవాలనిలేదు. కొన్ని నెలలు ఆలోచించాను. నాన్న, అమ్మ కూడా బాగా ప్రార్థించారు. నాన్న ప్రతిమాటలో వాక్యాను సారంగా ఆలోచన వుండేది.

ఆది 24 : 50.

“ఇది యెహోవా వలన జరిగిన కార్యము ఔనని గాని కాదని గాని చెప్పజాలము” ఈ రీతిగా ఉత్తరాన్ని అమెరికాలోనున్న Walter గారికి వ్రాశారు. ఎందుకో మా ఇద్దరి తల్లిదండ్రులకి సమ్మతమైనదని గ్రహించి సరేనని లోబడ్డాను. 2003వ సంవత్సరము జూలై 17వ తేదీ ఏలూరులో వివాహము దిగ్విజయముగా ప్రభువే జరిపించారు. ఇండియావారు అమెరికా సంబంధము చేసుకొనుట సాధారణ కార్యంగా ఉండేది. ఇది మా తల్లిదండ్రులకు కూడా అమెరికా అల్లుడు దొరుకుచున్నాడని ఆనందపడ సాగారు. బంధువులు, స్నేహితులు కూడా సంతోషించారు. ఆ తర్వాత పెండ్లయిన 15 రోజుల్లో కంబోడియా ప్రాంతంలో మిషనరీలుగా వెళ్ళాము. నేను కేవలము విశ్వాసములో తెలియని ప్రాంతములో అడుగుపెట్టాను.

నా భర్తకు కేవలము క్రీస్తు పరిచర్య చేయాలనే అభిలాష ఎక్కువగా ఉండేది. ఆరోజుల్లో నా తల్లి మాటలు నన్ను చాలా ప్రభావితం చేశాయి. ఎంతో ప్రేమ, వివేకముగల నా తల్లిని 2008లో పోగొట్టుకున్నాను. ఆమె దేవుని సన్నిధిలో ఉన్నదని తృప్తిపడ్డాను. కాని మాటలు నాలో నిలిచివున్నాయి. “అమ్మా, సునీ, ఈ లోకము మనకు శాశ్వతం కాదు. శ్రమలు, దుఃఖం తప్పదు. ఎవరి కన్నీరు వారే తుడుచుకోవాలి. కానీ దేవుడు మన (ప్రకటన 21 : 4) ప్రతి బాష్ప బిందువును తుడిచేవాడు. ఆయనను సేవించుట విలువైన పని. సువార్త ప్రకటించు పాదాలు సుందరములు. ఆయన సేవలో ఆనందిస్తావు. సంతోషంగా జీవించు. భూ దిగంతాల్లో సాక్షిగా నుండాలని ప్రభువు నిన్ను పిలిచారు. గుర్తుంచుకో”

ఆ మాటలు నాలో హృదయ స్పందన కల్గించాయి. నేను ఈ దినాల్లో దైవ సేవలో ఎందరో తల్లులను పొందుకుంటున్నాను. గ్రేస్ విజయ ఆంటీ లాంటి అమ్మలు నాకున్నారు. నాకు సేవలో ప్రోత్సాహాన్నిస్తున్నారు. హల్లెలూయా. అతి స్వల్ప కాలంలో కంబోడియా భాష నేర్చుకొన్నాను. దేవుడే తెలియని అమాయక ప్రజల మధ్య దేవుని గూర్చి ప్రకటించు టలో పరమానందం పొందుచున్నాను. గతంలో కనీసము అచ్చు పుస్తకాలు కొనుటకు 30 రూపాయలు ఖర్చు పెట టలేని స్థితినుండి లక్షలు ఖర్చు చేసి దేశదేశాలు తిరిగి దేవుని సేవించే ధన్యత ప్రభువిచ్చారు.

కేవలము దేవుని ప్రేమించి ఆయన సేవించుటకిష్టపడి ఆయన చిత్తము చేయుటవలననే నన్ను బహుగా దీవించారు. నా భర్త గొప్ప మనస్సుగల గొప్ప విశ్వాసి. నన్ను ప్రేమతో గౌరవిస్తారు, ఆదరిస్తారు. ప్రతి విషయము నాతో సంప్రదించి చేస్తారు. నేను మంచి

భక్తిగల పెంపకములో పెరిగాననియు స్వయముగా దేవుని పిలుపును అంగీకరించానని నా ఆశయాలను ప్రేమిస్తారు. నాకు అందమైన ఇద్దరు బిడ్డలను ప్రభువిచ్చారు. జోసెఫ్, జెరుషాలు ప్రభువు ప్రేమలో పెరుగుచున్నారు.


**ముగింపు :**

మీరు ఈ సాక్ష్యము చదివిన తర్వాత ఎవరైనా దేవుని ఉన్నత పిలుపును గ్రహించి దైవ సేవ చేయుటపట్ల చిన్న చూపు చూడడముగానీ, తక్కువ స్థాయిలోనున్నారే భావం కల్గియుండరాదని నా అభిప్రాయము. (ఫిలిప్పి 3 : 14) "క్రీస్తు యేసునందు దేవుని ఉన్నత పిలుపునకు కలుగు బహుమానముకై గురియొద్దకే పరుగిడుచున్నాను. పరలోక ములో చేయలేనిది భూలోకంలో చేయగలిగేది సువార్తయే. పరలోకంలో పాపులుండరు. మాసిలామణిగారు గొప్ప దైవజనుడు. ఆయన మాటల్లో చెప్పిన గొప్ప సత్యమేదనగా, "దేవదూతలకు లేనిది దైవ జనుని సేవ" ప్రభు యేసుని శిష్యుడనై, ప్రభు సేవలో పాదుకొని ప్రకటింతును లోకములో ప్రభుని ప్రేమ కథ. ప్రతి విశ్వాసికి గురి కావాలి. ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, మినిష్టర్లుగా తాత్కాలిక లోకంలో జీవించిననూ అవి శాశ్వతము కాదు. నిత్య జీవంలో నమ్మకమైన మంచి దాసుడా లేక దాసురాలా అని పిలిపించే బహుమానంకై పౌలు ఎదురుచూచి బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమన్నాడు.

రోమా 8 : 38. మరణమైనా, హింస అయినా ఏదైనా క్రీస్తు ప్రేమనుండి వేరుచేయ లేదన్నాడు. మీరు జీవించడానికి ఏ ఉద్యోగమైనా చేసుకొనవచ్చునుగానీ దేవుని సేవపట్ల ఆసక్తిగా పాలి భాగస్తులుగా ఉండవచ్చు. సంఘు కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. సువార్త సేవ, సంఘసేవ, సేదలకు సహాయం కానుకలిచ్చు ఈ రీతిగా ఎన్నో పరిచర్యలు చేయు అవకాశాలు వినియోగించ వచ్చు. ఆశ గల ప్రాణం దేవుడు తృప్తిపర్చగలడు. ప్రియ చదువరీ, దేవుడు మీకిట్టి మంచి మనస్సునిచ్చి మంచి సాక్షులుగా జీవించాలని నా నిరంతర ప్రార్థన. నాకీ అవకాశమిచ్చి సాక్ష్యము వ్రాయుటకు సహాయము చేసిన గ్రేస్ విజయ ఆంటీకి కృతజ్ఞతలు. దేవుడు మిమ్ములను దీవించుగాక. ఆమెన్.

# 5. స్వస్థపర్చు దేవుని ఆశ్రయించాను.

**- వెంకటేశ్వర్లు, అమెరికా**



నిర్గమా 15:26 : "మీ దేవుడైన యెహోవా వాక్కు విని ఆయన దృష్టికి న్యాయమై నది చేసి ఆయన ఆజ్ఞలకు విధేయులై కట్టడలన్నీ అనుసరిస్తే గుప్తీయుల రోగాలు మీకు రానీయను."

పరిచయం : దేవుని ఘనమైన నామమునకు స్తుతిస్తోత్రము వందనాలు చెల్లిస్తు న్నాను. ప్రభు క్రీస్తుని నామములో మీకు వందనాలు. నా పేరు వెంకటేశ్వర్లు కాలేరు. వరంగల్ జిల్లా తాళ్ళ పూసపల్లి గ్రామములో ఒక హిందూ కుటుంబములో పుట్టి పెరిగాను. మా తల్లిదండ్రులకు మేము యిద్దరము సంతానము. నేను మా చెల్లెలు సునీత. మా చెల్లికి బాల్యంలో 5 సంవత్సరాల వయస్సులో గుండె జబ్బు వున్నదని డాక్టర్లు చెప్పారు. అప్పటికే మా తల్లిదండ్రులకు నలుగురు పిల్లలు పుట్టి చనిపోయారు. మా అమ్మ దుఃఖము అంతులేనిదై ఏమీ తోచని పరిస్థితిలో మమ్ము పెంచింది. మాది చాలా పేద కుటుంబము. వరుసగా నలుగురు బిడ్డలు ఒకరి తర్వాత ఒకరు చనిపోవుటను బట్టి ఏదో దుష్ట ప్రభావముందనే భ్రమతో ఆవూరు వదలి మరొక ప్రాంతంలో కూలీ చేసుకొనేవారు. ఎన్నో చేదు అనుభవాల తర్వాత మేమిద్దరం జన్మించినందున అతి గారాబంగా పెరిగాము. పుట్టిన చెల్లి సునీత గుండె జబ్బు వల్ల మరల మాకు అశాంతి దుఃఖంలో నుండగా మా యింటిలో వేదనను గమనించిన ప్రక్క యింటి వారు మమ్ములను ఓదార్చి ప్రేమతో మాట్లాడేవారు. వారు నమ్మిన క్రైస్తవుల మతంలో క్రీస్తు రోగాలు బాగుచేయువాడని నమ్ముకోమని సలహా యిచ్చారు. అవసరములో ఆదుకునే దేవుడు క్రీస్తని నమ్మి మా చెల్లి నమ్మకంగా వారంతా ప్రార్థించే క్రీస్తు సంఘానికి వెళ్ళుటకారంభించింది. ఆమె నమ్మిననూ నాకు ఈ విశ్వాసములో నాకేమీ ఆసక్తి లేనందున పట్టించుకోలేదు. ప్రప్రథమముగా హిందూ నమ్మకముల నుండి క్రీస్తును వెంబడిచుటకు చాల నిరాకరించినను ఏదో ఒక సహాయం దొరుకునన్న ఆశతో క్రీస్తును ప్రేమిస్తూ చర్చికి వెళ్ళుటకారంభించాము. మా చెల్లికి గుండె జబ్బు ఎక్కువయింది. (ఛీఫ్) ఛీఫ్ మినిస్టరు రిలీఫ్ ఫండ్‌నకు ప్రయత్నించాము. అది రాలేదు. స్థానిక ఎం.ఎల్.ఎ. గారికి మా గోడు వినిపించాము. ఏది ఎట్లున్నా, ప్రార్థనా మందిరానికి క్రమము తప్పక వెళ్ళేవారం. అద్భుతంగా మా అందరి ప్రార్థనలు ప్రభువు ఆలకించి మా చెల్లికి అధికారుల ద్వారా ఆపరేషన్ వసతి ఏర్పాట్లు జరిగింది. చివరకు పూర్తి స్వస్థత చేకూరింది. యీ గొప్ప అద్భుత అనుభవం



కేవలం క్రీస్తును నమ్ముట వలనని గ్రహించి మరింత గొప్ప విశ్వాసంతో క్రీస్తును ప్రేమించుట కారంభించాము. నా పరిస్థితి ఎప్పుడూ నీరసంలో బాధలు షుగరు వ్యాధితో నుండు రోజుల్లో 1997లో బాగా జ్వరం వచ్చింది. ఆ బాధలు తగ్గిన వెంటనే మోకాలినెప్పి ఆరంభ మయింది. మోకాళ్ళు బిగిసిపోయి ముడుచుకొను స్థితి లేదు. దీనికి ప్రత్యేక ఆపరేషన్ చెయ్యాలన్నారు. యీ రోగానికి లక్ష లేదా 75 వేల రూపాయల ఖర్చు కావచ్చునని అంచనా వేశారు. కూలీ చేసుకొని బ్రతికే మా తల్లిదండ్రులు ఏ రీతిగా ఖర్చులను ఎదుర్కోగలరు? ఏమీ దిక్కుతోచని స్థితిలో నలిగిపోయాం. నా భార్య మీనా ప్రత్యేక శ్రద్ధ వహించి డాక్టర్ల సహకారం అర్థించింది. నా భార్య అక్క శర్మిలీ యేసును నమ్మిన విశ్వాసి. ప్రభువును నమ్మితే మంచి జరుగునన్న ఆశతో మమ్ములను నమ్ముకోమని ప్రోత్సహించింది. మేము దైవజనులైన రాజారెడ్డిగారి ద్వారా నూనెతో ప్రార్థన చేయించుకొన్నాను. దేవుని ఆశ్రయించగా కొద్దిరోజులలో యేసు ప్రభువు నా పట్ల దయ చూపించనై యున్నారని మా తల్లిదండ్రులకు తెల్పారు. మీ బిడ్డకు మంచి మార్గం చూపించి రక్షిస్తారు. ఆయన నేనే మార్గం. సత్యం. జీవమని నమ్మాలి అన్నారు. నాకు షుగర్‌వ్యాధి వున్నదని తెలుసు కున్నది. 1997 సంవత్సరంలో జ్వరం వచ్చి తగ్గలేదు. నాకు వివాహం కాలేదు. షుగర్ వ్యాధి ఉన్నదన్నారు. నా చెల్లి గుండె బాధ, నా షుగర్ వ్యాధి వల్ల మరలా దుఃఖంతో శ్రమలను ఎదుర్కొన్నాము.

ఆ తర్వాత నా భార్య అక్క నడిపింపులో వెళ్ళిన ప్రార్థనలో "బాబూ వెంకట్, ప్రభువు నిన్ను స్వస్థపర్చుశక్తిమంతుడు. ఎవరి సహాయము లేకుండా నడుచుట మీరు చూస్తారు. అద్భుతము జరుగు సమయమిదే" అన్నారు. ఆ క్షణంలో ప్రభువు నన్ను తాకి స్వస్థపరచారు.

ప్రయిజ్ ద లార్డ్ : నా కుటుంబం ఆర్థిక పరిస్థితులు పోషణ మొత్తము నాపై పడింది. నా భార్యకు గతంలో సాయిబాబాపై నమ్మకముండేది. కానీ ఫలితం లేదని గ్రహించి అందరం నమ్మిన క్రీస్తును ప్రేమించుట కారంభించింది. ప్రభువు దయవల్ల ఆమెలో నమ్మకం కల్గి క్రీస్తును ప్రేమిస్తుంది. దగ్గరలో నున్న స్వస్థత ప్రార్థనలకు ప్రాధాన్యత నిచ్చిన దైవమందిరానికి అందరమూ వెళ్ళి క్రీస్తును ఆరాధించే వారము.

యీలోగా నా స్నేహితులలో కొందరు అమెరికాలో ఉద్యోగంలో చేరిపోయారు. నాకయితే ఆశ ఉంది. నాకు సహాయము చేయు వారెవరూ లేరు. వీసా రావడం గొప్ప అద్భుతం కావాలి. అనుకోని రీతిగా నేను నమ్మిన గొప్ప దేవుని ప్రణాళికలో నున్నందున నా తలాంతులు గుర్తించి ప్రతిభ గలవారు అమెరికా ఉద్యోగానికి అర్హత పొందగలరని తలంచి, అధికారుల ప్రోత్సాహంతో అమెరికాలో ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకొనుట కనిపెట్టుటలో దేవుని

ప్రార్థించుకున్నాను. ప్రభువే నాకు అనుకూలతనిచ్చి వీసా కొరకు ఆహ్వానించగా, నాతో వచ్చిన వారిని నిరాకరించగా నాకు మాత్రం లభించిన వీసాను బట్టి చాల ఆశ్చర్యపడి దేవుని స్తుతించి ఘనపర్చాను. కొద్దిరోజుల తర్వాత మా అధికారుల సహకారం ప్రోత్సాహంతో వీసాకై అమెరికా ప్రయత్నించాను. ఫిలిప్పీ 4 : 13 : "నీలో తలాంతులున్నాయి. తప్పక ప్రయత్నించు" అనగానే నన్ను బలపర్చువానియందే సమస్తము చేయగలను అనే ధైర్యంతో అమెరికాలో ఉద్యోగం పొందాను. ఈ అనుభవం కేవలం దేవుని కృప. దేవుని దయవల్ల నాకు ఉద్యోగం వచ్చిందని గ్రహించిన నా స్నేహితులు, వారు కూడా ప్రార్ధించి ఉద్యోగాన్ని పొందారు.

2007 సంవత్సరము డిసెంబరులో అమెరికాలో ప్రవేశించాను. ఒక్కసారి మాత్రం స్వదేశము ఆంధ్రప్రదేశ్ వచ్చి వెళ్ళాను. చాలా ఖర్చు అయినందున అప్పుల పాలయ్యాను. ఉద్యోగములో జీతం చాలేది కాదు. చాల దుఃఖపడ్తూ ఉండేవాడిని. మొదటిగా దేవుడికి ప్రాధాన్యతనిస్తూ అప్పులను తొలగించమని ప్రార్ధించేవాడిని.

మెల్లగా ప్రభువు నా దీన ప్రార్ధన ఆలకించగా అప్పులన్నీపోయాయి. గతంలో నాకు షుగరు వ్యాధి గుర్తించిన రోజుల్లో వచ్చిన రక్తపు గడ్డలు తిరిగి వచ్చాయి. చాల బాధపడేవాడ ిని. తిరిగి ఇండియా చేరాలని ఆశించాను. ఎందుకో ఎంత దిగులుగా నున్నను క్రీస్తును ప్రేమించుట మానలేదు. నా బలహీన స్థితిని బట్టి ప్రత్యేక ఆస్పత్రిలో నార్త్ కారోలీనాలో వైద్యం చేయించుకొనే అవకాశం కల్గింది. నా శరీరంలో గడ్డలు 5 ప్రత్యేక స్థానంలో ఉన్నాయి గనుక ఆపరేషన్ అవసరమన్నారు. వారికి నర్సింగ్ హోమ్ లేనందున నాకు చాల ఇబ్బందిగా ఉండగా చాల ప్రాధేయపడి వేడుకున్నాను. నా గోడు విన్న డాక్టరు గారి మనస్సును ప్రభువే తాకినందున వెంటనే రికమెండేషన్ ద్వారా డ్యూక్ యూనివర్సిటీ హెల్త్ సిస్టమ్‌లో చేరాను. ఒంటరిగా 25 రోజులు గడిపాను. నా బాధను ఒక్క దేవునిలో తప్ప ఎవరితో చెప్పలేదు. నాకు సన్నిహితమిత్రుడు ప్రభాకరరెడ్డి నన్ను చాలా ప్రేమిస్తూ ధైర్యం చెప్పేవాడు. అతను అవసరంలో ఆదుకున్న స్నేహితుడు అనుకొనే భుజము వంటివాడు. నేను హృదయానుసారుడైన స్నేహితుని ఆప్యాయత అనుభవించాను. నా ఆస్పత్రి చికిత్స నిమిత్తము నేను కట్టవలసిన సొమ్ము దాదాపు 10 లక్షల రూపాయలు మరలా తీవ్ర ఆందోళన ఆరంభమయింది. నేను చాల ధైర్యంలో నున్నట్లు నా అందరితో ప్రేమగా మాట్లాడేవాడిని.

నాలోనున్న వేదనను గ్రహించిన ఒక వ్యక్తి నాకు మంచి సలహానిచ్చారు. అది కేవలము ప్రార్ధన ద్వారా దేవుడు వ్యక్తులనుపయోగించి సమయోచిత సహాయాన్ని దయచేయు కృపగలవాడు. నేను ప్రార్ధన చేసుకొని చారిటీ ట్రస్టు వారికి నా దీనస్థితిని విన్నవించుకున్నాను.



నా చెల్లి సునీత చాల గొప్ప విశ్వాసి. ఆమె చికాగోలో పాస్టరుగానున్న అజరయ్యా గారు, శశికళ గార్ల రక్షణ స్వరం ప్రోగ్రాము వినుట ద్వారా ఆమె విశ్వాసము అధికము కాగా ఎంతో ఆనందంతో నన్ను వారికి పరిచయం చేసింది. వారి అవిరామ కృషితో ఎంతో దిగ్విజయంగా సాగుచున్న సెల్‌ఫోన్ ప్రార్ధన ద్వారా అందరి విశ్వాసుల సహవాసం ఎంతో ఆనందపరుస్తుంది. వివిధ ప్రాంతాలవారు ఆదివారం ఆరాధనలో ఫోను ద్వారా ఏకీభవించి ప్రార్ధించు ధన్యత చాల గొప్పది. నా పరిస్థితులన్నీ వివరించగా వారిద్దరితో పాటు శుక్రవారం వేళ విజ్ఞాపన ప్రార్ధనలో నా పేరు సమోదయింది. సాధ్యమైనంతవరకు ప్రార్ధనలో ఏకీభవించి ఆత్మీయ మేలు పొందుచున్నాను. దీనికి గుర్తుగా నాకు వచ్చిన ఉత్తరంలో నీవేమీ బాకీలేవు. ఏ బిల్లూ కట్టనవసరం లేదు అన్నారు. హల్లెలూయ. ప్రభువు మహాదయ నాపై నిలిచింది. సెల్‌ఫోను బృందంతో స్తుతించి నా దీన సాక్ష్యాన్ని వివరించగా అందరూ ఆనందించారు. విశ్వాసంలో ముందుకు సాగుచున్నారు.

పాస్టరు దంపతుల ప్రార్ధన, హెచ్చరికలు వారి ఆప్యాయత నాకు మా చెల్లికి తల్లిదండ్రులకు ఎంతగానో ఆదరణ నిచ్చేవి. రెండవదిగా ఏ సమస్య మమ్ములను బాధించిననూ, ఏ సమయంలోనైనా ఏ అవసరంలో నైనా యేసు చాలును అనే నినాదాన్ని ప్రయోగిస్తూ ప్రార్ధన విజ్ఞాపనలు అందించగా ప్రేమలో భారంతో అందరూ నా సంక్షేమం కొరకు ప్రార్ధించుట గొప్ప అనుభవం. ఒకసారి మా అమ్మకు నాన్నకు చాలా బాధపడే వ్యాధులు సంభవించగా ఫోను ద్వారా ప్రేయర్ సెల్‌ను సమీపించాము. దేవుడే చూచువాడు అని నమ్మకము వెంటనే స్వస్థత లభించింది.

నా జీవిత గమ్యం యేసే. నా వ్యధలందంతా యేసే తగిన జవాబునిచ్చి విడిపించి ఆదర్శిస్తున్నారు. నా జీవితంలో మరణ పర్యంతరము క్రీస్తును వెంబడించాలి. ప్రార్ధించాలి. సహవాస బలం పొందాలి. వాక్యధ్యానాన్ని నిరంతరం చేయాలి. యిది దేవుని ఉపకారం.

అపొస్తుల కార్యం : 10 : 36 : అందరికీ ప్రభువే. అతి పేదరికంతో అసహాయస్థితిలో అనారోగిగా నున్న నా పట్ల దయ గొప్పది. సంతోషం శాంతికి నిలయం క్రీస్తే. సంతోషం పొంగుచున్నది. యేసు నన్ను రక్షించిన నాటి నుండి నేటివరకు సంతోషం పొంగు చున్నది. ఆమెన్. హల్లెలూయ.



# 6. మాట్లాడే దేవుని శక్తిని గుర్తించాను

- భోగి శాంతారావు

1 కొరింధి 1 : 24. "పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును, దేవుని జ్ఞానమునైయున్నాడు"

పరిచయము :

నేను పుట్టుకతో క్రైస్తవుడను కాను. లక్షాధికారులైన ఉన్నత కులంలో వ్యాపారస్తుల కుటుంబంలో జన్మించాను. మద్రాసులో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి విశాఖలో మైహోం బిల్డర్స్ అనే నిర్మాణ సంస్థకు అధిపతిగా నుండి నవోదయా స్టీల్ ట్యూబు ఫ్యాక్టరీకి మేనేజింగ్ డైరెక్టరుగా నిలిచాను. తాతముత్తాతలు సంపాదించిన గొప్ప ఆస్తితో బంగారు, వెండి విగ్రహాలతో దైవభక్తి కల్గి డబ్బే దేవుడనే భ్రమలో గడిపాను.

అకస్మాత్తుగా నేను నిర్మించిన ఐదు అంతస్తుల భవంతి కూలిపోయింది. ఒక కుటుంబం మరణించసిద్ధంగా నుండగా నేను పేద సేవకురాలి అద్భుత ప్రార్థనద్వారా క్రీస్తును నమ్మి, జైలులో 3 రోజులుండి అవమానము మధ్య క్రీస్తును ఆశ్రయించి విడుదల ద్వారా క్రీస్తు అనుచరుడనై క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను.

నేను నమ్మిన క్రీస్తు ఆపత్కాలములో మొర్రె పెడితే అద్భుత ఆశ్చర్య కార్యాలు చేసి రక్షించగల సమర్థుడని సాక్ష్యమిస్తున్నాను. నా జీవితంలో యదార్థముగా "నా కనులతో దేనిని చూశానో, నా చెవులతో దేనిని విన్నానో, నా చేతులతో దేనిని తాకానో ఏమాత్రం అబద్ధానికి తావులేకుండా దానినే ప్రకటించాలని ఆశపడుతూ అనేక ప్రాంతాలలో పునరు ద్ధానుడైన క్రీస్తు యేసును ప్రకటిస్తున్నాను. శక్తిచే కాదు. బలముచే కాదు. దేవుని ద్వారా ఆత్మద్వారా నా జీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకుంటున్నాను. విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల మధ్య చిప్పకూడు తింటూ మరణానికి ఎంతో దగ్గరగా నున్న ఈ దీనుని రక్షించి ఈ సాక్ష్యం వివరించడానికి మార్గదర్శి అయిన పరిశుద్ధాత్మ దేవునికి అంకితం చేసిన పుస్తకమునుండి సేకరించి క్లుప్తంగా వ్రాసే ఈ సాక్ష్యం అనేకులకు ఆత్మీయ మేలు చేకూర్చుటకు దీనంగా ప్రార్థిస్తున్నాను.

అపో 13 : 22. దావీదు దేవునికి ఇష్టానుసారుడై నా ఉద్దేశములన్నియు నెరవేర్చునని అతనిని గూర్చి దేవుడు సాక్ష్యమిచ్చారు. మరణము తప్పించుట దేవుని వశము. నా సాక్ష్యము మీ హృదయాల్లో ఆత్మీయ అగ్నిని రగిలించాలి. కోత విస్తారంగా ఉంది. చివరి దినాల్లో యదార్థ సాక్షులు సేవకులు లేవాలి. దేవుడు చేసిన మేలులు, ఉపకారాలు, ఒకరితోనొకరు చూపుకొని దేవునిలో స్థిరపడాలి. మరణాంతమువరకు తల ఎత్తుకునే బిడ్డలుగా ఉండాలి.



## నా సంపూర్ణ సాక్షి వివరణ

నా పేరు భోగి శాంతారావు. ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లాలోని వీరఘట్టం అనే గ్రామము. మా తాతగారు భోగి గంగయ్య గారు గొప్ప వ్యాపారవేత్త. శ్రీమంతులు. మా నాన్న శ్రీరామమూర్తిగారు. అమ్మ శశిరేఖమ్మ. నేనే ప్రథమ సంతానము. నాకు ముగ్గురు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళున్నారు. చదువు కన్నా వ్యాపారమునకు ప్రాధాన్యతనిస్తూ గడిపాము. నాకు గల అవగాహనతో మగవాని జీవితంలో రెండే చోట్ల మలుపుంటుంది. విద్య మరియు భార్య. (సామెతలు 8 : 14) ఆలోచన చెపుటయు లెస్సైన జ్ఞానమునిచ్చుట దేవుని వశమేగనుక నాకు మద్రాసులో ఇంజనీరింగు చదివే పుణ్యత ఆ దేవుడే ఇచ్చారు. నా భార్య మాధవి. డిప్యూటి కలెక్టరుగారి అమ్మాయి. బాల్య స్నేహితురాలు. కాథలిక్ మతస్తురాలు. వివాహానికి ఆటంకాలు ఎదురయ్యాయి. మా కులం మరొక అమ్మాయిని నిశ్చయించాక నేను అందరినీ వదులుకొని సంపదకు దూరమై కష్టాలుపడి నా స్నేహి తురాల్ని వివాహం చేసుకొన్నాను.

(సామెతలు 18 : 22, 19 : 14) భార్య దొరికినవారికి మేలు దొరికింది. గృహము విత్తము పితరుల స్వాస్థ్యము. సుబుద్ధి గల భార్య యెహోవా దానము.

చిన్న ఉద్యోగముతో ఆరంభించి అంచలంచలుగా ఒక సంస్థలో వాటాదారునిగా మిగిలాను. చిన్న గృహము పొందాను. యజమాని నా నమ్మకత్వము వల్ల మొత్తము బాధ్యతలన్నీ నాకే ఇచ్చేశారు. స్టీలు ప్లాంట్‌లో పనిచేసేవాడ్ని. శశికాంత్, శశిప్రియ అను బిడ్డలు దేవుడు అందించిన బహుమానాలు.

ఒక ఖాయిలాపడిన పరిశ్రమకు ఇంజనీరుగా నిలబడ్డాను. జగదాంబ సెంటరులో డాబా గార్డెన్‌లో స్థిరపడ్డాను. షిరడీ సాయిబాబా ఆలయాన్ని కూడా నిర్మాణం చేశాను. స్వంత వ్యాపారాల్లో తీరక లేకుండా ప్రయాణము చేస్తున్న రోజుల్లో ఒకసారి చదువుకుం టున్న విద్యార్థి నాతో దేవుని గూర్చి సువార్త చెప్పసాగాడు. యేసు నరకం నుండి తప్పించు రక్షకుడు అన్నాడు. అందరి దేవుళ్ళలో యేసు ఒకరేగా అన్నాను.

ఏ పని పాటలు చేయని సోమరిపోతులకు బైబిలు పోషణకై ఉపయోగిస్తుందనే భావంతో ఉండేవాడిని ఆరోజుల్లో. అతి భయంకరమైన దినం నా జీవితాన్ని తారుమారు చేసింది. అది 2000వ సంవత్సరము ఫిబ్రవరి 27వ తేదీ అర్ధరాత్రి 2 గంటల సమ యంలో ఫోను వచ్చింది. నేను నిర్మించుచున్న 90 లక్షల ఖరీదు గల ఒక భవంతి కుప్పకూలి నేలమట్టమయింది. నా కుటుంబమేమైపోతుందోనని గట్టిగా అరుస్తూ పిచ్చి చేష్టలు చేస్తున్న భార్యను చూస్తూ నేను దిగ్భ్రాంతుడనై పూజా గృహంలోకి పరుగులు తీశాను. ఎంత ప్రార్థించినా జవాబు లేదు. 40

ఏళ్ళ పూజలన్నీ ఏమయ్యాయి. పిచ్చివాడిలా తలను బాదుకుంటూ రక్షించండి. మాట్లాడండి. అని దేవతలను కోరుతూ కేకలు వేశాను.

(ద్వితి. 4 : 15) "హోరేబులో యెహోవా అగ్ని జ్వాలలమధ్యనుండి మాట్లాడిన దినమున మీరు ఏ స్వరూపాన్ని చూడలేదు"

(కీర్తనలు 115 : 4 – 5) వెండి బంగారు విగ్రహాలు నోరుండియు పలుకవు. మాట్లాడవు. జీవము గల దేవుడు క్రీస్తని నిరూపించుకోగల సమయాన్ని ఎదుర్కున్నాను.

నేను అరుస్తున్న అరుపులకు ప్రక్క ఇంటిలోనున్న మా వదినగారి రెండవ కుమార్తె శోభారాణి "నీ కుటుంబాన్ని కాపాడగలవాడు, మానవులతో మాట్లాడే జీవముగల దేవుడొకడున్నాడు, ఆయనే యేసుక్రీస్తు" అని చెప్పి అక్కడే మోకరించి ప్రార్థించింది. అదే ప్రప్రథముగా క్రీస్తును సేవిస్తూ ప్రార్థించిన అమ్మాయి ప్రార్థన విన్నాను. అసలు పడిన స్థలం చూడనాశించి ఎల్.ఐ.సి. బిల్డింగు చేరాము. అప్పటికే అగ్నిమాపక దళాలు బ్లింకర్లు, లైటు పెట్టి సైరన్లు మ్రోగుతున్నాయి. జిల్లా కలెక్టరు, పోలీసు కమీషనర్‌గారు మునిసిపల్ కమీషనర్‌గారంతా విచ్చేశారు. నా ఆఫీసు రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో 5 అంతస్తుల భవంతి క్రిందుగా నాలుగు నిండు ప్రాణాలు ఇరుక్కునిపోయి యుండుట మమ్ములను త్వరగా బయటకు తీసి కాపాడి రక్షించండి, చావుబ్రతుకుల మధ్య వున్నామన్నారు.

**ఆత్మహత్యా ప్రయత్నం - ప్రభువు దర్శనము**

అంతలో పోలీసులు, ఫైర్ సర్వీసువారు అనేకమైన స్తుతులు, సేనాలు, గుణపాలు, పారలతో వారి నలుగురిని కాపాడాలని ప్రయత్నాలు చేయసాగారు. 2 బుల్‌డ్రోజర్లు క్రేనులు వచ్చాయి. రాత్రంతా ప్రయత్నించారు. వారి బంధువులు బెదిరింపులు భయం కల్గించాయి. ఆ నలుగురు చనిపోతే నాకు మరణశిక్ష తప్పదు. ఉరిశిక్ష వేయాలని జనాలు నాపై ఉమ్మివేస్తూ దూషించసాగారు. నేనిక ఆత్మహత్యా ప్రయత్నంలో ఆఫీసుకు వెళ్ళగా నా వాచ్‌మేన్ భార్యకు దర్శనములో నేను ఆత్మహత్య చేసుకొనబోవునట్లు ప్రభువు చూపించగా పరుగున వచ్చింది. ఆఫీసు తలుపు తట్టింది. నన్ను ఆపింది.

"అయ్యగారూ, ఆత్మహత్య చేసికొనినంత మాత్రామున మీ 5 అంతస్తుల భవంతి మరలా పైకి వస్తుందా? మీ కుటుంబ పరిస్థితి బాగుపడుతుందా? భర్త తాగుబోతో, దొంగో, వ్యభిచారో చివరకు జైల్లో ఉన్నా సరే ఇంటికి వస్తాడు. భార్యాబిడ్డలతో జీవిస్తాడనే ఆశతో భార్య జీవించగలదు. చనిపోతే విధవరాలై దుఃఖిస్తుంది. ఆమెకూడా మీవలె చనిపోతే పిల్లలు బిచ్చగాళ్ళుగా మిగులుతారు. ఆలోచించండి. ఆమె తన అనుభవ సాక్ష్యము తెలిపింది. బాధలో వున్నందున శ్రద్ధగా వినగల్గాను.



"అయ్యా, మీకు చెప్పే జ్ఞానము నాకులేదు. మేము హిందువులము. గొల్లజాతి మాది. మాకు చాలాకాలము సంతానము లేదు. మీరిచ్చిన సొమ్ముతో వ్రతాలు, పూజలు చేశాము. తీర్థయాత్రలు తిరిగాము. 3000 రూపాయలు చొప్పున ఏడు సంవత్సరాలు గడిపాము. పనిచేసేవారిలో ఒకమ్మాయి యేసుప్రభువు గొప్ప దేవుడు, అడిగింది ఇస్తాడు అని చెప్పి ప్రార్థన చేయుట నేర్పింది. క్రైస్తవ పాస్టరుగార్ని పరిచయం చేసింది. ఉపవాసంతో ప్రార్థిస్తే సంతానం ఇస్తాడు. స్వయంగా మాట్లాడే సజీవ దేవుడన్నారు. యేసు నాతో స్వయంగా మాట్లాడి ప్రభువు చెప్పిన రోజు నాకు బిడ్డ పుట్టాడు. మీకు కూడా చెప్పాను. పనివారంతా తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు కదాండీ" అంది.

ఛీ పో, దేవుడు మనిషితో మాట్లాడగలడా అని చిరాకు పడ్డాను. వెంటనే ఉన్న పాటున ఆమె మోకరించి ప్రార్థించింది. ఘనులను సిగ్గుపర్చుటకు వెఱ్ఱివారిని ఎన్నుకొనుట ఇదేనా!

(కీర్తనలు 65 : 2) "యేసయ్యా! నీవు సర్వ సృష్టిని సృష్టించిన దేవుడవు. ప్రార్థనలు ఆలకించే దేవుడవు. మా ఓనరమ్మగారు, అయ్యగారు మరణానికి సిద్ధంగా ఉండే రీతిగా పిచ్చి పట్టి వున్నారు. మరణ దూత నుండి రక్షించండి" దీనంగా కన్నీరు కారుస్తూ భారంతో రెండు చేతులు పైకెత్తి పూర్ణ హృదయంతో ప్రార్థన చేస్తుంది. ఆమె ప్రార్థన నా రాతి హృదయాన్ని కరిగించసాగింది. పరాయిదైనా నాకోసం, కపటం లేనిదై, నిజమైన కన్నీటి ప్రార్థనే చేస్తుందేమిటి? నిజంగా ఈమె దేవుడు మాట్లాడే దేవుడేనా, రాయినా కాదు, చెట్టును కాదు, బొమ్మను కాదు, అద్భుత ఆశ్చర్యకార్యాలు చేసే జీవముగల దేవుడను అని చూపుచున్నది. నాకు కనీసం నా మరణం ముందు ఆ దేవుడు నాతో మాట్లాడితే చాలు నేను ప్రశాంతంగా చనిపోతానని ఆశించాను. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరుచువాడే నా దేవుడు యేసయ్య అయ్యగారూ, మీరు పడిపోయిన బిల్డింగు దగ్గరకు వెళ్ళండి అని నన్ను హెచ్చరించింది. చేసేదేమీ లేక నేను ఆ బిల్డింగు సమీపిం చాను. అప్పటికే వేలాది జనాలు గుమిగూడి వున్నారు. పత్రికలవారంతా కెమేరాలు, ఫోటోలతో హడావుడిగా ఉంది. తిట్లు పరంపరతో నలిగిపోయాను. ముఖంమీద పడిన ఉమ్మి తుడుచుకుంటూ కన్నీటితో రెండు చేతులు పైకెత్తి అరిచాను "ప్రభూ, అసలు దేవుడు అనేవాడివి వుంటే ఒక్కసారి నాతో మాట్లాడు. నేను వెంటనే చచ్చిపోతాను" యిలా మాట్లాడి భవంతి వెనగ్గా నడుస్తూ వుండగా ఆశ్చర్యకరమైన వింతగల స్వరం విన్నాను. "ఇక్కడ ప్రయత్నించు" రెండుసార్లు ఇదే మాట విన్నాను. స్పష్టంగా వినిపించింది. ఎవరో ఆకాశంనుండి ఉరిమినట్లుంది. నా చుట్టూవారంతా వింటున్నారు. నేను తిరిగి ప్రయత్నించాను. ఎవరు మాట్లాడుచున్నారో చెప్పండి. నిజంగా దేవుడవైతే ఎక్కడ ప్రయత్నించాలో చూపించి తప్పక ప్రయత్నిస్తాను. "ఇలా మాట్లాడి క్రిందకు చూసేసరికి అద్భుతంగా ఒక మెరుపులాంటి వెలుగువచ్చింది. రెండు నిమిషాలు షాకు

తిని మనిషిని కాలేకపోయాను. శరీరమంతా తిమ్మిరి అయి స్పర్శ కోల్పోయాను.

దేనితో ప్రయత్నించాలో ఆలోచనలో వుండగా సమీపంలో గునపము కన్పించింది. ఎప్పుడూ శ్రమ ఎరుగని నేను బలంగా కన్నం చేయాలని కొట్టుటనారంభించాను. నా డ్రైవరు నాకు సహాయ పడ్డాడు. ఎన్నో లక్షల పరికరాలతో సాధించలేనిది గుణపము చేయ గలదా? అని అంతా అన్నారు. మెంటలు వచ్చిందన్నారు. దేవుడు అద్భుతము చేస్తాడని నమ్మి 7 నుండి 8 అడుగులు సొరంగములా త్రవ్వాము. ఇద్దరము అలసిపోతున్నాము. ఎవరైనా సహాయపడండి అని ప్రాధేయపడగా ఇద్దరు పోలీసువారిని సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు పంపారు. వేలమంది చూచుచుండగా మేము త్రవ్విన సొరంగముగుండా దేవుని యదార్థమైన మాట చొప్పున ఒక భార్య గొలివి సుశీల, భర్త గొలివి కృష్ణ వారి సంతానమైన పావని, రాజ్యలక్ష్మి 2, 3 సంవత్సరాల పసిపిల్లలతో బ్రతికి బయటపడ్డారు. అధికారులంతా చూచుచుండగా నలుగురు సజీవులుగా అందరికీ కనిపించుట దేవుడు చేసిన గొప్ప అద్భుత కార్యము. దేవుని శక్తిని చూచి ఆశ్చర్యపోతున్నారు.

ఈ టి.వి., జెమిని వారు కెమేరాలతో వచ్చి చేరారు. ఒక సంచలనాత్మకమైన వార్తగా ప్రకటించారు. డాక్టరు స్కేన్ చేసి ఏమీ గాయాలు లేవన్నారు. 60-70 అడుగుల ఎత్తుగా నున్న 5 అంతస్తుల బిల్డింగు క్రింద నలుగురు సజీవంగా బ్రతికి వుండుట గొప్ప ఆశ్చర్యకార్యమే. యుగ సంబంధమైన దేవత గ్రుడ్డితనం కల్గిస్తుంది కదా! నా దేవతలే రక్షించారని భ్రమపడ్డాను. ఎదుటి ప్రాంతంలో టీ కొట్టువాడు తప్ప త్రాగి చనిపోయాడు. ఐ.పి.సి సెక్టరు 304 ఎ కేసు బుక్ చేశారు. జామీను మీద పోలీసుకేసు నుండి విడుదల పొందనాశించాను. జైలు బెంచీపై నుండి ఆలోచించగా నా పూజలలో ఏదైనా దోషముందేమోనని కాశీ వెళ్ళి పరిహారం చేసుకోదలచాను. అకస్మాత్తుగా నా కేసును గణనలోనికి తీసుకొని చేతులకు బేడీలు వేసి ఇంటరాగేషన్ ద్వారా ప్రశ్నలతో వేధించసాగారు. రాష్ట్రమంతా కాదు దేశమంతా భవనం కూలుట గూర్చి ప్రచారం చేయుట జరిగింది. ఎందుకు కూలింది? నిర్మాణలోపమా? సాంపిల్స్ పరీక్షించాలి. కస్టడీలో నన్ను ఉంచుటకు నిర్ణయించారు.

**జైలు ప్రవేశము**

టీ కొట్టు అప్పారావు చనిపోయినది తారుమారు చేసి మా పనివాడని తప్పుడు కంప్లైంట్ ఇచ్చారు. నా పలుకుబడి పనికి రాలేదు. అనేక నేరస్తులలో నన్ను బట్టలు పెరికివేశారు. డ్రాయరుతోనున్న నేను చీమునెత్తురు లేదా నేనింకా సిగ్గులేకుండా ఎందుకు బ్రతికి ఉన్నాను? అని ఆలోచనలోనుండగా కర్ర దెబ్బ పడింది. జైలులో ఖైదీలు 12 గంటలు లాకప్‌లోను, 12 గంటలు పనిచేయుటకు బయట రోడ్డు తుడుచుట, ఆకులు, చెత్త ఏరడం చేయిస్తారు. దుర్వాసన గల ప్రాంతంలో జీవించాను. సిమెంటు బల్లపై గోనెపట్టాలాంటి నారతో జంబుకానా ఇచ్చారు. ఆకలినొప్పి ఆరంభమైంది. అల్యూమినియం చిప్పలో నల్లని తెల్లని మరకలతోనున్న చిప్పలో భోజనము పెట్టారు. దోమలు, పురుగులు కన్పించాయి. ఆత్మహత్య చేసుకోవాలనిపించింది.



**దైవదర్శనము**

గతంలో హిందూ దేవతలకై చేసిన మంత్రాలు, జపాలు చేయసాగాను. చివరకు దేవుడంటూ వుంటే నేను మరణించేలోపు కనిపించాలి అని ప్రార్థించాను. ఒక గంట తర్వాత ఆశ్చర్యంగా అద్భుతంగా నా కళ్ళముందు తెల్లని వెలుగు దిగిరావడము చూశాను. ఆశ్చర్యం, భయం రెండూ కలిగాయి. తెల్లని వెలుగులో తెల్లని బట్టలు ధరించిన వ్యక్తిని చూసి భయపడ్డాను. యేసుక్రీస్తు ప్రభువుగా గుర్తించాను. నేనెన్నడూ ఆయన పేరుపెట్టి ప్రార్థించలేదు. “యేసు ప్రభువా, చూడండి, నేను నీ కోసం ప్రార్థించలేదు. నీవు నా దేవుడవు కావు వెళ్ళిపో” అన్నాను. ఆతర్వాత నిద్రపోయాను. ఒక కల వచ్చింది. కలలో నేను వాడిన గుణపము ద్వారా నలుగురు వ్యక్తులను రక్షించిన వస్తువును తెల్లని బట్టలున్న వ్యక్తి ఎర్రగా కాల్చి పదునుచేస్తున్నాడు. అర్థం కాలేదు. అంతలో నేరస్తులు టెర్ర రిస్టులతో నన్ను చేర్చారు. అనిల్ కుమార్ అనే 3 జిల్లాల అధికారిని చూశాను.

గ్యాస్ కనెక్షన్ల దొంగతనంలో నేరస్తుని చేశారట. ఈ బాధలెన్నో పడాలా అని ఆలోచించే సమయంలో తెల్ల వెలుగు కనిపించింది. తెల్ల బట్టలు వేసుకున్న వ్యక్తి దిగి వస్తున్నారు. “యేసు ప్రభువు నన్నెందుకు శోధిస్తున్నావు?” అన్నాను. నాలో నేను మాట్లా డుట సెంట్రీ గమనించాడు. అంతలో రమణయ్య మాస్టారనే నేరస్తుడిని తెచ్చారు. నీవే దేవుడవైతే నా చేతులతో తాకి పట్టుకునే గుర్తు చూపాలి అని అడిగాను. ఆ తర్వాత నాకిచ్చిన సిమెంటు బెంచీ పైనా బట్టలు పెట్టు సమయంలో షాక్ తగిలినట్లు వణికి పోయాను. నమ్మలేని నిజము ఏదనగా బెంచీపై పరిశుద్ధ గ్రంథము ఉంది. చెమటలు పట్టి శరీరం వణకుతుంది. కుల గర్వంతో, ధన గర్వంతో, విద్యా గర్వంతో నాకేమికొదువ అని విర్రవీగిన నేను కళ్ళ కావరంతో తాకిచూస్తే నమ్ముతానన్న తోమావలె అడిగానా అనుకున్నాను. దానికి తాకాలంటే భయపడ్డాను.

యేసు నాకొక చిత్రానుభవాన్నిచ్చారు. నా చిన్నతనంలో చేసిన పాపాలన్నీ టీ.వీలో చూపినట్లు చూశాను. మరొక గొప్ప అనుభవంగా చిన్ననాటి కాలండరు 1వ తేదీ తర్వాత 3వ అంకె చూపిస్తూ దాని క్రింద నెలమాత్రం విడుదల అని వ్రాయబడి వుంది. కాలము 3 గంటలా? కాదు ఆ తర్వాత యేసు ప్రభువుని చూశానని ఖైదీలలో క్రైస్తవులను కనుగొని చెప్పాను. దేవుని

స్తోత్రం అన్నారు. (యోహాను 4 : 29) మన పాపాలన్నీ చూపించి క్షమాపణ కోరతారు మన దేవుడు అన్నారు. పశ్చాత్తాపంతో క్రీస్తు పాదాలు ఆశ్రయించాను. అనుకోని రీతిగా అనిల్‌గార్కి అబద్ధపు కేసుగా ఆయన్ను విడుదల చేయగా, నన్ను కూడా విడుదల చేస్తే ఎంత బాగుంటుంది? అని ఆశించాను. 3 అనగా క్రైస్తవులలో తండ్రి కుమార పరిశుద్ధాత్మకదా! బైబిలు చదవండి అని సలహా పాటించాను. నేను, నా భార్య, పిల్లలను చూడాలని ఆశించాను. అంతలోనే వారంతా కన్పించారు. నన్ను చూడడానికి వచ్చారని తెలిసింది. ఆనందించాను.

నా భార్య శాంతి కన్నీటితో ఎదురుగా నిలిచింది. మనము పూజించిన విగ్రహాలన్నీ సముద్రంలో పరడవెయ్యాలి అన్నాను. ఆమె ఆశ్చర్యపడింది. పెంతుకోస్తు పాస్టరు వారి బృందము మన ఇంటికి వచ్చి ప్రార్థించారండీ అని నా భార్య చెప్పగానే ప్రభువు చిత్తంలో మేమున్నామని గ్రహించాము. నా గదిలో రమణయ్యగారు నన్ను ప్రేమతో పలుకరించుట ఆశ్చర్యపర్చి అది ప్రార్థనా ఫలితంగా గ్రహించి దేవుని స్తుతించాను.

అనిల్‌గారు వెళ్ళిపోవునపుడు నా ఫోను, ఇల్లు అడ్రసు అడిగి సహాయపడగలనని తెలిపారు. అనిల్ కుమార్ గార్ని రక్షించినట్లు నన్ను కూడా రక్షించాలని ప్రార్థించాను. రాత్రంతా ఏడుస్తూనే వుండగా రమణయ్యగారు ఓదార్చారు. మరొక అద్భుతము ఆ ఉదయాన్నే సెంట్రీ ఒక లిస్టులో పేర్లు చెపుతూ శాంతారావు అన్నారు. విడుదలయిన వారిలో నా పేరు ఉన్నదన్నారు. అది దేవుని శక్తి కాదా! నమ్మకంగా ప్రార్థించగా దేవుని వద్దనుండి మేలులు పొందుకుంటారు. 3 అక్షరము విడుదల అని దేవుడు చూపినది 3వ రోజున మీకు జైలునుండి విడుదల అని తెల్పి శుభాకాంక్షలు తెలిపారు. నేను నమ్మిన క్రీస్తు. ఏ బలులనూ కోరడు. ఏ నైవేద్యమూ అడగడు. ఏ లంచమూ ఆశించడు. రమణయ్యగారు నన్ను కౌగిలించుకొని దేవుని శక్తిని నేను ఇక్కడ చూశాను. నీవు నమ్మిన దేవుడు గొప్ప దేవుడన్నారు. నేను చూసిన బైబిలు గ్రంథము ఇంకా జైలులోనే ఉంది. నేను విడుదల కాగానే నా భార్య కారులో నన్ను ఇంటికి తీసుకొని వెళ్ళగా మర్రి పాలెం ది పి.సి. చర్చివారు కలిసి దేవుని శక్తిని కొనియాడి ప్రార్థించుకొని స్తుతించాము. విగ్రహాలన్నీ సముద్రంలో పడవేశాము. ఆ తర్వాత డా॥ నాగభూషణం, ప్రొఫెసర్‌గారు ఆదరించారు.

**నా జీవితంలో మరొక భయంకర దినం**

నా నిర్లక్ష్యం వల్ల అప్పారావు మరణముతో పోయి, భవంతి నిర్మాణంలో కల్తీ సిమెంటు వాడినట్లు నమ్ముతూ అరెస్టు చేశారు. కష్టాలు ఆరంభమయ్యాయి. ఆ రాత్రి కలలో నా స్నేహితుడు కనబడి ధైర్యం చెప్పాడు.



(సామె 24 : 10) చేతకాని వాడివి కారాదు. శ్రమదినము కృంగరాదు. నా వద్ద ఋజుదర్శని ఉంది. సూర్యనారాయణగారి పుస్తకంలో సాక్ష్యం చదివాను. ఫోను చేయా లని ఆశించాను. ఆయన కేసే కొట్టివేయి ప్రభువా అని ప్రార్థించారు. దేవుని శక్తిని హైకోర్టులో చూస్తావు. నీపై అరెస్టు వారెంటు తీసివేస్తారు అన్నారు. నా జడ్జిమెంటు సమయంలో ప్రార్థన చేసుకొన్నాను. అరెస్టు వారెంటు క్యాన్సిల్ చేశామని చెప్పగానే నా సంతోషానికి హద్దులు లేవు. దేవుని స్తుతించని కృప వెంబడి కృప అనగా నాపట్ల విడుదలనిచ్చారు.

**బాప్తీస్మము పొందుట**

(అపో 8 : 32 – 38) నేను పరవస్తు గారి సంఘమును దర్శించగా పిలుపు బోధించుటను గూర్చి వివరించారు. నా దగ్గర బట్టలు లేవు. వారి కుమారుని ద్వారా క్రొత్త బట్టలు తెప్పించగా పాస్టరు ప్రోస్ గారి ద్వారా బాప్తీస్మం తీసుకున్నాను. అక్కడ శివ అనే లాజరస్‌గా మారిన ఖైదీని భక్తునిగా చూశాను. నిరంతరము ప్రార్థనలో గడుపుటనారంభించాను. నా భార్య విసగిపోయింది. ప్రార్థించి వారితో రాజీపడగా సంతోషించారు. పాస్టరు ప్రభాకర్‌గారు పీటర్ పాల్‌గారు సంఘాలతో నా సాక్ష్యం తెలిపాను. గతంలో చేసిన తప్పులకు అందరి యొద్దకు వెళ్ళి క్షమాపణ అడుగగా నన్ను హత్తుకొని ఆనందించింది. నా క్రిమినల్ కేసు కూడా కొట్టివేయబడ ింది. దిద్దుబాటు తర్వాత మంచి ఫలితాలు పొందాను. ఆర్థికంగా మేము పేదవారమయ్యాము. అవసరాలు గడవడం కష్టమయ్యేది. ఒకసారి బియ్యం ఒక బస్తా ఇవ్వండి దేవా అని అడిగి ప్రార్థించగా మా చిన్నాన్న ద్వారా రెండు బస్తాల బియ్యం దేవుడే పంపించారు. నా చిన్నతనంలో టీచరుగారు 1500 రూపాయలు పెన్షన్ సొమ్ము ప్రతి నెల దేవుడే మాకిమ్మన్నారని తెలిపి ఇచ్చారు.

ఒక కష్ట పరిస్థితిలో నేను నీకు తోడుగానున్నానని ప్రభువే మాట్లాడారు. నాపై ఉన్న కేసులన్నీ అద్భుతంగా సమసిపోయాయి. దేవుని స్తుతించాము. దేవుడు ఆశ్చర్యంగా ఫ్యాక్టరీని మరలా నాకు ఇప్పించారు. ఫ్యాక్టరీ విషయం నీ కార్యం చేయవా అని ప్రార్థిం చాను. నాకొక దర్శనం వచ్చింది. నేను కొంతమందితో ఫ్యాక్టరీకి వెళ్ళుట గేటుదగ్గర కన్నాలుగల పైపునుండి నీటిలో కాళ్ళు కడుక్కొనుట పనివారిని లోపలికి పిలిచాను. శ్యామ్‌సన్ పాస్టరుగారు అర్థం వివరించారు. ప్రభువే నీ ఫ్యాక్టరీ నీకిస్తున్నారని తెలిపాడు. ఆ ఫ్యాక్టరీ 24 లక్షలకు శాంక్షన్ చేశారు. నాకు అన్ని విషయాల్లో యేసుప్రభువే సహాయం చేస్తారన్నాను. ప్రభుత్వంవారు 27 లక్షలు మాఫీ చేశారు. మీ ఋణాలన్నీ్వేస్తాము మనము కలిసి ఫ్యాక్టరీ నడుపుదామని నరవ రాంబాబుగారు, శ్రీధర్‌గారు ముందుకు వచ్చారు. నన్ను ఎమ్.డి.గా ఉంచారు. నా ఆస్తి నాకు

స్వాధీనం చేశారు. నాకు ప్రభువు చేసిన అద్భుతాలు, మేలులు చెప్పమని సాక్ష్యానికై అనేక ప్రాంతాలనుండి ఆహ్వానాలు వస్తున్నాయి. నేను ఎక్కువ సమయం దేవునికిస్తున్నానని ఫ్యాక్టరీ పని నుండి తప్పుకో మన్నారు. నేను సంతోషంగా ఈ లోక సిరిసంపదలు డబ్బు గొప్పవి కావని రిక్త హస్తాలతో బయటకు వచ్చాను. నా జీవితంలో దేవుడు చేసిన ప్రతి అద్భుతానికి ఋజువులున్నాయి. నా కేసులన్నీ రెండున్నర సంవత్సరములలో పూర్తిగా సమసిపోయాయి. నావద్ద ఒకే ఒక సమాధాన ముంది.

"ఇంత అయిన యేసయ్య ప్రేమ వలననే సాధ్యము. ఉమ్మివేయబడి అవమానించ బడిన స్థలంలో మరలా 5 అంతస్థుల భవనం కట్టి తల ఎత్తుకుని దేవుని స్తుతించగలి గాను. నేడు మూడు ప్రదేశాలలో స్వచ్ఛంద సేవ చేయు ధన్యత ప్రభువిచ్చారు. అనేక రోగాలు చెడు వ్యసనాలు, కుటుంబ సమస్యలు, ఆత్మహత్య శరణ్యమనేవారికి క్రీస్తే మార్గ మని బోధించాలి. ఆపై ధన్యత నీకు నాకు దేవుడే ప్రసాదించుగాక. ఆమెన్.

మీ క్రీస్తు రక్తంలో మీ కుటుంబంలో ఒకడనైన

శాంతారావ్ భోగి.



## 7. బాంబులు పట్టిన చేయి బైబిలు పట్టుకొను బాగ్యము కల్గింది

**- మైఖెల్ విజయ్‌కుమార్**

పరిచయము :

ఎఫెసె 2:1. మీ అపరాధముల చేతను, పాపముల చేతను, మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రతికించెను". మైఖేలు తల్లిదండ్రులు గొప్ప వైద్యులు వీరి తల్లి డాక్టరు రత్నమ్మ గారు ముఖ్యమంత్రి డాక్టరు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి సొంత మేనత్త. యవ్వనంలో లోకాశలలోపడి విచ్చలవిడి జీవితానికి అలవాటుపడ్డాడు. రాజకీయాల పిచ్చిలో తనకు అడ్డుగానున్న అన్నిటిని దూరం చేసుకున్నాడు. భార్యను వేధించేవాడు. బిడ్డలను దూరప్రాంతంలో హాస్టలులో నంచేశాడు. ఇరవై ఆరు సంవత్సరాల వయస్సులో బాంబు పేలుళ్ళలతో, రైఫిళ్ళతో తుపాకులతో, కొడవళ్ళతో, గొడ్డళ్లతో నిండిపోయింది. క్రౌర్యం, హింస దుర్మార్గతలు దుర్గంధాలలో అతడు మునిగిపోయాడు.

మైఖేలు స్వీయ కథనం: –

క్రైస్తవులు ప్రేమించే యేసు ప్రభువు తక్కువ కులానికి చెందిన వారి దేవుడనియు, పోరాడేందుకు శక్తిలేని కారణంగా ఆయన చనిపోయాడని నేను భావించేవాడిని. దేవునిలో మానవునికి సంబందాలుంటాయని భావించలేదు. జీవితంలో ఆస్తులు, అంతస్థులు ఉంటే అదే ధన్యతగా భావించాను.

ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి కావాలని తపించాను. అదే నిజమైన ఆశీర్వాదమని ఎంచాను. బాంబులు, కొడవళ్ళు, తుపాకులు, బాడీ గార్డులను నమ్ముకొన్నాను. నా జీవితమంతా కోర్టు కేసులతో నిండిపోయింది. నా పదునాలుగేళ్ళ జీవితము ఫ్యాక్షన్, రాజకీయాలు అనేక మంది చావుకు కారణమయింది. నా శత్రువు ప్రాణాలను తీయాలని, అతను నా ప్రాణాలు తీయాలని ఎదురుచూచే వారము.

నా బాధల్లో నా భార్య ప్రార్థన చేసే క్రైస్తవ విశ్వాసి. నా గూర్చి మానక ప్రార్థన చేస్తూ ఉండేది. సహనము, ప్రేమ, అప్యాయల నిధి. నిర్ధాక్షిణ్యంగా కొట్టేవాడ్ని. హీనంగా చూచుకొనేవాడిని. త్రాగుడు అదుపులో లేదు. తుపాకీ తలకు ఆనించి బెదిరించేవాడిని. నా భార్య జీవితం క్షణ క్షణము భయము, బాధతో నలిగిపోయేది. బయటకు వెళ్ళిపోగా పొదలవద్ద పాములు, త్రేళ్ళు గల ప్రాంతంలో ప్రార్థించేది. ఆమె ప్రార్థనలు ఎంతో మన:పూర్వకంగా మా కుటుంబానికి కాపుదలగా ఉండేవి. కొడవళ్ళతో నాకు బాడీగార్డులుండేవారు. మాపై పోలీసుల నిఘా ఉండేది. అత్యంత ప్రమాదకరమైన నేరస్తునిగా పోలీసు రికార్డుల్లో ఎక్కాను. చాలా సార్లు జైలుకు వెళ్ళాను నేనంతే మనుష్యులకు భయం డబ్బు ఖర్చు చేస్తుంటే నా భార్య బాడీ గార్డులకు జీతం నిర్ణయించమని సలహా యివ్వగా వారికి నచ్చలేదు. ఆమెను చంపాలని బియ్యం డబ్బులలో బాంబులు పెట్టారు. దేవుడే మంచి సలహా ద్వారా పని మనిషితో చెప్పించి రక్షించారు. నా భార్య నన్ను చాలా ప్రేమ నిర్మలమైన రీతిగా ప్రేమించేది. నా క్షేమము కోరుకొనేది.

నా భార్యకు దేవునితో ధృడమైన వాస్తవిక సంబంధము ఉండేది. నా ఆత్మ విషయమై నిరంతరమూ క్షోభపడేది. ఉదయాన్నే యిల్లు వదిలితే రాత్రి భోజనానికి తిరిగి వస్తానంటే గ్యారెంటీ లేదు. నా ప్రాణమునకు కీడు కల్గునని ఎంచి తిరిగి వచ్చే దాకా మోకాళ్ళ మీద ఉండేది. ఆమె ప్రేమ ఎంతో గొప్పది.

కనీసం 60 లేదా 70 సార్లు నన్ను దేవుడు మరణము నుండి తప్పించారు. నేను తరచుగా వెళ్ళే షాపు వద్ద బాంబులతో చంపాలని ప్రయత్నాలు జరిగేవి. ఎలక్షన్ల సమయంలో కాల్పులు జరిగాయి. కుడిఎడమగా నున్నవారు గాయపడ్డారు. నన్ను దేవుడే తప్పించాడు. జీపులలో బాంబులన్నీ ఒకేసారి పేల్చగా కొందరు మరణించారు. కొందరు గాయపడ్డారు. సంవత్సరము కంటే పైగా హైదరాబాదు ముషీరాబాదు జైల్లో ఉన్నాను. నా శత్రువులు డాక్టర్ల

ద్వారా విషయప్రయోగం చేశారు. "రాజకీయ శిథిలాల నుండి పరలోకభవనాలకు" అనే పుస్తకం వ్రాశాను.

శాంతి లేని జీవితము:- నా పాప జీవితము ఫలితముగా శాంతికరువైంది. రాత్రి వేళల్లో నిద్ర వుండేది కాదు. భయంతో పీడ కలలు వచ్చేవి. యోగా ద్వారా భవాతీత ధ్యానం ద్వారా మన:శ్శాంతి వెదకాను. అతిగా త్రాగుట వల్ల రక్తం కక్కేవాడ్ని. నా జీవితంలో ప్రతి నిమిషము, నైరాశ్యపు చీకటి కూపాల్లోకి దిగిపోయాను.

ఈ విరక్తి, ఓటమి, అనారోగ్యము, జీవితంలో శూన్యమూ దీనంతటినీ అంతం చేయాలనిపించేది. ఆత్మహత్యాయత్నం చేయాలనిపించింది. మరణం తర్వాత నా జీవితం ఏముంటుంది? అనే ప్రశ్న అడ్డుపడింది. చావంటే భయమేసింది. ఆలోచనలో ప్రవేశించాను.

<u>రక్షణానుభవము :-</u> నా భార్య బంధువులు గొప్ప విశ్వాసులు. ఎల్.ఇ.ఎఫ్. అధినేతలైన దానియేలు గాని భార్య దీవెనమ్మ గారు నా భార్య మేనత్త. నేడు జాషువా దేనియేలు గారి ఏమెన్సు ఎవంజలికల్ ఫెలోషిప్ ప్రపంచమంతా శాఖలతోటి పరిచర్యలో ఎందరో జీవితాల్ని వెలిగిస్తుంది. మద్రాసులో అవగాహన మందిరానికి నా భార్య న్ను తీసుకొని దైవజనులకు పరిచయం చేసింది. వారి ప్రేమ నన్నాకర్షించింది. వారు నా కోసం ప్రార్థించసాగారు. జాషువా డానియేలుగారు, జి.పి. సాల్మన్ గారు, డాక్టర్ విల్సన్ పాల్ గారు, డి.సి. బాపనయ్య గారి విజ్ఞాపన ప్రార్థనలు బహుబలము గలవై నా జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఎంతో ప్రాధేయపడి ప్రార్థనా పూర్వకముగా ప్రేమతో రక్షణ మార్గాన్ని నాకు బోధించారు. యేసు క్రీస్తు గూర్చి నాతో వివరించారు. సరే వీరు బోధించే క్రీస్తు నిజమైన దేవుడో కాదే పరీక్షించదలచాను. ఎందుకో వారు చెప్పింది చెయ్యాలనితోచింది. నా భార్య సుదీర్ఘ ప్రార్థనలు, పట్టుదలతో కన్నీటితో ప్రార్థించిన ప్రార్థనల ఫలితమే నాలో మార్పుకు కారణమయిందని నా కర్థమయింది.

గలతి 6: 9. అలయక మేలు కోరితే తగిన కాలమందు పంట కోస్తాము. ఫలితం చూస్తాము. దైవ సేవకుల సలహా పాటించి ఏకాంతంగా దీనంగా ప్రార్థించాను. 'ప్రభువా, నేను పాపిని. నన్ను క్షమిస్తావా? నాకు రక్షణ ప్రసాదిస్తావా?"

లూకా 24:29. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది. మీ మీదికి పంపుచున్నాను. మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలచి యుండునని వారితో చెప్పెను". పై నుండి శక్తి అనగా రక్షణ నిలచి యుండుట అనగా మద్రాసులోనే ఉండాలని అదేశంగా నమ్మాను. నా బాల్యం నుండి చేసిన పాపాలన్నీ ఒప్పుకున్నాను. నా హృదయము సజీవ దేవుని ఆలయమని దానిని పవిత్రంగా ఉంచాలని దేవుని సేవకులు చెప్పారు. నేను విధేయత చూపాను. ఎవంటనే దేవుని శక్తి నాలో పనిచేయసాగింది. వెను వెంటనే త్రాగుడు మానివేశాను. పవిత్ర జీవితము ఆరంభయింది. నా భార్య చేసిన ప్రార్థనలకు జవాబు లభ్యమైంది.

1 కొరింథి 7: 16. "ఓ స్త్రీ, నీ భర్తను రక్షించెదవేమో నీకేమి తెలియును? నా రక్షణ ానుభవం నన్ను దీనుడిగా మార్చగా, గతంలో బోధించిన వారందరికీ క్షమాపణ అడిగాను. దేవుడు స్వయంగా నాతో మాట్లాడాలని ఆశించి ప్రార్థించి పండుకున్నాను. ఆ రాత్రి ప్రభువు నాతో మాట్లాడారు. 'నేను దైవజనుని వలె యితరుల తలపై చేతులుంచి ప్రార్థించుచున్నట్లు చూపించారు. అది పాస్టర్ల పనికదా! అని తలంచాను. నా ప్రార్థనలు కొనసాగించాను. మరొక వాక్యం ద్వారా దేవుడు మాట్లాడారు.

యెషయ 42:6. "గ్రుడ్డి వారి కన్నులు తెరచులుకును బంధింపబడిన వారిని విడ ిపించుటకు నీతి విషయములో నీ చేయి పట్టుకున్నాను".



యీ మాట ద్వారా దైవ పరిచర్యకై నన్ను పిలిచారు. ఈ పిలుపు ధృఢీకరించుటకై ఉపవాసము నుండి ప్రార్థించాను. మూడవ దినాన నిర్గమ 4 అనే స్వరం విన్నాను. మోషెను దైవ సేవకై దేవుడు పిలిచిన రీతిన గ్రహించి, యేసే దేవుడని ప్రకటించుటకై రాజకీయలోకాన్ని వదిలిపెట్టాను. క్రమంగా దేవునిలో మనుష్యులత సరిచేసుకోసాగాను. నా భార్యను క్షమాపణ కోరాను. కనీసము 200 మందిలో క్షమాపణ కోరాను. 1994 మార్చి 30వ తేది నా తప్పిదాలను గవర్నరుకు లేఖ ద్వారా తెల్పి నా హృదయ భారం తీర్చుకున్నాను.

చెప్పి నశక్యమైన వింత శాంతి ఆ గుండెల్ని తాకింది. నా మెడపై తల ఉన్నదా లేదా అన్నంత తేలిగ్గా భావించాను. దేవుడు నన్ను దర్శించి నాకు గొప్ప రక్షణ, శాంతి, సమాధానము ప్రసాదించారు. నా రక్షణ స్థిరత గూర్చి మరొకసారి తెలియజేయమని దేవుని ప్రాధేయపడగా వాక్యం ద్వారా తెల్పాను.

యోహాను 8:1. "నేనును నీకు శిక్షవిధింపను" నాతో పాతవి గతించి సమస్తము నూతనమ య్యాయి. ప్రజలంతా నాలో గొప్ప మార్పును చూశారు. వారంత నమ్మలేకపోయారు. దేవుని దివ్యకాంతి నాలో వెలిగింది. నా ఎడమ ప్రక్క పక్షవాతం పోయింది. నిద్రలేమి మన:శ్శాంతి లోపం అన్నింటి నుండి విముక్తి లభించింది. దేవుడు ఈ లోక బందకాలనుండి విడిపించారు. క్రీస్తులో నేనొక నూతన వ్యక్తిని గతంలో మరణ భయంతో నన్ను నేను మరణం తర్వాత పరలోకం గమ్యంగా గ్రహించాను. ఆ పరలోకంలో దేవునిలో నాకు అనుబంధమేర్పబడింది. గతంలో

ధనం, సంపద దీవెనలుగా తలంచిన నేను నేడు గొఱ్ఱె పిల్లల రక్తంతో కడుగబడి పరిశుద్ధ దేవుని రక్షణలో నున్నవారే దీవెనలు పొందు ఆశీర్వాదం గలవారని గ్రహించారు. క్రీస్తులో నేను పొందిన నూతన జీవితమొక అద్భుతము ఎర్రసముద్రం పాయలైనట్లుగా జరిగిన గొప్ప అద్భుతమేనా రక్షణానుభవం.

అద్భుతమైన కృప:-

నాలో కల్గిన మార్పును బట్టి నా కుటుంబమంతా పరమానందభరితులయ్యారు. చెన్నయ్‌లో చదివే బిడ్డలంతా నన్ను చేశారు. యింటి నిండా ప్రార్ధనలు ఆరంభమ య్యాయి. ప్రేమించే మంచి భర్తగా, శ్రద్ద గల తండ్రిగా నిలచాను. ఆవరించిన చీకటి మేఘం చెదిరిపోయింది. ఎల్.ఇ.ఎఫ్. సంఘములో నీటి బాప్తిస్మము తీసుకున్నాను. దేవుడు తన ఉన్నత సేవార్ధం, మహిమాన్వితమైన పరిచర్యకై ప్రభువు పిలిచాడు. నేను ఆయనను మహిమపరుస్తూ ఆయన నామాన్ని కీర్తిస్తూ సాగిపోతున్నాను.

ప్రభువు శక్తి ప్రేమలను ఘనపరుస్తూ అద్భు సాక్షిగా నిలచాను. ప్రజలు గుంపులుగా తరలివస్తున్నారు. అమేజింగ్ గ్రేస్ (Amazing Grace) అనే చిన్న చిత్రాన్ని నిర్మించాను. దేవుని గొప్ప ప్రేమ, మనుష్యుల్ని మార్చగల ఆయన శక్తిని ప్రచారము చేయు ధన్యత లభించింది. అనేకులకు స్వాంతన కల్గిస్తూ క్రీస్తు ప్రేమ కనపరుసుతంది. నేను ఏకాంతంగా ప్రార్ధించే కొండ దిగువ స్థలములో వృద్ధాశ్రమము నిర్మించాలని ఆశిస్తున్నాను. సియోను కొండ అని ప్రభువే పేరు పెట్టారు. సియోను కొండపై యెహోవా గర్జించును. యిదే నాకు ప్రభువువిచ్చిన వాగ్దానము.

From political reins to Heavenly Mansions అనే పేరున ఆత్మ కథ రచించు భాగ్యం కల్గింది. త్రాగుబోతైన నేను రాజకీయ హంతకుడను నేడు నశించు ఆత్మల సంపాదనలో జీవితాన్ని కొనసాగిస్తున్నాను. నా గూర్చి ప్రముఖులు అభిప్రాయములను బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

1). వై.ఎస్. వివేకానందరెడ్డిగారు చెప్పిన సాక్షము. కడప పార్లమెంటు సభ్యునిగా నున్నార. "మొక్కై వంగనిది మ్రానై వంగునా? దేవుడు చెట్టునే వంచేశాడు. నిజంగా అద్భుతాలు చేసే దేవుని పని. అతని స్వభావంలో ఈ గొప్ప మార్పుకు దేవునికే మహిమ కల్లుగాక.

2. రాయలసీమ మాజీ బిషప్ అజరయ్య గారు చెప్పి భావాలు :-

నేను విజయ్‌కుమార్ గార్ని ఎరుగుదును. అతను సమస్యాత్మకమైన వ్యక్తిగా నుండేవారు. ఒకసారి రివాల్వర్ తీసి నన్ను చంపుతానన్నారు. మారు మనస్సు తర్వాత నన్ను క్షమాపణ కోరాడు. క్రీస్తు హంతకులను క్రీస్తు సాక్షులుగా మార్చు గొప్ప దేవుడు. బిషప్ వరప్రసాద్ గారిని 1983లో గాయపర్చాడు. 1994లో క్షమాపణ కోరాడు. అతని జీవితంలో మార్పు దేవుని కృపమాత్రమే. దేవుడు దీవించి తన మహిమకై వాడుకొనుగాక. షాలిని ఎలిజిబెత్ (మైఖేల్ గారి ప్రథమ పుత్రిక) నాన్నగారంటే నాకు వణుకు, భయం నా బాల్యంలో నా తలపై ఆపిల్ నుంచి తుపాకీతో కాల్చాలని ప్రయత్నిం చారు. నేడు సాత్వికునిగా మారాడు. నేడు మా ఇంట్లో ఎంతో సమాధానం ఉంది. మా డాడీలో దేవుని ఆత్మను చూడగల్గుతున్నాను-ఆమెన్. మోలీ సరిత, మైఖేలు గారి రెండవ పుత్రిక చెప్పిన వివరాలు.



నేనెపుడూ మా డాడీ గూర్చి త్రాగుడు గూర్చి సిగ్గుపడేదాన్ని, నా స్నేహితుల ముందు చాలా సిగ్గుపడేదాన్ని. నేను ఆత్మహత్య చేసుకుంటాను అని బెదిరించినా మారలేదు. అంతా పీడకలగా మారింది. నేను మా నాన్నగారితో గడుపుటకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తుంది. గొప్ప అద్భుత మార్పు ద్వారా దేవుడు మమ్ములను ఎంతో ఆశీర్వదించాడు.

డేనియల్ ప్రదీప్ (మైఖేలు గారి కుమారుడు) గతంలో మా నాన్న గూర్చి చెడు చెప్పుకునే వారి మధ్య సిగ్గుపడేవాడ్ని. స్నేహితులను యింటికి తేవాలంటే సిగ్గుపడేవాడ్ని. నేడు మా డాడీతో ఆటలాడతాను, నాకు మంచి స్నేహితుడు.

పుష్ప, మైఖేలు, భార్యగా నా ప్రార్ధన ఫలితంగా మారారు. యిది అద్భుతమే. ఒకప్పుడు బాంబులు, తుపాకులు పట్టిన చేతులు ఇప్పుడు పరిశుద్ధ గ్రంథమైన బైబిలు మోస్తున్నాయి. గతంలో హంతకుడు యిప్పుడు దేవుని బిడ్డగా ఆయన పరిచర్యలో ఆనందిస్తున్నారు. యిది కేవలము దేవుని కృపా కనికరమే. ఏరీతి కృతజ్ఞతలు చెల్లించగలను?

ఒకప్పుడు ఒక క్రూరమృగంతో కలిసి జీవిస్తున్నట్లుండేది. ప్రజలంతా వారి అభిప్రాయాలను నేడు చెప్పగా దేవుని స్తుతిస్తున్నాను. అతను చంబల్ లోయలో నివసించ వలసిన వాడు. ఆత్మల వేటలో మా వలలో పెద్ద చేపపడింది. మా మేనత్త దీవెనమ్మ దానియేలు గారి వాఖ్యానము. ఒకప్పుడొక పెద్ద పులి గొర్రెపిల్లగా మారాడు. పెద్దపులి పిల్లిగా మారింది.

మారు మనస్సుకు తగిన ఫలం మైఖేలు.

సేవా జీవితం: -

అద్భుత కృప అనే వీడియో ఫిలిం ద్వారా సి.డి. పుస్తకాల ద్వారా అనేకులు ఆత్మీయ మేలు పొంది యున్నారు. "గన్ టు గాస్పెల్". ఫిల్మ్ నిర్మాణం జరిగింది.

2007లో సింగపూర్‌లో అనేక దేశాలు హగ్గయి ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శించిన ఫిల్మ్ వల్ల అనేకులు దీవించబడ్డారు.

గల్ఫ్‌లో సాక్షాన్ని పంచుకున్నారు.

గతంలో మైఖేల్ అంగరక్షకుడు బెన్నీ తన హీరో సాక్షాన్ని చూచి మారిపోయాడు. సురేష్ పరవాసిని, ప్రభువా అనే పాట ద్వారా రక్షణ పొందాడు.

సంపత్ ఒక డ్రైవరుగా నుండేవాడు. వీడియో, సి.డి. చూచి ఆశ్చర్యపడి ఆయనకు

లభించిన శాంతి కావాలని ఆశించి ప్రార్థించగా ప్రమాదంలో పడక చేరగా మైఖేలు సాక్షం సి.డి. చూచి రక్షణ పొందాడు. మణిపూర్ ఉగ్రవాదులు సాక్షం విని ప్రరవర్తన చెందారు. మైఖేలు చెప్పే చివరిమాటలివే.

ప్రియ సహోదరుడా, నీవేస్థితిలోనున్నాను? క్రీస్తును నీ స్వయ రక్షకునిగా స్వీకరించావా? నీ పాపాలు క్షమించబడ్డాయా? నన్ను మార్చిన ప్రభువు నిన్ను తప్పక క్షమిస్తాడు. నీవే దిశగా వెళ్ళాలనుకుంటున్నావు.

నీ గమ్యమేంటి?
నీ జీవితంలో గమ్యంబుఏదో
ఒక సారి యోచింపవా?
ఈనాడే నీవు ప్రభుయేసు కొరకు
నీహృదయమర్పింపవా
ప్రభువుయేసు నిన్ను సంధించి నట్టి సమయంబు ఈనాడేగా
ఈ చోట నుండి ప్రభుయేసు లేక పోబోకుము సోదరా





# 8. జీవితంలో అతి విలువైన అనుభవం క్రీస్తులో జీవితము

**- విజయ్ బెనెడిక్ట్**

(మార్కు 8:36) సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణం పోగొట్టుకొంటే ఏమి ప్రయోజనము ?

నేను నా జీవితాన్ని బాలీవుడ్ సంగీత గాయకునిగా 35 సినిమాల్లో పనిచేసాను. దేవుడు నాకిచ్చిన గొప్ప తలాంతులలో ఒకటి పాడడం. గతంలో సినిమా ప్రజలకై పనిచేసాను. శ్రావ్యంగా పాడి ఎందరినో ఉద్రూత లూగించి, ఎందరో జీవితాల్లో ప్రముఖ వ్యక్తిగా నిలిచాను. కాని నేడు కేవలము క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తర్వాత క్రీస్తు కొరకే పాడాలని నిర్ణయించుకున్నాను. నా తలాంతులలో నా శక్తివంచన లేకుండా అతి శ్రేష్టమైన గీతాల్ని వ్రాయుట పాడుటలో గొప్ప ఆనందాన్ని తృప్తిని పొందుచున్నాను. నాకు దేవుడిచ్చిన శ్రావ్యమైన గొంతుతో దేవుని స్తుతించుటతోపాటు క్రీస్తే నిజదేవుడని సాక్షమిచ్చు సువార్తను బోధిస్తున్నాను.

నేను 14 మంచి పాటల ఆల్బమ్స్ తయారు చేసాను. ఆ పాటలలో ఆరాధన స్తుతి, సాక్షము తెల్పు భావాలతో ఆర్ధవంతంగా భావంలో క్రీస్తు మంచి లక్షణాలు ప్రేమను గుప్పించాను. నాకు మంచి గుర్తింపునిచ్చిన యిష్టమైన పాట ప్రపంచముగా సంపాదిం చుకొని ఆత్మను పోగొట్టుకుంటే వచ్చు లాభమేమి ?

నా జీవితంలో బిల్లీ గ్రహంగారి పరిచర్యలో పాల్గొని పాడుటలో ఎక్కువ ఆనందాన్ని పొందాను. నా గానకచేరీల ఫలితంగా సేకరించిన విరాళాలను ప్రమాదాలలో ఆస్తులు కోల్పోయిన వారికి సహాయ సహకారాలందించు రిలీఫ్ పనులలో ఆర్థికంగా తోడ్పడతాను. యువకులకు, వనితల సంక్షేమానికి కృషి చేయుటలో ఆనందిస్తున్నాను. నా జీవిత ధృక్పధంలో ఒక నిజ క్రైస్తవునిగా నా జీవితమే మంచి సాక్షంగా ఉండాలని, నా చుట్టూనున్న వ్యక్తులను నా సాక్షంతో క్రీస్తు ప్రేమను ప్రభావితం చేయాలని నా ఆశయము. నాకు దేవుడు నా హృదయంలో మీడియా స్నేహితులకు పరిచర్య చేయు భారాన్నుంచారు. నా జీవితంలో నన్ను ప్రభావితం చేసింది నా ప్రియమైన సతీమణి రెబ్బక్కా అంకిత భావంలో క్రీస్తును ప్రేమిస్తున్న గొప్ప ప్రేమ. ఆమె నాకు మంచి స్నేహితురాలు. ప్రతి పనిలో నా భార్య సంపూర్ణ సహకారం నన్ను ఉత్తేజ

పరుస్తుంది. నాకన్నా ఆత్మీయంగా చాలా పరిపక్వత చేరిన విశ్వాసిగా నిలిచి నన్ను నా సేవను ప్రోత్సాహపర్చుట దేవుని కృప. నా భార్య, ఆమె తల్లిదండ్రులు నా ఆత్మీయ జీవితానికి జీవం పోసారు.

నా కుటుంబము యెహోషువా వలె నేను నా కుటుంబము దేవుని సేవిస్తున్నామని చాటి చెప్పుచున్నాము. నాకిద్దరు కుమారులు ప్రభువు బహుమతిగా యిచ్చారు. నేటికి వారి వయస్సు 20 సంవత్సరాలు 15 సంవత్సరాలు రూబెల్, జోష్, రాయల్, జోయేష్‌లు దేవుని ప్రేమలో పెరుగుచున్నారు. నేను చేస్తున్న సంగీత పరిచర్యలో గణనీయమైన సేవలందించుట నా భాగ్యం.

<u>నా రక్షణకాధారము :-</u>

నేను నమ్మిన నా క్రీస్తులో పరిచయము చాలా కఠిన పరిక్షా సమయములో జరిగింది. నా చిన్న తమ్ముడు జర్మనీలో వ్యాపారంలో నుండగా ప్రమాదవశాత్తు అతని వ్యాపారస్తుల గొడవవల సమయములో హత్యకు గురయ్యాడు. పోలీసులకు ఫోను చేయు ప్రయత్నంలో కాల్పులచే చంపబడుట నాకు చాలా దుఃఖాన్ని కల్గించింది. అప్పటికే నాకు బోలెడు ధనముంది, పేరుంది. వ్యాపార మెళుకువలున్న జ్ఞానముంది. కానీ ఒక ప్రాణం విలువ అన్నిటికన్నా విలువైనది. ఒక కుటుంబములో ఒక వ్యక్తి మరణం ఎందరినో దుఃఖాక్రాంతుల్ని చేసి తీరన బాధకు గురిచేస్తుంది. ఆ బాధ అనుభవించినవారికే రక్త బంధువులకే పరిమితం. బాధించిన వారి పట్ల పరద్వేషం, భరించరాని దయ గుండెల్ని పిండేస్తుంది. నా తమ్ముడు అతని లోటుతో నా దుఃఖం తగ్గించు కొనుటకు ఎన్నో తీర్ధయాత్రలు, క్రొత్త ప్రాంతాలు, క్రొత్త వ్యక్తుల ఆదరణ యివన్నీ నాలో దుఃఖం, కన్నీరును తగ్గించలేదు. నాలో కల్గిన తీరని వ్యధను గుర్తించి క్రీస్తును ప్రేమించిన విశ్వాసులలో ఒక్కరు నన్ను క్రీస్తుకు పరిచయం చేసారు. కన్నీరు తుడిచి, గుండె బాధల్ని పాపాల్ని క్షమించి నిత్య జీవాన్నిచ్చే క్రీస్తునే రక్షకుడు లోకానికి వెలుగుగా వచ్చారని మార్గము సత్యము జీవము ఆయనేనని చెప్పారు.

నేనెంతో విద్యాభ్యాసం వల్ల జ్ఞానాన్ని పొందాను జ్ఞానమునకు మించిన గొప్పజ్ఞానం నిండిన గ్రంధం బైబిలుగా గ్రహించాను. సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము నిచ్చే గ్రంధము బైబిలు. సమస్యలన్నింటికి జవాబు నిచ్చే గ్రంధము బైబిలు. నా తమ్ముడిని హత్య చేసిన వారిని క్షమించగల్గిన ప్రేమ నందించింది క్రీస్తు కల్వరి ప్రేమ.

వీరేమి చేస్తున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమన్న క్రీస్తు ఆప్యాయత సైఫనును రాళ్ళతో కొట్టినప్పుడు క్షమించయచని ప్రేమ నన్ను మార్చింది. ఆ క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన



నాటి నుండి క్రీస్తు కొరకై జీవించుటకారంభించెను. నా సంపదను లక్ష్య పెట్టలేదు. క్రీస్తే నాకు సంరక్షకుడయ్యారు. నా సమయము, తలాంతులు సంపద క్రీస్తునకే అంకితం చేసాను.

క్రీస్తు అన్ని ప్రార్ధనలకు జవాబునిచ్చు గొప్ప దేవుడని నమ్మాను. గత 12 సంవత్సరాలుగా ప్రపంచమంతా తిరిగి క్రీస్తే రక్షకుడని పాటలు ద్వారా సందేశం ద్వారా అనేకులకు సాక్షమిచ్చుటలో పరమానందం పొందు ధన్యత లభిస్తుంది. నాకు సంరక్ష కుడు, పోషకుడు క్రీస్తే. క్రీస్తు మెల్లని స్వరం నన్ను నడిపిస్తుంది. నా జీవితానికొక పాటని చ్చారు. సాక్షాన్నిచ్చారు. నేను నా జీవిత కాలమంతా ఆరాధిస్తూ, కీర్తిస్తూ సాగిపోగలను. నా పాటలలో భావాలందరూ అభినందిస్తూ క్రీస్తును ప్రేమిస్తున్నారు.

ప్రభూ, యేసూ, నీవే మహోత్యము గల క్రీస్తువు. నీవంటి వారెవరున్నారు? ఎవరూ లేరు. నా జీవితం లోకి వచ్చావు నాకు ముక్తిని ప్రసాదించావు.

నేను పాపిని. నన్ను రక్షించి నడిపిస్తున్నావు. యేసయ్యా, నీవు నిన్న నేడు రేపు ఏకరీతిగా ఉండువాడవు. మారని దేవుడవు హల్లెలూయా. నీకే స్తోత్రము. దేవుడు సర్వ శక్తిమంతుడని తప్పక నమ్మాలి. నిరాశ నుండి సమస్యల నుండి పూర్తిగా రక్షించ సమర్ధుడు. గతంలో నేను పాప్‌సింగర్‌గా, ఫిల్మ్ సింగర్‌గా ప్రజల ముందున్నాను. నిలబడి గాస్పల్ సింగర్‌గా ధైర్యంగా నిలబడి వేలాది జనములకు క్రీస్తే దేవుడని చాటి చెప్పు ధన్యత నిచ్చారు. హల్లెలూయ. క్రీస్తు కృంగిన వారిని లేవనెత్తువాడు. బాధితులను ఆదుకొను ప్రేమామయుడు. నన్ను రక్షించాడు. నాలో మంచిని వెదికి కనుగొన్నాడు.

క్రైస్తవం మతం కాదు. మార్గమే. సజీవుడై నడిపించే దేవుడు మనకున్నాడు. ఎటువంటి శ్రమలోనున్నను. నిన్ను ఆదుకొని కన్నీరు తుడిచే దేవుని తలంచుకో నీకేది మంచిదో కనిపెట్టి యిస్తాడని పూర్తిగా నమ్మాలి. క్రీస్తుకు నిన్ను పూర్తిగా మార్చి వేసి కోరిన రీతిగా వాడుకొని శక్తి సమర్ధత ఉందని గుర్తించావా? నీకు సమ్మతి గల మనస్సు నిచ్చి ధృఢపరుస్తారని విశ్వసించుచున్నావా?

నీకు ప్రస్తుతమున్న అనుభవాల నుండి విడుదలనిచ్చి విడిపించి గొప్ప స్థితిలో నుంచగల మంచి దేవుడని ఆయనను చేరి ప్రార్ధించి జవాబు పొందు. చదువరీ నాకు ప్రపంచంలో కోరిన గొప్ప జీవితం కన్న క్రీస్తులో నన్ను శాంతి చాలా గొప్పదని నేను గ్రహించాను. నీకట్టి అనుభవము కావాలని నా దీన ప్రార్ధన. పెంతకోస్తు అనుభవాన్ని పొందు క్రీస్తులో ఆనందించు. అట్టి ధన్యత కల్గు గాక ఆమెన్. పరిశుద్ధాత్మ ప్రభువా స్వామి మా మధ్యకు దిగుమా ఆత్మ వశులను చేసి అభిషేకించుమయ్యా ఆమెన్. హల్లెలూయ.

# బాలీవుడ్ నటి నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు

- నగ్మా



కీర్తనలు 1:1 "దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక యెహోవా ధర్మ శాస్త్రము నందానందించు వాడు ధన్యుడు"

పరిచయము :- బాలీవుడ్‌లో ప్రముఖ నటినైన నా పేరు నగ్మ. తమిళము, తెలుగులో పేరు పొందిన నటిగా పేరు గడించాను. నా తల్లి ముస్లిము వనిత తండ్రి ఒక హిందూ మతస్తుడు. నేను నమ్మినది క్రైస్తవ మతము. నాకు గొప్ప పేరు తెచ్చిన సినిమాలు (Baaghi) బాగీ, 1990లో చాలా పేరు వచ్చిన సినిమా. 1993 నుండి 1997 వరకు నా సినిమా జీవితము చాలా ప్రాధాన్యత గలది. దక్షిణ భారతదేశంలో నా పేరు తెలియని వారు లేరు. నేను 9 పైగా భాషలు మాట్లాడగల ప్రతిభవుంది. హిందీ, అరవము, తెలుగు, కన్నడ, మళయాళము, బెంగాలీ, భోజ్‌పూరి, పంజాబి, మరాఠీ యీ భాషలలో నటించాను.

నా బాల్యం :- నా బాల్యం నుండి మతపరమైన తలంపులలో నుండే దానిని. నా బంధువులలో ఒక ఆంటీ యేసుక్రీస్తు అనుచరురాలిగా పాస్టరుగా జీవించేవారు. నా జీవితం గూర్చి చాలా శ్రద్ధ కల్గి నా కోసం ప్రార్థించి నా జీవితం పట్ల ఆసక్తి చూపించేది. నా కెందుకో యేసు పట్ల ప్రత్యేక ఆసక్తి ఉండేది. క్రీస్తు గూర్చి బైబిలు కవులు విన్నాను. క్రీస్తు గూర్చిన పుస్తకాలెన్నో చదివాను. నా నటజీవితంలో ఎన్నో ఒత్తిడులకు గురైపోవుట వల్ల నా జీవితం నిరాశపాలై చివరకు ఆత్మహత్య ప్రయత్నం చేసికున్నాను. 2000 సంవత్సరంలో నన్ను ప్రేమించిన క్రైస్తవ నమ్మకము గల ఆంటీ ద్వారా క్రీస్తేసును స్వీకరించుటకు రక్షణ కొరకైన ప్రత్యేక పార్థన వివరించి నాచే చేయించింది. కనీసము ఆ తర్వాత 5 సంవత్సరాలుగా పూర్తిగా క్రీస్తును గూర్చి, ఆయన రాజ్యం గూర్చి గ్రహించు టకు సమయం పట్టింది. 2006, డిసెంబరులో తిరిగి బైబిలులోని క్రొత్త నిబంధనను చదువుట కారంభించాను. ఆ తర్వాత గంటల కొలదీ దాన్ని చదువుటలో ఆనందాన్ని పొందాను. ప్రార్థించుటలో ప్రశాంతత పొందే దాన్ని. 2007 సంవత్సరం 5వ తేదీ బాప్తీస్మ అనుభవం పొందాను. అంకితభావం గల క్రీస్తు విశ్వాసిగా క్రీస్తును ప్రేమిస్తూ అనుకరిస్తూ జీవిస్తున్నాను. ప్రపంచమంతా తిరిగి దేవుని గూర్చి సాక్షమిస్తున్నాను. నేడిపుడు యేసు నా సూపర్ హీరో అని ప్రచురిస్తుంది. ఆమె సాక్షాన్ని www.Jeevananarg.com ద్వారా చూడవచ్చు.



# 10. సూటిగా నమ్మగల సత్యము మార్గము నీవే యేసయ్యా

- పండిత్ ధరమ్ ప్రకాష్ శర్మ



నిర్గమ : "నేను తప్ప వేరొక దేవుడు మీకుండరాదు."

పరిచయము : నేనొక సినిమా యాక్టరుగా, ప్రముఖ పారిశ్రామికవేత్తగా, పార్లమెంటులో ప్రధాన సలహాదారునిగా నిలిచాను. ప్రధాన పూజారిగా నున్న మానాన్న పుష్కర్ తీరత్తాగా రాజస్థాన్‌లో రెండు ప్రధాన దేవాలయంలో బ్రహ్మను కొలిచే స్థానములో ప్రఖ్యాతి గాంచారు. నా తండ్రి పూజలలో లీనమై బాల్యంలో నన్ను చాలా ప్రభావితము చేసిననూ, నాకయితే నిజదేవుని గూర్చిన తపన ఉండేది. నా హృదయములో నిజమైన శాంతి లేదు. ఎన్నో గొప్ప మతపరమైన వేడుకలు పండుగలలో అన్యదేవతలను పూజించుట, రోజూ పూజలు చేయుట దేవుడు దగ్గరయ్యాడా అనుకొనేవాడ ిని.

వింతైన స్వరము : నా విద్యాభ్యాసము బైబిలులో మత్తయి 5వ అధ్యాయములో కొండమీద ప్రసంగములో సారాంశము గూర్చి ప్రప్రథమంగా విను భాగ్యము లభించింది. మన దేశాన్ని పాలించిన బ్రిటీష్‌వారి మతాన్ని మనమెందుకు నమ్మాలి? అనే వాదం నాలో చెలరేగేది. మా తల్లిదండ్రులిద్దరూ స్వాతంత్ర్య పోరాటలో చాల పోరాడి జైలుపాలయ్యారు. మన జాతిపిత గాంధీగారు క్రీస్తుబోధలకు ప్రభావితుడయ్యాడని తెలిసి నేను కూడా క్రీస్తు బోధలను గూర్చి తెలిసికోవాలని ఆశించాను. ఆ ఆశతోనుండగా, వింతైన స్వరం నన్ను ఆకర్షించింది. "నీవు బాల్యం నుండి కనిపెట్టుచు వెదుకుచున్న దేవుడను నేనే." అని విన్పించింది. చుట్టూరా చూడగా ఏమీ కన్పించలేదు. వెంటనే ఆ గదంతా వెలుగుతో నిండిపోయింది. అది సహజ వెలుగు కాదు. అది కాంతివంతమైన వెలుగుగా గ్రహించాను. అంతేకాదు. రెండుచేతులూ చాచి పిలుస్తున్న భావన కల్గింది. ఈ అనుభవం ద్వారా అత్యంత ఆశ్చర్యంతో కాస్త గాబరా పడ్డాను. ఈ క్రీస్తు ఎవరు? అని చాలా తీవ్రంగా ఆలోచించసాగాను. వెనువెంటనే ఆ విశ్వవిద్యాలయం అధినేత ప్రిన్సిపాల్ గారిని చేరి ప్రశ్నించి, నా దర్శన వివరాలు తెల్పాను. ఆయన క్రైస్తవుడే. ఆయనకు కూడా సరిగ్గా అర్థం కాలేదు. ప్రిన్సిపాల్ గారు నాలోనే ఖంగారు కలిగించే భావాలకు జవాబు చెప్పించాలని పెద్ద క్యాథలిక్ బిషప్ గారిని సలహా అడిగారు. "నీవు క్రైస్తవుడవైతే నీవే గ్రహించగలవు." అని జవాబిచ్చారు. యీ మాటవిని నికోదేము క్రీస్తు సందేశానికి సంతృప్తిపడని రీతిగా నేను కూడ అసంతృప్తితో నిలిచాను. నేను నా మతాన్ని వదలి క్రైస్తవుడనగుటకు

ఆశించలేదు. నా కెందుకో క్రైస్తవమతం పట్ల చాలా చిన్నచూపుండేది.

అంతలో నా తోటి క్రైస్తవులను పరిచయము చేసుకొని వారి జీవితాన్ని గూర్చి అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించాను. క్రీస్తు జీవితాశయాలు సందేశాల మేరకు క్రీస్తు అనుచరులుగా లేని స్థితిని బట్టి చెప్పునదొకటి, చేసేది వేరొకటిగా నుండుటచే చేసేది లేక నా తపనతీరుట కై బైబిలు పఠించుట కారంభించాను. ఎందుకో చిరాకుగల మనస్సు కల్గింది. నేనెందుకు క్రైస్తవ గ్రంథాల్ని చదవాలి? అనే సైతాను మనస్సు ప్రవేశించగానే మూడు భాషలలో నున్న బైబిలు గ్రంథాల్ని లైబ్రరీలో తీసుకొని హిందూ స్నేహితుల మధ్య కాల్చివేయగా, వారంతా చాలా పొగడారు. గత విశ్వవిద్యాలయంలో జరిగిన సంఘటనలన్నీ మరచి మామూలుగా నా విద్యను కొనసాగించాను. నాకొక ప్రగతి సాధించగల భవిష్యత్తుందని నాకు తెలుసు. ఒక సినిమా యాక్టరుగా, పార్లమెం టులో ప్రముఖునిగా, ప్రముఖ వ్యాపార వేత్తగా ప్రసిద్ధి పొందాలనే కాంక్ష నాలో వుండేది.

నా జీవితాన్ని మార్చిన అనుభవం : నా జీవితంలో సరియైన ఉపాధి కార్యక్రమాలలో పూర్తిగా లీనమయిన రోజులో నా జీవితంలో గణనీయమైన సంఘటన ఎదుర్కొన్నాను. అది పొలిటికల్ జీవనంలో పోరాటం. ఆ రోజులోల వి.వి. గిరిగారు భారత దేశాన్ని ప్రెసి డెంట్‌గా నిలిచిన రోజులు. ఆయన రైలులో ప్రయాణం విరమించే సమయంలో ఎందరో వారికి వీడ్కోలు చెప్పు సమయంలో నా చెవులకు వినబడిన స్వరం స్పష్టంగా ఉంది.

"ఆయన ఎక్కడికెళ్ళుచున్నారు.'' ఆయన యింటికి ఆయన వెళ్తున్నారని నేను జవాబిచ్చాను. అక్కడనుండి ఎటువెళ్తారు? చివరకు ఆయన అందరూ వెళ్ళే స్థలం చేరుకొనుటకు ఈ లోకాన్ని విడిచిపెడ్తారని తెల్పాను. గిరిగారు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసా? పోనీ నీవెటు వెళ్తున్నావో తెలుసా? యీ స్వరానికి నేనిచ్చిన జవాబేమనగా నాకే నమ్మకంగా తెలియదు. "నీ జీవితాన్ని ఎలా రక్షించుకోగలవు? నిత్యజీవాన్ని ఎలా పొందగలవు? యిక్కడి నుండి ఎలా ఎక్కడికి వెళ్ళగలవు?" యీ స్వరం చాలా సూటిగా స్పష్టంగా నాతో వివరించింది. నాకయితే యీ ప్రశ్నలకు జవాబు నా దగ్గర లేదు. నాకు గతంలో బైబిలులో చదివిన వాక్యాలు జ్ఞాపకమొచ్చాయి.

మత్తయి 16 : 26 : "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము. ఆ క్షణంలో బైబిలు వాక్యంసజీవమై రెండంచుల ఖడ్గంగా నాహృదయాన్ని తాకింది. ఈ వాక్యంలో సత్యం నాలో గాఢంగా పనిచేసి అర్ధవంతంగా ఆలోచింపజేసింది. అంతా సంపాదించుకొని ప్రాణం పోతే ఎట్లు? ఎక్కడికి వెళ్తాము! నిత్యజీవం పొందుటెట్లు? నాలో నిలిచిన విలువైన సత్యా లున్న స్వరం తెల్పిన నిత్యజీవపు మాటలు నాకు నచ్చాయి. ఆ క్షణంలో నిత్యజీవము లభించే క్రీస్తు వాక్కులు బైబిలుధ్యానాలు అంగీకరించి చిన్నప్రార్ధనచేసుకొన్నాను. నా హృదయంలో నున్న శూన్యంగా నున్న ఖాళీలో క్రీస్తును ఆహ్వానించాను. ఆ క్షణంలో నిత్యత్వంలో జీవించే దేవుని తాకిన అనుభూతి కల్గింది. దైవిక ప్రేమ, శాంతి, ఆదరణ నా హృదయంలో నిలిచి వింత ఆహ్లాదకరమైన సంతోషం నాలో కల్గింది. వెనువెంటనే పొలిటికల్ జీవితానికి స్వస్థి పలికాను. నేను రాజకీయ రంగంలో అత్యున్నత స్థాయిని చేరినను, నా దేవుడిచ్చే శాంతి అందించే ప్రేమ లేనిచో అర్ధరహిత జీవితమగునని నమ్మాను.



ఆ రోజుల్లో భారతదేశంలో రాజకీయ తత్వర పరిస్థితులు ఇందిరాగాంధీ గారి నాయకత్వంలో ఆందోళనలుండేవి. అత్యవసర పరిస్థితుల్లో ఆమెకు చేదోడువాదోడుగా నుండాలని ఆమె బాగా అడిగారు. అమెను సూటిగా ప్రశ్నించాను. "అమ్మా, మీకు ప్రభువును నమ్ముట వల్ల కలిగే ఆనందం ఆయన ప్రేమ మీలో ఉందా?" ఆమెకు నా ప్రశ్న నచ్చలేదు గనుక నన్ను వదలి వెళ్ళిపోయారు.

ఆదర్శాలు గల జీవితము : నా జీవితం, సజీవదేవుని అన్వేషణకై సజీవ సాక్షంగా మిగులుటలో దేవుని చిత్తముందని పూర్తిగా గ్రహించాను. ఎన్ని బాధలు వ్యతిరేకతలెన్ని ఎదురైనా చలించేది లేదు. నా సంపూర్ణ జీవిత సాక్ష్యాన్ని ఎశ్రీళివీజీలిబిశిలిజీ ఉళిఖీలిఎ "యింత ప్రేమకు మించినదేముంది?" అని క్రీస్తు నా జీవితంలో ప్రేమతో నడిపించిన రీతిని పూర్తిగా పుస్తకంలో వివరించాను. నేను క్రీస్తును తెలిసికొనిన 10 సంవత్సరాలు, ఆయన సజీవుడని స్వకాయులకు సన్నిహితులకు బహిరంగంగా సాక్ష్యమిచ్చుటలో ఆనందిస్తున్న రోజుల్లో, సరిగ్గా 10 రోజులలో మా నాన్నగారు మరణించనై యుండగా మా నాన్నగారైన పండిట్ సోహాన్ లాల్ గారు నన్ను పిలిచారు. "ప్రియ కుమారుడా, నేను నా జీవితాన్ని చాలా సన్నిహితంగా గమనించి చూచాను. నీవు నమ్మిన దేవుడు సజీవుడు. నిన్ను నీ జీవితాన్ని శాంతితో ఆనందంతో నింపాడు. నీలో చాలా మార్పు చూచాను. నీవు సత్యము జీవముగల మార్గం ఎన్నుకున్నావు. ఆ నమ్మదగిన దేవుడు క్రీస్తుగా నేను కూడా నమ్మాలని ఆశిస్తున్నాను. నీ ప్రభువే నా ప్రభువు అని మా నాన్న క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడు. గతంలో క్రీస్తు అనుచరులైన క్రైస్తవుల జీవితం క్రీస్తును పోలిలేదని నేను ఉపేక్షించిన ఆ నిజ క్రైస్తవ జీవితంలో మనమే ఉప్పుగా వెలుగుగా క్రీస్తు చూపిన శ్రమల మార్గంలో జీవించాలని ఆశించాను. ప్రతి విశ్వాసి జీవితం పత్రికగా అనేకులు చదువుతారు. నన్ను నా జీవితాన్ని మా నాన్న చదివారు.

త్యాగపూరిత మతగ్రంథాలు వేదాలు : భగవంతుని కృపను, దేవుడే సత్యమైన వాడనే నిజాన్ని తెలుసుకోవాలని వేదాలలో ఋషులంతా అన్వేషించుట వాస్తవము. నా హృదయంలో ఆరని జ్వాలగా నేను నమ్మిన పరలోకపు తండ్రిని గూర్చిన సువార్త భావాలు నిండిపోయాయి. నన్ను నిత్యత్వంలో నుండుదేవుని సన్నిధికి సమీపస్తునిగా చేసాయి. అసలీ హిందూ శాస్త్రాలన్న యేసు గూర్చి ఏమి చెప్తున్నాయి? అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోతున్నారు కదా! దేవుడివ్వబోవు పాపా లకు పరిహారంగా దేవుని శాపము నుండి ఎన్నో ప్రయత్నాలు ప్రణాళికల ద్వారా శాప విముక్తికై తపించుట సామాన్యమే. అందువల్ల మన దేశంలో త్యాగాలు చేయు బ్రాహ్మ ణులు బ్రాహ్మణేతరులు జంతువులను అర్పణగా బలిచ్చారు. మానవుల పాపాలను సంరక్షిం చేది బలియేనని వేదలన్నీ పోషిస్తున్నాయి. ఎన్నో పరిశోధనలలో తేలిన సత్యమిదే. పాపపరి హారార్థం బలిగా రక్తం చిందాలనే సత్యము అన్ని వేదాలలో నున్న ఉమ్మడి సత్యము.

కొన్ని గొప్ప సత్యాల వివరణ :

1) Prathamani Dharmani

"Sacrifies are the foremost of our first duties."

మన కర్తవ్యాలలో యజ్ఞబలి ప్రాముఖ్యమైనది.

2) Yagnovai Bhuvanasya Nabhih

"Sacrifice is the main stay of the world.

ప్రపంచములో ప్రాముఖ్యంగా నిలిచేది యజ్ఞబలి.

3) Yagna Sarvam Patish Thitam

It is sacrifice that bestows.

సర్వమిచ్చేది యజ్ఞ బలియే.

4) Yagnovai Sutarmanouh

Sacrifice is the bark (boat) that

enables one to live well.

బాగా జీవించడానికి నడిపే ఓడలాంటిదీ బలియజ్ఞం.

5) Yagnen Va Deva Divanngatah



Only by means the sacrifice,

the god's attained heaven.

యజ్ఞబలివల్లనే దేవతలు పరము చేరారు.

6) Rutabyanh Pathanaya Ati Viswani Dwaita

Deliverance through the path of sacrifice.

యజ్ఞబలి ద్వారా విడుదల లభిస్తుంది.

నా జీవితం అనేక వ్యక్తులకు మేల్కొలుపు కావాలని నా ఆశయం. క్రీస్తే సజీవుడు యజ్ఞబలి పశువుగా మన పాప పరిహారార్థం సిలువలో శ్రమనొంది, విలువైన రక్తమును కార్చి పాపాలకు పరిహారము చెల్లించాడు. మూడవ దినమున సజీవుడై, పునరుద్ధాన శక్తితో గొప్ప ఆదర్శపురుషుడై పరిశుద్ధాత్మను అందించి ఆరోహణుడై విజ్ఞాపనశక్తిగా నిలిచిన మహిమగల క్రీస్తు నీకు నాకు రక్షకుడు. అట్టి గొప్ప రక్షకుని గూర్చి నీకు తెలుసా?నేను సత్యాన్వేషణలో తెలుసుకోగల్గాను. లోకంలో ధనము, ఉన్నతాశయాలు గల ఉన్నత రాజకీయ పదవి, సినిమా జీవితంలో ప్రజల మన్ననలు, పూజాబలం గల నాన్నతోపాటు స్వకీయుల బలగం యివన్నీ క్రీస్తు ప్రేమతో సరికావు. క్రీస్తే నిజమైన శాంతి ఆనందాలనిచ్చే గొప్ప స్నేహితుడు. స్వంత రక్షకుడు. నీకు కూడా యీ అనుభవం కావాలనే నా నిత్యప్రార్థన. అట్టి కృప నీకు కల్గుగాక. ఆమెన్.

“ఎల్లప్పుడూ, ఎల్లప్పుడూ ఎల్లప్పుడూ
సంతోషమే, ఏసు నాతో కూడా
నున్నందున, ఎల్లను వెంటలోడ
తుల్యము. నరులెల్లరును మన్నై పోవు
దురు. క్రీస్తు నా మిత్రుడైనందున నాకు
భయము మిగులు లేదు. హల్లెలూయ.”

## 11. సత్యాన్వేషణలో క్రీస్తును కనుగొన్నాను

**- రబి మహారాజ్**

(యోహాను 14 : 16) “నేనే మార్గమును సత్యమును జీవమునైయున్నాను”



నా బాల్యమంతా చాలా ఆచారాలు, పూజలు, వ్రతాలు చేయు కుటుంబంలో జన్మించాను. యోగాలో శక్తిగలదని వేల సంవత్సరాల హిందూ చరిత్రను బట్టి మా నాన్న మేము పాటించేవారం. మా నాన్న రోజూ ఒక చెట్టుక్రింద కూర్చుని పద్మాసనం వేసి జపాలు చెప్పగా దూర ప్రాంత జనులు ఆయన పాదాలు పూజించి పండ్లు, పూలు సమర్పించి పుణ్యాత్ముడు, పునర్జన్మ లేకనే పరలోకం చేరు పూజ్యుడని పొగిడేవారు. కుమారుడనైన నాతో మాట్లాడి మమతలు పెంచుకోరాదని శపథం చేశారు. నేను చాలా బెంగతో ఉండేవాడిని. నాన్నను ఆరాధించేవాడిని. అనుకోని రీతిగా ఒకరోజు మా నాన్న మరణించారు. దేవతలు తీసుకుని వెళ్ళిపోయారన్నారు. నాకయితే సమస్తమూ పోగొట్టుకున్నాననే చింత వుండేది. చివరకు భౌతిక కాయం అగ్నికి ఆహుతైపోయింది.

మా నివాసం అమెరికా దగ్గర ద్వీపప్రాంతం ట్రినిడాడ్. మా నాన్న సన్యాసివలె జీవించారు. మా తాతగారిని నానా అనిపిలిచేవారము. మా అమ్మ తల్లిదండ్రుల వద్దకు చేరాము. అది ఉమ్మడి కుటుంబము. మంచి వ్యాపారం ఉండేది. ఆయనకు క్షుద్రశక్తుల ప్రభావము భూత వైద్యము బాగా తెలుసు. చాలా గొప్ప పేరుతో నానా అనిపిలిచేవారము. డబ్బుకంటే ఈ గొప్ప శక్తులను నమ్మేవారు. ఆయనకు పెద్ద ఇనుప బీరువా వుండేది. ఇండియానుండి చిన్న తెల్లని రాయి దాచేవాడు. ఆ రాతిలో స్వస్థత, శాపాలు ఇచ్చు మహిమగలదని నమ్మేవాడు. నా చిన్నతనంలో ఆయనకూడా చనిపోయాడు. ఆయన ఆత్మ నన్ను వెంబడించేదని నమ్మకము. ఆయన శక్తులు ఆయన డబ్బును ఒక సర్పం భద్రం చేస్తుందని నమ్మేవారు.

### మా నాన్న నమ్మకాలు పాటించాను

నేను మా నాన్న వలె మెడిటేషన్ యోగా ద్యానం చేసేవాడిని. 5 సంవత్సరాల బాల్యంనుండి అదే పద్ధతి పాటించాను. పద్మాసనం వేసేవాడిని. కృష్ణభగవానుని యోగులను అనుకరించాను. అవన్నీ మా అమ్మ నేర్పింది. మా నాన్నగారి తదనంతరం ఆయన ప్రభావం, పారంపర్యాచారంగా నాపై ఆవేశిస్తుందని నమ్మకం. మా నాన్న పూజించిన శక్తులన్నీ నేను కూడా అనుసరించసాగాను.



నేనొకసారి నాన్నను దహనము చేసిన స్థలం చేరాను. నాకా జ్ఞాపకాలేమీ పోలేదు. స్నేహితులు, బంధువులంతా అర్ధచంద్రా కారంలో చుట్టుముట్టారు. ఒక పండితుడు మంగలికి కత్తిరనిచ్చి జపాలు చెప్పుచుండగా నా తల వెంట్రుకలన్నీ గొరిగివేశాడు. నా జుట్టంతా నేలపాలయింది. సరిగ్గా మా నాన్నను కాల్చిన బూడిద గల స్థలమే.

మా నాన్న బ్రహ్మను చేరి మోక్షంలో ఉన్నాడని తెలిపారు. ఆ శిథిలాల బూడిదలో పక్షి అడుగులు చూచిన పురోహితుడు చెప్పినదేమనగా మా నాన్న ఈ జన్మలో పక్షిగా పుట్టాడన్నారు. ఇంట్లో దినము కార్యక్రమము కర్మకాండా జరిగింది. ఆరోజు పిండదానం చేశారు. చనిపోయిన ఆత్మకు ఆ పిండం పెట్టి అరటి చెట్టు నీడలో రకరకాల భోజన పదార్థాలుంచి ఎవరూ వెనక్కి చూడరాదని శాసించాడు. నాకు చాలా కుతూహలం కల్గి చాటుగా వెనక్కి తిరిగి చూడగా ఎవరూ తిన్నట్లు ఛాయలు లేవు. ఏ ఆత్మ నన్ను బాధించలేదు. ఆ ఆత్మలు నా పట్ల ప్రసన్నత చూపాయని హానిచేయలేదని ఆనందించాను. మా నాన్న అస్తికలు గంగానదిలో నిమజ్జనం చేస్తే పుణ్యం లభిస్తుందని మా అమ్మ ఆదేశించింది. మా అమ్మ ఓడలో ప్రయాణించి ఇండియా చేరింది. నేను ఒంటరివాడనై ఏడ్చాను. మా అమ్మ చాలా దయగా ఉండేది. ఎవరో స్నేహితులద్వారా క్రైస్తవుల మత గ్రంథాన్ని బైబిలు దాచుకొనుట మా తాత చూచి మెట్లమీద బెల్టుతో కొట్టి బాధించాడు. ఏదో రహస్య స్థలంలో దాచుకొని దానిని చదువుకొనేదని గ్రహించాను.

### సత్యాన్వేషణ ఆరంభమైంది

నేను బాల్యంనుండి గీతను చదివేవాడిని. హిందూ మత గ్రంథాలలో విలువైనది గీత. ఒక దేవాలయ ధర్మకర్తగానున్న పూజారి ఆధ్వర్యాన హిందూ పురాణాలన్నీ నేర్చుకో సాగాను. వేదాలకు విధేయుడనై, అనుదినము పితరులకు పిండాన్ని పెడుతూ, పూజలు చేస్తూ వుండగా ఏదో శబ్దాలు వినిపించేవి. దేవతలు మాట్లాడిన భావం కల్గింది. కొన్ని దేవతల ఆకారాలు కన్పించేవి. హిందువులవి, బుద్దుడు మొదలగు దేవాలయాలు కన్పించుచుంటే కాస్త కలవరంగా ఉండేది. నేను నేర్చుకున్న పురాణాలన్నీ నా 11వ సంవత్సరాల బాల్యంలోనే. నేనుకూడా పద్మాసనంలో పూజలు చేస్తున్న వేళల్లో, ప్రజలు బహుమతులు డబ్బు, బట్టలు తెచ్చి పూలదండలతో సన్మానించేవారు. నాకు చాలా దగ్గు వచ్చి బాధపడ్డాను. అంతా కలవరపడ్డారు. నేను సిగరెట్లు చాలా విపరీతంగా త్రాగేవాడిని. వీటికై డబ్బు దొంగతనం చేసేవాడినిగనుక నాకు మనస్సు బాధ కలిగేది. ఒకరోజు మందారపూలతో పూజ చేస్తున్నప్పుడు పొరపాటున ఆవుతల నా కాలు తాకింది. ఆవు నన్ను వెంబడించి భయపెట్టింది. దేవుళ్ళు నన్ను బెదిరిస్తున్నట్లు గ్రహించి రోజూ పూజించే ఆవు, దేవతలు ఎందుకు నన్ను బెదిరించుట అని ఆశ్చర్యపడ్డాను. మా

అమ్మ దూరంగా జీవిస్తున్న రోజులలో మా ఆంటీ నన్ను సంరక్షించింది. మా ఆంటీ కొన్నిసార్లు చాలా కఠినంగా ప్రవర్తించేది. కొట్టి క్రింద పడవేసేది. నా జీవితం పూజలకొరకే, అందరూ అభినందించి పూజించే జీవితంగా నన్ను పెంచారు.

**హైస్కూలు విద్యాభ్యాసము**

మా బంధువులలో ఒక అంకుల్‌గారు లండనులోఉండేవాడు. ఆయన మా ప్రాంతం విచ్చేశారు. నా పరిస్థితి చూచి నన్ను ప్రతిభావంతుడిని చేయదలచి గొప్ప విద్యాలయంలో చదివించాలని ఆశించాడు. క్వీన్స్ రాయల్ హైస్కూలులో చదువుటకు నన్ను లండను పంపగా, ఆ ప్రాంతంలో విదేశీయులతో కలిసి చదువు నేర్చుకొను తరుణము లభించింది. చాలామంది ఈ కుల, మతాచారాలకు అతీతంగా జీవించగల రని గ్రహించాను. వారందరికీ నిరీక్షణ లేదా? అని తలంచాను. వారంతా తనకంటే ఉన్నతస్థాయిలో జీవించుట ఆశ్చర్యాన్ని కల్గించింది. ప్రతి దినము అనేక ప్రశ్నలు, కంగారు మిగిలేవి.

**యేసును ఆహ్వానించుట**

ఒకరోజు నేను తోటలో తిరుగుచూ ప్రకృతి దృశ్యాలు చూస్తుండగా ఒక పాము నా వెంట పడింది. చాలా భయాంక్రాతుడనయ్యాను. తప్పించుకొనే అవకాశం లేదు. అప్రయత్నంగా "యేసూ, రక్షించు సహాయం చెయ్యండి" అని అరచాను. ఎందువల్ల ననగా నా తల్లి గతంలో నాకిచ్చిన మంచి సలహా ఏమనగా "బాబూ నీకు ఆపద సంభవిస్తే ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడు యేసును పిలిచి ప్రార్థించుకో" ఎవరీ దేవుడు? అమ్మ ఎందుకు చెప్పింది? మరొకసారి చాలా అనారోగ్యంగానున్నప్పుడు యేసును తలచుకుంటే నెమ్మది లభించింది. ఆరోజు పాము వెంబడించగా యేసును తలంచగానే పాము పారిపోయింది. ఎవరూ యేసుగూర్చి వివరించలేదేమి? నా అమ్మ అమెరికా సమీపంలో కెరేబియన్‌లో ఒక లంక ప్రాంతంలో నన్ను వదిలింది. నాన్న లేదు. ఒంటరిగా జీవిస్తూ అందరి దయతో బ్రతికే దీన స్థితిలో మనస్సు శాంతి లేక ఆత్మ హత్యా ప్రయత్నం చేశాను. నా మత జ్ఞానము, తర్ఫీదు, యోగానుభవాలు అన్నీ శూన్యంగా తోచాయి. ఆరోజుల్లో మానసికాంధోళనలతోనుండగా మోలీ అనే నా బంధువు స్నేహితు రాలు గతంలో హిందూగా జీవించి క్రీస్తును వెంబడిస్తుంది. ఆమె ఒంటరిగానున్న నన్ను కలిసి మానవాళికోసం మరణించి లేచి సజీవుడై పరిశుద్ధాత్మ రూపంగా మన మధ్య నివసిస్తున్నాడని తెలిపింది. కర్మ పాపాల గూర్చి క్షుణ్ణంగా తెలిసిన నేను క్షమాపణ గూర్చి నాకు తెలియదు. ఎన్నో సందేహాలున్న నాలో క్రొత్త చైతన్యాన్ని కల్గించే విలువైన సత్యాలను గూర్చిన సంభాషణలు ఆమె ఎంతో ప్రశాంతంగా, ఆనందంగా, దయతో, సౌమ్యంగా చెప్పసాగింది.



నా హృదయంలో చైతన్యము కల్గింది. క్రీస్తు ప్రేమ నాలో పని చేయసాగింది.

"దేవా, నీవు నిజమైన దేవుడవు, సృష్టికర్తవు. నిజమైన సత్యమార్గాన్ని చూపండి. నాపై దయకల్గి ఆదరించి ఆదుకోండి" అని ప్రార్థించాను. నా బంధువు ఒక బైబిలు నాకు కొనిపెట ్టారు. (యోహాను 3) నికోదేము క్రీస్తుతో మాట్లాడిన సమయము, పద్ధతి, వివరాలు బైబిలులో చూపించాడు. మారుమనస్సు అనగా ఏమో వివరణ చాలా బాగుందనియు, మరికొన్ని క్రొత్త సత్యాలు గ్రహించాలని ఆశించి తన ఇద్దరి స్నేహితులు హిందూమతంనుండి క్రైస్తవులుగా మారిన వ్యక్తులతో తన బంధువైన సోదరితో క్రైస్తవ సహవాసాన్ని వెదకి వెళ్ళారు. ఆరోజు మంచి కాపరి గూర్చి కీర్తనలు 23వ అధ్యాయం వివరణ ఉంది. భక్తిగల పాస్టరుగారి వివరణ అర్థమయింది. ఆ రాత్రి తీవ్రంగా ఆలోచించి, పశ్చాత్తాపంతో క్రీస్తు సిలువనాశ్రయించగా మారు మనస్సు అనుభవంద్వారా విలువ కట్టలేని సమృద్ధిగల శాంతి, ఆనందం విల్లివెరసి తన హృదయాన్ని ఆహ్లాదపరచింది. నా హృదయంలో గల పరమానందం గతంలో ఎన్నడూ అనుభవించలేదు. ఇదేనా మారు మనస్సు అనుభవం.

**ఒక గురువు నిర్యాణము**

నా జీవితంలో గణనీయమైన మార్పును గమనించిన నా కుటుంబీకులు 13 మంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. రహస్యంగా నమ్మిన నా తల్లి నన్ను చూచి బహిరంగంగా క్రీస్తే రక్షకుడు అని చెప్పగల్గింది. మా ఇంట్లో ఎంతోకాలంగా పూజింపబడే అనేక హిందూ దేవతల విగ్రహాలన్నీ, పటాలన్నీ సేకరించి మా తోట వెనుక భాగంలో విసిరిపడవేసి అగ్నితో కాల్చివేశాము. హల్లెలూయ, అది భూ స్థాపక కార్యక్రమంగా ఎంచాము. గతంలో మతబోధకుడైన రబి మహారాజ్ క్రీస్తులో చనిపోయి, క్రీస్తుతో జీవించుచున్నాడనే భావం కల్గింది. క్రొత్త రబి పుట్టి పునరుద్ధాన శక్తితో క్రీస్తుకొరకు జీవించుటనారంభించాడు అని నేను భావించుకున్నాను. నేను క్రీస్తు ప్రేమ నన్ను బలవంతం చేయగా క్రీస్తు సువార్త ప్రచురించాలనే తపనతో లండను చేరాను. బైబిలు కాలేజీలో బైబిలును గూర్చి తర్ఫీదు పొందాను.

ప్రపంచ వక్తగానున్న బిల్లీగ్రెహంగారితో క్రీస్తు సువార్తను అనేక స్థలాలలో ప్రకటించు టకు సాహసించాను. అనేక విశ్వవిద్యాలయాలు దర్శించాను. ప్రపంచవాప్తంగా అనేక స్థలాలు ఆడిటోరియంలలో క్రీస్తు రక్షకుడు, ఆయనే మార్గము, సత్యము, జీవము. క్రీస్తును నమ్మి వెంబడించాలని చాటి చెప్పాను. అనేక పాపాలు చేస్తూ, మాదక ద్రవ్యాలకు బానిసలుగా నున్నవారిని కౌన్సిల్ చేసి వారి జీవిత విధానంలో క్రీస్తే సమస్యలకు జవాబుగా నున్నారని నమ్మకం కల్గించి మారిన జీవితాలలో క్రీస్తు సేవకులగుటకు ప్రోత్సహించాను. అన్ని మతాలు

అన్వేషించి, క్రీస్తు మాత్రమే లోక రక్షకుడని నమ్మిన నేను చదువరీ, క్రీస్తు తప్ప ఎవరూ నీ జీవితంలో నెమ్మది, శాంతినివ్వలేరని గ్రహించావా. నా జీవితమే నీకు జవాబునిస్తుందని నమ్ము. ప్రభుని పాదాలాశ్రయించు. (రోమా 5 : 5) దేవుని ప్రేమ మనలో కుమ్మరింపబడినది. ఓ యేసు నీ ప్రేమ ఎంతో మహనీయము. ఆకాశ తార పర్వత సముద్రములకన్నా గొప్పది. ఆమెన్. హల్లెలూయ.

## 12. వ్యాధినుండి రక్షించిన రక్షకుడు నా స్వంత రక్షకుడయ్యారు



**- కె.వి.వి.యస్.యన్. స్వామి**

హబక్కుకు 2 : 2-3 : "యెహోవా సెలవిచ్చెను. చదువువాడు పరుగెత్తుచు చదవ వీలగునట్లు నీ దర్శనాన్ని పలకమీద వ్రాయుము. నిర్ణయకాలమున జరుగును."

దేవుని పరిశుద్ధ నామమునకు స్తుతి స్తోత్రములు. నా పేరుస్వామి. నేను హిందూ సంప్రదాయ కుటుంబంలో జన్మించాను. మా తండ్రి పేరు సత్యనారాయణ. తల్లి పేరు వెంకాయమ్మ. విగ్రహారాధన చేసే కుటుంబంలో అక్క, చెల్లి, తమ్ముడు, మేమంతా

బాల్యం నుండి పెరిగాము. యేసును యితర దేవుడని, మత ప్రచారము ఎక్కువ చేసేవారు క్రైస్తవులేననియు, మా అమ్మ వీరి ప్రభావంతో క్రీస్తును రక్షకునిగా స్వీకరించి పూజలు చేయక బైబిలు చదువుట చూచి చాలా కోపంగా ఉండేది. యేసుకు సంబంధించిన పటాలు, పుస్తకాలు వుండుట అసలే లేదు. వాగ్దానపత్రాలు, గ్రీటింగు కార్డులు, కేలండర్లు యివన్నీ చిరాకు కల్గించగా క్రీస్తును చాలా భయంకరంగా దూషిస్తూ, పుస్తకాలన్నీ చింపి బాధ కల్గించేవాడిని. దేవుని శక్తిని, ఉనికిని వ్యతిరేకించిన వారికి ఉగ్రత తప్పదు. నా హృదయస్థితిని బట్టి నాకు బాధ కల్గించే వ్యాధి కల్గింది. బళ్ళుగా జాయింట్లన్నీ చాలా నొప్పులుగా ఉండేవి. ఎందరో డాక్టర్లను సంప్రతించాను. వ్యాధిని కనీసం నిర్ధారణ చేయలేకపోయారు. క్రమంగా నొప్పి అధికమైంది. చివరకు యీ నొప్పి తీవ్రరూపం దాల్చింది. యీ నొప్పితో వాంతులు కూడా తోడయ్యాయి. ఈ బాధలన్నీ భరిస్తూ 8 నెలుల పూర్తిగా మంచము మీదనే జీవించాను. అతిబాధలో నరకం ఈ రీతిగా వుంటుందా? అన్నట్లు బాధపడేవాడిని. నేను లేచి కూర్చొనుటకు, లేచుటకు యితరుల సహాయం కావలసి వచ్చేది. నా రెండు కాళ్ళ తొడలపై అసహ్యకరమైన బలులున్నాయి. నా



రెండు చేతులతో ఆ బల్లులను పట్టుకొన్నాను. ఆలోచించుటకారంభించాను. "నేను యిపుడు వీటిని చంపితే కాలి లోపల కుళ్ళిపోయి నాకు ప్రమాదము కలుగవచ్చు. చంపకపోతే, అవి నన్ను తినివేస్తాయి. యిలా భయాందోళనతో నుండగా అకస్మాత్తుగా ధవళ వస్త్రాలు ధరించు కొన్ని ఎత్తైనవ్యక్తి ఒకరు వచ్చి నిలిచారు. "బాబూ, చంద్రశేఖర్ అనే డాక్టరు పరుచూరితో నున్నాను. అతనిని దర్శించిన యెడల నీవు స్వస్థత పొందుతావు." వెంటనే ఆశ్చర్యంతో తేరుకొని, ఎంత గొప్ప సలహా యిచ్చినవారు తప్పక నేను చేసిన ప్రార్ధన ఆలకించి తగిన జవాబు నందించరని గ్రహించాను. ఆ తర్వాత లేచి యింట్లో వాళ్లతో చెప్పాను. మా తాతయ్యకు డాక్టర్ చంద్రశేఖర్ అని చెప్పిన వ్యక్తి అసలు డాక్టరు కాదు. మనోవ్యధలను రూపుమాపే ప్రార్ధిచే పాస్టరు

నేను కేవలము రెండు స్పూన్ల ఉప్మా తినేవాడిని. ఎక్కువగా తింటే వాంతి అయ్యేది. రోజురోజుకీ బలహీనపడసాగాను. బ్రతుకుతానన్న ఆశ నశించింది. నేను చేసిన విగ్రహ పూజలేమీ నాకు సహాయపడలేదు. ఈ అసహాయస్థితిలో ఆదుకొనే దేవుడే లేడా అనే ఆలోచనలలో నుండగా ప్రభువే స్వస్థపర్చు దేవుడని తెలుసుకున్నాను. మానసికంగా సంరక్షించి నెమ్మదికూడా నిస్తారు. నా అనారోగ్యంతో దీనస్థితిలో నన్ను రక్షించే దేవుడు క్రీస్తే కావచ్చునని అసహాయ స్థితిలో నమ్మకము కల్గింది. క్రీస్తు విశ్వా సులు నన్ను దర్శించి ప్రార్ధించేవారు. ప్రార్ధించుటతెలుసుకొని బాధలో మొఱపెట్టి దయ చూపమని కోరాను.

దేవుడు దర్శించుట : ఆ రోజు రాత్రి దైవదర్శనం కల్గింది. అదేమనగా నేను కాస్త ఒత్తిడిగా రష్‌గా ఉండే బజారులో నిలబడ్డాను. అదేరోజు చంద్రశేఖర్ పాస్టరు గారిని నాదగ్గరకు ఆహ్వానించాము. ఆయన క్రీస్తు గురించి మంచి సువార్తను తెల్పారు. బాబూ నీ కొరకు ప్రార్ధిస్తాము. తప్పక మా మందిరానికి రావాలి. నీకు మంచి జరుగుతుంది. నీకు స్వస్థత కల్గుట క్రీస్తును విశ్వాసించుటలో మెళకువలన్నీ కల్పిస్తాము అన్నాము. మొన్న స్థలానికి కొంచెము దూరంలో పరచూరు ఉంది. సరిగ్గా 7 వారాలు ఆటోలో అతికష్టంతో పరుచూరు వెళ్ళి అక్కడ రాత్రంతా ఉపవాస ప్రార్ధనలో ఉండగా 7 వారాలు ప్రార్ధిస్తే దేవుడు కనికరించగలడని దైవజనుడు తెల్పారు. ఉపవాస ప్రార్ధనలు కొనసాగాయి. అద్భుతరీతిగా స్వస్థత లభించింది. దేవునికే స్తుతిమహిమ ఘనత గల్గుగాక. నేను దేవుని కృపను బట్టి విద్యాభ్యాసం ఆరంభించాను. నేడు ఇంజనీరింగు విద్యాభ్యాసం ఆరంభించాక యిది మూడవ సంవత్సరం యవ్వనస్తులు దేని చేత తమ నడతను శుద్ధి పరచుకొందురు.

కీర్తనలు 119 : 8, 9 : నడతలను శబ్దపర్చుకొందురు? నీ వాక్యమును బట్టియేనని దావీదు భక్తుడు తెల్పారు. నన్ను నేను దేవుని చిత్తానికి సమర్పించుకొని పశ్చాత్తాపంతో క్రీస్తును

ప్రార్థించగా నా పాపక్షమకై క్రీస్తు సిలువలో తన విలువైన రక్తాన్ని చిందించారని నమ్మాక, వింతైన నెమ్మది శాంతి లభించింది. యిదే రక్షణానుభవంగా గ్రహించి నా రక్షకుని నిరంతరం వెంబడించుటకాశిస్తున్నాను. ఎన్ని చదువులున్నా సంపదలున్నా, అంతస్తులున్నా క్రీస్తు లేనిచో సర్వం సున్నా. విలువ కోల్పోయిన జీవితమని నేను గ్రహించి సాక్షిగా సాగిపోతున్నాను. నా ఆత్మీయస్థితికై ప్రార్థించండి. యువకులారా? పిల్లలారా! దేవుని స్తుతియించుడి. ఆమెన్.

## 13. "నా ప్రాకారములో నెమ్మది కలుగునని వాగ్దానము చేసిన దేవుడు నా రక్షకుడు"

**- శ్రీమతి యస్. కుమారి**

కీర్తనలు 122 : 7 : "ప్రభువు నామములో మీకందరకు శుభములు."

1. నా పరిచయము :- నా పేరు స్వర్ణకుమారి. నా బాల్యము ఏలూరు దగ్గర పెదపాడులో గడిచింది. నా విద్యాభ్యాసము అదేవూరిలో జరిగింది. మేము ముగ్గరము అక్కాచెల్లెళ్ళము. అన్యోన్యంగా ఉండేవారము. వారిలో నేను, ఒక చెల్లి మాత్రమే ప్రభువును రక్షకునిగా స్వీకరించాము. నేటికి మా స్వకీయులంతా హిందూ ఆచారాలతోనే వున్నారు. నావివాహము పెద్ద తిరుపతిలో హిందూ సాంప్రదాయంలోనే శ్రీ మాగంటి వీరభద్రరావుగారితో జరిగింది. నా భర్తకు ఒక తమ్ముడు, చెల్లి వున్నారు. చాలా సఖ్యత, అన్యోన్యతతో మా జీవితాలు సాగిపోయాయి. నాకు యిద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి వున్నారు. నా భర్త ఉన్నత విద్యనభ్యసించారు. ఎ.యస్. ఆర్. కాలేజీలో న్యూక్లియర్ ఫిజిక్స్ లెక్చరర్సుగా పనిచేసి, చివరిగా ప్రిన్సిపాలుగా పదవీవిరమణ చేసారు. నా బిడ్డలు కూడా మంచి విద్యలను పొందారు. పెద్దమ్మాయి, బి.యస్సి, ఎం.ఎ., ఎంయస్సి కంప్యూటరు చదివి అమెరికాలో భర్తతో స్థిరపడింది. వారికి ఒక పాప బాబు కల్గారు. రెండవ అమ్మాయి, అబ్బాయి ఇంజనీర్లు, వివాహము తర్వాత అందరూ అమెరికాలోనే స్థిరపడ్డారు. సుఖంగా సాగే జీవితంలో విషాదము చేరింది. పెద్ద అల్లుడు కేన్సరు వ్యాధితో అకాలమరణము వల్ల 42వ యేట మరణించగా నా కుమార్తెకు తోడుగా నేను నా భర్త అమెరికాలో నివసిస్తూ న్యూజెర్సీలో కాలాన్ని గడపవలసి వస్తుంది.

2. క్రైస్తవ విశ్వాసము : గర్భములో పిండముగా నుండగనే దేవుడు మనల్ని ఎన్ను కొని, జీవితాన్నిచ్చి ఆయన మహిమ కొరకు జీవింప చేస్తారన్నది నిజసత్యము. మా తల్లి పూజలు చేసేది గాని నాకంతగా యిష్టత కలగలేదు. సంవత్సరంలో వినాయకచవితిని మాత్రము శ్రద్ధగా ఏకీభవించి పూజలు చేయుట పరిపాటి. బాల్యములో ఊరంతా తిరిగే రోజుల్లో పల్లెపాటలు, మైకులో ఎంతో సంతోషం కల్గించే క్రైస్తవ పాటలు వినుటకు ఆసక్తి కల్గేది. ముఖ్యంగా మా పెరట్లో పల్లెటూరి పనివారు వంటలు చేసుకొని పాటలు పాడి నిద్రపోయేవారు. వారి భక్తిగల పాటలు వారి పనుల్లో పంట కోతలు, ఊడ్పుల కాలంలో ఎందరినో ఆకర్షించేవి. "సాక్ష్యమిచ్చేదా, నా స్వామి యేసుదేవుడంచు సాక్ష్యమిచ్చేదా! రండి. రండి యేసుని యొద్దఉ రమ్మనుచున్నాడు. మొదలగు పాటలెన్నో గుంపుగా పాటగా మా బంధువులంతా పదే పదే పాడించుకొని వినేవారు. ప్రార్థన ఎలా చేయాలో నాకు అప్పట్లో ఎవరూ చెప్పలేదు. వినలేదు. నా వివాహము తర్వాత పెద్దమ్మాయిని గర్భముతో నున్నరోజుల్లో మా కులంలో నుండి క్రీస్తును విశ్వసించిన జయమ్మ అనే బందువు ద్వారా ప్రప్రథమంగా బైబిలు గ్రంథాన్ని చూడగల్గాను. ఆమె దేవుని సువార్త తెల్పి, ఎన్నో విలువైన మంచి మాటలు బైబిలులో వ్రాసి వున్నాయని వివరించి, ప్రార్థించుట గూర్చి తెలి పంది. నాకు ఎంతో ఆశ కల్గి ఆ రోజుల్లో బైబిలలు ఖరీదు 25 రూపాయలని తెలిసి ఆమె ద్వారా ఒక బైబిలు పాస్టరు గారి సహకారంతో పొందాను. ప్రార్థన చేయు విధము కాగితములో వ్రాసి యిమ్మని అడిగాను. అప్పటి నుండి యిప్పటివరకు క్రీస్తును గూర్చి తెలిసికోవాలన్న ఆపేక్ష, ఆకాంక్ష నాలో దేవుడే నిలిపాడు. ఒక చిన్న ప్రార్థనతో పరలోక ప్రార్థన వ్రాసి యిచ్చారు.

"తండ్రికిని, కుమారునికి, పరిశుద్ధాత్మకు, ఆదియందు మహిమయు, యుగ యుగములు కలుగును గాక. పరలోకమందున్న మా తండ్రీ... అని ఆరంభించి ఆమెన్ వరకు వ్రాసి యిచ్చారు. ఈ మాటలను పదేపదే చెప్పుకొనేదాన్ని. దగ్గరలోనున్న యెరుషలేము ప్రార్థనా మందిరము, భక్తసింగు గారి సహవాస ప్రార్థనలు చేయు వారితో ఏకీభవించి ఆత్మీయంగా బలపడ్డాను. నా భర్త యింట్లో లేని సమయాల్లో క్రిస్మస్ వేడుకలు, ప్రార్థనలలో పాల్గొని బైబిలు చదువుట కారంభించాను. నాకు ఏమీ అర్ధము కాలేదు. నా బాల్యదినాల్లో ప్రభువును నమ్మిన విశ్వాసి తులసమ్మ గారు మా బంధువు గనుక మమ్ములను ముట్టుకొని నూనె వ్రాసి ప్రార్థించుట నాకు యిష్టమైన జ్ఞాపకము. అమెరికా చేరి కుమార్తెతో నున్న రోజుల్లో నా విశ్వాసాన్ని బట్టి ప్రోత్సాహం లేక, బంధువుల విమర్శల మధ్య దుఃఖముతో ఏకాంతప్రార్థనలో నున్న రోజుల్లో నా ముందు తులసమ్మ గారు నవ్వుతో నిలిచినట్లు దర్శనంగా చూచాను. ఎలియా దుప్పటి ఎలీషా పొందినపుడు రెండింతల ఆత్మాభిషేకాన్ని పొందినట్లు నాకు ఆమె భక్తి, అనుభవాలన్నీ ప్రభువు నాకిస్తారని నమ్మకము కలిగింది. నా యిద్దరి బిడ్డల వివాహాలు హిందూ ఆచారంతో చేసినను, మూడవబిడ్డ వివాహము నాటికి క్రీస్తు విశ్వాసిగా నున్నందున ఆ విగ్రహపాపాలు అంటని రీతిగా ప్రార్థన ద్వారా జాగ్రత్త వహించి దేవుని మహిమ పర్చుకున్నాను. ఆరోజుల్లో

మా బంధువులు హిందూశాస్త్రాలు నేర్చుకొని కోర్సులో తర్ఫీదుతో మా ప్రాంతము వచ్చారు. శారద సీత అనే స్త్రీలిద్దరూ వెలుగు కొరకు, రక్షణకొరకు, ఆశీస్సుల కొరకని కొన్ని మాట లు వల్లించి చివర తథాస్తు అని చెప్పాలని ప్రోత్సహించారు. ఆ మాటలు చెప్పునపుడు మీ యిష్టదేవుని స్మరించవచ్చునన్నారు. నాలోనున్న క్రీస్తు గూర్చిన భక్తితో ఆయనను ధ్యానిస్తూ కళ్లు మూసుకున్నాను. అకస్మాత్తుగా నా శరీరము ఆత్మాభిషేకము వల్ల కంపించసాగింది. అపాదమస్తకములో తెలియని షాక్ అనుభవం కలిగింది. ఆక్షణం నుంచి లోకాశలపై సంపూర్ణజయం పొందాను. దానికి గుర్తుగా నా టివీ సీరియల్స్ చూచుట, చెత్త పుస్తకాలు చదువుట యందు పూర్తిగా ఆసక్తి కోల్పోయాను. దేవుని వాక్యము ధ్యానించాలని, ఎపుడూ ప్రార్థించాలనే ఆశనాలో కల్గింది. నా మనస్సులో వింతశాంతి ఆనందం కల్గుట వల్ల దేవుని స్తుతించాను.

3. క్రైస్తవ సహవాసము : బైబిలు వాక్యాలు పూర్తిగా అర్థంచేసి కోవాలనే తపన ఎక్కువకాగా దేవుడే ఆశగల ప్రాణాన్ని తృప్తి పర్చును అనే వాగ్దానము నెరవేర్చారు. ఆరోజుల్లో మాప్రాంతంలో యోబుగారే భకితగల దైవజనుడుండేవారు. నాకెవరూ క్రైస్తవ బోధకులతో పరిచయాలు లేవు. సౌలు పౌలుగా మారు సందర్భములో అననీయ పాత్రను నిర్వహించిన రీతిగా కలలో యోబు గార్కి నన్ను ప్రభువు చూపించారట. “నీవు వెళ్ళి స్వర్ణకుమారి అను నా కుమార్తెకు బైబిలు బోధించు. ఆమె వాక్యము కొరకు ఎదురు చూచుచున్నది. గ్రహించలేని స్థితిలో నున్నది. సహాయము చేయాలి.” ఆయనే స్వయంగా యిల్లు కనుక్కొని నన్ను దర్శించి ప్రభువు స్వయంగా చెప్పిన సందేశము తెల్పారు. నేను చాలా ఆశ్చర్యపడి, దేవుడు నా హృదయ వాంఛను గ్రహించి తీర్చుచున్నారని తెలిసికొని, నా భర్త కాలేజీకి వెళ్ళిన సమయంలో వాక్యమువిని దేవునిలో ఆనందించసాగాను. అనుకోని రీతిగా మధ్యకాలంలో ఒకరోజున భర్త యిల్లు చేరి యోబుగారితో బైబిలు బోధ వినుచున్న నన్ను తీవ్రంగా గద్దించి, ఆయనను వెళ్ళిపోవాలని, యిక ఎన్నటికి రారాదని బెదిరించారు. సైతాను బెదిరింపుగా భావించి, ఒక నెలరోజులు దేవుని చిత్త ప్రకారము దేవుని వాక్యము ధ్యానించుటలో ఆనందించాను. ఆ తర్వాత కొంత కాలానికి అమెరికాలో అమ్మాయిని దర్శించుటకు వెళ్ళాలనే నిర్ణయంతో వాక్యము వినాలని ఆశతో మరలా ధైర్యంగా యోబుగారిని పిలిపించుకొని 15 రోజులు శ్రద్ధగా వాక్యాన్ని విన్నాను. మరలా నా భర్త కీవార్త తెలిసి మరింత తీవ్రంగా గద్దించగా వినుట ఆపాను. నన్ను ఆత్మీయంగా పెంచుటకు దేవునికి గొప్ప ప్రణాళిక వుంది. మా ప్రాంతంలో ఒక బైబిలు కాలేజీలో మా బంధువులమ్మాయి భారతి అనే గొప్ప విశ్వాసి ఎన్నో శ్రమలు, నిందలు భరించి ఆ బైబిలు బోధించు ఉపాధ్యాయినిగా



వుండుట, రమ అనే మరొక విశ్వాసి గమనించి నాకు పరిచయం చేసింది. రమ బంధువులు మా వారి మేనత్త కూడా ప్రభువు అనుచరురాలిగా నుండగా వారు తోటికోడళ్ళని తెలిసి దేవుని స్తుతించాను. ఎందరో విగ్రహపూజలు వదలి నిజదేవుని ఆరాధిస్తున్నారని నా విశ్వాసం మరింత వృద్ధికాసాగింది. వారి యింటిలో చాలా ధైర్యంగా ప్రార్థనలు జరిగించి నన్ను ఆహ్వానించారు. నాకెంతో ఆనందంకల్గి క్రమంగా ప్రార్థనలలో పాల్గొని దేవుని దయలో వృద్ధి చెందసాగాను. నాలో దేవుని తెలుసుకోవాలని, అతి సన్నిహితబంధం పెంచుకోవాలనే ఆకాంక్షతో నాయింటిలో ఆటంకాలకు బెదిరిపోకుండా ఆదివారాలు నా యింట్లో ఆరాధన జరుపుటకాహ్వానించాను. యిరీతిగా వారంలో రెండుసార్లు అందరము కలసి శుక్రవారం, ఆదివారం గృహ కూడికలలో ఆనందంగా పాల్గొని ఆత్మీయంగా బలపడుచున్నాము. నా భర్త ఆటంకము కల్గించాలని ప్రయత్నించగా “ఆంటీ, ప్రభువు ఆరంభించిన కార్యాన్ని ఎవరూ ఆపలేరు. ఆటంకాలను అడ్డగించు ప్రభు పాదాలు ఆశ్రయించి ప్రార్థించుదాము.” అంటూ భారతి ధైర యంగా మమ్ములను ప్రోత్సాహపరచి, ప్రార్థించగా, నా భర్త మౌనం దాల్చారు. భారతి మా ప్రాంతపు అమ్మాయి, మా కులంలో ప్రముఖులు కుటుంబీకురాలిగా నా భర్తకు కుమార్తె వంటి ఆత్మీయత ఉండుటచే ఆమెను వ్యతిరేకించలేకపోయారు. చాలా ప్రేమతో మాట్లాడే వరము భారతికి ప్రభువిచ్చారు. బైబిలు జ్ఞానం చాల అధికంగా ఉంది. నన్ను అనేక వాక్యాలతో బలపర్చి బలమైన విశ్వాసిగా స్థిరపర్చారు. కొన్నిసార్లు ఆత్మలో నన్ను క్రీస్తు, సంబోధించు అనుభవం నన్ను పరమానందభరితురాల్ని చేసేది.

సీయోను కుమారీ, మరియా, సుందరీ, పెండ్లి కుమార్తె రమ్ము, యీ రీతిగా ఆత్మతో పలికే మాటల మెల్లని స్వరభావము గ్రహించు వరాన్ని ప్రభువు నాకిచ్చి ఆదరిస్తున్నారు. నేను ఏపని చేస్తున్ననూ, నిద్రలోనున్ననూ ఎన్నో దేశాలపేర్లు, గ్రామాలు, పట్టణాల పేర్లు, మనుష్యుల పేర్లు నాకు తెలియనివారి పేర్లు, పాత బంధువులను నాకు జ్ఞాపకము చేస్తూ, నన్ను రేయి మొదటి ఝామున లేచి ప్రార్థించుట కలవాటయింది. ప్రభువు జ్ఞాపకము చేసిన పేర్లన్నీ ఒక పుస్తకములో వ్రాసి ఉంచుకున్నాను.

నేడు మన మధ్య వాక్యం సమృద్ధిగా లభిస్తుంది గాని, వాక్య కరువు సంభవిచవచ్చుననే భయం కలుగుతుంది. ఒకసారి నాలో క్రొత్త ఆలోచన కల్గింది. బీరువాలో పట్టుచీరలు దాచిపెట్టుకుంటాము. బైబిళ్ళు కొని దాచుకుంటూ మంచిదని భావించుట ద్వారా చాలా బైబిళ్ళు కొన్నాను. పరిశుద్ధ గ్రంథము సత్యవేదము, చదువ చక్కని గ్రంథము, దీని చదువు వరంతా ధన్యులని గ్రహించి, బైబిలు లేని వారికి సువార్త తెల్పి బైబిళ్ళు పంచాను. నా బంధువులు, నా

మనుమ సంతతికి నా పేరున బహుమతిగా వ్రాసి యిచ్చాను. వారి జీవితంలో నానమ్మ లేదా అమ్మమ్మ నాకిచ్చిందని ఏదో ఒకరోజు క్రీస్తు విశ్వాసులుగా నిలిచి ఆయనను ఘనపర్చాలని నా దీనప్రార్ధన.

నాలోచాలా వింత ఆలోచనలను దేవుడు నిలుపుట నాకే ఆశ్చర్యము కల్గించేది. నా దినచర్యనుఒక పుస్తకములో వ్రాయుటకు అలవాటు చేసుకొన్నాను. అది మామూలు విశేషాలు కాదు. ప్రతిదినమూ, దేవునికి ఒక లేఖ, ప్రార్ధనగా వ్రాసేదాన్ని.

“మా తండ్రీ, ఈ రోజు ఫలానా వాక్యం విన్నాను. దేవుని గూర్చి ఫలానా వ్యక్తితో ఫోనులో మాట్లాడాను. ఫలానా వాక్యాలు ధ్యానించాను. ఫలానా అంశాలు గూర్చి ప్రార్ధించానండి. నా మనస్సులో యిలా భావిస్తున్నాను. మీరు చెప్పిన ఫలానా క్రొత్త వ్యక్తులను గూర్చి ప్రార్ధించగలిగాను. యీ రీతిగా రోజూ వ్రాస్తాను. సంబోధనలో మార్పు నా యేసయ్యా అంటాను. 2007వ సంవత్సరము 7వ నెల 7వ తేదీ మా బంధువుల పాపకు ఓణీలు యిచ్చు వేడుకకు అనేక బంధువులము చేరాము. ఆరోజే నా బాప్తీస్మము గూర్చి నిర్ణయం చేసుకొను ధన్యత ప్రభువిచ్చారు. నన్ను ఆత్మీయంగా సహవాసం ద్వారా బలపర్చుచున్న భారతి నన్ను చిత్రంగా, గుడ్లవల్లేరు సమీపాన “చిత్రం” అనే గ్రామంలో గొప్ప దైవజనుడు పాస్టరు శ్రీనివాస్ గారిని పరిచయం చేసింది. నాకు అసలు తెలియని వ్యక్తి అయిననూ గొప్ప ప్రార్ధనాపరుడు. వాక్య వివరణలో దిట్ట. శ్రావ్యంగా దేవుని పాటలు పాడ తలాంతుగల పాస్టరు గారు హిందూ నమ్మకంలో నుండి విశ్వాసిగా ప్రభువుమార్చి సేవలో వాడుకుంటున్నారు. దగ్గరనే వున్న కోనేటిలో ముంచడం ద్వారా అదేనెలలో, బాప్తీస్మము తీసుకొనుభాగ్యము ప్రభువిచ్చారు. ప్రభుని బల్లలో పాల్గొనుటలో దివ్యానుభవం పొంది దేవుని స్తుతించాను. దేవుడు నన్ను తనకిష్టమైన పాత్రగా వాడుకొనుట కారంభించారు. కొన్ని దర్శనాలు నెరవేరుట నాకే చాలా వింతగా ఆశ్చర్యచకితురాల్ని చేస్తుంది. నేను నమ్మిన క్రీస్తు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర బలవంతుడను దేవుడు.

**చికాగోలో శుభవార్త ప్రసంగీకులతో పరిచయము :**

నేను యిండియాలో నున్ననూ, అమెరికాలో నున్ననూ, శుభవార్త దైవ సందేశాలను క్రమంగా వినుట పరిపాటి. ఒకసారి పాస్టరు అజరయ్య గారు వారి సతీమణి శశికళ గారు శుభవార్తలో మాట్లాడుట విన్నాను. గతంలో అజరయ్య గారి పేరు ప్రభువు జ్ఞాపకము చేసిన లిస్టులో ఉండుట వల్ల ఆశ్చర్యపడి, వారు టి.వి.లో ప్రకటన చేసిన అడ్రస్సు ప్రకారము రక్షణ స్వరము, విశాఖకు ఫోను చేశాను. నాకు శశికళ గారి గంభీరస్వరము, వారు హిందూ మతంలో నుండి క్రీస్తును కనుగొన్న సాక్ష్యము, ఆశ్చర్యపరిచింది. ఎమ్.ఏ చదివే రోజుల్లో సహచరిగానున్న మంచి విశ్వాసియైన స్నేహితురాలి జీవితం ఆకర్షించగా క్రైస్తవ బోధలు విని, రక్షింపబడి, స్వకీయుల నిరాదరణ సహించి, ప్రభువు చూపిన రీతిగా క్రైస్తవ బోధకుడైన గతంలో లెక్చరర్‌గానున్న అజరయ్య గారితో గణనీయ సేవలు చేయుట ప్రభువు కృప. వారు అమెరికాలో నున్నారని తెలిసి ఫోను ద్వారా పరిచయం పెంచుకున్నాను. వారు సెల్‌ఫోన్ ద్వారా ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు న్యూజెర్సీ సమయం రాత్రి 7.30 గం॥ల నుండి 8.30 గం॥ల వరకు వాక్యబోధ నాకు మేలు నిస్తుంది. వారి వెబ్‌సైట్ www.tsvfan.com ప్రప్రథమంగా వారి సందేశంలో యెషయా 40:29-31 సొమ్మసిల్లు వారికి బలమిచ్చువాడు దేవుడే. యెహోవా కొరకు ఎదురు చూడాలి. అలయరు, సొమ్మసిల్లరు. నడిచిపోతారు. ఆ సందేశం నా హృదయాన్ని స్పందించింది. నాకుటుంబంలో నేను మాత్రమే క్రీస్తును వెంబడిస్తున్నాను. నా భర్త బిడ్డలు, బంధువర్గమంతా క్రీస్తుతో పరిచయం లేనివారిగా నున్నందున నాకు భారము కల్గి ప్రార్ధిస్తూ, ఏడుస్తూ, మొఱపెడ్తు, కొన్నిసార్లు సొమ్మసిల్లి పోవుచున్నాను. ఆయనే తగిన సమయంలో తన గుప్పిలి విప్పి ప్రతి జీవి కోర్కె తీర్చునని విశ్వసించుచున్నాను. మనము విశ్వాసులముగా యుద్ధోపకరణములు దుర్గములను పడగొట్టు శక్తి గలవిగా వాడుచున్నాము. అవియే ప్రార్ధన, వాక్యము, పరిశుద్ధాత్మ, కన్నీరు. నాకివి బహూకరించి బలపర్చుచున్నారు. నా భర్తగార్కి విద్యార్థిగానున్న శ్రీనివాస్, కుటుంబంతో న్యూజెర్సీలో పరిచయం కలిగింది. రమ గొప్ప విశ్వాసి శ్రీనివాసే. భార్య రమ నాకు కుమార్తె వంటిది. ప్రేమతో కలిసి చర్చికి వెళ్ళుట ద్వారా శ్రీనివాస్ రక్షణ పొందుట, ప్రభా వెంకటరావు గారితో కలిసి ప్రార్ధించుట, అమెరికాలో ప్రభువు సిద్ధపరచిన సహవాసమే. అనుకోని పద్ధతిలో ఒక పార్టీలో కలిసిన మరికొందరి విశ్వాసుల పరిచయం నాకాహ్లాదాన్ని కల్గించింది. గుంటూరు వాస్తవ్యులు పాల్ ప్రవీణ్, సతీమణి ఆనీ కుటుంబముతో పాటు డాక్టరు జోసెఫ్ కిషోర్ గారు టివి ప్రసంగీకుల కుమార్తె డాక్టరు సుమ, భర్త డా॥కేరీ గారు, వీరందరితో కలిసి నెలకొకసారి కూడి ప్రార్ధనలు వాక్యధ్యానం కల్గియుండుట వల్ల ప్రభువులో నేటికీ ఆనందిస్తున్నాము. చికాగో సెల్‌ఫోన్ ద్వారా అనేకమంది విశ్వాసులు పరిచయమయ్యారు. ఈ ఆత్మీయ సహవాసంలో క్రమంగా ప్రభువును అధికంగా ప్రేమించుచుండగా, చక్కని దర్శనాలు, అనుభవాలనిస్తున్నారు.

దేవుని దర్శనము : ఒక రోజు ప్రార్ధించు సమయంలో క్రీస్తును కుడిభుజముపై పావురముండగా కన్పించారు. ఆ పావురాన్ని చూచి పట్టుకొని నా భుజముపై నుంచారు. నాకెంతో ఆనందం కలిగింది. మరొకసారి చాలా అనారోగ్యంతో నీర్సంగా నుండగా ప్రార్ధించాలనిపించి సాష్టాంగ ప్రణామము చేస్తూ, “నా వాళ్ళు ప్రభువును నమ్మడం లేదు. విమర్శలు ఎదుర్కుంటున్నాను. నన్ను కనికరించి ఆదరించమని” దీనంగా ప్రార్ధించు సమయాన

కుడిచెంపపై ముద్దుపెట్టుకొను అనుభవాన్ని పొందాను.

పరమగీతము : "నోటిముద్దులతో అతడు నన్ను ముద్దు పెట్టుకొనును గాక. నీ ప్రేమ ద్రాక్షరసము కన్న మధురము." "నా పావురము నా నిష్కళంకురాలు." నా అనుభవాలు రెండునూ వాక్యానుసారముగా నున్నాయని గ్రహించి కన్నీటితో దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను. ఎన్నికలేని నన్ను ఎంతో గొప్ప వాత్సల్యములో నన్ను ఆదరిస్తున్నారు. యీ అనుభవాలన్న చదివే మీకు వింతగా తోచవచ్చు. కానీ నా స్వానుభవం, కేవలము ప్రభువిచ్చినది నాకు ఆత్మీయంగా బలమిచ్చినది, సాక్ష్యముగా వ్రాయుట కిష్టపడుచున్నాను. శశికళగారి సెల్‌ఫోను ప్రార్ధనలతో చికాగో నుండి న్యూ జెర్సీలో నున్న నాకు రమ, శ్రీనివాస్ మొదలగు విశ్వాసులతో పాటు సోదరి గ్రేస్ విజయ పరిచయమయ్యారు. ఆమె నాకు తను సేకరించి వ్రాసిన సాక్ష్యాల పుస్తకాలు చాలా పంపించారు. నాకవి ఆనందాన్ని కల్గించగా, నాకు సన్నిహితులైన దుర్గగారు, రమ, ప్రభ గారు, పద్మగారి సాక్ష్యాలను పరిచయం చేయగా వారెంతో ఆనందించారు. గ్రేస్ గారికి చాలామంది విశ్వాసులతో సుపరిచితముండుటచే రావే చర్చివారు నిర్వహించే www.fbcts.org. సెల్‌ఫోన్ ప్రార్ధనలు న్యూజెర్సీ సమయము రాత్రి 9గం॥ల నుండి 11 గం॥ల వరకు పాల్గొంట ారు. రావే సెల్‌ఫోన్ విశ్వాసులలో కలిసి వాక్యము వినుట సాక్ష్యము పంచుకొను భాగ్యము కల్గింది. గ్రేస్ విజయగారు, ప్రతినెలలో చివరి శుక్రవారం కేవలము సాక్ష్యాలకే కేటాయించిన సమయంలో నన్ను సాక్ష్యం చెప్పమని కోరిఫోను నంబర్లు యిచ్చారు. నాకు తలనొప్పి బాధ, పిల్లల సంరక్షణ, వంటపనులు 7.30 గం॥ల నుండి చికాగో సెల్‌ఫోను ద్వారా వాక్యము వినుట, యివన్నీ చాలా ఒత్తుగా నున్న కాలంలో అదనంగా రాత్రి నిద్ర మానుకొని ఉండగలనా అని ఆలోచిస్తూ వంటపాత్రలు శుభ్రపరిచే పనిలో నుండగా నాకెదురుగా గ్రేస్ విజయగారి ముఖం కన్పించింది. పుస్తకాల మీద నున్న ఫోటో ఆధారంగా గుర్తించాను. ఆత్మాభిషేకం కల్గి దుఃఖం పొంగిపొర్లింది. చాలాసార్లు ప్రార్ధనలో తీవ్రతతో నున్నపుడు దుఃఖభారం కల్గుట పరిపాటి. యీ అనుభవం ద్వారా ప్రభువు ఆమె చెప్పినట్లు సాక్ష్యము చెప్పాలని కోరుకుంటున్నారని స్పష్టంగా గ్రహించాను. ప్రప్రథమంగా ఆ సెల్ నిర్వాహకురాలైన శ్రీమతి సులోచన గారిని పరిచయం చేసుకోగల్గాను. వారెంతో ఆనందించి మరికొందరి విశ్వాసులను పరిచయం చేసారు. వారిలో కొందరి పేర్లు ప్రభువు చెప్పిన లిస్టులో నున్నవారే. నా సాక్ష్యాన్ని ఆరోజు సెల్‌ఫోన్‌లో చెప్పాను. గతంలో నా భర్తకు 9 సార్లు ప్రమాదాలు సంభవించాయి. అమెరికాలో కారు ప్రమాదంలో హెలీకాప్టరు ద్వారా మా సంతానాన్ని వైద్య సిబ్బంది సహాయంతో సజీవంగా నిలిపారు. ఎన్నో అద్భుతాలు ప్రభువు మా పట్ల జరిగించారని అందరూ ఆశ్చర్యపడే రీతిగా కారు చిత్తుగా



చెడిపోయినా, మమ్ములను బ్రతికించుట చూచి దేవుని ఘనపర్చారు. నేను నా భర్త బిడ్డలతో సజీవంగానూ, అమెరికాలో విశ్వాస జీవితంతో కొనసాగించే ధన్యతనిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు. సాక్ష్యము ఎలా చెప్పాలో తెలియని నాకు ప్రభువు బోధించి చెప్పించారు. రెండవసారి చికాగో సెల్‌ఫోన్ బృందము వారికి నా అనుభవాలన్నీ తెల్పాను. మీ అందరకూ నా అనుభవాలన్న తెలిపి, నేను నమ్మిన క్రీస్తు నన్ను వెదకి రక్షించి, ఆయనను ఆయన ప్రేమను కనుగొని గొప్ప విశ్వాసులతో సత్సంబంధాలు కల్గించారు. ఒంటరిగా నున్నను ఇమ్మానుయేలుగా తోడుండి, క్రీస్తు సాక్షిగా అనేకులకు క్రీస్తును పరిచయం చేయు ధన్యతనిస్తున్నారు. నా చెల్లి కృష్ణకుమారి కూడా ప్రభువుని నమ్ముట నా భాగ్యము. మేమిద్దరమే కాక మా పరివారమంత ప్రభువును నమ్మాలని మీరు ప్రార్ధించ మనవి. "ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించితివో దేవా, అందుకో నా దీన సుతిపాత్ర. హల్లెలూయా, యేసయ్యా".



## 14. ఆకల్ని అక్కున చేర్చుకున్న క్రీస్తు నా ప్రియుడు

**- మూర్తి గారు**

దేవునికి వందనాలు తెలియజేస్తున్నానండి. దేవుని యొక్క ప్రేమతోను రాక్‌ప్రేయర్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు బిషప్. జాన్ లాజరస్ గారికి మరియు కూడి వచ్చిన మీకు దేవుని పేరట పేరు పేరున అందరికి వందనాలు తెలియజేస్తున్నాము. మరియు ఈ రోజు చాలా ప్రాముఖ్యదినము ఒక మరపు రాని దినము. ఈ రోజు ఒక శుభవార్త దినము. ఎందుకంటే ప్రపంచానికి ఒక క్రైస్తవుడు దేవుణ్ణి ఏ విధంగా ఆరాధించాలి. ఏ విధంగా స్తుతించాలి అనే ఒక మాదిరి చూపించిన పరంజ్యోతిగారి అయ్యగారి సంఘంలో మీ ముందు మరియు ఆయన వంశస్తుడైన జాన్ లాజరస్ గారి ముందు నా సాక్ష్యాన్ని పంచుకొనే అవకాశం ఇచ్చిన యేసయ్యకు మరియొకసారి వందనాలు తెలియజేస్తునాను.

ప్రభువునందు ప్రియులారా ఎటువంటి ఆధారము లేని వారు ఆయన యందు సంపూర్ణంగా ఆధారపడితే అలాంటి వారిని దేవుడ ఎంత వున్నత స్తితికి తీసుకెళ్ళతాడనే దానికి నా జీవితంలో చేసిన ఒక సంఘటన ఒక ఊదాహరణండి. ప్రభువునందు ప్రియులారా మా స్వస్థలము విశాఖపట్టణం జిల్లా యలమంచిలి. నా పూర్తి పేరు పి.ఎ.మూర్తి నాన్నగారు కమర్షియల్ టేక్స్ ఆయన ఉద్యోగాన్ని ఆయన రాజకీయంవైపు అంటే పోలిటిక్స్ వైపు ఆయన

ఆకర్షితుడై ఉద్యోగాన్ని వదిలిపెట్టి సంర్పంచిగా ప్రసిడెంటుగా అక్కడ చేసేవారు. అయితే ఆర్థికంగా మా ఫేమిలి ధనవంతుల కుటుంబం అగుట చేత సుమారుగా మా ఇంట్లో పనివారు 12 మంది వుండేవారు దురదుష్టవశాత్తు ఏంటంటే నాన్నగారికి నాన్నగారికి చెడు వ్యసనం త్రాగుడు అనే చెడు వ్యసనం వల్ల మరి ఆయన అతిగా తాగేవారు. ఈ అతిగా తాగుట వల్ల ఆయనకి పెరాల్‌సస్ పక్షవాతం రావడం జరిగింది. ఈ పక్షవాతాన్ని నయం చేయడానికి మా అమ్మగారు ఇంట్లో వున్న ధనాన్ని అంతటిని కూడ వెచ్చించినప్పటికి కాలు, చేయి రాకపోగ ఉన్న నోరు కూడ పడిపోయింది.

మరి కుటుంబ పరిస్థితి ఎంత దీన స్థితికి వచ్చిందంటే పూటగడవని స్థితికి రావడం జరిగింది. ఒక మాటలో చెప్పాలంటే మా ఇంట్లో 12 మంది పనివారు ఉండేవారని చెప్పాను మీకు. ఒక వ్యక్తి ఈనాడు పని చేసే వ్యక్తి యలమంచిలి థియేటర్ ఓనర్. మరి ఈ త్రాగుడు అనే వ్యసనం వల్ల మా ఫేమిలి ఆర్థికంగా చితికి పోయింది. ఇంక మరి నాకు అన్నదమ్ములు గాని అక్కచెల్లెలుగాని లేరు. నేనొక్కడినే మరి మా ఇంట్లో చాలా కష్టంగా వుంటే మరి ఆ తాగడానికి ఇంట్లో డబ్బులు లేక పోతే ఇంట్లోని ఈ ఫోటోస్ వుంటాయి కదండి. ఈ ఫోటోస్ తాలుకా ఫ్రేమ్స్ వెనకాలి అద్దాన్ని తీసి అద్దాన్ని మార్కెట్లోకి పట్టుకెల్లి తాగేసేవారు మరికొన్ని సందర్భాల్లో అయితే ఇంట్లోని గిన్నె దొరికితే గిన్నె బిందె దొరికితే బిందె అది పట్టుకెళ్ళి దాన్ని మార్కెట్లో అమ్మి తాగేవారు.

ఈలాగున్న సమయంలో మరి ఇల్లు గడవడం చాలా కష్టంగా వుంటే మరి మాఅమ్మగారు పగలు పనికివెళితే ఎవరైన చూస్తారని రాత్రులు దొంగచాటుగా సిగ్గుపడి తను రాత్రులు పనికెళ్ళేది. అపుడు నా వయస్సు కేవలం 4 సంవత్సరాలు మాత్రమే. నన్ను రాత్రంతా కూడ ఇసుక కుప్ప మీద పడుకోపెట్టి ఆ రాత్రంతా పనిచేసి ఆ వచ్చిన డబ్బులులోని మేము కుటుంబ పోషణ చేసేవారిమి. ఆ పని కూడరోజంతా ఉండేది కాదు. మరి ఆస్థితి చూసిన మా నాన్నగారు ఆయన కూడ ఏదో పనిచేయాలి. ఆయన సరైన పని చేయాలంటే ఆయన బోడీ పరిమిట్‌కాదు కదా మరేమి సహకరించదు. ఎందుకంటే కాలు చెయ్యి పడిపోయింది.

మరి ఆఖరికి ఒకే ఒక వృత్తి ఎన్నుకొన్నారు. మరి ఆ వృత్తి ఏంటంటే అడుక్కోవడం. ఒక ప్రాంతానికి ప్రసిడెంట్ అయిన వ్యక్తి ఆయనకు ఉద్యోగం అడుక్కోవడం. మరి ఆయన అడుక్కోవడానికి కూడా ఆయన ఆయన బోడి పరిమిట్ కాకపోతే ఒక కాలు ఒక చెయ్యి మాత్రమే పని చేస్తుంది. కాబట్టి ఆ చేత్తో కఱ్ఱ పట్టుకొని నడుస్తుంటే ఆయన వెనకాతల కేరేజ్ పట్టుకొని నేను వెళ్ళేవాడిని కొంతమంది అయితే మానాన్నగారి తాలూకా గడ్డాన్ని పరిస్థితిని



బట్టి కొంతమంది అన్నంపెడితే కొంత మంది నన్ను చూసి అన్నం వేసేవారు. ఇలా ఆ వీధంతా తిరిగే సరికి కేరేజ్‌లో అన్నం నిండిపోయేది. ఆ భోజనం మేం చేసేవారిమి. కొంతకాలమైన తరువాత ఆయన చనిపోయారు. ఆయన చనిపోయినప్పటికి ఆ యొక్క బోడి తీసుకెళ్ళడానికి మా ఇంట్లో ఒక చిల్లుగవ్వ కూడాలేదు. అప్పుడు మేము అన్యులము. యేసు ప్రభువు అంటే ఎవరో మాకు తెలియదు. హిందు సాంప్రదాయ ప్రకారంగా మరి బోడిని తీసుకెళ్ళడానికి చాప, వైట్‌క్లాత్, రెండు వెదురు బొంగులు కొనడానికి మా దగ్గర డబ్బులు లేకపోతే ఆ శవాన్ని అక్కడపెట్టి మరి మా ఫాదర్ ఫ్రెండ్ అయినటువంటి లాయర్ దగ్గరకు వెళ్ళి మా అమ్మగారు నేనువెళ్ళి అయ్య మా యజమాని చనిపోయాడు.

నా యజమానుని తీసి బోడి తీసుకెళ్ళడానికి మా దగ్గర చిల్లిగవ్వ లేదంటే ఆయన డబ్బుల్లో కొంత డబ్బులిచ్చారు. ఆ డబ్బులతో దహన సంస్కారం చేయడం జరిగింది. మరి నాన్నగారు చనిపోయిన తర్వాత మా పరిస్థితి దీనస్థితి, కడుబీద స్థితికి రావడం జరిగింది. ఎలాంటి స్థితి అంటే మా అమ్మగారు రాత్రి వండిన అన్నంలోని గంజిపోసి ఉదయానం, మధ్యాహ్నము తినే వాళ్ళం. ఈ లాంటి ఎండాకాలం సీజన్‌లో అయితే మరి ఎండకు పాసిపోయి వాసన వచ్చేసేది. ఆ అన్నం తిందామంటే పాసి వాసన. పోని అన్నం పడేసి మరల వంటచేసుకుందా మంటే ఇంట్లో రైస్ వుండదు. బియ్యం ఉండేది కాదు. ఆ అన్నాన్నే పదిసార్లు స్మెల్ పోయినంత వరకు బాగా కడిగి ఆ అన్నం తినేవాళ్ళమి. మరి కొన్ని కొన్ని సందర్భాలలో తింటానికి ఇంట్లో రైస్ లేకపోతే ఈ నూకలజావ కాసి తినేవాళ్ళము.

ఇలాంటి పరిస్థితిల్లో మరి దేవుడు తన సంకల్పం చొప్పున మరి మా వీధిలోనికి ఒక యలమంచిలి బాప్టిస్టు చర్చినించి ఆంధ్రా బాప్టిస్టు చర్చి నుంచి ఒక పాస్టరు గారు మా వీదిలోకి వచ్చి ఆయన సువార్త చేస్తున్నారు. వచ్చి అమ్మా నువ్వు దేవుని నమ్ముకుంటే దేవుడు నీజీవితాన్ని మారుస్తాడు. మీ లాంటి దీనుల కొరకు యేసయ్య వచ్చాడు అనే వాక్యానికి పట్టబడి మరి యేసుక్రీస్తును నమ్ముకొనటము రక్షణ సువార్తలోనికి రావడము, రక్షణ పొంది బాప్తిస్మము పొంది ఆ సంఘానికి వెళ్ళడము జరుగుతుంది. ఇలా కొంత కాలమైన తర్వాత బైబిలులోని కీర్తన 34:10లో ఒక మాట సింహపు పిల్లలు లేమిగలవు గాని, వేరుగలిగి ఆకలిగొనును గాని నన్నాశ్రయించు వారు యెహోవాను ఆశ్రయించు వారికి ఏమేలు కొదువలేదు. అదే రీతిలో ఆకలిగొనిన వారికి ఆహారం దయచేయువాడు ఆయనే దీనులను ఉద్దరించేవాడు.

ఆయనే తల్లిదండ్రులను, తండ్రిలేని పిల్లలకు విదవరాళ్ళకు ఆదరణ, వారి పక్షాన వాజ్యమాడు దేవుడు ఆయన. మరి దేవుని యొక్క ప్రేమంటే మేము తెలుసు కొనగలిగాము

చర్చికెళ్ళిన తరువాత ఎక్కడ ఆస్ట్రేలియా ఎక్కడ ఇండియాలోని ఆంధ్రా, ఆంధ్రాలోని యలమంచిలి. ఒక విశాఖపట్టణం జిల్లా యలమంచిలి ప్రాంతం నుంచి కంపేషన్ ఫర్ ఇండియా సంస్థ వారు నా ఫోటోతీసి ఆస్ట్రేలియా పంపించారు. అక్కడ డెబ్బి హెగెన్ అనె మేడమ్ స్పాన్సర్ ఆవిడ నెలకి 10 0 నుంచి 200 రూ॥లు మా కుటుంబానికి పోషణ నిమిత్తము పంపించేదండి. చూడండి మరి ఆ సహాయంతోనే మరి నేను 10 క్లాస్ వరకు నేను చదువుకొన్నాను. 10 పాస్ అయ్యేసరికి ఆ సహాయం కూడా ఆగిపోయింది. మరల నాపూర్వ స్థితి. అయితే దేవుడు తన సంకల్పమును బట్టి విశాఖపట్టణంలోని జాన్ పీటర్ అనే ఒక పాస్టరుగారు పరిచయం అయ్యారు. మరి ఆయన దగ్గరికి నేను యలమంచిలి నుంచి నేను ఒక ట్రైన్ ఎక్కి అక్కడికి వెళ్ళేవాడిని. సుమారుగా 60 కి.మీ. జేబులో ఒక చిల్లుగవ్వ కూడ వుండేది కాదు. వెళ్ళిన తర్వాత ఆయన ఒక లెటర్ రాసిచ్చేవాడు. హి ఈజ్ ఎ కంపేషన్ బాయ్. చాలా పూర్‌పర్సన్. చదువునందు చాలా శ్రద్ధ వుంది. చదువు నిమిత్తం మీకేమైన ఆత్మ కనికరిస్తే డొనేట్ చెయ్యండి. అని ఒక లెటర్ ఇంగ్లీషులో రాసి కవరులో పెట్టిఇచ్చేవారు. కవర్‌లోని ఆప్రాంత వ్యక్తికి అందచేయడానికి సుమారుగా 17 నుంచి 20 కి.మీ. నడిచేవాడని.

ఈ మార్గమధ్యలోని దాహమేసి ఒకసోడా తాగుదామంటే జేబులో ఒకపైసా కూడా ఉండేదికాదు. ఈ ఆకలికి వుండలేక ఫ్లాట్‌ఫామ్ మీద కడుపునిండా వాటర్ తాగేసేవాడిని. మళ్ళీ ఆకలి వేసేది మళ్ళా వాటర్ తాగేసేవాడిని. ఇలాగ చాలా బాధపడ్డాను. పడింతర్వాత మరి దేవుడు నా ఇంటర్ మీడియట్ పూర్తి అయిన తర్వాత బి.కాంలో జాయిన్ అయ్యాను. బి.కాం.లో జాయిన్ అయిన తర్వాత మా ఫాదర్ స్నేహితుడైనటువంటి అడారి. తులసీరావు ప్రస్తుతానికి విశాఖడైరి మిల్క్‌డైరి చైర్‌మేన్ ఆయన. ఆయన పరిచయం అయ్యారు. ఆయన పరిచయమై ఆయన ఒకమాట చెప్పడం జరిగింది. మూర్తి నీవెంతవరకు చదువుకుంటవో చదువుకో. నీ చదువు నిమిత్తం ఎంత ఖర్చు అవుతుందో ఆఖర్చు అంత నేను భరాయిస్తానని ముందుకు రావడం బట్టి మరి బి.కమ్, బి.కమ్ పూర్తిచేసిన తర్వాత నేను వైజాగ్ వచ్చాను. వైజాగ్ వచ్చి బి.ఎల్ లాలో జాయిన్ అయ్యి సెకండ్ ఇయర్ హాస్టల్ వుంటుండగా సడన్‌గా హాస్టల్ మూసేసారు. సడన్‌గా హాస్టల్ మూసేసారు హాస్టల్ మూసేసిన తర్వాత అందరు ఎవరి తల్లిదండ్రుల ఇళ్ళకువాళ్ళు వెళ్ళిపోవడం జరిగింది. నేనొక్కడినే హాస్టల్‌లో మిగిలి ఉన్నాను. ప్రభువా నేనెటు వెళ్ళాలి ఇంటికెళ్ళితే నాకు తిండి లేనిస్థితి ఎక్కడికెళ్ళాలని ప్రార్థన చేస్తుంటే మరి దేవుడు ఒక స్నేహితుడిని చూపించారు. బ్రదర్ క్రిష్టాఫర్ అని నాలాంటి కంపేషన్ బోయ్. ఆయన దగ్గరకు వెళ్ళి బ్రదర్ హాస్టల్ కట్టేసారు, ఇంటికి వెళితే నా పరిస్థితి వేరు మరి ఎలాగంటే ఆయన ఇక్కడ లవ్‌ఎన్ కేర్ మినిస్ట్రీ అనే ఒక సంస్థ ఉంది ఇక్కడ మధురవాడలోన సంస్థ ఉంది మరి ఈ సంస్థ నడువుతంది యేసుపాదం గారు ఆయన దగ్గరకు తీసుకెళ్ళతాను తమ్ముడు, ఆయన నీ పట్ల కనికరిస్తే ఆయన చేర్చుకుంటాడని చెప్పడం బట్టి నేనాయన దగ్గరకు వెళ్ళడం జరిగింది. ఆయన దేవుని యొక్కసంకల్పం బట్టి మరి ఆయన కృపను బట్టి ఆయన చేర్చుకోవడం జరిగింది. అక్కడ కొంత కాలం లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీలో ఉన్నాను. అక్కడ ఉన్న తరువాత మరి ఒకరోజు ఆయన దగ్గర ఒకమాట అడిగాను. అన్నా మీరుంటానికి ఒక ఇల్లు, ఒకరూమ్ ఇచ్చారు, తింటానికి ఆహారం పెడుతున్నారు. మరి నాగెడ్డం పెరిగిపోతుంది. నా గెడ్డం పెరిగి పోవటానికి ఒక రూపాయి కూడా నా దగ్గర లేదు, ఎందుకంటే స్నానం అంటే మామూలుగా స్నానం చేసేస్తున్నాను, బ్రష్ అంటే మామూలుగా పందింపుల్ల చేసేస్తున్నాను, అంటే ఆయన కనికరించి ఒక మాటఅనడం జరిగింది. నువ్వు ఒక పనిచెయ్యి ఒక నెల రోజులకయ్యే ఖర్చ నీకెంతవుతుంది ఒక ఒన్ మంత్‌కి ఎంత ఖర్చు అవుతుందంటే ఆ ఖర్చంతా పేపరు మీదరాసి పట్టుకురా అన్నాడు. నేనేంచేసానంటే ఆరోజుల్లోని అతి తక్కువైన అతి తక్కువ లేబర్ సోప్ లైఫ్‌బోయ్, ఇలాంటి వస్తువులు కంపేర్ చేస్తున్న ఖరీదైన వస్తువులు కంపేర్ చేస్తున్న ఖరీదైన వస్తువులు తాలూకా రాస్తే సుమారుగా నెలకి 400 రూ. అయింది నా ఖర్చు. ఈ పేపర్ పట్టుకెళ్ళి అన్నా ఇదిగో నా ఖర్చు ఇంత అయిందని చూపిస్తే ఆయన నా మొట్టమొదటి జీతం 200 రూ. డిసైడ్ చేసారండి. 200 రూ.లకు దశమ భాగం ఎంతండి? 20 రూ. నా మొట్టమొదట దశమ భాగం దేవునికి 20 రూ.లతో స్టార్ట్ చెయ్యడం జరిగింది. మరి ఇక్కడ కొంత కాలం అయిన తరువాత మరి ఒకరోజున ఆయన నాకు ప్రార్థన చేసి కడుపునిండా అన్నం పెట్టి వాక్యం చెప్పి ఆయన ప్రార్థన చేసి బయటకు పంపించారాయన. ఒక ఉపమానం చెప్పారు. అక్కడ ఆదివారం ఏంటా ఉపమానం అంటే గ్రద్ద తన పిల్లలను ఆకాశంవైపు తీసుకెళ్ళి వాటంతట అవి ఎగరట ానికి వాటంతట అవి ఆహారాన్ని సంపాదించుకోవటానికి వదిలి వేస్తుంది. ఆయన ఉపమానం చెప్పి నన్ను ఆయన వదిలి వేసారు. నేను నా ట్రంకు పెట్టెపట్లుకొని అక్కడనుంచి కాంప్లెక్స్‌లో ట్రైన్ బస్‌దిగి ప్రభువా నేనెటు వెళ్ళాలి ఏంటి నా దారేంటి అని నేనక్కడ ప్రార్థన చేస్తుంటే నా ఆత్మలో ప్రభువు పలానా సహోదరుడు శ్యామ్ బ్రదర్ శ్యామ్ సుందర్, అదే సంస్థనుండి బయటకు వచ్చారు నా కంటే ముందు. ఆయన దగ్గరకు వెళ్ళమని ఆయన నా హృదయం చెబుతుంది. ప్రభువు ప్రేరేపణ బట్టి నేనక్కడికి వెళ్ళి అన్నా నేనిలాగ సంస్థ నుండి బయటకు వచ్చాను. ఇంటికెళ్ళాలంటే నా పరిస్థితి వేరు అంటే, ఆయన అన్నాడు తమ్ముడు ఈ రోజు రాత్రి మీరు నా ఇంట్లో ఉండండి. ఉండు తమ్ముడు అని చెప్పి ఆరోజు రాత్రి రూమ్‌లో పెట్టి, భోజనం పెట్టి

ఆ మరనాడు నన్ను ఆంధ్రా యూనిర్సిటీ నాగార్జిన బ్లాక్, నాగార్జున హాస్టల్‌లో రూమ్ నం. 6లో అక్కడ పెట్టి అక్కడ నలుగురు రీసర్చ్ స్కాలర్స్ పి.హెచ్.డి చేస్తున్నారు. వారి దగ్గరకు తీసుకొని వెళ్ళి ఈ తమ్ముడు పరిస్థితి చాలా బీద స్థితి ఈయనకి నెల రోజులకి సరిపడ ఆహారానికి సరిపడ ఖర్చు అంతా నేను పెడుతున్నాను. ఈయనను మీ ముందు మీ మద్య పెట్టుకోండి. అని చెప్పి ఆయన వెళ్ళిపోవడం జరిగింది. దేవుని యందు ప్రభువునందు ప్రియులారా నేనెళ్లిన నాలుగు రోజులకే మరి కాలేజి లెక్చరర్‌గా 2 వేల రూ॥ల విలువ గల దేవుడు ఉద్యోగం ఇవ్వడం జరిగింది. హల్లేలూయా. ఇప్పుడు నా దశమభాగం ఎంతండీ? 200 రూ॥లు. మరి కాలేజి లెక్చరర్‌గా అక్కడ చేస్తున్న సమయంలో మరి అక్కడే ప్రభువును తెలుసుకొని ప్రభువుచేత రక్షింపబడిన మరి మణి అనే ఆవిడ అక్కడ నాకు పరిచయం అవడం, మరి ఆవిడొక్కర్తే వాళ్ళ కుటుంబం నుంచి రక్షింపబడింది. వాళ్ళు హిందువులు. అక్కడ తను పరిచయం అయినతరువాత ఆకాలేజి యాజమాన్యం వాళ్ళు వాళ్ళ మదర్, ఫాదర్‌తో వాళ్ళ పేరెంట్స్‌తో మాట్లాడి నాకు పెండ్లి చేయడం జరిగింది. 1997 ఆఖరి నెల డిశంబరు 13వ తారీఖున నా మేరెజ్ అయిందండి. నెక్ట్స్ ఇయర్ 1998 2వ నెల ఫిబ్రవరిలో మరి దేవుడు ఆశ్చర్యరీతిలో అద్భుతరీతిలో మరి నాకు సెంట్రల్ గవర్నమెంట్ పాస్‌పోర్ట్ ఆఫీస్ డిపార్ట్‌మెంట్‌లో నాకు ఉద్యోగం రావడం జరిగింది. మేరెజ్ అయిన పెళ్ళైన కొత్తలో మరి నాకో చిన్న శోధన ఎదురైందండి. ఎందుకంటే క్రిస్టియన్ అనే సరికి చిన్న చూపు చూస్తారు. ఇదొక లోకేస్ట్ అని. మరి నా భార్య వారు ఫార్వర్డ్ కేస్ట్ కాపులగుటచేత మరి మా అత్తగారు కొద్దిగా శోదించటం, కొద్దిగా శోదన చేయటం జరిగింది. నాకు ఎందుకంటే నేను భోంచేసిన గిన్నెవాళ్ళు టోయిలెట్ పోస్తారు కదా అక్కడ పెట్టారు, పెట్టిది. తరువాత ఎపుడైనా దాహం వేస్తుంది అని ఫ్రిజ్‌లో వాటర్‌బాటిల్ తీస్తే అది మరల అది అక్కడ ఉండేది కాదు బయట పారేసుకొనేవారన్న మాట. నేనేసుకున్న బట్టలు సాయంత్రం అయ్యేసరికి అవి ఆ చివారున ఉండేవన్న మాట. ఇది భరించలేక నేను ఇల్లు మారడం, ఇల్లు మారింతరువాత మేము సొంతంగా వేరే ఫ్యామిలీ వేరే కాపురం పెట్టి ఆఫీస్ దగ్గరలో మేమున్నాము. ఇలా ఉన్న కొన్ని రోజులు గడిపిన తరువాత నాకు ఈలోపు నా కుమార్తె సౌజన్య 3న్నర సంవత్సరాల పాప. ఒకరోజు సడన్‌గా 2 అంతస్తుల మేడపై నుంచి అమ్మా అని మమ్మీ అని క్రిందకి బుర్రపెట్టి పడిపోయింది. ఆ పడిన ప్లేస్ ఎలాంటి ప్లేస్ అంటే కొద్ది ముందు పడితే సూదిగట్టు, ఆ గట్టు మీద పడితే రెండు ముక్కలౌతుంది పాప. ఇటు పడితే ఇనుపరాడ్స్. ఆ రాడ్స్ మీద పడితే పాప చనిపోతుంది. ఈ సెంటర్ని ఒక రక్షణ స్థలం, సేఫ్టీప్లేస్ అక్కడ పైనుండి క్రింద పడేముందు చెయ్యిలా పెట్టి, చెయ్యిలా పెట్టుకొని ఇలా పడిందండీ. ఇక్కడ



ఒక విషయం గమనించాలి ప్రభువునందు ప్రియులారా 3న్నర సంవత్సరాల పాపకి పైనుండి పడేముందు ఇలా చెయ్యి పెట్టిపడమని ఆ జ్ఞానం ఎవరిస్తారు చెప్పండి? దేవుని యొక్క దేవదూతల ద్వారా దేవుడే కాపాడడం జరిగింది. హల్లేలూయ. కీర్తన 91:11లో కీర్తనాకారుడు ఒక మాటంటున్నాడు. నీ మార్గములో నిన్ను కాపాడుటకు నిన్ను గూర్చి తన దేవదూతలకు ఆజ్ఞాపించును. మరి దేవుడు తన దేవదూతల ద్వారా మరి కుమార్తెను రక్షించాడు. పడిన వెంటనే వెంటనే ఈ ఆర్బిట్ ఈ కనుబొమ్మ పగిలిపోయి ఏనుగు బొమ్మలాగ ముందుకు వచ్చి రక్తంతో రక్తం కక్కిపడిపోయింది పాప. ఆ స్థితి స్వయంగా మా ఆవిడి చూసి తనుకూడా పడ పోయింది. ఆఇంటి యజమాని కొడుకు వెంటనే తన భుజంమీద ఎత్తుకొని హాస్పటల్ తీసుకెళ్ళి జాయిన్ చేసే సరికి మరి అక్కడ ఆహాస్పటల్ ఇది డేంజరస్‌కేస్ బాబు అని పెద్దాస్పత్రికి కెజిహెచ్‌కి తీసుకెళ్ళిపొండని ఎడ్మిట్ చేసుకోలేదు. అక్కడినుంచి వెంట వెంటనే భుజంమీద ఎత్తుకొని తన వైట్ షర్ట్ క్లాతంతా మొత్తం షర్టంతా కూడా బ్లడ్‌తో కవరై పోయింది. వెంటవెంటనే తీసుకొని వెళ్ళి అకణ్నించి ఒక అపూర్వ ఆస్పటల్‌లో జాయిన్‌చేసి ఎమర్జెన్సీ వార్డులో తనని పెట్టడం జరిగింది. ఈలోపు నేనాఫీసులో ఉన్నానాటైములో ఈలోపు నాకు కబురొచ్చిన వెంటనే నేనాఫీసునుంచి వెళ్ళి అక్కడ నా మిసెస్ నేను మోకాళ్ళూని ప్రార్ధనలో ఉన్నామంతేనండీ. ఇంకేమి లేదిక. మాకింక ఏమీ లేదిక. మాదగ్గర డబ్బు కూడా మా దగ్గరఏమీ లేదు. పెద్దాస్పట ల్‌లో ఎడ్మిట్‌చేసి మోకాళ్ళూని ప్రార్ధనలో ఉన్నామంతే ఏమీలేదు. ప్రార్ధన చేస్తున్నామంతే. రాత్రి 11 ఆ ప్రాంతంలోని విశాఖపట్నంలో ఉండే స్టీఫెన్‌పాల్ చర్చికి మేమెళుతున్నాము మరి మా పాస్టరుగారు రాత్రి 10:30కి సతీసమేతంగా వచ్చి రాత్రి ప్రార్ధన చేసి ఆయన వెళ్ళిపోయారండి. ఉదయమయ్యే సరికి డాక్టరుగారు అమ్మా మీకు మీ పాపికి ప్రాణగండం తప్పిందని ఒక మాటనడం జరిగిందండీ. హల్లేలూయ. ఈ స్థితి నా అత్త ఎవరైతే నన్ను అంటరానివానిగా చూసిందో, నా అత్తయ్యగారు వీళ్ళు నమ్ముకున్న దేవుడు ఇంత గొప్ప వాడా అని తనకున్న పూజలన్నీ విడిచిపెట్టి దేవునిలోనికి రావడం జరిగింది. ప్రతీ సంవత్సరము మేమొక్కరమే క్రిస్మస్ చేస్తాము. ప్రతీ సంవత్సరము క్రిస్మస్ మేమొక్కరమే చేసి వాళ్ళందరిని పిలుస్తాము. సంక్రాంతికి మమ్మల్ని వాళ్ళు పిలుస్తారు అయితే మొన్నటి లాస్ట్ క్రిస్మస్ దినాన మా మిసెస్ తరుపు వాళ్ళు రక్షణలోనికి వచ్చుట వలన సుమారు15 కుటుంబాలు దేవునిలోనికి వచ్చుట వలన వారందరు కూడా ఎవరింట్లో వారు క్రిస్మస్ చేసుకున్నారండీ. హల్లేలూయ. నా మొట్టమొదటి జీతం 200 రూ॥లు నా మొట్టమొదటి దశమభాగం 20రూ॥లు. మా మిసెస్‌ది నాది కలిపి ఇప్పుడు సుమారుగా 40 వేల రూ॥లు మాది. నేను 4 వేల రూ॥లు దేవునికి దశమభాగం ఇస్తున్నాను.

నా తండ్రితో నేను ఎక్కడ అడుక్కున్నానో అదే ప్లేస్‌లో దేవుడు నన్ను కారుల్లో తిప్పే స్థితికి తీసుకొచ్చాడు. హల్లెలూయ. ఉండటానికి సరైన ఇల్లులేని నాకు ఈ మహా విశాఖపట్నంలో ఒక పెద్ద బిల్డింగ్‌కు నన్ను ఓనర్‌గా చేసారు. కానీ అన్నింటికంటే యేసుప్రభువుని కల్గి ఉండటము నేను గర్వపడుతున్నాను. అతిశయపడుతున్నాను. ఎందుకంటే కొందరు రథములను బట్టి కొందరు గుర్రములను బట్టి అతిశయపడుదుము. మనమైతే యేసుక్రీస్తు నామం బట్టి అతిశయపడుదుము. మరి దేవుడు నా జీవితంలో ఒక దీన స్థితి నుండి సంపన్న స్థితికి తీసుకొచ్చిన యేసయ్యను మరి నేను అనేక ప్రాంతాలలోని ఆయన గూర్చి ఆయన నామాన్ని మహిమ పర్చాలనే ఉద్దేశంతో మరి కీర్త 96:3 లో ఒకమాట ఉంది. అనుదినము ఆయన గూర్చి రక్షణ సువార్త ప్రకటించుడి. అన్య జనులలో ఆయన మహిమను ప్రకటించుడి. సర్వజనులలో ఆయన మన జీవితంలో చేసిన ఆశ్చర్యకార్యాలు ప్రచురించుడి. ఈ వాక్యం ద్వారా అనేక ప్రాంతాలు తిరిగి ఆయన్ని మహిమ పరుస్తున్నాను. నా మొట్టమొదటి సాక్ష్యము ప.గో. జిల్లా గణపవరంలో నేను మొట్టమొదటి సారిగా నేనక్కడ మాట్లాడటం జరిగింది. మరి నేనిప్పుడు సుమారుగా 25 ప్రాంతాల్లో నేను సాక్ష్యము చెబుతూ ప్రభువు నా జీవితంలోని మరి ఈ అద్భుతం చేసాడని ప్రజల మధ్య ఆయన్ని మహిమ పరుస్తున్నాను. మరి మీరు నా కొరకు ప్రార్థన చేయండి. 1991లో నేను మారుమనసు పొంది మరి నేను బాప్తీస్మము తీసుకొనటం జరిగింది. ఆ ప్రభువుకు మంచి సాక్షిగా నేను నిలవాలని కోరుకుంటూ ప్రభువు నాపట్ల ఆశగల ప్రాణం తృప్తిపరుస్తాడు అనే రీతిలో నేను ఆయన సాక్షిగా జీవించాలని కోరుకుంటున్నాను. మరి ప్రభువు ప్రియులారా ఒక్కమాట మీకు చెప్పాలనుకుంటున్నాను. అన్ని జీవులకంటే కుక్క విశ్వాసంగల జీవి అంటారు. ఇంత అన్నం పెడితే మరునాడు వచ్చి తనతోక ఊపుతుంది. మరి అలాంటి విశ్వాశం గలిగిన నేను నా జీవితంలో ఆయన మహాకార్యం చేశాడు. ఏమి చెల్లించి ఆయనకు కృతజ్ఞతలు ఇవ్వగలం చెప్పండి. ఆయన్ని మహిమ పర్చాలని వివిధ ప్రాంతాలకు వెళ్ళి ఆయన కొరకు అనేక ప్రాంతాలలో ప్రభువు యందు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి మీరు నా కొరకు ప్రార్థన చేయండి. నాభార్య నిమిత్తము నాకిద్దరు పిల్లలు వారి నిమిత్తము ప్రార్థన చేయమని ఈ యొక్క చిన్న సాక్ష్యాన్ని దీవించమని ప్రభువు పేరట మిమ్మల్ని వేడుకుంటున్నాను.





# 15. ముస్లిం మతం నుండి క్రైస్తవునిగా మారాను.

- నిస్సార్

యోహాను : "నేనే మార్గము, సత్యము, జీవము."

పరిచయము : నా పేరు నిస్సార్. ప్రభువు నన్ను రక్షించిన అనుభవ సాక్ష్యాన్ని మీతో పంచుకొనుటకు నేను చాలా ఆనందిస్తున్నాను. నాకు నలుగురు తోబుట్టువులున్న కుటుంబంలో జన్మించాను. నాకు యవ్వనము వచ్చువరకు అనగా 23 సంవత్సరముల వరకు ముస్లిం మతాచారాలన్నీ పాటించేవాడిని. నాలో చాలా ప్రశ్నలు తలయెత్తేవి. కానీ సరియైన జవాబు లభించేది కాదు. దేవుని వునికి తెలుసుకోవాలని చాలా తపన కల్గి ఆయన స్వభావాన్ని శక్తిని గ్రహించాలనే ఆశతో ఉండేవాడిని. ప్రతి అనుభవంలో ఋజువులు కోరేవాడిని. అట్టి ఆధ్యాత్మిక తపనతో నుండగా దేవుని సంకల్పము చొప్పున, నాలో దాగిన జవాబులేని ప్రశ్నలకు సరియైన విజ్ఞానంలో నా సందేహాలన్నీ తీర్చు నేర్పు గల వ్యక్తితో నాకు పరిచయము లభించింది. ఆనందించుడి, మరల చెప్పుదును. ఆనందించుడి." యీ అర్థం వచ్చు పేరు గల మంచి చిరునవ్వుతో సుహాసిని నాకు భార్యగా ఆ మంచి దేవుడే నిర్ణయించారు. మా మధ్య చాలా ప్రశ్నలు, వాగ్వివాదాలెన్నో చెలరేగిననూ బైబిలులో ప్రతిప్రశ్నకు జవాబున్నదని ఆమె నాకు వివరించి బోధించేది. యీరీతిగా బైబిలు నాకు దగ్గరయింది. దానికై దేవుని సదా స్తుతించి ఘనపరుస్తాను. కొన్నిసార్లు మాకు బేధాభిప్రాయాలు కల్గిననూ, ఆమె ఆహ్వానించిన ప్రార్థనలన్నింటికీ ఆసక్తితో వెళ్ళేవాడిని. సంఘ కార్యక్రమాలు యూత్ మీటింగ్‌లకు వెళ్ళి ఆత్మీయ జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోగల్గాను. నేనెన్నడూ దైవజనులతో మాటామాటా వ్యతిరేకించలేదు. కానీ సువార్త ప్రకటించువారి పాదాలు సుందరమైనవి. వారి పవిత్రత, వారి యదార్ధత ఆత్మీయ పరిపక్వతను వారి నిజాయితీగల జీవిత విధానము నన్ను ప్రభావితుడిని చేసి, ఆకర్షించగా వారిని అభిమానించేవాడిని. వారు లోకం పోకడకు ఎదురీదేవారని గొప్ప క్రీస్తు అనుచరులుగా గుర్తించాను. వారి సున్నితమైన సుమధుర సంభాషణలు ఎందరో ఎదురు తిరిగే అజ్ఞానము పట్ల వారి నమ్రత, విధేయత, ప్రేమ నన్ను వారి దైవభక్తిని గౌరవించు ధన్యతనిచ్చింది. వీరి జీవితాలపై దైవప్రభావం ఎంతో ఉందని గ్రహించాను. ప్రతి సమస్యలో, అవసరాలలో ఉన్నవారికి దైవజనులు అందుబాటులో నుండు రీతి చాలా ఆశ్చర్యపరిచేది. నా జీవితాన్ని ప్రభావితం చేసిన గొప్ప విశ్వాసి సోదరుడు ఆల్బర్ట్ సామ్యూల్. నేడు ఆయన ప్రభువు చెంతనున్నారు. చాలా ఓర్పుతో నుండేవాడు. తన క్రియలలో గానీ, మాటద్వారా గానీ దేవునికి

అయిష్టతగా ఏనాడూ ప్రవర్తించలేదు.

సుహాసినితో పరిచయం, వివాహం : సుహాసినితో పరిచయమైన రోజుల్లో ఆల్బర్ట్ గారి భక్తిని పొగిడే వాడిని. ఆరోజుల్లో నాకు ప్రమాదకరమైన అనుభవం ఎదురైంది. యుక్తవయస్సులోనే గుండె జబ్బువల్ల ప్రమాదకరమైన స్థితికి చేరాను. అర్జంటుగా గుండె ఆపరేషన్ చేయవలసినదని డాక్టర్లు సలహానిచ్చారు. రాయవేలూరు తమిళనాడులో విమానంలో తీసుకొని వెళ్ళి ఆలస్యం లేకుండా ఆపరేషన్ చేయు అవసరత కల్గింది. నా సన్నిహితురాలైన సుహాసిని నా ఆపదలో నాలోనుండి కన్నీటితో దేవుని ప్రార్థిస్తూ ఆప్యాయంగా నా చేయి పట్టుకొని ఓదార్పునిచ్చింది. ఆమె పరిచర్యను, ప్రేమను మరవలేను. నేను భయపడిన ప్రమాదం నుండి దేవుడే ఆమె ప్రార్ధనా బలం వల్ల నన్ను రక్షించి బ్రతికించారు. హల్లెలూయ.

నేను క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించక మునుపే నా భార్యగా స్వీకరించాను. ఆమె ప్రేమలో క్రీస్తు మమతను చూడగల్గాను. నాకు గుండె జబ్బు వున్నదని తెలిసి కూడా తెగించి నా భార్యగా నుండుటకు ఆశించింది.

ఆ తర్వాత విశాఖపట్టణములో యూనియన్ చాపెల్‌లో 1978వ సంవత్సరము డిసెంబరు 20వ తేదీ నా ముస్లిము కుటుంబము, బంధువులు, స్నేహితులు అందరి మధ్య పరిశుద్ధ క్రైస్తవ వివాహాన్ని చేసుకోగల్గాను. అన్ని ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా వివాహ జీవితమారంభించాము. నా భార్య తన దినచర్యలో భాగంగా విశ్వవాణి హిందీ ప్రోగ్రామును ట్యూన్ చేసి వినుట పరిపాటి. ఉదయకాల ధ్యానాలు మంచిభావాలు నాకు చాలా యిష్టంగా ఉండేవి. ముఖ్యంగా పాటలు నన్ను ఆకర్షించేవి తీరే ఆరాధన కదూ. నిన్ను ఆరాధిస్తాను అనే హృదయాంతరంగాలలో నుండి బయలు వెడలే సున్నితభావాలు నన్ను రంజింపజేసేవి. దేవుని గూర్చిన అన్వేషణ తపన ఆరంభమయ్యాయి. నాలో విప్లవాత్మక భావాలన్నీ సమసిపోయి నూతన శాంతి, ఆనందం, ప్రశాంతత నా గుండెల్ని నింపేసాయి.

నా గుండె బలహీనంగా ఉందో లేదోనని గుండెపరీక్ష చేసి, వాల్వు మార్చి ఆపరేషన్ ద్వారా సరిచేయాలని డాక్టర్లు నిర్ణయించారు. దీనివల్ల శారీరక బాధతో పాటు ఖర్చుకూడా వుంటుందన్న భయం కల్గింది. ఆ రోజుల్లో డాక్టరు చరియన్ హస్తవాసి మంచిదని అందరి మాటను బట్టి నా భార్య పట్టుదలగా తెల్పింది. గవర్నమెంటు ఆస్పత్రిలో ఖర్చు తక్కువ గనుక నేను భావించినట్లు ఆమె ఏకీభవించలేదు.

ధన సహాయము : దేవుడే తగిన డబ్బు సమకూర్చగలడని నమ్మి నా భార్య ప్రార్ధన చేయుట ఆరంభించింది. ఆమె పట్టుదల దీక్ష చాలా గొప్పది. నాలో నాస్తిక భావాలు, దేవుడికిచ్చు నా హృదయంలో స్థానం ఆయనే పూర్తిచేసినట్లు నన్ను ఆశావాదంతో భక్తి భావాలతో నింపేసారు.



ఆ రోజుల్లో యిద్దరు యవ్వన దంపతులు మా యింటికి వచ్చారు. నా ఆరోగ్యం గూర్చి పరామర్శించారు. వారు అతి సన్నిహిత స్నేహితులేమీ కారు. వారి పేరు శేఖర్. మేము తగిన మర్యాదలు చేసి ఆప్యాయత చూపించాము. వారు తిరిగి కరచాలనము చేస్తూ ఒక కవరులో కొంత సొమ్మునుంచి అవసరాలకు వాడండి అన్నారు. "అరె, ఎందుకిలా చేస్తున్నారు?" అని అడిగాము. ఆయన వెంటనే జవాబిచ్చారు. "మీరు చాలా డబ్బు అవసరతలో నున్నారని, ఆపరేషన్‌కై సిద్ధపడుచున్నారని" ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. మీరు వెళ్ళి నా కుమారుని అవసరతలపై యీ సొమ్ము అందజేయమని సూటిగా చెప్పారు. "యీ జవాబును బట్టి క్రీస్తు మా పట్ల గొప్ప శ్రద్ధ కల్గియున్నారని గ్రహించి ఆశ్చర్యపడ్డాము." అంతేకాదు. శేఖరు మాటను పొడిగిస్తూ "నన్ను ఏ ముస్లిం వ్యక్తిగానీ, హిందువుగానీ క్రైస్తవుడైనా నన్ను ఆర్థిక సహాయము చేయమని ఎప్పుడూ కోరలేదు. ప్రభువు మాటకు లోబడి ఆయన చెప్పిన పనిని నెరవేర్చుటయే మా పని" అని స్పష్టంగా చెప్పారు. ఆ క్షణం నేను అవాక్కయ్యాను. దేవుడు యింత స్పష్టంగా మాట్లాడే సజీవుడా! అని తలంచాను. అప్పట్లో నాకు క్రీస్తును గూర్చి కొన్ని సంశయాలుండేవి. పూర్తి అవగాహన లేదు. నేను ఆశ్చర్యపడే సమయంలో వారు వెళ్ళిపోయారు.

నా భార్య నమ్మకమైన దైవప్రార్ధనలు ఫలించాయి. దేవుడే మా ఆర్థికపరమైన అవసరాలన్నీ తీర్చగల సమర్థుడని నమ్ముట కారంభించాను. నా భార్యలు మరింత గాఢవిశ్వాసం ప్రబలి తన విశ్వాసాన్ని సానబెట్టి ఫలింపునిస్తుందని గ్రహించాను. నాతో దృఢవిశ్వాసాన్ని పెంపొందించుటకు ఒక అనామక వ్యక్తి ద్వారా సజీవుడైన దేవుడు సందేశమిచ్చి అందించిన అద్భుతానుభవాలకు నాలో దాగిన అహంకారము తొలగించుకొని, వినయముతో, విధేయతతో క్రీస్తును వెంబడించదలచాను. ఒక అనామక వ్యక్తి ద్వారా సజీవుడైన దేవుడు సందేశాన్నిచ్చి నాకు ఆర్థిక సహాయాన్ని అందించిన వైనము నన్ను తగ్గింపులో దేవునికి లోబడే ధన్యత కల్గించగా ఆపరేషనుకు సిద్ధమయ్యాను. ప్రభువు మహాకృపతో ఆపరేషన్ విజయవంతమైంది. అదేరోజు నా ప్రక్క పడకపై నున్న డాక్టరుతో చేయించుకొనగా మరణించాడు. ఆ మరణ ం నన్ను కదలించింది. నన్ను బ్రతికించిన దేవునిపట్ల గొప్ప కృతజ్ఞతాభావం కల్గింది. ప్రతి పడక వద్ద స్థానిక ఫాస్టర్లు వచ్చి ప్రార్థించుట పరిపాటి. నా పడక చేరి భారంతో ప్రార్థించిన ప్రార్ధనలు, అందించిన దైవ సందేశాలు నాకు గొప్ప ఆదరణ కల్గించాయి. ఆ ఫాస్టరుగార్కి నాలో భక్తిభావాలు సంపూర్ణ సమర్పణానుభవాలు లేవని గ్రహించలేదు. యీ ఆత్మీయస్థితిలో తిరిగి విశాఖ చేరాము.

నా భార్య నాతో చెప్పి దేవుని గొప్ప మహిమ కార్యాన్ని నాలో విశ్వాసం పెంచగలదని వాదించింది. "చూచారా, నా ప్రభువే నిన్ను స్వస్థపరచారు కదా!" అని నా భార్య తెల్పింది.

నాలో లోక జ్ఞానం చెలరేగింది. "డాక్టరు చరియన్ హస్తవాసి గొప్పది. సమర్థుడు. నిపుణత గలవాడు. అందుకే నన్ను కాపాడి బ్రతికించారు." అన్నాను. "అలాగైతే మీకన్నా చిన్నవాడు. అదే డాక్టరు ఆపరేషన్ చేయగా రామదాస్ చనిపోయాడెందుకు? ఎదురుప్రశ్నకు నేను ఆలోచనలో పడ్డాను.

ఆ క్షణం నుండి క్రీస్తు ప్రేమను గూర్చి గ్రహించుట కారంభించి, ప్రశంసాపూర్వకంగా ఆయనకు దగ్గరగా రావాలని విశ్వాసంలో స్థిరపడాలని ఆశించాను. అనుకోని రీతిగా స్థానిక లైబ్రరీలో క్రీస్తును గూర్చిన అమూల్య సత్యాలున్న పుస్తకాన్ని చదివే అవకాశం కల్గింది. ఆ పుస్తకములో సత్యాలను బట్టి చాలా ఆనందించాను. నాలో చాలాకాలంగా వేధించిన అనేక ప్రశ్నలకు తగిన సమస్యల పరిహారం నాకు లభించింది. నాలో నిశ్చలమైన దృఢవిశ్వాసం నాలో కల్గింది. అది తాత్కాలికంగా గ్రుడ్డి నమ్మకంకాదు గానీ చారిత్రాత్మకంగా నాలో గొప్ప మార్పు కల్గిందని, మంచి విశ్వాసం నాలో నిలిచిందని నాపట్ల నాకే నమ్మకమొచ్చింది.

విశ్వాసి జీవితము : దేవుని ఆశీర్వాదాలెన్నో సమృద్ధిగా నాపట్ల వివిధరీతులుగా అసాధ్యమైనవి సుసాధ్యం కాగలవని గ్రహించాను. నా కంటికి కనబడని సత్యాలెన్నో నాకు అవగాహనమగుట నాకే ఆశ్చర్యం కలిగించాయి. త్వరలోనే విదేశీ ప్రయాణ సన్నాహాల ద్వారా సుల్తానేట్ ఆఫ్ ఓమెన్ ప్రాంతానికి వెళ్ళాము. 8 సుదీర్ఘ సంవత్సరాలు ఉద్యోగం చేసాను. నేను క్రీస్తును స్వీయరక్షకునిగా స్వీకరించుటలో నా భార్య సహకారం సహవాసబలం, భక్తుల సహవాస బలము క్రమంగా పనిచేసాయి. క్రీస్తు శిలువ వద్ద నా గర్వాన్ని, భావాలన్నీ పశ్చాత్తాపంతో ఆశ్రయించి రక్షణ స్థిరత పొందాను. నా ప్రభువుని నిండుమనస్సుతో ప్రేమిస్తూ, స్తుతిస్తూ, ఆరాధిస్తూ, కృతజ్ఞతతో ప్రతిదినము ఆయన సన్నిధి వెదకుచు క్రీస్తు ప్రేమతో బాప్తీస్మం ద్వారా స్థిరపడి సాగిపోతున్నాము. వ్యాగ్గా యిండియా చేరాము. క్రీస్తు కొరకు ఏదైనా సేవచేయాలనే జిజ్ఞాసతో ప్రభువు చిత్తానికి వేచి యుండి ప్రార్థనలో కనిపెట్టాము. (Hill Christ Prayer Ministry) పర్వతానుభవ ప్రార్ధనా పరిచర్య పేరుతో సహవాసాన్ని ఆరంభించాము. ప్రార్థనావసరాలెన్నో ప్రార్థనా గోపురాన్ని చేరుచుండగా ఆసక్తితో ప్రార్థనా యోధులు ప్రార్థించుట, ఫలితాలు పొందుట, కేవలము క్రీస్తు దయ, కృపగాభావిస్తున్నాను. దేవునికే సర్వదా స్తుతి మహిమ కల్గుగాక. ఆమెన్. నాలో అనేక సంఘాల పట్ల ఆత్మల పట్ల భారమిస్తున్నారు. అన్ని ప్రాంతాలలో ఉజ్జీవ జ్వాలలు రగిలేలా నాలో మంటతో, తపనతో భారమైన ప్రార్థనలు చేయు కృపనిస్తున్నారు. క్రీస్తు సేవ పరిచారకులు పాస్టర్లు, బోధకులు క్రైస్తవ సంస్థలలో కార్యకర్తలంతా చేయు దైవసేవపట్ల నాకు ప్రత్యేక పద్ధతిలో మానసిక వికాసాన్ని కల్గించే కార్యక్రమాలు చేపట్టుచున్నాను. అట్టి సదస్సులను విశాఖ, విజయనగరము పాలకొండ, వి.ఆర్.పురము, కొయ్యలగూడెం మొదలగు ప్రాంతాలలో నిర్వహించాను. అనేక వేలమంది విశ్వాసుల జీవితాల్లో ఆధ్యాత్మిక చైతన్యం కల్గి, మాన సిక వికాసాన్ని కల్గించాను. వారంతా మానసిక ఆధ్యాత్మిక మేల పొందగల్గుచున్నారు. నా ఆత్మీయ సోదరుడైన జీవజలముల అధినేత రేడియో ప్రసంగీకుడైన షాలోంరాజుగారి సహకారంతో గొప్ప కార్యాలు తలపెట్టి చేయగల్గుతున్నాము. నేడు క్రీస్తుకు సాక్షిగా జీవించే ధన్యతనిస్తున్న క్రీస్తు కొరకే జీవించుట నాకు గొప్ప ధన్యతగా భావిస్తాను. నా భార్య సహకారంతో నేను యీ గొప్ప క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. నిన్ను నన్ను వెదకి రక్షించే గొప్ప సజీవుడైన దేవుని నీవు ఎరుగుదువా? క్రీస్తు ప్రేమను రుచి చూచావా? క్రీస్తును వెంబడించుటలో నిజమైన శాంతి, ఆనందం ఉంటుందని నమ్ము చదువరీ.

ప్రేమించి నన్ను వెదకితివి ప్రీతితో నను రక్షించితివి.
పరిశుద్ధముగా జీవించుటకై పాపిని నను కరుణించితివి.
హల్లెలూయా – హల్లెలూయా ..0 1ఆమెన్.





## 16. ఇరాన్ అబ్బాయికి టెక్సాస్ యువతితో వివాహం దేవుడేర్పరచారు

**- కుమ్రాన్**

హెబ్రీ 13 : 4 : "వివాహము అన్ని విషయములలో ఘనమైనది."

నేను ఇరాన్ దేశస్తుడను. కుమ్రాన్ పేరుతో మతాన్ని పూర్తిగా పాటించని ఉత్తర ఇరాన్ ప్రాంతీయుడను. ఇరాన్ ధనికుల వద్ద పెద్దపనులు చేయు మా నాన్న రోడ్డులు వేయుటలో చురుగ్గా వుంటూ కొన్ని గొడవలలో చిక్కుకొని శత్రువుల చేతిలో ప్రమాదమునకు గురై నడవలేనివాడయి నిర్జీవునిగా జీవించేవాడు. యిక యింటి బాధ్యతలన్నీ నాపై పడ్డాయి. నా వయస్సు 14 సంవత్సరాలు. మాకొక చిన్న షాపు ఉండేది. అప్పట్లో నా వయస్సు చిన్నదైనను దేవదూత దర్శనాన్ని పొందాను. ఆ దూత దైవికంగా చాలా సలహాలనిచ్చేది. ఎంతో భక్తులకు ఇస్లాము మతములో దర్శనము వచ్చేదని పెద్దలు చెప్పేవారు. ఆ తర్వాత దేవుని తెలుసుకోవాలనే తపన నాలో ఆరంభమైంది. ఏదోరీతిగా సృష్టికర్తతో అన్యోన్య సహవాసం కావాలనే ఆశ ఉండగా 29 సంవత్సరాల వయస్సులో అల్లా కొరకైన అన్వేషణ ఆపి అమెరికా ప్రయాణమయ్యాను. విసా కోసం ప్రయత్నించాను. మా అమ్మకు రహస్యంగా ఉంచమని చెప్పాను. మా నాన్న అసహాయస్తితిలో నేను దూరమైతే తట్టుకోలేదని నా బెంగ. ఆ

రోజుల్లో ఒక హోటలులో బస చేసిన సమయంలో గిడియన్ బైబిలు పర్షియన్ భాషలో నాకు లభించింది. ప్రతి పెద్ద హోటల్ గదుల్లో బైబిలుండుట ప్రత్యేకత. నా జీవితంలో ఎన్నడూ బైబిలు చూడలేదు. నేను ఆశ్చర్యంగా బైబిలు చూచుటను గ్రహించి ఆ హోటల్ క్లర్క్ నన్ను ఆ బైబిలును ఉంచుకోమన్నాడు. వాక్యరూపమైన క్రీస్తు నాతో సంధించుట ఆరంభమైనది. బైబిలులో వ్యక్తులంతా సజీవంగా నా ముందుకు ఎగిరివచ్చి సంభాషిస్తున్న అనుభవంకల్గేది. ఆరోజుల్లో యేసుక్రీస్తు నా ఎదురుగా నిలిచినట్లు దర్శనంలో చూచాను. క్రీస్తుగా గుర్తించాను. నన్ను అద్భుతంగా అమెరికా చేర్చగలనని వాగ్దానమిచ్చారు.

క్రీస్తు భక్తుల పరిచయం : దీనికి అనుబంధంగా కొన్ని అద్భుతకార్యాలు నా పట్ల జరిగాయి. పూర్తిగా యేసును నేను నమ్మలేదు. నా జీవితాశయం ఏదనగా అమెరికాలో ప్రవేశించాలి. ఒక మోడల్‌గా మారాలి. నటనా జీవితంలో పేరు పొందాలి. యిదే నా గొంతెమ్మ కోరికగా ఉండేది. నేను తర్ఫీదు పొందు స్థానంలో అధికారి ఒక మంచి క్రైస్తవ విశ్వాసి. క్రీస్తు అమూల్యప్రేమను దయను వివరించేవాడు. నాకయి నే అన్ని మత విధానాల పట్ల ఆగ్రహంగా ఉండేది. ఆయన మాటల్ని పట్టించుకోలేదు. పదే పదే సువార్తలోని విషయాలన్నీ వివరించవాడు. నా గదిలో నాతో నుండే రూమ్‌మేటు కూడా క్రీస్తుకు నా జీవితం సమర్పించమని అడుగుతూ ఉండేవాడు. నేను పాపిని. అని ఒప్పుకోమనేవాడు. సుంకరి ప్రార్థన నేర్పించాడు. “దేవా, పాపినైన నన్ను కరుణించు.” ఈ రీతిగా నన్ను బలవంతపెడ్తూ వుండగా నేనే స్వయంగా ప్రార్థించుకోగలను అని తప్పించుకొన్నాను. ఒంటరిగా ఒకరోజు కళ్లు మూసుకొని నోరు తెరిచాను. ఒక్కసారిగా సునామివలె నా మాటల ప్రవాహం గ్రహించి నేనే ఆశ్చర్యపడ్డాను. పరిశుద్ధాత్మడే ఉచ్చరింపశక్యముగాని మూల్గులతో నా నోట ఆయన మాటలుంచారు. యేసూ, నీవు నిజంగా దేవుడవనే నమ్మకం యింకా కలుగలేదు గానీ, నా హృదయం లోకి నిన్ను ఆహ్వానిస్తున్నాను. నా స్నేహితుల మాటల్ని బట్టి నీవు సిలువలో కార్చిన రక్తం వల్ల నా పాపాల్ని పరిహరిస్తావన్నారు. ఆ శక్తినీకుంటే, నీ రక్తంలో, నా పాపాలు గర్వం అన్నీ శుద్ధి చేసి, నీ బిడ్డగా నన్ను స్వీకరించు. సర్వలోకాన్ని నీవే సృజించావు. నా హృదయంలో సన్నిహిత సంబంధాన్ని కల్గించు. నాపై నీకపుడు సంపూర్ణ అధికారముంటుంది. అని ప్రార్థించాను. వెంటనే నా మతంలో అల్లా నొచ్చుకుంటాడేమో, నేను వేరే మతములో క్రీస్తును ప్రార్థిస్తున్నానని తలంచి “అల్లా, యేసు నిజంగా దేవుని కుమారుడు కాకపోతే అడ్డగించేసేయి.” అన్నాను.

క్రీస్తు దర్శనము – సాక్ష్యము : నా స్నేహితులు నన్ను క్రైస్తవులు ఆరాధించే చర్చికి రమ్మని నన్ను బలవంతపెట్టారు. సరేనన్నారు. ఆ చర్చి ఆవరణము చేరరానే మనస్సంతాత



తెలియని శాంతితో నిండింది. సరిగ్గా రెండు మూడు సార్లు వెళ్ళగా ఒకసారి స్థలము లేనందున ఆలస్యమయ్యానని దిగులుపడు సమయంలో సంఘ పెద్దలలో ఒకరు. నన్ను ముందుగా వెళ్ళి కూర్చొనమన్నారు. పాస్టరుగారు బోధించే వేదిక కెదురుగా కూర్చున్నాను. 10 నిమిషాలలో వింతైన మార్పు చూచాను. పాస్టరుగారి వెనుక ఒక వ్యక్తి నిలిచినట్లు గమనించాను. ఆయన యేసుగా గుర్తించాను. నాలో తెలియని మంట ఆరంభమైంది. నాలో వణుకు ఆరంభమైంది. బాగా ఏడ్పు వచ్చేస్తుంది. అందరిముందు అకారణంగా యేడ్చుటకు వింతగా తోచగా, ప్రభువైన యేసూ నన్ను యీ స్థితిలో ఉంచవద్దు. అందరిముందు సిగ్గుగా తోచుచున్నదండీ అని అడిగిన వెంటనే ఈ అనుభవాలన్నీ ఆగిపోయాయి. శరీరంలో మంట, వణుకు యేడ్పు అన్నీ ఆగిపోవుట ఆశ్చర్యాన్ని కలిగిం చింది. నా అనుభవాలన్నీ నా క్రైస్తవ సోదరులతో తెలుపగానే, “అహ, క్రీస్తు అభిషిక్తుడు గనుక ఆత్మాభిషేకంతో నిన్ను నింపుచున్నారు. నీవు ధన్యుడవే.” అన్నారు. నాకీ అనుభవం చాలా ఆహ్లాదాన్ని కల్గించింది. నా స్నేహితులు వెంటనే ప్రశ్నించారు. “యిప్పటికైనా క్రీస్తును నీ స్వీయరక్షకునిగా స్వీకరించగలవా?” అన్నారు. “ఔనండి, దీని నిమిత్తమే యీ అనుభవం కల్గిందని నమ్ముతున్నానని” తెలిపాను. ఆ తర్వాత మరొక చర్చికి వెళ్ళు అవకాశం కలిగింది. నేనీ పర్యాయము క్రీస్తే నా రక్షకుడు అంటూ వేదికమీద నిలిచి సాక్షము తెల్పాను. నా మనస్సు ఆనందంలో స్పందించింది. నా దృష్టిలో గొప్ప మార్పు కల్గింది. ప్రతి వ్యక్తి, ప్రకృతి, అంతా చాలా అందంగా కన్పించింది. నేనిక క్రీస్తుతో అతి సన్నిహితంగా మెలగాలనిపించింది. నేను నాకు పరిచయమైన వ్యక్తులతో క్రీస్తు నెరుగని వారికి క్రీస్తును గూర్చి వివరిస్తూ ఒప్పుకోలు ప్రార్థన చేయు పద్ధతి వివరించసాగాను. క్రీస్తు సువార్త అతి శక్తివంతంగా చెప్ప నేర్పు ప్రభువే యిచ్చారు. మంచి క్రైస్తవ స్నేహితులలో ఎక్కువ అనుబంధాన్ని కల్గి క్రీస్తు ప్రేమతో ఎదుగుచుండగా క్రొత్తగా Morning Star Conference లో పాల్గొన్నాను. నాకు చాలా నచ్చింది. ఆ మీటింగులో రికి గారున్నారు. Final Quest అనే గొప్ప పుస్తకాన్ని వ్రాసారు. ఆయన సందేశము ఆహ్లాదకరమైన మధుర గీతాలు నన్ను పరమానంద భరితుడ్ని చేసాయి. ఆ సమయంలో ప్రభువు నాకొక దర్శనమిచ్చారు.

కాబోవు భార్యను ప్రభువు చూపారు : క్రీస్తు నాకొక దర్శనాన్నిచ్చారు. నాకు ముందుగా ఒకమ్మాయి నిలిచినట్లుగా చూచాను. వెంటనే ప్రభువు స్వరాన్ని విన్నాను. “ఇదిగో, ఈ అమ్మాయి నీ భార్య కాగలదు.” అన్నారు. నాకు స్పష్టంగా కన్పించలేదు. ఆ అమ్మాయి ఆకృతి పొడుగ్గా సన్నగా సాదా జుట్టుతో తలవంచుకొని నిలబడినట్లుగా చూచాను. ఆదర్శనం తర్వాత వేదిక చేరి నా అనుభవం క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చాను. పాటలు పాడే కొందరు యువతులతో సుజి

అనే అమ్మాయితో పరిచయం కల్గింది. నన్ను సుజి తన యింటికి భోజనానికి ఆహ్వానించింది. కొందరు ప్రముఖ విశ్వాసులు కూడా ఆనందుడు ఆహ్వానితులే. నేను వాళ్ల యిల్లు చేరాను. అది అమెరికాలో టెక్సాస్ ప్రాంతము. ఆమె తోటలో మొక్కలు దగ్గరగా నిలిచి వాజులో పూలు అమర్చుటకు కొమ్మలు పూలు కోస్తూ కన్పించింది. గతంలో రెండు వారాల క్రితం పాటలు పాడుచున్న సుజిని చూచాడు. ఆ తర్వాత సుజి యింట్లో వారితోటలో తలవంచి సాదాజుట్టుతో పొడుగ్గా సన్నగా, స్పష్టంగా చూచిన ఆకారం సుజీదని గ్రహించగానే ప్రభుని మెల్లనిస్వరం వినిపించింది. "ఈమె నీ భార్య సుజి." తతాలున గతంలో యేసు చూపిన స్త్రీ సుజీగా గ్రహించి ఆశ్చర్యపడ్డాను. ఆ తర్వాత సుజితో వివాహం అద్భుతంగా దేవుడే సిద్ధపర్చారు. అదొక మధురస్వప్నం. ఆ తర్వాత 6 నెలలుగా పరిచయాల్ని ఫోనుద్వారా పెంచుకో గల్గాము. చివరకు జూలై 4, 2004 సంవత్సరంలో 11 గంటలకు చిన్న ఆరాధనా స్థలంలో కొద్దిమంది సభ్యుల మధ్య ఆ వివాహక్రమం నిరాడంబరంగా జరిగింది. హల్లెలూయా. దేవదూతల ఉనికి నాకు స్పష్టంగా తెలిసేది. నా వివాహమునకు రిక్ గారు అధ్యక్షత వహించగా ప్రముఖ సంగీత విద్వాంసులు పాటలు పాడారు. మా వివాహ వేడుక వివరాలున్న వీడియో మా తల్లిదండ్రులకు పంపాను. దైవాభిషేకముందని, ఎంతో శాంతిని పొందామని అన్నారు. మా పెండ్లి ఖర్చులు, రిసెప్షన్ కొరకు మా స్నేహితులంతా ప్రయాసపడి సహకరించారు. అవసరమయిన సామానులు బహుమతులుగా పొందాము. యిది దేవుని అద్భుతముగా భావించి దేవుని స్తుతించి ఘనపర్చాము. నేను పర్షియన్ జాతీయుడనైనను సుజి అమెరికా నివాసితో పరిశుద్ధ వివాహాన్ని సిద్ధపర్చుట చూచి అనేకులు ఆశ్చర్యపడి దేవుని స్తుతించారు. మేము యిద్దరము. క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా నిలిచాము. మా పాట గొంతెత్తి పాడగలము. "జీవితమంతా నీ ప్రేగా నను ప్రణుతింతుమో యేసుదేవా. ప్రచురింతు మేము నీ కీర్తిన్. ఆనంద గానంబుతో."

ప్రియ చదువరీ, యవ్వనంలో నున్న వారికి నా సాక్ష్యం మేలుకొలుపు కావాలని నా ప్రార్థన. నాతో సూటిగా మాట్లాడే క్రీస్తు సజీవుడు. ఆమెన్.



## 17. అమెరికా అమ్మాయికి ఇరాన్ అబ్బాయితో వివాహం దైవనిర్ణయమే.

- శ్రీవంతి సుజి

ద్వితీయో 29 : 29 "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును."

పరిచయము : నా పేరు సుజి. నా బాల్యం కాథలిక్ విశ్వాసిగా గడిచింది. 1960 జనవరి 4వ తేదీ జన్మించాను. దేవుడు నాకు శ్రావ్యంగా పాటలు పాడే తలాంతునిచ్చారు. నాకు 18 సంవత్సరాల వయస్సు వచ్చేనాటికి, ప్రముఖులతో కలసి పాడే అవకాశాలు వచ్చాయి. ప్రగతి సాధించిన గర్వంతో దురలవాట్లకు బానిసయ్యాను. 25 సంవత్సరాలు వయస్సులో (Reba Macantire) రెబా మెకంటైర్ అనే గొప్ప కళాకారునితో పాటలు పాడే ధన్యత కల్గింది. నాకు మంచి ఉద్యోగం లభించింది. రెబాకు అమెరికాలో గొప్ప గాయనిగా పేరుంది. ఎన్నో అవార్డులు పొందింది. 5 సుదీర్ఘ సంవత్సరాలు ఆమెతో కలిసి పాడి గొప్ప పేరు పొందాను. రెబా నాకు ఫేషన్ అలంకరణలు చేయు కళాకారిణితో పరిచయం చేసింది. ఆమె పేరు షెర్లీ. షెర్లీ చాల ఆనందంగా అందంగా కన్పించేది నీ అందానికి కిటుకు ఏదని అడుగగా 'నా ప్రభువైన యేసు' అని తెల్పింది. ఎవరా యేసు అని ప్రశ్నించాను. అంతే నా త్రాగుడు వ్యసనములో లీనమయ్యాను. షెర్లీ నాతోపాటు రూమ్‌మేటుగా నుండగా పరిశుద్ధాత్మాభిషేకాన్ని అధికంగా లభించుట చూచాను. నాకు ఆత్మగూర్చి అవగాహన లేదు. ఆ దైవ సన్నిధి నన్ను క్రిందికి పడద్రోసింది. నాకు దుఃఖం అధికమైంది. లేచి నడవాలని ప్రయత్నించగా నాకు చేతకాలేదు. నాకు వింతగా తోచి హోటలు మెట్లవద్ద కూలబడి ఏడ్చాను. నాకు ఆ సమయములో క్రైస్తవ జీవితము, క్రీస్తు సువార్త తెల్పుట కారంభించింది. నేను క్రైస్తవ కుటుంబంలో పుట్టింది. బైబిలు రెండుసార్లు చదివాను. సరిగ్గా అర్థంకాలేదు. నా జీవితమంతా వృధాగా గడిపాను. పాపజీవితం, మారకద్రవ్యాలు, వ్యభిచారం అనే వ్యసనాలలో అవ్యస్థంగా గడిపాను. నా భర్త నన్ను వదలి దూరంగా వెళ్ళిపోయాడు. నా భర్తకు నా జీవిత విధానం అర్థంకాలేదు. ఒకరోజు చాలా విపరీతంగా త్రాగిన సమయములో దేవుడు నన్ను సంధించాడు. ఆత్మ అభిషేకం తాకగా క్రిందపడి ప్రాకుతూ, ఏడుస్తూ నాకు సహాయం కావాలని అర్థించాను. నా స్వరం నా గది తలుపు కూడా చేరలేదు. అంతలో నాకొక వింత స్వరం వినిపించింది. "నీ భర్తను పిలిచి నీవు ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాన్ని వదలాలి. ఆ స్వరంలో సందేశముంది. నా భర్తను పిలిచాను. ఉద్యోగాన్ని వదిలాను. రెబాతో విడిపోయాను. ఆమెల్లని స్వరానికి విధేయత చూపాను.

1990 సంవత్సరంలో త్రాగుబోతులు మారుటకు ప్రత్యక్ష సంస్థలున్నాయి. పునరావాస స్థలములో రెహబ్ సెంటర్‌లో చేరాను. అప్పటికే నా వయస్సు 30 సంవత్సరాలు. ఒంటరిగా జీవిస్తూ గమ్యం లేని జీవితాన్ని గడిపేస్తున్నాను. నెమ్మదిగా భక్తిగల స్నేహితుల సాహచర్యంలో


మానసికంగా కోల్పోసాగాను. నన్ను కనిపెట్టి చూస్తూ కనుపాపవలె కాపాడు దేవుడు నన్ను గొప్ప ప్రమాదము నుండి తప్పించాడు. రెబెలో ప్రయాణము చేస్తున్న బృందమంతా విమాన ప్రమాదంలో ప్రాణాన్ని కోల్పోయారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఒక పర్వతానికి ఢీకొన్న విమానంలో ప్రయాణీకులంతా మరణించారు. దేవుని సంకల్పంలో నన్ను ఉద్యోగము రెబా గ్రూపునుండి మానివెయ్యమని స్వరంతో హెచ్చరించుట, నా ప్రాణం కాపాడుటకే గదా! పచ్చి వ్యభిచారిని. త్రాగుబోతునైన నా పట్ల దేవుని అపారప్రేమ గ్రహించి కన్నీటితో స్తుతించాను. నా ప్రేమగల దేవుడు నన్ను రక్షించారు. హలెలలూయ. నేను ఆ తర్వాత మరొక బృందంలో చేరాను. నేను మరొక పాటలు పాడే బృందంతో చేరాను. పాటలు పాడే పని కొనసాగించాను. నాలో శాంతి లేదు. 1994 సంవత్సరంలో షెర్లీ అనే నా పాత స్నేహితురాలు మంచి విశ్వాసి. ఆమె బృందంలో డాన్ క్రిష్టీ పాటతో ఒక ఉజ్జీవ కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించారు. నన్ను (Morning Star Conference) ఉజ్జీవ కార్యక్రమాల్లో చాలా ప్రాముఖ్యమైన మలుపు పొందాను. 5 రోజులు సాగిన మీటింగులలో పరిశుద్ధాత్మ ఉనికిని అనుభవించాను. నాలో వణుకు ప్రారంభమైంది. నడవలేకపోయాను. ఏడుస్తూ ఉండిపోయాను. నన్ను ఆప్యాయంగా ప్రభువు ప్రేమను పరిచయం చేసిన ప్రేమను మరువలేను. డాన్ పాటర్, లియోనార్డ్ జోన్స్, లియోకిల్లర్ వీరి ఆత్మాభిషేకానుభవం నన్ను కదలించింది. గతంలో లేని తపనతో బైబిలు చదువుట కారంభించాను. వాక్యంలో లీనమయి ఆ మత్తులో అపస్మారకస్థితిలో మైమరిచిపోవు అనుభవాన్ని పొందాను. క్రిష్టీన్‌పాటర్ అనే క్రొత్త స్నేహితులు నన్ను ఆత్మీయంగా బలపర్చారు. వీరు పాతభర్తను పూర్తిగా వదలించుకొను టకు సహాయపడ్డారు. ఆశ్రయాన్నిచ్చి, తినుటకు ఆహారాన్నిచ్చి క్రీస్తు ప్రేమ సందేశాన్ని పూర్తిగా అనుసరించి నా ప్రేమకు పాత్రులయ్యారు.

వివాహానుభవం : నా రక్షణానుభవం తర్వాత రెండవ మెట్టుగా నా వివాహాన్ని ప్రభువే సుస్పష్టంగా బయలుపరచిన వ్యక్తితో జరిపించారు. అది 2003 సంవత్సరంలో మార్నింగ్ స్టార్ మీటింగ్‌లకు వెళ్ళగా వేదికపై మంచి సాక్ష్యాన్ని చెప్పు ఇరాన్ దేశ యువకుడ్ని ప్రప్రథమంగా చూచాను. ముస్లిం మతంనుండి దైవాన్వేషణలో క్రీస్తును కనుగొన్న విధము చాలా ఆసక్తిలో చెప్పుట విన్నాను. అతని గంభీరవదనం ఎంతో అందంగా ఆకర్షణీయంగా నుండి వింతకాంతిలో వెలుగుట చూచి నాకు కాబోయే భర్త యితనేనా అని భావించాను. యిద్దరము కలిసి పరిచయం చేసికోదలచాము. మోలీ, బ్లిస్మిల్లా అనే యిద్దరు విశ్వాసులే మమ్ములను కలిపారు. అతనితో చాలసేపు మాట్లాడుతూ ఉండాలనిపించింది. ఆ తర్వాత 2 వారాలలో అట్లాంటాలో జరిగే ఉజ్జీవసభలకు కుమ్రాన్ అనే ఇరాన్ యువకుని ఆహ్వానించాను. నేను అతనిని భోజనానికి ఆహ్వానించాను. అతను నా భర్త కావచ్చుననే నమ్మకం నాకుంది గాని నేనే అతని భార్యను కాగలనని అతనికి ఆ భావం, యిష్టత కలగాలి కదా! ఓర్పుతో కనిపెట్ట సాగాను. మోలీ అనే విశ్వాసి యింట్లో ఒకసారి కుమ్రాన్‌ను కలిసాను. అప్పటికే 9 సంవత్సరాలు భర్తను వదలి ఒంటరి జీవితానికి అలవాటుపడ్డాను. నాకొక తోడుంటే బాగుండునని ఆశపడ్డాను. నేను నమ్మిన క్రీస్తును ప్రార్థించి నాలో కోరికను తెలియ జేసాను. "ప్రభూ, నాకున్న భావాలు కుమ్రాన్‌లో కల్గించి నన్ను తన భార్యగా స్వీకరించగల్గితే సంతోషిస్తాను. కానీ నీ స్వారూప్యంలోని నన్ను పూర్తిగా మార్చి నీ సంపూర్ణ చిత్తాన్ని నాకు స్పష్టంగా తెలియజేయండి." అని ప్రార్థించుట మానలేదు. నా ప్రేమ విఫలమైననూ ఫర్వాలేదు. క్రీస్తు నాలో నిలిస్తే చాలని గ్రహించాను. యీ రీతిగా క్రమంగా దేవుని ప్రార్థించుట కారంభించాను. ఒక చలికాలంలో సర్దాగా డ్యాన్సు చేసుకుందాం" అని కుమ్రాన్‌ను ఆహ్వానించాను. సహవాస కూడికల సమయంలో మనస్సు విప్పి చాలా ఆప్యాయంగా మాట్లాడుకోగల్గాము. ఆ తర్వాత రిక్, జూలీ, జోనల్ స్టీవ్ మొదలగు సన్నిహితులతో డిన్నరు చేసే సమయంలో మేమిద్దరము వివాహం చేసుకుంటే బాగుంటుందనే ఆశయాన్ని బయట పెట్టుకున్నాము. నన్ను సరిగ్గా చూచిన కుమ్రాన్, ప్రభువు స్వరంతో మాట్లాడిన సందర్భం జ్ఞాపకం చేసుకున్నాడు. సన్నగా పొడుగ్గా సాదా జుట్టుతో నున్న అమ్మాయి నీ భార్య అన్నారు. నన్ను సరిగ్గా గమనించి చూచి, ఆ లక్షణాలన్నీ వున్నందున మరొకసారి స్వరంతో మాట్లాడిన ప్రభువు స్వరము గుర్తించి నేనే అతని భార్యగా దేవుడు తనకు సిద్ధపర్చాడని నమ్మాను. ఈ రీతిగా ప్రభువే మమ్ములనిద్దరినీ జతచేసాడు. ఆయన కార్యాలు అద్భుతాలు. విభిన్న ప్రాంతాల వాస్తవ్యులుగా ఇరాన్ అబ్బాయి కుమ్రాన్‌తో అమెరికా నివాసిగా టెక్సాస్ ప్రాంతీయురాల్ని నన్ను ప్రభువు కలిపాడు. హల్లెలూయ. నా భక్తిగల స్నేహితుల సాహచర్యంలో దేవుని స్పష్టంగా ఆరాధించే మెళకువలను, గొప్ప విశ్వాసుల పర్యవేక్షణలో నేర్పించారు. వినువారి హృదయాలు దోచుకొనే రీతిగా నా పాటలు శ్రోతల హృదయాలంతరంగాల్లో నుండి అర్థవంతంగా వెలువడే ఆత్మీయ గీతాలు ఎందరినో హృదయాలను తాకేవి. మా పాటలు వినేవారికి పరిశుద్ధాత్మాభిషేకంతో నింపబడి మారుమనస్సు అనుభవానికి చేరేవారు. ఈ రీతిగా ప్రపంచాన్ని కదిలించే ఆత్మీయారాధన పాటలు ద్వారా కల్గించగల మని దేవుడే నాకు తెలియజేశారు. పాటల ద్వారా అద్భుతాలు ఆరంభమయ్యాయి. గొప్ప ఉజ్జీసవం, ఆత్మీయ చైతన్యాన్ని చూడగల్గాము. నేడు నా రెండవ భర్త ఆత్మీయా నుభవం గల గొప్ప అనుభవాలు

గల విశ్వాసితో నా కుటుంబ జీవితాన్ని ఆరంభిస్తూ దేవుని కొనియాడు ధన్యతకై ప్రభుని స్తుతిస్తున్నాను. నాకీ గొప్ప అనుభవాలందించిన నా రక్షకుడైన క్రీస్తు ప్రేమను గూర్చి ఎట్లు కీర్తించగలను? నూతనాభిషేకంతో, వినూత్నంగా నడిపిస్తున్న నా ప్రియప్రభువు. భూలోకానికి సృష్టికర్త అధిపతి. నీచమైన స్థితిలో నాశనకరమైన గుంటనుండి లేవనెత్తి ఎత్తైన స్థలంలో నిలిపి క్రొత్త గీతాన్ని నా నోట నుంచారు. ఆయనకే మహిమ కల్గాలి. ప్రియచదువరీ, ఎంత పాపినైనా ప్రభువు ప్రేమించగలరు. ఎన్ని వ్యసనాలున్నా క్రొత్త జీవితాన్నిచ్చి గొప్ప విశ్వాసిగా మార్చగలది ఆ కల్వరి ప్రేమ. నీలో క్రీస్తు ప్రేమవుందా? క్రీస్తును రక్షకునిగా అంగీకరించావా? లేనిచో యిదే అనుకూల సమయము నిరాశలో నలిగిపోకు. నమ్మదగిన వ్యక్తులు తీరని నిస్పృహతో ఒంటరిగా దుఃఖంలో కుమిలిపోతున్నావా? ప్రభుని దరికి చేరు. నిన్ను తన కౌగి లిలో బంధించి లోకమివ్వలేని ప్రేమను శాంతిని ప్రసాదిస్తారని నా సాక్ష్యంగా నమ్ము. ప్రభువు దీవించుగాక. ఆమెన్. ప్రభుయేసుని శిష్యుడనై, ప్రభుసేవలో పాదుకొని ప్రక టింతును. లోకంలో ప్రభు యేసుని ప్రేమకథ!

## 18. ముస్లిం మతము నుండి క్రైస్తవునిగా మారాను

**- (షేక్. బాషా) జాన్‌పాల్**



(యెహోషువా 24:17) "నేను నా యింటి వారును యెహోవానే సేవించెదము" పరిచయము:

నా అసలుపేరు షేక్. బాషా. గతంలో నా పేరు ముస్లిం మతపరంగా నుండగా నేడు క్రీస్తును కనుగొనిన తర్వాత జాన్‌పాల్‌గా మార్చుకున్నాను. నా బాల్యమంతా ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు ప్రాంతములో గడిపాను. మా న్నా గవర్నమెంటు స్కూలులో ఉపాధ్యాయునిగా పనిచేశారు. నా తల్లి కూడా ఒక ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేది. ఆమె పేరు షేక్. జమీలా బేగం. నా అన్నపేరు గఫూర్. సోదరి పేరు రమీజా. ఆమె ఉర్దూ టీచరుగా ఉండేది. నూనె కంపెనీ సౌది అరేబియాలో మా అన్న పనిచేసేవారు. మా నాన్నకు ఆరు మంది సోదరులుండేవారు. మా తల్లి పదహారు మందిలో ఒకరు. ఎంతో సందడిగా బలగమున్న కుటుంబానికి వారసుడిగా బల్యాన్ని చాలా నిశ్చింతగా గడిపాను.

మా అమ్మ అన్నయ్యలలో ఒకరు భూతవైద్యం చేసేవారు (బ్లాక్ మేజిక్) నా బాల్యం నుండి అతని శిష్యునిగా ఉండేవాడిని.

నేను 9వ తరగతి చదివే రోజుల్లో నాతోటి విద్యార్థి ఒక బైబిలునిచ్చి క్రీస్తు మంచి



దేవుడు, చదివితే తెలుస్తుంది అని తెల్పాడు. అతడు క్రైస్తవునిగా హిందూ మతం నుండి మారి వచ్చినవాడు. ఆ బైబిలును అసహ్యించుకొని మంటపెట్టి కాల్చివేశారు. వెనువెంటనే భయంకర జ్వరంతో బాధపడ్డాను. ఆ రోజుల్లో నా స్నేహితుడు జాషువా వచ్చి మంచి ప్రార్ధన చేశాడు. చిన్న వయస్సులో అతనికి దైవప్రీతి ఎక్కువగా వుండి యితరుల క్షేమం కాక్షించే పెద్ద మనస్సు క్రీస్తు యిచ్చారని, తర్వాత గ్రహించాను. నేను భూత వైద్యం తెలిసిన వాడ్ని గనుక పంతంతో క్షుద్రశక్తులను వాడిపైకి పంపగా జాషువా బలహీనుడై ఒకటిన్నర సంవత్సరాలు మంచంపై బాధనొందాడు. నేను తర్వాత అతనిని చూచుట తటస్థించలేదు.

ఆ తర్వాత నేను ఇంటరు చదివే రోజుల్లో తిరిగి జాషువా కనిపించాడు. నన్ను గతంలో చూపిన ప్రేమతో భుజంపై చేయి వేస్తూ పలకరించాడు. నాలో క్రీస్తుపట్ల అసహ్యత ఏ మాత్రం తగ్గలేదు. "చూశావా జాషువా, నా శక్తిచేత నీకు బాధకల్గించి 1 1/2 సంవత్సరాలు మంచము పట్టించి బలహీనపర్చాను. నన్ను క్రైస్తవునిగా మార్చాలంటే నన్ను ఏంచేసి మార్పుతేగలవో ప్రయత్నించు నీకు దమ్ముంటే క్రీస్తు రక్షకుడని నిరూపించుకో అని సవాలు చేశాడు. జాషువా నిజంగా దైవజనుడే. గొప్ప భక్తి గల యువకుడే వెంటనే బైబిలు శక్తితో ఒక ప్రవనచముగాచెప్పిన వాక్కులు చాలా శక్తి గలవిగా నిరూపించబడ్డాయి. "చూడు బాషా, 1994సం॥లో జూలై 12వ తేదిన సరిగా 2.15గం॥లకు మధ్యరాత్రి వేళ నీవు నివశిస్తున్న యిల్లు మంటలలో కాలిపోవుట నీవు చూస్తావు చూచుకో అన్నాడు.

బైబిలు గ్రంథములో ఎలియా ఎలిషా ప్రవక్తలు చెప్పిన రీతిగా చిన్న పిల్లవాడు చెప్పుట నాకు ఆశ్చర్యాన్ని కల్గించింది. నేను ఎగతాళిగా నవ్వాను. ఎందుకనగా మా ఇల్లు పక్కా కాంక్రీటుతో కట్టబడిన యిల్లు. ఆ భవనం కాలిపోయే ఛాన్సు ఏ మాత్రం లేదు. యీ సంఘటన జరిగిన తర్వాత నేనీ సందర్భాన్ని పూర్తిగా మర్చిపోయాను. సరిగ్గా జాషువా చెప్పిన రోజుననే మా ఇంటితో పాటు, సమీపంగా ఉన్న టెంటుతో సహా వస్తువులన్నీ కాలిపోయాయి. 4 లక్షల విలువ గల సామానంతా కాలిపోయింది. వెంటనే నా స్నేహితుడైన జాషువా ప్రవచనము నెరవేరింది అని జ్ఞాపకము చేసుకొని, జాషువాను కలుసుకొన్నాను. నీవు నమ్మిన క్రీస్తు నీతో చెప్పించిన ప్రవచనము అక్షరాలా నెరవేరింది. నీవు నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడని గ్రహిస్తున్నాను. ఈ క్రిస్తుగురించి తెలుసుకోవాలని ప్రాధేయపడ్డాను.

నేటి క్రైస్తవుల సాక్షుల కోసం లోకం ఎదురు చూస్తుంది. లోకస్తులు ప్రశించుతురు మరి మీ రాజు ఎవరని? దాని శక్తిని నమ్మువారు క్రీస్తును చూడాలని ఆశించెదరు కద! క్రీస్తే మనరాజని చాటి చెప్పు బాధ్యత మనదైఉంది. అవకాశాలు జారవిడువరాదు. జాషువా

కనిపెట్టిన రోజు కొరకు చాలా సంవత్సరాలు వేచియున్నాడు. దీర్ఘశాంత మంటే ఇదేనా? ఆత్మ ఫలాలు జాషువాలో నిండుగా వున్నాయి కదా! జాషువాను వెంకబడిస్తూ, తనలో చర్చికి వెళ్ళుట కారంభించాను. సరిగా 1995వ సం॥లో డిసెంబరు 31వ తేదిన నా సోదరి వివాహము నిర్ణయమయింది. ముస్లిము పెద్దలంతా పెండ్లికి వచ్చుటకు నిరాకరించారు. ఎందుకని? అని ప్రశ్నించగా తల్లిదండ్రులు పొందిన జవాబు ఏమనగా! మీ కుమారుడు బాషా, క్రైస్తవ మతంను స్వీకరించి మన మతానికి ద్రోహం చేస్తున్నాడు. అది నేరము గనుక పెద్దలందరి కాళ్ళు పట్టుకొని క్షమాపణ అడిగితేనే మేము వస్తామన్నారు.

నేను నా నిర్ణయములో వారి కాళ్ళు పట్టుకొని క్రీస్తుకు అవమానం చేయదలచలేదు. నా బదులుగా నా సమీప బంధువులంతా క్షమాపణ కోరగా, పెండ్లి జరిగిపంచారు. కానీ నన్ను నా యింటి నుండి తరిమివేశారు. ఆ రోజు నుండి నేను నివాసము లేని వాడనై, గూడు లేని పక్షిగా తిరిగాను. పౌలు శ్రమలన్నీ నాకు ఆదర్శంగా నిలిచాయి.

2 కొరింథి 11:23. విశేషముగా ప్రయాసపడ్డాను. అపరిమితముగా దెబ్బలు తిన్నాను, ప్రాణాపాయములోనున్నాను, బెత్తములతో కొట్టబడ్డాను, స్వజనుల వల్ల ఆపదలలోనున్నాను, ఆకలిదప్పులు ఉపవాసాలు దాదాపు అన్ని శ్రమలు నేను పొందాను. క్రీస్తుకై నిందలు భరించుట భాగ్యమని తలంచాను. నిందదూషణలో సుగంథముగా మార్చి నన్ను గొప్ప సాక్షిగా నిలుపుట నా భాగ్యముగా ఎంచి క్రీస్తు సిలువను శ్రమలను మోయుటకు యిష్టపడ్డాను.

ఒక రోజు జనవరి ఒకటవ తేదిన బస్సు కోసం వేచియుండగా బాల్యం నుండి నాతో సువార్తను పంచుకున్న బాల్య స్నేహితుడు జాషువాను కలిసాడు. నా పరిస్థితిని చూచాడు. వెంటనే నన్ను, నేను నివశించుటకు వసతి ఏర్పాటు చేశాడు. నేను దిక్కులేని వాడిగా ఉన్నాను. అది ఒక చర్చి వాతావరణము, దాని పేరు జీవజలముల దేవుని సంగము. అదే ప్రాంగణములో ఒక గదిలో నివశిస్తూ, దేవుని వాక్యము, ప్రార్ధనలో లోతైన ఆత్మీయ అనుభవాన్ని పొందాను.

యీ రీతిగా 3 నెలలు గడిచాయి. హిందూ మతం నుండి క్రీసుతను అంగీకరించి ఆంధ్రలో గణనీయమైన సేవలందించారు.

ఆర్.ఆర్.కె.మూర్తిగారైన దైవజనునితో 1996 మే 20వ తేదిన ముంచుట ద్వారా బాప్తిస్మము అనుభవాన్ని పొందాను. గొప్ప శాంతి ఆనందం నాలో నిండాయి. హల్లెలూయా....

ఆనాటి నుండి అతి తీవ్రంగా ఆసక్తితో ప్రార్ధించసాగాను. ఒక రోజు స్పష్టంగా దేవుని వాక్యం ద్వారా సూటిగా నాతో మాట్లాడారు. అది జూలై 11వ తేది.

యెహెజేలు 3:2. నేను నోరు తెరువగా, ఆ గ్రంథము నాకు తినిపించి, నరపుత్రుడా, నేనిచ్చుచున్న ఈ గ్రంథమును ఆహారముగా తీసుకొని నీ కడుపు నింపుకో అనగా అది బక్షించినపుడు నోటికి తెనెవలె మధురముగా నుండెను. యీ అనుభవం తర్వాత నన్ను సంపూర్ణ సేవకై నా జీవితానికి సమర్పణ చేయగా దేవుడు నన్ను కోరుచున్న రీతిని పూర్తిగా గ్రహించాను. నన్ను తన సాక్షిగా నుండుటకు పిలిచిన నా ప్రభువు నమ్మదగిన దేవుడు, సజీవుడు, యెహోవా నా జీవితాన్ని చూచుకొనునని నమ్మాను. ఆ తర్వాత పూనెలో బైబిలు జ్ఞానము పొందుటకు 4 సం॥లు దియాలజీ కోర్సును పూర్తి చేశాను. సహవిశ్వాసుల భక్తి ప్రభావంతో దైవ వాక్య జ్ఞానంలో నింపబడ్డాను. ముస్లిం మతములో ఖురాను, బైబిలుతో పోలికలు, తేడాలు క్షుణ్ణంగా అవగాహన చేసికోగల్గాను. ఈ అనుభవాలు నాకు ముస్లిం సోదరులకు క్రీస్తే దేవుడని స్పష్టంగా చెప్పు ధైర్యం, ధన్యత కల్గింది.

ప్రప్రథమంగా ముస్లిం తెగ వారికి సువార్త చెప్పుటకారంభించిన తేది 2001, మే నెల 8వ తేదిన 32 మంది మధ్య సాక్షిం తెల్పాను. ఆ తర్వాత నా స్వంత ప్రాంతమైన నెల్లూరు సమీపంలో ఉదయగిరిలో నా పరిచర్యను ఆరంభించాను. 15 నెలలో 18 మంది ముస్లిం కుటుంబాలు రక్షింపబడు కృపతో ప్రభువు నా పరిచర్యలో ఫలితాలనిచ్చారు. 2004 సం॥ ఫిబ్రవరి 4వ తేది రహమత్ బాద్ అనే గ్రామము నుండి తిరిగి వచ్చు ప్రయాణ సమయములో కొందరు రౌడీలు నన్ను హింసించి గాయపర్చారు. వారు నా స్వంత తల్లిచే పంపబడ్డారని గ్రహించి చాల దు:ఖపడ్డాను, నా కాళ్ళు రెండు చితకబాది విరుగగొట్టారు. నన్ను బాధించి గాయాలతో నన్ను రోడ్డు ప్రక్క పడవేసి పారిపోయారు. ఆ రాత్రంతా ఒంటరిగా బాధతో మూల్గుచూ ప్రార్ధించు కున్నాను. ఆ మరుసటి రోజు మంచి సమరయుల వంటి గొర్రెల కాపరులు నన్ను చూశారు. నేన చచ్చినట్లు అసహాయంగా పడివున్న నన్ను గొల్లవారు చూచి ఆసుపత్రిలో చేర్పించారు. నా కాళ్ళు విరిగినందున లోలప యినుపరాడ్డులను అమర్చి ఆపరేషన్ చేశారు. నేను మామూలు వ్యక్తిగా నడుచుట చాలా అసాధ్యమని తేల్చారు. రాత్రంతా దు:ఖిస్తూ ప్రార్ధించుకున్నాను. ఒంటరి జీవితంలో కన్నీటి లోయలో దేవుడే ఆదరించారు.

నిర్గమ 13:26 –

నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని సూటిగా మాట్లాడారు. ఆ తర్వాత 3 నెలలకు నెమ్మదిగా లేచి నడచుట ప్రారంభించాను. చేతి కర్ర సహాయమున నడుస్తూ ఆసుపత్రి నుండి విడుదల పొందాను. ప్రభువు నన్ను శారీరకంగా, ఆత్మీయంగా బలపర్చగా తిరిగి సువార్త సేవ ఆరంభించాను. అనుకోని రీతిలో 2005 సం॥ జూన్ 20వ తేది నా తండ్రి మరణవార్త నన్ను కృంగదీసింది. నేను వెళ్ళి చివరిగా నాన్న ముఖాన్ని చూదాలని వెళ్ళాను. బందువులు నన్న చూశారు. వారంతా నాపై మండిపడ్డారు.

క్రీస్తు నీకు కావాలా? స్వంత వారు నీకు అవసరము లేదా అని బాధించి తీవ్రంగా కొట్టి, యింటి నుండి తరిమివేశారు. అయినను క్రీస్తును గూర్చి ప్రకటించుట మానలేదు. 2006 సం॥ ఫిబ్రవరి 19వ తేదిన నేను నా ఉదయగిరి ప్రాంతంలో సేవ చేయు తరుణంలో ముస్లిం వారంతా ఏకమై దారిలో నన్ను ఎదుర్కొని మరొకసారి నా బట్టలు పెరికివేసి, హింసించి బాధించారు. నేనుక్రీస్తు మతబోధ చేయుట వారికిష్టంలేదు. ద్రోహిగా భావించారు.

మత్తయి 5:11–

"నా నిమిత్తము జనులు మిమ్ములను నిందించి, హింసించి, మీ మీద చెడ్డమాటలు పల్కునపుడెల్లా మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి' నన్ను అవమానం అతి దీనంగా బాధించిన సందర్భములో దైవ వాక్యాలు నన్ను బ్రతికించాయి. బాదలలో నెమ్మదినిచ్చాయి. కృపగల దేవుని స్తుతించాను. పనికి శ్రమను మౌనంగా భరించాను. క్రీస్తు సిలువలో పొందిన అవమానము జ్ఞాపకము చేసికోగల్గాను.

నా అవమానము ముస్లిము మతస్థులకు సరిపోయినది కానందున ఒక గాడిదను తెచ్చి, నా తల గొరిగించి, దానిపై బలవంతముగా కూర్చొనబెట్టి, అత్యంత హీనంగా రోడ్డుపై ఊరేగిస్తూ నాపై అపనిందలు, నేరాలు చెప్పుచూ ఊరేగించారు. మేము ఆరాధనలు జరుపుకుంటున్న మందిరాన్ని కాల్చేశారు. ఈ వార్తలన్నీ వార్తపత్రికలలో ప్రకటించారు. ప్రభువు నామాన్ని బహిరంగంగా ప్రకటించుట వల్లనే యీ దుర్ఘటలన్నీ సంబవించాయి. క్రీస్తు వాక్యంలో నానిమిత్తము మీకు హింసకల్గును. లోకం మిమ్ములను ద్వేషిస్తుంది. పౌలు కూడా తన అనుభవాలన్నీ తేల్చారు. సైఫను కూడా మరణం ముందు మంచి సాక్ష్యాన్ని మిలిగ్చారు. క్రీస్తు నమ్మిన భక్తులు సింహాలకెరయై, జైలు పాలయ్యారు. కొందరు హితసాక్షులై ఆనందంగా ప్రాణాలకు తెగించారు. నా విశ్వాసులంతా నన్ను ఆదరించి ధైర్యపరచి విజయవాడ వెళ్ళిపొమ్మని సలహానిచ్చారు. సరేనని వెళ్ళి ఒక చ్ని గదిలో నివాసముంటూ 6 నెలలు ఒంటరిగా ప్రభువు సన్నిధిలో గడిపాను. దేవుని ఆదరణ పొందాను. 2007 సం॥ జనవరి మొదటి తేది మరలా దేవుని ప్రవచనాన్ని పొందాను.

"ఇండియాలో అనేక స్థలాలలో నిన్ను సాక్షిగా నుంచుతాను" దేవుని వాగ్దానాలన్నీ నమ్మాను. 2008 సం॥ ఫిబ్రవరి నుండి ఖురాను – బైబిలు ప్రత్యేకతను తెల్పుచూ బైబిలు నమ్మదగిన సత్య వేద గ్రంథమనియూ దాని చదువువారంతా ధన్యులని చాటిచెప్తూ నిజదేవుని గూర్చి సాక్ష్యము చెప్పుటకు ధైర్యంగా ముందుకు సాగాను. ప్రస్తుతము ఇంజరామ్ అనే ప్రాంతములో తూర్పు గోదావరి జిల్లాలో సువార్త సేవను కొనసాగిస్తున్నాను.



ప్రభువు కృపలో వివాహానుభవం ప్రభువునిచ్చారు. చిన్న కుటుంబములో దైవ సేవ కొనసాగించాను. ధన్యతలంచి "హిందు దేశపు వీధులలో నాధనిన్నే చాటెదను" మీరు కూడా సాక్షులై ఉండాలని నా ప్రార్ధన. నా సేవ దేవుని ప్రేమ సహవాసపరిచర్యలు.

## 19. "ఈ తరం సాక్షి సమూహంలో ముస్లిమ్ మతం నుండి క్రీస్తులో పయనం"

**- శ్రీమతి ఎవాంజిలిన్**



క్రీస్తు నందు ప్రియులైన మీకు నా హృదయపూర్వక వందనములు. నా పేరు షేక్ మస్తాన్‌బీ. నేను ముస్లిమ్ కుటుంమము నుండి వచ్చాను. బాల్యము నుండి సెయింట్ ఆంథోనిస్ ఆర్.సి.యమ్. కాన్వెంట్ స్కూల్‌లో చదివాను. చదువుకుంటున్న దినాల్లో సిలువను చూస్తుండే అలవాటు నాకుండేది. కాని ఆ సిలువ రహస్యం నాకు తెలియదు. అయినా కండ్లు మూసుకొనగానే నా నొసట వెలుగుతున్న సిలువ (లైట్‌లాగ) కనబడేది. తదుపరి వివాహమయ్యింది. కొంతకాలం తరువాత అనేక శ్రమలు, సమస్యలు కుటుంబపరంగా ఇరుకులు మొదలైనవి.

1975 సం॥ ఒక రాత్రి 10.30 గం॥ – 11.00 గం॥ల సమయం. ఒకాయన తెల్లని వస్త్రాలు ధరించి ఉన్నాడు. తల వెంట్రుకలు విడిగాఉన్నవి. ఆయన తలుపు తట్టాడు. నేను వెళ్ళి తెరిచాను. రండి అని ఆహ్వానించాను. తిరిగి లోనికి వచ్చేసాను. ఆయన కనబడలేదు. వచ్చిన వ్యక్తి ఎవరు? మా నాన్న గారుమసీదులో (పేష్‌మామ్) పాస్టరు లాంటి పదవి. మా నాన్నగారి కొరకేమో అనుకున్నాను. ఆయన రాలేదేంటీ అని ఎదురు చూసాను. ఎవ్వరూ లేరు. తరువాత బయట తలుపు ఊరకేదగ్గరకేసి వచ్చేసాను. చాలా భయమేసింది. మా నాన్నగారితో ఉదయం చెప్పాను. ఎవరో దేవదూత నీకు కనబడి నారు? అని అన్నారు. కొంత కాలానికి వ్యాపార నష్టాలు, శ్రమ, ఆ తరువాత కుటుంబ జీవితంలో శాంతి లేదు? మా ఇంటి దగ్గర బైబిళ్ళు పంచుతూ నాక్కూడా ఇచ్చారు.

ది. 5.6.1985న నేను బైబిలు పట్టుకొని, నా గుండెలకు హత్తుకున్నాను. అంతే నాలోని భయము, వణుకు, కంగారు మటుమాయమైనవి. అంతలో దీనిని నేనెలా తీసుకెళ్ళాలి అని నిండుగా ముసుగు కప్పుకొని జాగ్రత్తగా తీసుకెళ్ళాను. ఇంటికెళ్ళి దీనిలో ఏముందో అని ఆగి బైబిల్ తెరచాను.

నేను చదివిన భాగం యెషయా 41:8 నుండి 10 వరకు చదివాను. నా స్నేహితుడైన అబ్రహాము సంతానమా అన్న వాక్యం మా తండ్రి అబ్రహాము అని మాకు తెలుసు. అయితే బైబిల్ ఖురాన్ చాలా దగ్గరగా వుండవచ్చుని పెద్దలనడిగాను. వారైతే ఒక్కటే అని చెప్తున్నారు. మరలా నమాజ్ చేస్తున్నాను. ఆ సమయంలో కన్నీరు కారుస్తున్నాను. అలవాటుగా బైబిలు త్రిప్పి చూస్తున్నాను. అందు యెషయా గ్రంథం 38:5వ వచనంలో నీవు కన్నీళ్ళు విడుచుట చూచితిని. నీ ప్రార్థన నేను అంగీకరించియున్నాను. అని చదివి దేవుడు నా ప్రార్థన ఆలకించాడని నమ్మాను. బైబిలు చదవాలనుకున్నాను. అయితే నాకు అర్థంకాదు. బైబిలు మా ఇంటికి వచ్చిన 10 రోజులలో నెమ్మది సమాధానము కుటుంబంలో ప్రేమలు మొదలయ్యాయి. దానిని నేను గ్రహించి యేసు ప్రేమను తెలుసుకోవాలని ఆశ కలిగింది.

గ్రేస్ టీచర్ గారు నన్ను అనేక హైందరవ కుటుంబాలకు పరిచయం చేసి వారికి క్రీస్తు ప్రేమను తెలియజేయడానికి నాతో కూడా వారు మేము క్రీస్తు ప్రేమను తెలియజేయడానికి మేము క్రీస్తు ప్రేమను పంచే పత్రికల వలె గ్రేస్ విజయ టీచర్ గారు అనేక పర్యాయములు ప్రార్థన కూడికలు అనేక హిందూ గృహాలలో పెట్టించి వారిని బలపరుస్తూ బీదవారిని, కనికరముతో మంచిగా చూస్తూ వారికి సహాయము అందిస్తూ ఆధ్యాత్మిక పుస్తకములతో సేవ పరిచర్య చేసేవారు. ఆత్మీయ తల్లిగా నన్ను బలపరుస్తూ క్రీస్తు ప్రేమలో వర్ధిల్లుచున్నాము. కృపానిధి సంఘ సాక్షులు గ్రేస్ టీచర్ గారు, నన్ను ఆప్యాయంగా చూస్తారు.

వాగ్ధానము సువార్త అనుభవము :

యెషయా గ్రంథము 43:2, నీవు జలములోకిబడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలో బడి వెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు అని ప్రభువు తెలిపారు. తెలుగు బాప్టిసుట సంఘం, ఖుద్దూస్ నగర్, విజయవాడలో సంఘ సభ్యత్వం ఉంది. 1995 సం॥ మార్కాపురం సేవకై కన్వెన్షన్ వెళ్ళాము. ఆ తరువాత సువార్త కొరకు చిన్న చిన్న పల్లెటూళ్ళకు వెళ్ళాము. నలుగురు స్త్రీలు కలిసి సువార్తకై బయలుదేరిన ఆ సమయంలో తురక పల్లె దాటి వెళ్ళవలసి వచ్చింది. చాలా దూరం తురక పల్లె వాగు పొంగి పొర్లుతుంది. వెనుకకు తిరుగుటకు దారిలేదు. ముందు పొంగి పారుతున్న వాగు. వాగు దగ్గర నిలబడి ఇశ్రాయేలు సైన్యములకు అధిపతియైన ప్రభువా నీవిచ్చిన వాగ్ధానము నెరవేర్చేది నీవే అని ప్రార్థించాము. అంతలో ఒక మనిషి మా వెనుకనుండి వచ్చాడు. ఆయన మా ముందర నడిచి మమ్ము నడిపించారు. వాగు దాటిన తరువాత చూస్తే ఎంతో భయం వేసింది. ప్రభువా నీవు లేకుండా ఈ వాగు మేము దాటియుండలేము అని కృతజ్ఞత చెల్లించియున్నాము. మరియు మీరు స్వర్గలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. అంతము వరకు దేవుని చిత్తానుసారముగా దేవునికి సాక్షిగా సేవ చేయులాగున ప్రార్థించండి. మీకు వందనములు.



క్రీస్తు ప్రేమలో ఎంతో మంది కోసం ప్రార్థించే ఒక కన్నీటి పాత్ర. ఎన్నో కష్టాల్లో, నిందల్లో, లేమిలో బాధలో క్రీస్తు కొరకు నడుముకట్టి ఇంటింటికి చేరి సువార్తనందించే ఒక పత్రిక. ఈ విశ్వాసము బట్టి భర్త దూరమయ్యాడు. ఒంటరిగా దేవునితో నడిచింది. ఇటీవల నా సన్నిహితురాలైన ఎవాంజిలిన్ జీవితంలో జరిగిన గొప్ప అద్భుతాన్ని పొందుపరుస్తున్నాను.

(ఎవాంజిలిన్ అను నేను ముస్లిం కుటుంబము నుండి ప్రభువుని నమ్మాను. నేను విశ్వసించి 21 సం॥రాలు. యేసు ప్రభువు నా పక్షముగా ఎన్నో గొప్ప కార్యములు చేసియున్నారు. నేను నా కుమారులు, కుమార్తె కుటుంబములు ప్రభువు యొక్క మహిమను చూస్తున్నాము. ప్రభువైన యేసు క్రీస్తుకు మహిమ, ఘనత, ప్రభావములు కల్గునుగాక ఆమెన్.

ఈ 2005వ సం॥లో ఒక అద్భుతక్రియ జరిగినది. అది మీ యెదుట గొప్ప సాక్ష్యము. నా దేవునికి ఘనత. ఫిబ్రవరి, మార్చి నెలలో నేను దేవుని సేవలో ఉన్నప్పుడు నేను ఒంట రిగా ప్రయాణిస్తున్న సమయాలలో ఒక మెల్లని స్వరము వినబడుచున్నది. అదేమనగా, చూలాలి గర్భమందు ఎముకలు ఏ రీతిగా ఎదుగుచున్నది నీకు తెలియునా అని ప్రసంగి 11:5, అనగానే అవును ప్రభువా అది నాకేలాగు తెలియును? అది నీవే ఎరుగుదువు. నీకే మహిమ. నా తండ్రి అంటూ నడుస్తున్నాను. కొంతదూరము వెళ్ళాక నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూస్తావు. అని వినబడింది. అవును ప్రభువా నేను నమ్ముతున్నాను. నీకే మహిమ. నా తండ్రి అంటూ ప్రభువైన యేసును స్తుతిస్తూ, ప్రభువా నీకే స్తోత్రం అంటూ నడిపించేదాన్ని. నా చిన్న కుమారుడు ఎస్.కె. అల్తాఫ్, అతని భార్య అస్మతున్నీసా గర్భవతిగా ఉంది. అతడు ప్రార్థిస్తుంటాడు. కానీ లోతైన అనుభవం లేదు. నా కోడలును 30.08.2005 న గవర్నమెంటు హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాము. అయితే కాన్పు మామూలుగానే అయినది. 1.9.2005 సా॥5.30 ని॥లకు పాప పుట్టింది. అయితే పాపకు మోకాళ్ళు సరిగాలేవు. మోకాళ్ళు లేనట్టుగాను వంకరగాను ఉన్నవి. నాచిన్న కుమారుడు అల్తాఫ్ చాలా దుఃఖపడి కన్నీరు కార్చాడు. మోకరించి ప్రభువును స్తుతించాడు. ప్రభువు సన్నిధిలో అతని అవిధేయతలు ఏవేని ఉంటే క్షమించమని మొరపెట్టుకున్నాడు.

డాక్టర్‌గారు ఎక్స్‌-రే తీశారు. ఆ ఎక్స్‌-రే లో మోకాళ్ళు, మోచేతులు, వంగినట్టు, తిరిగి పాప గుండెల మీదుగా ఉంటున్నవి. ఏం చేయాలో తెలియని స్థితిలో ప్రభువు సన్నిధిలో మోకరించి కన్నీరు కార్చి ప్రభువా ఎండిపోయిన ఎముకలకు జీవమునిచ్చు వాడవు నీవే, మా యందు దయవుంచి మమ్మును నీ నామమును బట్టి సిగ్గుపడ నియ్యవు అని నమ్ముతున్నాను

ప్రభువా నా ప్రార్థన ఆలకించమని మొరపెట్టుతున్నాను. ఈ మధ్య 6 ఎక్స్-రేలు తీశారు. 14.09.2005 ఉదయం ప్రార్థించినప్పుడు "నమ్ముట నీ వలన అయితే నమ్మువానికి సమస్తము సాధ్యమే" అని మెల్లని స్వరము వినబడింది. అప్పుడు "అవును నమ్ముతున్నాను తండ్రి", అని కన్నీటితో ముగించాను.

శూన్యములో నుండి సమస్తము కలుగజేయువాడు ప్రభువే గనుక 7.10.2005 రోజున మోకాళ్ళు సరిగా వచ్చినవి. దేవునికి స్తోత్రం. లేని మోకాళ్లు చక్కగా బయటికి వచ్చి కాళ్ళు చక్కగా క్రిందకు వంగి చక్కటి కండీషన్‌కు వచ్చినవి. మా ప్రభువు, నేను నమ్మిన నా తండ్రి నన్ను సిగ్గుపరచలేదు. (నా జనులు ఇక ఎన్నడును సిగ్గునొందక యుందురు). యోవేలు 2:27) వాగ్దానమిచ్చిన ప్రభువు ఎంతైన నమ్మదగినవాడు, యేసు ప్రభువుకే మహిమ కలుగును గాక!

యిటీవల అమెరికాలో గ్రేస్ టీచరు గారి పెద్దబాబు 41 సంవత్సరాల్లో ప్రభువును చేరిన వార్త విన్నాను. ఆమె చేయు గొప్పసేవకు నేను సాక్షిని. మేము కలిసి ప్రార్థన సంఘాన్ని (విజయవాడ, గాంధీనగర్ - కృపానిధి సంఘం) ఏర్పరచాము. యింటింటి సువార్తలో గణనీయమైన రక్షణను చవిచూచాము. ఆమె 3 దశాబ్దాల సన్నిహిత పరిచర్యలో ఆశావాదంతో ఎందరినో ధైర్యపరచి ఆదరించి, అవిరామంగా అమెరికాలో ఇండియాలో సంఘాలలో సెల్ ఫోన్ ప్రార్థనలతో నమ్మకంగా సేవ చేస్తున్నారు. ఆమె గర్భంలో కత్తి దూసుకొనుపోవుట ఎంత దుఃఖము కల్గించిందో వర్ణించలేను. నా ప్రార్థనలలో బాబు ఆకస్మిక మరణస్థితిని బట్టి పరలోక రాజ్యంలో ఏ స్థితిలోనున్నాడోనని బెంగతో భారంగా 9.11.2010న ప్రార్థించాను. ఆ రాత్రి నాకు దర్శనం కలిగింది. అది ఒక సముద్రం. ఒక యువకుడు నీటిలో నడుస్తూపోతూ ఒడ్డు చేరి లేచి నిలిచి మేఘాల మెట్లెక్కి పైకి వెళ్తున్నాడు. అతని తెల్లని వస్త్రాలు ధరించి నేవీ ఆఫీసరు డ్రస్‌లో ఉన్నాడు. ఒక్క క్షణం ముందుకు తిరిగి చూస్తుంటే నేను చూచి డేవిడ్ రవిబాబుగా గుర్తించి, ఆనందంగా చూస్తూ ఉండగా గొప్ప స్వరం విన్నాను. "నాకు యితను కావాలి. నేను కోరుకొని నా సన్నిధికి తీసుకెళుతున్నాను." వెంటనే కన్నీటితో స్తుతించాను. అదే స్థలంలో తోడులో డి.యస్. సుందరరావు గారు కన్పించారు. పెద్ద కలముగా నున్న ఈ భక్తుడు నాసేవకుడు. వెంటనే టీచరుగారితో చెప్పగా ఆమె తన సాక్ష్యాన్ని పంచుకున్నారు. ప్రభువు చిత్తంలో గల ఈ ఘోరవిపత్తు, దుఃఖంకర అనుభవంను ఆనందంగా సేవచేయు ధన్యతకై నాదీన ప్రార్థన.

ప్రభువు నందు ఎవాంజిలిన్.



# 20. "నన్ను రక్షించిన దేవుడు సజీవుడు"

**- శ్రీమతి ప్రభా గారు**



దానియేలు 3:29. "రక్షించుటకు సమర్థుడగు దేవుడు గాక మరి ఏ దేవుడును లేడు"

1. బాల్యము - రక్షణ సంకల్పము :-

నా పేరు ప్రభ. నేను పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సమీపములో వున్న కొవ్వలి అనే గ్రామములో జన్మించాను. నా తల్లితండ్రులు ఆంజేయులు, రాన్సీ. వీరికి నేను ప్రథమ సంతానము. నాకు తమ్ముడు వున్నాడు. పూర్వీకుల ఆచారము ప్రకారము విగ్రహారాధన చేసెడివారము. అందరికీ మ్రొక్కేవారము. సత్యము తెలియదు. ఎవ్వరూ చెప్పలేదు. చిన్న తిరుపతిఅనగా ద్వారకాతిరుమల సమీపములో వున్న తిమ్మాపురం అనే గ్రామములో అమ్మ జన్మించినది. అమ్మమ్మ గారింట్లో ఎక్కువగా విగ్రహారాధన జరుగుతూ వుండేది. ప్రతి సంవత్సరము భీష్మ ఏకాదశికి, ఏకాహము, సప్తాహము జరుగుతూ వుండేవి. పెద్ద పెద్ద పందిళ్ళు వేసి కుంకుమ పూజలు భగవద్గీత చదువుట భజనలు, చేస్తూ వుండేవారు. ఏకాహము అంటే 24 గంటలు దీపము వెలుగుతూ వుండాలి. సప్తాహము అంటే 7 రోజులు దీపారాధన ఆరిపోకుండా వెలగాలి. ఊరివారంతా అమ్మమ్మ గారింటికి వచ్చి పూజలు చేస్తూ వుండేవారు. ప్రతి సంవత్సరము ఇదే విధంగా జరుగుతూ వుండేది. అటువంటి పరిస్థితుల్లో నేను పెరిగాను. నిజమైన దేవుని నేను ఎరుగలేదు. కాని దేవుడు నన్ను ఎరిగి యున్నారు. (యిర్మీయా 1:5). నేను పెరిగి యవ్వన ప్రాయమునకు వచ్చినాను. వివాహము చెయ్యాలని ఆలోచన కలిగియున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కామవరపు కోట అనే గ్రామములో ఘంటా వెంకయ్యగారి రెండవ కుమారుడు వెంకట్రావుగార్కి నన్ను యిచ్చి వివాహము జరిపించారు. వెంటనే గర్భము ధరించడానికి దేవుడు కృప చూపాడు. రెండవ మాసములో డాక్టరు దగ్గరకు తీసుకొని వెళ్ళారు. డాక్టరు నన్ను పరీక్షించి ప్రెగ్నెన్సీ అని నిర్ధారించి తన భర్తగారి దగ్గరకు వెళ్ళి గుండె పరీక్ష చేయించుకొని రమ్మని చెప్పారు. ఆమె భర్త హార్ట్ స్పెషలిస్టు. అందుచేత నన్ను డాక్టరు పరీక్షించి ఈ అమ్మాయికి గుండెలో రంధ్రమున్నది. చాలా జాగ్రత్తగా వుండాలి అని చెప్పారు. ప్రసవము జరిగేవరకూ తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ చెప్పి ప్రసవము జరిగిన తరువాత గుండె ఆపరేషన్ చేయించుకోవాలసి చెప్పారు. చాలా వేదనకరమైన

పరిస్థితి. పుట్టింటివారు, అత్తగారింట్లో వారు చాలా భయపడ్డారు. ఆ రోజుల్లో కార్డియాలజి డవలప్ కాలేదు. గుండె జబ్బు అంటే చాలా భయపడేవారు. ఆపరేషన్ చేయించుకోవాలంటే మద్రాసుకాని రాయవెల్లూరు కాని వెళ్ళాలి. చాలా సమస్యలు అనుభవించాను. దేవుడు తన కృపను బట్టి నాకు ధైర్యము కలిగిన భర్తను యిచ్చారు. నన్ను మద్రాసు రాయవెల్లూరు తీసుకువెళ్ళి డాక్టరుకు చూపించారు. డెలివరీ అయిన తరువాత ఆపరేషన్ చేస్తాము అని చెప్పారు. ఏడవ మాసములో కాకినాడ హాస్పటల్‌లో జాయిన్ చేసారు. ఆపరేషన్ చేసి తియ్యాలని నొప్పులు రాకూడదు అని ముందుగానే డాక్టర్స్ నిర్ణయించారు. నెలలు పెరుగుతున్న కొద్దీ నాకు గుండెల్లో బాధగా వుండేది. నెలలు నిండకముందే 8వ నెల పూర్తయిన రెండవ రోజున నాకు ఆపరేషన్ చేసారు. చక్కటి ఆడపిల్లను దేవుడు యిచ్చారు. దేవునికి స్తోత్రము. అప్పుడు నాకు దేవుడు తెలియదు. కనుక నేను నిజదేవునికి స్తుతులు చెల్లించలేకపోయాను. భయంకరమైన పరిస్థితుల్లో విడువక ఎడబాయక ఆదరించిన నా దేవునికి నేను యిప్పుడు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. తరువాత జరిగిన గుండె ఆపరేషన్ గూర్చిన విషయము వివరము, దేవుడు నన్ను ఏర్పరచుకొన్న విషయములు దేవుని సంపూర్ణ సంకల్పములో నుండి అద్భుతంగా నన్ను కాపాడింది. రక్షణ తర్వాత దైవ వాక్యధ్యానంలో క్రీస్తు ప్రేమలో గొప్పగా శాంతి ఆనందము పొందాము. నా కుమార్తెకు 2సం॥లు వచ్చినవి. ఆపరేషన్ చేయించాలని మద్రాసు తీసుకొని వెళ్ళారు. నెలరోజులు హాస్పటల్‌లో వున్నాము. టెస్టులు అన్నీ చేసిన తరువాత ఆపరేషన్ చేయటానికి నిర్ణయించుకొన్నారు.

క్రీస్తు గూర్చి పరిచయము :-

రేపు నాకు ఆపరేషన్ అనగా ఆ రాత్రి రోగుల కొరకు ప్రార్థంచటానికి నా రక్షణ కొరకై దేవుడే పంపిన ప్రతినిధులుగా నున్నారు.

ఇద్దరు దైవజనులు విదేశీయులు లాగావున్నారు. తెల్లగా చాలా పొడవుగా వున్నారు. వారు వచ్చి అందరికి ప్రార్థన చేస్తున్నారు. నా ప్రక్క బెడ్ ఆమె అన్నారు రేపు మీకు ఆపరేషన్ కదా మీరు వెళ్ళి ప్రార్థన చేయించుకోండి. దేవుడు సహాయం చేస్తారు అని చెప్పారు. నేను బెడ్‌పై కూర్చుని చూస్తున్నాను. కొంచెం సేపటికి నాకు గుండె ఆపరేషన్ కదా. నేను కూడా ప్రార్థన చేయించుకోవాలి అనే మనసు కలిగి, వెళ్ళి విషయం చెప్పి ప్రార్థన చేయించుకొన్నాను. వారు ఏమని ప్రార్థించారంటే ప్రభువా మీరు పరమ వైద్యుడు కదా పరమ ఆపరేషన్ చేసి ఈ బిడ్డను స్వస్థపరచండి అని ప్రార్థించారు. దేవునికి స్తోత్రము. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త అయిన దేవుడు చేసిన అద్భుతం ఏమిటంటే నాకు ఆపరేషన్ జరుగలేదు. ఇది ఎలా జరిగింది అని అనుకొంటున్నారు కదూ. మరి నాతో పాటు ముందుకు రండి. ఆపరేషన్ రోజు రానే వచ్చింది. ఉదయం 8గం.లకు నన్ను సిద్ధపరచి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్ళారు. మత్తుయిచ్చారు. నెమ్మదిగా నేను మత్తులోనికి వెళ్ళుచున్నాను. డాక్టర్సు హడావిడిగా తిరుగుట చూస్తున్నాను. వారు ఏమను కొంటున్నారంటే ఈ అమ్మాయి ఆపరేషన్ ఆపుచేద్దాము అని ఆలోచన చేసికొని చాలా ప్రమాద స్థితిలో వున్న (12 సం.లు) బాబుకు ఆపరేషన్ చేయుట జరిగినది. బాబును థియేటర్‌కు తీసుకువచ్చారు. నన్ను థియేటర్ ముందు రూములో వుంచారు. బాబు చిన్నవాడు కనుక తీసుకు వెళ్ళుతుంటే నన్ను చూచి చాలా ఏడ్చాడు. తరువాత నేను పూర్తిగా మత్తులోకి వెళ్లిపోయాను. తరువాత ఏమి జరిగినది. నాకు తెలియదు. బాబుకు ఆపరేషన్ చేస్తున్నపుడే చనిపోయాడని, మరల నేను ఆపరేషన్ చెయ్యలేనని డాక్టరు యింటికి వెళ్ళిపోయారని, మూడవరోజు చేస్తారని, మావారు నాకు మత్తువిడిన తరువాత చెప్పారు. ఆ రాత్రి 10గం.ల వరకు నాకు స్పృహరాలేదు. ఉదయమే నన్ను వార్డుకు తీసుకు వచ్చారట. చూడండి దేవుని కార్యములు ఎంత అద్భుతమైనవి. అప్పటికి నాకు తెలియదు. యేసు మార్గము సత్యము జీవమై యున్నారని. నేను యింకా గ్రహించలేని స్థితిలోనే వున్నాను. దైవజనులు చేసిన ప్రార్థనా నాకు జ్ఞాపకము రాలేదు. గుండె ఆపరేషన్ అని బంధువులంతా వచ్చారు. వారంతా చాలా బాధపడ్డారు. మావారు ఏమన్నారంటే మూడవరోజు చేస్తామన్నారు కదా చేయించుకొని వెళ్దాము. నెలరోజుల నుండి ఎంతో కష్టపడి వున్నాము కదా. యింటికి వెళ్ళినా మాటిమాటికి నీరసము రావడం ఏలూరు తీసుకొని వెళ్ళడం, యిదంతా భరించలేము. తనబాధ చూడలేము అన్నారు. ఎక్కువగా నీరసములాగా రావడము ఆ రోజంతా పడుకోవడము దడగా వుండడము జరుగుతూ వుండేది. తరువాత హాస్పటల్‌లో నాకు తెలిసిన విషయం ఏమిటంటే వార్డులో ఒకావిడ అడిగారు ప్రభా అని పిలచి ఈ డాక్టరు దగ్గరకు మిమ్ము లను ఎవరు పంపించారుఅన్నారు. ఎందుకు అలా అడుగుచున్నారు అని నేను అన్నాను. నేను వచ్చిన తరువాత ఆ డాక్టరు చాలా ఆపరేషన్స్ చేశారని విన్నాను. కాని ఒక్కటీ కూడా సక్సెస్ కాలేదు. ఎందుకు ఆగిపోయిందో కాని వేరే డాక్టరుతో చేయిం చుకోమ్మా అని చెప్పారు. మా వారితో నేను అన్నాను. నన్ను యింటికి తీసుకు వెళ్ళండి. నేను యిప్పుడు ఆపరేషన్ చేయించుకోను అని చెప్పాను. చాలా బ్రతిమాలారు చేయించు కొమ్మని. డాక్టరు కూడా చెప్పారు. నీకు ఏమీ భయంలేదు. నేను చేస్తానన్నారు. నాకు యిప్పుడు చేయించుకోవాలని లేదు. మరలవస్తాము డాక్టరుగారు అని చెప్పి యింటికి వచ్చెయ్యటము జరిగినది. అప్పటికి నాకు తెలియలేదు. ఇది దేవుడు చేసిన కార్యమని.

క్రైస్తవ విశ్వాసుల సహవాసము :

మేము ఇంటికి వచ్చిన కొన్ని దినముల తరువాత కామవరపుకోట హైస్కూల్‌లో టీచర్స్‌గా చేయుచున్నవారు రామారావు, సుహాసిని, భార్యభర్తలు వారు వచ్చి నన్ను చూచి అన్ని విషయములు తెలిసుకొన్న తరువాత యేసుప్రభువును గూర్చి చెప్పారు. వారు మాకు బంధువులు. వారు తెలిసుకొన్ని విషయము చెప్పి ఆయనలో వున్న శక్తిని, వారు ఆయనను నమ్మిన తరువాత అనుభవించిన అద్భుతాలను నాకు వివరించారు. నీవు ఆయనను నమ్మితే దేవుడు తప్పక సహాయం చేస్తారు. నీలో వున్న భయమును తీసివేస్తారు అని చెప్పి ప్రార్థించి వెళ్ళారు. వారు చెప్పినపుడు నాకు ప్రార్థన చెయ్యాలనిపించింది. అప్పటి నుండి ప్రార్థించటం మొదలు పెట్టాను. రోజురోజుకు నాలో మార్పు రాసాగింది. ఆరోగ్యం మెరుగుపడింది. నేను బలమును పొందుకొంటున్నాను. యేసయ్యలో శక్తి వుందని తెలుసుకొన్నాను. చాలా ఆటంకములు వచ్చినవి. అయినా దేవుడు నన్ను విడువక ఎడబాయక ముందుకు నడిపించారు. దేవునికి స్తోత్రము. నాభర్త ఎన్నడూ నన్ను ఆటంకపరచలేదు. ఆయనను బట్టి దేవునికి వందనములు. అట్లా కాలము జరుగుతూ ఉంది. నాకు ఎప్పటికైనా ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్సు చెబుతున్నారు. నేను ప్రార్థనకు వెళ్ళుచున్నాను. దేవునిలో బలపడుచున్నాను. నా భర్త ఒక ఆలోచన కలిగియున్నారు. సిటీలో వుంటే నా భార్యకు వైద్యము, నా కుమార్తె చదువు బాగా కుదురుతుంది. నేను వెళ్ళి ఏదైనా చిన్న బిజినెస్ చేసి, మరల ఆపరేషన్ ప్రయత్నం చేయవచ్చు అనుకొని 1990 సం.లో హైదరాబాదు వెళ్ళటము జరిగినది. అనుకొన్న రీతిగానే దేవుడు ఆశీర్వదించి మమ్ములను బలపరిచాను. మధ్యలో చాలా సమస్యలు యిబ్బందులు ఎదుర్కొన్నాము. అయినా దేవుడు తన కృపతో ఆదరిస్తూ ముందుకు నడిపించారు. 1992 నుండి యూసఫ్‌గూడలో వున్న అ.ఉ.ఖ. సంఘము నకు వెళ్ళుచున్నాము. దైవజనుడు డేవిడ్, యం.బొల్లంగారు వారితోపాటు సంఘములో క్రీస్తు నమ్మిన గొప్ప విశ్వాసులతో ఉజ్జీవంతో ఆరాధించు దైవజనులు గల సంఘము నన్ను బట్టి నా భర్తను రక్షణలోనికి నడిపించి, ఆత్మీయుగా సిద్ధపర్చారు. వారంతా, మమ్ములను ఎంతో ప్రేమిస్తారు. దేవుని కృపను బట్టి నా భర్త నేను బాప్తిస్మంతీసుకు న్నాము. దేవుడు నాకు యిచ్చిన ఒక్క కుమార్తె శ్రీ దేవిని దేవుడు ఆశీర్వదించారు. ఇంజనీరింగ్ చదవటానికి కృపచూపారు. వివాహం జరిగినది. ఇప్పుడు ఆమె తన భర్తతోపాటు అమెరికాలో వున్నది.దేవుడు ఆమెకు ఒక కుమారుని అనుగ్రహించారు. ఆమె, ఆమె భర్త హరికృష్ణ, వారిబిడ్డ, విహాన్, కొరకు, వారి రక్షణ నిమిత్తము ప్రార్థించండి. దేవుని తెలుసుకొన్న తరువాత ప్రార్థిస్తున్నపుడు పరిశుద్ధాత్ముడు తెలియచేశారు. ఆపరేషన్ అలా ఆగిపోవటము ఆయన చిత్తమని, ఆయన నన్ను ఏర్పరచుకొన్నారని. దేవునికి స్తోత్రము. ఆయన నా కొరకు ప్రాణం బెట్టి నన్ను రక్షించుకొన్న దేవుడు. నేను ఏ విధంగాను ఆయన ఋణమును తీర్చుకోలేదు. నాకు నా భర్తకు యిచ్చిన రక్షణను బట్టి నాకు యిచ్చిన ఈ ఆయుషును బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. 1982లో ఆగిపోయిన గుండె ఆపరేషన్ 1998 డిశెంబరు 28వ తేదీ కేర్ హాస్పటల్ చేయించుకోవటానికి దేవుడు కృపచూపారు. ఆపరేషన్ సక్సెస్ చేసి ఇంతవరకు నన్ను సజీవంగా వుంచిన నా దేవునికి నేను కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను.



అమెరికా దర్శించుట :- అమెరికా రావడానికి రెండుసార్లు వీసా రాలేదు. మూడవ సారి నా కుమార్తెకు గర్భమును యిచ్చిన దేవుడవు నాయనా వీసా అనుగ్రహించి నేను అమెరికా వెళ్ళటానికి సహాయం చెయ్యండి అని సంఘముతో కలసి ఉపవాసముతో ప్రార్థించినపుడు దేవుడు వీసా అనుగ్రహించారు. 2009 మార్చిలో అమెరికా వచ్చి వెళ్ళాను. మరల ఫిబ్రవరి 2010లో రావటానికి దేవుడు కృపచూపించారు. ఇపుడు నేను నా భర్త అమెరికా దేశములో వున్నాము. అల్పురాలనైన నన్ను దేవుడు ఘనపరచి ఆయన బిడ్డలుగా చేసుకొన్నందుకు దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాను. సజీవుడైన దేవుని నామములో చదువుచున్న మీరంతా ఆశీర్వదించబడుదురుగాక! నేను నా కుటుంబము దేవుని కొరకు జీవించుటకు యిష్టపడుచున్నాను. దేవుడు వాడుకొనునట్లుగా మీ కొరకు ప్రార్థించండి. ఆమెన్...ఆమెన్.. యేసు రక్తమే జయము.

పల్లవి : దేవుని సన్నిధిలో నా దేవుని సన్నిధిలో ఆనందింతున్
నేనానందింతున్ ఆనందింతును..... ఆడిపాడుదునను.......
అతిశయింతును.....ఆరాధింతును..... ॥దేవుని ॥

1. భయములను.. భారమును.........బలహీనమును........... బంధాలను
మరచి ఆనందింతును ............ మరచి ఆనందింతును ............ ॥ఆనం॥
2. వ్యాధులను ........... బాధలను ..........దుఃఖమును............వేదనను
మరిచి ఆనందింతును ..............మరచి ఆనందింతును ............ ॥ఆనం॥

నా జీవితములో పాటలు అసంకల్పితంగా ఆత్మలో ఆరాధిస్తూ ఆయన సన్నిధి అనుభవించే సన్నిధిలో నాకు అందించిన 11 పాటల వివరాలన్నీ వ్రాయాలని ఆశిస్తున్నాను. ఒక రెండు వచనాలు వ్రాసాను. నేను నమ్మిన క్రీస్తు ఆవేదనలలో సమాధానము, ఆశాభంగములో సమాధానము, అవివేకంలో సమాధానమిచ్చి చేయిపట్టి నడిపించగలరు. నా బలహీనతలో బలమును, శ్రమలో ఆనందము, లేమిలో సర్వస్వము, వెఱ్ఱితనంలో జ్ఞానము, ఓటమిలో విజయము దాస్యములో స్వతంత్ర్యము, మరణములో నిత్య జీవాన్ని యివ్వగల సమర్థుడని నా

నమ్మకము. యిదే నా సాక్షము.

పేతురు : 7 నశింపు పోవు సువర్ణము అగ్ని వలన శుద్ధీకరించబడునట్లు మనందరి విశ్వాసము శోధనలచే పరీక్షకు నిలిచి, రాకడలో మహిమ ఘనత కలుగుగాక. ....ఆమెన్....



## 21. నేను నడచు మార్గము యెహోవాకు తెలియును.

**- శ్రీమతి కేటీ**

సామెతలు 3 : 6 : "నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము."

పరిచయము : నా పేరు కేటీ. అమెరికాలో మియామీలో నివసిస్తున్నాను. నేను నా భర్తను కోల్పోయి విధవరాలిగా ఒంటరినయ్యాను. నా భర్త తాను బ్రతికిన జీవితంలో ఎన్నో కలలు కనేవాడు. ప్రమాదంలో ఆయన ప్రభుని చేరాడు. మనకందరికీ కలలు కనే కళ్ళున్నాయి. అవి నెరవేర్చు గొప్ప దేవుడు మనకున్నాడు. గత రెండు సంవత్సరాలలో నా జీవితంలో గొప్ప మార్పు కల్గింది. నా భర్తతో జీవించే రోజుల్లో ఎంతో అనురాగంతో కలిసి బ్రతికేరోజుల్లో డ్రూతో ఎన్నో కలలు కన్నాను.

మధుర జ్ఞాపకాలున్నాయి. మరణము ఎంతో సమీపంగా ఉందని ఒక్కరోజు ముందుగా కూడా గ్రహించలేకపోయాను. అదొక చేదు జ్ఞాపకం. ఒకరోజు రోడ్డుపై కారు డ్రయివ్ చేస్తుండగా రేడియోలో రోడ్డు ప్రమాదము గూర్చిన వార్తను విన్నాను. ఒక ట్రక్కు, పోలీసుకారును ఢీకొనగా ప్రమాదము జరిగిందనియు, వెంటనే ప్రక్కనే ఉన్న ఫయిర్ యింజనునుండు స్థావరంలో తెలుసుకోదలచాను. "కాస్త కనిపెట్టమ్మా, వివరాలు తెలుసుకొని చెప్తా"నన్నారు. అనుకోని రీతిగా మా ఫాస్టరుగారైన పీటరు గారు కన్పించారు. ఆయన చాలా ఆందోళనతో చాలా దుఃఖిస్తూ కన్పించారు. ఆయన తడబాటుతో చెప్పిన మాటలు నా కర్థం కాలేదు. పీటరు పాస్టరుగారు ఎవరికి ఎట్టి అవసరమున్ననూ తక్షణం ప్రత్యక్షమగు మంచి హృదయమున్న వాడు. నా భర్తకే ప్రమాదము జరిగినదని ఆయన ద్వారా గ్రహించి కూలబడ్డాను. ఆకస్మిక మరణం వార్త నన్ను నిర్జీవస్థితికి తెచ్చింది. దిక్కు తోచలేదు. అసహాయత ఆవరించింది. నా జీవితం శూన్యమయింది. నేనేమి చేస్తున్నానో నాకే తెలియడం లేదు. ఎటు పరుగెత్తాలి? ఎవరిని ఆశ్రయించాలి? దేవుడు నాకు అందుబాటులో లేనంత దూరంలో ఉన్నాడనిపించింది.



నా ప్రియమైన భర్తతో కేవలము 10 సంవత్సరాలు మాత్రమే వివాహ జీవతానికి దేవుడు అనుమతించాడు. చాలా అన్యోన్య దాంపత్యము గలవారమై గడిపిన క్షణాలు మరువలేను. ప్రతి వస్తువు, ప్రతి అనుభవం నా భర్త ఉనికిని జ్ఞాపకం తెస్తుంది. మేము బిడ్డలను పొందిన క్షణాల్లో పొందిన ఆనందం, విరామ సమయాల్లో, విలాసయాత్రల్లో ఫోటోలతో బంధించిన మధురస్మృతులతో నా తల బద్ధలవుతుందా అనిపించేది. నా భర్త డ్రూ, తన మాటల్లో దేవుని గూర్చి ఆయన ప్రేమ గూర్చి వివరంగా మాట్లాడేవాడు. అతని బాల్యంలో చర్చి, సండే స్కూల్లో ప్రభావితం చేసిన పాటలు, సందేశాలు, స్నేహితులలో గడిపిన సంఘటనలన్నీ చెప్తూ, కుటుంబపరంగా దేవుడు చేసిన అద్భుతాలు, ప్రార్ధనా ఫలితాలు ఆసక్తికరంగా తెల్పేవాడు. నాకు మాత్రం, నా భర్తకున్న ఆధ్యాత్మిక స్పృహ ఆత్మీయతలో పరిపక్వత లేవు. కేవలము అవసరాలు గూర్చి చర్చించేదాన్ని. డ్రూ, వంటల్లో నేర్పరి. ప్రత్యేకంగా కోడికూర రుచిగా చేసిపెట్టేవాడు. నాకయితే వంట సరిగ్గారాదు. ఓర్పుతో నా భర్త నాకు నా పిల్లలకు తనకు వచ్చిన వంటకాలన్నీ వండి మమ్ములనెప్పుడూ సంతోషంగా ఉంచేవాడు.

ప్రతిరోజు అతని రాక నాకు తెలిసేది. పాదాల సవ్వడి ద్వారా అతని రాకను గుర్తించి నా హృదయము ఆనందంతో గంతులు వేసేది. పిల్లలు ఆడుకుంటూ ఉండగా, "అరె, మీ నాన్న వచ్చేసారు." అని కేకవేసి పిలిచేదాన్ని. ఆ రోజుల్లో ఆ సంతోష సమయాలు నాకిక లేవా? ఎన్నటికీ నా భర్తను నేను చూడలేనా? యీ భావాలు నన్ను చాలా బాధించేవి. ప్రతి పని, ప్రతి అనుభవమూ అసంపూర్ణంగా మిగిలిపోతుంది. యిక జీవితమంతా యింతేనా? ఏదైనా మార్పు కావాలి. నాలో గానీ, పరిస్థితుల్లో గానీ మార్పు రావాలి, కావాలి అనిపించింది. నాకయితే డబ్బుకు లోటు లేదు. గాని నాకు అశాంతి, బెంగ ఆవరించింది. నేనొక రచయితను. నా నవల అచ్చువేసి 6 సంవత్సరాలు దాటింది. ఒక పుస్తకము పూర్తి కావాలంటే కొన్ని నెలలు కంప్యూటరు ముందు శ్రమించాలి. నాకు నా భర్తతో గడిపిన జీవితమే నాకు తెలుసు. వేరుగా ఆలోచించే జీవితం నాకు లేదని భావించాను.

అపుడే తలుపు చప్పుడు విన్పించింది. నా స్నేహితురాలు ముగ్గురు పిల్లలతో నిలిచిఉంది. నా పిల్లలు ఆమె పిల్లలు కలసి వెనుకదారిలో తోటలో ఆడుకోడానికి వెళ్ళి పోయారు. నేను వంటగదిలో కాఫీ తయారు చేస్తూ నిలిచిపోయాను. నేను మౌనిక కలిసి పిల్లలను పెంచాము. మా యిరువురి కుటుంబాలు అతి సన్నిహిత బంధంతో, ఏకత్వంతో నిలిచి ఉండేవి. నా ఒంటరి జీవితం ఆమెను చాలా దుఃఖపర్చగా, ఎలా వుంటున్నావు. ఈ రోజెలా గడిపావు? కేటీ పిల్లలు

విసిగిస్తున్నారా? మీరు నీ భర్త లోటును ఎలా ఎదుర్కుంటున్నారు? అని వివరంగా ప్రశ్నించింది. నా బ్రతుకులో ఆనందమేముంది? పుట్టెడు కన్నీరు, మరలా కన్నీరు, యిదేగా? నేనీ యింటినుడి దూరంగా పారిపోవాలనిపిస్తుంది. ఏదో వ్యాపకం కావాలనిపిస్తుంది. ఖాళీగా ఒంటరిగా చేసేపనులు చిరాగ్గా వుంటుంది. ఏదైనా ఉద్యోగం చేయాలని ఉంది. ఎలా ప్రారంభించాలో తెలియడం లేదు. నేనెన్నడూ ఉద్యోగం చేయాలని ఆలోచించలేదు. నా భర్తకు జీవితం పట్ల మంచి అవగాహన ఉంది. తనేమి చేస్తున్నాడో తనకు తెలుసు. ఏకాగ్రతతో దేవుని చిత్తము గ్రహించి ప్రార్థనా పూర్వకంగా చేసేవాడు. తన భవిష్యత్తు నిర్ణయాలు సరిగ్గా చేసేవాడు. రిటైర్‌మెంట్ తర్వాత 15 సంవత్సరాలకు కూడా తనకొక ప్రణాళిక ఉంచుకున్నాడు. తన శేషజీవితం దైవసేవలో సంపూర్ణంగా లీనమై ఒక సంఘ కాపరిగా వుంటూ పోలీస్ అకాడమీలో చాప్లిన్‌గా ఉండాలని ఆశిస్తున్నాడు. ప్రభువు పేర యితరులకు సహాయపడాలని చాలా యిష్టపడేవాడు. నా భర్త ఆశయాలన్నీ అనుకరించాలని నాకెంతో ఆశగా ఉంది. ఎందుకో పుస్తకాలు వ్రాసుకోవాలని కుటుం బంతో ఎంతో హాయిగా ఆలోచించిన నేను ఏదో రీతిగా నా భర్త ఆశయాలు నిర్ణయాలు పాటించాలని ఆశించాను. ఏదో చేయాలి మౌనికా, అన్నాను. "కేటీ, నీవెన్నడూ యీ విషయాలు నాతో చెప్పలేదు. మంచి అభిప్రాయాలు తెల్పావు. పోనీ యిప్పుడైనా నీవొక పోలీసు చాప్లెన్ ఎందుకు కారాదు? నీకు ప్రేమగల మనస్సుంది. నీవు పోలీస్ ఆఫీసరు భార్యవు. నీ రంగంలో నున్న సమాజానికెంతో మేలు చేయగలవు. కష్టాల్లో నున్నవారికి దేవుని ప్రేమను ప్రదర్శించుట ఎంతో శ్రేయస్కరము. ప్రభువు నీకు అండగా ఉండి, తప్పక నడిపిస్తారు. మరి నేను వెళ్ళి వస్తాను." అని మౌనిక వివరంగా బోధించింది.

ఆ రాత్రి నాకు నిద్రలేదు. పిల్లలు అమాయకంగా నిద్రపోయారు. నా భర్తకున్న దైవభక్తి అంకిత భావాలు నాకు లేవు. అనుభవం కూడా నాకు చాలదు. ఏం చెయ్యాలి? నా భర్త స్ఫూర్తి నాకు వెన్నంటి ధైర్యం నిస్తుందని తోచింది. నాకే భర్తలేని లోటు పచ్చిగాయంగా బాధిస్తుంది. యింత త్వరలో నేను మరొకరి బాధకు ఓదార్పునివ్వగలనా? నా భర్త నాతో సూటిగా మాట్లాడినట్లుగా భావించాను. "కేటీ, ప్రతి ఒక్కరూ యీ లోకంలో విభిన్న సృష్టి. నీకున్న తలాంతులు మరొకరికుండకపోవచ్చు. చేతివ్రేళ్ళు విభిన్నంగా ఉన్ననూ, అవి కలిస్తే చేయికి బలము వస్తుంది. ప్రతివ్యక్తికీ లోకంలో ప్రత్యేక పనివుంటుంది. దేవుని చిత్తంతో ప్రార్థన వాక్యం ద్వారా ఆయన చూపిన మార్గంలో సాగిపోవాలి. ధైర్యంతో ముందుకు సాగాలి సుమా." నాలో తెలియని శాంతి వింత నెమ్మది కల్గి నిద్రపోయాను. ఉదయాన్నే మా స్థానిక పాస్టరు



పీటరుగారితో సంప్రదించ తలచాను. ఫోనుచేసి పిలువగానే వచ్చారు. నా మనస్సులో భావాలన్నీ తెల్పాను. ఎంతో ఆనందించారు. "అమ్మా, కేటీ, నీకింత మంచి ఆలోచన వచ్చింది. నేనే నీకు ముందుగా యీ సలహా యిస్తే బాగుండుననిపించింది." అన్నారు. నాకు ప్రార్థన చేయుటలో నేర్పు లేదు. అనుభవం తక్కువ. ఏదైనా ఎక్కువ ఆత్మీయ అనుభవాలు చెల్లించాలంటే నాకు అనుభవం లేదని భయపడగా పాస్టరు పీటరు గారు నాకు ధైర్యమిచ్చారు. నీకు యితరులకు సహాయపడే మంచి మనస్సుంది. దేవుని సేవకు అజ్ఞానులనే ఎన్నుకుంటారు. అందుబాటులో ఉండేవారంటే యిష్టము. సమయోచితంగా మాట్లాడే సమర్థత ప్రభువే మీకిస్తారు అంటూ ఆత్మతో ప్రార్థించి దేవునికి నన్ను సమర్పించారు. ఆరోజు నేను భర్త చనిపోయిన వార్తనందుకున్నపుడు మొదటిగా కన్నీటితో నిలిచిన పీటరుగారు, వారి ఆదరణ మాటలు నాకెంతో ఊరట కల్గించాయి. నేడు నేను చేయబోవు పరిచర్య అట్టిదే. నా పరిస్థితిని పూర్తిగా గ్రహించిన నా పాస్టరుగార్కి తెలుసు. అదే క్రీస్తు యేసుకు గల్గిన ఈ మనస్సు ప్రేమగల సాత్వీకమైన వినయం గల మనస్సు నాకు కావాలని నేను గ్రహించాను. ఆ తర్వాత 3 నెలలకు సెమినెరీలో చేరాను. నా తోటివారిని, నా సహచరులను వారికి సేవపట్ల తపనను గ్రహించాను. వారు దేవుని సేవపట్ల గల ఆసక్తి ప్రేమను గుర్తించి, వారి నైపుణ్యత, తలాంతులను ఏ రీతిగా దైవసేవలో ప్రయోగించాలో వారు చేసే ప్రయత్నాలన్నీ గుర్తించి, వారికి కూడా నావలె ప్రశ్నలు, భయాలు, అభద్రతా భావాలున్నాయని తెలుసుకొని కాస్త ధైర్యము తెచ్చుకున్నాను. నా గుండెల్లో వేదన క్రమంగా తగ్గుట గమనించాను. కొన్ని వేల సంవత్సరాల క్రితం వ్రాసిన బైబిలు సత్యాలు ప్రతి తరంలో వారు క్రొత్తగా గ్రహించి నేర్చుకొను తీరు అభినందనీయము. నేను కూడా క్రీస్తు పరిచర్య చేయు మెళకువలన్నీ తెలుసుకొని ప్రావీణ్యత పొందాను. యీ పరిచర్యయే నా గాయానికి సరియైన ఉపశమనమని తెలుసుకోగల్గాను. నా కోర్సు పూర్తి చేసుకొనిన వెంటనే ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకున్నాను. స్టేటు గేమ్ వార్డెన్ డిపార్టుమెంటులో ఉద్యోగము వచ్చింది. ఆ ఉద్యోగ ధర్మంతో నేను ఎంతో తృప్తిని పొందిన అనుభవం మీతో పంచుకుంటున్నాను.

ఒకరోజు రాత్రి 11 గంటల సమయంలో పిక్నిక్ కొరకు ఆనందంగా కొన్ని కుటుంబాలు సముద్ర తీరప్రాంతాలకు విచ్చేసారు. 6 సంవత్సరాల వయస్సు గల ఒకమ్మాయి దారి తప్పింది. అడవి ప్రాంతంలో ఆటలాడుతూ దాగుడుమూతలుగా తిరిగే సమయంలో ఆమె కన్పించలేదు. ఆ తల్లిదండ్రుల ఆవేదన వర్ణింపతరం కాదు. వారికి పాపను వెదికి అప్పగించు భారం

నాపై పడింది. ఆ విధమైన ఉద్యోగం నాకు దేవుడిచ్చిన బాధ్యతగా నేను అంకిత భావంతో వెదకులాటలో నిమగ్నమయ్యాను. ఆ పాపతండ్రి ఆవేదనతో అరుస్తున్నాడు. నేను వారందరికీ ఒకే జవాబిచ్చాను. "పాప అలసిపోయి నిద్రపోతూ వుంటుంది. గాబరా పడవద్దు. నిరీక్షించండి. ఎంత ధైర్యాన్నిచ్చినా అందుకునే స్థితిలో లేరు. నేను మౌనంగా దేవుని ప్రార్థించసాగాను.

"నమ్మదగిన ప్రభువా, పాప అలసిపోయి నిద్రలోనున్నదని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాను. అదేమాటను నిజము చేయండి. వారి బిడ్డ సజీవముగా దొరికే ధన్యతనీయండి. నా దీనప్రార్థన ఆలకించండి. ఆమెన్." నా భర్త ప్రేమ, ఆయన సేవను జ్ఞాపకం చేసుకు న్నాను. నా భర్త రిటైర్‌మెంట్‌లో చేయుటకు ప్రణాళికను జ్ఞాపకం చేసుకొన్నాను. దైవ సేవతో నా భర్త కొనసాగాలని ఆశించాడు. అతనికి దైవపిలుపు వుంది. అచంచల విశ్వాసముంది. నా భర్త ఆశయాలను గౌరవించదలచాను. పోలీసు అకాడమీలో న్నున కుటుంబాలను వారి బాధలను తీర్చుటకే నేను నిర్ణయించుకొన్నాను. అది రాత్రి 3 గంటల సమయము పోలీసు బృందము టార్చిలైట్ల వెలుగులో అడవి ప్రాంతమంతా గాలించి నిద్రపోతున్న పాపను కనుక్కోగలిగారు. దేవునికి స్తోత్రము హల్లెలూయ. నా ప్రార్ధనకు పూర్తిగా జవాబు లభించింది. నిజానికి ఒక పొదమాటున పాప నిద్రపోతూ వుండగా కనుగొన్నారు. నీవు నమ్మిన దేవుడు గొప్ప దేవుడు అని ప్రశంసించారు. పాపను హత్తుకొని ఆత్రంగా ముద్దు పెట్టుకున్నారు. "యిది గొప్ప అద్భుతము." అన్నారు. ఆపత్కాలములో మనము నమ్మదగిన సహాయకుడు మన క్రీస్తు. నేను అతిగా ప్రేమించిన నా భర్తను కోల్పోయిననూ, నా బాధను మర్చిపోవుటకు దేవుని సేవించుటకు గొప్ప బాధ్యతనిచ్చి మంచి ఉద్యోగమిచ్చిన క్రీస్తుకే నా కృతజ్ఞత. నా ప్రభువు నా కన్నీరు తుడిచారు. నిన్ను కూడ ఆదరించు సమర్ధుడని ఎరుగుదువా?

కన్నీరంతా తుడిచారు. నిన్ను కూడ ఆదరించు సమర్ధుడని ఎరుగుదువా?

కన్నీరంతా తుడుచును. కనికరించి కాపాడును. కారు మేఘము వలె కష్టములు వచ్చినను, కనికరించి నిన్ను కాపాడును. రమ్మని పిలిచే యేసును చేరు చదువరీ. ప్రభువు నిన్ను దీవించ ఇసేవ చేయుటకు సిద్ధపర్చును గాక. ఆమెన్.





# 22. నా జీవిత గాధయే నా దేవుని కథ
## నా గానము నీ కోసమే – నిన్నే కీర్తిస్తాను

**- సిస్టర్ దార్ల అంశుమతిమేరి**

యిర్మియా 29:11.నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును.

నా పేరు అంశుమతి. ఒక మారుమూల గ్రామంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, అల్లూరులో జన్మించాను. మా నాన్నగారి పేరు జాన్ ఐజక్ గారు మాది పెద్ద కుటుంబము. నలుగురు కుమార్తెలు, యిద్దరు కుమారులు గల మాలో నేను పెద్ద కుమార్తెను. దైవ భయము, క్రమశిక్షణతో పాటు ప్రేమ భద్రతనిచ్చి మా తల్లిదండ్రులు శ్రద్ధతో పెంచారు. నన్ను చాలా గారాబముతో ప్రేమించేవారు. దైవసేవకు ప్రాధాన్యతనిస్తూ, మా నాన్న మా జిల్లాలోనే గవర్నమెంటు ఉద్యోగం చేసేవారు. నేను బాగా చదివి మా నాన్నకు సహాయపడాలని ఆశించే దాన్ని. మా నాన్న రోజుకు ముమ్మారు బైబిలు ధ్యానించేవారు. అంకిత భావంతో దైవ సేవ చేస్తూ మమ్మలందరినీ లోకాశాలకు లోక స్నేహాలకు దూరంగా జీవించునట్లు ప్రత్యేక శ్రద్ధతో పెరిచేవారు.

బాల్యము – విద్యాభ్యాసము :నా హైస్కూలు విద్యవరకు భక్తిలో జీవించాను. హయ్యారు సెకండరీ చదువు సమయంలో లోక స్నేహాలపై మక్కువ ఎక్కువయింది. క్రైస్తవ విలువలు కరువైన ఆ ప్రాంతంలో స్నేహితుల ప్రభావంతో సినిమాలు చూచుటకారంభించారు. లోకస్తులతో ఏకమయ్యారు.

మా తల్లిదండ్రుల ప్రార్ధనా ఫలితంగా తిరిగి నేను క్రీస్తుకు దగ్గరయ్యాను. నా పాపాలన్నీ క్షమించగా క్రీస్తు నా రక్షకుడయ్యాడు. అదినా 16వ యేట బాగా పాటలు పాడు అనుభవం ఆరంభమయింది. అప్పట్లో కాలేజీ వార్షికోత్సము వేడుకలలో మాధుర్యంగా పాటలు పాడే నన్ను ప్రత్యేక గీతం ఆలపించమని కోరగా తెలుగు సినిమా పాట పాడాను. ఆ రోజు వేదికనలంక రించిన స్థానిక మినిష్టరు గారు, మిగిలిన ప్రము ఖులంగా అభినందించారు. కాని నా క్రైస్తవ విశ్వాసియైన నా స్నేహితురాలు నన్ను విమర్శించిది. " నీ గొంతు దేవుని ప్రత్యేక తులాంతుగా లభించిన వరం, అది క్రీస్తుకే అంకితము కావాలి. నీ గొంతులో దేవుని మహిమపర్చాలి సుమా"

ఈ మాటలతో హెచ్చరించింది. ఆ తర్వాత రోజు క్రీస్తు సిలువ ధ్యానంపై పాటను పాడాను. దేవని జ్ఞానాన్ని లోకం ఎన్నడూ వ్యతిరేకించును గనుక మా కాలేజీ ప్రిన్సిపాలు గారితోపాటు తోటి వారంతా అయిష్టత వ్యక్తము చేశారు. ఏది ఎట్లున్నా, దేవుడు నాకిచ్చిన ప్రత్యేక గాన మాధుర్యాన్ని గమనించిన శ్రోతలంతా ఎంతో హర్షం వెల్లడిచేసేవారు. అనేకుల అభిమానాన్ని పొందాను. ప్రముఖ గాయకురాలిగా నుండూ మ్యూజిక్ కళాశాలలో విద్యాభ్యాసం కొనసాగించాను. ఆఖరు సంవత్సరములో సంగీత ప్రదర్శనలో పాడే అవకాశము కలిగింది.

నాలో దేవుని పట్ల ఆయన సృష్టిని గూర్చి ఆరాధనా భావంతో నా గుండెల్లో విలువైన భావాలు పొంగి కవిత రూపంలో పదాలేర్పడి గానంగా ప్రతిధ్వనించాయి.

ఆ భావమేమనగా, పచ్చని కొండచరియల్లో లోతైన లోయల ప్రాంతాల్లో, పరిపూర్ణంగా, లయ బద్ధంగా ప్రతిధ్వనించే పక్షుల కిల కిల రావాలు, సంగీతగానమై ఆ మాధుర్యమైన గీతంతో పాటు తూర్పు గాలుల సవ్వడి తోడు కాగా, ప్రకృతి ఒడిలో, ప్రకృతి మాతృమూర్తి మనోహరంగా సుందర గీతాన్నందిస్తుంటే, దేవుని వింత సౌందర్యాలు కన్పిస్తాయి.

వీటన్నింటిలో సృష్టికర్త యొక్క ఉనికి, ఆత్మ స్వరూపం, జీవితలయలకు, ప్రకృతికి అన్యోన్యత, అవినాభావముందనే సత్యము కన్పించగా మనమంతా ఏక కంఠంతో గొంతెత్తి దేవుని స్తుతించుటలో శృతి కలుపుదామా! కీర్తనలు 19లో దావీదు వర్ణించాడు. "ఆకాశము దేవుని మహిమ వివరిస్తుంది. అదే బోధిస్తున్నాడు" అన్నాడు. కొండల్లో, లోయల్లో, జలజల పారేసెలయేరుల్లో, నీటి ఊటల్లో, జీవితమనే ఆనందోలికల్లో తేలిపోదాము. యీ భావాలన్నీ ప్రభువే నాలోనుండి పాట రూపంలో పలికించగా, నాగానంలో మాధుర్యాన్ని చవిచూచిన శ్రోతల ప్రశంసలతో నన్ను ముంచేశారు. జిల్లా కలెక్టరు గారు చాలా మెచ్చుకున్నారు.

నా జీవితంలో లోకస్తులను ఆనందించడానికి పరిమితం కారాదని దేవుని చిత్తమైనందున భయంకర శ్రమ ద్వారా దేవుడు నా జీవితాన్ని పరీక్షలకు గురిచేసి నన్ను కొత్త బ్రతుకులోకి మలిచాడు.

<u>అనారోగ్యము – సేవ పిలుపు :–</u>

కాలేజీలో వేడుకలు ముగిసిన వెంటనే అకస్మాత్తుగా నాకు భయంకర వ్యాధి కల్గింది. అపస్మారక దశలో నన్ను మోసుకొని యిల్లు చేర్చారు. రోజు రోజుకి పేరు తెలియని రోగం వల్ల అస్థిపంజరంగా మారాను. బ్రతుకుతానన్న ఆశలేదు. డాక్టర్లు బ్రతుకుట కష్టమని తేల్చారు.

అది 1976వ సం॥ ఏప్రిల్ 8వ తేది ఆనా పుట్టిన రోజు. మరణదినం కాగలదని భావించి దీనంగా దేవుని ప్రార్థించాను. "ప్రభువా, నా మరణానికి ముందుగా నాతో ఒక్కసారి మాట్లాడండి" అన్నాను. ప్రభువు నన్ను తాకారు. యెషయా 17,22 అధ్యాయాలు నాకు చూపించారు.



నన్ను పెద్ద వృక్షముగా శాఖోపశాఖలుగా కొమ్మలు వ్యాపించిన రీతి నా సేవ ఆశీర్వదించగలదని నమ్మకము కలిగించారు. ఆ క్షణం నుండి నా శరీరారోగ్యములో గణ నీయమైన మార్పు కలిగింది. పరిశుద్ధాత్మ ఉనికి ద్వారా ఆయన మెల్లని స్వరం నన్ను సంపూర్ణ సేవకై అంకితము కావాలని కోరుచున్నట్లు సరిగ్గా గ్రహించాను.

లోకాశలు పూర్తిగా సమసిపోని కారణాన, నేను సంపూర్ణ సేవకు అప్పగించుకొను టకు భయపడి, ప్రార్థన వాక్యము, దేవుని స్వరమును తప్పించుకోదలచాను. "నేను లేకుండా నీవేమి సాధించలేవు" యీ మాటలు పదే పదే నన్ను సంధించగా సంపూర్ణ సమర్పణ చేయాలని నేను చివరిగా నిర్ణయించుకున్నాను.

<u>సంపూర్ణ దైవ సేవకే నా జీవితం అంకితం:–</u>

నా సంపూర్ణ సేవా నిర్ణయము చేసికున్న కాలంలో మా నాన్నగారు సేవా నిర్ణయము చేసికున్న కాలములో మా నాన్నగారు తన గవర్నమెంటు ఉద్యోగములో ఒక సంవత్సరము సెలవు ద్వారా విరామముగా దేవుని సేవ సకుటుంబములో చేయాలని నిర్ణయించుకొని మా అందరి చదువులు ఆపివేసి సేవలో కొనసాగాము. మా పోషణ ఎట్లు అని ఆలోచించగా యెహోవా ఈరే దేవుడే చూచుకొనుచు అని నాన్న చెప్పారు. గ్రామ గ్రామాలకు కాలిబాటలో నాన్నగారితో అలిసిపోతూ ఆకలిలో కూడా పయనించాము. కొన్నిసార్లు బస్సు ప్రయాణానికి డబ్బులుండేవి కాదు. ఒకసారి మేము బస్సు ఎక్కిప్రయాణం చేయదలిచాము. డబ్బులున్నాయా అని నేను నాన్నగారిని ప్రశ్నించాను. లేవు అన్నారు. కండక్టరు ముఖంలోకి చూడాలంటే సిగ్గుపడ్డాను. అంతలో అద్భుతంగా సైకిలుపై ఒక వ్యక్తి వచ్చి నాన్నగారి చేతిలో డబ్బులుంచి, దేవుడు ప్రేరేపించాడన్నారు. తలవంచి కృతజ్ఞతతో దేవుని స్తుతించాను. మరొకసారి బస్సులో వెళ్ళు సమయంలో డబ్బులేదు. మా నాన్నగారు నడిరోడ్డుపై చేతిమైకు నాకిచ్చి పాట పాడి స్తుతించమన్నారు. మళ్ళీ చాలా సిగ్గుపడ్డాను. మా నాన్న చెప్పిన మాట నాకు చాలా జ్ఞాపకము.

"అమ్మా, పాపము చేయుటకు సిగ్గుపడాలి గాని పాట పాడుటకు కాదు" అన్నారు. నేను పాట పాడగానే శ్రోతలు ఆనందంలో అభినందించేవారు. ఆసక్తిగా మా నాన్న సువార్త వినేవారు. ఈరీతిగా బహిరంగంగా క్రీస్తు కొరకు పాటలు పాడి దేవుని ఘనపర్చు అనుభవం

ఆరంభమయింది. ఆ సేవ బహుగా ఫలించి అనేకులకు ఆశీర్వాదకరంగా మారింది. నేడు మా తోబుట్టువులతో భూదిగంతాలు సువార్తనందించే ధన్యత కల్గిందంటే ఆ ఒక్క సంవత్సరం మా కుటుంబం త్యాగంలో, సేవలో, నమ్మకంగా గణనీయమైన సువార్త చెప్పు సేవలో, దేవుని ఘనపర్చుటయేనని, మా విశ్వాసానికి పునాదిగా నిలిచిందని గ్రహించి ఆనందిస్తాను. సువార్త ప్రకటించు పాదాలు సుందరములు. క్రీస్తుకు సాక్షులుగానుండు భాగ్యము మా కుటుంబానికి మా నాన్నగారి ద్వారా అందుకొని అనుకరించాము.

పరిశుద్ధాత్మాభిషేకము ః అపో 1 ః 8. క్రీస్తుచెప్పిన సందేశములో మీరు కనిపెట్టాలి. శక్తిని పొందుతారు. భూదిగంతాలకు సాక్షులుగా వుంటారని స్పష్టంగా తేల్చారు. శక్తిని పొందుట అత్యవసరమైనదని విశ్వాసిగా గ్రహించాను. నాకీ అద్భుత ఆత్మాభిషేకానుభవంనకు ప్రోత్సహించిన భక్తుడు పాస్టరు ఫిలిప్పుగారు. వారి సందేశాలు మూడు దినాలు వినగా నాలో గొప్ప ఆత్మీయంగా ఉజ్జీవంతో సంచలనాత్మకంగా ఆత్మ కమ్మరింపు అగ్నిజ్వాలల రూపములో నన్ను ప్రభావితం చేసింది. అన్య భాషలు మాట్లాడసాగాను. నా మాట విన్న వారికి ఆత్మ తాకిడి ద్వారా పశ్చాత్తాపము ద్వారా రక్షణానుభవం కల్గినది. దేవుని సేవకై ప్రత్యేకించుకున్న విశ్వాసులను బట్టి దేవుని ఘనపర్చాను. మా నాన్నగారికి భాషలు, ఆత్మ వంటి అనుభవం నచ్చేది కాదు. నన్ను ప్రశ్నించాలని ఆశించినంతలో, ఆ శక్తి ద్వారా ఆయనకు గ్రహింపు కల్గి సమ్మతించారు. మా నాన్నగారే నాకు మంచి గురువుగా ఉండి బోధించి, విశ్వాసంలో ధృడమైన పునాది వేసారు. నాకు ఆదర్శంగా నిలిచిన హీరోగా భావిస్తాను. ఆయనంటే అపరిమితమైన ప్రేమ గౌరవం ఉండేది.

ఒకసారి సరదాగా పెద్ద పాము పైతాను చూడాలని మా నాన్నతో చెప్పాను. ప్రార్థించుదామన్నారు. నాకాశ్చర్యం కలిగినది. ప్రార్థన ముగించిన వెంటనే యింటి వెనుకనుండి పాము బుసగొట్టిన శబ్దం విన్నాము. నిజంగానే పైతాను వచ్చి చేరింది. అది వెంటనే మాయమైనది. ప్రార్ధనకు జవాబు వచ్చినదని మా నాన్న ఆనందపడ్డారు. నేను భయపడ్డాను. మా నాన్న ప్రతి విషయములో ప్రార్ధనపై ఆధారపడుట గమనించి ఆనందించాను.

మరొకసారి సముద్రతీరంలో నాన్నతో కలిసి షికారు చేస్తూ ఉండగా, “నాన్నా, పెద్ద చేపను చూడాలని ఉంది” అని తెల్పాను. మరలా ప్రార్థించమని చెప్పారు. వెనిటనే ఒక బోటు సైజులో ఉన్న పెద్ద చేప నృత్య భంగిమలో కన్పించింది. ఒక్కసారిగా అవాక్కయ్యాను. యోనా చేపకథ జ్ఞాపకం వచ్చింది. నన్ను ఆత్మీయలోతుల్లో అమూల్య సంపద అందుకొను



ధన్యతనిచ్చిన నాన్న గారు నాకు నాయకుడు. 1986లో ఆయన ప్రభువు సన్నిధి చేరుట నాకు తీరని దుఃఖం కల్గించింది. ఆర్థికంగా ఆధారము లేనపుడు అధికారులను చేరి నాన్నగారి ఉద్యోగము మాలో ఎవరికైనా అందునట్లు సహాయ పడమని కోరగా మా చెల్లికి ఉద్యోగమిచ్చారు. ఉద్యోగము లభించుటకు కొంత వ్యవధి రాగా అపరిచితుల ద్వారా మాకు మనిఆర్డర్లు వచ్చేవి. ఏలియాను కాకులు పోషించినట్లు మమ్ములను సంరక్షించారు. సేవ ద్వారా దేవుని ఘనపర్చుట ఆరంభమైనది. 1972వ సం॥ము ఆ తర్వాత 2006లో అమ్మకూడా ప్రభువుని చేరింది. గత మూడు దశాబ్దాలు అనగా 30 సంవత్సరాలుగా ఒంటరి దైవసేవ కొనసాగిస్తున్నాను. నేటికి అనేక దేశాలు, రాష్ట్రాలు పయనించాను.

నేడు “గమ్యం” అనే క్రైస్తవ మాసపత్రిక నడిపించు భాగ్యము ప్రభువేయిచ్చారు. స్త్రీలను గూర్చి 6 పుస్తకాలు రచించగల్గాను. అనేక పాటలు రచించి, సంగీతం అందించగల్గుతున్నాను. గ్రేస్ ఎవాంజలికల్ మినిస్ట్రీస్ ఆరంభించాను. ఈ కార్యక్రమాలన్నీ క్రీస్తే నాకు సమర్ధతనిచ్చి నడిపించు కృపనిస్తున్నారు. పల్లెటూరి ప్రాంతాలలో మూడు మిషన్ సెంటర్లు స్థాపించాను. జాషువా అను తమ్ముడు సంరక్షకునిగానున్నాడు. మరొక తమ్ముడు అమెరికాలో ఉంటూ సేవకు సహకరిస్తున్నాడు. చెల్లి హెప్సిబా, ఆమె భర్త దానియేలుతో అమెరికాలో నివశిస్తూ ఆరాధనలో నడిపించే విశ్వాసులుగా నిలిచారు. మరొక చెల్లెళ్ళు స్టెల్లా, అకులాలు కుటుంబాలతో సేవలోనే ఉన్నారు. సహకారమిచ్చుటక కూడా సేవయే. నేడు శుభవార్త సందేశాలు గమ్యం అనే పేరున అందించుచున్నాను. ఆత్మీయంగా ఎందరో ఆత్మీయ మేలు పొందుచున్నారు.

అనేక మిలియన్ల కొలది శ్రోతలు వాక్యము వినుట దేవుని కృపగా భావించి స్తుతిస్తున్నాను. దేవుడు నమ్మకంగా నా విశ్వాసయాత్రను వింతగా విస్తరింపజేస్తున్నాను. హల్లెలూయా....

ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి నమ్మకంగా పల్లెటూరిలో ఆరంభించిన సేవను దేవుడు విరిచి ఆశీర్వదించి, మా అందరినీ గొప్ప విశ్వాసులుగా క్రీస్తు సాక్షులుగా భూదిగతంతాలలో సువార్తను ప్రకటించే ధన్యత నిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు. క్రీస్తును వెంబడ ించిన విశ్వాసులెన్నడూ బీదవారు కారు. ఆశీర్వాదానికి యోగ్యులు. ఎన్నిక లేని నా జీవితాన్ని గొప్ప తలాంతల ద్వారా, శ్రావ్యంగా గానం చేసి ఎందరినో ఆనంద పరవశులను చేయగల సామర్ధ్యము నిచ్చి క్రీస్తు మహిమ కొరకు ఘనమైనపాత్రగా ఎన్నుకున్న క్రీస్తు గానము, నా కీర్తనకు ఆధారదైవం క్రీస్తు కొరకు ప్రతి వ్యక్తి జీవించాలని సాక్షిగా దేవుని ప్రచురించాలని

ప్రార్థిస్తూ యీ సాక్ష్యాన్ని మీ కందిస్తున్నాను. దేవుడే మనలనందరినీ దీవించుగాక. నిన్నే ప్రార్థింతునూ...... నిన్నే కీర్తింతునూ..... నేవెనుతిరుగన్........ నీ సన్నిధిలో మోకరించి స్తుతిలెంతున్... హల్లెలూయా....

## 23. సంగీత ప్రావీణ్యం దేవుని వరము



**- యాస్మిన్ సూరి**

(కీర్తనలు 150:4,6) తంబురతోను, వీణతోను దేవుని స్తుతియించుడి. సకల ప్రాణులు యెహోవాను స్తుతించుడి.

నా పేరు యాస్మిన్. అమెరికాలో ప్రముఖ సంగీత గాయకురాలిగా పేరుపొందాను. దేశంలో కొద్దిమంది గాయకులలో ఒకనిగా నిలిచే భాగ్యాన్ని నేను నమ్మిన క్రీస్తు వలన కల్గింది. నేను అందగత్తెనని, యవ్వనంలో దేవుని కొరకు బలమైన సాధనంగా నిలిచానని నన్ను బట్టి దేవుని స్తుతించుట చాలా ఆనందంగా భావిస్తాను. అమెరికాలో డెట్రాయిడ్ ప్రాంతం నుండి తర్ఫీదు పొందిన ప్రముఖ గాయకురాలిగా పేరుండుట నాకే ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. అనేక ప్రముఖ సందర్భాల్లో ఆలపించడానికి నన్ను ఆహ్వానించుట దేవుడిచ్చిన భాగ్యము.

<u>నా పరిచయము, బాల్యము :-</u>

నేను 5 సంవత్సరముల వయస్సులో అమెరికాలో వున్నాను. సిక్కు మతంలో జన్మించినందున ఆచారాలు వ్యవహారాలన్నీ పూజలు అన్య దేవతల పూజలలో గడిపేదాన్ని.

అమెరికాలో నాగరికతలో పోలిస్తే తన ఆచార వ్యవహారాలను బట్టి విచ్ఛిన్న నాగరికతనుబట్టి తనకు చాలా చిన్న చూపు చూడడం, కఠినమైన జోక్స్‌తో బోధించే సమాజంలో చిరాగ్గా పెరిగింది. తన స్కూలు జీవితకాలములో యీ అనుభవాలను బట్టి తన సిక్కు ఆచారాల్లోనున్న భూత వైద్యం, చేతబడి వంటి క్షుద్ర శక్తులను ఆశ్రయించింది. యీ రీతిగా తన ఒంటరితనంలో కొంత కాలక్షేపంగా వుంటుందని యోగాధ్యానాలు, ఆత్మల గూర్చి చర్చలు, యితర ప్రాక్టీసుల గూర్చి చర్చించడం ఆసక్తిగా వుండేది. కానీ కొంతకాలం గడిపే కొలది నాకు చాలా ఒంటరిగా ఉన్నాననే శూన్యత భావం కల్గేది. నాకెప్పుడూ నా జీవితాన్ని గురించి ఆలోచిస్తూ అర్థవంతంగా ఎలా గడపాలో ఆలోచనలుండేవి.

నా పుట్టినరోజు బహుమతులతో నాకు నా స్నేహితురాలు బైబిలు యిచ్చింది. దిన వృత్తాం తాలు 18:9-14 వివరాలు బైబిలు నుండి చదువుకోమని నా జీవితాన్ని గమనించి



సలహానిచ్చింది. హేయ కృత్యాలు చేయరాదు. శకునములు చెప్పు సోదిగానినైనను మేఘశకునములను గాని సర్ప శకునములను గాని, చెప్పువానినైనను చిల్లంగివానినైనను, మాంత్రికునినైనను, ఇంద్రజాలకునినైనను, కర్ణ పిశాచినడుగువానినైన, దయ్యముల యొద్ద విచారణ చేయు వానినైన మా మధ్య ఉండనీయరాదు. ఈ వాక్యాలన్నీ నా జీవితంలో చాలా ప్రభావితము చేసాయి. నాలో నన్ను బలహీనతలన్న సరిగ్గా అర్థమయ్యాయి. యింత వరకు నా ఒంటరితనంలో నేను నమ్మిన క్షుద్ర విద్యలన్నీ బైబిలు పరంగా చాలా వ్యతిరేక శక్తులని అర్థమయ్యాయి.

నా బలహీనతలన్నీ బైబిలు ఆరాధించే క్రైస్తవులు నమ్మిన క్రీస్తును నమ్మి ఆయన దగ్గర ఒప్పుకున్నాను. నా క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించి నూతన జీవితం ఆరంభించుట నా భాగ్యం, క్రీస్తులో గొప్ప శాంతి లభించగా నమ్మకమైన సాక్షిగా దేవుని అద్భుత ఆశ్చర్య శక్తిని ఆశ్రయించాను. క్రీస్తే నిజమైన దేవుడని సాక్షము చెప్పుట కారంభించాను. గతంలో ఎన్నో యితర పాటలు పాడే నేను పూర్తిగా క్రీస్తును గూర్చి మాత్రమే పాడుట కారంభించాను. ప్రపంచమంతా క్రీస్తే నిజ రక్షకుడని చెప్పాలనే ఆశ ఉంది. పూర్తిగా ఆమెను గూర్చి డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. యాస్మీన్. సూరి.కామ్‌లో చూచి క్రీస్తును మహిమ పర్చవచ్చు ప్రియచదువరీ, క్రీస్తును నీవెరుగుదువా?

నా గానం నీ కోసమే ప్రభూ
నా పాట నా నోట క్రొత్త పాటగా
పాడనా? నా యేసుకై జీవించుట
నా రక్షకుని వెంబడించుట నా ఆశ.
ప్రయాసమైన లోయమైన భయపడక
సాగెదన్, వెంబడించెదన్
నా రక్షకుని కీర్తించెదన్. హల్లెలూయా.

## 24. దీనులను ఉద్ధరించు క్రీస్తు నా ప్రభువు



**- జాన్ వెంజెన్ దూని**

మత్తయి 4:19

"నా వెంబడి రండి. నేను మిమ్ములను, మనుష్యులను పట్టు జాలరిగా చేసెదను"

<u>బాల్యము :-</u>

నేను ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేద కుటుంబములో 1972వ సంవత్సరములో జన్మించాను. నా అసలు పేరు అప్పారావు. అంటరాని జాతిలో నుండినందున అగ్రకులస్తులతో కలిసి జీవించుటకు అర్హత లేనిరీతిగా చిన్న చూపు చూచే వారి మధ్య న్యూనత భావాలో పెరిగాను. కనీస అవసరాలను తీర్చలేని నా స్వకీయుల మధ్య బాధపడే వాడ్ని. మంచి భోజనము, వస్త్రాలు కరువైన రీతిలో, అందమైన, ఆడంబరమైన విద్యాభ్యాసం నకు నోచుకోలేదు. ఆకలితో, అనారోగ్యంతో గడిపిన చేదు జ్ఞాపకాలు మిగిలాయి. తల్లిదండ్రులు, బంధువులంతా హిందూ పూజలు చేసేవారు. కడుపు నింపుకోవాలని ఊరూరా తిరిగే వారము.

నన్ను హాస్టల్‌లో నుంచుటకు నాకు బాల్యంలో వయస్సు చాలలేదు. పెద్ద వయస్సుగా పుట్టుకరోజు మార్చి 1970లో జన్మించానని నాల్గవ తరగతిలో చేర్పించారు. నాకు ఒకటవ తరగతిలో నుండవలసిన జ్ఞానం అప్పట్లో లేదు. గవర్నమెంటు అందించే ఉచిత భోజనమునకాశించి యీ రీతిగా హాస్టలులో చేరాను. నా పరిస్థితి పేదవాడిగా నున్నందున పేదవారి పట్ల చాలా ప్రేమగల్గి ఉండేవాడిని. అంబేద్కర్ ఆశయాలను చదివి ఆరాధించేవాడిని. నా విద్యార్థి దశలో పాటలు స్లోగన్లు వ్రాసి నినాదాలు చేస్తూ, విప్లవము వర్ధిల్లాలి అంటూ అరుస్తూ ఉండేవాడిని.

ప్రతి స్కూలును దర్శిస్తూ కొందరు క్రైస్తవ విశ్వాసుల బృందము గిడియన్ బైబిళ్ళు పంపిణీ చేయుట పరిపాటి. నా చేతికొక బైబిలు లభించింది. అది చదువుట కారంభించాను. అది క్రొత్త నిబంధన. క్రీస్తు పుట్టుక జీవిత విశేషాలు, సుబోధలు చదివిన నాకు క్రీస్తు పట్ల ప్రేమ కల్గింది. క్రీస్తు ప్రభువునకు బాధితుల పట్ల బాధ్యత, ప్రేమ ఆధ్యాత్మికంగా రోగులు పట్ల, బాధితులపై ప్రేమ కనికరము నన్ను చాలా ఆకర్షించింది.

ఆయన పాపులను ప్రేమిస్తూ పాపాన్ని ద్వేషిస్తూ జీవించారని గ్రహించాను. సాంఘిక, సామాజిక చైతన్యాన్ని కల్గించిన విప్లవకారుడని మంచి చేయుటకు నిలిచారని గ్రహించి ఆరాధించుట కారంభించాను.

నేను నమ్మిన మానవ జీవితసత్యాలు పరిమితమైనవే గానీ, క్రీస్తు ఆదర్శాలు లోక కళ్యాణ ానికై ఉన్నతమైన ఆశయాలని తెలిసికొని క్రీస్తు గూర్చి మరింత లోతుగా గ్రహించా లని తపన కల్గి ఉండే వాడిని. రక్షణ పొందుట గూర్చి గ్రహింపు లేనివాడిగా గడిపాను.

<u>రక్షణ స్వీకరించుట :-</u>

అది 1988వ సంవత్సరము. నేను క్రైస్తవులు ఆరాధించే మందిరానికి వెళ్ళుట సంభవించింది. నాకు కల్గిన భయంకర వ్యాధి ద్వారా క్రీస్తును ఆశ్రయించాను. తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో చాలా నీరసించిపోయాను. నా సోదరికి క్రైస్తవులతో సంబంధాలుండ ేవి. ఆమె నన్ను విశ్వాసుల ప్రార్థనలు బలము గలవి విశ్వాస సహిత ప్రార్థనలు రోగాలను స్వస్థపరుస్తాయని తెల్పింది.



నేను ప్రార్థనల ద్వారా బ్రతుకుతానని ధైర్యం చెప్పి తీసికొని వెళ్ళింది. (యాకోబు 5:15) యాకోబు పత్రికలో భావాలను బట్టి దైవజనుని ప్రార్థన నన్ను స్వస్థపర్చింది. నూనె వ్రాసి యేసు నామంలో ప్రార్థించారు. నాకు కల్గిన స్వస్థత ద్వారా క్రీస్తు శక్తిపై నమ్మకము కల్గింది. క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరించుటలో గల మెళుకువలన్నీ దైవ సేవకుల ద్వారా గ్రహించాను. పాపక్షమాపణ మారు మనస్సు, విశ్వాస జీవితం ఏమిటో గ్రహించి నా హృదయంలోనిక క్రీస్తును చేర్చుకున్నాను. చెప్పలేనంత ఉత్సాహ సంతోషాలు నాలో కల్గాయి. దేవుని స్తుతించుట ఆరాధించుట, కృతజ్ఞతతో ప్రార్థించుట తెలిసికోగల్గాను. క్రీస్తు నాకు కావలసిన గొప్ప రక్షకుడు.

ఆ తర్వాత 1991వ సంవత్సరములో సంభవించిన చిన్న సంఘటన నాలో గణనీయమైన మార్పు తెచ్చింది. గుంటూరుజిల్లాలో దళితులపై దాడులు, హింస ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప సంచలనాన్ని సృష్టించాయి. మనుష్యులు ముక్కలుగా కోయబడుట, గోనె సంచిలో వ్యక్తులను చంపి దాచుట, నదిలో పారవేయుట వార్తలన్నీ ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. నాలో వేదన అధికమైంది. సంఘ సంస్కర్తగా విద్రోహ చర్యలను అణచాలనే ధ్యేయంతో వ్యతిరేక సంఘాలలో చేరి కమ్యూనిస్టు సత్యాలనాధారంగా తీసికొని పాటలు నినాదాలతో విజృంభించాను.

<u>నా ఉపాధి కార్యక్రమాలు :-</u>

నేను విద్యారంగంలో సోషియాలజీ, డిగ్రీ కోసం ప్రయాసపడ్డాను. ఆ తర్వాత ఇండస్ట్రియల్ ట్రైనింగుకు సంబంధించిన షట్టరు కోర్సులో డిప్లమో పొందాను. విశాఖలో జర్నలిస్టు పొందాను. విశాఖలో జర్నలిస్టుగా పని చేసాను. విశాఖలో జర్నలిస్టుగా పనిచేసాను. ఆ తర్వాత ఒరిస్సాలో వ్యవసాయ సంబంధ శాఖలో భువనేశ్వరులో పనిచేసాను. విజయవాడ నగరంలో అల్ఫా ఇంజనీరింగ్ వర్కు షాపును స్వంతంగా ఆరంభించాను.

నేను తలపెట్టిన ప్రతి పనిలో దేవుని హస్తాన్ని చూచాను. ఆ తర్వాత కెనడాలో రెండు సంవత్సరాలు 2005 నుండి 2007 వరకు అంతర్జాతీయ కంపెనీలో మేనేజ్‌మెంట్ కోర్సులో


ఉన్నత విద్యాభాసం చేయు ధన్యత పొందాను. అతి పేదరికం నుండి ఉన్నత విద్యాభ్యాసం విదేశాలలో అభ్యసించే కృపను క్రీస్తే నాకు అనుగ్రహించారు. ఆయనను ఘనపర్చాను.

వివాహము, క్రైస్తవ సాక్షి జీవితము :-

ఆ తర్వాత 1999 ఫిబ్రవరి 17వ తేదీన సుష్మా అనే విశ్వాసితో నాకు వివాహం ప్రభువే సమకూర్చారు. ఆమె ఒక మంచి మాదిరి గల క్రైస్తవ విశ్వాసి నాకు లభించుట ప్రభువు కృపగా భావిస్తాను. నా ఆత్మీయ అభివృద్ధికై నా భార్య చాలా కృషి చేసేది. ఆసక్తిని వదలి ఆధ్యాత్మిక సత్యాలు వెదకుటలో నా భార్య సహకారం ఎంతో ఉంది. ఏకాంత ప్రార్ధనలు, ఉపవాసనుభవాలన్నీ గొప్ప విశ్వాసాన్ని నాలో కల్గించాయి. నాకు ప్రభువు ప్రత్యేక రీతిలో దర్శనము ద్వారా 1999 డిసెంబరునెలలో ఉదయకాలంలో స్వరం ద్వారా సంధించారు.

నన్ను వెంబదించుము. మనుష్యులను పట్టుజాలరిగా మార్చగలనని అభయమిచ్చారు. నా భార్యతో యీ అనుభవాన్ని తెల్పాను. నా భార్యతో కలిసి ప్రార్ధించాను. ప్రభువు తన చిత్తాన్ని సూటిగా తెల్పి నన్ను ఆయన మార్గంలో నడిపించారు. 2000 సంవత్సరము ఫిబ్రవరిలో నేను చేస్తున్న ఉద్యోగాన్ని వదలి సంపూర్ణంగా దైవసేవకు అంకితమయ్యాను.

2010వ సంవత్సరంలో అమెరికా ప్రయాణించే ధన్యతను ప్రభువిచ్చారు. టెక్సాస్ ప్రాంతం తర్వాత నూజెర్సీలో తెలుగు వారి ఆప్యాయతలను ఆతిధ్యాన్ని స్వీకరించి నా సాక్షాన్ని స్వయముగా యిస్తూ సిడిల ద్వారా పరిచర్య చేయగల్గాను. ఎన్నికతని నన్ను మనుష్యులను పట్టు జాలరిగా మార్చారు. నా సేవ ఫల భరితము కావాలని ప్రార్ధించండి. ఎన్నిక లేని వాడ్ని ఎన్నుకొని ఘనమైన సాక్షిగా మలచిన క్రీస్తుకైనా కృతజ్ఞత “పనికిరాని పాత్రననీ, పారవేయకుమా పొంగి పొరలు పాత్రగా నన్ను మార్చుమా సాక్షిగా నుండు పాత్రగ చేసి గురి చేసి వాడుము. ప్రభూ, ఆమెన్. హల్లెలూయ.



## 25. ఆల్ఫా ఒమేగా యగు సజీవదేవుడు నా ప్రభువు.

- శ్రీమతి దుర్గ

**PRAISE THE LORD**

దానియేలు 6 : 27 : “తండ్రి కుమార పరిశుద్ధాత్మునికే స్తుతి స్తోత్రములు.”

బాల్యము : దేవుడు విగ్రహశక్తుల నుండి విడిపించువాడు. సైతాను బలము నుండి రక్షించువాడు. ఈ సత్యాలన్నీ సాక్షమివ్వాలనీ దేవునిచే ప్రేరేపింపబడ్డాను. నేను మూఢాచారాలు గల హిందూ కుటుంబంలో జన్మించి అన్యాచారాలు పాటించాను. నాపేరు దుర్గ. నాన్నగారిపేరు నాదేండ్ల గంగాధరరావుగారు. తల్లిపేరు రత్నభూషణమ్మ. ఐదుమంది కుమార్తెలు, ముగ్గురు కుమారులు గల పెద్ద కుటుంబము. సంపన్న కుటుంబ ముగా ఉన్నతస్తానములో నుండేవారు. నాకు 30 సంవత్సరములు వచ్చువరకు క్రీస్తును గూర్చి ఎరుగనిదాన్ని గానే పెరిగాను. క్రీస్తు విశ్వాసులు తక్కువ స్థాయిలో ఉంటారని భ్రమపడ్డాను. బైబిలు ఎటువంటిదో నేను చూడలేదు. నాకెవరూ తెలుపలేదు. జగత్తు పునాది వేయబడకముందే నన్ను నా వారిని స్వకీయ జనముగా ఏర్పరచుకొన్న నాక్రీస్తు ప్రభువు, అపారకృప చూపి, ప్రేమతో అద్భుతంగా నా జీవితాన్ని మార్చారు. సంపన్న సాంప్రదాయాలతో గొప్ప వేడుకలు చేసుకొంటూ, యీ అనుభవాలన్నీ శాశ్వతాలని నమ్మాను. నమ్మవద్దు. నమ్మావద్దూ.... ఈ మాయలోకం నమ్మవద్దు. యిది ఆశచూపి మోసం చేయున్ అనేపాట విన్నాను. యీ సత్యాన్ని గ్రహించడానికి ఎంతోకాలము పట్టలేదు. అనుకోని రీతిగా మా ఆస్తి మొత్తము కోల్పోయాము. పంటలు పండలేదు. మా సంపాదన కోల్పోయి అతి పేదవారమయ్యాము. దేవుని చిత్తంలో పేదరికంలోనే నేను నాతోపాటు నా చెల్లెళ్ళిద్దరూ దేవుని నమ్ముటను బట్టి, నేడు ఎంతో శాంతితో ఆనందముతో జీవించు ధన్యత కల్గియున్నాము. నా చెల్లెళ్ళ పేర్లు లక్ష్మి మరియు జయ. మా అందరి వివాహాలు హిందూ పద్ధతిలోనే జరిగాయి.

క్రీస్తుతో పరిచయము : నా వివాహ జీవితంలో నాకు జన్మించిన బిడ్డలు శ్రీదేవి, శ్రీవిద్య. ఆర్థిక యిబ్బందులోనే పెంచుకున్నాను. పెద్దమ్మాయి పెండ్లి చేసాను. ఒకబాబు పుట్టాడు. చిన్నవయస్సులో అల్లుడికి ప్రమాదకరమైన వ్యాధి వాటిల్లింది. ప్రేగులలో బాధతో శ్రమపడేవాడు. మరణించుట తప్పదని డాక్టర్లు నిర్ణయించారు. నాకన్నా నాచెల్లెళ్ళి ద్దరూ క్రైస్తవుల దేవుడు గొప్ప దేవుడని ఎవరో చెప్పగా విని క్రీస్తు శక్తిపై నమ్మకము కల్గి క్రీస్తు విశ్వాసులుగా జీవించుట కారంభించారు. నన్ను కూడా క్రీస్తును స్వంత రక్షకునిగా నమ్మితే శ్రమలన్నీ వ్రపోతాయని హెచ్చరించేవారు. నాకు, నా బిడ్డ కుటుంబంలో ఎదుర్కొన్న వ్యాధిబాధలను బట్టి క్రీస్తు జరిగించిన స్వస్థతలు గూర్చి తెల్పి, మరణించిన వారిని లేపు సమర్ధుడు. క్రీస్తు మనకొరకు మరణంలో రక్తము చిందించారని ఆయన నామంతో రక్తములో విజయముందని బోధించారు. నాకు నెమ్మదిగా ఆ బోధలన్నీ వినుటచే విశ్వాసము కల్గి నా అవసరాలు తీరాలనే ఆశతోనే క్రీస్తును వెంబడిస్తూ నాకు తోచిన మాటలతో ప్రార్ధన చేసికొనుట కారంభించాను. కానీ క్రీస్తు ప్రేమను గ్రహించిన తర్వాత ఆయన రాజ్యాన్ని నీతిని మొదటిగా నమ్మితే, మనకు కావలసినవన్ని సమృద్ధిగా లభిస్తాయని తెలిసింది. నేను నా ఆర్థిక పరిస్థితులు సరిలేక, కుమార్తె

భర్త అనారోగ్యము వల్ల చాలా కలత చెందిన రాత్రి సమయాల్లో చాలాకలలు వచ్చేవి. ప్రభువే నన్ను తన బిడ్డగా మార్చుకోవాలని నాకు బోధిస్తున్నారని నేను గ్రహించలేకపోయాను.

దైవదర్శనాలు – గ్రహించుట : నా భర్త వ్యయసాయం చేసేవారు. రెండవపనిగా ముఠా కూలీలను సమకూర్చేవారు. మా సంపాదన చాలేది కాదు. పంటలు పండనందున అప్పులపాలయ్యాము. మాలో ఎవరికీ సంతోషము, శాంతి లేదు. ఒకసారి నా కలలో తెల్లని వస్త్రాలు ధరించి మహిమతో నిండిన ఆకృతితో ఎత్తైన స్థలము పైగా మెట్లు సింహాసనంపై కూర్చున్న రూపాన్ని చూచాను. ఆ రూపం అస్పష్టంగా ఉండగా చేతులు చాచి రమ్మని పిలిచినట్లు కన్పించింది. అదే ఆకారము ఐదుసార్లు కలల్లో చూచాను. ఎవరో గుర్తించలేదు.

యెషయా 69 : 1, 2 : "నా యుద్ధ విచారణ చేయని వారికి నా దర్శనము రానిచ్చితిని. నన్ను వెదకిని వారికి నేను దొరికితిని." యీ బైబిలులో సత్యవాక్కు యదార్ధమే. నన్ను వెదకి రక్షించిన క్రీస్తు దయామయుడు. ప్రేమగలవాడు. నా చిన్నమ్మాయికి వివాహము చేసాను. కాని నెలరోజులలో రెండు కాళ్ళు నీరసించి, చచ్చు పడిపోయాయి. నడకలేదు. ఎక్స్‌రేలలో ఏ దోషమూ కన్పించలేదు. ఎన్నో పూజలు చేసాము. విజయవాడ జండాచెట్టు వద్ద జోతిష్యము చెప్పించుకున్నాము. అనేక మంత్ర గాళ్ళను సంప్రతించాము. అప్పటివరకు క్రీస్తును సంపూర్ణంగా అంగీకరించలేదు నా చెల్లి జయ నాతో క్రీస్తు గూర్చి చెప్పినను నేను స్థిరపడి విశ్వాసిగా మారని స్థితిలో నన్ను బలవంతపెట్టి క్రీస్తు భక్తుల ప్రార్ధనలు జయకరమైనవని తెల్పి క్రీస్తు నామంలో, రక్తంలో శక్తి ఉంది. యాకోబు 5 : 15 గనుక నూనె వ్రాసి పెద్దలు ప్రార్ధిస్తే రోగాలు నయమగుట చూచిన సాక్ష్యాలు తెల్పి నమ్మకం కల్గించింది. నాలో ఆశకల్గింది. కానీ నా భర్తకు క్రైస్తవులంతా ఏహ్యాభావం కల్గి ఉండేవారు. వారు ముసుగు వేసి ప్రార్ధిస్తే గిట్టేది కాదు. ఏడుస్తూ నాయింట్లో ప్రార్ధిస్తే సహించేది లేదని చెప్పేసారు. నేను పలు విధ పథములరసి ఫలితం లేదని తలంచి క్రీస్తు శిలువశక్తిని ఆశ్రయించాను. ఈ క్రొత్త దేవుని నమ్మితే వారితో భర్తల ప్రార్ధనలు చేయిస్తే నా బిడ్డ కాళ్ళు బాగవుతాయనివారిని ఆహ్వానించి ప్రార్ధనలు చేయించగా రెండు రోజుల్లోకి స్వస్థత చేకూరింది. హల్లెలూయ. నాలో మంచి విశ్వాసము మొలకెత్తింది. నేను కూడా ఏకీభవించి ప్రార్ధనలు చేయసాగాను. ప్రార్ధనా సమయంలో మధ్యలోనే నా భర్త ఆటంకపర్చి నన్ను కఠినముగా కొట్టి బాధించి, ఇక ఎన్నడూ యింట్లో ప్రార్ధనలు చేయరాదని శాసించారు. నన్ను క్రూరంగా బయటకు నెట్టివేసి తలుపులు వేసేవారు. నాకు క్రీస్తు శక్తిపై పూర్తి నమ్మకం కల్గింది. నా భర్తకు తెలియకుండా రహస్యంగా ప్రార్ధనా మందిరానికి వెళ్లుట కారంభించాను. మరనాతా విశ్వాస సమాజం నిర్వాహకులైన మోజెస్ చౌదరిగారి ఆరాధనలలో



పాల్గొని వారిబోధల ద్వారా బైబిలు గూర్చి క్రీస్తు సువార్తను గ్రహించుట కారంభించాను. నాకు సరియైన చదువు లేదు. అతికష్టంమీద బైబిలు చదివి అర్ధము చేసికొనుటకు దేవుడే సహాయము చేసేవారు. ప్రభువు నాకు కలలలో జరగనున్న విషయాలు తెలియజేసేవారు. నా అల్లుడు కడుపులో ప్రేగులలో వ్యాధి తట్టుకోలేక మరణం కోరేవాడు. నాకు కలలో చెరువులో పడి చనిపోయినట్లు, ఆ మరణం కేవలము సైతాను శక్తితో అణచివేసి చంపినట్లు చూపించారు. నేను ఆ విషయము గ్రహించుకోలేదు. కొద్ది రోజులలో నీళ్ళలో పడి మరణించారు. ఆయన మరణం ం నా కుమార్తె జీవితం నాకు భారమైనది. వాళ్లబ్బాయి 10వ తరగతిలో నున్నాడు. పాప, 6వ తరగతి చదువుచుండేది. నా బాధలన్నీ మర్చిపోవాలంటే దేవుని సన్నిధి మందిరంలో ప్రార్ధనలు నెమ్మది కల్గించేవి. ప్రార్ధన చేయుటలో వెనుకబడలేదు. ఒకసారి దర్శనములో మా అక్కయ్య కుమారుడు కన్పిం చాడు. అతను అమెరికాలో న్యూజెర్సీలో నివసించుచున్నాడు. అతని వల్ల నేడు అమెరి కాలో డబ్బు సంపాదించే ధన్యత దేవుడిచ్చారు. యీ అనుభవాన్ని చాలా స్పష్టంగా ముందే చూపించారు. "పెద్దమ్మా, ఎంతకాలము నీవీరీతిగా ఆర్ధికముగా ఇబ్బంది పడతావమ్మా, నా చేనిలో పరిగె ఏరుకో. ఇదిగో యీ గంప తీసుకో." అన్నాడు. పరిగె అనగా పంట కోయగా మిగిలిన పనలు. పేదవారు ఏరుకొనుటకై ఉంచే పంట. అతనికిచ్చిన గంపకు చిల్లు వుంది. పరిగెపంటంతా జారిపోయేది. ఏదీ మిగిలేది కాదు. కలలో యిది కారపోతుంది. గంపకు అతుకు వేస్తానన్నాడు. అదేకలలో మా బంధువు ఒకాయన నాపరిస్థితిని గమనించి, "అమ్మా, దుర్గా, నీ గంపకు రంధ్రాలన్నీ పంట నిలవనీయుట లేదు కదా! క్రొత్త గంప కొనిస్తాను. నా దగ్గరకు రామ్మా!" అని చాలా ఆప్యాయంగా ఆహ్వానించారు. నేను ఆయనను సమీపించుటకు వెళ్ళు మార్గమంతా గొప్ప వెలుగుతో నిండి ఉంది. గంపనిండా ధాన్యముంది. నేనంత ప్రకాశవంతమైన కాంతిని ఎన్నడూ చూడలేదు. ఆరోజు మందిరములో వాక్యధ్యానములో నేనే మార్గము. సత్యము, జీవము, మీకు వెలుగై యున్నాను. యోహాను 14 : 6, మత్తయి 5 : 14 అని చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చాయి. "అక్కా, లోకానికి వెలుగైన క్రీస్తు తన్ను తాను నీకు కనపరచుకుంటున్నారు. ఎంతో గొప్ప దర్శనం నీకిచ్చారు. నీవు నీ పిల్లలు దేవుని వెలుగులో నడిస్తే మంచి జీవితమిస్తారు. దేవుడే నిన్ను ఆహ్వానిస్తున్నారు." అని చెప్పింది. అయిననూ సైతాను నాలో నిరాశను కల్గించి నా కుమార్తె వైధవ్యాన్ని, పేదరికాన్ని చూడలేక మరణించాలని ఆశించాను. నేను క్రీస్తుతో కొనసాగించుటకు సైతాను అడ్డగిస్తూ నాలో పిరికితనాన్ని కల్గించింది. ఇక ఎవరికీ చెప్పకుండా, కృష్ణానదిలో పడి చనిపోవాలని బస్సులో బయలుదేరాను. నా మనస్సులో ఎవరో బోధించినట్లుగా ఒక్కసారి నాచెల్లి జయను చూడు అని ప్రేరణ కల్గింది.

ఒకరోజు సరాసరి కృష్ణా బ్యారేజికి టికెట్టు కొని బస్సులో నుండగా ప్రేరేపించిన మాటను బట్టి మాచవరంలో బస్సు దిగుచుండగా కండక్టరు ప్రశ్నించాడు.

"అమ్మా, మీరింకా బ్యారేజ్ వరకు రాలేదు. అప్పుడే దిగిపోతున్నారేమి?" జవాబు యివ్వకుండా చాలా త్వరపడి జయ యిల్లు చేరాను. మా చెల్లి జయ మంచి విశ్వాసి. యిద్దరు విశ్వాసుల సమక్షంలో ప్రార్ధన చేసుకుంటూ కన్పించింది. వారిమాటలు విన్నాను. "మా ఆస్తంతా వరదలో కొట్టుకొనిపోయింది. హబక్కుకు చివరి వచనంలో రీతిగా అంజూరపుచెట్లు పూయకుండినను, ద్రాక్ష చెట్లు ఫలించకపోయిననూ, నా దేవునిలో ఆనందిస్తాను. నా కాళ్ళు లేడికాళ్ళుగా చేసేవాడు నా దేవుడే అని ఆనందంగా పాటలు పాడుట నన్ను ఆశ్చర్యపర్చింది.

నా మనస్సులో ఎవరో చెప్పుచున్న మాట ఒక్కటే, "అమ్మా, దుర్గా, వీరిద్దరి కంటె ఎక్కువ శ్రమలు గ్రహించావా? చావు మార్గం కాదు. నేనే నీ మార్గాన్ని, గమ్యాన్ని. తిరిగి యింటికి వెళ్ళిపో." నన్ను వెంబడించి రక్షించుచున్న క్రీస్తే నాలో వివేకాన్ని కల్గిస్తు న్నారని గ్రహించాను. నా మనస్సులో అలజడి తగ్గి కాస్త నమ్మకమైన మనస్సుతో ఆలో చిస్తూ, మౌనంగా నిష్క్రమించాలని బయలుదేరాను. నన్ను మా చెల్లి జయ గమనించి "అరె, అక్కా, చెప్పకుండా వెళ్తున్నావేమి? అని ప్రశ్నించగా ఏమీ మాట్లాడలేదు. త్వరపడి యిల్లు చేరాను. యీ రీతిగా మరణం నుండి నా ప్రభువే నన్ను రక్షించారు. హల్లెలూయ.

లోతైన క్రైస్తవ విశ్వాసం : మరణం నుండి అద్భుతంగా సంరక్షించిన క్రీస్తుకు మనసారా కృతజ్ఞత చెల్లించాను. క్రీస్తు సువార్త సుస్పష్టంగా గ్రహించి బాప్తీస్మముకై సిద్ధపడ్డాను. పేతురు సందేశంను బట్టి నమ్మి రక్షణ పొంది బాప్తీస్మం ద్వారా పరిశుద్ధా త్మను వరం పొందాలి. అది ప్రతి క్రైస్తవుని కర్తవ్యము. ఆయన ప్రేమ, త్యాగము, మన పాపముకై ఆయన కార్చిన రక్తధారలు మనకు విముక్తినిచ్చి నిత్య జీవవారసుల్ని చేస్తుందని దృఢంగా నమ్మాను. 2006 సంవత్సరము జనవరి నెలలో బాప్తీస్మమం ద్వారా క్రీస్తు సంఘంలో చేరాను. నా జీవితాంతము క్రీస్తుకు సాక్షిగా బ్రతకాలని నిశ్చయించుకున్నాను. నాకెన్నో మేలులు చేసిన క్రీస్తును ఆత్మతో సత్యంలో నీతిలో జీవించాలని అనుదినము ప్రార్ధన చేసుకుంటున్నాను. ఆయనను పోలి నడుచుకుంటూ ఆయన సద్గుణాలన్నీ అలవరచుకొని, ఆ క్రీస్తు ప్రేమకు సాక్షిగా నా అనుభవాన్ని సాక్ష్యంగా వ్రాయాలని, జీవ జల వూట వలె నాతో ప్రభువు ప్రేరేపించిన అమూల్య భావాలన్నీ బయలుపర్చి అనేక అవిశ్వాసులకు నా దీన సాక్ష్యము ఆశీర్వాదకరంగా మారాలని ఎంతో ప్రార్ధన చేసి యీ సాక్ష్యము మీకందిస్తున్నాను. విగ్రహాలు పూజించే అన్యురాలైన నేను నా పేదరికం, వ్యాధి బాధల ద్వారా క్రీస్తు నన్ను వెదకి రక్షించి దర్శనాలిచ్చి రక్షణనిచ్చినందుకు



దేవుని స్తుతిస్తున్నాను. నేను వ్రాయు యీ సాక్ష్యానుభావాలన్నీ విరిగినలిగిన హృదయంతో, వినయ విధేయలతో వ్రాస్తూ, అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండి, క్రీస్తు తెలియని వారంతా క్రీస్తే నిజమైన దైవమని నమ్మాలని నా ఆకాంక్ష. బాప్తీస్మము పొందాక నేను నిత్య జీవముకై నిరీక్షించుచు,పరలోక భాగ్యముకై నిరీక్షిస్తున్నాను. ప్రార్ధన చేయుటలో మెళకువలు సరిగ్గా తెలియనపుడు, వాక్యము చదువుట ద్వారా ధ్యానించుట ద్వారా ప్రభువే ఉచ్ఛరింపశక్యము గాని మూల్గులతో ప్రార్ధించుట ప్రభువే నేర్పిస్తున్నారు. నా జీవితంలో క్రొత్తమలుపుగా నూతన ఉతత్సాహము, శాంతి నాలో కల్గాయి. కష్టాల చీకటినుండి కన్నీటి లోయల నుండి, జిగట గల దొంగ ఊబినుండి నేను వ్రాయు యీసాక్ష్యానుభవాలన్నీ విరిగి నలిగిన హృదయంతో, వినయ విధేయలతో వ్రాస్తూ, అనేకులకు ఆశీర్వాదనకరంగా ఉండి, క్రీస్తు తెలియని వారంతా క్రీస్తే నిజమైన దైవమని నమ్మాలని నా ఆకాంక్ష. బాప్తీస్మము పొందాక నేను నిత్యజీవముకై నిరీక్షించుచు పరలోక భాగ్యముకై నిరీక్షిస్తున్నాను. ప్రార్ధన చేయుటలో మెళకువలు సరిగ్గా తెలయినపుడు, వాక్యము చదువుట ద్వారా ధ్యానించుట ద్వారా ప్రభువే ఉచ్ఛరింపశక్యముగాని మూల్గులతో ప్రార్ధించుట ప్రభువే నేర్పిస్తున్నారు. నా జీవితంలో క్రొత్తమలుపుగా నూతన ఉత్సాహము శాంతి నాలో కల్గాయి. కష్టాల చీకటి నుండి కన్నీటి లోయల నుండి, జగట గల దొంగ ఊబి నుండి నన్ను లేవనెత్తి సమృద్ధి జీవితంలో నిలబెట్టి కన్నీరుపన్నీరుగా చేసారు. నూతన మార్గాలు తెరువబడ్డాయి.

అమెరికా ప్రదేశము: గతంలో ప్రభువు దర్శనంలో నా దగ్గరకు వచ్చి పరిగెఏరుకో పెద్దమ్మా అని చెప్పి ఆహ్వానించిన అక్కయ్య కుమారుడు అమెరికాలో నుండగా తన 11 సంవత్సరం వివాహం తర్వాత దేవుడు దీవించి సంతానమిచ్చారు. అమెరికాలో పిల్లల పెంపకానికి నాని కావాలని ఆశించారు. ఆరోజుల్లో నా ఆర్ధిక యిబ్బందులు తీరాలంటే అమెరికాలో పసిపిల్లకు సంరక్షకురాలిగా వెళ్తే నా కుమార్తె ఆర్ధిక ఇబ్బందులకు సహాయం దొరకుతుందని ఆశతో నేనువచ్చి సహాయపడతాను. బాబూ, అని అమెరికా వెళ్లుటకు యిష్టపడ్డాను. డిసెంబరులో అమెరికాలో అక్కయ్య కుమారుడు ఇండియా వచ్చి 2007 ఫిబ్రవరిలో వీసా ప్రయత్నించి, స్వంత బంధువైన నన్ను అమెరికా వెళ్ళుటకు అవకాశమిచ్చారు.

ఎన్నిక లేని నన్ను దూరప్రాంతమైన అమెరికాకు విమానంలో ప్రయాణం చేయు ధన్యతతో పాటు నా బిడ్డలకు ఆర్ధిక సహాయం చేయు కృపకై నన్ను సిద్ధపర్చారు. దేవునిలో ఏకాంతముగా గడిపి ఆత్మీయంగా మేలు పొందే అనుభవం గొప్పది. వాక్య ధ్యానం ప్రార్ధన నాకు తోడుగా ఉండేవి. నాలో గొప్ప శాంతి నెమ్మదితో క్రీస్తు ప్రేమ అనుభవించాను. నా బంధువులంతా

అన్యులుగానే ఉన్నారు. వారికి ఈ క్రీస్తు ప్రేమను తెలియజేయాలనే తపనతోనున్నాను. అన్యదేవతల పూజలన్నీ వ్యర్థము. దానధర్మాలు వ్యర్థము సమస్త ఐశ్వర్యము. క్రీస్తు లేనిచో వ్యర్థము.

నా సాక్షి జీవితము : వ్యక్తిగత సాక్ష్యము విశ్వాసికి కొండంత బలాన్ని ఆత్మీయశక్తిని స్తుంది. అని గ్రహించాను. అమరికాలో నేను పరిచర్య చేస్తున్న గృహస్తులు కొందరు విశ్వాసులతో కలిసి ప్రభువాక్యాన్ని ధ్యానించుట ప్రార్థించుట నా భాగ్యమని భావిస్తున్నాను. నూతన విశ్వాసుల పరిచయం లభించింది. దేవుని వాక్యం చదువుటకు నాకు చదువు రాదు గానీ ప్రతి అక్షరాన్ని గుణించుకొని చదువుట నేర్చుకోగల్గాను. రెండవసారి 2009 సంవత్సరము రెండవసారి కూడా అమెరికా సెప్టెంబరులో వెళ్ళాను. యీ అనుభవాలెన్నో ప్రభువే నా కందించగా గతంలో మా తల్లి మాగూర్చి చెప్పిన మాటలు జ్ఞాపకం వస్తాయి.

"అమ్మా, మీరు చివరి సంతానంగా ఆడపిల్లలుగా పుట్టారు. ఆస్థి పోయింది. మీకు చదువు లేదు. మీరు బాగా బ్రతికి ఆనందంగా ఉండుట చూడాలంటే ఏమీ పనికిరాని వారిగా నిలిచారు. మీరెల బ్రతుకుతారోనని బెంగగా ఉంది" ఆమె దుఃఖపడేదిగానీ, అమ్మానాన్న ప్రేమలు మించిన ప్రేమగల మాప్రభువు ఆమె గ్రహించలేని గొప్ప జీవితాన్ని మాకిచ్చారు. నిజదేవుడై మార్గము సత్యము జీవమై నిత్యజీవానికి నడిపిస్తున్నారు. అశాశ్వతమైన ఆస్తిపాస్తులు లేకపోయినా అష్ట ఐశ్వర్యము కల్గిన ప్రభువు నందు పరమానంద భరితులమై సాగిపోవుచున్నాము మా పెద్ద చెల్లి లక్ష్మికి యిద్దరు సంతానము. ప్రవీణ్ పేరు గల అబ్బాయి చార్టెడ్ అకౌంటు (సి.ఎ.) చదివాడు. రక్షణ . స్థిరత కల్గి దేవుని పిలుపు అందుకొని విధేయుడై దేవుని స్వరము ద్వారా హిందూ పురంలో ఎక్కువ అన్యులు గల ప్రాంతంలో సేవా భారమిచ్చి సువార్తికునిగా నిలిపారు. 4 సంవత్సరాలుగా ఎన్నో శ్రమల కోర్చి కాలినడకతో అనేక గ్రామాలు తిరుగుచున్నాడు. సువార్త ప్రకటించు పాదములు ఎంతో సుందరమైనవి. అట్టి ధన్యత పొందాడు. నా చెల్లి నేను నా కుటుంబము యెహోవానే సేవిస్తామని నిర్ణయంతో సాగిపోవుచున్నారు. మరొక చెల్లి జయ నన్ను ప్రభువు ప్రేమకు ప్రోత్సహించినది. ఆమె నేడు మరనాతా సమాజ మందిరములో ప్రముఖ గాయకురాలిగా శ్రావ్యమైన గొంతుతో దైవపరిచర్య కొనసాగించుచున్నది. ప్రతిదినము గృహదర్శనమయి, ప్రార్థన కూడికలు కల్గియుండి ఆత్మల భారంతో ప్రభుసేవలో తరిస్తుంది. తన యిద్దరు బిడ్డలు బైబిలు కాలేజీలో తర్ఫీదు పొంది బైబిలు పాఠశాలలో లెక్చరర్లుగా బైబిలు బోధనలో నున్నారు. వారంతా సంతృప్తిగల భక్తిజీవితంలోనే ఉన్నారు.

నా విధవరాలైన కుమార్తె బిడ్డలలో ఒకరు ఇంజనీరింగు చదువుచున్నాడు. పాప,



యింటరులో ఉంది. దేవుడు మా జీవితాల్ని మెరుగుపర్చారు. మా పాడిపంటలు దీవించగా అధికరాబడి నిచ్చారు. దేవుడే పోషించి, అప్పులు తీర్చి యితరులకు అప్పిచ్చు వారిగా మార్చాడు. అమెరికాలో నేను పరిచర్య ద్వారా పొందిన సొమ్మువల్ల కూడా దేవుడే ఆర్థికంగా ఆదుకున్నారు.

నిజదేవుని వెదకు వారికి ఏమీ కొదువలేదు. ఆయనే కాపరిగా మేపరిగా ఇమ్మానుయేలుగా ఉంటారు. మంచి వ్యక్తుల పరిచయాలనిచ్చారు. అమెరికాలో నాకు సహకారాన్నిచ్చిన డాక్టరు ప్రభాకర్ గారి భార్య హవీలా గారు యిద్దరూ గొప్ప విశ్వాసులు. మరనాతా సమాజానికి అభిమానులు. సన్నిహితులు. వారి స్నేహితులైన డాక్టరు కేరీగారు సతీమణి డాక్టరు సుమ. దైవజనులైన జోసెఫ్ క్రిష్టఫరు గారి అమ్మాయి బిడ్డలకు పరిచర్య చేయుటకు నన్ను నియమించారు. మొదటిసారి అమెరికా ప్రదేశంలో నా అక్కకు మారుదు రాజా సహకారమిచ్చాడు. నేడు వీరివల్ల నేను అమెరికాలోనున్నాను. దేవుడు వీరిని నిండుగా మెండుగా దీవించాలని కృతజ్ఞతలో దైవాన్ని ప్రార్థిస్తున్నాను. వీరి పరిచయముతో స్వర్ణకుమారిగారు, రమ శ్రీనివాస్‌గారు కుటుంబంతో పాటు ఆనీ, పాల్ ప్రవీణ్ గారు, వీరి గృహాల్లో నెలకొకసారి ప్రార్థనా కూడికలు ఆహ్లాదంగా కొనసాగాయి. వీరిని బట్టి పుస్తక రచనలు చేయుచూ అన్యులు క్రీస్తును ప్రేమించుటయందాసక్తి గల గ్రేస్ విజయమ్మ గారి పరిచయం ద్వారా నా యీ సాక్ష్యాన్ని మీకందించే ధన్యత ఆ ప్రభువు నాకిచ్చారు. క్రీస్తు సేవలో 5 రొట్టెలు రెండు చేపలను ప్రార్థించి విరిచి పంచిపెట్టగా దీవెన పొందిన రీతిగా మా కుటుంబము గూర్చిన నా సాక్ష్యమును దేవుడు విరిచి దీవించి అనేకులకు ఆశీర్వాదంగా ఉండాలనే నా దీనప్రార్థన. నిండు మనస్సుతో కన్నీటితో ప్రభువునును వేడుకొంటున్నాను. కన్నీటి లోయలో కష్టాల ఊబిలో కీర్తించి పాడు ధన్యతనిచ్చారు. ఆమెన్.

ముగింపు : నా అనుభవాల్లో నేర్చుకున్న ఆత్మీయ సత్యాలు వివరించాలని ఆశిస్తున్నాను. గతంలో మా తాతగారు పురాణాలు నందు ప్రావీణ్యతతో బోధించేవారు. నిప్పులాంటి కుటుంబంలో జన్మించి నన్ను క్రీస్తే దేవుడని నిప్పులాంటి నిజాన్ని కనుగొన్నాను.

1. బైబిలులో క్రీస్తు మానవావతారిగా జన్మించుట మర్మమైన నిజము. ఏ బేధము లేదు. మనుష్యులందరూ దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారనేది నిజము. అసలు మానవుడు పాపము చేయుటకు కారణము దురాశయే. దీనివలననే శోధనలు కల్గుతాయి. అందువల్ల మరణం లభిస్తుంది.

యాకోబు 1 : 14 రోమా 1 : 18 ఈ దుర్నీతి సత్యమును అడ్డగిస్తుంది. మనిషిలో స్వార్థము నిజమైన ప్రేమను చంపేస్తుంది.

ఈ దుష్టభావాల పట్ల జాగ్రత్తవహించాలి. రాతివిగ్రహాలు జీవము లేనివి. విగ్రహారాధన పాపము. అక్షయుడైన దేవుడొక్కడే. దేవుని యందు భయభక్తులు కల్గియుంటే దేవుడే జ్ఞానమిస్తాడు.

(యాకోబు 1:5) జ్ఞానము కొదువగా ఉంటే దేవుడే ఇస్తానని వాగ్దానము చేసాడు.

1 కొరింథి 1 : 29 : జ్ఞానులను సిగ్గుపరచుటకు నా వంటి వెఱ్ఱివారిని ఏర్పరచు కుంట ారు. బలవంతులను కాక బలహీనులను, నీచులను తృణీకరింపబడిన వారే దేవునికి కావాలి. ఎన్నికలేని ఘనత లేని పాత్రలను ఘనపర్చు దేవుడు నా క్రీస్తు అని నా అనుభవం. గతంలో శక్తి లేని మట్టి రాయి విగ్రహములను పక్షులు, చెట్లు, జంతువులను ప్రతిమలుగా చేసుకొని దేవుళ్ళగా పూజించి నిజమైన సృష్టికర్తకు బదులుగా సృష్టిని పూజించాను. నరకపాత్రులను పరలోక వారసులను చేయుటకు ఏ పాపము లేని క్రీస్తు శరీరధారిగా జీవించి రక్తం చిందించి విమోచన కల్గించారు.

2. దేవుడు స్వయంభువుడు. ఆత్మస్వరూపి. పరిశుద్ధుడు, ప్రతి పాపానికి అతీతుడు. వున్నవాడు, అనువాడై యుండి, జగత్తును ఉత్పాదించి, సకలైశ్వర్యములనిచ్చు దేవుడు అని బైబిలు చదివి తెలుసుకున్నాను. "దేవా, నీవు నేర్పిన వాక్యానుసారమైన జ్ఞానము పొందుటకు నేనేపాటి దానను? నా తోబుట్టువులేపాటి వారు? మా హృదయాలన్నీ నీ గూర్చి స్తుతి గానం చేస్తూ ఉల్లసిస్తూ గంతులు వేస్తున్నాయి. మాకీ ధన్యతనిచ్చిన నీకే స్తుతి ఆరాధన వందనములు సమర్పిస్తున్నానని ప్రార్థిస్తాను. దావీదు చెప్పినట్లు మా జిహ్వ ఫలములతో స్తుతియాగము చేస్తున్నాను. హల్లెలూయ. సమస్తముఆయన మూలముగా కల్గింది. వాక్యరూపంలో మనతోనే ఉన్నారు. ఆయనలో జీవముంది. ఆ జీవము వెలుగై అంధకారములో, పేదరికములో అజ్ఞానములోనున్నవారిని వెదకి రక్షించి క్రీస్తే వెలుగై ప్రకాశిస్తున్నారు.

3. అక్షరము అనగా క్షరము కానిది. అనగా నశించనిది. దేవుని వాక్యము అమత్తరము మొదటి అక్షరము ఓంకారము. అదే దేవునియందు వాక్యముండెను. అక్షరము బీజము. దేవుని నుండే వచ్చింది. తస్యవాచకః ప్రణతః అనగా "ఓం" యిదే ఈశ్వరుని నామమని యుగదర్శనమందు పతంజలి వ్రాసెను. ఆదిలో శబ్దముండెననగా అదే ఓంకారము అని హిందువుల సిద్ధాంతము. శబ్దము వాక్యమనియు, మంత్రము గురువనియు, వాక్య స్వరూపుడు, శబ్ద స్వరూపుడు ఒక్కరే. అదే దేవాదిదేవుడు, క్రీస్తు ఒక్కరే. నిజ రక్షకుడు. ప్రపంచము సదా పాలించు. క్రీస్తు శకములో నున్నాము. రాముడు కృష్ణుడు శకములో లేము.

శ్లోకము : ప్రణవం సర్వమూలం.
ప్రణం పాపాక్షమార్ధకం.
ప్రణం మంతబీజే ఔనపిప్రణవం, ప్రణవం.

దీని అర్ధము సర్వమునకు మూలములైన పాపములను హరించునది బీజము నగు ప్రభావమునకు నేను నమస్కరించుచున్నాను. ఓంకారమగు ప్రణవమైయున్న శబ్దబ్రహ్మమే బ్రహ్మమని వేదము తెలియజేస్తుంది. నిజసత్యము చెప్పు బైబిలునందు ఆదియందు వాక్యముండెననియు వాక్యస్వరూపుడుగా దేవుని గూర్చి తెల్పుతుంది.

యెషయి 45 : 4-7 : నేనే యెహోవాను. నేను తప్ప ఏ దేవుడును లేడు. నేను వెలుగు సృష్టించువాడను. నిజదేవుడు క్రీస్తే. శ్రీకృష్ణుని సాక్ష్యములో వెలుగును వెదజల్లెడి శ్యమంతకమణిని ధరించుటకు నేను యోగ్యుడను కాను. సుతులతో కూడి సంసారము చేసే వారెవ్వరూ భూమిని పాలించలేదు. నేను వెలుగును ధరించుటకు యోగ్యుడను కానని చెప్పాడు. క్రీస్తే యోగ్యుడై గ్రంథము విప్పునని యోహాను భక్తుడు ప్రకటన గ్రంథములో వ్రాసాడు. యజుర్వేద మంత్రాలల, సమస్త జగత్తును ఉత్పాదించి సకలైశ్వర్యములిచ్చువాడు. స్వీకరించుటకు శ్రేష్టమైన యోగ్యుడు. పరిశుద్ధుడై యుండాలి. అట్టి పరిశుద్ధుడు క్రీస్తే. పాప పరిహారార్ధము బలియైన క్రీస్తు నిజరక్షకుడు. నిత్య జీవమునకు మార్గము చూపువాడు. ఓంకార స్వరూపుడు. రక్షకుడైన యేసుక్రీస్తు మాత్రమేనని నమ్మాలి. హల్లెలూయ.

3. సామవేదములో, అవతారంగా కన్యక గర్భమందు పశువులశాలలో జన్మించు నని ఉంది. ఆత్మ ద్వారా పుట్టును. గనుక కుమారుడు అనబడును. దేవుడు సగము, మర్త్యుడుగాను, సగము అమర్త్యుడుగాను, దైవత్వము మానవత్వం ఆయన యందు కల్పించాలి. అదే బైబిలు సత్యము. యెషయా తెల్పారు.

యెషయి 9 : 6 : "బైబిలు వాక్యమే అన్నిటికీ ఆధారము కావాలి. దానిని నమ్మినచో పరలోకం చేరగలము. యేసును కల్గియుంటే సంతోషము. ఆరోగ్యము శాంతి లభి స్తుంది. మన ఆత్మలకు ఆహారము జీవాహారమైన వాక్యము వల్ల నిత్యజీవము లభిస్తుంది.

ఎన్నో శ్రమలు వేదనలు, లేమిలో నన్ను ఆదుకొని రక్షించిన క్రీస్తు నాకు అండ, ఆశ్రయ దుర్గమై, తండ్రిగా ఏమీ తోచని అసహాయతలో స్నేహితునిగా సమయోచిత సలహాలనిచ్చి నడిపించు క్రీస్తు నా ఆరాధ్యదైవము.

చదువు నేర్పించి గురువుగా నిలిచారు. అద్భుతమైన ఆశ్చర్యకరుడైన దేవుడైన క్రీస్తును స్వీయ రక్షకునిగా అందరం స్వీకరించి ఆయననే వెంబడించాలని నా ఆశ. పరలోక వారసులముగా నిత్యానందంలో పరలోకము నా దేశము. పరదేశిని యిలలో అన్నట్లు జీవించాలి. అట్టి ధన్యత మనకందరికీ దేవుడే యివ్వాలి. నా వాళ్ళంతా నిజరక్షకుని నమ్మాలని ప్రార్థించండి.

"మాదు జీవమై యున్న రక్షకుడు ప్రభు యేసే." హల్లెలూయ. మీకు ప్రభువు ఆశయదుర్గంగా ఉండాలని ప్రార్థిస్తూ ప్రభువు నందు దీన సోదరి. దుర్గ.



## 26. అనాధగా అభాగ్యురాలుగా నున్న నన్నుక్రీస్తు ఆదరించారు.

- వ ద్మ

డి.వి.

యాకోబు. 7:8 సహోదరులారా, ప్రభువు రాకడ వరకు ఓపిక కల్గి యుండండి. విలువైన మీ భూ ఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనచ్చు కదా! ప్రభుని రాకడ సమీపిస్తోంది. మీరు ఓపిక కల్గి యుండి మీ హృదయములను సిద్ధపరచుకొనుడి.

1.బాల్యము :-

నా పేరు పద్మ, మా నాన్నగారి పేరు మన్నెం అయ్యన్న, అమ్మ పేరు నాగేశ్వరమ్మ. మేము నలుగురము ఆడవారిగా కష్టాలు పడడానికే పుట్టాము. మా నాన్నకు త్రాగుడు, పేకాట అనే వ్యసనాలున్నాయి. నేను యింటికి ప్రథమ పుత్రికను. చిన్నప్పుడే అమ్మను వదలి నాన్న విడిచిపోయారు. మేము అమ్మమ్మ తాతయ్య, మావయ్యల సంరక్షణలో పెరిగాము. వారికి నా తల్లిపై అపారప్రేమ. రక్తబంధము విలువైనది. ఆపాశం వల్ల కూలిచేసి కష్టపడి మమ్ము పెంచారు. ప్రేమగల బంధువులుగా వున్నారు. నన్ను ఎనిమిదవతరగతి వరకు చదివించారు. అమ్మ స్పిన్నింగు మిల్లులో కష్టించి పనిచేసి మమ్ము ఆదుకుంటున్న రోజుల్లో నేను చదువు ఆపివేసి అమ్మలో కూలీపనికి వెళ్ళేదాన్ని అది ప్రత్తి(ఎళిశిశిళిదీ)మిల్లు గనుక ఆ వాసనలు ఘాటు పడలేదు. ఉబ్బస వ్యాధి సోకింది. డాక్టరు ఖర్చులు కావాలంటే మళ్ళీ పనిచేయండి అన్నారని మరొక సంవత్సరము అతి కష్టంగా బాధలోనే పని చేసికున్నాను. నా అమ్మ 20 సుదీర్ఘ సంవత్సరాలు మిల్లుపని చేసి మాకు లోటు లేకుండా చూచుకుంది.

2. క్రీస్తుతో పరిచయము :- (యాకోబు ఐ: 15 )

మా నాన్నకు క్షయవ్యాధి కల్గుట వల్ల డాక్టర్లకు డబ్బు యివ్వలేని పరిస్థితులలో ప్రక్కనున్న క్రైస్తవ విశ్వాసులు మమ్ములను ప్రార్థన ద్వారా స్వస్థత వుండని క్రీస్తును నమ్ముకోమని సలహాయిచ్చారు. సంఘం ప్రార్థిస్తే పౌలు సీలలు, పేతురు గొప్ప విడుదలను, జైలునుండి పొందుట, విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపర్చుట హిజ్కియా కన్నీటి ప్రార్థన (బతికే



జీవితకాలం పెంచబడుట విన్నాము) కేవలము 100 రోజుల్లో మా నాన్నకు సంఘప్రార్థన ద్వారా స్వస్థత కల్గింది. చాలా మంది ఆర్థిక అవసరాల్లో, రోగాల్లో ఉద్యోగం కోసం మాత్రమే దేవునిని సేవించి, పనిపూర్తయిన వెంటనే కృతఘ్నులుగా మిగిలిపోతురు. మీ నాన్న అట్టివాడే. అమ్మమ్మ మాత్రము విశ్వాసిగా మిగిలింది. నాకు విగ్రహపూజలు చేసే అలవాటు చొప్పున ఉపవాసాలు పూజలు చేస్తూన్నాము. చవితి రోజు కార్తీకమాసం పౌర్ణమి, ఏకాదశిలో జాగారాలు చేస్తూ శివాలయంలో ప్రదర్శనలు చేస్తూ చలిలో తిరుగుట వల్ల ఆయాసం వచ్చింది. అయిన పూజలు మానలేదు. ఆ తర్వాత నాకు యవ్వన దిశలోలోకాశలుండేవి. నవలలు చదువుట, సినిమాలు చూచుట కారంభించాను. నన్ను యిల్లు వదిలి ఎక్కడికీ పంపేవారు కాదు.

3. వివాహ జీవితము – కష్టాలు :

నాకు నా 16వ ఏట కట్నము యివ్వలేని పరిస్థితిలో చదువు లేని వ్యక్తితో పెండ్లి చేసారు. 10 వేల కట్నంతో మా మేనమామ సినిమా రీళ్ళు త్రిప్పే మెరటు వ్యక్తితో పెండ్లి చేసాక నా కష్టాలు ఆరంభమయ్యాయి. పుట్టింటివారే సరుకులు యిచ్చి ఆదరించేవారు. అత్తయింటివారింట్లో పూజలు చేసేవారు. నేను వారితో ఏకీభవిస్తూ త్రిమూర్తుల నోము చేసేదాన్ని అందరి జంటలు కూర్చుని ఒక మర్రిచెట్టు చుట్టూ త్రిమూర్తుల పటము పెట్టి , పట్టుచీరలు కట్టుకొని పూజ చేసేదాన్ని. నాగుల చవితి రోజు దూరప్రాంతమైన అత్తగారిల్లు విడిచి పాలు పోయడానికి పుట్టలో పాముకు నమస్కరించడానికి అమ్మగారిల్లు చేరి ఆ పుట్టమీద పెట్టిన అరటిపండు తిన్నాక గర్భవతినయి బాబుపుట్టినందున నాగఫణింద్ర అని పేరు పెట్టాము. ఏ సమయంలో ఏ పూజలు చేయాలో అన్నీ చేసేదాన్ని. ఆ తర్వాత కొన్ని కుటుంబాలు కలసి భద్రాచలంలో అశ్వాపురంలో కాపురం చేసాను. నా భర్త వ్యవసాయము చేయుట కారంభించండని అందరూ సలహా యిచ్చినను తిరిగి సినిమా హాలు రీళ్ళు పనిలో చేరారు. నా బాబు అమ్మ దగ్గరుండగా పాప నాతో ఉండేది. నా కష్ట పరిస్థితి చూచి మా వూరి వారంతా దిగులుపడి "ఏ పాపం చేసావో నీ భర్తవంటి దరిద్రుడను పొందావు". వాడు నిన్ను పొందుట వాడిభాగ్యం అనేవారు. నా సహనం చూచి నా చెల్లెలు వివాహము అత్త గారి బంధువులే చేసికున్నారు. నా తల్లి మమతలమూట. సహనశీలి. కష్టాల్లో కృంగి పోరాదు బంతిలాగ క్రిందపడ్డా పైకి లేవలమ్మా, యీ లోకంలో ఆడవారి కన్నీరు తుడుచుకోవాలంటే స్వంతవారు నీతో ఎల్లప్పుడు ఉండుట సాధ్యంకాదు. నీ కన్నీరు నీవే తుడుచుకోవాలి. కష్టాల్లో పాఠాలు నేర్చుకో. గుట్టుగా సంసారం చేసికో. భర్త అనర్హుడైనా భార్యకు శిరస్సు గనుక లోబడి జీవించు యీ మాటల్ని ఆచరిస్తూ గుట్టుగా ఉండి తనస్థితిలో వున్నట్లు బ్రతికాను. ఆ దుఃఖ పరిస్థితుల్లో నాకు దగ్గు, ఆయాసం ఎక్కువై పిల్లలను

పెంచుటకు చాలా శ్రమపడవలసిరాగా, ఈ హీనబ్రతుకు ఎందుకు? ఎవరికీ ప్రయోజనకరంగా లేనుకదా! అని భావించి మరణించాలని ఆశించాను. లేచి కరంటు తీగపట్టుకొని చనిపోవుటకు ఆశించి లేచి నిలువబడలేని నీరసం ఆవరించింది. నోటిలో కళ్ళి అసహ్యంగా ఉన్నందున ఎవరైన నన్ను చూచి అసహ్యించు కోకముందే చావాలని ఆలోచనలో నుండగా ఎదురింటిలో నర్సు నా స్థితిగతి చూచి జాలితో ఇంజక్షను ఇవ్వాలని వచ్చింది. అవి దేవుని దూతగా నా మరణం తప్పించుటకు దేవుని ఆదేశంలో వచ్చినట్లు తర్వాత గ్రహించాను. ఆ నర్సును కౌగిలించుకొని, అమ్మా నాకు బ్రతకాలని లేదు. చచ్చిపోనీయి అన్నాను. ఆమె మౌనంగా నిలిచింది. బైబిలు మాటలు ఏమీచెప్పకుండా ఒక బైబిలు నిచ్చి చదువుకో అంది.

4. క్రీస్తును నమ్ముట :- ఎన్నోమందులు వాడాను. డాక్టర్లు, దేవతలు ఎవరూ నన్నాదు కోలేదు గాని క్రొత్తమతంలో బైబిలు చదివితే కష్టాలు పోతాయా? మంత్రాలకు చింతకాయలు రాలిపడతాయా అని బైబిలు ప్రక్కన పెట్టేసాను. కానీ ఏదో అతీత శక్తి ప్రేమలో ఆ నర్స్ చెప్పిన మాటలు పాటించే మనస్సు కల్గించగా బైబిలు తెరిచి మొదటిసారిగా జీవితంలో చూచిన వాక్యభాగము ఆశ్చర్య పర్చింది.

లుకా : - రక్తస్రావం 12 సంవత్సరాలు బాధ చివరిగా క్రీస్తు వస్త్రపు అంచుతాకి స్వస్థపడిందని చదవగానే నా స్థితి సరిగ్గా అదే. భయము, వణుకు ఆవరించాయి. ఆమె కూడా యిలాటి స్థితిలో ఎవరు? అని అడుగగా నేనే అంది - "నీ విశ్వాసమే నిన్ను స్వస్థపర్చింది" అని ప్రభువు జవాబిచ్చారు.

ఈ సారి ఈ క్రీస్తును ఆశ్రయించి చూస్తాను. స్వస్థత లభిస్తే పూజలన్నీ మానివేసి దేవుని వెంబడిస్తానని కారంభించిన కొద్ది రోజులలో నాకు స్వస్థత లభించింది. - హల్లెలూయ చర్చికి వెళ్ళుట కారంభించాను. 1997 సంవత్సరంలో దేవుడు నాతో మాట్లాడాడు.

ద్వితిమో::7:15: ఐగుప్తులోని కఠినమైన క్షయవ్యాధులన్నీ నాకు దూరపరిచావు. సర్వ రోగములు ఎరిగియున్నావు. పరమానందం కల్గింది. దీనంగా ప్రార్థించి స్తుతిం చాను. నా రోగాన్ని తీసివేసిన దేవుడు నా బాధలో శ్రమలలో తోడైయుండి "భయపడ కమ్మా, దిగులు పడకు అని ఈ లోకంలో ఎవరు చెప్పగలరు ? నేను ఆశ్రయించిన మార్గము, కేడెము, నా రక్షకుడు, స్నేహితుడు, కాపరి, నా ఆత్మీయుడుగా నన్ను బలపరిచి, స్థిరపరిచారు."

నా నిర్ణయంలో క్రీస్తును వెంబడించాను. నేను వెనుదిరుగ లేదు. నా పాపాలు బలహీనతలు సిలువచెంత నుంచి రక్షణస్థిరత పొందాను. 1998లో నాటి బాప్తీస్మము తీసికున్నాను.

యెషయా 43 : 1, 2, 3 : నాకు దేవుడిచ్చిన వాగ్దానమిదే బాప్తీస్మము తీసికొని బొట్టు వదిలాక నా భర్త కోపోద్రేకుడై నన్ను బాధించాడు. నా బట్టలు పారవేసి, నా కుమార్తెను వెంట బెట్టుకొని ఎటో వెళ్ళాడు. యిల్లు తాళం పెట్టేసాడు. ఒంటరిగా యింటి ముందు సాయంత్రం వరకూ ఉండి దేవుని మౌనంగా ప్రార్థించాను. "ప్రభువా, నేను నిన్ను నమ్మిన తర్వాత ఒత్తిడికైనా, బెదిరింపులకైనా ఆ విధేయత చూపేది లేదు." విధేయతలో జీవిస్తాను నా జీవిత కాలమంతా నీ మహిమను హర్షించి కీర్తిస్తాను. అని ప్రార్థించాను. ఆ రాత్రి నా భర్త యిల్లు చేరారు. నా ప్రార్థనకు జవాబుగా కాస్త మొత్తబడిన హృదయంతో "సరేలే పలికా రా" అన్నారు. నాకు ఎదురు మాట్లాడాలన్నా, గొడవలన్నా చాలా భయం. క్రీస్తు కూడా తన దూషించిన వారి ఎదుట వధకు తేబడిన గొర్రె పిల్ల వలె మౌనంగా వున్నారు. నేను ఏ పాటి దానను? నేను ఆత్మీయుగా భక్త సింగుగారి సహవాసంలో ఎదిగాను. కాని ఒకసారి నా స్వంత నిర్ణయంలో దేవుని సంప్రదించకనే యిల్లుకొని అప్పుల పాలయ్యాను.



దేవుని ఆలోచనలు మన ఆలోచనలకు భిన్నమైనవిగాన యిల్లు తిరిగి అమ్మివేసాను. యీ పరిస్థితిలో మా పుట్టిల్లు చేరాను నా భర్త వ్యవసాయం ఆరంభిం చాడు. చెల్లెళ్ళ పెళ్ళిళ్లు అయ్యాయి. మా నాన్న పెన్షన్‌తో బ్రతుకుచుండగా ప్రభువు దశమ భాగము దేవునికే యివ్వాలని నేర్పారు. దేవునికిచ్చి శోధించమన్నారు. మనము అపరాధముల చేత చచ్చినవారమై యుండగా తన రక్తము బొట్టు చివరివరకు కాల్చి స్వకీయులుగా మార్చి పరిశుద్ధ పరిచి నిత్య సహవాసంలో చేర్చి యింటిలో బాధించిన బంధువుల సమక్షంలో నన్ను ప్రత్యేక పరచారు. నేను ఎన్నో పోగొట్టుకున్నవన్నీ మళ్ళీ యిచ్చారు. నేడు నా కుమార్తె వివాహం దేవుని కృపలో చేసాను. నా కుమారుడు నేడు MBA చదువుటకు ప్రభువే ఆర్థికంగా సహాయపడ్డారు.

<u>5. దైవసేవపట్ల ఆసక్తి :</u>

నన్నింతగా ప్రేమించిన ప్రభువునకు ఏమిచ్చి కృతజ్ఞత చూపగలను? అని ప్రార్థించు సమయంలో ప్రవచనంద్వారా ప్రభువు మాట్లాడారు.

"పద్మ, నేను వాడుకోబోవు సాధనము" నా కయితే వాక్యం చెప్పుట రాదు మరియు భయము. ఎక్కువ ప్రార్థన చేయగలను సంఘం కొరకు ఆత్మం కొరకు భారం కల్గి ప్రార్థించగలను. ప్రభువు మనకు ఒక్కొక్కరికీ విభిన్న తలాంతులనిస్తారు. నాకు ప్రార్థించేతలాంతునిచ్చారు. నా ప్రార్థనా జీవితాన్ని బట్టి నన్ను నిరుత్సాహపర్చి సేవకు చాలా ఆటంకాలలో బాధ కల్గించింది. ఎక్కడికి వెళ్ళుచున్నావు? ఎవరి దగ్గరకు? అంటూ అవమానంతో మాట్లాడి హింసించే భర్తను క్షమించేదాన్ని, నా భర్త పూజలు చేస్తూ అయ్యప్ప దీక్షలు, నల్లబట్టలు ధరించి పూజలు అరపులు భజనలతో విసిగించేవారు. ఒకరోజు యిల్లు వదిలి వెళ్ళిపోగా, భర్తను తరిమేసిన ఆడదాన్నని

నిందవేసారు. నా బాధలన్నీ దేవుని దగ్గర పెట్టి కన్నీరు విడిచేదాన్ని. నా దుఃఖ దినాల్లో ఒక రోజు 2009 ఏప్రియల్ నెలలో ఘోర హత్యద్వారా నా భర్త మరణం నన్ను కృంగదీసింది. అంతేకాదు. నా భర్తను నేనే చంపానని కొడుకును ప్రోత్సహించి, నన్ను బాధిస్తున్నాడనే కక్షలో చేసానన్నారు. కొన్ని వందల మధ్య నేరస్తులుగా మిగిలిపోయాను. గతంలో నన్ను మంచి సంసారివి. అయోగ్యుడైన భర్తను భరించిన పతివ్రతనని పొగిడిని వారే అందరి ముందు హంతకురాలినని ముద్రవేసారు. దేవుని కృప నన్ను విడిచిపోలేదు. నేను దుఃఖంతో ప్రార్థించగా ప్రభువు పేతురును చెరసాలలో విడుదల చేసినట్లు నేను నిరపరాధినని ఋజువు చేసారు. దేవునికే స్తుతి మహిమ నేను ప్రేమించిన నా క్రీస్తును మిత్రద్రోహి అని నేరం మోపినా మౌనంగా భరించాను. కొరడా దెబ్బలు, ముళ్ళకిరాటం, కాళ్ళకు, చేతులకు మేకుల సిలువలో వ్రేలాడింది.

నా కోసం, నా రక్షణ కోసమే కదా! మనలను ప్రార్థించమని క్రీస్తు ప్రార్థన నేర్పారు. క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు సాత్వాకుడు దీన మనస్సు గలవాడు గనుక నేను ఎంతో నేర్చుకున్నాను. బంగారము అగ్నిలో కాల్చబడి పవిత్రపర్చబడిన రీతిగా నన్ను నిలిపి ప్రవచనాధారంగా నన్ను సేవకై నిలబెట్టారు.

ప్రియచదువరీ, మనము జయజీవితం జీవించి, కష్టాలలో నిలవాలంటే వాక్యం వినాలి. ప్రతి అక్షరంలో ఎన్నో అర్థాలున్నాయి. సంఘ సహవాసం తప్పకకావాలి. మన ఆత్మ దేవుడు పెట్టిన దీపం అని గ్రహించాలి. మొదటి మరణము అందరికీ తెలుస్తుంది గానీ రెండవ మరణ ం క్రీస్తు నెరిగిన వారికే తెలుసు. అందుకే క్రీస్తును స్వీకరించు. అపుడే మోక్షం పొందగలవు.

ప్రియ తల్లీ, చెల్లీ, అక్కలారా, అన్నలారా, తమ్ముళ్ళూ, తండ్రులారా, నేను నా అనుభవ సాక్షం ద్వారా చెప్పే సందేశం ఒక్కటే, ఎన్ని శ్రమలు కల్గినా, బాధలను ఎదుర్కొన్ననూ, నిందలు, హింసలు, దూషణలు పాలయిననూ యేసే ఆశ్రయమై శ్రమలలో మార్గం చూపగలరు. దిగ్విజయమిస్తారు – నాకిచ్చారు కదా! యేసుంటే సున్న ఒకటే ప్రక్కన ఏది చేర్చిన విలువ పెరుగుతుంది. సున్నా వ్రాసి ప్రక్కన అంకెలు చేర్చిన విలువలేదు. ఈ ధరలలో ప్రేమలు వ్యర్థము– తల్లిదండ్రుల ప్రేమ నీడలో నిలిచును కన్నబిడ్డల ప్రేమలో నమ్మకం తక్కువ. బంధువులు, స్నేహితులుండగా మన బాధలన్నీ దేవుడే మోస్తాడని నమ్మండి. ఆత్మ శాంతి సమాధానం ఆనందం అందిస్తారని నమ్మండి.

<u>అనారోగ్యం ఎదుర్కొనుట :</u>

నా జీవితంలో ఆయాసం వంటి లక్షణాలన్నీ తిరిగా చేరాయి. నాకు కళ్ళెపడి ఆయాసం ఎక్కువై మరణాపాయం ఎదుర్కున్నాను. చిన్న డాక్టరుకు చెప్పగా పెద్ద డాక్ట రుకు చూపాలన్నాడు.



నా కొక దర్శనము కల్గింది. నలుగురు నల్లని ఆకారంలో నా చుట్టూ తిరుగుచున్నారు. నన్ను రమ్మని పిలుస్తుంటే, నా దేవుడేడి? అని ఆత్మలో ఆలోచించసాగాను.

ప్రాణంతో పోరాడే సమయంలో తెల్లగా మెరిసే వస్త్రాలలో నున్న ఒక స్వరూపము నా దగ్గర నిలిచింది. తల నుండి కాళ్లవరకు ప్రేమలో తన హస్తంతాకింది. ఆ తక్షణం నాలో చలనము కల్గింది. నా తల్లి దబ్బుకై బయటకు వెళ్ళి వచ్చేసరికి నాలో అద్భుత స్వస్థత కల్గింది. హల్లెలూయా దేవునికే మహిమ మనమంతా క్రీస్తు అందించే పరలోక వారసులముగుటకు నిరీక్షణలో పవిత్ర జీవితంతో జీవిద్దాం. తండ్రి కుమార పరిశుద్ధాత్మ దీవెనలు అందరికీ లోడుగా నుండు గాక ఆమెన్.. ఆమెన్.. హల్లెలూయా పరలోకము నా దేశము పరదేశినేనిలా మాయాలోకమేగా నేను యాత్రికుడను !!

## 27. కీర్తనీయుఢైన యేసుని కీర్తిస్తాను

**-శ్రీమతి జయ**



<u>1. పరిచయము :–</u> నా పేరు జయ, హిందూమతం క్రీస్తును తెలుసుకొని రక్షణాను భవం పొందాను. దేవుని ఆత్మ ప్రేరేపణ వలన ఉపవాసముండి నేను ఈ సాక్ష్యము వ్రాస్తున్నాను. ఈ సాక్ష్యము అనేకమందికి మాదిరిగా ఉండాలని దేవునిని ఎరగని వారికి, ఎరిగిన వారికి కూడా ఆశీర్వాద కరంగా ఉండాలని కోరుకుంటున్నాను.

మహిమాన్వితుడు అయిన ఈ దేవుని కృపను నేను ఏ రీతిగా అనేక సందర్భాలలో పొందుకున్నానో, ఏ పరిస్థితులలో నేను దేవునిపై అనుకొని విశ్వాసంతో ముందుకు రాగలనో, అలాగే ఎన్నోసార్లు బలహీనతల్లో, నిందల్లో, కష్టాలలో, ఆర్థిక పరిస్థితులలో అనారోగాల్లో, మానసిక స్థితిగతులలో సరిగా లేనపుడు, కుండిపోయినపుడు, నిరాదర ణగా ఉన్నపుడు, నాకు ఎవరూ సహాయం చేసేవారు లేనపుడు ఇంకా నా ముందు దిక్కులేదు అంతా శూన్యమే అని నేను తలంచినపుడు ఈ శక్తి కలిగిన దేవుడు ఏ రీతిగా నన్ను ఆయా పరిస్థితులను తప్పించాడో, నడిపించాడో, కాపాడాడో ఏ రీతిగా తన స్వరం ద్వారా, వాక్యం ద్వారా, పాటల ద్వారా, దర్శనాల ద్వారా నడిపించాడో నా ఈ సాక్ష్యంలో వ్రాస్తున్నాను. ఈ సాక్ష్యం అనేకమంది ఆత్మలను రక్షించేదిగా, పాపం, శాపం నుండి విడిపించేదిగా, అనేకులు ఈ దేవుడు గొప్పదేవుడు, ఆత్మ స్వరూపి, అయిన దేవుడు అని నమ్మిన వారి జీవితాలలో అరుణోదయ

కిరణాలు వెల్లివిరియాలని, వారి జీవితాలు బాసపడాలని, సంతోష భరితంగా, అనేకులకు ఆశీర్వాదకరంగా, ఈ సాక్ష్యం ఉండాలని నేను ఆశీనిస్తూ కరణామయుడు కృపగల దేవుని పాదాలు పట్టుకొని ప్రార్ధిస్తువున్నాను.

నేను వ్రాస్తున్న ఈ సాక్ష్యం, నన్ను బలపరచి సరి అయిన త్రోవలో నడిపించి, తల్లి – తండ్రి చనిపోయిన వారి స్థానంలో ఉండి, ఎన్నోమార్లు నన్ను అక్కున చేర్చుకుని అపారమైన వారి ప్రేమను నాకు చూపించిన, దైవదాసురాలు అమ్మాజి గార్కి కృతజ్ఞతలు.

2. బాల్యం :– విజయవాడ పట్టణంలో, సత్యనారాయణపురంలో 1963 నవంబరు 6 వ తేదీన కార్తీకమాసంలో నేను జన్మించాను. మా అమ్మగారు నాదెళ్ళ రత్నభూషణ ం, నాన్నగారు నాదెళ్ళ గంగాధరరావు. మేము మొత్తం 11 మంది సంతానం వీరిలో ఒక ఆడపిల్ల, ఇద్దరు మగపిల్లలు చనిపోగా మిగిలిన వారు 8 మంది. 5గురు ఆడపిల్లలు, ముగ్గురు మొగపిల్లలు. నేను 11వ సంతానం. మా నాన్నగారి అన్నదమ్ములు నలుగురు బాగా స్థితిమంతులు, బంగారం, పట్టుబట్టలు, ఇంకా వ్యవసాయం, చాలా వ్యాపారాలు ఉండేవి, విజయవాడ నగరంలో ఒకప్పుడు జమిందారి కుటుంబం.

కాలగమనాన, మోసం, ఎదుట వారిపై అధికమైన నమ్మకం ఎన్నో కారణాల వలన ఆస్థి అంతాపోయి, చెట్టుకొకరు, పుట్టకొకరు అయిపోయాం. నాన్నగారికి మతిస్థిమి తం సరిగ లేకపోవటం, అందరం చిన్నపిల్లలు అవటం, ఏ దిక్కు మాకు లేకపోవటం, ఉన్న ఊరు వదిలి, ఒంగోలు వెళ్ళిపాయాం. అన్నలు చిన్నపిల్లలు అయిన లారీ క్లీనర్‌గా, డ్రైవర్లుగా చేసి మమ్మల్ని మా అమ్మ కడుపులో పెట్టుకొని బ్రతికించింది. మేము అగ్గిపుల్లలు, రాట్నం వడకటం, సాంబ్రాణికడ్డీలు, చెయ్యటం ఇవి అన్ని ఇంటికి తెచ్చి యిచ్చేవారు, ఇవి అన్నీ చేసి, అక్కలు లక్ష్మీ, దుర్గ, జయ, క్రిష్ణ నాని మేము అందరం కష్టాలు , నష్టాలు, బాధలు ఎన్నో అనుభవించి, కలసి పెరిగాము. ఇద్దరు అన్నలు, పెద్ద అన్నయ్య పెళ్ళిళ్ళు అప్పటికే అయిపోయినవి. అందరం పెరిగి పెద్దఅయ్యం. కట్నాలు ఇవ్వలేక, తల్లిదండ్రులు ముసలివారు అయిపోవటం, అన్నలు చిన్నవాళ్ళు అవ్వటం మాకు చిన్న వయస్సులోనే 14,13 సం॥రాలకే వివాహాలు చేసేసారు మా అన్నలు, అమ్మా నాన్న.

నన్ను అందరూ ఇంకా నువ్వు ఎవ్వరిని ఉద్దరించటానికి పుట్టావు, అసలు ఎలా కడ తేర్చాలి, అని అందరు నన్ను అనేవారు. నేను మున్సిపల్ స్కూల్ 9వ తరగతి వరకు చదువుకున్నాను. నాకు ఊహతెలిసిన తర్వాత కూడా ఎన్నో పస్తులు లేమిని అనుభవిం చాను. అయినా మా అమ్మా అభిమానంగా మమ్మల్ని పెంచింది. ఎవ్వరికి చెప్పుకునే వారం కాదు. ఉన్న దానితోనే సంతృప్తిగా జీవించాం. మా దుర్గ అక్క సంతానం, లక్ష్మీ అక్క సంతానం, నేను నా సంతానం ప్రభువుకి పూర్తిగా మా జీవితాలను అప్పగించాం.



మిగతా అన్నలు, పిల్లలు అభిమానులుగానే ఉన్నారు. నా జీవితం చిన్నప్పుడు ఒక విధమైన ఇబ్బందులు, పస్తుల బాధలు అయితే, నా వివాహం అయిన తర్వాత నేను అనుభవించిన బాధలు చాలా విచిత్రం. చాలా కష్టాలు. ఇవి నేనే పడింది అనుకున్న సందర్భాలు లేకపోలేదు.

నేను చదువుకునేటప్పుడు స్కూల్ అన్నింటిలో ఫస్టుగానే వచ్చేదాన్ని, స్కూల్లో బాగా చదువుతాను అని అందరు నాతో బాగా స్నేహం చేసేవారు. ఆడతా, పాడతా పెళ్ళి అంటే ఏంటో తెలియని స్థితిలో మా కుటుంబ పరిస్థితులను బట్టి 9వ తరగతిలోనే 1979, ఫిబ్రవరి 16వ తేదిన మా వివాహం అయినది. నా చదువు, నా వివాహం అన్నీ మాచవరండౌన్‌లో జరిగినవి. గుణదల వచ్చిన జరిగిన సంఘటనలలో నా భర్తగారు అన్నె మోహనరావుగారు, వీరిని గుణదల, మామగారు అన్నె సత్యనారాయణ, అత్తగారు సీతామహాలక్ష్మి, వీరు ఇద్దరు అన్నదమ్ములు ఇద్దరు అక్కచెల్లెళ్ళు, వీరికి తగదాయి, గొడవలు, ముఠా కక్షలు ఎక్కువ. మేము మాచవరం నుండి గుణదల వెళ్ళాం అక్కడ వీరి సంబంధం కుదరటం జరిగింది. మావారు గాంధీ నెహ్రూగారి స్నేహం గుణదల ముఠా తగాదాలలో, గొడవల్లో తిరిగేవారు. ఇంటికి సరిగా వచ్చేవారు కాదు. నెలలు తరబడి ఎదురుచూసేదాన్ని, ఎప్పుడో వచ్చి, ఎప్పుడు వెళ్ళేవారు, ఇటు తల్లిదండ్రులు చనిపోవడం, అత్తగారు చనిపోవడం మిగిలిన వారు మామగారు మా పట్ల బాధ్యతగా లేకపోవటం, అదరించేవారు లేక ఎన్నో రోజులు కంటికి, ఏకధారగా ఏడ్చేదాన్ని. అత్తగారి వైపు కొద్దిగా వీలు వుంది. కన్నవారి వైపు ఎవరి సంగాలు వారివి ఎవ్వరికి చెప్పుకోవాలి, ఎక్కడికి వెళ్ళాలి. ఎలా బ్రతకాలి మా వారు బాధ్యతలేకుండా వుండేవారు.

ఇటువంటి సమయంలో శ్రీధర్ కడుపున పడ్డాడు. ఎవ్వరూ పట్టించుకునే వారులేరు. తిండివుండేది కాదు. అన్నదమ్ములు ఇళ్ళకి వెళ్ళి నా పరిస్థితి చెప్పాలంటే నామోషి, నా భర్తగార్ని తక్కువగా చూస్తారేమో, అవమానిస్తారేమో అని సందేహం, పైగా మా నాని అన్నయ్య ఎందుకు నువ్వు ఇన్ని కష్టాలు పడతావు. నీకు వచ్చిన గర్భం తీయించేస్తాం. నువ్వు నీ భర్తను వదిలి వచ్చేయి అన్నారు. కాని మా అమ్మ నాకు ఒక మాట చెప్పారు. నీకు సంసారంలో సమస్యలు వస్తే మూడవ వ్యక్తికది అవకాశం లేకుండా పరిష్కరించుకో, గుట్టుగా బెట్టుగా జీవించు. ఎన్ని కష్టాలు వచ్చినా నీ ఓర్పుతో ఒకనాటికి నీకు సుఖాలు సంప్రాప్తిస్తాయి అని చెప్పింది. అంతే ఎన్ని ఇబ్బందులు, ఇరుకులు, పస్తులు వచ్చినా నా భర్త గారిని ఎక్కడా అగౌరవంగా మాట్లాడలేదు. ఎదుటివారి దగ్గర తక్కువచేసి మాట్లాడలేదు. ఆయన నన్ను ఎన్ని ఇబ్బందులు

పెట్టినా, ఒక్కోసారి విసుకున్ననూ చాలా ప్రేమ, అణుకువ, ఓర్పుతోనే ఉండేదాన్ని. వయస్సుకి మించి ఎన్నో అనుభవాలు, కష్టాలు. అన్నె శ్రీధర్ మా పెద్దబాబు, కడుపున పడ్డప్పటినుండే ఈ మహాదేవుని దర్శనం నాకు కలిగింది. ఈ దేవుడంటే తెలియదు. చాలి నిష్టగా శివపూజలు చేసేదాన్ని, ఉపవాసాలు చాలా కఠినంగా చేసే దాన్ని, పురాణ కాలాక్షేపాలు భక్తి పుస్తకాలు చదివి అందరికి వివరించటం. ఏ మాసాల్లో ఏ పూజలు చేయాలో అవి అన్నీ ఎంతో నిష్టతో చేసేదాన్ని.

1) దేవుని మొదటి దర్శనం : శ్రీధర్ నిండు నెలల్లో ఇంకా ఒక వారంలో ప్రసవం జరుగుతుంది. అనగా నా భర్త గారు మోహనరావుగారు ఇంటికి వచ్చి 3 నెలలు. ఇంకా ఇంటికి రాలేదు. ఎవరినో కొడితే గొడవలు కేసు అయ్యి జైలుకి వెళ్ళారు. బయటికి వచ్చినా ఇంటికి రాలేదు. సరే నేనే వెళదాం అని గుణదల విశ్వకవి సందులో నెప్రూగారి ఇల్లు నేనే వెళ్ళి రోడ్డు మీద నుంచున్నాను. నన్ను చూసి వస్తారేమో అని చూసాను. అయినా రాలేదు. ఆయన్ని ఎంతగానే ప్రేమించాను. ఆయనకోసం ఏ చిన్న చప్పుడు అయినా ఆయనే వచ్చారేమో అనే తలంపు, ఆ తలంపుతోనే ఉండేదాన్ని, ఆయన నన్ను పట్టించుకోలేదు. ఇంట్లో తింట ానికి తిండిలేదు. పేగులు మెలిపెడుతున్నాయి. ఆదుకునే వారు లేరు, అన్నం పెట్టేవారు లేరు. ఇంకా నా బ్రతుకు ఎందుకు? నేను ఎవరికి అక్కరలేదు, అనే ఆలోచన వచ్చి కాలువలో పడి చచ్చిపోదాం, ఏమయినా సరే నేను బ్రతకకూడదు అని కాలువలోకి నా కాళ్లు అందనంతగా వెళ్ళిపోయాను. దేవుడే స్వయంగా దిగి వచ్చాడు. నీలి పైనుండి ఆకాశమంత ఎత్తులో తెల్లని వస్త్రాలు కట్టుకొని, అమ్మా జయ, నీవు నా బిడ్డవు. అంతమాత్రమే కాదు నీ కడుపున ఉన్న బిడ్డను నేనను నా సేవకి ఎన్నుకొన్నాను. నిన్ను నా సేవకు ఎన్నుకున్నాను. అని నా భుజాలు చుట్టూ చేతులు వేసి ఒడ్డుకి తీసుకొని వచ్చి వదిలి పెట్టాడు. ఇది అంత కలలాగా జరిగింది. నేనే నా బాధలు, నా కున్న దిగులుతో నేను దీనిని అంతగా పట్టించుకోలేదు. ఎందుకంటే నా కున్న శ్రమ దేవుని గుర్తించలేకపోయింది. నాకు స్పృహతో ఉండగానే అంత దేవుడు మాట్లాడి ఒడ్డుకు తీసుకువచ్చాడు. ఇంతమంది ఎంతమందిని నేను పూజించాను ఎవ్వరు నాకు కనబడలేదు రక్షించలేదు. ఈ రోజుకి కూడా మహాదేవుని దివ్యమైన ఆ స్పర్శ అనుభూతి నాకు కలుగుతూనే ఉంది.

మా శ్రీధర్ 1980 మార్చి 6వ తేదీన జన్మించాడు. అప్పుడు ప్రసవం ఎంత కష్టతరమైన మరణం వరకు వెళ్ళాను. అప్పుడు కూడ దేవుడు తెల్లని రూపం కలిగిన ఒక వెలుగు నాకు కనిపించింది.

తర్వాత మా అన్నదమ్ములు లారీలు కొనుక్కోవడం, ఇక్కడ గొడవలు ఎక్కువ అవటం వలన మా అన్నలు లారీలు ఎక్కడ తిరిగితే అక్కడికి కొన్ని గిన్నెల సెట్టు, పడుకోవడానికి చాప, పళ్ళాలు, చంటాడు శ్రీధర్ చంకన ఇలా తిరగా, హైదరాబాద్ 3 నెలలు, వైజాగ్‌లో 1-2 సం॥ నిజామాబాద్‌లో వర్ని క్రాసింగ్‌లో 11సం॥లూ ఉన్నాం. ఆ దినాల్లో భాష ఏసగ ఉండేది. నాకు తెలీని మనుషులు చిన్న వయస్సు, నా బాధలు ఇంతా అంతా కాదు. గొడ్డు చాకిరీ చేసేవారు. లారీల మీద నెలకి 2,3 రో॥లే ఉండేవాడు. వర్ని క్రాసింగ్ నిజామాబాద్‌లో ఉండగా శ్రీధర్‌కి కలరా వచ్చింది. 105 జ్వరం ఫిట్స్‌లు వచ్చాయి. అక్కడ ఒక కంపౌండర్ బాబుని ఐస్‌గడ్డపై పడుకోబెట్టాడు. వాంతులు, విరోచనాలు, 2 సం॥ల బాబు బ్రతకడు అన్నారు. ఆ కంపౌండరే బోధనలతో పిల్లల డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్ళారు. మందులు మారుస్తున్నారు. 4, 5 రకాలు మార్చారు. అయినా తగ్గలేదు. సిలేన్స్‌కి నరాలు అందక కాళ్ళు, చేతులు మణికట్టు దగ్గర కట ్చేసి సిలేన్స్ పెట్టారు. హాస్పటల్‌లో ఎవరూ లేరు. ప్రక్కన బెడ్‌వారికి బాబుని అప్పగించి బట ్టలు అవి ఉతుక్కునే పనులు చేసుకునే దాన్ని. బాగా ఏడ్చేదాన్ని. ఆదరణకోసం, తోడుకోసం ఇంక ఇంటికి తీసుకొని వెళ్ళిపొమ్మన్నారు. బ్రతకడు అన్నారు. అటువంటి పరిస్థితులలో ప్రక్క బెడ్ వారు అమ్మా నీ బిడ్డను ప్రభువుకు అప్పగించు బ్రతుకుతాడు అన్నారు.

2. స్వస్థతలు : నా బిడ్డ బ్రతికితే చాలు దేవుడికే ఈ బిడ్డ అనుకున్నాను. అంతే వెంటనే బాబుకి తగ్గటం, లేచి ఆడుకోవడం జరిగింది. ఇంటికి వచ్చేసాం. కాని దేవునికి సమర్పించటం అంటే తెలీదు. ప్రక్క వాళ్ళు చెప్పమన్నారు చెప్పాను అంతే నాకు ఏమి తెలియదు. నా భర్త నన్ను తీసుకొని వెళతాను అని విజయవాడ వచ్చారు. (అక్కడ కూడా పేకాటలు, వ్యసనాలు అలవాటు అయ్యాయి)

అప్పుడే శేఖర్ అంటే మా రెండో అబ్బాయి కడుపున పడ్డాడు. నా భర్త లేరు. చంటిపిల్లడు జబ్బుపడి ఉన్నాడు. ఇంట్లో ఏమిలేవు. ఎవ్వరిని ఏమి అడగలేను. ఏమి చెప్పలే వెళ్ళే ముందు 2,3 మాత్రమే బియ్యం ఉన్నాయి. లేని అలవాట్లు త్రాగుడు, పేకాట, కోడి పందాలు ఇలా అన్నీ అయ్యాయి. దేంట్లోను స్థిరంగా చేసేవారు కాదు. స్థిరత్వం లేదు. విజయవాడ వచ్చి నెల అయిపోయింది. కబురు లేదు, మనిషి లేదు, 4 నెలలు అయిపోయింది. ఒక గుప్పెడు వండటం, పిల్లాడికి పెట్టడం, నేను పస్తుపడుకోవడం ఇలా జరిగింది. కడుపుతో ఉన్నానేమో ఆకలి, పేగులు నొప్పులు తట్టుకోలేక వేపాకు తినేదాన్ని. వేపగింజలు పండి క్రింద రాలితే అవి తినేదాన్ని కడుపులో పిండం కొద్ది కొద్దిగా కరిగి పోవటం అబార్షన్ అవ్వటం మొదలు పెట్టింది. 5వ నెలలో 100 రూపాయలు మనియార్డర్ చేసారు. 80 రూపాయలు వర్ని క్రాసింగ్ నుండి విజయవాడకు చార్జీలు లేనపుడు బస్సు ప్రయాణం దాదాపు ఆ రోజుల్లో 10 గ్రామాలు

ప్రయాణం అతి ప్రయాణాలు ఎన్నో బాధలు పడుతూ చేసాను. బాబుకి ఆహారం లేదు, ఒక ప్రక్క కడుపులో నొప్పి, నరకం అంటే ఆ ప్రయాణంలోనే చూసాను. బస్సు మధ్యలో దిగిపోయి ఒక చోట తోటలాగ వుంది చేను చుట్టూ కరెంటు పెట్టారు. అదైనా ముట్టుకుని చచ్చిపోదాం అని వెళ్ళాను. అప్పుడు ఒక హస్తం వచ్చి నా హస్తం కంటే ముందుగా దానిని పట్టుకొని నాకు షాక్ కొట్టకుండా ఆపింది. అది దేవుని కరుణాపూరిత హస్తం ఇలా దేవుడు ఎప్పటికప్పుడు నన్ను కాపాడుతూ నా పట్ల ఆయనకు ఉన్న ఉద్దేశ్యములను తన చిత్తాన్ని తెలుపుతూ భయపడకు నీకు నేను తోడుగా ఉన్నాను అని వాగ్ధానాల ద్వారా బలపరస్తూ ఎప్పుడు నిరంతరం ఏదో ఒక వెలుగు నన్ను వెంటాడుతూ ఉండేది.

ఇక్కడ నా భర్తగారు ఏ ఉద్యోగం దొరకక యాసిడ్ లారీపై వెళ్ళి కాళ్ళు అన్నీ పుళ్ళుపడి పోయి నానా అవస్థా పడుతున్నారు. వ్యక్తిగతంగా మోహనరావుగారు చాలా మంచి మనస్సు, ప్రేమ ఉన్న వ్యక్తి. పరులకోసం సహాయం చెయ్యాలి అనే మనస్సున్న వ్యక్తి. అయితే పెంపకం , స్నేహాలు తన చుట్టూ వున్న వాతావరణంవలన ఆయన ఆ లోకంలో ఉండేవారు.

మధురానగర్‌లో కొన్నాళ్ళు అద్దెకు వున్నాం. చిన్నబాబుని గర్భిణితో ఉన్నాను. అలాగే బ్లీడింగ్ ప్రతిరోజు అవుతూనే ఉండేది. ఆ రాత్రి మరలా అదే రూపం నా బెడ్‌ప్రక్కన నుంచొని అమ్మా నీ పట్లా నీకు పుట్టబోయే బిడ్డ పట్ల నేను ఒక ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాను. నిన్ను స్వస్థపరస్తున్నాను. అని నా పొట్టమీద చెయ్యివేసి నిమిరాడు. నాకు కనిపించేది. దేవుడు అని అర్ధం అవుతుంది. కాని నేను లోకంలో బాధలలో ఎన్ని కార్యాలు చేసినా దేవునిని ఆరాధించాలి. ప్రార్ధించాలి అని తెలుసుకోలేక పోయాను.

శేఖర్,........ శ్రీధర్ పెద్దవారు అవుతూ వున్నారు. మోహనరావుగారు డ్రైవర్ అవ్వటం, అయినా నాకు బాధలు తప్పలేదు. ఆయన డ్యూటీలు లేదా వ్యసనాలు, అలవాట్లతో నాతో అసలు గడిపేవారు కాదు. ఎప్పుడు పిల్లలు అమ్మా నాన్న ఎప్పుడు వస్తారు. మనం అందరం కలసి పార్కుకి వెళదాం. ఎక్కడికయినా షికారుకి వెళదాం అని నన్ను అడిగేవారు. ఆయన ఒక్కరోజు ఇంటిదగ్గర ఉంటే పిల్లలకి, నాకు పండగే. వెలితి ఆనాటి నుండి ఈనాటి వరకు నన్ను వెంటాడుతూనే ఉంది. (ఎవరైనా సరే పిల్లలు, భార్యని పట్టించుకోవాలి, వారికోసం సమయాన్ని కేటాయించాలి లేకపోతే వారిమధ్య సంబంధాలు , ప్రేమలు కరవవుతాయి) ఎప్పుడూ నాలో ఏదో ఒంటరితనం వెంటాడుతూనే ఉండేది. పిల్లలు స్కూల్‌కి వెళుతున్నారు. నేను బాగా నిష్టగా పూజలు, నోములు, వ్రతాలు ఎన్నో చేస్తూ ఉన్నాను. కానీ నాలో ఏదో అశాంతి, సంతృప్తిగా కుటుంబ జీవితంలో అలాగా నేను చేసే భక్తిలోను లేదు ప్రతిరోజు దేవుని దర్శనాలు నాకు కనపడేవి.

చిట్టెమ్మగారి ఇంట్లో ఉన్నాం. మాచవరంలో మేము అద్దెకు ఉండేవారము. చిట్టెమ్మగారి ఇంట్లో ఉన్నప్పుడు ఎప్పుడయినా పరలోకం దేవదూతలు, పెద్దనిచ్చెన ఆకాశం నుండి భూలోకం వరకు దేవదూతలు ఆ నిచ్చెన ఎక్కుతూ దిగుతూ కనిపించే వారు. ఆకాశమంత బైబిలు గ్రంధం కనిపించేవి. పరలోకం దేవుని సింహాసనం, 24 మంది పెద్దలు ఇవి అన్ని కనిపించేవి. నా భర్తగారు కష్టపడి చాలా డబ్బులు ఆ రోజుల్లో లారీల మీద చాలా డబ్బులు వచ్చేవి. నాకు కావాలసినవి ఇచ్చి మిగతావి దాచేవారు కాదు. అన్నీ పేకాటలు, సినిమాలు, కోడిపందాల్లో పోగొట్టి ఇంటికి వచ్చేవారు. రోజుల తరబడి వచ్చేవారు కాదు. నాకు డబ్బు జాగ్రత్త చెయ్యటం, దాయటం రాదు, అడిగితీసుకోవటం రాదు, వివేకం లేదు అయితే స్త్రీలమైన మనం పొందికగా ఉండాలి డబ్బులు వచ్చినప్పుడు వాటిని జాగ్రత్తగా పొదుపుచెయ్యాలి. పరిశుద్ధగ్రంధంలో జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును ముఢురాలు తన ఇల్లు పెరికివేయును అని ఉందికదా.

బాగా దిగులు చింత, నా భర్త అన్నారు. ఏమి చెయ్యాలో ఎక్కడికి వెళ్లాలో అర్ధం కాక సతమతమవుతూ ఏడుస్తూ వున్నాను. ఒకరోజు అనుకున్నాను నాకు మనశాంతిలేదు, ఇంక ఈయన మారడు అని ఒక రాత్రి పిల్లల్ని పడుకోబెట్టి ఉరివేసుకుందాం అని ప్లాస్టిక్ తాడు కొనుక్కొని వచ్చాను కాని ఉరివేసుకున్నాను.

మరలా అవే హస్తాలు రెండు వచ్చి ఆ ముడిని విప్పాయి. అప్పుడు నేను అడుగుతు న్నాను. నేను ఎంతమంది దేవుళ్ళను పూజిస్తున్నాను. ఎవ్వరూ వచ్చి నన్ను ఆదుకోలేదు. నా భర్తను మార్చరే అని చాలా గట్టిగా బిగ్గరగా ఏడ్చాను. నేను సేవించే దేవుళ్ళను నేను పిలిచాను.

ఆశ్చర్యం వాళ్ళు ఎవ్వరూ రాలేదు. ఎప్పుడూ చచ్చిపోదాం, నా జీవితాన్ని అంతం చేసుకుందాం అనుకున్నప్పుడల్లా ఎవరయితే నన్ను రక్షించారో ఆ దేవుని సాక్షాత్కారం నాకు మరలా లభించింది. అమ్మా జయా నేను నీ దేవుడను ఎందుకు నీకు దిగులు నీవు పడే ఇబ్బందులు అన్నీ నీ రక్షణార్ధం అనేకులని సేదతీరుస్తాయి. నిన్ను నా సేవలో వాడుకుంటాను. అని చెప్పాడు. అప్పుడు నేను అడిగాను అసలు నువ్వు ఎవరివి నన్ను ప్రశాంతంగా చావనివ్వవా. ఏ దిక్కూలేనిదాన్ని నా గురించి నీ కెందుకు నిన్ను నేను పిలిచానా అని అడిగాను. అప్పుడు మెలకువ గానే ఉన్నాను. ఇద్దరు మనుష్యులు ఎలా మాట్లాడుకుంటారో అలా మాట్లాడుకుంటున్నాము. అప్పుడు ఆయన అంటున్నారు ఫిలిప్ప 2:6,7- నేను రిక్తుడనై నీ కోసం ఈ లోకానికి వచ్చి శిలువ మరణం పొందాను అనే వాక్యం ద్వారా నాతో మాట్లాడుతున్నారు. అబ్బా ఈ దేవుడు ఎంతగొప్ప దేవుడు అపరాధములలో పాపములలో చచ్చిపడివున్న తన ప్రజలైన వారికోసం

అయనే మనని వెదుకుతూ వచ్చే దేవుడు ఎన్నో లోపాలు ఉన్నా తన ప్రజలను సరిచేసి ఆయన పనికోసం మనవి వాడుకునే దేవుడు ఇది చదువుతున్న మిమ్మల్ని ఎన్నో సంధర్భాలలో దేవుడు దర్శించి మాట్లాడి వుండవచ్చు. మరిమీరు ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? దేవుని సిన్నిధి రావటానికి ఆయన పని చేయటానికి రండి సమస్త  భారం మోయు ప్రజలారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతి నిస్తాను అని దేవుడు నన్ను పిలిచాడు. మిమ్మల్ని పిలుస్తున్నాడు. ఎంతకాలం లోకంలో ఉండి శ్రమలు పడతారు. రండి ఏసునొద్దకు రండి. విశ్రాంతి నొందండి.

ఎప్పుడూ ఏదో అలజడిగా ఉండేదానిని ఎప్పుడూ దుఃఖమే నాకు. అయినా ఆ సందర్భాలలో నేను చాలా నిబ్బరంగా చాలా సందర్భాలలో ఉండి, నా బిడ్డలు కోసం, నా భర్త మార్పుకోసం ఎంతో ప్రాకులాడేదాన్ని ఎన్నో కలలు కనేదాన్ని కాని ఏ ఒక్కటీ నెరవేరేది కాదు.

ఒకరోజు రాత్రి దర్శనం, ఎక్కడికో ఫంక్షన్‌కి వెళ్ళి వస్తున్నాను. ఒక ప్రక్క గొప్పవెలుగు లైట్లు కోలాహలం, మరోప్రక్క చీకటి అగాధం, అది చాలా చిన్న ఇరుకు సందు. చాలా జాగ్రత్తగా నడవాలి. ఏమాత్రం కాలుజారినా పక్కనే చాలా వీడవ వునా మన భూమికి నేల కనిపించనంతలోయ కాలు జారితే అందులో పడిపోయాను. ఆ రోడ్డు అంచుని పట్టుకున్నాను క్రింద అన్ని పాములు, తేళ్ళు చాలా భయంకరంగావుంది. నన్నువరయినా రక్షించండి అని పెద్దగా కేకలు వేస్తున్నాను. చాలా సేపు  ఎవ్వరూ రాలేదు. నేను చాలా గట్టిగా ఏడుస్తున్నాను. ఇంక చెయ్యి జారి పడిపోయే సమయంలో ఒక వ్యక్తి వచ్చాడు. ఆయన వచ్చి చాలా వెలుగు కళ్లతో దయాభరితంగా వున్నాయి. నన్ను పైకిలాగి నా భుజాలచుట్టూ చేతులు వేసి నడిపంచాడు. చాలా దూరం నడిచిన తర్వాత చాలా విశాలమైన దారి అది దాటిన తర్వాత ఒక సముద్రం అందులో పడవ ఆయన ఎక్కి నన్ను ఎక్కించాడు. మేము  ప్రయాణం చేస్తూవుండగా మా ఎదురుగా ఒక పడవలో నేను ఎంత పూజలు చేసిన ఎన్నడూ ఎప్పుడూ కనిపించని దేవుళ్ళు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురు వారిపేర్లు చెప్పి తప్పమ్మా నీవు ఆ పడవ ఎక్కకూడదు, నీవు మా పడవ ఎక్కలి రమ్మని పిలుస్తున్నారు. నేను ఎక్కను, నన్ను మీరు రక్షించారా, నన్ను రక్షించినది ఈ దేవుడే అని నేను అంటున్నాను, అలా నన్ను పడవ దాటించి ఆయనతో పాటు నన్ను చాలా గట్టులు కొండలు, గుట్టలు దాటించి ఆకాశ మార్గాన నన్ను తీసుకువెళ్ళాడు. కొంతదూరం వెళ్ళిన తర్వాత భూమి మీద నుండి ఆకాశమంత ఎత్తు తలుపులు, అవి బంగారం వజ్రాలు చాలా అమూల్యమైన రత్నాలు వీధిగా వున్నాయి. అవి తెరచుకున్నాయి. ఇదిగో ఇది నాటకం అని నన్ను రక్షించి చెప్తున్నాడు. పెద్ద పెద్ద సింహాసనాలు వేసి వున్నాయి. వాటిమీద తెల్లని వస్త్రాలు ధరించినవారు కూర్చుని ఉన్నారు. చాలా మంది నేనైతే లెక్కవెయ్యలేదు – రెక్కలు వున్నాయి. తెల్ల వస్త్రాలు ధరించారు. దేవునిని స్తుతిస్తున్నారు వారు. నా మనస్సు చాలా తేలికగా దూదిపింజెలాగ ఉల్లాసంగా తేలిపోతూవుంది. నన్ను తీసుకొని వెళ్ళి ఆయన చెపుతూవున్నాడు. అమ్మా ఒక నాటికి నీవు ఇక్కడికి వస్తావు అయితే భూలోకంలో నీవు, నీ పిల్లలు నా పనిచెయ్యాలి. నీకు చాలా శ్రమలు వస్తాయి. వాటిని తట్టుకునే ధైర్యం – నమ్మకం నీకు నేను ఇస్తాను. మీ ద్వారా నా పనిచెయ్యాలి.  ఆ లోకంలో ఏమిలేదు. దాని కొరకు నీకు ప్రాకులాట వద్దు. అని చెప్పాడు. కళ్ళు తెరచేసరికి తెల్లవారింది.

ప్రతిరోజు  ఆ దేవుడే నాకు కనిపించి మాట్లాడుతూ వుండేవాడు, ఒకసారి శిలువలో వ్రేలాడుతూ ఒకోమారు తెల్లని వస్త్రాలు ధరించి నాకు కనిపిస్తూ వుండేవారు. నా కేమో భయము. అసలు నేను ఎక్కడకు వెళ్ళాలో ఏమి చెయ్యాలో తెలీదు. అసలు మోహనరావుగారు అంటే చాలా భయం. ఎప్పుడూ కోపంగా సీరియస్‌గా వుండేవారు. ఇంకా ఇక అన్నీ చెప్తే ఏమంటారో తెలీదు. ఒకరోజు నా దాసుడు గుళ్ళపల్లి మోజెస్, పటమట లంకలో నా సేవ చేస్తూ వున్నారు. ఫలానా చోట, మరనాత విశ్వాస సమాజం. నువ్వు అక్కడికేవెళ్ళు, వ్యక్తిగత సువార్త అనేకులను ఆదరించటం గాన పరిచర్యలో నేను వాడుకుంటాను. అని చెప్పాడు, అసలు దేవుడెవరో తెలియదు. ఈ భక్తి ఏంటో తెలియదు, మోజెస్ గారు సమాజం ఏమి తెలీవు నన్ను రక్షించిన ఈయనేమో ఫలానా చోటుకి వెళ్ళు అని చెప్తున్నాడు. ఏమి అర్ధంకావటం లేదు ఏమి చెయ్యాలి అని అనుకున్నాను. ఎనికేపాడు కట్టమీదకి వెళ్ళినప్పటినుండి మేము మాచవరం డౌన్‌లో నుండి ఎనికేపాడు కాలువకట్ట మీదికి వెళ్ళి అందరితో పాటు చిన్న ఇల్లు మట్టిగోడలు పాక వేసుకొని అక్కడే వుంటున్నాము. అక్కడికి వెళ్ళిన తర్వాత ఇంకా కష్టాలు ఎదురయినవి. ఏ డ్యూటీకి వెళ్లిలేక పోతున్నారు. ఎక్కడికి వెళ్ళిన అన్నీ ఎదురే వస్తున్నాయి. ఏంచెయ్యాలి ఈ బిడ్డలనీ ఎలా పెంచాలో అర్థం కావటం లేదు ఎంతో మనోవేదన నాకు. ఒక రోజు దేవుడు గొఱ్ఱెలను కాస్తూ కనిపించాడు. అమ్మ నేను నీ దేవుడను అన్నీ నా స్వాధీనంలో ఉన్నాయి. ఎందుకు ఇన్ని కష్టాలు పడతావు అని మాట్లాడారు.

మోహన్‌రావు గార్కి అనారోగ్యం వచ్చింది. మనిషి ఎండిపోతున్నారు. మోకాళ్ళు నొప్పులు ఎక్కువయ్యాయి. మా ప్రక్కనే  మా లక్ష్మి అక్కవుండేది. అక్క అప్పుడు దుర్గ పూజలు చేసేది. ఈ దర్శనాలు ఇవి అన్ని అక్కకి చెప్పేదాన్ని తను అంది ఎందుకు ఇన్ని బాధలు పడతావు నీకు మనశ్శాంతిగా ఉంటుంది. ఆ దేవుడు నీకు అడ్రస్సు చెప్పాడుకదా, పద నేను నీకు తోడు వస్తాను అని ఆ రోజు నవంబరు నెల 1985వ సంవత్సరము మందిరం వెతు క్కుంటూ 10 గం॥లకు బయలుదేరి 12గం॥లకు మందిరంలోకి వచ్చాం. నీకు దేవుడు దర్శనంలో చూపించిన

మోజెస్‌గారు అక్కడ కూర్చునివున్నారు. విశ్వప్రసాద్‌గారు నెమ్మది లేకుండా విస్తారమైన ధనముదుటకంటే యెహోవా యందలి భక్తులు కలగి యుండుట మేలు. మాధుర్యమే నా ప్రభువా జీవితం. అని పాడుతున్నారు. అంతే నా మనస్సులో ఎంతో శాంతి, సంతోషం అది మాటలలో చెప్పలేనంత సరే మరువారం వెళ్ళాను.

మాచవరం ప్రక్క ఇంట్లో దేవునితో కన్నీటితో ప్రార్థించి నాకు అవకాశం ఇవ్వమని దేవుని సన్నిధిలో ఏడ్చేదాన్ని. 1992 నుండి బాగా వాడబదుతూ 1993 సం॥ ఆరాధనలో పాడేదాన్ని. దేవుడు మాట్లాడాడు సమాధి రాయి దొర్లించి నట్లుగా సమస్యలు దొర్లించి నిన్ను గాన పరిచర్యలకు వాడుకుంటాను అన్నారు.

అప్పుడు మోహనరావుగారు బాప్తీస్మానికి ఒప్పుకోవడం జరిగింది. 1993 జనవరి, శనివారం నాడు బాప్తీస్మం తీసుకున్నాను. మోజెస్ గారు ఒక ఆదివారం పరిశుద్ధాత్మ పొందుకోవాలి అనుకున్నవారిని లేచి నుంచోమన్నారు. నేను నుంచున్నాను. వచ్చేవారం ఉపవాసం ఉండాలి. అనుకున్న వారు సిద్ధపడి రమ్మన్నారు. మరువారానికి నాకు ఫ్లూజ్వరం వచ్చింది. అయినా సరే అలాగే మందిరానికి వచ్చాను. దేవుని పిలుపు ఆయన పైన అనుకొన్న విధం, దేవునితో గడిపే ఆ సామీప్యత నేను క్రమం తప్పకుండా ఆరాధనకు వెళ్ళటం అన్నీ కలిపి దేవుని సన్నిధిలో వాడబడడానికి కారణం.

నా గొంతు సరిచేసాడు ఆయన వెలుగుతో నింపి ఆయన పని కొరకు సిద్ధం చేసాడు అని అర్థం అయ్యింది. ఆ తర్వాత నుండే నేను దేవుని పనిలో బాగా వాడబడ్డాను. చాలా మంది ఎవరు నాకు అవకాశం ఇవ్వలేదు అని ఎంతో విమర్శతో ఉంటారు. మీకు దేవుడే ద్వారాలు తెరచి మిమ్మల్ని వాడుకుంటాడు. ఎంతో మంది సింగర్స్ వుండవచ్చు. ఎంతో గొప్పగా పాడవచ్చు. దేవుడు నాపైన ఆయన అభిషేకం ఆత్మతో వాడుకున్నారు. దేవుని సృష్టిలో నాకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. పాటల ద్వారా చాలా మంది రక్షణ పొందారు. సేద తీర్చబడ్డారు. ప్రభువు అంటే ఒక అవగాహన దేవుని ఎరుగని వారికి కలిగింది. 93 సం॥ నుండి 2006 వరకు విస్తారంగా దేవుని పనిలో వాడబడ్డాను. బయటికి మీటింగ్స్ పాటల పరిచర్యకి వెళ్లేదాన్ని. విజయవాడ సిటీలో కరపత్రాలు ట్రాక్స్ పంచడం, వ్యక్తిగత సువార్త ప్రతిరోజు గృహదర్శనాలు చేసి అనేకులని ఆదరించి ప్రోత్సహించి ప్రార్థించేదాన్ని. ఎంతచేసినా అలుపు అనిపించేది కాదు. 2007 నుండి ఎప్పుడైనా బయటి వూర్లు అవసరాన్ని బట్టి పరిచర్యకి వెళుతున్నాను. ఎందుకంటే గాన పరిచర్యలు వాడబడే యవ్వనస్థలని దేవుడు మా సమాజంలో లేపాడు. పరిచర్యలు సాగుతున్నా నా కష్టాలు ఏమి తగ్గలేదు. అయితే వాటిలో ధైర్యం, మనోనిబ్బరం, ప్రభువు ఇచ్చాడు.



<u>తల్లి మరణం :-</u>

మా అమ్మగారు చనిపోయిన తర్వాత నాకు అసలు కనిపించలేదు. ఒకరోజు దర్శనం అయింది. మా అమ్మగారు చాలా పెద్ద పెద్ద గోడలు ఒకేసారి 3 బస్సులు వెళ్ళే అంత వెడల్పు కలిగిన గోడలు చాలా పొడవు వున్నాయి. ఆ ప్రహరి లోపలి నుండి ఏడ్పులు- హాహాకారాలు, అగ్నికెరటాల వలె పైకి ఎగిసి రావటం- మూలుగులు - లోపలి నుండి పొగలు వస్తున్నాయి. పళ్ళుకొరకటం, వికటాట్ట హాసాలు వినిపిస్తున్నాయి. మా అమ్మగారు లోపలినుండి బయటికి ఎగురుకుంటూ వచ్చింది. నాతో మాట్లాడుతూ జయా నేను చాలా పూజలు చేసాను, ఎన్నో బాధలు పడ్డాను, ఎంతో నిష్టగా వున్నాను. అయినా నేను నరకానికి వచ్చి పడ్డాను, నేను ఈ బాధలు భరించలేక పోతున్నాను. కనీసం నీవు వెళ్ళి నా కడుపున పుట్టిన బిడ్డలకి, నీవు సేవించే దేవుడే నిజదేవుడని ఆయనే రక్షకుడని వారు ఇక్కడికి రాకుండా మోక్షానికి వెళ్ళమని నీవు వెళ్ళి చెప్పు అని చాలా పెద్దగా ఏడుస్తూ గుండెలు పొట్టమీద కొట్టుకుంటూ ఏడుస్తూ నాకు చెప్పింది. నేను మరుసటి రోజు నా బంధువులు అక్కలు, బావలు, అన్నలు, వదినలు అందరి ఇళ్ళకు వెళ్ళి ఈ దర్శనం చెప్పి, ఈ దేవుని త్యాగం గురించి ఈయనే రక్షకుడని చెప్పాను. కొంతమంది నమ్మారు మిగిలిన వారు ఓ అవగాహనతో వున్నారు.

నాకు ఎప్పుడు హహాకారాలు చేస్తున్నా ప్రజలు చచ్చిపోతున్నవారు, నరకానికి ఎంతమంది వెళ్ళిపోతున్నట్లు అగాధంలో పడిపోతున్నట్లు దర్శనాలు వచ్చేవి. నాలో ఏదో మంట, ఆవేశం, రోదనతో, వేదనతో కూడిన ప్రార్థన ప్రభువు పని ఇంకా ఎంత చెయ్యాలి అనే ఆవేశం బాగా వుండేది. ఇతరులకి ఏ బాధ అయినా వస్తే వారు బాధపడుతూ వుంటే నేను సహాయం చేసేదాన్ని, అయినా వారి బాధలు గుర్తుకొచ్చి ఎన్నో సందర్భాలలో వేదన నిద్రపట్టేది కాదు. దేవుని సన్నిధిలో అవసరతతో ఉన్న ప్రజల నిమిత్తం ప్రార్థించేదాన్ని. నశించిపోతున్న ఈ లోకం నిమిత్తం నేనేం చెయ్యాలి అని ఆక్రోసించేదాన్ని.

<u>పరిచర్య - ఫలితాలు :</u>

1) సంవత్సరానికి అంతా తిరిగి ప్రార్థించి కరపత్రాలు పంచి వ్యక్తిగత సువార్త చేసి సం॥రానికి 40 రోజులు ఉపవాసం ఉండి నేను చేసిన పని ఫలించాలి అని ప్రార్థించేదాన్ని . ప్రభువు ఎప్పుడు దర్శనంతో కనిపించి ఫలాన చోటుకి నీవు వెళ్ళి సువార్త చెప్పు అని అడ్రస్సులు చెప్పి ఆ వ్యక్తులను చూపించేవారు. అలా వెళ్ళిన సందర్భాలు వున్నాయి. వారిలో శారద బస్సులో వస్తుంటే వీరి ఇంటి వైపు చూపించి వెళ్ళమని దేవుడు చెప్పేవాడు రామక్రిష్ణ గారి కుటుంబం, మాధవి గారి కుటుంబం ఇలా ఎన్నో కుటుంబాలు, ఉమ,నిర్మల ఉన్నాయి చాలా కరపత్రాలు

పంచాను ఆటో ఎక్కనా, బస్సు ఎక్కినా, రోడ్డు మీదన వస్తున్నా బస్సుస్టాపుల్లో, మార్కెట్ , ఇంటింటికీ, ఇలా చెయ్యకపోతే నాకు నిదురపట్టేదికాదు.

2) ఒకరోజు ఒక అమ్మాయి నా కలలో కనిపించింది. మధ్యాహ్నం 3గం॥లు అయ్యింది. నాకు ఇద్దరు పిల్లలు, ఆడపిల్ల మోసపోయింది. ఉన్న ఊర్లో నేను ఉండలేక తిరుపతి దగ్గర వచ్చి బ్రతుకుతున్నాను. ఈ అవమానం పడలేక ఉరిపోసుకుంటున్న నేను, నా కూతురు చనిపోదాం అనుకున్నాం నాకు ప్రభువు కనిపించాడు. నా కుమార్తె జయమ్మను నీ కొరకు ప్రార్ధించటానికి పంపిస్తాను. నీవు నీ జీవితం అంతం చేసుకోవద్దు అని మాట్లాడారు. నీవు నా కోసం వస్తావా, వస్తావా అని నా వైపు చూస్తూ మాయం అయిపోయింది. ఆ దర్శనం మావారికి చెబితే నన్ను పిచ్చాదాన్ని చూసినట్లు చూసారు. తర్వాత కాలంలో నేను ఆమెని కలవడం గుర్తుపట్టటం ప్రార్ధించటం జరిగింది. 4 యకరాల పొలం అమ్ముకుని వేరే వెళ్ళి అక్కడ స్థిరపడతాను అని చెప్పటం జరిగింది.

3) ఒక కుష్ఠువ్యాధితో ఉన్న వారిని చూపించి అడ్రస్సు చెప్పి మధురానగర్‌కి పంపటం వారు స్వస్థపడటం జరిగింది. ఇలా దర్శనాల ద్వారా ఎంత మందిని చూపించి నడిపించి వారిని రక్షణలో నడపటం, వారిలోనే కస్తూరి ఫ్యామిలి, వారి కష్టాలను తెలియ పరచి మాట్లాడి ప్రభువు నన్ను పంపటం జరిగింది కస్తూరి కొడుకు ప్రసాద్‌ని బైబిల్ ట్రైనింగ్ పంపటం, పాపక్క – శైలజ కుటుంబం కొడుకు కూతురు రవి అన్నయ్య కుటుంబం కస్తూరి అమ్మా వీరి నిమిత్తం ఎన్నో సం॥రాలు ప్రార్థించి రక్షణ పొందాలి అని ప్రార్థించాను వారి జీవితాల్లో దేవుడు రక్షణ జరిగించాడు. కస్తూరి నాకు నేను పరిచర్యలో సాగుతూవుంటే నా ప్రభువు నన్ను ఈ మనస్సు వున్న వారిని దీవించేవారు.

4) ఆ రోజున రాత్రి గొప్ప వెలుగు. కన్పించింది. దర్శనంలో నా దగ్గరకు వచ్చింది. ట్రైన్‌లో నాకు నీవు సువార్త చెప్పావు, నేను రక్షణ పొందాను అని నాకు చెప్పింది. నాకు ఎంతో సంతోషం, నేను ఆమె చెప్పిన చోటికి వెళ్ళి చూడగా అక్కడ ఆమె చనిపోయింది. ఇలా ఎన్నో సాక్షాలు ఎన్నో దర్శనాలు.

5) ఒకరోజు దర్శనంతో ఒక అమ్మాయి చాలా అందంగా ఉంది. సైతాను పట్టి రోడ్డు మీద పరుగెత్తుతూ కనిపించింది. దేవుడు నీవు వెళ్ళి ఆమె కొరకు ప్రార్థించమని చెప్పాడు. ఆమె ఇల్లు వెతుకుతూ వెళ్ళి ఆ యింటివారికి సువార్తను చెప్పి ప్రార్థించి వచ్చాను. ఇలా రెండు రోజులు చేసాను. పోయి మరలా రావడం సైతాను రావటం ఏంటి అని ఎంతో బాధపడ్డాను, ఆ రోజు దర్శనంలో చూస్తున్నను, ఆమె పరిగెత్తుతూ వుంది. నేను ఆమె వెనుక ఒకచోట బంక మట్టి వుంది ఆ మట్టి చిన్న ఉండను. తీసి ప్రార్థిస్తూ భాషలు మాట్లాడుతూ ఆమెపైకి విసిరి కొట్టాను. అంతే ఆమెని దురాత్మ వదలిపోయింది. (చక్కగా స్వస్తత పడి ఆమె భర్త ఆమెని కాపురానికి తీసుకొని వెళ్ళుట జరిగింది). 3వ రోజు ఉపవాసం ఉండి విశ్వాసంతో వెళ్ళాను. ఆమె పరుగెడుతూ వుంటే దర్శనంలో చూచినట్లుగా బంకమట్టి తీసి ప్రార్ధిస్తూ ఆమె కేసి ఆ మట్టి కొట్టగా ఆమె స్వస్థపడి దేవుని నమ్మింది. ఇవి అన్నీ నా గొప్పకోసం కాదు గాని దేవుని నామాన్ని , మహిమ పరచటం కోసం. అనేకులు రక్షణ పొందుట కొరకు వ్రాస్తున్నాను. బలహీనులను బలమైన వారిగా ఈ దేవుడు చేసి దేవుని పనిలో వాడుకొనే దేవుడు.

దేవుడు నన్ను దర్శించినా మందిరానికి వెళ్ళిన క్రొత్తలో ఎన్ని సందేహాలు, సందర్భంలో దైవదాసులు చెప్పే వివేకం, సాక్షాల గూర్చి దేవుడు ప్రతివిషయాన్ని నా ఆత్మకి తెలియపరచేవారు. అనవసరంలో ఇందులోకి నేను వచ్చిన అని సందేహాలు పడేదాన్ని వాక్యం వింటూ నాలో విశ్వాసం బలపడింది రెండు. 1. లోకానికి ఎక్కువ అవకాశం ఇచ్చి రెండు పడవల మీద కాళ్ళు వేసి నచందాన్ని వారి జీవితం గడుపుతారు. 2. మరికొంతమంది అయితే అవసరతలు తీరే వరకు దేవుడు కావాలి కొంతమంది రహస్యంగా దేవుని ఆరాధిస్తారు. ఇవి అన్ని దేవునికి ఇష్టంలేదు. ఆయన పరిపూర్ణుడు పరిశుద్ధుడు గనుక మనల్ని కూడా పరిపూర్ణులుగా పరిశుద్ధులుగా వుండమంటున్నాడు. దేవునికి మీ హృదయాన్ని సంపూర్ణంగా ఇచ్చి వాన్ని ఇరుకులు ఇబ్బందులు వచ్చినా సరే దేవుని వైపు చూస్తూ ముందుకి సాగండి. ఆయన పైన పూర్తిగా ఆధారపడండి. ఆయన మీ జీవితాల్లో అద్భుతమైన కార్యాలు చేస్తాడు. మీరు ఊహించని కార్యాలు ఈ దేవుడు చేస్తాడు.

నా భర్తకు వ్యసనాలు వుండటం ఆర్థిక బాధలు దేవుణ్ణి నమ్ముకోవటం వలన మాతో ఎవరు స్నేహం చేసేవారు కాదు. మేము రోడ్డుమీద నడుస్తుంటే రోడ్డుకి ఇంకొక వైపున నడిచేవారు, స్నేహితులు, బంధువులు అందరు ఆయా సందర్భాలలో బాధపెట్టారు. చాలాసార్లు నన్ను , నా బిడ్డలను లోకువగా చూసేవారు. తక్కువ చేసి మాట్లాడేవారు. మా మామగారు ఒకసారి మాయింటికి వచ్చారు. మా చిన్నబాబుకి వాంతులు విరోచనాలు ఆరోగ్యం బాగోలేదు ప్రక్కవాళ్ళు మీ మనవడికి బాగోలేదు డబ్బులు ఇవ్వండి అనివారు చెప్పగా ఎదర రైలు కట్ట వెనుక కాలువ వుంది చేస్తే తాడుకట్టి లాగమని అన్నారు. కొంతకాలానికి మా దుర్గ అక్క, లక్ష్మి, అన్నలు ప్రభువుని నమ్మారు.

6) ఒకసారి ఆర్థిక బాధలలో మా మూడవ అక్క దుర్గ అక్క ఇంటికి వెళ్ళాను బావగార్ని ఒక బస్తా అడిగాను. ఆయన 5 కేజిల బియ్యం ఇవ్వమని అక్కకి చెప్పారు. వాటిని నేను

తీసుకోలేదు. బాధతో బస్సులో తిరిగి ఇంటికి వస్తు వుంటే దేవుడు మాట్లాడాడు. ఒక నాటికి ఆయన కష్టార్జితం ఆయన పొలం నీది అవుతుంది. చెయ్యని వంట, వెయ్యని పంట నీవు తినే రోజు వస్తుంది. నీవు వస్తే చాలు అనే సందర్భాలు అనేక మందిలో నేను తీసుకు వస్తాను అని మాట్లాడారు, దేవుని మాట కాలగమనాన చిన్న కొడుకును మా అక్క చాలా ప్రేమించి దారి చూపింది. మా పెద్ద అక్క నాకు మాచవరంలో ఒక ఇల్లు వేసి ఇచ్చింది, నన్ను పట్టించుకొని ప్రేమించింది.

1980 సం॥లు ఫిబ్రవరి నెలలో దేవుని మొదటి దర్శనం ఇలా అనేక దర్శనాలు ద్వారా స్వరం ద్వారా పరిశుద్ధ గ్రంథంలో వున్న వాక్యం ద్వారాపలుమార్లు బలపరిచాడు. ఇబ్బందులు, సమస్యలు, రోగాలలో నేను చనిపోవాలి అనుకున్నప్పుడు దేవుడు నన్ను కాపాడాడు. కన్నతల్లి, తండ్రి కూడ ఒక బిడ్డను అంతలా కాపలా కాయును. అలా నన్ను ఈ దేవుడు కాపాడాడు. చాలా మంది వారి బాధలలో దేవుడు వారిని పట్టించుకోడు అనుకుంటారు. ఈ దేవుడు మన కోసం ఆయనే దిగా వచ్చిన దేవుడు. 30సం॥ క్రిందట దేవుడు దర్శిస్తే 1985 (86) నవంబరు నెలలో దేవుని సన్నిధికి వచ్చాను. మోహనరావుగారి నేను దేవుని సేవించుట ఆయనకి ఇష్టం లేనందువల్ల వారం విడిచివారం సహవాసానికి వెళ్ళేదాన్ని దేవునిలో ఎదుగుతూ విశ్వాసంలో ముందుకి సాగుతూవున్నాను. మీరు ఏ కొలుస్తారో నేను మీకు అదే కొలత కొలుస్తాను. అని ప్రభువు చెప్పాడు.

ఇచ్చే విషయంలో మనం పిసినారులుగా వుంటే మనం దీవెనలు పొందలేము. మోజెస్ గారు మీ సొమ్ము – సామర్థ్యం – సమయం దేవునికి ఇవ్వండి. అప్పుడు దేవుడు మమ్మల్ని దీవిస్తారు అని చెప్పేవారు. ఒకరోజున మా చిన్న అబ్బాయి అందరం పడుకొని నిద్రపోతున్నాం. ఒక రాత్రివేళ అమ్మ నన్ను ఏదో కుట్టింది అని చెప్పాడు. లైటు వేసి చూస్తే పాము తోక కనిపించింది. అక్కడ ఒక కన్నం ఉంటే అందులోకి వెళ్ళుతూ కనిపించింది. మోహనరావుగారు లేరు. డబ్బులు లేవు. అర్థరాత్రి అసలు నేనేం చెయ్యాలి మా అబ్బాయి కంగారుపడతాడని చెప్పలేదు. ఏదో కుట్టింది పడుకో అని ఆ వ్రేళ్ళకి ఒక తాడుగట్టిగా కట్టి దానిని పిండి, బైబిలు ప్రక్కన పెట్టి ప్రార్థన చేసాను. తెల్లవార్లు అలాగే ప్రార్ధనలో ఉన్నాను. నిన్ను నమ్మిన బిడ్డలు హానికరమైనది త్రాగినను మరణం సంభవించదు అని చెప్పావు కదా ప్రభువా నాకు నీవే దిక్కు సహాయం చెయ్యి అని ప్రార్థించాను. తెల్లవారిన తర్వాత డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళితే కాటు వేసినది విషపుపాము, బాబు ఎలా బ్రతికాడు అని ఆశ్చర్యపడ్డాడు. నేను మా దేవుడు బ్రతికించాడు అని సాక్ష్యం చెప్పాను.



కొంతకాలానికి నా శరీరంలో గడ్డలు వచ్చాయి. శరీరం మొత్తం నొప్పులు నల్లగా మారుతూ శరీరం గుండుసూదులతో గ్రుచ్చినట్లు పోట్లు, డాక్టరు దగ్గరికి వెళ్ళితే చాలా మందులు వాడారు. తగ్గలేదు. రాయవెల్లూరు వెళ్ళమన్నారు. ప్రార్థన చేస్తూ ఉన్నాను. నీవు నన్ను సేవకి పిలిచావు నన్ను స్వస్థ పరచు ఇల్లు గడవటమే కష్టం మరి నేను వైద్యం చేయించుకోవటం ఎట్లు? నేను ఒక ఆదివారం ఆరాధనలో నేను ఉన్నాను. నా కళ్ళు తెరిచే నేను దర్శనం చూస్తూవున్నాను. అనేకులు క్యూలో నిలబడి మోజెస్‌గారు ప్రార్ధన చేస్తూ వుంటే స్వస్థపడి వెళుతున్నారు ఏంటి ఇలా కనిపిస్తోంది అనుకుంటున్నాను. ఒక శుక్రవారం మోజెస్‌గారు అనారోగ్యంతో ఉన్నవారు ముందుకి రమ్మనగా దేవుని ఆత్మ నాలో నీకు చూపించానుగా దర్శనం, అని చెప్పగా వెళ్ళి ప్రార్థన చేయించుకున్నాను. దేవుడు స్వస్థి పరిచిన తర్వాత మరలా ఎన్నడు ఆ నాదరి చేరలేదు. దేవుడు వాక్యంలో చెప్పాడు కదా మీ విశ్వసమే మీకు స్వస్థత అని. మన హృదయంలో అల్ప విశ్వాసం ఎక్కడలేకుండా వుంటే దేవుడు జీవితాలలో కార్యాలు చేస్తాడు.

ఒకసారి మోహనరావు గార్కి మోషన్‌కి వెళ్ళె మార్గంలో ఒకగడ్డ వచ్చింది. అలాగే డ్యూటీకి వెళ్ళారు.

మోహనరావు గారు "లోకంలో ఎవ్వరికి ఏమి వచ్చిన ప్రార్థనలు చేస్తారు. భర్తకు రోగం వస్తే చెయ్యవేంటి" అని నన్ను గొణిగారు, విశ్వాసంతో అడిగితే చేద్దాం అని చూస్తున్నాను అని చెప్పాను. ఆ బాధ భరించలేక మోకరించి ప్రార్థించమన్నారు. ప్రార్థించిన వెంటనే 5 నిమిషాలలో ఆ గడ్డ నొప్పి, జ్వరం అన్ని తగ్గిపోయి స్వస్థపడ్డారు. ఎంత ఆశ్చర్యం. ఈ దేవుడు ఎంత కరుణామయుడు తన బిడ్డలైన వారికి ఎల్లప్పుడు కాపాడుతాడు.

అంట్లు తోముతూ ఉంటే ఆ పాత్రవలె నా ఇంటి వారిని చెయ్యి అని ప్రార్థించేదాన్ని. బియ్యం ఏరుతూవుంటే ఈ బియ్యంలో గడ్డలు ఏ విధంగా ఏరి వేస్తున్నావో నా బిడ్డలో వున్న లోపాలు ఇలా తీసివెయ్యమని ప్రార్థించేదాన్ని. శ్రీధర్‌కి నేను నా భర్త చెప్పేవారం బాగా చదవండని, బుద్ధిగా వుండమని దేవునిపై ఆధారపడమని కుటుంబంలో తల్లిదండ్రుల ప్రవర్తన ప్రభావం, బయటి స్నేహితుల ప్రభావం, లోక ఆశలు ఈ దినాల్లో యవ్వనస్థులని ఎంతగా మరులుగొల్పుతూ వున్నాయి. తల్లిదండ్రులపైన మనం మన పిల్లలని క్రమశిక్షణ ప్రేమ, బాధ్యతతో పెంచాలి. వారి కొరకు ప్రార్థించాలి. వారితో ప్రేమగా వుండాలి వారికోసం సమయం కేటాయించాలి. ఒకరోజు మేలుకో, మేలుకో క్రైస్తవ యువతీ యువకులు పాటపాడుతూ వుంటే శ్రీథర్‌ని దేవుడు దర్శించాడు, ఎంతగానో కదిలించబడ్డాడు. ఇంటర్ 2వ సం॥ చదువుతుండగానే శ్రీధర్‌ని దేవుడు దర్శించడం, బైబిల్ ట్రైనింగ్, మంగళగిరిలో తర్వాత 3సం॥ ట్రినిటి హైదరాబాద్

తర్వాత కాలంలో మోజెస్‌గారు, నిరీక్షణగా గారి దగ్గర సేవలు బైబిల్ కాలేజి టీచింగ్ ఆఫీస్ వర్కు, యూత్ పాస్టరుగా పరిచర్యలకు వాడబడి, తిరిగి దేవుని దర్శనం మీద విజయవాడ రావడం ఇక్కడ ఏలురురోడ్డు, పాస్టర్‌గా లతమ్మ ప్రసాద్‌గారు నియమించటం, కోడలు రమ్మని ఆఫీసులో పెట్టుకోవడం వారికి ఒక బాబు యశస్విని ఇవ్వటం, వీటి అన్నిటి మధ్యలో ఎన్నో బాధలు శోధనలు ఎంత కృంగిపోయిన, నలిగి పోయిన సందర్భాలు వీటి అన్నింటిలోనుండి దేవుడు పైకి లేవనెత్తుకుంటూ వున్నాడు. నేను మా ప్రార్ధన కుటీరంలో, నా పిల్లలు శ్రీథర్ సంఘస్థాపన చేసి అనేక ఆత్మలను కట్టాలని శేఖర్ సంపాదించి దేవునికి యివ్వాలని అంశాలు పెట్టాను, ప్రార్థిస్తూ ఉన్నాను. నా కోరిక దేవుడు నెరవేరుస్తాడు అని నాకు విశ్వాసం ఉంది.

శ్రీధర్ వివాహం, దేవుడు సందర్శించి మాట్లాడి, దేవుని చిత్తానుసారంగా వారి వివాహం జరిగింది. వీరి వివాహం కాకముందే మా మనవణ్ణి ప్రభువు చూపించి యశస్వీ అని పేరు పెట్టమని ఒక ప్రత్యేకమైన కానుక మీకు ఇస్తున్నాను అని చెప్పాడు. అలాగే చినబాబు శేఖర్ వివాహం కూడా దేవుడు మాట్లాడి మా దుర్గ అక్క మనుమరాలు శ్రీ విద్య అంటే అక్క కూతురు–కూతురుని మనుమరాలిని చేసుకోవటం వారికి దేవుడు మాన్‌విక్‌ని ఇవ్వటం వారిని దేవుడు దీవించటం జరిగింది.

అన్ని సందర్భాలలో దేవుని సహాయం కార్యాలు చేస్తూవున్నా ఎన్నో మార్లు, అధైర్యం, దిగులు, చింత, శోధనలో పడిపోవటం మనపై వచ్చే నిందలకి కృంగిపోవటం లాంటివి జరిగినవి. మనం అంతా బాగున్నాం దేవునితో ఉన్నాం అని అనుకుంటాం కాని ఆ సందర్భం వస్తే కాని మనం ఎలా ఉన్నామో మనకి అర్థం అవుతుంది. అయితే శోధనలో పడిపోయాం. దేవుని సన్నిధిలో సరిగా ప్రార్థించటం లేదు అని ఎప్పుడు లోకంలో పడిపోకుండా దేవుని శిలువ మరణం దేవుని వాగ్దానాలు, వాక్యం జ్ఞాపకానికి తెచ్చుకొని, దేవుని వైపు చూస్తూ మనం ముందుకి సాగి పోవాలి. నేను అనేక సందర్భాలు నా జీవితంలో అవి ఉన్నాయి. ఒకోసారి నా కుటుంబంలో మానసిక స్థితిని బట్టి రోడ్డుమీద చాలా సేపు అలాగే గంటల తరబడి నడుస్తూ రూములో ఒంటరిగా వున్న సందర్భాలు, ప్రార్థన చెయ్యలేని స్థితి కృంగిపోయిన స్థితి ఎన్నో వున్నాయి. కాని వీటి అన్నింటిలో నుండి దేవుడు నన్ను విడిపించాడు. ఈ దేవుడు దయ కలిగిన దేవుడు ఒకసారి కృంగిపోయిన చింతలో, దిగులుతో ప్రార్థన చెయ్యలేని స్థితిలో నేను ఉన్నప్పుడు, దేవుడు దర్శనంలో నాకు ఇష్టం అయిన జంట అప్పటి వరకూ బాగానే ఉన్నారు. యాక్సిడెంట్ అయి చనిపోయారు. దేవుని స్వరం వినబడుతుంది. చూసావా ఇప్పటి వరకు బాగానే వున్నారు. అంతలోనే చనిపోయారు. ఇంతలో కనబడి అంతలోనే మాయం అయ్యారు. నా రాజ్యం నేను మాత్రమే శాశ్వతం నేను రానై యున్నాను. క్షణికం అయిన లోకం తీరం కొరకు ఎందుకు నీకు ప్రయాస అని మాట్లాడాడు. అప్పుడు నా హృదయం లోనుండి ఒక పాట కృంగిపోకు ఓ మనసా నీవు కృంగిపోకు ఓ మనసా అని ప్రభు వందించారు.

శరణం వేడుము ఓ మనసా, ఏసు చరణం చేరుము ఓ మనసా, అనే పాట వచ్చింది. పాట నన్ను అనేక మందిని ఆదరించింది. పల్లంట్ల పాస్టరు గారు మంచంలో ఉన్నప్పుడు ఈ పాట ఆయనకకు పైకిలేపి ధైర్యాన్ని ఇచ్చి లతమ్మ – ప్రసాద్‌గారిని నన్ను పిలిచి మీటింగ్స్ పెట్టించుకొని ప్రతిపూట ఈ పాటను పాడించుకున్నారు.

ఒకరోజు మా అక్కలం అందరం కలసి మా అన్నయ్య అమ్మాయి ఓణీల ఫంక్షన్‌కి యనమలకుదురు వెళుతున్నాం అప్పటికి నేను చాలా ఆర్థికంగా బాగా నలిగిపోతున్నాను. మా అక్క నీ భర్త నిన్ను బాధలు పెడుతున్నాడు బాధ్యత లేదు కష్టపడితే తప్పేంటి ఏమైనా కూరగాయలు, ఆకుకూరలు అమ్ముకోవచ్చుగా అని ఎందుకంటే మాచవరంలో అప్పట్లో క్రొత్తగా మార్కెట్ పెట్టారు. నా బాధలు చూడలేక సలహా చెప్పింది. అక్క చెప్పినట్లు ఏమిలేదు కాని అప్పటినా పరిస్థితిని బట్టి నాకు బాధకలిగింది. నేను ఆ కారులోనే ప్రార్థన చేసాను. దేవానీవు నన్ను పిలిచావు నన్ను కూరగాయలు అమ్ముకునే స్థితిలోనే వుంచావు అది నాకు తెలుసు. నాకు నీవు త్వరగా సహాయం చెయ్యి అని ప్రార్థించాను. ఒకప్పుడు అన్నీ ఉన్నాయి కాని మేము ఏమి అనుభవించలేదు. పిల్లలకి రోజుల తరబడి గంజి ఇచ్చాను. మంచినీళ్ళు మాత్రమే ఇచ్చి పడుకోపెట్టిన సందర్భాలు ఉన్నాయి. అవి అన్నీ నాకు ఆశీర్వాద దినాలు. ఎందుకంటే దేవుడు నాకు దగ్గరగా ఉన్నాడు. అవి గొప్పదినాడు. ఆ బాధలు లేకపోతే ఈ సాక్షం ఉండేదికాదు. అంత ఓర్పు సహనం, ధైర్యం, విశ్వాసం నిరీక్షణ అన్నీ నేర్చుకున్నాను. పాటించాను. నీ దీవెనలు పొందుకున్నాను. ఎన్నో అపజయాలు అవమానాలలో విజయాలు పొందుకున్నాను.

ఇది చదువుచున్న మీకు ఏమైన శ్రమలు వస్తే బాధ పడవద్దు. అవి భాగ్య దినాలుగా ఎంచుకోండి శ్రమలు సహిస్తే విజయం వాటి వెనుక ఆశీర్వాదం ఉంటుంది. మీరు దుఃఖంలో బాధలలో ఉన్నప్పుడు మీరు చింతపడితే అది మిమ్మల్ని ఈ చితికి చేరుస్తుంది. ప్రభువువైన మన చింత మనభారం ఆయనపై మోపి నమ్మకంతో ప్రార్థనచేస్తే దేవుడు సహాయం చేస్తాడు.

ఎప్పుడు జనవరి మీటింగ్స్ జరిగినా ఉపవాసాలు ఉన్నప్పటికీ మోహనరావు గారి ద్వారా సైతాను నన్ను మానసిక బాధ పెట్టింది. అనుభవించాను. దుష్టుడు నాతో సవాల్ విసిరేవాడు. నిన్ను నేను ఏమి చెయ్యలేను కాని నీ భర్త ద్వారా శోధిస్తాను అని కాని నా ప్రార్థన వాడి సవాల్‌కి పైగా చేసి విజయాన్ని ఎన్నో మార్లు పొందుకున్నాను. మీటింగ్స్ అప్పుడే ఇంట్లో గొడవ పడేవారు.

చుట్టాలు రావటం నాకు మనశాంతి ఉండేది కాదు. ప్రతి సం॥మీటింగ్స్ టైంలోనే గ్యాస్ అయిపోయేది. నేను పడే అగచాట్లు అన్నీ ఇన్నీకాదు. అద్భుతం, నమ్మలేని నిజం, మా వీధిలో ఇంటిఇంటికి వెళ్ళి గ్యాస్ బండ అడిగాను నేను కుక్కర్‌లో రైస్ కడిగి రెడీగా పెట్టాను. గ్యాసు లేదు వంట చెయ్యకుండా అసలు ఎలా మీటింగుకు వెళ్ళాలి. మోహనరావుగారు వచ్చారు. ఇప్పుడు మీటింగు ఏంటి? నా ఫ్రెండ్స్ భోజనానికి వస్తున్నారు అని ఇంట్లో గొడవ పెట్టుకున్నారు. నేనే వంట చేసి పెట్టి మీటింగుకు వెళతాను మీరు పెట్టుకు తినండి అని చెప్పాను. గొడవలో గ్యాసు అయిపోయిన సంగతి గ్రహించలేదు. పొయ్యి వెలిగించి కుక్కర్‌పెట్టాను. అయితే పొయ్యి వెలిగి వంట అయ్యింది. మీటింగుకు వెళ్ళిపోయాను. మరుసటిరోజు ఎదురింటి ఆవిడ వచ్చి నిన్న గ్యాస్‌లేదు అన్నావు రాత్రి వంట ఎలా చేసావు అని అడిగింది. అప్పుడు గుర్తుకు వచ్చింది. ఆశ్చర్యం ఆనందం అంటే ప్రభువు గొప్పతనం అద్భుతం నాకోసం చేసాడు. ఇది నమ్మలేని నిజం. కాని ప్రభువును నమ్మిన మనం నమ్మాలి. ఎందుకంటే ఆ దేవుడు చనిపోయినవారిని లేపేవాడు శూన్యంలో సమస్తం చెయ్యగలిగిన వాడు ప్రభువు ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా ఈ దేవుడు చేసేవాడు.

నమ్మలేని నిజం 2006 మాచవరంలో కొండ ప్రక్క ఇంట్లో వర్షం వచ్చినపుడు రాళ్ళు పడుతున్నాయి అని గుమ్మడి అపార్టుమెంటులో అద్దెకి వచ్చాం. మామూలుగానే మోహనరావుగారు డ్యూటీలకి వెళుతున్నారు. ఒకసారి ఇంట్లో డబ్బులు లేవు ఎప్పుడైనా చార్జీలకి ఉన్నాయి అని 50 రూ॥ల పాటల పుస్తకంలో పెట్టాను. గొట్టెపాటి శ్రీనివాస్ తాలుకా వారి పెళ్ళి ఎనికేపాడు ఠాంకుశాలలో ఆ పెళ్ళిసంగతి మర్చిపోయాను సాయంత్రం 5 గం॥లకు పాస్టరుగారు విశ్వప్రసాద్ గారు ఫోన్ చేసి ఏంటి జయమ్మగారు ఇంకా పెళ్ళికి రాలేదు మోజెస్‌గారు అందరూ వచ్చారు మీరు రండి అని ఫోన్ చేసారు. త్వరగా బయలు దేరి మా చిన్న అబ్బాయి శేఖర్‌ను చార్జీలకు డబ్బులు అడిగాను, నా దగ్గర లేవు అన్నాడు. సరే అనుకోకుండా ఎప్పుడో పాటల పుస్తకంలో ఉన్న యాభై తీసుకొని ఆటో రూ. 25॥కి మాట్లాడుకొని పెళ్ళికి వెళ్ళాను. ఆటో అబ్బాయి చిల్లరలేదు అన్నాడు. ఎవరో పెండ్లి వారికి సంబంధించిన ఒక బాబు ఆటోడబ్బులు ఇచ్చాడు. నేను యాభై కాగితం యివ్వబోతే తీసుకోలేదు. సరే పెళ్ళిలో పాటలు పాడాను నేను అప్పుడు కూడా ఫాస్టింగ్‌లో ఉన్నాను. సరే తిరిగి మరలా ఆటో ఎక్కి మాచవరండౌన్‌లో దిగాను. సరే అదే యాభై నోటు ఆటో అబ్బాయికి యిచ్చిను. ఇదిగో యాభై అని ఆటో అబ్బాయి అదేంటమ్మ 500రూ॥ల నోట్ సరే చిల్లర మార్చి ఆటోకి యిచ్చి ఇంటికి వచ్చి ఇదేంటి ఇలా 50 కాగితం ఐదు వందల నోట్‌గా ఎలా మారింది అని ఆశ్చర్యం పడుతున్నాను.

అప్పుడు దేవుడు మాట్లాడుతున్నాడు. నా నామ మహిమార్థమే నేను ఇలా చేసాను. ఒక వారంలో నీ యింట్లో ఊహించలేనంత డబ్బు ఉంటుంది. అని చెప్పాడు. నన్ను నమ్మి నాపైన ఆనుకొని నా పని చేసే వారిని నేను ఆస్తికర్తలుగా చేస్తాను. ఆశీర్వాదానికి ముందు ఇది నా సూచన ఆశీర్వాదం అని ప్రభువు చెప్పాడు.

మోహన్‌గారిలో చాలా మార్పు వచ్చింది. నెమ్మదిగా ప్రార్థనలకి కుటుంబం అంతా వస్తున్నాం. మా జీవితాలలో ఇంకా ఎన్నో దర్శనం హక్కుల ద్వారా ప్రభువు మమ్మల్ని ఆదరించి బలపరిచాడు.

కారులో ఆరాధనకు వెళ్ళే యోగ్యత దేవుడు ఇచ్చాడు. నా శ్రీధర్, శేఖర్ నా బిడ్డలిని నన్ను ప్రభువు దీవించాడు. చిన్న కొడుక్కి ఒక మగబిడ్డ, పెద్ద కొడుక్కి ఒక మగ బిడ్డ కలిగారు. 1990 సం॥లో జనవరి మార్చినెల 3 నెలలు దేవుడు నన్ను దర్శించి రాబోయే దినాలు ఎలా ఉంటాయి అని నాకు చూపించాడు,

1. దర్శనం : ఇప్పుడు నేను ఉన్న సిటి అప్పుడు గ్రామం. వర్షం పడుతోంది, కాని అది వర్షం కాదు అయితే వర్షం రోడ్డు మీద ఫ్యాంటు షర్ట్ వేసుకున్న పురుషుడుగాని చీరలు కట్టుకున్న స్త్రీలు ఆడవాళ్ళు గాని లేరు. మనుషులు అందరూ ఏవో కవచాలు వంటివి అంటే బుల్లెట్ ప్రూఫ్స్ లాంటివి వేసుకొని నడుస్తున్నారు, అంటే రోబోట్స్‌లాగా వున్నారు. అయితే వాతావరణ ంలో ఆక్సిజన్ ఎవరికి వారే ఆక్సిజన్ కొనుక్కొని పీల్చుకొని బ్రతుకుతున్నారు. అయితే ధనం వున్నవారు ఎక్కువ కొనుక్కొని జీవిస్తున్నారు, డబ్బులేని వారు కొంచెమే కొనుక్కొని అయిపోగానే చనిపోతున్నారు. ఆక్సిజన్ అయిపోయిన వ్యక్తి రోడ్డుమీద పడిపోకముందే మిగతావారు అందరూ పడిపోయిన అతన్ని పట్టుకొని కొన ఊపిరి ఉండగానే చంపి మనిషి మాంసాన్ని తింటున్నారు. మనిషి మాంసం ఇప్పుడు మాంసాలు ప్యాకెట్స్ ఎలా అమ్ముతున్నారో అలా మనిషి మాంసం అమ్ముతున్నారు.

ఈ కాలంలో భూమి అడుక్కిపిల్లర్స్ వేసి భూమిపైన ఇళ్ళుకట్టుకొని వెళుతున్నారు.

మనం నిత్యం దైనందిన కార్యక్రమాలు అన్నీ ఎవరికి వారే చేసుకోవటం లేదు. ఎవరికి ఆలోచన స్వేచ్ఛ వ్యక్తిత్వం ఏమిలేవు.

దర్శనంలో ఒక విశ్వాసికూతురు చనిపోయింది. మీ అమ్మాయి చనిపోయింది. అని చెప్పాను. ఆ చనిపోయితే చనిపోయిందిలే పర్వాలేదులే అని ఆమె అంటోంది అంటే ప్రేమ లేదు యాంత్రిక జీవితాలు.

వావివరసలు లేవు ప్రేమలేదు ప్రార్థనలేదు. ఆనాటి లోతు జీవించిన సోదోమ గోమొర్రా కంటే హీనంగా ఆ ప్రజలు ఉన్నారు. సంఘాలలో ఆరాధనలు జరుగుతున్నాయి. ఆరాధన

మొదలు దేవుడినే ఆరాధించటం కాని చివరికి వచ్చేసరికి అతి సైతాను ఆరాధన అవుతోంది.

ఈ పరిస్థితులలో ఒక కాలువ దాటటానికి పడవ ఎక్కాము ఆ పడవలో ఒక అమ్మాయిబిడ్డ పడవ అంచులో పడిపోయాడు. సగం నీళ్ళలో సగం అంచులో ఉన్నాడు. అమ్మా బాబు పడ పోతున్నారు అని నేను చెప్పాను. ఆ బిడ్డని ఆ తల్లి పట్టించుకోలేదు. చాలా నిర్లక్షంగా ఉండి అంటే కన్నబిడ్డలను కూడా తల్లులు పట్టించుకోని రోజులు. నిర్లక్షం, ప్రేమలేనిస్థితి దేవుని నమ్మేస్థితిలో లేరు. స్వార్థం ఒక మనిషిని కొట్టి ఒక మనిషిని తినటం జరుగుతుంది.

తట్టుకోలేక ఇంట్లో ఉన్న గ్యాస్ బండ గడియారం కరెంటు బొమ్మలు , కీ బోర్డ్ అన్నీ సామాన్లు చెప్పులు అన్ని బయట పారవేశాను. బైబిలు నెత్తిమీద పెట్టుకొని పారిపోతు న్నాను. పరిస్థితి పరుగొత్తు చాలాదూరం వెళ్లి అలసిపోయాను. ఎంతో భయం హృద యంలో ఆందోళన ఏదో లోకంగా ఉంది దేవా ఈ లోకాన్ని రక్షించవా అనుకుంటూ ఏడుస్తూ పరిగెత్తుచున్నాను. నాకు ఎదురుగా ఒకామె వచ్చింది పెళ్ళిచూపులు వాళ్ళు నన్ను చెయ్యిపట్టుకొని ఆ వాహనంలోకి ఎక్కించినారు. ప్రభువుని స్తుతిస్తూ స్తుతి పాట పాడుతున్నాను. వాళ్ళందరూ వారితోపాటు కలసి నా ప్రయాణం సాగి పోయింది. అప్పుడు దేవుని స్వరనకు వినిపిస్తుంది. చెరిగిపోని విధంగా, పాడవని, చెరగని తరతరాలకి పిల్లల పిల్లలకి ప్రేమలేని ప్రజలలోనికినీ నా ప్రేమను నీ ముందు తరతరాలకి తెలియపరచుకోవాలి అని తెల్పారు.

ఒక రాత్రి నేను మంచి నిద్రలో ఉన్నాను. ఒక స్వరం వినిపిస్తుంది. నువ్వు లే నాతో రా ఈ ప్రజల అయినవారు ఏ స్థితిలో వున్నారో నీకు చూపిస్తాను అని దేవుని స్వరం నాతో మాట్లాడుతుంది. నా శరీరం మంచంమీద ఉంది కాని ఆత్మ నన్ను పిలిచిన ఆ వెలుగులో వెళుతూ ఉంది. ఏ విగ్రహారాధికులని తిరుగుబోతులు మధ్యపానం సేవించేవారు, పేకాట ఆడేవాళ్ళు అసూయపరచగా మోసం, కుట్ర వ్యాపారం చేసేవారికి ఇటువంటి ప్రజల అందరిని చూపిస్తూ కుడి ఎడమలు తెలియక నా ప్రజలు చూశావా ఎలా ఉన్నారో అని వీరి నిమిత్తం నీవు ప్రాయాస పడాలి వీరి నిమిత్తం నీవు ఖర్చు అయిపోవాలి నా పని నువ్వు చేయాలి. ఇదిగో అని నాతో దేవుని స్వరం మాట్లాడింది. అబ్బా! దేవుడు ఎంత గొప్పదేవుడు తన ప్రజలు అయిన వారిపట్ల దేవునికి ఎంత ప్రేమ!

ఆత్మల పట్ల ఎన్నోసార్లు నేను భారంతో దుఃఖంతో కన్నీటితో ప్రార్థన చేస్తున్నప్పుడు మూల్గులతో వాడు విజ్ఞాపన చేస్తున్నప్పుడు ఎంతగా అంటే నా ఆత్మ ప్రభువు ఆత్మలోకి పరకాయ ప్రవేశం చేసినంతగా అంతగా విజ్ఞపనతో అంతగా దుఃఖ ఆ దుఃఖనికి అందు పొందులేదు అంత భారంలో నేను ప్రార్థిస్తున్నప్పుడు ఒక ఆత్మ స్వరూపి నా దగ్గర కూర్చొని నా ప్రార్థన



ఏకీభవించినారు. అది పరిశుద్ధాత్మ ఉనికిగా గ్రహించాను.

<u>పరలోక దర్శనం :</u> ఒక సారి నాకు బాగా అనారోగ్యం కల్గింది. ఊపిరి పీల్చుకోలేక పోతున్నాను. బాగా ఆయాసం బాగా సీరియస్ అయింది. నన్ను హాస్పటల్‌లో జాయిన్ చేర్చినారు. ఊపిరి అందకపోతే ఆక్సిజన్ పెట్టినారు. నా శరీరం బెడ్‌పైన ఉంది. కాని నా ఆత్మ పరలోకం వెళ్ళింది. అక్కడ అందరూ దేవదూతలు తెల్లని వస్త్రాలు ధరించుకుని దేవుదుని స్తుతిస్తూ ఉల్లాసంగా ఆనందంగా ఉన్నాను. పెద్ద సింహాసనం మీద గొప్పవెలుగులో ఒక వ్యక్తి కూర్చుని ఉన్నారు. తెల్లని రాళ్ళతో పొదగింపబడిన కిరీటాన్ని పెట్టారు. తెల్లని చీర కిరీటం మీద నుంచి నేల మీదకంటా వ్రేలాడుతుంది. పెద్ద సితార నా చెవిలో ఉంది. దేవుని పాదాల వద్ద సింహాసము ముందునుచూచి పాట పాడుతున్నాను. “పాట పాడెద నా ప్రియుని జీవికాలమెల్లా అరణ్యయాత్రలో కృతజ్ఞతతో పాడెదను.” అని పాటపాడుచుండగా దేవుడు పరవశుడయ్యారు.

దేవదూతలు రెక్కలు ఊపుతూ కెరటాలలాగా దేవుని స్తుతిస్తూ ఉన్నారు. నేను అనుకుంటున్నాను కదా! అబ్బా ఇక్కడ ఎంత బాగుంది! ఎంత ప్రశాంతంగా ఉంది. నేను ఇక్కడ ఉంటాను అని అనుకుంటున్నాను. అప్పుడు ప్రభువు నాతో మాట్లాడుచున్నారు. నీవు భూలోకంలో నా పని ఇంకా చెయ్యాలి. నువ్వు వెళ్లిపో అని తన చేతితో నెట్టినారు. నేను అనారోగ్యంతో నీరసించగా, ఎక్కడో ఏదో లోతు లోయలో నుంచి ఒక స్వరం నాకు వినిపిస్తుంది. ఏమని అంటే జయా నన్ను వదిలి వెళ్ళిపోయావా అని మోహనరావు గారి ఏడుపు వినిపిస్తూ ఉంది. అంటే రెండు, మూడు రోజులలో స్పృహలోకి వచ్చినాను. అప్పుడు మోహనరావుగారు చెబుతున్నారు డాక్టరు నీవు చనిపోయావని తీసుకొని వెళ్ళిపొమ్మన్నారు. నీ దేవుడే నిన్ను బ్రతికించినారు అని చెప్పారు.

ఈ దేవుడు ఎంత గొప్పదేవుడు. తన బిడ్డలయిన వారికి చనిపోయిననూ, బ్రతికించి ఆయన పనిలో వాడుకొనే దేవుడు. ఈ దేవుని ప్రేమను ఈ దేవుడు చేసిన ఆదర్శ కార్యములను ఎంతని నేను వివరించగలను. ఇలా పరలోక దర్శనాలు 3 సార్లు పొందుకున్నాను. దేవుడు నన్ను సాక్ష్యం వ్రాయమని నన్ను ప్రేరేపించగా 50౹౹లు రోజులు ఉపవాసం ఉండి ఈ సాక్షాన్నె వ్రాస్తు ఉన్నాను. అసలు నాకు అంత వ్రాసే భాష నా దగ్గర లేదు అయినా దేవుడే నాకు తోడుగా వుండి వ్రాయించాడు. అనేక సార్లు ఈ ఉపవాసంలో ఉండగా చాలాసార్లు అలసట చెందేదాన్ని. ఒక రోజు ఇద్దరు దేవదూతలు కన్పించారు. వారికి రెక్కలు ఉన్నాయి. బంగారపు విసిన కఱ్ఱలతో నాకు విసురుతున్నారు. మీరు ఎవరని నేను అడిగాను. మిమ్మల్ని దేవుడు పంపాడు. నా కుమార్తె సంఘం కొరకు, దైవదాసుల కొరకు నా రాజ్య వ్యాప్తి కొరకు

50రోజులు ఉపవాసం ఉండి ప్రార్థన వెల చెల్లించుతోంది. నేను ఏది చెప్పాలో దానిని నా దాసురాలు చేస్తోంది అలసి పోయింది. వెళ్ళి సేద ప్వరమ్మని పంపాడు అని చెప్పినది. నేను ఎంత సంబరపడ్డాను. నా సంతోషానికి అవధులు లేవు. ఎందుకంటే మనిషికి అంతే. ఆయన కృప ఎంతగా నేను పొందుకున్నానో నాకు అర్థం అయ్యింది.సమాజస్థులలోను దైవదాసులను చాలాసార్లు ప్రవచనాలు ద్వారా కూడా దేవుడు బలపరిచాడు.

**నా బాప్తీస్మ అనుభవంలో ప్రభువు దర్శనమిచ్చారు :** బాప్తీస్మము గూర్చి నాకు వివరించి దర్శనం ద్వారా ప్రబోధించారు. ఆదర్శనంలో యింటిలో మండువాలో నీటితొట్టిలో కూర్చుని యుండగా యుద్ధకవచంలో వున్నాను. అపవాది డాలు కత్తి త్రిప్పి త్రిప్పి ప్రయోగిస్తున్నాడు. లోపలికి రా అని ప్రభువు తెల్పారు. నీటిలోపల 10-15 పండ్ల బుట్టలున్నాయి. పెద్ద యిత్తడి గంగాళం ఆకాశంలో వ్రేలాడుతుంది. చాలామంది మనుష్యులు శవాలుగా వున్నాయి. హృదయంపై తెల్లని వస్త్రములో ఒక కలశంనుండి నీరు పై పడగా తెల్లని మాల మెడలో పడుతుంది. జీవం లేని వారికి జీవమిచ్చేది జీవ జలమైన యేసు. నా హృదయం మీద తెల్లని వస్త్రముండే నీటిలో పడ్డాను. కలశంలో నీరు నాపై పడగానే తెల్లని పూలహారంగా మారింది. పాత జీవితం మారి విముక్తిపొంది తండ్రి కుమార పరిశుద్ధాత్మతో నూతన వ్యక్తిగా మారుట యిదే అన్నారు.


మందిరంలో మరనాత సమాజస్తులం అందరం ఉపవాస ప్రార్థనలో ఉన్నాం. ఆకాశం తెరువబడి ఆకాశం నుండి వెలుగు సమాజంలోకి వచ్చింది. అది అందరిపైనా ప్రసరించింది. తర్వాత దేవదూతలు రెక్కలు కట్టుకొని ఒకదని తర్వాత ఒకటి మరనాత విశ్వాస సమాజంలోకి దిగి వస్తూ కనిపించాయి. సమాజస్థుల దేవుడు ప్రవచన రీతిగా – మీరు చేస్తున్న ప్రార్థనలు నేను ఆలకిస్తున్నాను. మీలో ఉన్నా బలహీనతలుసరి చేసుకొని నా ఆజ్ఞలు పాటించండి. మీకు కుటుంబాలను దీవిస్తాను. రక్షిస్తాను వెల చెల్లించండి. అని మాట్లాడాడు.

రక్షణ పొందుకున్న విశ్వాసులు, దైవదాసుల నిమిత్తం, పరిచర్యలు నిమిత్తం, ఎంతో ప్రార్థన చెయ్యాలి. దేవుని రాజ్యాన్ని కట్టటానికి, ఆ భారభరితమైన ప్రార్థనలు విశ్వాసులు చెయ్యాలి. సంఘక్షేమం కొరకు ప్రార్థించాలి.

దేవుని ఆత్మ ప్రేరణలో, మోహనరావుగారు నేనుమాకు ఉన్న దాంట్లో పరిస్థితి బాగలేని ఆడపిల్లలకి 18 మందికి వివాహాలు చేసాము. 10 మందికి స్ట్రీట్ చిల్డ్రన్స్‌కి చదవటం, వ్రాయటం నేర్పించి, చేతి వృత్తులు చెప్పించి వారికి సువార్తను చెప్పి బలపరచాం. ఈ ప్రభువు అందుకే కదా పిలిచింది. ప్రేమించటానికి, క్షమించటానికి కదా మనని పిలిచింది. క్రియలు కలిగిన ప్రేమను వేల చూపించాము. ఇది చదువుచున్న మీరు కూడా మీ కొరకు మీరేకాకుండా ఇతరుల కొరకు కూడా జీవిస్తే అదే దేవుడు చూస్తాడు.

యిది చదువుచున్న మిమ్ములను దేవుడు దీవించాలని, వినయంగా ప్రార్థిస్తున్నాను.

నీ పాదం మ్రొక్కెదన్, నిత్యము సేవించి, నిన్ను పాడి కీర్తించెదను. హల్లెలూయా



## 28. “మారుమనస్సు గల నా జీవిత సజీవ సాక్ష్యము”

**- శ్రీమతి పూర్ణిమ**

(అపొ 10:35) ప్రతి జనమును ఆయనకు భయపడి నీతిగా నడుచు కొనువానిని ఆయన అంగీకరించును.

యేసు క్రీస్తు అందరికీ ప్రభువు.

<u>1. నా బాల్యము :-</u>

దేవునికి స్తోత్రము. దేవుని నామానికి స్తుతి కల్గుగాక. నా దేవుడు రక్షకుడు చీకటి నుండి నిత్య వెలుగులోనికి, నన్ను జ్ఞానములోనికి నడిపించిన ప్రభువుకే మహిమ.

నా పేరు పూర్ణిమ. అయ్యార్ అనగా అరవ బ్రాహ్మణ కుటుంబంలో హిందువుగా పూజలలో పెరిగాను. అద్భుతమైన ఉన్నత కుటుంబంలో నన్ను పెంచారు. నేనేది కోరితే అది అందించే మంచి ప్రేమగల తల్లిదండ్రులను బట్టి చాలా ఆనందిస్తాను. జీవిత విలువలతో పాటు డబ్బుగురించి జాగ్రత్తలు సరిగ్గా బోధించారు. పరిశుభ్రత నీతిగా బ్రతుకు రీతి నేర్పారు. ఏ మతాన్ని ద్వేషించరాదనే సిద్ధాంతము వుండేది. నాన్నగారు ఉద్యోగంలో నిమగ్నమైనపుడు అమ్మ నన్ను విద్యాభ్యాసం పట్ల చాలా శ్రద్ధ చూపించేది. మా ప్రాధాన్యతంతా విద్యయే. సనాచారాలు కూడా ప్రాధాన్యతనిచ్చేవారం మేము. ప్రతి పండుగ వేడుకల్ని అర్థవంతంగా సైన్సుపరమైన కారణాలు గ్రహిస్తూ నిర్వహించేవారము. నా బాల్యమంతా మద్రాసులో గడిపాను. 10వ తరగతివరకు క్రైస్తవ సంస్థ భద్రతకే విలువగా క్షమతో జీవించాను. ఆచారాలలో విగ్రహాలను ముద్దుపెట్టుట మోకరించుట. ప్రార్దనలలో పాల్గొనుట. క్రిస్మస్ , ఈస్టరు కాలాలలో క్రైస్తవ సినిమా చూచేదాన్ని క్రీస్తు సిలువ ధ్యానంలో చాలా దుఃఖించేదాన్ని మంచి, చెడు విచక్షణా జ్ఞానం కల్గి ఉన్నాను. చాలా శ్లోకాలు, పాటలతోపాటు పురాణ గాధలు వింటూ, చివరకు పరలోక ప్రార్దన కూడా వల్లించేదాన్ని పాండిచెరిలో “అమ్మ” అనే పేరున ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ఎక్కువ మౌనం పాటించే అభ్యాసాలు నాకు నచ్చేవి. స్వార్ధం విడనాడాలని తేల్చేవారు. పూల

అమరిక అతి సుందరంగా నన్ను ఆకర్షించేవి.

నా యవ్వన కాలం :-

కాలగమనంలో నాకు అమెరికాలో ఉద్యోగం లభించింది. నా గదిలో నుండే అమ్మాయి స్నేహితుడిగా పరిచయమయిన తెలుగు అబ్బాయితో పరిచయం కల్గింది. అతను హిందూ మతంలోనే ఉన్నాడు. విశాల హృదయంలోగల తల్లిదండ్రుల పెంపకంలో తేడా లేమీ అడ్డురాలేదు. మా సంభాషణలలో బాల్యం కాలేజీ విద్య గూర్చి తెలిసేది. దేవుడే సరిగ్గా తెలియదు. గనుక మతం గూర్చి ఎక్కువ మాట్లాడు కోలేదు. మా ప్రేమను యిరు కుటుంబాలకు తెలిపాము. మా మామగారు ఒక గురువుని వెంబడించగా మేము ఉన్నత కులస్తులుగా యిష్టపడ్డారు. ఆ రకంగా తిరుపతిలో వివాహం జరిగింది. నా అరవ సాంప్రదాయాలలో తొమ్మిది గజాల చీరతో సరదాగా ఆనందించాను నా ప్రాధాన్యతల్లో మొదటిది తల్లిదండ్రులను సంతోషపెట్టుట, బంధువుల ముందు దర్జాగా జీవించాలి. పెండ్లియ్యాక తీర్ధయాత్రలకెళ్ళాము. నా భర్తకీవిగ్రహాలపై ఆసక్తి లేదు.

తల్లి క్రీస్తును వెంబడించే విశ్వాసికాగా యిద్దరికీ తెలిసిన పరలోక ప్రార్దన రోజూ పనికి వెళ్ళేముందు చెప్పేవారం. నా భర్తపై వారి తల్లి క్రైస్తవ విశ్వాస ప్రభావముంటుంది గనుక, అది నా భర్త అనుభవాల్లో గ్రహించాను. నా భర్త చర్చికి వెళ్ళుటలో పంతం లేదుగనుక కాలం సాఫీగా సాగిపోయింది.

ఆత్మీయ సత్యం తెలిసికోవాలనే తపన :

సరిగ్గా 5 సంవత్సరముల తర్వాత నేను గర్భవతినయ్యాను. నేను కోరింది పొందాను. అమెరికాలో మంచి యిల్లు, మంచి ఉద్యోగం అందరూ అభిమానిస్తూ ప్రశంసించే సన్నిహితులు, ప్రేమించే భర్త నన్ను వెంబడిస్తూ క్షేమం కాంక్షిచే పరివారం. ఏదిఏమైనా నిజదేవుని గూర్చి తెలిసికోవాలని ఆశించాను. దేవుడెవరు? ఎలా ప్రార్థించాలి? ఎందుకు ప్రార్థించాలి అని ఆలోచించగా అమ్మ 13 టేప్రులను తెచ్చింది. హిందూ మతం గూర్చిన వివరణ ఉంది. కాస్త తృప్తిపడ్డాను.

క్రైస్తవ విశ్వాసానికి ఆరంభం :-

మా అత్తగారు మా యింటికి అమెరికా విచ్చేసారు. నాకు బలహీనమైన పాప పుట్టింది.. 4.5 పౌన్లు బరువుతో పుట్టింది. మా అత్తగారు ఆమె ఆంధ్రలో 8వ తరగతి చదివింది. నా అనుదిన చర్యలో నాకు చాలా మృదువుగా ప్రేమతో మెలిగేది. మా అవసరాలన్నీ చురుగ్గా గమనిస్తూ సహాయ పడుటలో ఆసక్తి చూపేది. తన చిరునవ్వుతో ఇల్లంతా ఆనందంగా



సంచరిస్తూ, ఆ నవ్వు అంటువ్యాధిగా అందరినీ నవ్వించేది. ఆమె జీవితం చాలా కష్టాలతో కూడినదైనదని నా భర్త తెల్పారు. అనేక రకాల శ్రమల పరంపరల నెదుర్కొని బంధువుల అవహేళనల పాలయ్యేది. నేను నా అత్తగారిని బాగా చూస్తే, ఆమెను బాగాపొగిడి మంచి పేరు తెచ్చుకోవాలనే ఆమెను పరామర్శించేదాన్ని కాని ఆమె చేసిన పనులన్నీ అతి కష్టంమీద అంగీకరించేదాన్ని. మా యిద్దరి జీవితాలు విభిన్నాలు. సాంఘికంగా, ఆర్థికంగా మానసికంగా మా యిరువురి దృక్పదాలు చాలా విభిన్నమైనది. నా భర్త తల్లి మేము కలసి బ్రతకడం అంత సులభము కాదు. నా వంటగది పెత్తనమంతా ఆమె చేతుల్లో ఉంచాలంటే చాలా కష్టంగా తోచేది. నా పసి పాపను చక్కగా లాలిస్తూ మంచి పాటలు పాడి ఆనందించేది. నా బిడ్డను క్రైస్తవ మతంలోకి మార్చుతుందని భయపడేదాన్ని, నన్ను కాదు ఆ పాప గూర్చి భయపడేదాన్ని. నా భర్తకు ఆమెపై చాడీలు చెప్పేదాన్ని ఆమెనులోక జ్ఞానంతో అంగీకరించాను. ఇష్టతతో, హృదయంతో కాదు. నిజంగా ఆమె నా అమ్మవలె నాకుండదని భావించాను. ఆమె నాతో సాక్ష్యాన్ని పంచుకున్నారు. "అమ్మా, నేనుకూడా చాలా పూజలు చేసేదాన్ని యివన్నీ నా కేదీ ఆదరణ నివ్వలేదు చాలా ఆందోళనలో బాధపడే సమయంలో ఒక విశ్వాసి క్రీస్తును గూర్చి వివరించారు" అన్నారు. తర్వాత పసిపిల్ల వంటె విశ్వాసంలో నమ్మింది. ఏదో రీతిగా శాంతి కావాలని కోరింది. తన పరిస్థితులేమీ మారలేదు.

తన మనస్సు మారి రూపాంతరమయింది. పూర్తిగా దేవునిపై అనుకొనుటకు ఆరంభించింది. ఆమె మారినదే కాక యితరులను మార్చుటకు ఆశించేది. తనను సంబంధించిన ప్రతివారిని క్రీస్తు ప్రేమలో తాకుట ప్రత్యేకతయే. విభూతి వంటె అద్భుత కార్యం కాదుగానీ గణేష్ వంటి పాలు త్రాగే ఆశ్చర్య క్రియకాదు. క్రీస్తుతో కష్ట సమయాల్లో అతిసన్ని హితంగా మెలిగే పరిస్థితుల్లో దేవుని దక్షణ హస్తము ఆదరించు ఆదుకొనుటలో శాంతిపొందుట అది గొప్ప అనుభవమని తెల్పారు.

దేవుడు మా అత్తగారి బాధల్లో నుండి లేపారు. తగిన శాంతి నిచ్చారు. అవధులు లేని ఆమె ప్రేమ యితరులకు పంచుకోగల్గుచున్నారు. క్షమతోఅమె ద్వారా ప్రభావితమైన జీవితాలన్నీ చాలా గొప్పవి. దేవుడెక్కడో కైలాసంలో లేరు. ప్రస్తుతము నన్న పట్టుకొని ప్రతిక్షణము నన్ను నడిపించేవారు ప్రభువే.

నా అత్తగారి సాక్ష్యాన్ని బట్టి "నేను సేవించేది సజీవుడైన దేవుడినే. అందుకని మీరేమీ అతిశయించవద్దు. నా విగ్రహాలకీ శక్తి ఉంది అని తెల్పాను. యిది ఒకే దిక్కులో జరిగే ఆరాధన. అది సరిగ్గా పనిచేస్తే దేవుడో నా పట్ల గొప్ప కార్యాలు చేస్తాడని గ్రహిస్తాను అని

చాలా నిబ్బరంగా జవాబిచ్చాను. నేను యిద్దరు స్త్రీలను క్షుణ్ణంగా పరిశీలించాను. మా అమ్మ, మా అత్తగారు వీరిని ప్రతికోణం నుండి పోలికల తేడాలను గమనించగా, యిద్దరూ పవిత్రులే. విశ్వాసాన్ని క్రమబద్ధంగా నిలుపుకుంటున్నవారే. ఏది ఎట్లున్నా మా అమ్మ విశ్వాసానికి జీవిత విధానానికి స్వల్పంగా తేడా ఉంది. మా అత్తగారి విశ్వాసంలో చాలా దీనత, వినయము, ప్రేమ , ప్రేమ దాగివున్నాయి. కోడలి ముందు కూడా తగ్గింపుగా ప్రవర్తించేది. అత్తగారు నా పట్ల వినయం చూపుట లోక విరుద్ధం. ఆమెను చాలా ప్రేమగా చూడాలని ఆశించాను. కానీ దానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాను. నా జీవితంలో నేనైతే అందరికీ మంచి దానిలా కల్పించాలని తాపత్రయపడుతున్నాను. ఆమె పట్ల సణుగుచూనే ఉన్నాను. ఎవరూ నాలోనున్న బలహీనతలు చూడలేరని తలంచేదానిని. నా హృదయంలో వెల్తి ఉండేది. అందుకై సత్యాన్ని అన్వేషించాలనే తపన ఆరంభమైంది.

మా అత్తగారి మాటల్లో రుచి చూచి దేవుడు ఉత్తముడని గ్రహించమంది. వెనువెంటనే అంగీకరించలేదు. మరికొన్ని సాక్ష్యాలు వినాలనే ఆశించాను. ఒకసారి దూరప్రయాణం చేసే సమయంలో ఎన్నో సాక్ష్యాలు వివరించారు. దేవుని ఆత్మ ప్రేరణతో చెప్పిన మాటల్ని విన్న తర్వాత నా శరీరము కంపించసాగింది. నాలో ప్రత్యేకమైన కోరిక చెలరేగింది. దేవుని ఆత్మ తానే ఉచ్ఛరింప శక్యముగా మూల్గులతో నా మాటగా అత్తగారికి తెల్పాను. “అమ్మా, నీకున్న భక్తి విశ్వాసాలు నాకు కావాలి.” యీరీతిగా విశ్వాసంలో ఎగిరి గంతులు వేసిన అనుభవంతో ప్రశ్నించి, ప్రార్థించమన్నాను. నా పాపాలు భరించినందుకై క్రీస్తుకు నా హృదయాన్ని అర్పిస్తూ పాపాలన్నీ ఒప్పుకున్నాను. నా అత్తగారి మాటల్ని నేను తిరిగి వల్లించాను. యిదే యేసును నేను సినిమాలో చూచాను. బైబిలు ఎట్టిది? యేసు ఎవరు? నా అత్త ప్రార్థనలు, ఆమె హృదయంలో ప్రేమ నా జీవిత విధానాన్ని ఆలోచనలను పూర్తిగా మార్చింది.

ప్రతి ఉదయాన 4 గంటలకు లేచి ఆమెతో ప్రార్థించుటలో ఆనందిస్తున్నాను. నా జీవితంలో క్రీస్తును అంగీకరించిన నెల అతి విలువైన ప్రాముఖ్యమైన కాలంగా గ్రహిస్తాను. దేవుని గూర్చి క్రొత్త విషయాలు తెలుసుకొనగల్గాను. దేవునికై తపన, ఆకలి కలిగియుండి ఎన్నో సంవత్సరాలు నష్టపడ్డానని బాధపడ్డాను. గతంలో క్రియలు, భావాలు, ప్రాధాన్యత కల్గియుండగా క్రీస్తు నన్ను స్నానం చేసే సమయంలో నా పాపాలన్నీ ఒక గంటసేపు ఏడ్చి ప్రార్థించాను. గత పాపాలన్నీ ఒప్పుకున్నాను.

అప్పట్లో బైబిలు జ్ఞానం లేదు. పసిపిల్ల వంటి విశ్వాసం కల్గియున్నాను. యీ రీతిగా క్రైస్తవ జీవితం నాకు ఆసక్తి కలిగించింది. పాపబంధాల నుండి విడుదల పొందాను. ఒకరోజు



రైలులో ప్రయాణం చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు నాతో కూర్చున్నారు. పెద్దవారే గనుక వీళ్ళతో నా ప్రేమను ఎలా పంచుకోగలను? అని కాస్త చిరాకు పడ్డాను. వారు విగ్రహాల చోరీ గూర్చి చర్చిస్తున్నారు. నేను మౌనంగా బైబిలు చదువుకుంటున్నాను. నన్ను గమనించి “అమ్మా, నీవు చదివేది బైబిలేనా? అన్నాడు. 3 గంటల మామాటలు కొనసాగాయి. ఆయన కళ్ళతో సత్యం తెలుసుకోగల ఆశ ఉంది. పసిపిల్ల తల్లి పాలకై గల తపన కన్పించింది. నా హృదయం ఆనందంలో ఉప్పొంగింది. మరొక వ్యక్తిలో కూడా ప్రభువు ప్రేమ తెల్పాను. నా సాక్ష్యము యితరుల హృదయాన్ని తాకాలి, ఆరని జ్వాలగా రగిలిపోవాలని నా ఆకాంక్ష నాకెట్లు క్రీస్తును ప్రత్యక్ష పర్చుకున్నారో, చదువరీ, నీలో ఆశను బట్టి దేవుడే కనబడి స్వరంలో మాట్లాడి, వాక్యం ద్వారా హెచ్చరికలు పొందాలని నా ఆశ. క్రీస్తు ప్రేమలో నిత్యత్వం వరకు సాగిపోదాం.

నా పాపభారం తొలగించినాడు.
నావాడు నజరేయుడు
నా కాపరైన నాఊపిరైన
నా యేసు భగవానుడు సర్వాధికారి॥



## 29. “భయపడకుము – నీవు నా సొత్తు” అనిపల్కినదేవుడు నా రక్షకుడు

**-శ్రీమతి రమా, శ్రీనివాస్**

యెషయ : 66:13 “ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్ములను ఆదరించెదను. యెరుషలేములోనే మీరు ఆదరించబడెదరు.

బాల్యము: – నా పేరు రమ ప్రస్తుతం అమెరికా నూజెర్సీలో భర్త శ్రీనివాస్ గారితో స్థిరపడి బాబు శ్రీరామ్ తల్లితండ్రులుగా క్రీస్తు సహవాసంలో ఆత్మీయుల మధ్య నిత్యానందంతో నడిపిస్తున్న నా రక్షకుని సదా కీర్తించుచున్నాను.

నా తల్లి దండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో నిమ్మకూరు ఎలమర్రు వాస్తవ్యులు. మా నాన్నగారు ఉన్నత ఉద్యోగిగా సిరుపూర్ తెలంగాణాలో కాగజ్‌నగర్‌లో కెమిస్టుగా స్థిరపడ్డారు. నా విద్యాభ్యాసము అక్కడే జరిగింది. నా తమ్ముడు, నేను ఆనందంగా మా బాల్యాన్ని గడిపాము. విగ్రహారాధన మా గృహంలో ఆచారంగా ఉండేదిగానీ, నాలో వింత ఆలోచనలు వేధిస్తూ ఉండేవి.

రాళ్ళు, రప్పల రూపంలోగల దేవతల పూజలు నన్ను ఆకర్షించలేదు గానీ, మా యింటి

ప్రక్కనున్న మా ర్వాడీ వారు క్రైస్తవులు నివసించేవారు. క్రైస్తవుల పాటలు వినేదాన్ని గానీ ఏదేవుడూ నన్ను ప్రభావితము చేయలేదు. అదొక----------- ఆరాదించుట అలవాటయింది. జీవము లేని రాళ్ళకు మ్రొక్కుట బుద్ధిహీనతగా తలంచేదాన్ని గానీ అందరితో పాటు పండుగలు వేడుకలలో పాల్గొనేదాన్ని నా స్నేహితులు నావాదం వింటూ, ఏదోఒక రోజు నిజదేవుడున్నాడని ఒప్పుకోక తప్పదు సుమా! అని సవాలు చేసేవారు. చదువు పెరిగే కొద్ది క్రమంగా దేవుడు లేడనే నాస్తిక భావాలతో నింపబడ్డాను.

సామెతలు : 20:27

"నరుని ఆత్మ యెహోవా పెట్టిన దీపము అంది అంతరంగములన్నియు శోధించును దేవుడు లేడని బుద్ధిహీనులు. తలంచగలరని కూడా వాక్యము భోధిస్తుంది. ఇవన్నీ నాకు తెలియని రోజుల్లో జుయాలజీ సబ్జట్టులో ఎమ్.ఎసి చదువుట ఆరంభించాను. కాకతీయ విశ్వవిద్యాలయములో ప్రవేశించాక నా జీవితంలో క్రీస్తును గూర్చి అనుభవజ్ఞానము కల్గిన ధన్యత లభించింది. హల్లెలూయ అదే రోజుల్లో మా అమ్మ, నాతమ్ముడు ఇంజనీరింగు పరీక్షలకు సిద్ధబడుటకై విజయవాడలో ఒక గదితీసుకొని వండిపెడుతున్న రోజుల్లో, క్రీస్తు సువార్త కూటాలు సమీపంగా జరుగుట వల్ల ఆమె చెవిలో పాటలు, మాటలు విన్పించుట ద్వారా విశ్వాసం అంకురమైంది. క్రీస్తు ఆమెను సంధించారు. ఆమె స్వయంగా క్రీస్తు అనుచరుల సహకారంతో క్రీస్తును అంగీకరించుట గొప్పభాగ్యమని భావిస్తాను. ఆమె నేడు నిత్యానందంలో క్రీస్తుతో జీవిస్తున్నారు. ఆమె విశ్వాసము అతి రహస్యంగా దాచుకోగల్గింది. మా నాన్న గారికి తెలియజేయలేదు. హింసకు భయపడి రహస్య క్రైస్తవురాలిగా తన జీవితం ముగిసింది. ఆమె ప్రార్థనా శక్తి నన్ను తాకింది. సరిగ్గా ఉన్నత విద్యకై వరంగల్ వెళ్ళుటకు ముందుగా బైబీలు చదవాలనే ఆశ కల్గింది. మా ఇంట్లో అప్పటికే ప్రక్కఇంటివారిచ్చిన రెండు బైబీళ్ళున్నాయి.

అది 1984వ సంవత్సరము నాకు క్రీస్తును గూర్చిన సువార్త, సువార్తను చదువుట ద్వారా ఆరంభమైన ఆసువార్త శక్తి నన్ను నేటివరకు వెన్నంటి సంరక్షిస్తూ ఆదరిస్తూ, నడిపిస్తూ మంచివిశ్వాసిగా అమెరికాలో నిలబెట్టింది. దేవునికే సదాస్తుతి మహిమకలుగుగాక. క్రీస్తు గొప్పదేవుడు సజీవుడు అని నమ్ముకో అనిగానీ ఎవరూ నాతో చెప్పలేదు. నేను వినలేదు. నాకు నేనుగా అర్ధము కాకపోయినా బైబీలు చదువుచున్న అనుభవంలో వింత శాంతి, నెమ్మదికల్గేది. ఏదో ఒక మంచి పుస్తకము చదువుచున్నాననే తృప్తి మిగిలేది.

**రక్షణ స్థిరత, సేవానుభవం:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో నా ప్రదేశము, క్రీస్తు నాజీవితంలోకి ప్రవేశించుట, ఈ



రెండు ద్వంద్వానుభవాలు నా జీవితంలో గొప్పమలుపునిచ్చి నిలబెట్టాయి. ప్రసన్న గంటా అనే విద్యార్థిని నేనున్న హాస్టలు గదికిచేరి, "నా కొకరూమ్ మేట్‌కావాలి ఆమె క్రైస్తవురాలైయుండాలని కోరింది." నాకు చాలా ఆవేశం కల్గింది. మానవరీత్యా నేను తనకు తగనా? ఎవరయితేనేమి? నేను కూడా బైబీలు చదువుతాను అనిభావించి "నీదృష్టిలో క్రిష్టియన్ అంటె ఎవరు? "అని సూటిగా ప్రశ్నించాను. క్రీస్తును ప్రేమించి వెంబడిస్తారు. క్రమంగా చర్చికి వెళ్తారు. క్రీస్తు ఆదర్శాలన్నీ పాటిస్తారు. చాలా మర్యాదగా ప్రవర్తిస్తారని తెల్పింది. "సరేనండి, మీరు చదివే బైబీలు నాకు కూడా ఇష్టమే, మీ కిష్టమైతే నాకు తోడుకావాలి గనుక నాతో ఉండు" అని చెప్పాను. ప్రసన్న దీనికి సమ్మతించి నా గదిలో 3 రోజుల తర్వాత దేవుని చిత్తము కొరకు ప్రార్థించిన తర్వాత రూమ్ మేట్‌గా చేరింది. నిజంగా క్రీస్తును వెంబడించే వారిలా ఉంటారా? అని ఆశ్చర్యపడే రీతిగా ప్రసన్న వ్యక్తిగత ఆదర్శాలు ఆమె మంచి మాదిరిచూపగల జీవితం నన్ను క్రీస్తును వెంబడించుటకు ప్రోత్సాహాన్నిచ్చింది.

1కొరింథి: 3:16

"దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది. మీరు ఆ ఆలయమైయున్నారు" అనిపౌలు భక్తులు తెల్పాడు. తన పత్రిక ద్వారా ధైర్యంగా చెప్పిన మాటలు అనుసరణీయాలు.

1కొరింథి: 11:1 "నేను క్రీస్తును పోలి నడుచుకున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి. నిజమే క్రీస్తు అనుచరులే క్రైస్తవులు లోకానికి ఉప్పుగా, వెలుగుగా ఉండాలి. సత్క్రియలలో దేవుని మహిమపర్చే వారిగా, లోకంచదివే పత్రికలుగా, సువాసనగా జీవించాలని ప్రభువు కోరుచున్నారనేది ఆమె జీవితానుభవ పాఠాలు నాకు నిజజీవితాన్ని నేర్పించాయి. ప్రసన్న ఉదయాన్నే కనీసం రెండు గంటలు వాక్యధ్యానము ప్రార్థనలో గడిపేది. అంత సమయము వినియోగించాలా అని ఆశ్చర్యపడుతూ ఎంత పిచ్చి అలవాటో అని భయపడ్డాను. అన్ని సమయాల్లో ఆమె చూపించే ప్రేమ, మర్యాద సమయోచిత విజ్ఞానము, వివేకము ఆలోచింప -----------జేసేది.

సరిగ్గా ఒక్కరోజులో హాస్టలులోనున్న 60మందిపైగా నున్న విద్యార్థులలో క్రైస్తవులను సంప్రదించి సమకూర్చి బైబీలు స్టడీ ఆరంభించుటకు ప్రయత్నించింది. ఆమెలో క్రీస్తు పైగల ప్రేమ ఆరనిజ్యోతిగారగిలి, ఇతరులను రగిలించింది. ఆమె ముందుగానే ఈ ఉన్నత సంకల్పం కల్గియున్నందున కొన్ని అదనపు బైబీలు గ్రంధాలు పాటల పుస్తకాలు సమకూర్చుకోగల్గింది. ఆమె ముందుచూపు, నిర్వహించాలన్న అచంచల విశ్వాసం, అంకురిత దీక్ష నన్ను విపరీతంగా ఆకర్షించింది. ఎంతో ఉజ్జీవంలో గుండెల్ని తాకీ అర్ధవంతమైన పాటలు శ్రావ్యంగా పాడుట బైబీలు

వాక్యవివరణ, అందరినీ చర్చులో పాల్గొనే రీతిగా నడిపించేతీరు నాకు ఆనందాన్ని కల్గించేది. నేను తన రూములోనే ఉండుటచే ఆగదిలోనే ప్రార్థనా సమావేశాలు జరుగుచున్నందున నేను క్రీస్తును గూర్చి మరింత వివరంగా తెలిసుకోగల అవకాశం కల్గింది. దేవుడే వాక్యం వాక్యం రెండంచుల ఖడ్గంవంటిదే కాదు అద్దం వంటిది, సబ్బువంటిది, అగ్నివలె హృదయాల్ని మండించే సమర్థతగలది. అది నన్ను మార్చింది.

ప్రసన్న వంటి మంచి వ్యక్తి నాకుతోడు దొరికింది మాట్లాడుకొనుటకు మనిషికావాలి. కద! ప్రతి చిన్న విషయానికి దేవుని చిత్తము కనుగొను ఆధారము స్వభావం నన్ను చాలాసార్లు ఆలోచింపజేసేది. కనీసం గదిలో రూమ్‌మేటు నిర్ణయంలో కూడా 3రోజులు ప్రార్థనలో కనిపెట్టుట క్రైస్తవ జీవితాన్ని గమనించగా ముగ్దురాల్ని చేసిన మరొక వ్యక్తి అన్నకుట్టి ఆమెలో ప్రత్యేక లక్షణాలు కన్పించేవి. ఆమె ప్రదర్శనలో ఏలోపం వెదికినా దొరికేది కాదు. అందరి ప్రేమకు పాత్రురాలిగా ఆప్యాయంగా మాట్లాడేది. నాలోకూడ ఒక మంచి లక్షణం దేవుడుంచారు. ప్రతి వ్యక్తిలోనున్న మంచిని గుర్తించగల్గుట. అంతేకాదు ఆమంచిని అనుసరించాలనే తపన ఉండ ేది. మా అమ్మతో పాటు అమ్మ స్నేహితులు చేసే వంటలు, అల్లికలు ప్రత్యేకతలన్నీ గమనించి, నేర్చుకొనే దాన్ని పెద్దలంటే చాల గౌరవం, ప్రేమ చూపుట కిష్టపడతాను. నా స్నేహితులంతా తమాషాగా విమర్శించేవారు. నేను పట్టించుకొనేదాన్ని కాదు. ఇదే మంచి మనస్సుండుటచే నేడు నిజ క్రైస్తవిశ్వాసులను ప్రేమించుటకు ఆశించాను.

నేను కూడా మంచి గృహిణిగా మారాలని ఆశ వుండేది. ఎదెట్లున్నా, నేడు నా అనుభవంలో నేను నమ్మి వెంబడిస్తున్న సజీవుడైన రక్షకుడైన క్రీస్తుకు మించిన ఔన్నత్యము గల వ్యక్తిగానీ, దేవుడుగానీ, మరెవ్వరూ లేరు. సర్వశక్తివంతుడు, సర్వజ్ఞాని, సర్వసంపదలదాత యేసే. సద్గుణాల నిధి లోపంలేనివాడు. ఆ క్రీస్తునే అనుకరించాలి, అనుసరించాలి. ఆయనే పూర్తిగా నమ్మదగిన దేవుడని, రక్షణ పొందిన నాటినుండి నేటి వరకు క్రీస్తుతో జీవించుటలో గొప్ప ఆనందాన్ని సంపూర్ణ శాంతిని పొందుతున్నాను. క్రీస్తును స్వయ రక్షకునిగా అంగీకరించాలి. దానినే మారు మనస్సు పొందుట అంటారని నాకెవరూ బోధించలేదు. నిజక్రైస్తవుల జీవితంలో నాకు సుబోధములుగా మారాయి.

**క్రీస్తు విశ్వాసుల సహవాసం :-**

నేను చదువుకొనే రోజుల్లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ అంటూ చాలా ఏడ ్పించేవారు. కానీ ప్రసూన, నా రూమ్‌మేట్ వారిని ఆప్యాయంగా ఆహ్వానించి, దేవుని పరిచయం చేసి పాటలలో బైబిలు స్టడీ ద్వారా ఆనందించే అవకాశాలిచ్చేది. నామకార్థ క్రైస్తవులు, క్యాథలక్కు విశ్వాసులు కూడా వాక్యశక్తిని ఆశ్రయించి ఉజ్జీవంలో ఆపేక్షతో తపనతో క్రీస్తును ----------వారు వెంబడించేవారు.

నేను ఒక హిందువుగా నుండి, క్రైస్తవ సిద్ధాంతాలను గౌరవిస్తూ పాటలు పాడి వాక్యం వినుటగమనించి క్రైస్తవులు సవాలు చేయబడి క్రీస్తును మరింత ఎక్కువ ప్రేమించుట కారంభించారు. మేమంతా ఆదివారం ఆరాధనకు వాక్యా పరిచర్య చాలా గొప్పగా జరిగే హెబ్రోను సహవాసానికి వెళ్ళేవారం. ఆప్రాంతంలోనే బైబిలు సత్యాలెన్నో చాలా స్పష్టంగా గ్రహించగల్గాను. రక్షణస్థిరత, నీటి బాప్తీస్మ ఆవశ్యకత, రక్షణ తర్వాత క్రీస్తు ప్రేమలో, విశ్వాసుల సహవాసం కావాలన్న సత్యాన్ని గ్రహించి, ఈ ఆధ్యాత్మికాన్వేషణలోనే వింతగా ఆనందంగా నా విద్యాభ్యాసం కొనసాగించాలి.

నా జీవితంలో మధుర జ్ఞాపకాలనిచ్చిన ఉజ్జీవ సభలలో నా అనుభవం మంచవలెను కింగ్ ఆఫ్ కింగ్స్ అనే పేరున అంతర్జాతీయంగా సభలు జరిగాయి. మేమంతా పాల్గొన్నాము. ఆ బోధకుని ప్రసంగం సూటిగా నాగుండెల్ని తాకింది. లూకా 19 అధ్యాయంలో పొట్టి వాడైన జక్కయ్య క్రీస్తును చూడగోరి ఆశక్తితో చెట్టు ఎక్కాడు. పేరుపెట్టి పిలిచిన క్రీస్తును, తనపై అపారకృపను కనపరిచిన ప్రభువు పరుగెత్తి చేర్చుకున్నాడు. నేడే ఆయింటికి రక్షణ ఉచ్చులూ, వింతైన మాట నన్ను అలరించింది. నశించిన దానిని వెదగి రక్షించుటకు క్రీస్తు వచ్చారు. అంతేకాదు ప్రసంగము ముగింపులో చాలా సూటిగా ప్రశ్నించి ప్రశ్న నాకోసమేనని భావించాను.

ప్రియ సోదరీ, నీవు ఈ క్షణం మరణిస్తే ఎక్కడుంటావు పరలోకం చేరు అర్హత నీకుందా?

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. నేనిప్పుడు ఆలోచించలేదు ఏదో క్రీస్తు మంచి దేవుడని, ఆయనను అనుసరిస్తే చాలనుకున్నాను. కానీ క్రీస్తు వ్యక్తిగతంగా నా కొరకు, అందరి కొరకు లోకంలో కన్యకు జన్మించి ప్రవచనాలాధారంగా జీవించి సిలువలో శ్రమపొంది. తన రక్తం ద్వారా పాపక్షమాపణ ద్వారా రక్షణ నిత్యజీవాన్ని ఇచ్చే గొప్ప దేవుడని ఆక్షణమే గ్రహించగా అవిరామంగా కన్నీరు స్రవించగా నా అవిధేయతను, పాపాలన్నీ ఒప్పుకొనగా గొప్ప రక్షణ ానుభవాన్ని పొందాను. హల్లెలూయ

1యోహాను-1:7 అన్యోన్య సహవాసం కల్గినపుడు యేసు రక్తము ప్రతి పాపము నుండి పవిత్రులను చేస్తుంది. అంతేకాదు ఆయన నామము నందు విశ్వాసముంచిన వారికి ఆయన

పిల్లలగుటకు అధికారమనుగ్రహించెను. నేను క్రీస్తుకు చెందిన వ్యక్తిని కదా! అని నా హృదయము నిండుగా ఉత్సాహంలో ఉరకలు వేసింది ఇదే నా మారు మనస్సు అనుభవం. నాలోకల్గిన గణనీయమైన ఆత్మీయతను నాస్నేహితులు గమనించి ప్రశ్నించసాగారు. ఏదో అవసరాలుంటేనేగా దేవుడు కావాలి. నీకేమి తక్కువైంది? మంచి తల్లితండ్రులు, ఆస్తి, చదువు అన్నీ ఉన్నాయి. నీకిదేమిపిచ్చి? ఔను నాకు గతంలో దేవుడు లేడు. నిజదేవుడు నన్ను సంరక్షించుట అవసరమని నమ్మాను. ఆయన గొప్ప దేవుడు. ఉత్తముడని రుచిచూచి ఎరిగాను అని జవాబిచ్చాను. నాలో చదువుకునే ముస్లిము మతస్తుడు నన్ను సవాలు చేస్తే హేళనగా మాట్లాడాడు. అహా! నీవు ఈ క్రైస్తవుల దేవునినే ఎందుకు నమ్మాలి? పుల్లని రుచిని, తీయగా ఉందని చెప్తున్నావేమో అన్నాడు. దానికి జవాబుగా "మంచి చెడులను గూర్చి తెలిసికొనే జ్ఞానము నీకు దేవుడివ్వనపుడు నీభావాలన్నీ వక్రంగానే ఉంటాయి".

అసలు నా భావంలో ఈ లోకంలో ఎన్ని సంపదలున్నా, ఉన్నత విద్యలున్నా అధిక ఆస్తి, అంతస్తులు రిత్యా ఉన్నత పదవులున్ననూ, క్రీస్తు నీజీవితంలో లేనిచో ఏదీ సంపూర్ణ జీవితం కానేరదని నమ్మకంగా చెప్పగలను. అంతేకాదు ఏ బాంధవ్యాలు, చివరకు భార్యాభర్తల ప్రేమ కూడా నిజమైన శాంతి, ఆనందాల్ని ఇవ్వలేవు. ఒకవేళ ఇవన్నీ కల్గిఉంటే దేవుడు కూడా నిండుగా నీతో ఉంటే నీ ఆశీర్వాదాలన్నీ రెట్టింపుకా గలవు. చాలా మంది పుణ్యం కావాలని దానధర్మాలు చేస్తారు. గుడులు నిర్మించి, అనాథలను పోషిస్తూ విరాళాలిస్తూ, బైబీలు గ్రంథాలు పంచుట ఇవన్నీ ఆచారంలో చేయవచ్చుగానీ దేవడిని ఎరుగక చేసే ధర్మాలను స్వీకరించడు. దేవునికి అతి ప్రీతి పాత్రమైనది ఒక్కటే -కీర్తనలు 34:18

విరిగిన హృదయము గల వారికి యెహోవా ఆసన్నుడు.

-1సమూయేలు16:7

మనుష్యులు పై రూపాన్ని లక్షపెట్టుదురు గానీ యెహోవా హృదయమును లక్ష్యపెట్టును ఎడ్లకు బదులు బలిగా మాపెదవుల స్తుతి ద్వారా దేవుడు సంతృప్తి పడేవాడు. ఈ క్రీస్తు యేసుకు గల్గిన మనస్సుతో ప్రసూన లేనివేళల్లో బైబీలు స్టడీ తీసికొని ఆరాధన నడిపించే ఆత్మీయ పరిపక్వతలో దేవుడు నన్ను నిలిపారు. స్వయంగా ఒక రోజు రిట్రేటు ప్రణాళిక ద్వారా నిర్వహించే సమర్ధత కూడా ఇచ్చారు. ఎంతో దిగ్విజయంగా విద్యాభ్యాసం ముగించాము ప్రసూన వివాహం ద్వారా నాకు దూరమైంది. మరొక స్నేహితురాలైన ప్రవీణ నా జీవితంలో ప్రముఖ పాత్ర వహించి సహకరించింది. నా విశ్వాసానుభవాన్ని మా నాన్నగారితో సంప్రదించాలంటే భయపడి ఉత్తరం ద్వారా తెలియజేసాను. ఆసమయంలో దేవుడు నాతో వాక్యం ద్వారా మోషేతో అబ్రహాముతో



తెల్పిన రీతిగా ధైర్యంగా స్వయంగా సాక్షంచెప్పాలని బోధించారు.

నిర్గ 7:1 యెహోషువా1:8

"నేను నీకాజ్ఞాపించినది యావత్తూ నీవు పలుకవలెను.

నేను నీకుతోడుగా ఉంటానా ధైర్యముగా నిబ్బరంగా ఉండాలని తెల్పారు.

## విద్యారంగంలో ప్రతిభ, మొదటి వివాహము

నా విద్యలో దేవుని హస్తం నాపై ఉందనే గుర్తుగా యూనివర్సిటిలో రెండవ స్థానము. ఆతర్వాత బి.ఇడి. కోర్సులో యూనివర్సిటీలో ప్రధమస్థానం లభించగా ఎమ్.ఇడి.లో సీటు లభించింది. అధికారులంతా ఆశ్చర్యపడేవారు. అనుకోని పరిస్థితుల్లో వివాహప్రయత్నాలలో మామేనమామగారు ప్రమేయంతో ఒక వరుడ్ని నిర్ణయించారు. అతను లైబ్రరీలో చేసేవారు. ఆయనతో మాట్లాడించి చాలా క్లుప్తంగా ఒకే ఒక్కసారి మాట్లాడే అవకాశం స్టేషన్ వద్ద లభించింది. నాకెందుకో వివాహం పట్ల సుముఖత కలుగలేదు. నాకు సుఖపడే జీవితము అతనితో ఉంటుందన్న నమ్మకం లేదు గనుక నాకీ పెండ్లి వద్దు అని తెల్పాను.

"అమ్మా, నీవు మంచి పిల్లవు. ఎవరితోనైనా కలిసిపోగలవు." అన్నారు. ఏదో సర్దిచెప్పి నాపెండ్లి నిర్ణయించారు. పెండ్లికార్డులు అచ్చైనాయి నాలో ఏదో భయం అసంతృప్తి మిగిలింది. 1990 సంవత్సరము ఫిబ్రవరి 14న వివాహము జరిగింది. దేవుని కోసం నిలబడాలనే ఆశ ఉండేదిగాని క్రైస్తవ సహవాసం తోడైంది. అనుకోని రీతిగా అమ్మకు చాలా జబ్బుచేసి నీర్సంగా ఉండేది. నేను అమ్మను చూడాలని భర్తనుండి మాఊరు వెళ్ళాను. నన్ను చూడడానికి కూడా నా భర్త రాలేదు. మర్యాద కోసమైన నాన్నగారు కబురుచేసినా రాలేదు. ఈ ఒంటరితనంలో చదువుకోవాలనిపించింది. పి. హెచ్‌డి. కోర్సులో చేరదలంచి ప్రయత్నించ సాగాను. ఈలోగా ఎమ్.ఎ. ఇంగ్లీషుకోర్సులో చేరాను. పూర్తి చేయకనె నాస్నేహితురాలు సలహా ద్వారా ప్రమీలగారనే గైడ్ లభించగా డాక్టరేటు కోర్సులో చేరిపోయాను.

పెండ్లయిననూ ఒంటరిగా చదువుకుంటున్న నన్ను గమనించిన ప్రమీలగారు "అమ్మా రమా, పెండ్లి చేసికున్నావు నీకీకోర్సు అవసరమా?" అన్నారు. నాకు చాలా అవసరమండి అని జవాబిచ్చి చేరిపోయాను. నా తమ్ముడు ఇంజనీరింగ్ కోర్సు చేయుసమయంలో నేను అతను కలిసి ఒకగదిలో నివసిస్తూ ఇద్దరం చదువులో లీనమయ్యాము. ఇంతలో నా భర్త తన తండ్రితో మేమున్నగదిని చేరారు.

"ఇదిగో, నీతో నాకు సరిపడదు. విడాకులు కావాలన్నారు." అతను నిరాశావాది స్త్రీని

తక్కువగా చూచే చిన్న మనస్సు సహించుట నాకు భారమయింది. కానీ అమ్మనాకు మంచి సలహాయిచ్చింది. "అమ్మా రమా, ఆడబ్రతుక్కి ఆలంబన కావాలి. నీ కన్నీరు నీవే తుడిచుకోవాలి. నీ భర్త లేకుండా నీవు బ్రతకాలంటే నీకు మంచి ఉద్యోగం కావాలి. నీ తల్లిదండ్రులు, తోబుట్టువులు నీకొరకు నిరంతరము తోడుగా నిలవాలంటే కుదరదు. బాగా ఆలోచించుకో తల్లీ" మొదటిగా నేను విడాకులు కోరలేదుగానీ పరిస్థితితులను బట్టి నన్ను నేనే ధైర్యం చెప్పుకుంటూ, విడాకులకు సమ్మతించాను. అది 1993వ సంవత్సరములో జరిగింది.

నా వివాహజీవితంలో ఆనందకరమైన అనుభవాలేమిలేవు. ధర్యంగా చదువు ముగించాను. నాకు వచ్చినా మార్కులుబట్టి ఎన్నోఉద్యోగాలు వచ్చాయి. సరిగ్గా 1994లో అమ్మ విశ్వాసిగా మరణించింది. భర్త దూరమయి తల్లిలేకపోయిన స్థితిలో నన్ను ఎందరో ఆదరించారు. వారిలో నా స్నేహితురాలు ప్రవీణ ఒకరు. ఆమె అవిశ్వాసి. కొన్ని సార్లు విశ్వాసులను ఆదరించడానికి అవిశ్వాసులను సిద్ధపర్చగలరని గ్రహించాను.

**అమెరికా ప్రవేశము :-**

1996వ సంవత్సరంలో ప్రవీణ ప్రోత్సాహంలో అమెరికాలో మొదటిగా కాన్ఫరెన్సు పేరున కాలిఫోర్నియాలో ప్రవేశించాను. ఆ తర్వాత ఫిలడల్ఫియా చేరాను. నేను డాక్టరు డిగ్రీ పొందినది వాతావరణం రంగంలో Environmental Biology అయినను ఉద్యోగ ప్రవేశం కొరకు ప్రవీణ భర్త సలహా మేరకు మాలిక్యులర్ Biology లో చేరాను. వీసా మారింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఫిలడల్ఫియా నూజిర్సీ ప్రాంతాలలో ఉద్యోగం స్థిరపడింది. ఒంటరిగా చిన్న గదిలో పరిమిత వసతులలో జీవితాన్ని కొనసాగించాను. కానీ గతంలో దైవభక్తి ప్రభావం నాలో దూరమైంది. క్రైస్తవ విశ్వాసుల సహవాసం విశ్వాసికి విలువైన సిరివంటిదని తర్వాత దగ్గరలో చర్చి సహవాసం కావాలంటే లభించేదిగాని నిరాశ ద్వారా వెళ్ళాలనిపించలేదు.

నాకు మరలా వివాహం చేయాలని అమెరికాలో సహ ఉద్యోగులు ప్రవీణ కూడా ప్రయత్నించారు. ఇండియాలో నాన్న, తమ్ముడు కూడా ప్రయాసపడ్డారు. కొన్ని సార్లు మన అడుగులు ఆపేది తిరిగి కొనసాగించేదీ కేవలము దేవుని హస్తము పై ఆధారపడి యుంటుంది. అమ్మ చాలాసార్లు జ్ఞాపకంవచ్చేది. చెప్పుకోవడానికి మంచి తోడులేనిస్థితి. బంగారు పళ్ళానికైనా ఆనుకోవడానికి గోడకావాలి. మా తమ్ముడు నాన్నగారు కలిసి నాకు చాలా మంది వ్యక్తులను సిద్ధపరిచి ఇండియా రమ్మని పిలిచారు. అప్పటికి నా వివాహం విఫలమై 10సుదీర్ఘ సంవత్సరాలైంది. వీరి ప్రయత్నాలలో శ్రీనివాస్‌గారు వారికి నచ్చారు. అమెరికా నుండి స్వదేశమురాగానే శ్రీనివాస్‌గారితో ఇంటర్వ్యూ కల్గించారు. అప్పట్లో ఆయన



ఢిల్లీ వెళ్ళేహడావుడిలో ఉన్నారు. జగత్తు పునాది వేయబడకముందే ప్రతి వ్యక్తిపట్ల ప్రత్యేక ప్రణాళికగల ప్రధాన శిల్పి ఆ దేవుని చేతిలో శిలలమే ఆయన చిత్త స్వరూపంలో చెక్కుకోగలరని స్పష్టంగా తెలుసుకున్నాను.

అది మరపురాని రోజు నేను, నాన్న, తమ్ముడు శ్రీనివాస్ నలుగురము కాఫీ త్రాగుటకు ఒక బల్ల చేరాము. నాన్న గారు కెమిస్టి గనుక కెమిస్ట్రీ తెలిసిన శ్రీనివాస్‌తో పిచ్చాపాటీ మాటలు జరిగాయి. నన్ను పలుకరించి రెండే ప్రశ్నలు వేసారు. మొదటిగా "అమెరికాలో కారుడ్రైవ్ చేస్తారా?" లేదండి. కారుడ్రైవింగ్ తెలుసుగానీ ఖర్చుతో పని కనుక కారుకొనలేదు. అన్నాను నా ఆర్థిక పరిస్థితి అంచనా వేయడానికీ రీతిగా ప్రశ్నించారని తలంచాను. రెండవ ప్రశ్నగా "మీ జీవితాశయం ఏమిటి? దీనికి కూడా సూటిగా జవాబిచ్చాను." నాకొక కుటుంబము కావాలి. దానికై జీవించాలి." మౌనంగా అందరము విడిపోయాము. నాకయితే ఎవరినీ నమ్మాలని లేదు. అదే తమ్ముడితో చెప్పాను.

అక్కా ఎన్నో చేదు అనుభవాలున్నాయి నీకు ఉద్యోగం వీసా ఉంది. ఎందరో వరుళ్ళు సిద్ధంగా ఉన్నారు. గానీ శ్రీనివాస్‌గారు చాలా మంచి వ్యక్తిగా కన్పిస్తున్నారు. డబ్బు ఆశలేదని గ్రహించాను. సరే వేచియుందాం అన్నాడు. నా మనస్సంతా పచ్చడి అయినట్లు బాధతో నలిగిపోయింది. 1999వ సంవత్సర మంతా నిరాశలో నిండి దేవుడులేని మొదటి స్థితి ఆవరించింది. ప్రవీణ కూడా అంతగా మాట్లాడుట లేని రోజుల్లో ఒకవారం రోజులు తర్వాత శ్రీనివాస్‌గారు పోనుచేసి వివాహం నిర్ణయం చేసుకుంటూ ప్రధానం జరిపించమని తెల్పారు. నిమ్మకూరులో ఉండగా ఈ వార్త ఆశ్చర్యపరిచింది. 2000వ సంవత్సరము సరిగ్గా మొదటి వివాహము జరిగిన తేది ఫిబ్రవరి 14 న మానాన్నగారు పెద్దలు, నాప్రమేయము లేకుండా నిర్ణయించుట నన్ను చాలా ఆశ్చర్యపర్చింది. ఇది దేవుని చిత్తము శ్రీనివాస్ అత్యున్నతమైన ఆదర్శాలుగల ఉత్తమవ్యక్తి. స్త్రీని గౌరవించే గొప్ప సంస్కారం ఉంది. భార్య ఔన్నత్యాన్ని అంగీకరించే విశాల హృదయముంది. భారతీయస్త్రీకి అంతకన్నా కోరే అదృష్టం ఏముంది? నా భర్తను ప్రసాదించిన నా దేవునికి నాసృష్టికర్తకు సదా ఋణస్తురాలిని. కన్నీటితో స్తుతించి కీర్తించుధన్యత నేడు నాకులభించింది. హల్లెలూయ గతంలో నా అమెరికా జీవితంలో దేవుడే నా ఆత్మీయ జీవితం పట్ల శ్రద్ధగలవరై యున్నారనుటకు నిరూపణ దొరికింది.

అది 1997వ సంవత్సరం ఒక మాల్‌లో నుండి ఫార్మసీ షాపువద్ద లిప్టిక్ వేసుకుంటున్న అమెరికా యువతి పలుకరించి ఏ చర్చికి వెళ్తావు? మాతో మాచర్చికి వస్తావా అని ఆహ్వానించింది. గతంలో నేను ప్రసన్న గదిలో గడిపిన ఆత్మీయంగా ప్రభువుని ప్రేమించిన దినాల జ్ఞాపకము

రాగా వెళ్ళాను. అక్కడే బాప్తీస్మము తీసుకున్నాను. ఏదెలావున్నా నిరాశ వీసా సమస్యలతో కలిగిపోయాను. ఆ తర్వాత ఇండియా వెళ్ళుట వివాహం తర్వాత అమెరికా చేరిన నెలలో నాభర్త అమెరికా వచ్చి నాతో కలిసారు. ఆరంభించిన వివాహానుభవం గొప్ప అనుభవాలనిచ్చింది. ప్రవీణ మరలా నేను క్రీస్తును వెంబడించుట కిష్టంలేనిదై నాన్నగారికె ఫిర్యాదు చేసింది. నాకు నాప్రవీణ స్నేహం ఏరోజు చిరాకు కల్గించలేదు. నాకొరకు ప్రయాసపడి అమెరికా ప్రవేశానికి సాయపడిన కృతజ్ఞత ఉంది.

నా భర్తకు వెంటనే ఉద్యోగం లేనందున ఖాళీ సమయంలో నా డ్రాయరులో బైబిలు, డైరీలు బాప్తీస్మము ఫోటోలు చూచి ప్రశ్నించారు. రమా, నీవు క్రీస్తును నమ్ముతావా? మరి చర్చికి వెళ్ళడం లేదేమిటి? "సరే నీదేవుడు నీకే, నాదేవుడు నాకే" అన్నారు. నామతం ద్వారా మళ్ళీ వివాహ జీవితం చీలికలు కాగలదన్న పిరికితనంతో క్రీస్తుకు సాక్షిగా లేనందుకు నేడు సిగ్గుపడి పశ్చాత్తాపంతో క్రీస్తును వేడుకున్నాను. ప్రవీణ స్నేహంలో సంపూర్ణ నెమ్మది ఎందుకు పొందలేదంటే ఆమెకు క్రీస్తును గూర్చి తెలియదు. నేడు ఆమె స్థితి దీనంగా మారింది.

భర్త మరణం తర్వాత ఒక్క బాబుతో జీవిస్తుంది. తరుచుగా ఆమెతో క్రీస్తు గూర్చి చెప్పుట కారంభించాను. ఏనాటికైనా ఆమె క్రీస్తు అనుచరురాలిగా చూడాలి. అదే నా దీక్షగా ఉంది. ఏప్రేమ అయినా నాకు నా చిన్న జీవితంలో తల్లిదండ్రుల ప్రేమ నీడలా తరిగి పోతుందనీ కన్న బిడ్డల ప్రేమ కలగా మిగిలి పోతుంది. భార్య భర్తల ప్రేమ వికసించి వాడిపోతుందని, బంధువుల ప్రేమ నూనె వున్నంత కాలమే వెలుగిచ్చి ఆరిపోగలదు. క్రీస్తు ప్రేమ కడవరకు నిలిచి ఆదరిస్తుంది. ఇదే నా పాట, నా అనుభవం.

**నాకుటుంబంతో సహా విశ్వాసులబంధం :**

నా కుటుంబంలో ఒక పార్టీలో స్నేహితులను కలిసినప్పుడు క్రీస్తు విశ్వాసి గుడివాడ ఎ.ఎన్.ఆర్. కాలేజీ ప్రిన్సిపాలుగా రిటైర్ అయిన వీరభద్రరావుగారి సతీమణి స్వర్ణకుమారి ఆంటీ పరిచయమయ్యారు. నా భర్త శ్రీనివాస్ వారి శిష్యుడైనందున ఆమెకు క్రీస్తుపట్ల విశ్వాసాన్ని బయలుపర్చారు. "ఆంటీ రమ కూడా మీ క్రీస్తునే నమ్ముతుందండి." అని చెప్పగా అయితే అమ్మా నాకు ఇంగ్లీషు సరిగ్గ రాకపోయినా దేవుని సన్నిధి కొరకు వెళ్తున్న చర్చికు నీవువస్తే తెలుగులో నాకు బోధించవచ్చన్నారు. అట్లే చేసాము. నా భర్త కూడా ఎవరి ప్రోర్బలము లేకుండా యాదృచ్ఛికంగా తనే చర్చికి రావడం ప్రభుని గొప్ప సంకల్పము. ఆచర్చిపాస్టరుగారు మొదటిగా ఒక ప్రశ్న వేసారు. మీ జీవితంలో పౌలు తిమోధి వలె సన్ని ------ మీకున్నారా?

నాకు ఒక్కసారి ప్రసన్న గుర్తుకువచ్చి చాలా దుఃఖం కల్గింది. ఎంత మంచి స్నేహమై నాకుండేదికదా అని స్తుతించాను. అంతలో నా ప్రక్కనున్న అమెరికన్ స్త్రీ నేను నీకు అట్టెసోదరిగా ఉంటాను అంది. నా భర్త సంఘపాస్టరుగారితో ఎన్నో విశేషాలు చర్చిస్తూ అనుమానలన్నీ తెల్పేవారు. యూదుల పట్ల దేవునికి పక్షపాత ముందా? క్రైస్తవులకు కష్టాలు రావాలా? ఇవన్నీ చెప్పాలంటే ఒకసంవత్సరమంతా శనివారం ఉదయం కేటాయించి దేవునిగూర్చి మాట్లాడుకొనుట వల్ల వాక్యం గూర్చి శ్రీనివాస్‌కు అవగాహన కల్గింది ఆపార్టీ సందర్భములో ప్రముఖ వ్యక్తి దైవజనుడు మాసిలామణిగారి మనుమరాలు డాక్టరు సుమ, డాక్టరు కేరీ కుటుంబముతో పాటు గుంటూరు లెక్చరర్ మధుసూధన్‌గారి కుమారుడు మంచి విశ్వాసి పాల్‌ప్రవీణ్ భార్య ఆనీ, స్వర్ణకుమారి గారి కుమార్తె కుటుంబము అంతా కలసి నెలకొకసారి ప్రార్ధనా సమావేశం ఏర్పరచుకున్నాము.

ఎంతో ఆత్మీయంగా కొనసాగే ఈ కూడికలకు ఒకసారి మోజెస్‌గారు వచ్చి వాక్యోపదేశం చేసారు. ఆరని అగ్ని గూర్చి క్రీస్తు ప్రేమ జ్వాల ఇతర వ్యక్తులకు రగిలిస్తుంది. అన్నారు. ఎన్నో ప్రశ్నలకు ఓర్పుతో సమాధానమిచ్చేవారు నా భర్త శ్రీనివాస్ విశ్వాసంలో గణనీయమైన మార్పు కల్గింది. పాత్రలో నీరు నిండితే ఆనీరు ఉబికి వస్తుంది. హృదయంలో దైవ వాక్యం నిండితే అదే బయటకు వస్తుంది. ఎందుకో శ్రీనివాస్ జీవితంలో తనకు క్రీస్తు కావాలని ఆశించి రక్షణానుభవం పొంది గతసంవత్సరము 2009లో బాప్తిస్మం తీసికున్నారు. నానిజ జీవితంలోను ఆత్మీయ జీవితంలో మంచితోడుగా గొప్ప ఆనందంతో క్రీస్తు ప్రేమతో శాంతితో సాగిపోతున్నాము. హల్లెలూయ.

**పాస్టరు అజరయ్య గారు శశికళక్కయ్యతో పరిచయం :**

స్వర్ణ కుమారి ఆంటీ నాకు తల్లి ప్రేమని చూపిస్తూ అమ్మలేని లోటు తీరుస్తూ మంది ఆత్మీయ సహవాసిగా ఉంటుంది. ఆమెకు ప్రభువిచ్చిన ప్రత్యేక వరంగా ఊరి పేరులు వ్యక్తుల పేర్లు తనకు ప్రభువు ప్రార్థించుటకు జ్ఞాపకం చేస్తారు. ఆమె పుస్తకంలో వ్రాసికొని ప్రార్థిస్తారు. ఒకసారి అజరయ్య అని పేరు వచ్చింది. అదే రోజు శుభవార్త ఛానెల్‌లో వారి సందేశం విన్నారు. అడ్రస్ చూచి విశాఖలో వారి సంస్థను సంప్రదించి వారు అమెరికాలో చికాగోలో రక్షణ స్వరం పత్రిక నడిపిస్తూ సెల్‌ఫోను ప్రార్ధనలు, టి.వి. ప్రోగ్రాములలో దైవ సేవ చేస్తున్న ఇద్దరూ లెక్చరర్లుగా ఉద్యోగం వదలి దైవ పిలుపుతో సేవ చేస్తున్నారు. బయాలజీలో డాక్టరేటు విద్యకై అమెరికాచేరారు స్వర్ప కుమారి ఆంటీ అనుభవమే గ్రేస్ విజయ ఆంటీ స్మిత, శ్రీలు, రామారావుగారు, శైనీ ఇంకా కొందరం సెల్‌ఫోన్ ప్రార్ధనల ద్వారా ఆత్మీయ మేలు పొందుచున్నాము.

నా ఆత్మీయ పరిణతకు కారణం గతంలో క్రీస్తు 1984లో విలువైన దర్శనాన్నిచ్చారు. అదిఒక పొడవైన కాలువ. అడుగు వెడల్పుగా ఉంది. 200లేదా300 అడుగుల లోతు ఉంది. స్వచ్ఛమైన నీరు పారదర్శ కరిగా అడుగు సిమెంటుతో నున్నట్లు చూచాను. నీరుచాలా ఒరవడిగా ప్రవహించగా నేను నీటిలో మెడలోతున ఉన్నాను. పైకి చూడగా నల్లని ఆకారం నావైపు చూస్తు ఉమ్మివేసాడు. వెంటనే తలతప్పించుకోగా ఉమ్మి నీటిపై కొట్టుకుపోయింది. దానియేలు గ్రంథంలో విలువైన కలల అర్థం వివరించిన రీతిగా కొందరు దైవజనులైన ఆంటీలు నాకు స్పష్టంగా వివరణ నిచ్చారు.

**ముగింపు**

47:3 నీళ్ళు చీలమండలములో మొడిను మాకాళ్ళలోతు తర్వాత మొలలోతుండిన ఆ నీరు ఔషదములకు ఉపయోగపడతాయి.

1. ఆత్మీయ స్థితిలో మెడవరకు ఈదుస్థితిలో నా ఆత్మీయ స్థితి వాక్యము అనే నీటిలో నన్ను స్థిరపరుస్తారు.

2. సైతాను నుండి తప్పిస్తారు.

3. కీర్తన 1లో నున్నట్లు నీటి కాలువయోర నాటబడిన రీతిగా నాజీవితము ఫలమిచ్చు చెట్టువలె పన్నెండు కాపులికాస్తూ ఆత్మీయ పులాలు ఔషధ రీతిగా అనేకులకు ఉపయోగపడు జీవితాన్ని ప్రభువిస్తారని అర్థం. సెల్‌ఫోనులో పరిచయమయిన గ్రేస్ విజయ ఆంటీ ఈతరంలో యేసుసాక్షుల సేకరణలో నన్ను నాసాక్షాన్ని తన క్రొత్త పుస్తకంలో వ్రాసికోవాలని కోరింది. ఈ సాక్షం ద్వారా మీ చేతికి నా సాక్షం అందుబాటులో నుండు ధన్యతనిచ్చిన దేవునికే స్తుతి, మహిమ ఘనత ఆరోపించగలను. నన్ను ప్రేమించి రక్షించిన క్రీస్తుకు నన్ను ఆత్మీయ పరిపక్వతకు సహకరించిన ప్రసన్న స్వర్ణకుమారి ఆంటీ, శశికళక్క పాస్టరుగారు, ఇతర విశ్వాసులకు నాకృతజ్ఞతలు.

దేవుడు యిహలోకపరంగా ఉన్నత విద్యనిచ్చి, మంచి వివాహ జీవితాన్నిచ్చి సహవిశ్వాసుల బంధాన్నిచ్చి, నా కష్టాలలో కృంగి కృషించక నాభర్త ద్వారా గొప్ప అండనిచ్చి ఆదరించిన క్రీస్తు ప్రేమకు నీనేమివ్వగలను? రక్షణ పాత్ర చేబూని కృతజ్ఞత చెల్లిస్తాను. మీరంతా ప్రప్రథమంగా మీ జీవితాల్లో క్రీస్తుకే స్థానమివ్వాలి. ఏపరిస్థితినైన మార్చి తన కృపతో నిలబెట్టి గొప్ప శాంతిని ఆనందాన్ని దేవుడే ఇస్తారని నమ్మాలి. అందరము క్రీస్తుకు సాక్షులముగా ప్రతి చోట క్రీస్తు సువార్త ప్రకటించాలి. అట్టి ధన్యత మనకు దేవుడు ప్రసాదించాలని నానిత్య ప్రార్థన ఆమెన్



హల్లెలూయ.

## 30. హృదయము స్తుతులతో నింపబడింది.



**- ఇర్నిటాక్రాస్**

ద్వితి 31 :8 యెహ : "నీ ముందర నడచువాడు యెహోవా. ఆయన నీకు తోడైయుండును."

నా బాల్యములో నా తమ్ముళ్ళతో కలిసి సనాతన గ్రీకు చర్చిలో బైబిలు కథలను నేర్చుకుంటూ, సర్దాగా గడిపేవాడిని. పాత నిబంధనలతో మోషె కథలు, ప్రవక్తల చరిత్రలను, నాలుగు సువార్తలలో శిష్యులు వ్రాసుకున్న సువార్త గూర్చి మాత్రమే తెలుసు. క్రీస్తు మరణము పునరుద్దానము వ్యక్తి జీవితంలో ప్రముఖ పాత్ర వహించునన్న గొప్ప సత్యము గూర్చి అవగాహన లేదు. గ్రహించేరీతిగా నాకెవరూ బోధించలేదు. నా విద్యాభ్యాసము క్యాథలిక్కు స్కూల్లో జరిగినందున ఆచారాలు మతము, ఫిలాసఫీ గూర్చి అర్థమయింది. కాని నిత్యత్వంలో జీవించుటకు రక్షణ స్థిరత కావాలనే నిశ్చయత తెలియదు. 1978 వ సంవత్సరంలో లా కోర్సు పూర్తి చేసుకోగల్గాను. ఆ తర్వాత సమర్థుడైన లాయరుగా స్థిరపడ్డాను. స్వశక్తితో ఆధారపడి గొప్ప పేరు గడించాను. నా మనస్సులో తీరని అశాంతి, నిరాశ, జవాబు లేని ప్రశ్నలతో శూన్యంగా ఉండేది. చాలా గొప్పవాడిగా చెలామణి కావాలని కోరాను. ఏదో స్థాయికి చేరాలన్న తపన కల్గేది. అమెరికాలో వాషింగ్‌టన్ డి.సి.లో లాయరుగా ప్రాక్టీసు ఆరంభించాను. ఆ తర్వాత కొలంబియా కోర్టులో గొప్ప ప్రతిభను సాధించాను. ఆ అతిశయంతో విఱ్ఱవీగే రోజుల్లోనే వివాహము 1983లో జరిగింది. సామర్థ్యంతో విజయవంతంగా జీవితం కొనసాగింది. నాలో చాలా స్వార్థముండేది. పెండ్లి ప్రమాణాల్లో ప్రాధాన్యతను పాటించలేదు. నాలోనున్న అహంకారాన్ని సహించలేనిదై నా భార్య నా నుండి విడాకులు ద్వారా దూరమైంది.

ఇక వంటరి జీవితం ఆరంభమైంది. గొప్ప యిల్లు, మంచి వస్తువులు సంపాదించాను. దర్జాగా జీవించాలని ఆశించాను. కానీ దేవుడు లేని వ్యక్తి పరిపూర్ణుడు కాలేడని తెలిసింది. ప్రేమ లేనివాడనైతే వట్టివాడనని గ్రహించాను. అన్నీ కల్గినవాడిగా నున్ననూ, ఏమీ లేనివాడనయ్యాను. 1996 నుండి నేను చేస్తున్న ఉద్యోగాలలో మార్పు కల్గింది. (Disability rights organisation) అంగవైకల్యము ద్వారా అనారోగ్యము గలవారి సంరక్షణ చేయు బాధ్యత గల ఉద్యోగినయ్యాను. ఆ ఉద్యోగంలో నుండగా క్రీస్తును నమ్మిన విశ్వాసి లోరీ అనే వనితతో పరిచయమయింది. క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించిన వ్యక్తుల లక్షణాలు ప్రతిబింబిస్తాయి. వారు లోకానికి

వెలుగుగా ఉప్పుగా ఉంటారు. వారి సత్క్రియలు ప్రకాశిస్తాయి. వారు మంచి పత్రికలుగా ప్రకాశిస్తారు. వారి మాదిరి జీవితముతో యితరులను ప్రభావితం చేస్తారు. ఈ లోక నటన మాయలు, దురభ్యాసాలలో మనో వ్యధలతో చిక్కుకున్న అనేకుల జీవితాలను ప్రభావితం చేస్తూ క్రీస్తు కొరకు జీవించే నిజ విశ్వాసుల ప్రేమగల వాక్కులు, లేదా వారి పరిచర్యల ఫలితము మరొక వ్యక్తికి ఆదర్శం కాగలదు. విశ్వాసి తన తోటివారిని ప్రభావితం చేయగల స్ఫూర్తినిచ్చుట పరిపాటి. లోరీ తనతో పాట యిర్విన్ని చర్చికి ఆహ్వానించింది. అర్థవంతమైన పాటలు, ఆరాధన, ఆనందాన్ని కల్గించాయి. క్రీస్తును గూర్చి తెలుసుకోవాలన్న తపనను పెంపొందించాయి. దేవునికి సమీపంగా వచ్చిన జీవితంలో తనలో శూన్యంగా నున్న జీవితంలో లోపాలు గుర్తించసాగాను. బెంగ, దిగులు, నిరాశకు కారణము తనలో నున్న పాపమని గ్రహించాను. నిత్యమూ జీవించే క్రీస్తు, మన జీవితాలను పాలించి, తన పాపంకొరకై మరణించి తిరిగి లేచాడని, రక్షణనిచ్చు సమర్థుడని గ్రహించి క్రీస్తు పాదాలనాశ్రయించాను. బైబిలు సత్యాలు తెలుసుకోవాలనే కాంక్షతో బైబిలు స్టడీ సహవాసంలో పాల్గొన్నాను. మొదటిసారిగా బైబిలు పరంగా నిర్వహించే ఉజ్జీవసభలకు బిల్లీ గ్రెహింగారి ప్రసంగాలకు 1999 అక్టోబరులో హాజరయ్యాను. లారీతో పాటు స్నేహితులున్నారు. నా బాల్యంలో నా తల్లికి బిల్లీగ్రెహిం గారు వారి బోధలంటే యిష్టంగా ఉండేది. నేను కూడా టివి ప్రసంగాలు బాల్యంలో వినేవాడిని. గొప్ప బోధకులు పెద్ద అంగీలు వేసుకొని బోధిస్తారు గానీ సూటు వేసుకొనే వారిని గూర్చి నమ్మడం కష్టంగా ఉండేది. తప్పిపోయిన కుమారుని గాధ నాలో గొప్పగా పనిచేసింది. ఉన్నట్లు నేను వచ్చెదన్. పాపిని ప్రభూ అనే మాటలు నన్ను తాకాయి. వేదికపై నిలిచి చివరి ప్రార్థనలో పాల్గొన్నాను. నా జీవితంలో శూన్యాన్ని క్రీస్తు సన్నిధితో ఆనందంతో నింపుకున్నాను. ఆయనలో గొప్ప శక్తి, అద్భుతమైనదిని నా జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించాను. వింతశాంతి నాలో నిలిచింది. ఆ తర్వాత సంవత్సరము లారీని వివాహము చేసుకొని యిద్దరమూ క్రీస్తుకు సాక్షులముగా సాగిపోతున్నాము. నా గతం చాలా అసహ్యకరమైనదే, అప్పటికే నా గర్వం వల్ల ఒక భార్యను కోల్పోయాను. నా గతంలో లారీని చేసుకొనక ముందుగా మరొక అమ్మాయితో అక్రమ సంబంధంలో ఒక బిడ్డకు తల్లిని చేసాను. ఆ పిల్ల పెంపకం నాపైబడింది. నన్ను నా పాత రోత జీవితాన్ని క్రీస్తు ప్రేమతో నన్ను స్వీకరించిన లారీ నన్ను క్రీస్తు ప్రేమకు ప్రతినిధిగా నిలిచింది. నా చిన్నారి పాప పేరు ఆలీ. నా పాపాలన్నీ నన్ను క్షమించిన క్రీస్తు నా ప్రభువు. నా చిన్న కుటుంబలో క్రీస్తు అధిపతిగా నుండుట నా భాగ్యము. నేడు మా విశ్వాసయాత్రలో ప్రతి ఉజ్జీవసభలలో ఎందరో అభాగ్యులను కౌన్సిలరుగా, క్రీస్తు సువార్తను బోధించే ధన్యత నాకు ప్రభువిచ్చారు. యవ్వనస్తులకు నా జీవితాన్ని గూర్చి నా పాపస్థితి గతంలో ఎంత భయంకరమైనదైనను క్రీస్తురక్తం ద్వారా నాకు కల్గిన గొప్ప రక్షణానుభవాన్ని వివరించి చెప్పు. కృప దేవుడిచ్చారు. క్రీస్తుతో పయనం ఒక విలాస యాత్ర.దిగ్విజయ విశ్వాసయాత్ర. ఆనందమయంగా భావిస్తున్నాను. ఎంతో డబ్బు, ప్రగతి విజయాలెన్నో నున్ననూ అవన్నీ మనస్సుకు శాంతి కల్గించలేవు.సమస్తము వ్యర్థము. ప్రియ చదు వరీ, నాకు లోకంలో అందుకోగల ఉన్నతానుభవాలన్నీ చేరుకున్న నాకు శాంతి లేని శూన్యాన్ని నింపిన క్రీస్తు ప్రతి వ్యక్తికి కావాలని తెలుసుకో. క్రీస్తు తన చేతులందు రుధిరంపు ధారల్ స్రవి యించింది నీ కోసమే. యోచించినావా నీ కొరకు చేసిన త్యాగమును క్రీస్తుకై సాక్షిగా నిలిచి సాగి పోవాలి. అట్టి ధన్యత ప్రతి వ్యక్తికి కావాలని నా ప్రార్థన. గొప్ప రక్షకుడిచ్చే గొప్ప రక్షణానుభవం నీకుందా? లేనిచో ఎవరైనా విశ్వాసిని, ఆశ్రయించి, క్రీస్తును ఆశ్రయించు. అట్టి ధన్యత నీవు పొందాలి. ప్రభువు దీవించుగాక. ఆమెన్. హల్లెలూయ.



## 31. విగ్రహారాధన పాపమని ప్రభువు నాకు బోధించి ఆసాక్షిగా నిలిపారు.



**- హరిత ముంగర**

కీర్తన 150: 1, 2: “దేవుని స్తుతియించుడి. ఎల్లప్పుడు దేవుని స్తుతించుడి.”

పరిచయము : నా పేరు హరిత. హిందూమతంలో విగ్రహారాధన ప్రాముఖ్యత గల కుటుంబంలో జన్మించాను. మనుష్యులచే తయారుచేయబడిన విగ్రహాలను, ప్రతిపండుగకు విభిన్నంగా వేడుకలు చేయుట పరిపాటి. సాయిబాబా దేవుడని ఎంచి ఆరాధించేదాన్ని. 100 సంవత్సరాల క్రితం జీవించిన బాబా మతాల కతీతంగా చాలా మంచి విషయాలు బోధించారని గ్రహించి అవి నమ్మసాగాను. నేను దేవుడను కాను. దేవుని సేవకుడనని ఆయన చెప్పిననూ ఆయన మాటలను నమ్మినను, దేవుడిగానే దేవాలయాలు నిర్మించారు. పెద్దకులంలో పుట్టినవారు క్రైస్తవులను చిన్నచూపు చూచుట గమనించాక ఎవరు మంచివారో చెడ్డవారో ఎన్నిక చేసి అభిమానించేదాన్ని. అందువల్ల నాకు చాలా క్రైస్తవులు స్నేహితులయ్యారు. నా కెందుకో క్రైస్తవులతో చర్చికి వెళ్ళాలని చాలా యిష్టపడేదాన్ని. దాని అర్థం కూడా తెలియదు. క్రమంగా హిందువులంతా క్రైస్తవులను అసహ్యించుకొనుట గమనించి అమెరికాకు ప్రవేశించాక నేనొక హిందువును గనుక ప్రత్యేకంగా జీవిస్తూ క్రైస్తవమతాన్ని ద్వేషించసాగాను. యీ పరిస్థితులలో

దేవుడు తన ప్రత్యేక చిత్తాన్ని కనపర్చుకుంటారని తెలిసింది. నా జీవితంలో క్రైస్తవ విశ్వాసము యిష్టపడిన భర్తను పొందుట దేవుని కృప. నాకు 18 సంవత్సరాల వయసులోనున్నప్పటి నుండి నా భర్తతోనాకు పరిచయముంది. అతనిని 23 సంవత్సరాల వయస్సు వరకు ప్రేమలో పడ్డాను. ఆయన నాకు ఇంజనీరింగు విద్యలో సీనియరుగా నుండేవారు. మా యిద్దరి కుటుంబ పరిస్థితులు వేరైనందున మా యిరువురి తల్లిదండ్రుల యిష్టత కొరకు శ్రమలను ఎదుర్కొన్నాము. నేను క్రైస్తవ మతంలో లేనని, నా కాబోయే భర్త తల్లిదండ్రులు నన్ను స్వీకరించదలచలేదు. నా కాబోయే భర్త నన్ను విగ్రహారాధనకు దూరంగా ఉండాలని హెచ్చరించేవారు. నాతో స్వాభిమానం అడ్డువచ్చి తేలిగ్గా అంగీకరించలేకపోయాను. నా కాబోయే అత్తగారి దృష్టిలో మంచి పొందాలనే ఆశతో ఒకసారి మాట్లాడాలని ఆశించాను. ఒక్కసారిగా నన్ను బెదిరించినట్లు మాట్లాడుచూ "అమ్మా, నీవు తక్షణము విగ్రహాలను తక్షణము నీ జీవితంలో తొలగించాలి. బైబిలు చదివి ప్రార్థించుట కారంభించాలి." అని స్పష్టంగా తెలిపింది. విగ్రహారాధన భయంకర పాపమని కూడ తెల్పింది. నాకు నా విగ్రహాలను కించపరిచిం దని చాలా కోపం వచ్చింది. ఎదరించాలనిపించినను కాబోయే అత్తగారని గ్రహించి ఆ కోపానికి నా కాబోయే భర్తపై విరుచుకుపడ్డాను. కొంతకాలము మా మధ్య చాలా చిరాకులు కల్గాయి. శాంతిలేని దినాలు ఎదుర్కొన్నాము. ఒక మంచిరోజు నాకాబోయే భర్త నాతో సూటిగా మాట్లాడారు. మనము వివాహానికి సిద్ధమవుదాము. నీ దేవుడు నీకే, నా దేవుడు నాకే ఉంటారు. ఒక షరతు ఉంది. ఏ దేవుడు సత్యవంతుడో గ్రహించి ఒప్పించాలి. నేను నమ్మిన దేవుడు మంచి దేవుడు సత్యముగా తోస్తే నీవు నీ నమ్మకాలన్నీ వదలాలి. నా దేవుడు నిజంకాకపోతే నీవు నీ దేవుడే గొప్ప అని ఋజువు చేస్తే నానమ్మకాన్ని వదలివేస్తాను అని సవాలు చేసాడు. అంతేకాదు. మన సాంప్రదాయంలో ఆడది భర్తను గౌరవించి అతని మతాన్ని స్వీకరించాలి. మన హిందూ దేశ సాంప్రదాయంను బట్టి ఆ మాట నిజమే గనుక లోబడ్డాను. వాదం పెట్టుకోలేదు. నేను నా భర్త ప్రేమను పొందాలంటే ఆయన మతాన్ని స్వీకరించక తప్పలేదు. క్రమంగా బైబిలు చదువుట కారంభించాను. అది జ్ఞానం పొందుటకని తలంచాను. దానిలో శక్తిని పవిత్రతను ఏమాత్రమూ గ్రహించలేకపోయాను. నేనే హిందువుగా క్రీస్తుమతాన్ని తృణీకరించినందుకు చింతించాను. మా వివాహానికి అడ్డులేనందున వివాహము జరిగింది. సాంప్రదాయానుసారం నేను మా అత్తగారిల్లు చేరాను. నా భర్త యింటిలో నా భర్త అన్నగారు, వదినగారు, అక్కగారు. అత్తమామలు క్రీస్తును సేవించు విధము చాలా ఆశ్చర్యంగా వింతగా ఉండేది. సమస్తజ్ఞానమునకు మించిన సమాధానము వారిలో ఉండేది. వారందరితో కలిసి కుటుంబ ప్రార్థనలో పాల్గొనుట, వారితోచర్చికి వెళ్లుట క్రమముగా ఆరంభించాను. నాకు అమెరికా ప్రవేశించుటకు వీసా పొందగా నా భర్తకు రాలేదు. కొన్ని పేపర్లు అవసరమైనందున, సైంటిస్టుగా వచ్చుటకు కాలము పట్టవచ్చునన్నారు. నాకు నా భర్తను వదలి దూరప్రాంతమైన అమెరికా వెళ్ళాలంటే చాలా దుఃఖము కల్గింది. బరువైన గుండెతో నేను నా భర్తను వదలి విమానమెక్కాను. నిరాశ, విచారము నన్నావరించాయి. నిద్రరాలేదు. మ్యూజిక్ గాని, సినిమా గానీ ప్రదర్శించు అనుకూలత లేదు. నా దగ్గరున్న ఒకే ఒక పుస్తకము అదే బైబిలు. నా ప్రయాణ కాలము 25 సుదీర్ఘ గంటలు నాముందున్నాయి. బైబిలు తెరిచి చదివే కొలదీ సరియైన సత్యము గ్రహించుట కారంభించాను. కొన్ని వారాలు గడిచాయి. నా భర్త అమెరికా వచ్చు పరిస్థితి కష్టంగా తోచింది. అసహనంతో బాధపడ్డాను. నేను నమ్మిన పాత దేవుళ్ళను పూజించాలి. ఈ క్రీస్తును నమ్మితే నాకేమీ లాభము కన్పించలేదనే అసంతృప్తి కల్గింది. మెల్లగా క్రిందికి జరిగి మోకరించి వినయముతో కన్నీటితో ప్రార్థించాను. "ప్రభూ, మీరే నిజమైన దేవుడవని తెలుసు. నిన్ను నమ్మాలని నాకు ఆశవుంది. నీవు నా భర్తకు వీసా యిస్తే నేను నిన్ను నమ్ముతాను. నన్ను పూర్తిగా నిద్రపోనియ్యండి. నా ఏడ్పు ఆపాలని ఉంది. నాకు తలనొప్పి వస్తుంది. ఆ తర్వాత నేను ప్రశాంతంగా నిద్రపోయాను. ఆ తెల్లవారిన తర్వాత నా భర్తనుండి ఫోను వచ్చింది. గాంధీ జయంతి అయిననూ మంచి వ్యక్తి ఆ ఎంబసీ. పాస్‌పోర్టు ఆఫీసు వారినుండి జవాబు రావడం అద్భుతము. ఆ క్రీస్తు నా దీన ప్రార్థన ఆలకించారు. నా భర్తకు అమెరికా వచ్చు అవకాశం కల్గింది. మేమిద్దరం కలుసుకోగల్గాము. మా అత్తగారు చాలా ప్రేమతో మమ్ములను బాప్తిస్మం అనుభవానికి ప్రోత్సహించింది. నన్ను చాలా అప్యాయంగా ఆదరంగా చూచి నన్ను ప్రేమించారు. నేను బాప్తీస్మమనగా అర్థం చేసుకోలేని స్థితిలోనున్నాను. నన్ను ఏ స్థితిలోనున్నా ఎవరైనా ఏదైనా చేయమంటే నమ్మను. నాకు నేను సరిగ్గా అర్థం చేసుకొంటేగాని ఏదీ చేయడానికి సాహసించను. గనుక వెంటనే చర్చికి క్రమంగా వెళ్తూ బాప్తీస్మం గూర్చి మరింత వివరంగా గ్రహించాలని ఆశించాను. యేసును నమ్మాను కదా. బాప్తీస్మము తీసుకొని నేను రక్షకుని నమ్మానని బహిరంగంగా ఒప్పుకోగలనని ఆశించవచ్చు కదా! అన్నప్పుడు నా భర్త నాకు సూటిగా జవాబిచ్చారు. "నీకింకా బాప్తిస్మం గూర్చి అవగాహన కావాలి." అన్నారు. ఇంకా అంటే ఏమిటో నాకు అర్థం కాలేదు. నెమ్మదిగా నాకు దేవుని కృపతో క్రమముగా గ్రహించగల్గాను. దేవుడే శరీరధారిగా యీ లోకంలోకి వచ్చారు. పాప పరిహారార్థం మరణించి, నిత్యజీవము పొందాలని ఆశించారు. ఆ రోజునుండి మేమిద్దరమూ బాప్తీస్మము పొందుటకు ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడసాగాము. ప్రతి విషయంలో విశ్వాసిగా దేవుని చిత్తం తెలుసుకొనుట చాలా అత్యవసరము. క్రీస్తు మానవాళిని ప్రేమించి చనిపోయి సమాధి చేయబడి తిరిగి పునరుద్ధానుడై

తిరిగి లేచుట అనుభవమే నిత్యజీవం యిచ్చుటకేనని ప్రతి విశ్వాసి గ్రహించుటకును, నమ్మిన తర్వాత బాప్తీస్మము పొందుట ప్రతి విశ్వాసికి అత్యవసరమైన ప్రక్రియ ఎందువలననగా క్రీస్తు చేసిన గొప్ప అనుభవంలో పాల్గొంది. నిత్య జీవ వారసులగుటకు అర్హులగుటకు నీటితో మునిగి లేచుట లోకంనకు నేత్రాశ శరీరాశ జీవపు దంభంనకు చనిపోయి క్రీస్తు పునరుద్ధానశక్తితో పైకి లేచు అనుభవము బాప్తీస్మమని స్పష్టంగా గ్రహించామ.

నేడు నేను క్రీస్తు పట్ల నా విశ్వాసాన్ని బహిరంగంగా జరుపుకుంటున్నాను. నా స్వంత రక్షకుడు నా క్రీస్తే. నా భర్తతో నా జీవితం సుఖంగా ఆనందంగా సాగుటకు నన్ను అన్యదేవతలను ఆరాధించు ఎందరో ఉండగా నన్ను ఎన్నుకొని నేను నా భర్త విశ్వాసిగా నుండగా నేను ఆయన్ను ఎన్నుకొనుట ద్వారా క్రీస్తును ఎన్నుకోగల్గాను. హల్లెలూయ. నా బంధువులను నా తల్లిదండ్రులను విడిచి రూతువలె నీ దేవుడే, నా దేవుడు నా భర్త తల్లిని ప్రేమించుట నా భాగ్యము. విలువైన క్రీస్తును నా కుటుంబ అధిపతిగా స్వీకరించాను. ప్రియ చదువరీ. ఈ లోకంలో విలువైనది క్రైస్తవ విశ్వాస జీవిత మని స్పష్టంగా చెప్పి సాక్ష్యమిస్తున్నాను. అట్టి విశ్వాసివిగా నీవు క్రీస్తును ఆశ్రయిస్తే లోకంలో నిజమైన శాంతిని పొందగలవు. అట్టి కృప నీకు కల్గాలని నా ప్రార్థన. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే మహోపకారి. క్రీస్తే ఆ సిల్వధారీ. హల్లెలూయ.

## 32. స్వరముతో మాట్లాడే సజీవుడే నా రక్షకుడైన క్రీస్తు



**-శ్రీమతి అరుణ కాకరాల**

(కీర్తనలు 32 : 8) "నీకు ఉపదేశము చేసెదను. నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను. నీమీద దృష్టి నుంచి నీకు ఆలోచన చెప్పెదను"

**పరిచయము :**

నా పేరు అరుణ. హైందవ కుటుంబంలో జన్మించాను. నేడు క్రీస్తు సజీవుడని తెలుసుకొని క్రీస్తు బిడ్డగా ఆయన వాగ్దానాలను చేతపట్టుకొని నడిచే భాగ్యాన్నిచ్చారు. జవాబు లేని ప్రశ్నలతో, వేదనతో, అశాంతితోనుండగా మా అమ్మ తన పెండ్లికి ముందే క్రీస్తును స్వంత రక్షకునిగా ఎవరో విశ్వాసిద్వారా ప్రబోధనలు విని స్వీకరించింది. గతంలో విగ్రహాలన్నీ వదిలి నిజ దేవుడొక్కడేనని తెలుసుకొని యేసుక్రీస్తు ప్రభువే దేవుడని ఆరాధించసాగింది.



నా తండ్రి క్రీస్తు నమ్మలేదుగానీ, నా దృక్పథంలో నా దృఢనమ్మకమేమనగా ఆయన ఏదోఒకరోజు, క్రీస్తు సువార్త ప్రకటించగలరనే ఆశ. మా కుటుంబంలో నలుగురున్నారు. ఒక సోదరుడు, ముగ్గురు సోదరీమణులులో నేను అమెరికా ప్రవేశించు ధన్యత పొందాను. నా తల్లి మమ్ములను క్రైస్తవ విశ్వాసంలో పెంచింది. బైబిలు పఠనములు, ప్రార్థన ద్వారా క్రైస్తవ సంఘంలో సహవాసాన్ని అందుకున్నాము.

క్రీస్తు గురించి సరిగా జ్ఞానము తెలియకపోయినను అమ్మ మాట బంగారుబాట అని భావించి విధేయత చూపేవారము. మా నాన్నగారికి మాత్రం మేము చర్చికి వెళ్ళుట కిష్టపడేవారు కాదు. ప్రార్థించుట, వాక్యము చదువుటకు ఆటంకాలు తెల్పుటవల్ల మేము రహస్య క్రైస్తవులుగా నిలిచాము. నేను 12వ తరగతి చదివే రోజుల్లో మా నాన్నగారు ఒక రోజు క్యాంపుకు వెళ్ళారు. కాస్త స్వేచ్ఛగా కుటుంబ ప్రార్థన జరుపుకుంటున్న వేళలో వ్యక్తిగతంగా పశ్చాత్తాపంతో ప్రభుని చేరి ప్రార్థించాలని కోరింది. నా కాలేజీ జీవనంలో లోకాశలతో గడిపేదాన్ని. నా ప్రవర్తన బయట ప్రపంచంలో విభిన్నంగా ఉండేది. నా పాపాలకు దేవుడు నన్ను నరకం ప్రాప్తియగు అనుభవం ఇస్తారుగనుక ప్రార్థించుట ఎందుకులెనని భావించి ప్రార్థన తర్వాత పడక చేరాను. నా పాపస్థితిని నేను గ్రహించిన రీతి హృదయ రహస్యములు తెలుసుకొనే ధన్యత ప్రభువునకే ఉంది. ఆ రాత్రి నా జీవితంలో మరపురాని రోజు.

**దేవుడు స్వరముతో మాట్లాడుట :**

నిద్ర పోతున్న సమయంలో నన్ను పేరు పెట్టి ఎవరో పిలిస్తున్నట్లుగా విన్నాను. గమనిస్తే ఎవరూ కనిపించలేదు. మరలా దుప్పటి కప్పుకొని నిద్ర పోవాలని ప్రయత్నిం చాను. రెండవసారి అదే స్వరము వినిపించింది. మూడవసారి వినిపించగా అది మనుష్యుల స్వరం కాదుగాని దేవుని స్వరముగా గ్రహించాను. వెంటనే దేవునితో మాట్లాడాను. సమూయేలు బాల్యంలో దేవుని స్వరం మూడవసారి విన్నప్పుడు చెప్పిన రీతిగా "చిత్తము ప్రభువా నీ దాసురాలు ఆలకిస్తుంది, చెప్పండి" అన్నాను. నా మాటకు జవాబుగా "బాప్తీస్మము తీసుకో" అని చెప్పగా విన్నాను. ఇదికూడా మూడవసారి తెల్పిన స్వరమునకు జవాబుగా "సరేనండి, చేస్తాను" అన్నాను.

సరిగా 1999వ సంవత్సరము జనవరి 1వ తేదీన బాప్తీస్మము తీసుకున్నాను. నా జీవితము సంపూర్ణంగా మారింది. నా స్వంత రక్షకుడయ్యారని స్థిరత పొందాను. ఆయనపై పూర్తిగా ఆధారపడుట, సన్నిహితంగా దేవునిలో మెలగుటనారంభించాను. క్రీస్తు గూర్చి బాగా తెలుసుకోవాలనే తపన మరింత పెరిగింది. ఆ అనుభవంతోనుండగా 2002లో డిగ్రీ పూర్తిచేసి ఎమ్.సి.ఎ. పరీక్షలకై ప్రవేశ పరీక్షలకు హాజరయ్యాను. ఫలితాల కెదురుచూసే సమయంలో

నా శరీరంలో వింతగా అనారోగ్యం వాటిల్లింది. నా శరీరంలో బలం తగ్గింది. 36 కేజీల బరువుకు తగ్గాను. డాక్టర్ల సలహామేరకు పూర్తిగా చదువు ఆపి, పడకపై రెస్టు తీసుకోవాలని సలహా ఇచ్చారు. కనీసం 6 నెలలు మందులు తీసుకోవాలన్నారు. కోర్సుగా మందులు వాడుట చాలా బాధగా తోచింది. నాకిక చిరాకు కల్గి దేవుని ప్రార్థించాను.

"నేను మందులు ఆపివేస్తాను ప్రభువా, నన్ను స్వస్థపర్చు దేవుడవు నీవే. నా చదువును పూర్తి చేసుకోగలను. దయ చూపండి" ఈ రీతిగా 3 రోజులు ఉపవాస ముండి ప్రార్థించాను. నన్నుపూర్తిగా పవిత్రపరచి, నా కల్మషాలన్నీ శుద్ధీకరించండి లేదా నన్ను, నా జీవితాన్ని తీసుకోండి అని ప్రార్థించగా, మంచి గొప్ప మనస్సున్న నా ప్రభువు నాలో బలహీనతలన్నీ తీసివేసి సంపూర్ణ స్వస్థతనిచ్చారు. నా నొప్పులన్నీ అద్భుతంగా మాయమయ్యాయి గనుక, బలమైన శక్తిగల దేవుని ప్రభావము నన్ను తాకినందున పూర్తిగా మందులు వాడుట మానివేశాను. అప్పటినుండి ఇప్పటివరకు నా ఆరోగ్యం బాగుంది. దేవుడే తన అద్భుత హస్తాలలో నన్ను దాచారు. యెహోవా రాఫా, స్వస్థపర్చు యెహోవాకు ఘనత, మహిమ కల్గుగాక. హల్లెలూయ. ఆయన కృపనుబట్టి ఎమ్.ఎస్.సి. లో ప్రవేశించి 2004లో గొప్ప మార్కులతో ఉత్తీర్ణురాలనయ్యాను.

ఆ తర్వాత హైదరాబాద్‌లో ప్రాజెక్ట్ పనికై వెళ్ళగా అనుకోని పరిస్థితులెదుర్కొన్నాను. నాకు ప్రమాదము సంభవించగా ఎడమ చెయ్యి ఎముకలు స్థానము తప్పాయి. ప్రథమ చికిత్సానంతరము నా చేయి సరికావాలంటే నెలరోజులు ఫిజియోథెరపీ తీసుకోవాల న్నారు. అయిననూ పూర్తిగా బాగవుతుందనే నమ్మకం లేదన్నారు. నేను చాలా ఏడ్చాను. దేవుని పాదాలు పట్టుకుని స్వస్థతనిమ్మని బ్రతిమలాడాను. నన్ను క్రీస్తుకు బలమైన సాక్షిగా సిద్ధపర్చమని నన్ను నేను సంపూర్ణ సమర్పణ చేసుకున్నాను. నా చేతికి కట్టు కట్టుకొని యున్నను చర్చికి వెళ్ళాను. ప్రార్థనా గుంపుతో కలిసి 21 రోజు గొలుసు ప్రార్థనలు చేయగా, ఆయన కృపలో ఆయన అపార ప్రేమను బట్టి సంపూర్ణ స్వస్థతను పొంది నా చేయి పూర్తిగా సరియైనందున క్రీస్తును స్తుతించి, ఆయనతో నేను చేసుకున్న నిబంధ నను బట్టి మంచి సాక్షిగా నిలిచాను. కొన్ని నెలల తరువాత మే 2004వ సంవత్సరంలో కొన్ని బాధాకరమైన పరిస్థితులను మా కుటుంబంలో సోదరీమణులమధ్య అనుభవిం చాను. ఆదరించువారెవరూ మాకు లేకపోయారు. ఎవరూ సహాయము చేయనపుడే ఒంటరిగా నిందలు, బాధలు కల్గినపుడే, ప్రభువునకు కనికరం ఎక్కువై, తలచి పిలువగనె పలికే దేవుడు మనకున్నాడు. మనల్ని చూచుచున్న దేవుడే మన దేవుడు అని మేమంతా గ్రహించాము. పూర్తిగా దేవునిపై అనుకొను ధన్యతనిచ్చారు. ఒకరోజు చర్చికి వెళ్ళు చుండగా, ఇదే చివరిగా ఆ చర్చికి వెళ్ళుట సంభవిస్తుందని ఎంచి ఆదరణ పొందాలని ఆశించాము. ఆరాధన సమయంలో మా హృదయాలను కుమ్మరించాము. ఆరాధన జరిపించు ఎలియాజరు సజ్జా పాస్టరుగారు మాకు వెనుకగా కూర్చునియున్నారు. ఆయన గణనీయంగా మెస్సయ్యా సహవాసంలో సేవలందించే దైవజనుడు. గంభీరంగా వేదికకు చేరాడు. యోబు గ్రంథంలో కొన్ని వాక్యాలు చదివారు. పరిశుద్ధాత్మ నడిపింపుతో చాలా విలువైన సత్యాలను బోధించగా మా హృదయాలు ఆదరింపబడ్డాయి. ఆరోజు చెప్పిన బోధ ఫలితంగా నేటికి మా ఇంటిలో అందరమూ ఒకే కప్పు క్రింద జీవించగల ధన్యత నేటికీ లభించింది.



మాకు సంభవించిన కష్ట సమయాలు బట్టి బాధపడుట కాదు గానీ ఆ సమ యంలో దేవునిపై సంపూర్ణంగా ఆధారపడుటను నేర్చుకోగలిగాము. మా పక్షంగా యుద్ధములు చేయు సమర్ధుడు నా ప్రభువేనని పూర్తిగా గ్రహించాను. ఆయన ప్రేమను రుచిచూశాను. దేవుని ప్రసన్నత ఎల్లవేళలా వెన్నంటియుండుట గ్రహించాను. ఆ తర్వాత నా ఎమ్.ఎస్.సి. కోర్సు 2004 సంవత్సరంలో పూర్తి చేశాను. హైదరాబాదులో నివసించిన రోజుల్లో ఉద్యోగాన్వేషణ లో చాలా విలువైన సంగతులెన్నో తెలుసుకోగలిగాను. ఒకరోజు ఆస్పత్రిపైన మేడమీద తిరుగు వేళల్లో నా చేతిలో ఒక పుస్తకముంది. బెన్నీహిన్స్‌గారు రచించిన పరిశుద్ధాత్ముడా, శుభోదయం. ఆ విలువైన భావాలు గల పుస్తకాన్ని చదువుట నారంభించాను. చదువుచుండగానే ఆత్మతో నింపబడిన గొప్ప అనుభూతిని పొందగా, ప్రభువా నీ పరిశుద్ధాత్మ శక్తి ద్వారా నీతో ఎంత సన్నిహితంగా జీవించి నీ ప్రేమను నీ భద్రతను తెలుసుకోగలనో నేర్పండి అన్నాను. ఆ క్షణ ంలోనే పరిశుద్ధాత్మ శక్తి నన్ను బలంగా తాకింది. అదే స్థలంలో నేను మోకరించి ప్రార్థించాను. ప్రభువు నన్ను దర్శించారు.

**పరిశుద్ధాత్మ పొందుట, దర్శనము చూచుట :**

ఒకరోజు ప్రార్థనలోనుండగా ప్రభువు దర్శనాన్ని చూశాను. ఆరోజు చర్చికి వెళ్ళాలని నా స్నేహితుల కొరకు కనిపెడుతున్నాను. నా స్నేహితురాల్ని కలుసుకోవాలని పరిగెత్తుచుం డగా ఒక నడివయస్సున్న వ్యక్తి నన్ను ఆపి, "అమ్మా, నీ వెనుకనున్న వ్యక్తిని చూడు" అన్నారు. వెంటనే వెనక్కి తిరిగి చూశాను. నా కొరకా నూతన వ్యక్తి రక్తసిక్తమైన దేహంతో వెంబడ ించుట చూశాను. నేను ఆయన్ను చేరుకోవాలని ఏడుస్తూ అరుస్తూ "అయ్యా, నీ గాయాలకు ప్రథమచికిత్స చేయించుకొనక నన్ను కలుసుకోవాలని త్వరపడుటెందు కండీ" అని ఆత్రంగా ప్రశ్నించాను. "అమ్మా, నీవు క్రిందపడిపోగలవనియు నీకు కాలి వ్రేలికన్నా చిన్నగాయము కారాదనియు, రక్తం కనబడకుండాలని నీ సహాయంకొరకే వచ్చా"నన్నారు. ఆ క్షణంలో క్రీస్తు అద్భుత ప్రేమను గ్రహించాను. ఆ క్రీస్తు అమూల్య రక్తం కార్చిన ఆ కల్వరి ప్రేమతో నన్ను

వెంబడించే దృశ్యాన్ని నా జీవితంలో నేను మరువలేను. అది జ్ఞాపకము వచ్చినప్పుడల్లా నా కంటిలో నీరు ప్రవహించుట ఆగదు. అట్టి గొప్ప ప్రేమను నేను చవిచూశాను. ఎంత గొప్ప ప్రేమామయుడగు తండ్రి మనకు దేవుడుగా నున్నారని గ్రహించుచున్నామా?

**సేవలో కొనసాగుట, అమెరికా ప్రవేశము**

ఆతర్వాత 2008 నుండి యవ్వనస్తుల కొరకై ప్రత్యేక ప్రార్థనలు ప్రతిమంగళవారం ప్రత్యేకించుకొని చేయసాగాను. 2006వ సంవత్సరంలో ఎమ్.ఐ.పి.ఒ.లో తెనాలి మున్సి పాలిటీ ఆఫీసులో పనిచేస్తూ ఎన్నో ఆత్మీయ మెళుకువలను పొందగల్గాను. నా తల్లి సుబోధలు చర్చిలో బోధకుల సందేశాలు నన్ను ఆత్మీయంగా బలపర్చాయి. 2007వ సంవత్సరంలో అద్భుత రీతిగా అమెరికాలో ప్రవేశించు భాగ్యాన్ని దేవుడిచ్చారు. హెచ్.బి. వీసా లభించగా 2008 మార్చి 6వ తేదీ అమెరికాకు అద్భుతంగా చేరు ధన్యత దేవుడే ఇచ్చారు. ఎంతో అద్భుతమైన దేశమైన అమెరికాలో చాలా ఒంటరినయ్యానని బెంగతో ఉండేదాన్ని. ఒక ఆదివారం అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ అను పెంతుకోస్తు ఆరాధనలో చర్చికి వెళ్ళి పాల్గొన్నాను. అది అట్లాంటా ప్రాంతము. ఆ చర్చి ఆవరణంలో చివరి బెంచీ చేరి ఏడ్చుచు దేవుని ప్రార్థించుకున్నాను. "ప్రభూ నాతో మాట లాడయ్యా, నీవు మాట్లాడినచో నేనీ అమెరికాలో జీవించగలను, లేనిచో నేను సోమవారమే తిరిగి వెళ్ళిపోతాను. నాకు చాలా ఒంటరిగా జీవించే జీవితం బాధిస్తుంది" అన్నాను.

పాస్టరుగారి వాక్యం చెప్పడం ముగిసింది. ప్రార్థనచేశారు. కానీ నాకు నేను కోరిన ఆదరణ లభించలేదు. ప్రభువా నాకు అర్థమయ్యే రీతిగా సామాన్యంగా మాట్లాడి నాకు ఆదరణనివ్వాలి. ఇప్పుడే ఇక్కడే నీ మాట నాకు చేరాలి. నేను కదలకుండా కనిపెడ్తాను అంటూ యాకోబు పట్టుదలతో ప్రార్థించి "నిన్ను నేను విడువను దేవా, నీవు నను దీవించువరకు" అన్న భావంతో ఉన్నాను.

ఆరోజు ఆరాధన పూర్తయిననూ పరిశుద్ధాత్మ కోరిన రీతిగా మరొక 10 నిమిషాలు ఆరాధనను కొనసాగించుచున్నామని ప్రకటించారు. ఆ అదనపు సమయము ప్రభువు నా ప్రార్థనకు జవాబునిచ్చుటకేనని స్పష్టంఒగా గ్రహించాను. ఆ క్షణంలో నాకు సమీపంగా కూర్చున్న ఒక వృద్ధుడు, అమెరికా నివాసి నన్ను ఆప్యాయంగా సమీపించాడు. "అమ్మా, నీ పేరేమి? నీవు ఏ పరిస్థితిలోనున్నావో నా ప్రభువు నాకు తెలియజేసి, నీకు సందేశాన్ని ఇవ్వవలసినదిగా కోరారు. నీవు దేని ఒక ముఖ్య విషయం అడుగుచున్నావనియు, అదే, నీతో సూటిగా మాట్లాడాలని నీవు కోరుకుంటున్నావనియు, లేనిచో ఈ అమెరికా వదిలి వెళ్ళాలని కోరుకుంటున్నావని తెలిపారు. ప్రభువు నిన్ను అమెరికా దేశానికి ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతోనే



తీసుకొని వచ్చారు. నిన్ను నడిపించి ఆయన వాగ్దానాలిచ్చి ఆశీర్వ దించుటకిష్టపడుచున్నారు. ఆయన ముఖ కాంతి నీపై ప్రసరిస్తుంది. ఆరాధన సమయంలో మోషె 10 ఆజ్ఞల పలకలు తెచ్చినపుడు ముఖ కాంతి ప్రకాశించిన రీతిగా నిన్ను ఆరాధనలో చూశానమ్మా" అన్నారు.

నా హృదయంలో ప్రశ్నలన్నిటికీ జవాబు లభించింది. దేవుని మనసారా స్తుతించాను. ఆతర్వాత 9 నెలలు ఆ స్థలంలోనే ఆరాధనలకు వచ్చినను, ఆ వృద్ధుడెన్నడూ కన్పించలేదు. పరిశుద్ధాత్ముడే ఆ రూపంలో ఆదరించాడనియు, అది దేవుని ప్రత్యేక ప్రణాళికగా నమ్మాను. ఎంత అద్భుత ఆశ్చర్యకరుడైన ప్రభువు మనకున్నాడు. ఏ కలమైనా, ఏ నాలుకైనా, ఏ మాట లైనా, ఏ భాషయైననూ ఆయన ప్రేమను, కృపను వర్ణించుటకు ఏ శక్తి చాలదని గ్రహించాను. నేనిపుడు అమెరికాలోనే ఉన్నాను. కంప్యూటరు పనిలో సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తు న్నాను. 2009వ సంవత్సరము జూన్‌లో ఇండియా తిరిగివెళ్ళాను. దేవుడే వాక్యంద్వారా నా సంఘంలో ప్రార్థనలు చేయుటకు ప్రభువే నన్ను పంపారు. చర్చిలో కొన్ని ప్రార్థనాధారాల కొరకు, నా తోటి సిస్టర్స్ కొరకు ప్రార్థించాము. కొన్ని వ్యక్తిగత సమస్యల కొరకు ప్రార్థిం చాము. కొన్ని కఠిన సమస్యలలో ఎంతో ప్రార్థించి విడుదల పొంది తిరిగి దేవుని సన్నిధిలో ఆదరణ పొందాము. నాశనకరమగు గుంటతోనుండియు, జిగట గల ఊబినుండి నన్ను లేపారు. గతంలో కన్నా మిన్నగా నన్ను ఆత్మీయంగా బలపర్చారు.

(యిర్మీయా 29 :11) "నేను మీ గురించి ఉద్దేశించిన సంగతులు నేను ఎరుగు దును. నీకు నీ రక్షణ, సమాధానమిస్తాయి. హాని కల్గించవు. ఇదే యెహోవా వాక్కు"

(యిర్మీయా 24 :6) "వారికి మేలు కలుగునట్లు నేను వారిమీద దృష్టినుంచెదను. ఈ దేశమునకు వారిని మరలా తీసుకొని వచ్చు, పడగొట్టక వారిని కట్టెదను. పెళ్ళగింపక వారిని నాటెదను"

2009 నవంబరులో తిరిగి అమెరికా చేరాను. అమెరికాలో ఉద్యోగవకాశాలు, డబ్బు పరంగా చాలా ఇబ్బందులున్నాయని అమెరికా అధికారులు నా వీసా నిరాకరించ దలిచి నిరుత్సాహపర్చారు. దేవుని వాగ్దానాలన్నీ నన్ను బలపర్చాయి. సర్వ శక్తిమంతుడైన ప్రభువు అధికారులతో ప్రభువుండి నాకు అమెరికా వీసా ఇప్పించారు. నేడు నేను అమెరికాలో జీవితం జీవించుట కేవలము దేవుని మహాకృపవల్లనేనని నమ్ముతాను. దేవుని భద్రత, మన పట్ల ప్రత్యేక శ్రద్ధ అపురూపమైంది.

ప్రియ చదువరీ, ప్రస్తుతము మీరే స్థితిలోనున్ననూ దేవునికసాధ్యమైనదేమీ లేదు. ఏ

ప్రణాళిక కూడా దేవునికి వ్యతిరేకంగా నిలువలేదు. దేవుని మహా కృపనుబట్టి ఆయన ఇచ్చిన వాక్యాన్నిబట్టి మనము ఆయన విలువైన చేతినీడలో జీవించగలము. క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాలి. ఆయన ప్రేమ మనకు చాలు. ఏ సమయమైనా ఏ స్థితికైనా క్రీస్తు ప్రేమ చాలును. మనమంతా ఆయనను మహిమపర్చుటకే జీవించాలి. దేవుడు నాకిచ్చిన వరమేమనగా యవ్వనస్తులకై కన్నీరు కార్చుట ప్రార్థించుట.

(యిర్మియా 9 : 1) నా జనులలో హతమైనవారిని గూర్చి (నశించిన ఆత్మలను గూర్చి) నేను దివారాత్రము కన్నీరు విడుచునట్లు నా తల జలమయముగాను. నా కళ్ళు కన్నీళ్ళ ఊట గాను ఉండునుగాక"

నేడు నా తల్లి, నా సోదరుడు 300 మంది సభ్యులతో గుంటూరులో ఒక సంఘం నడిపిస్తున్నారు. మా నానమ్మ 5 సంవత్సరా క్రితం చనిపోతూ అప్పగించిన దైవపరిచర్య కొనసాగిస్తున్నారు. మా నాన్న గతంలో బైబిలు కాల్చివేశారుగానీ నేను సేవలో అమ్మకు తగిన సలహాలందిస్తున్నారు. ఏదోఒకరోజు ప్రభువు అవకాశమిచ్చి, ప్రసంగించి దేవుని ఘనపర్చగలరని నా ఆశ. నా సేవ నమ్మకంగా సాగునట్లు ప్రార్థించండి. ఆఖరి ఊపిరి వున్నంతవరకు నా ప్రార్థన ఒక్కటియే, యవ్వనస్తులు ప్రభుని చేరాలి. యువకులారా, పెద్దలారా దేవుని స్తుతియించుడి. జీవితములు ప్రభువునకై సమర్పించి స్తుతియించుడి. ఆమెన్. హల్లెలూయ.



# 33. బౌద్ధమతం నుండి క్రైస్తవమతం స్వీకరించాను.

**- ఆంచలీ సాక్ష్యము**



కీర్తనలు 115 : 4 : "వారి విగ్రహములు వెండి బంగారువి. అవి మనుష్యుల చేతిపనులు వాటికి నోరుండియు పలుకవు. కన్నులుండియు చూడవు."

థాయిలాండు నివాసి ఆంచలీ విగ్రహాలను అధికంగా పూజించేది. దురాత్మలను ఆరాధించేది. హైస్కూలు విద్యాభ్యాసకాలంలో క్రైస్తవ మిషనరీ వారు వచ్చి బైబిలు కథలు చెప్పి పాటలు పాడి విన్పించేవారు.

యేసునామంలో విజయముంది. సైతాను పారిపోతాడు. యేసురక్తంలో పారిపోతాడు. యేసురక్తంలో, యేసునామాన్ని స్తుతించుటలో కృతజ్ఞత చూపుటలో శక్తి ఉంది. క్రీస్తు జీవితాల్ని మార్చగలడు. ఈ పాటభావాలు ఆమెకు చాలా నచ్చేవి. తన మతమే గొప్పదని భావించేది. కానీ క్రీస్తు సువార్త విన్న తర్వాత క్రైస్తవమతం శక్తిగలదని గ్రహించేది. మతం మార్చుకోవాలంటే చాలా కష్టంగా తోచింది. సువార్త వినసొంపుగా వుండేది గానీ మతం పూర్తిగా మర్చిపోవాలనిపించలేదు. ఆ రోజుల్లో ఆ థాయిలాండు ప్రాంతమంతా చాలా చితికిపోయిన ఆర్థిక స్థితివల్ల దీనస్థితికి చేరింది. ఆమె పనిచేస్తున్న సంస్థ చాలా యిబ్బందులపాలయింది. విగ్రహారాధన మానుకోలేదు. ఆర్థిక యిబ్బందు లను సరిచేసుకొనుటకు లాయరును సంప్రతించదలచింది. ఆ లాయరు మంచి క్రైస్తవుడు. "నీ జీవితం సుఖమయం కావాలంటే క్రీస్తును నమ్ముకుంటే మంచిది. అన్ని సమస్యలు తీర్చగలరు.' ఆ లాయరు బోధలు యిష్టంగా వినేదిగానీ విగ్రహారాధన వదలుట చాలా బాధగా తోచింది. యీ రీతిగా ఆలోచించుచుండగా తన జీవితం అనారోగ్యం పాలయింది. ఆమె రొమ్ముపై చిన్నగడ్డ కన్పించింది. అది క్యాన్సరు కాగలదని భయపడింది. తను అతిగా ప్రేమించిన విగ్రహాలు ఏమాత్రం నెమ్మది నివ్వలేదు. ఈ క్రీస్తు స్వస్థతనిస్తే ఈ మతం స్వీకరించాలని ఆశించింది. క్రైస్తవ స్నేహితురాలి ద్వారా క్రైస్తవ సంఘమును ఆశ్రయించింది. తన ఆరోగ్యము గురించి విజ్ఞాపన చేయమని ప్రాధేయపడింది. విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుందని క్రైస్తవ విశ్వాసులు చెప్పగా నమ్మింది. పాస్టరు గారు నూనె వ్రాసి ప్రార్థించారు. అద్భుతంగా ఆమె గడ్డ తొలగి స్వస్థత చేకూరింది. క్రీస్తే నిజమైన దైవమని ఆంచాలీ గ్రహించింది. క్రీస్తునే రక్షకునిగా స్వీకరించింది. ఆయనను వెంబడించదలచింది. అన్ని అవసరాలు తీర్చు సమర్థుడు క్రీస్తేనని నమ్మింది. ఆర్థికంగా

దిగజారిన పరిస్థితుల్లో క్రీస్తే ఆధారమని నమ్మింది. ఆమెలో గణనీయమైన మార్పుచూచి చాలా ఆనందించిన స్నేహితులు క్రీస్తును గూర్చి తెలుసుకోవాలని ఆశించేవారు. క్రీస్తును స్వీకరించి వెంబడించుచున్న ఫలితంగా స్వస్థత, ఆర్థికంగా సహాయము లభించాయని సాక్ష్యమిచ్చుట కారంభించింది. బంధువులంతా ఆమె సాక్షాన్ని నమ్ముట కారంభించారు. తను చెప్పిన సాక్షానికి ప్రభావితమై క్రీస్తు విశ్వాసులుగా మారిన కొందరితో ప్రార్థనా సమావేశాలని ఆరంభించింది. మరికొందరు రక్షణానుభవం పొందారు. ఆమె భర్త కూడా విగ్రహాల శక్తుల నుండి విడిపించబడి క్రీస్తును నమ్మాడు. క్రొత్త విశ్వాసులతో క్రొత్త విశ్వాసంతో క్రీస్తు కొరకు సాక్షులుగా జీవిస్తున్నారు. ఆమె గానము యిదే.

"ప్రేమించి నన్ను వెదకితివి
ప్రీతితో నన్ను రక్షించితివి
పరిశుద్ధముగా జీవించుటకై
పాపిని నను కరుణించితివి."

విగ్రహ పూజల నుండి నిజదేవుని సేవించు ధన్యత నాకిచ్చారని ఆంచలీ సాక్ష్యము చెప్పుచుండగా, చదువరీ, నీవా క్రీస్తు ప్రేమకు సాక్షిగానున్నావా? లెమ్ము తేజరిల్లుము. రాకడ సమయము సమీపిస్తుంది. మంచి విశ్వాసిగా జీవించాలని నా ప్రార్థన. ఆమెన్.



## 34. నా అంగవైకల్యము అడ్డురాలేదు.

**- బేతనీ**

రోమా 8 : 38 : "మరణమైన, జీవమైన ... మరి ఏదైనా దేవుని ప్రేమ నుండి ఎడబాటు నేరదని రూఢిగా నమ్ముచున్నాను."

నా పేరు బేతనీ. అమెరికాలో నివసిస్తున్నాను. గతంలో నాకిష్టమైన సర్ఫ్ ఆటలో సర్ఫర్‌గా మంచి తర్ఫాదు పొందాను. యీ ఆట ఏదనగా నీటిలో చిన్నచెక్క వంటి వస్తువుతో నీటిలో ప్రయాణించి వేగంగ సాగిపోవు ఆట. నీటిలో జారుట. దీనికి పోటీలు నిర్వహించగా నేను విజేతగా నిలిచాను. కళాకారిణిగా పేరు వచ్చింది. ఫోటోగ్రఫీ నాకిష్టం. పాటలు కూడా పాడగలను. దేవుని భయంతో మా తల్లిదండ్రులు నన్ను పెంచారు. క్రీస్తు విశ్వాసిగా అచంల భక్తితో క్రీస్తుకు సాక్షిగా నిలిచే భాగ్యం నాకు లభిం చింది. నాకు 13 సంవత్సరాల వయస్సున్నపుడు సాహసయాత్రలో నా పేరు ఎ.బి.సి. వార్తలకెక్కింది. నేను నీటిప్రవాహంలో సర్ఫ్ ఆటలో నుండగా నీటి జంతువు నన్ను సమీపించి చేయి కొరికేసింది. రక్తంతో నిండిన చేతితో నిబ్బరంగా నిలిచాను. మొండి చేయితో నేడు తిరిగి ఆటలలో పాల్గొనుట వింతవార్తగా నిలిచింది.

ప్రమాదము ఎదుర్కొనుట : అది నా 13వ సంవత్సరము. నీటిలో సర్ఫ్ ఆడుచుం డగా షార్క్ అనే పెద్దచేప ఎదురైంది. తప్పించుకోలేకపోయాను. అది 2003వ సంవ త్సరము అక్టోబరు నెలలో అమెరికాలో హాలోవిన్ అనే వేడుకలు జరుపుతారు. విచిత్ర వేషధారణ, గుమ్మడికాయల సమృద్ధిగల కాలం అలంకారంగా వుంటుంది. ఒకరోజు మా నాన్న కాలినొప్పికై మోకాలుకు ఆపరేషన్ చేయదలచారు. అదేరోజు బేతనీ అనే ప్రియమైన స్నేహితురాలైన అలానా వాళ్ళ నాన్నగారు, ఆమె సోదరునితో కలిసి సర్ఫ్ ఆటకై సిద్ధపడ్డాను. మా నలుగురం కలిసి ఆటకు ప్రసిద్ధమైన టనెల్ చేరాము. ఆ స్థలానికి నీళ్ళ నుండి ఒక్కసారిగా షార్క్‌చేప ఎగిరి దూకి నా ఎడమచేయి నందుకొని కొరికేసింది. నేను కాస్త వంగి చూచుకొనేసరికి నీలిరంగు నీరు ఎర్రగా మారిపోయాయి. నాకున్న కుడిచేత్తో బ్యాలెన్సు చేస్తూ తక్షణము ఒడ్డు చేరుకొనుటకు ప్రయత్నించాను. నాకు దేవుడు చాలా ఓర్పు ప్రశాంతినిచ్చారు. మౌనంగా ఆపత్కాలంలో నమ్ముకొనదగిన దేవుని ప్రార్థించుకోసాగాను.

కీర్తనలు 20 : 1 ఎంతో నిదానంగా ఆనతోటి వారితో చెప్పిన మాట వారిని ఆశ్చర్య పరిచింది. "నేను షార్కును ఎదుర్కొన్నాను." ఏదో తమాషాగా సర్దాగా చెప్తున్నానని నాతో నున్న ముగ్గురు భావించారు. నన్ను చూచిన వెంటనే కెవ్వున కేవేసారు. ఆ భయానక దృశ్యాన్ని

గ్రహించి, అమ్మా నీ ఎడమ చేయి ఎక్కడ? ఆ రక్తమేమి? ఎలా భరిస్తున్నావు? నీకు ఏడ్పు రాదా? అని ప్రశ్నించసాగారు. అంతా దుఃఖంలో రోదిస్తూ నన్ను సమీపించారు. వెంటనే నీటి ఒడ్డున చేర్చు ప్రయత్నాలు చేసి గాయపడిన నన్ను ఒడ్డుకు చేర్చారు. అదే ఆస్పత్రిలో ఉదయం మా నాన్న ఆపరేషనుకు సిద్ధంగా నుండుట వల్ల నాతో లేరు. ఎమర్జన్సీకి నన్ను తీసుకొని వెళ్లగా సరిగా స్ట్రెక్చరు పైనున్న మా నాన్నను తొలగించి నన్ను పండుకోబెట్టారు. నా ఎడమచేతి రక్తనాళం కోసుకొని పోగా 60% రక్తం ప్రవహించినను చాలా స్థిరంగా ప్రశాంతంగా నేను శ్రమను ఎదుర్కొన్నానని ఆశ్చర్యపర్చింది. నన్ను 6 రోజులలో ఆస్పత్రి నుండి విడుదల చేయగా ఆ తర్వాత కొన్ని చిన్న ఆపరేషన్లు చేసారు. ప్రతిక్షణం నేను దేవుని స్మరిస్తూనే ఉన్నాను. నాలో నున్న వింత ప్రవర్తనను గమనించి ఎన్నో ఆపరేషన్లు చేసాము గానీ 13 సంవత్సరాల బాలిక అకస్మాత్తుగా ఒక చేయిని పోగొట్టుకొని, రక్తం కోల్పోయి నీసం కంట తడిపెట్టని రీతిని గమనించి అత్యధికంగా ఆశ్చర్యచకితులయిన డాక్టను చూస్తూ ప్రశాంతంగా నవ్వాను. యీ ధైర్యం కేవలము నేను నమ్మిన నా ప్రభువు వలననే కల్గింది. నన్ను నా ఆత్మస్థైర్యాన్ని గుర్తించి డాక్టర్లు ప్రశంసించారు. అతి క్లిష్ట పరిస్థితుల్లో ఒక్క చేత్తో నా పనులు నేను నిర్వహించుకోగల్గుట ప్రభువు కృపయే. ఒక్కచేత్తో బట్టలు మార్చుకొనుట, తల దువ్వుకొనుట నాకిష్టమైన ఉదయపు అల్పాహారము తయారుచేసుకొనుటలో నేర్పు పొందాను. ఆ తర్వాత సర్ఫ్ ఆట ఆడడానికి తిరిగి నేను తయారయ్యాయని విని వార్తల్లో ప్రకటించారు. నా మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే ఆట ఆడాలని తలంచాను. బేతనీ చిన్నవయస్సులో గొప్ప మనస్సుంది. తల్లిదండ్రుల పెంపకంలో "నా బిడ్డ జీవితాన్ని గొప్పగా వాడుకో." అన్న తల్లి ప్రార్థన ఫలించింది.

"నేను ప్రపంచాన్ని మార్చగలనని తలంచను గానీ, దేవుడు వ్యక్తిగతంగా నన్ను సంధించి మార్చాడని చెప్పగలను. దేవుడు నాకు తోడుగా నున్నాడని చెప్పగలను. నాకిపుడు 20 సంవత్సరాలు. నాకు ప్రమాదము సంభవించి నేటికి 7 సంవత్సరాల యింది. ప్రపంచంలో గొప్ప ఆటగత్తెగా పేరు వచ్చింది. దిగులు, చింత నా చెంతకు రాలేదు. నాలో భక్తిని లోకానికి చూపించుటకేనని నా నమ్మకము. నాతోటి ఆటగాళ్లకు మంచి స్ఫూర్తినిచ్చుటకు నాకిష్టము. నా ప్రత్యేక ఉద్దేశంతో దేవుడు ప్రతి వ్యక్తికి సమర్ధతలు తలాంతులు స్ఫూర్తిని అందించి వారి కలలను సఫలము చేయు సమర్ధుడని నా నమ్మకము. దానికి తగిన క్రమశిక్షణ కావాలి. పట్టుదల, అకుంఠిత దీక్ష కావాలి. మనలో వున్న తలాంతుల పట్ల సదవగాహన కావాలి. వాటి పై తగిన శ్రద్ధ తీసుకోవాలి. నిర్లక్ష్యము చేయరాదు. అభివృద్ధి చేసుకోవాలి. గతంలో సరిగ్గా ప్రమాదము జరిగిన 3 వారాలలో తిరిగి నీటిలో ఆట ఆడుట కారంభించాను. ప్రప్రథమంగా చాలా కష్టంగా తోచింది. ఒకే చేత్తో చెక్క బ్యాలన్సు చేస్తూ పొట్టభాగాన్ని చెక్కకు ఆనించి దానిపై నిలబడుట చాలా కష్టమయ్యేది. రెండుసార్లు అపజయం పొందాను. పట్టు విడువక ప్రయత్నించి దేవుడిచ్చిన సామర్ధ్యంతో నిలబడ్డాను. విజయము సాధించాను. మంచి ఆశయాలు గురికలిగ ప్రయాసపడితే సాధించని విషయాలేమీ వుండవు. నా చేయి కొరికిన చేప పొడవు 14 అడుగులు. దాని బరువు 2000 పౌనులు. ఆ పెద్దచేప నా చేతిని గాయపర్చిన తర్వాత 50 అడుగుల దూరంలో దొరికింది. ఈ ప్రమాదము సంభవించిన 8 నెలల తర్వాత జూఐఆఖ అవార్డు పొందాను. ఆ సంవత్సరంలో గొప్ప ఆటగత్తెగా గుర్తింపు మన్ననలను పొందాను. గొప్ప గౌరవాన్ని స్వీకరించాను. నా జీవితాన్ని సినిమాగా ప్రదర్శించాలని ప్రయత్నాలు జరుగుచున్నాయి. యితరులను గొప్ప మనస్సుతో ప్రేమించాలి. బ్లూక్రిష్ ఆధ్వర్యాన సోల్ సర్ఫర్ అనే పేరుతో గ్రామీ అవార్డు పొందిన సినిమా బృందం తీస్తున్న నా జీవితగాథ అనేకులకు స్ఫూర్తినిస్తుందని నా ఆశ. సమయోచితంగా స్నేహితులు సహాయపడి నన్ను గావుకేకలు లేకుండా శ్రమను ఎదుర్కోవడం, మా నాన్న ఆస్పత్రిలో నా ప్రమాద సమయంలో నాకు తోడుండుట అద్భుతమైన దేవుని సంకల్పం. ప్రియ చదువరీ, జీవితంలో అంగవైకల్యం ప్రగతి సాధనకు ఆటంకాలు కావని గ్రహించి దేవునివైపు చేస్తూ సాగిపో. శిల్పి చేతిలో శిలను నేను నీ చేతితో నన్ను చెక్కుము ప్రభూ. నీ చిత్త స్వరూపంలో నీ సాక్షిగా నిలుపయ్యా, ఆమెన్.

# 35. శ్రమద్వారా క్రీస్తు నన్ను దర్శించి రక్షించారు.

**- శ్రీమతి జయలక్ష్మి**

నిర్గ 2 : 25 "దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను. దేవుడు వారియందు లక్ష్యముంచెను. ప్రభువు నామమున మీకు శుభములు.."

క్రీస్తు దర్శించుట : నా పేరు జయలక్ష్మి. నేను సాంప్రదాయము గల హిందూ ఆచారములలో నా బాల్యం గడిపాను. క్రీస్తు ప్రభువు క్రైస్తవుల దేవుడని బాల్యములో విద్యాభ్యాసం సమయంలో స్నేహితుల ద్వారా విన్నాను. అయితే ప్రభువు గూర్చి నాకెవరూ వివరంగా తెలుపలేదు. క్రీస్తు సువార్త అంతటా చాటాలని క్రీస్తు, "భూదిగంతముల వరకు నా సాక్షులుగా ఉండాలని" చెప్పిననూ, నామకార్ధ క్రైస్తవులు చాలా నిర్లిప్తంగా ఏదో ఆదివారాలు ఒక గంట ప్రార్ధనలకు వెళ్లే చాలనుకొనే వారే ఉంటున్నారని నాకు తెలుసు. క్రీస్తును రక్షకునిగా నమ్మిన విశ్వాసులు క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా ప్రతిచోట నీ సాక్షిగా నేనుంటాననే వారు నేడు ప్రభువు దయలో ఎందరో సువార్త చాటుట నేడు గమనిస్తూ దేవుని స్తుతిస్తున్నాను.

కొరింథి 1 : 26-29 : "జ్ఞానులను సిగ్గుపరుచుటకు లోకములో వెఱ్ఱివారిని ఏర్పరచుకొని యున్నాడు." విగ్రహారాధనతో నిజదేవుని ఎరుగని నాకు అయోగ్యురాలనై దారి తెలియనపుడునేనే మార్గము, సత్యము జీవమైయున్నాని తగిన సమయములో క్రీస్తే నన్ను ఎన్నుకున్నారు. నాకు వివాహమయిన తర్వాత మరెక్కువ పూజలు వ్రతాలు చేయవలసి వచ్చేది. నా మనస్సులో శాంతి కరువైంది. ఏదో చింత, దిగులు ఆవరించింది. నా దురదృష్టంవల్ల నాకు ఒక కుమార్తె, యిద్దరు కుమారులు చిన్నతనంలోనే నా భర్త అకస్మాత్తుగా మరణించారు. పసిపిల్లలతో తల్లిదండ్రుల అండతో కొంతకాలము గడిపాను. తల్లిదండ్రులు సహాయము ఎక్కువగా గ్రహించుటకు నాకు ఆత్మాభిమానముండుటచే ఒంటరిగా నా జీవితాన్ని కొనసాగిస్తూ వుండేదాన్ని. ఎన్నో ఆర్థిక యిబ్బందులను ఎదుర్కొన్నాను. నా గుండెల్లో భారము, దిగులు అధికమైనందున నాకు 1994 ఏప్రిలు నెలలో విపరీతమైన గుండెపోటు సంభవించింది. నేను తట్టుకోలేని నొప్పితో చాలా బాధపడ్డాను. డాక్టరు దగ్గరకు వెళ్ళి వైద్యపరీక్షలు చేయించుకున్నాను. ఒక డాక్టరు నాకు క్షయవ్యాధి వుందని నిర్ధారణ చేసి మందులిచ్చారు. నా నొప్పి మరింత ఎక్కువైంది గానీ తగ్గలేదు. అందరి దేవుళ్ళను నేను నా తల్లిదండ్రులు మొక్కుకొనేవారము. హిందూ దేవతలు చాలామంది వుండగా క్రీస్తు చిన్న పటము కూడా దీనిలో చేర్చాము. క్రైస్తవులు నమ్మిన ఒక దేవుడని గౌరవించేవారు.

క్రీస్తు నామములో శక్తి గ్రహించుట : నేను శ్రమలో నుండగా అన్ని దేవుళ్ళతో పాటు క్రీస్తు పటము కూడా చూచి నమస్కారం చేసేదాన్ని. అసంకల్పితంగా ఒక్క క్రీస్తు పటము మాత్రము నేను కళ్ళు మూసుకొని వుండగా ఎదురుగా నిలిచేది. ఎందుకీ ఒక్క దేవుడే నా ముందున్నాడు? అని ఆశ్చర్యపడేదాన్ని. సరే నేను ప్రార్థించిన అన్ని దేవుళ్ళలో యేసు అనే దేవుడు నాకు కన్పిస్తున్నారు గనుక, ఆ యేసు ప్రభువు శక్తితో నా ఆరోగ్యము కుదుట పడితే, నేను నా బిడ్డలను బ్రతికించుకోగల తల్లిగా యీ లోకంలో మిగులుతాను, అని భావించి దీనంగా మనస్సుతో ప్రార్థించుకున్నాను. నాకు కాస్త ధైర్యం వచ్చింది. నేను ఇక ఎవరినీ పూజ చేయకయే యేసునే తలుస్తూ, యేసు యేసు, యేసూ, నన్ను బ్రతికించండి అని నాకు తెలిసిన మాటలతో మాట్లాడ సాగాను. యేసు నామము జయమే. ఆయన నామముతో పేతురు ప్రార్థించి కుంటివాడిన లేపు శక్తి పొందాడు. యీ వాక్యం నాకు బైబిలులో క్రీస్తును నమ్మిన తర్వాత గ్రహించాను.

అపొస్త 3 : 6 : "నజరేయుడైన యేసు నామమును నడుపుము." ఎంత గొప్ప నామముగల యేసు మనకున్నారు. హల్లెలూయ. ఒకవేళ నేను ధ్యానించిన యేసు నామంతో శక్తిని బట్టి నాకు క్రీస్తు స్వరం విన్పించింది అని నేను సంతోషిస్తాను.

నా రక్షకుడైన పరమవైద్యుడైన నా యేసు ప్రభువు, ఒకరోజు కలలో కన్పించి "నీ విశ్వాసమే నిన్ను స్వస్థపరుస్తుంది." అన్నట్లు మెల్లని స్వరం మధురంగా విన్పించింది. యీ మాట బైబిలులో తర్వాత చూచి చాలా స్తుతించాను.

లూకా 18 : 42 : "నీ విశ్వాసము నిన్ను స్వస్థపరిచెను." యీ అద్భుత పలుకులు నాకు ఎంతో నెమ్మది కలుగజేసి అత్యధిక ధైర్యం కలిగించింది. ప్రభువైన యేసూ, నీవే నిజమైన దేవుడవు. అందుకే నా శ్రమలో నా మూల్గుల ప్రార్థన. నీ నామస్మరణను విన్పించుకొని మంచి ఆదరణనిచ్చు జవాబునిచ్చి నా ప్రాణము సొమ్మసిల్లిన సమమయంలో ఎంతో ధైర్యము నిరీక్షణని చ్చావు. ఇక నాకు నీవిచ్చిన స్వస్థ ద్వారా నేను నాకుటుంబము స్పష్టంగా నీ గూర్చి తెలుసుకొని నిన్ను మాత్రమే వెంబడిస్తాను. యిదే నా నిబంధనలో కూడిన నిశ్చయత అని నా మనస్సులో తీర్మానించుకొన్నాను. వింతైన శాంతితో నా హృదయము ఉప్పొంగింది. నేను క్రీస్తును నమ్మినట్లు నా యింటిలో తల్లిదండ్రులు తెలుసుకుంటే వాళ్ళు ఏమనుకుంటారో? క్రైస్తవ మతం అనగా తక్కువవారు ఆచరించే మతమని దురభిప్రాయంతో వున్నారు కదా! అని భయపడ్డాను. ఎవరైనా క్రీస్తును గూర్చి సువార్త చెప్తే బాగుంటుందని భావించాను. ప్రార్థించుట ఎన్నడూ వినలేదు. క్రీస్తు ఒక వ్యక్తిగా, ఆయనతో మామూలుగా ఎదురుపడి మాట్లాడినట్లు మాట్లాడేదాన్ని. చివరిగా ఆమెన్ అంటారు కూడా తెలియని స్థితిలో ఉన్నాను.

స్వస్థత లభించింది : నేనే నమ్మకంతో నుండగా, నా స్నేహితురాలు నా స్థితికై జాలిపడి, తిమ్మన్నగారనే డాక్టరు హస్తవాసి మంచిది. నిన్ను ఆయన ద్వారా పరీక్షలు చేయిస్తాను. నాతో

రమ్మని తీసుకొని వెళ్ళింది. నిజంగానే ఆయన నా జబ్బును ఊపిరితిత్తులలో నిమ్ముఉంది. అది టీబి వంటిదే కావచ్చు. రోజుకు 20 లేదా 30 ఇంజక్షన్లు చేసి తగిన వైద్యం ఆరంభించిన 10 రోజులలో నాకు సంపూర్ణ స్వస్థత లభించింది. నా మనస్సులో కల్గిన గొప్ప నమ్మకము ఒక్కటే. ఈ డాక్టరును సిద్ధపరచి, స్నేహితురాలి ద్వారా నాకు నెమ్మది నిచ్చినది. ప్రప్రథమముగా నా యేసు ప్రభువేనని ఆ నమ్మకము కూడా ప్రభువే తలంపు ద్వారా యిచ్చి నన్ను దృఢ విశ్వాసంతో స్థిరపరచారు. నాకు యితరులు ఏమనుకున్నా సరే, హీనపర్చిననూ, నేను నమ్మిన క్రీస్తు ప్రభువునే వెంబడించాలని, ఆయనే యీ లోకంలో నాకు గొప్ప అండగా నున్నారని తీర్మానించుకు న్నాను. దగ్గరలో ఎక్కడైనా క్రైస్తవ మందిరము వుంటుందేమోనని వెదికాను.

మత్తయి 7 : 7 వెదకుడి మీకు దొరకును. అడుగుడి మీకిస్తాను. తట్టుడి మీకు తీయబడును. అని నేను వెదకిన చర్చి నాకు లభించింది. బైబిలు ఎలా ఉంటుందో సహవిశ్వాసుల సహకారంతో చూచి, వారినుండి బహుమతిగా లభించిన పరిశుద్ధ గ్రంథం చదువుట కారంభించాను. పరలోక ప్రార్థనను దాని విలువను గ్రహించాను. ప్రార్థన చేస్తున్న పాస్టరుగారిని యితర విశ్వాసులను గమనించి ఎట్లు ప్రార్థన ప్రారంభిచాలో ఎలా ముగించాలో తెలుసుకోగల్గాను. Acts లో "A" అనగా Adoration ఆరాధన ద్వారా దేవుని మహిమపర్చాలనియు "C" అనగా Confession మన పాపాలను ఒప్పుకోవాలనియు "t" thanks giving కృతజ్ఞత తెలియజేయాలనియు, "S" అనగా Swrrender సంపూర్ణ సమర్పణ చేసికోవాలి. (రోమా 12:1) సజీవయాగంలో మనలను మనము దేవునికి సమర్పణ చేయాలని గ్రహించాను.

క్రీస్తు విశ్వాసుల సహవాసం :అపొస్తలుల కార్యంలో మొదటి క్రైస్తవులంతా ప్రార్థన, వాక్యము, రొట్టె విరచుట, సహవాసమందు ఎడతెగక ఉండేవారు అనే వాక్యము నన్ను చాల ప్రభావితం చేసింది. సహవసం కొరకు మేమున్న అపార్టుమెంటులో నాలుగు కుటుంబాలు కలిసి వాక్య పఠనము ప్రార్థన ద్వారా ఆత్మీయంగా చాలా ఎదిగాము. నాతోపాటు నా బిడ్డలుకూడ క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు. సమీపంగా నున్న హెబ్రోను సంఘమువారు వాక్యబోధకు ప్రాధాన్యతనిస్తారు. వాక్యంలో స్థిరపడిన తర్వాత రొట్టె విరచుట అనుభవం కొరకు బాప్తీస్మముయుంచుట ద్వారా క్రీస్తు సంఘంలో చేర్చబడుటను గూర్చి, రక్షణ స్థిరతగూర్చి గ్రహించి, నా అవివేకాన్ని పాపాల్ని ఒప్పుకొని, బాప్తీస్మము పొంది, బల్లారాధనలో పాల్గొనుట కారంభించి అత్యధిక ఆహ్లాదాన్ని పొంద సాగాను. నా విశ్వాసజీవితాన్ని, నా బిడ్డల వివాహ అవసరతలు గ్రహించిన సహ విశ్వాసులు నాకొరకు నా కుమార్తె వివాహం చేసాను. నా కుమార్తె విద్యావంతురాలై, సంపా దిస్తూ నాకు నా అవసరాలకు తగినట్లు ఎంతో సహకారాన్నిస్తూ నాకు



గొప్ప అండగా దేవుడు ఆశీర్వదించారు. అమెరికా ప్రవేశము కల భర్త పిల్లలతో స్థిరపడి తన స్వార్థము చూచుకోకుండా తన పెద్దతమ్ముడి కొరకు ప్రయాసపడి అమెరికా చేర్పించి నాతోటి సహవాసుల బంధువుల అమ్మాయి శిల్ప గొప్ప విశ్వాసి. ఆమె కూడా భర్తతో అమెరికాలో పెన్సిల్‌వేనియాలో స్థిరపడి కుటుంబములో దేవుని సేవించుట నాకెంతో అత్యధిక ఆనందకరమైన అనుభవం. నయోమి రూతువలె అన్యోన్యతతో దేవుని ప్రేమను తలపోసుకొని స్తుతించు భాగ్యమిచ్చారు. చిన్నబాబు ప్రస్తుతము హైదరాబాదులో ఉద్యోగం చేస్తుండగా మరొక మంచి విశ్వాసం గల కుటుంబం పరిచయంతో శ్రీ విజయ మా విశ్వాసగుంపులో చేరింది. రెండవకోడలు శ్రీ విజయ కూడా బాగా ప్రార్థన చేసుకుం టుంది. నేను నా యింటి వారు యేసును సేవిసున్నాము. ఇట్టి ధన్యతనిచ్చిన క్రీస్తు వందనీ యుడు. నా గత జీవితంలో ప్రాణ ాపాయంలో కాపాడిన క్రీస్తును గూర్చియు, నా ఆర్థిక పరిస్థితులన్నీ మెరుగుపరచి, నా బిడ్డలు అనాథలుగా ఎవరిపై ఆధారపడక నా ప్రార్థనాబలంతో వారిని పెంచుకుని అమెరికా దేశ వారసుల్ని చేసిన అనుభవాలన్నీ చూచి నా బంధువులంతా ఆశ్చర్యపడ్డారు.

కుటుంబీకులతో సాక్ష్యము తెల్పుట : నా జీవిత సాక్ష్యాన్ని నా చెల్లెళ్ళిద్దరికీ చెప్పుట వల్ల, నా అనుభవాలన్నీ జయకరంగా క్రీస్తు మార్చుట గ్రహించి వారు కూడా క్రీస్తును నమ్ముట నాకు ఆశ్చర్యంతో పాటు ఆనందం కల్గించింది. వారు వారి కుటుంబాలలో భర్తలను బిడ్డలను క్రీస్తు ప్రేమను గూర్చి గ్రహించినవారిగా మార్చుకొనే అవకాశం కల్గింది. హల్లెలూయా ఏ మాత్రము శ్రమలు ఎదుర్కొనిరీతిలో వారంతా మంచి క్రైస్తవ సహ వాసాన్ని అందుకొని క్రీస్తు శక్తిని ఆశ్రయించి గొప్ప ఆశీర్వాదాలను పొందుచున్నారు. మా ఒక చెల్లి అబ్బాయి ప్రభువును నమ్మిన తర్వాత ప్రభువుకు నమ్మిన అమ్మాయి లభించగా వారు దైవాశీర్వాదంతో టెక్సాస్ అమెరికాలో స్థిరపడ్డారు. నాతో ప్రభువు చేసిన అద్భుతకార్యాలను చూచి వాసవి నాగిరెడ్డిగార్లు క్రీస్తును నమ్ముట నాకు అతిశ యం కల్గించారు. క్రీస్తు గొప్ప దేవుడు. ఆపత్కాలములో నేను నమ్ముకొనిన నా సహాయ కుడు.

అమెరికాలో తెలుగువారి పరిచయం : మా అమ్మాయి భర్తగారు ప్రభువును అంగీకరించలేదు. దానికై భారంతో ప్రార్థిస్తున్నాను. నేను చదివిన వాక్యములో నీవు, నీ యింటివారును రక్షింపబడుదురన్న వాగ్దానాన్ని నమ్ముచూ నిరీక్షిస్తున్నాను. యవ్వ నంలో భర్తను కోల్పోయి ఒంటరిజీవితంలో అనాథగా నిలిచిన రోజుల్లో యేసు నామాన్ని ధ్యానించిన వెంటనే ఆదుకొన్న నా గొప్ప రక్షకుడు. నాకెన్నో మేలులు చేస్తూ, ప్రతిక్షణము నన్ను చేయిపట్టి నడిపిస్తూ నేటివరకు నాకు అండగానున్నారు. యిటీవల మరలా అమెరికలో మా అమ్మాయి న్యూజెర్సీలో నుండగా క్రైస్తవ సంఘంకోసం కంప్యూటరులో వెదకింది.

www.uecf.net అనే వెబ్‌సెట్‌లో ఆ ఆరాధనలో పాల్గొన్నాను. నాకు తెలుగువారు పరిచయమయ్యారు. వారిలో గ్రేస్ విజయ అనే సోదరి నన్ను వెంబడించి నా సాక్ష్యాన్ని విని, తను వ్రాసిన పుస్తకాలు Home, Testimonies, Books, మూడు ప్రాంతాలలో పుస్తకాలద్వారా క్రీస్తు పరిచర్య చేయుటను బట్టి ఆనందంగా స్నేహాన్ని పెంచుకొన్నాను. వారు పుస్తకాలిచ్చారు. విరామసమయంలో చదివి ఆత్మీయమేలు పొందాను. వారి క్రొత్త పుస్తకంలో నా సాక్ష్యము వ్రాయమని ప్రోత్సహించారు. ప్రభువు కృపతో యీ సాక్ష్యము మీకందించిన క్రీస్తుకే ఘనత మహిమచెల్లుగాక ఆమెన్. "ప్రేమించి నన్ను వెదకితిని. ప్రీతితో నన్ను రక్షించితివి. హల్లెలూయ.



# 36. కారుచీకటిలో కాంతిరేఖగా నన్ను నిలిపారు

**- టైటస్**

మత్తయి 5 : 14 "మీరు లోకమునకు వెలుగై యున్నారు."

బాల్యము : నా పుట్టుకకు పూర్వమే మా అమ్మ నాన్న నేపాలు దేశం వదలి భుక్తికొరకై డార్జిలింగ్ చేరారు. నాపేరు టైటస్. మా ప్రాంతంలో ఎన్నో కొండలు, లోయలు దాటి, టీతోట లుండు ప్రాంతంలో జీవిస్తున్న రోజుల్లో నేను పుట్టాను. నా పుట్టుక నా తల్లిదండ్రులకు చాలా ఆనందాన్ని కల్గించింది. నేను ఒక్కడినే ఏకైక సంతానమని అపురూపంగాపెంచారు. ఎన్నో విగ్రహ పూజలు, కొండ దేవతలను పూజిస్తూ వాటికి ప్రార్ధించి నా క్షేమం కోసం వారి శక్తిని ఆశ్రయించేవారు. నా జీవితమంతా ఎంతో ఆహ్లాదంగా గడిచింది. సరిగ్గా నాకు పన్నెండు సంవత్సరాల వయస్సు వచ్చేసరికి నా కళ్ళలో సన్నని బాధ ఆరంభమయింది. ఆ రోజులోల ఏ బాధ శ్రమ కల్గిననూ, భూత వైద్యులను సంప్రతించుట పరిపాటి. నా కళ్లు బాగుకావాలని ఎన్నో పూజలు వ్రతాలు ప్రారంభించారు. నా కళ్ళల్లో ఏమీ మార్పు రాలేదు. కంటిచూపు చాలా తగ్గి పోయింది. రోజులు గడిచేకొలది నాకు అంతా చీకటి ఆవరించింది. నాకిక గత 12 సంవత్సరాలలో చూచిన జ్ఞాపకాలు మాత్రమే మిగిలాయి. పూర్తిగా అంధుడనయ్యాను. నా జీవితం చీకటి, దుఃఖం బాధతో మునిగిపోయింది. అంగవైకల్యం నాకు శాశ్వతంగా మిగిలింది. ఎలుగెత్తి ఏడ్చుట ఆలవాటయింది. నా దుఃఖానికి అంతం లేదు. నా బాల్యంలో ఆనందం మటుమాయమయింది. నా బాధను చూచి సహించలేక దుఃఖ భారంతో రెండు సంవత్సరాలలో నా తల్లిదండ్రులిద్దరూ మరణించారు. నాకు సహాయపడే ప్రియమైన తల్లిదండ్రుల మరణం నన్ను మరీ కృంగజేసింది. నా దీనస్థితితో అనాధగా అవస్థల పాలైన నా జీవితంలో గ్రామస్తులు నన్ను చేరదీసి గ్రుడ్డివారికి ప్రత్యేకించి శిక్షణనిచ్చే హాస్టలులో చేర్పించారు. అంతా క్రొత్తప్రాంతం గనుక ఎలా జీవించాలో నాకు అర్ధము కాలేదు. బ్రెయిలీ భాష నేర్చుకోవాలని గ్రుడ్డివారికి ప్రత్యేకించిన హాస్టలులో నన్ను వుంచారు. కర్రతో నడుస్తూ వృత్తివిద్యలు నేర్చుకోసాగాను. చేతిపనులు నేర్చుకొనుటలో ఆసక్తి చూపించి నేర్పించేవారిని ప్రేమిస్తూ, చాలా వస్తువులు తయారుచేయుటలో తర్ఫీదు పొందాను. నేను అప్పటివరకు క్రీస్తు గూర్చి తెలియని అన్యుడుగానే ఉన్నాను. నేను చేరిన సంస్థలో క్రైస్తవులు నడిపించే నాయకులుగా నుండేవారు. చాలా గొప్ప విశ్వాసంతో మంచి క్రైస్తవులుగా నిజప్రేమను చూపించుట నన్ను ఆసక్తితో నింపేది. నన్ను అతిప్రేమతో ఆదరించేవారు. అనాధగా నున్న నన్ను చేరదీసి చూపించిన ఆప్యాయతలో చాలా ఊరట పొందేవాడ్ని. వారు క్రీస్తు జీవితాన్ని,

క్రీస్తు బోధల్ని పాటల రూపంగా సందేశాలుగా నాకు వినిపించగా మరెక్కువగా తెలుసుకోవాలనే తపనతో ఉండేవాడ్ని. క్రీస్తు ఎన్నో శ్రమలు భరించారనియూ, మనలను నిత్య జీవిత వారసుల్ని చేయడానికి సిలువ భారము మోసి చనిపోయి లేచి మనకు పరిశుద్ధాత్మ రూపంతో తోడుగా ఉండి రోజూ నడిపించే సమర్ధులని తెలిసి చాలా ఆశ్చర్యం ఆనందంతో క్రీస్తును ప్రేమించేవాడిని. ప్రతి వ్యక్తి హృదయ శుద్ధి కల్గి ఉంటే దేవుడిని చూడగలరనియు, కుంటిగ్రుడ్డి వారిని బాగుచేయు సమర్ధుడనియు అన్యులవలె పూజలు చేయక ప్రార్ధన చేయాలని నేర్పించారు. మొదట్లో నాకు అర్ధం కాలేదు. నిద్రపట్టేది కాదు. గతంలో నా జీవితం, నా తల్లిదండ్రులు ఎక్కడికి వెళ్ళాలి అని ప్రశ్న వేధించేది. గ్రుడ్డివారు నా వాళ్ళంతా ఎంతో శాంతి, ఆనందం గూర్చి క్రీస్తును నమ్మిన సాక్ష్యాలు నాలో పనిచేసాయి. మౌనంగా ప్రార్థించుట కారంభించాను. "ప్రభువైన క్రీస్తూ, నా మరణ భయాల నుండి నన్ను విడిపించండి. నా పాపాలన్నీ క్షమించండి. నీ నామాన్ని ధ్యానిస్తే రక్షణ లభిస్తుందని నాతోటివారు చెప్పగా నమ్మాను. నన్ను కూడా నీ బిడ్డగా చేర్చుకోండి. దిక్కులేని అనాధను నన్ను కనికరించండి. అండగా నుండి కాపాడండి. ఆమెన్. యీరీతిగా ప్రార్థించుట కారంభించగానే కన్నీరు స్రవించసాగింది. చెప్పనశక్యమైన దివ్యశాంతి నన్ను ఆవరించింది. నేను నీ బిడ్డనయ్యానయ్యా. నా జీవితం నీదే. నా ప్రియ యేసూ వందనాలు. స్తుతి, ఘనత నీకే అన్నాను. నాలో ఆనందకరమైన జీవిత శైలిలో మార్పును తోటివారు గమనించారు. దేవుని శక్తి నన్ను బలంగా తాకింది. బ్రెయిలీ భాషలో నేర్పు సంపాదించాను. అదే స్కూల్లో మంచి ఉపాధ్యాయునిగా నిలిచే ధన్యత పొందాను. నా చేయి పట్టి నన్ను నడ పించారు. నా జీవితంలో నేను పొందిన మేలులన్నీ నా తోటివారంతా పొందాలని నమ్మకంగా నా అనుభవాలను తోటివారికి సాక్ష్యమిచ్చాను. అది 1967 సంవత్సరము. నాటికి నేన క్రీస్తును అంగీకరించి 7 సంవత్సరాలు నిండాయి. సంపూర్ణ సేవకై నా జీవితం సమర్పించి సేవ చేయాలనే ఆశ కల్గింది. నాకు అర్హత లేదని తెలుసు. తగిన డబ్బు లేదు. సంపాదించే దారిలేదు. ఏ సంఘంతో నాకు పరిచయం లేదు. విశ్వాసంతో నా అడుగు వేయదలచాను. కోత విస్తారంగా ఉంది. పనివారు కొద్దిమంది వున్నారు. క్రీస్తుతో జతగా పనిచేయుట ఎంత భాగ్యము! నా స్నేహితులు కొందరు నన్ను నిరుత్సాహపర్చేవారు. అతి భయంకర ప్రాంతాలు ఒంటరిగా తిరిగే ధైర్యం ప్రభువే నాకిచ్చారు. నడిపించుకున్నారు. క్రీస్తును గూర్చి వినని వారికి బోధించాలని నాకు ఆశ ఉంది.

ఒకరోజు నేపాలు ప్రాంతంలో పర్వతాల గుండా ప్రయాణిస్తూ వుండగా ఒక కూలీ వాడు నాకు సహాయపడ్డాడు. అది క్రొత్తదారి. కొండరాళ్ళు పగులగొట్టుటకు బాంబులు ప్రేలు ప్రమాదకర స్థలములో వెళ్ళుచుండగా, నా ప్రక్క కూలీ స్వార్ధపరుడై నన్ను నడిపించ ప్రయత్నిస్తే ఆలస్యమగునని పరుగెత్తి పారిపోయాడు. కళ్ళు లేని నేను ఆ ప్రమాదస్థితి గ్రహించలేదు. ఆ క్షణంలో రాళ్ళు ప్రేలుట శబ్దం భయంకరంగా వినిపించింది. మౌనంగా ఆపత్కాలంలో ప్రార్ధన చేయుట నేర్చుకున్నందున కొండల తట్టు తిరిగి ప్రార్థించితే సహాయం లభిస్తుందని ఆశించాను. గాడాంధకారపు లోయలో భయపడేది లేదని ప్రభువే నాకు కోట ఆశ్రయమని నమ్మాను. నాలో నున్న నిబ్బరము చూచి ప్రమాదంలో క్షేమంగా నున్నానని నా ప్రక్క కూలీవాడు పరుగెత్తి వచ్చి చూచి క్షేమంగా ఉన్నావా అని అరిచాడు. ఏ గాయము లేకుండా నన్ను నా దేవుడే రక్షించాడని సాక్ష్యమిచ్చాడు. దేవుని నమ్మిన వారిని రక్షించే గొప్ప దేవుడు మనకున్నాడు. ప్రియ చదువరీ, నీవు తలాంతులు లేని వాడవని నిరాశలో వున్నావా? ఏదైనా అంగవైకల్యం శారీరక మానసికమైనదేదైనా నిన్ను బాధిస్తుందా? నన్ను చూచి తెలుసుకో. నా అనేవారు లేని అనాధను. డబ్బు లేని వాడను. నాకున్న ఐశ్వర్యమంతా నేనునమ్మిన నా ప్రభువుపై నమ్మకమే. శాంతిని ఆనందం,అదే సంపదను యితరులకు యివ్వగల్గుట క్రీస్తు గూర్చి సాక్ష్యమిచ్చుట యే నని గ్రహించు. జ్ఞానులను గాక వెట్టివారిని దైవసేవకై పిలిచే ప్రభువు పిలుపు విన్నావా? ప్రతిచోట క్రీస్తు కొరకై సాక్షిగా ఉండు. ఆత్మాభిషేకం కోరుకో. నేస్తమా, నాతో నీవు పాడగలవా? ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించావో దేవా. అందుకో నా దీనస్తుతి పాత్ర. హల్లెలూయ యేసయ్యా. హల్లెలూయ.



# 37.అంతర్జాతీయ సంగీత విద్వాంసుడను. క్రీస్తుకు సాక్షినయ్యాను.

**- అనిల్‌కాంత్**

మత్తయి 7 : 7 : "అడుగుడి మీ కియ్యబడును. వెదకుడి. మీకు దొరకును."

నా పేరు అనిల్‌కాంత్. అంతర్జాతీయంగా గాయకునిగా పేరు పొందాను. పాటలు వ్రాయగలను. నేడు క్రైస్తవులు ఆరాధించే క్రీస్తును ఆరాధిస్తున్నాను. సంగీత విద్వాంసుడిని. గతంలో 12 మ్యూజిక్ ఆల్బములు తయారుచేసాను. AKIM (Anil Kanth International Ministry) అనిల్‌కాంత్ అంతర్జాతీయ సేవాసంస్థ స్థాపించాను. యిది అనేక వేలమందికి క్రీస్తును పరిచయం చేస్తున్న సువార్త సేవాసంస్థగా దేవుని మహిమపరుస్తుంది. హిందీ మాట్లాడే ప్రజలకు ప్రతిదినము సమాచారమందించే సిబియన్ క్రైస్తవ నెట్‌వర్క్ టివి ప్రసారాలు 2005 నుండి అక్టోబరులో ఆరంభమయ్యాయి. వారికి చాలా సహకరిస్తూ వచ్చాను. Ek Nayee Zindagi అనగా ఒక క్రొత్త ప్రపంచము. ఈ పరిచర్యకు మంచి స్పందన లభించింది. యీపరిచర్యకు అనుబంధంగా మరొక క్రొత్త ప్రోగ్రాము ఆరంభిం చాము. Life or Live For ever Zindagi for ever, నిరంతరం జీవించే జీవితం అనే ప్రత్యేక కార్యక్రమము దేవునికి అతి సన్నిహితంగా మెలిగే అనుభవాన్నిచ్చేదిగా సంగీతం ద్వారా సువార్త సందేశం అందుట ప్రత్యేకత సంతరించుకొంది. గాడ్ ఛానల్ ద్వారా హిందీలో ప్రచారమగు పెద్ద కార్యక్రమమిదేయని అర్థమయింది. అనిల్‌కాంత్ తన స్వీయసాక్ష్యాన్ని క్లుప్తంగా తెలిపారు.

నా సాక్ష్యము : నేను పంజాబీ జాతిలోనుండి హిందువుగా చాలా మతపరమైన పూజలు వ్రతాలు చేయు కుటుంబంలో పెరిగాను. బాల్యం నుండి హిందీలో మతగ్రంథాలు పఠించాను. ఎంత ఆధ్యాత్మికంగా పూజలు చేసిననూ తన హృదయంలో గల శూన్యం ఎవరూ పూర్తిగా నిండుగా నిలచిపోలేదు. ఏదో వెల్తి వెంబడించేది. బాల్యం నుండి సంగీతంపై ఆశ ఉండేది. అదేవృత్తిగా తీసుకొని, సంగీతంలో సాధన చేసాను. నేను హిందువులకు క్రైస్తవులకు పాటలు వ్రాసేవాడిని. బైబిలు వాక్యాధారమైన పాటలు రచించు సమయంలో క్రీస్తు గూర్చి చదివాను. ఆయన సందేశాలు భావాలన్నీ చాలా సరళరీతిలో సామాన్యంగా నున్నను విలువగల తలంపుల నిచ్చేవిగా గ్రహించాను. మీరు లోకానికి వెలుగై యున్నారు. ఉప్పుగా నున్నాను. నిస్సారంగా జీవించరాదు. నా మాటలు జీవ జల ఊటలు. నేనే సత్యము, మార్గం జీవమై యున్నాను. నన్ను వెంబడించాలి నా ద్వారానే మీరు తండ్రిని చేరగలరు అనే విలువైన మాటలన్నీ క్రీస్తు మాట లుగా గ్రహించి ఆలోచించసాగాను. ఆ రాత్రంతా ఆలోచించగా క్రీస్తు నా చెంతకు చేరారు. ఆయనే స్వయంగా బోధిస్తున్న అనుభూతి పొందాను. ఆ వాక్యాలన్నీ వాస్తవాలుగా మిగిలాయి. నా భార్య నా జీవితాన్ని గమనించింది.

1 కొరిథి 7 : 16 : "ఓ పురుషుడా, నీ భార్యను రక్షించవో లేదో నీ కేమి తెలియును?" నా భార్య నన్ను ఎన్ని ప్రశ్నలతో అభ్యంతర పెట్టుటకు ప్రయత్నించింది. అపుడు నేనొక ప్రశ్న అడిగాను. "రీనా, నీవిపుడు చనిపోతే ఏం జరుగుతుందో నీకు తెలుసా? బైబిలులో జవాబు నీవే తెలుసుకో. ఎన్నో సత్యాలున్నాయని తెలిపాను. క్రీస్తు జీవితము. ఆయన సిలువ మరణము. మరణ సమయంలో క్రీస్తు చూపిన సహనము ప్రేమ రీనాను, నన్ను ఆకర్షించాయి. ప్రత్యేకంగా క్షమాపణ భావాలు నచ్చాయి. ఆమె కూడా క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించి నాతో సహకరించింది. చెప్పనశక్యమైన ఆనందంతో ఉప్పొంగాను. నేడు అనిల్ అతని భార్య బిడ్డలతో క్రీస్తు సువార్త ప్రకటిస్తున్నారు. అతని సాక్ష్యాన్ని మరిన్ని వివరాలతో కంప్యూటరు ద్వారా సేకరించగలరు.



http:// www.anilkanth.org/testimonial.html.

www.jeevanmarg.org/tesimonies/anil-kant-christian-song-writer

నా జీవితంలో క్రీస్తు నా హృదయంలో ఖాళీని పూరించి నిత్య రాజ్యవారసుడ్ని చేసి నా కుటుంబంతో దేవుని సేవించు. ధన్యతనిచ్చారు. దేవుని ప్రకటించు పాదాలు సుందరములు. అట్టి ధన్యత మీకును ప్రసాదించాలని నా ప్రార్ధన. "నేనును నా యింటివారును నీతి సూర్యుని కొలుతుము."



# 38. అన్యజనులకు వెలుగుగా నన్ను క్రీస్తు మార్చాడు

**- హోసన్న**

మలాకి 4 : 2 దైవభక్తులకు నీతి సూర్యుడు ఉదయించును.

నా పేరు హోసన్న. దేవుని మహాకృపవల్ల సనాతన హిందూ మతనంనుండి క్రీస్తును తెలిసుకొని నేను సేవలోనున్నాను. నా బాల్యంలో గొప్ప ధనవంతుల ఇంటిలో, అగ్రజాతి వ్యక్తిగా జన్మించాను. విగ్రహాలను పూజించేవారము. మాకు శివాలయముండేది. దానిలో పురాణాలు చెప్తూ పూజారిగా సేవలు చేస్తూ వుండేవాడిని. నాకు యవ్వనం వచ్చిన 20 సంవత్సరాల వయస్సులోనే చెడు స్నేహాలు, ఆటలు పాటలతో ఇష్టం వచ్చినట్లు బ్రతికేశాను. ఆటలు ఆడే స్థలము సమీపంలో క్రీస్తు సువార్త సభలు జరుపుటద్వారా, ఆ ప్రాంతంలో పాటలు, దైవవాక్యం బోధించుట నేను అప్రయత్నంగా వినేవాడిని. ఎందుకిలా సమావేశమై అల్లరిగా అరుస్తూ ఉన్నారు. వీరెవరు? అని స్నేహితులను ప్రశ్నించేవాడిని. క్రీస్తు క్రైస్తవుల గొప్పదేవుడు. క్రైస్తవులు ఆయన్ను ఆరాధిస్తారు అనగా శివుడే గొప్పదేవుడ న్నాను. శివుడినే మేము రోజూ పూజిస్తామన్నాము. ఏ ఇతర దేవళ్ళయినా నాకు నచ్చేది కాదు. నా స్నేహితులు ఆట వదలిపెట్టి దైవవాక్యం వినాలని వెళ్ళిపోయారు. ఆ చిమ్మ చీకటిలో దూరంగా నిలిచి నా స్నేహితులరాకకై కనిపెట్టసాగాను. క్రీస్తు బోధలు స్పష్టంగా చెప్పుటవలన మాకు బాగా వినబడింది.

కీర్త 115 : 45 లో సత్యాలన్నీ బోధించాడు. అన్యజనుల విగ్రహాలన్నీ వెండి బంగారువే. అవి పలుకవు, వినవు అని ఉంది. వాటిని నమ్మేవారు కూడా అట్టివారే అని వుంది. ఇవన్నీ విన్న తర్వాత చాలా కోపంతో ఊగిపోయాను. మీరెవరు? నా దేవుళ్ళను దూషిస్తు న్నారని కోపంతో వారిని హింసించాలనిపించింది. ఆ ఆలోచనలతోనున్న నాకు మెల్లని స్వరం వినిపించింది. ఆ స్వరం మూడుసార్లు వినిపించింది. "నేను నిన్ను ఎన్నుకొన్న పాత్రవు. అన్య జనులలో నిన్ను సాక్షిగా నిలుపుతాను. నీ రక్షణ సాక్ష్యాన్ని భూదిగంతాలు చాటాలి" ఆ తర్వాత శివాలయంలో ప్రాతఃకాల సమయంలో అవే మాటలు నా చెవులలో మారుమ్రోగాయి. ఏ నిజదేవుడు నాతో మాట్లాడాడో గ్రహించాలని తలంచాను. అదే సమయంలో నేను ఆటలాడు సమయంలో సమీపంగా వినిపించిన క్రీస్తు సువార్త ప్రతిధ్వనించిన సంఘటన గుర్తుకు తెచ్చి, వారు నమ్మిన క్రీస్తును నేనే నిజమైన దేవుడనని గ్రహింపజేశారు.

"నేను లోకానికి వెలుగును. అన్యజనులకు వెలుగుగా నిన్ను రూపొందించాను. నేను తప్ప వేరే దేవుడు లేడు అని స్పష్టంగా దర్శనమిచ్చి సూటిగా మాట్లాడారు. అదే దర్శనము సౌలు పౌలుగా మారుటకు దేవుని చిత్తమయిందని తర్వాత గ్రహించాను. (అపో 9వ అధ్యాయం 1 – 18) సౌలు పౌలుగా మారి సాక్షిగానున్నట్లు నేను కూడా సాక్షిగా వుండాలని దేవుని అభీష్టం అని గ్రహించాను. స్నేహితుల సహాయంతో బైబిలు పొందాను. దేవుడే నాకు దేవుని చిత్తములో అర్థముచేసుకోగల సమర్థతనిచ్చారు. క్రీస్తును నా స్వీయరక్షకునిగా అంగీకరించాను.



# 39. ఆపదలలో ఆదుకున్న ప్రభువుకే స్తుతి

**- శ్రీమతి శాయకుమారి**

ఫిలిప్పీ 4 : 19 "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును"

పరిచయం :– మా బంధువులతోపాటు మేము అన్యులముగా విగ్రహారాధనలో పండుగలు, వేడుకలు జరుపుకుటూ మధ్యతరగతి కుటుంబీకులముగా జీవించాము. నాకు నలుగురు ఆడపిల్లలు. విజయవాడ, పటమటలో జీవించేవారము. నా భర్త అకాల మరణము నన్ను చాలా కృంగదీసింది. ప్రస్తుతము అమెరికాలోనున్న జయశీల అనే అమ్మాయి వయస్సు రెండున్నర సంవత్సరముల సమయంలో అమెకు నాన్న లేడు. నేను చాలా ఇబ్బందులలో జాకెట్ బట్టలు కుట్టుకుని ఉన్న చిన్న ఇంటిలో గుట్టుగా కాపురం చేసుకునేదాన్ని. మా జీవితాల్లో అనారోగ్యము కూడా బాధించింది. నాకు నీరుడు సాఫీగా రానందున చాలా బాధపడేదాన్ని. తగిన వైద్య సదుపాయాలు వుండ నందున బాధపడ్డాను.

మా ఇంటి పరిసర ప్రాంతాలలో క్రీస్తును నమ్మిన హిందూ మతస్తులలో ఒకామె సీతారత్నమ్మగారు క్రీస్తు అందరికీ దేవుడు. మంచి సువార్త ద్వారా క్రీస్తును నమ్మాక ఆనందంగా జీవిస్తున్నానని సాక్ష్యము తెలిపి, క్రీస్తు అవసరాలలో ఆదుకొనుననియు, స్వస్థకూర్చు దేవుడనియు తెలిపినది. క్రీస్తు మానవునిగా ఈ లోకములో జన్మించి మంచి పనులు చేసి, మంచి మాట లు చెప్పి మనకై సిలువలో శ్రమపడి మరణించి తిరిగి లేచాడని కూడా చెప్పింది. అంతేకాదు నాలోనున్న నీరుడు వ్యాధికై ప్రార్థించుకోమని సలహా చెప్పింది. బాధవల్ల కన్నీరు ప్రవహించగా సీతారత్నమ్మగారు చెప్పిన క్రీస్తు నా వ్యాధిని స్వస్థపరిస్తే తప్పక ఆయననే నమ్ముకుని ఆరాధిస్తానని మనసులో తెలిసీ తెలియని ప్రార్థన చేసుకుని నిద్రపోయాను.

## క్రీస్తు దర్శించుట

నా కలలో చిన్న సిలువ కనిపించింది. ఆ సిలువలో చలనం కలిగి మెల్లగా నన్ను సమీపించింది. గొప్ప వెలుగు నిండింది. ఆ సిలువ తిన్నగా నా మొఖము చేసింది. చివరకు నా నుదుటిని తాకింది. రక్తస్రావిరోగి క్రీస్తు వస్త్రము అంచు తాకినపుడు ప్రభావము పొందిన రీతిగా నాలో ఏదో వింత ప్రభావము నా నుదటిని తాకినవెంటనే అనుభవము కాగా, స్వస్థత కలిగిన భావాన్ని పొందాను. ఉదయాన్నే నేను నీరుడు భహిష్కరించుట అద్భుత భావం. దేవుడు నా దీన ప్రార్థన విన్నాడని నమ్మానుకానీ, క్రీస్తుపై సంపూర్ణంగా ఆధారపడుట తెలియని స్థితిలోనే విగ్రహారాధన కొనసాగించేదాన్ని. మా నాన్న లేని ఇల్లు. అందరమూ పసివారము, అమ్మ శ్రమలను బట్టి అందరము కలిసి దుఃఖములో కాలము గడిపే దినాల్లో ప్రభువుకు మాపై దయ కల్గింది. తన సేవకులను ఇంటింటికి పంపించి క్రీస్తు మహిమను ప్రచురించుటకు విచ్చేసిన సీతారత్నమ్మ గారి ప్రేమ సుబోధలు, హెచ్చరికలు మరువలేము. సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరాలు. ఆమె సందేశాలు నాకు నచ్చాయి. అమ్మా, నీ పరిస్థితులలో ప్రభువును నమ్ముకుంటే నీకు అండ లభిస్తుంది. నీ అవసరాలన్నీ తీర్చగలరు. నీ బిడ్డలను పోషిస్తారు. నీ మనస్సుకు శాంతి లభిస్తుంది. మా అమ్మ ఒక్క రోజులో 7 లేక 8 జాకెట్లు కుట్టినపుడు వచ్చే సంపాదనతో మేమంతా బ్రతికేవారము. దేవుడే తనకిష్టమైనవారికి తగిన తలాంతులనిచ్చి సంరక్షిస్తారని గ్రహించాను.

గతంలో మేము చిన్న తాటాకు ఇంటిలో నివసించేవారము. అందరి దేవుళ్ళతో పాటు క్రీస్తు బొమ్మకు అరటిపండ్లు, పువ్వులు పెట్టి నమస్కరించేవారము. క్రీస్తు మాటలలో మా ప్రాణాలకు నా ప్రాణాలనిస్తారు అన్న ప్రభు మాటలు నాలో త్రాణ పుట్టించాయి. నా చెవిలో ఈ మాటలు గింగురుమని వినిపించగా నాలో విశ్వాసము పెరిగింది. క్రీస్తును నమ్ముట ఆరంభించాక పాత విగ్రహాలలో నుండే అన్యదేవతలు ముఖ్యంగా లక్ష్మి, వెంకటేశ్వరుడు, విఘ్నేశ్వరుడు కనిపించి నిన్నేమి చేస్తామో చూడు. మీ అంతు చూస్తా మని ప్రారంభించారు.

“మా దేవుడు శక్తిగలవాడు. ఆయన ఏమి చేసివుంటారో చూపించనా, పైకి చూడండి” అన్నాను. దేవుని అన్న ప్రభావానికి అవన్నీ పూర్తిగా కాలిపోవుట చూశాను. క్రీస్తులో శక్తి వుందని నమ్మాను. మా ఇబ్బందులలో చాలా గుట్టుగా బ్రతికేవారము. తినటానికి ఆహారము లేని రోజుల్లో ఉపవాసము వుండేవారము. ఒకసారి వరుసగా 5 రోజులు నేను, నా నలుగురు బిడ్డలు భోజనము లేకుండా గడిపాము. దేవుడు ఎన్నో మంచి విషయాలు దర్శనాలలో బోధించేవారు. దేవున్ని చాలా ప్రేమించి ఆరాధించే వారము. ఏదైనా సైతాను శక్తి బెదిరిస్తే చీకటి కార్యాలన్నీ నాకు తెలిసిపోయేవి. పరిశుద్ధాత్మ ఉనికి మాలో ఎప్పుడూ వుండేది. క్రీస్తు బోధన కాలంలో చెప్పిన మాట మాకు స్వరంతో వినబడింది.

మత్తయి 4 : 4 “మనిష్యుడు రొట్టె వలన మాత్రము వలన కాదుగానీ దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును” దేవుని కృప మమ్ములను వెన్నంటి వుండేది.

ఒకరోజు నాకు ఒక కల వచ్చింది. ఒక వృద్ధుడు మా ఇంటికి వచ్చి “అమ్మా అని ఆప్యాయంగా పిలిచాడు. నేను తలదాచుకొనుటకు మీ వరండాలోనైనా కాస్త స్థలం ఇవ్వగలరా? అని ప్రాదేయపడ్డారు. దానికి జవాబుగా, అయ్యా! నాకు నలుగురు పిల్లలు వున్నారు. ఇబ్బందిలో

ఇరుక్కుని జీవిస్తున్నాము. నీకు ఎలా స్థలము ఇవ్వగలను? అనగా అమ్మా! ఒక మూలగా చిన్న స్థలము చాలునన్నారు. సరేనని ఒప్పుకున్నాను. మరలా ప్రశ్నించాను. "అయ్యా మేము పేదవారము. నిన్ను ఎలా పోషించగలము? అనగా అమ్మా, నా దగ్గర సర్వ సంవృద్ధి వుంది. నేను మీకు ఇవ్వగల సమర్ధత వుంది" అన్నాడు. అంతలో ఆ కల ముగిసింది. ఆ కలను సీతారవమ్మగారితో చెప్పగా ప్రభువే వృద్ధుని రూపంలో కనిపించి అన్ని అవసరాలు తీర్చువాడు క్రీస్తు ప్రభువేనని తెలిపింది.

ప్రార్థన ద్వారా సమస్తాన్ని పొందగలమనియు, మన అవసరాలన్నీ తీర్చు వాగ్దానాలు దేవుని దగ్గరే వున్నాయని తెలుసుకున్నాను. పిల్లలకు అన్నం గంజి ఉప్పు వేసి ఇచ్చేదాన్ని. ఆకలి తీర్చుకొనుటకు ఆదాయము లేని స్థితిలో కాలక్రమేణా చర్చికి సన్డే స్కూలు క్లాసులకు ప్రారంభించాము. చర్చిలో భక్తిలోనున్న మమత అనే టీచరుగారు నన్ను, నా పిల్లలను ఆదరణతో చూసేది. ప్రభువే ఆమెకు కలలో మా దీన అసహాయ స్థితిని, ఆర్థిక స్థితిని, లేమిని చూపించారట.

కీర్తనలు 34 : 10 "సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును. యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదవై వుండదు. ఈ వాక్యము మా జీవితాల పట్ల స్పష్టంగా నెరవేరింది. ఎవరో విశ్వాసుల ద్వారా ఒక బస్తా బియ్యము 100 కేజీలు మాకందుట ద్వారా దేవుని వాగ్దానము నెరవేర్పు చూశాము. కలలో వృద్ధుని మాట ప్రకారము ఆయన తన ఐశ్వర్యముతో ప్రతి అవసరము తీర్చు దేవుడైయున్నాడు. ఈ గొప్ప అద్భుతమైన సహాయమందుట ఆకలి తీరుటనుబట్టి మేము దేవుని స్తుతించాము. మా అవసరాలకై మమతాగారికి దేవుడే మా పట్ల మమతనిచ్చారు. దేవునికే స్తుతి. హల్లేలూయ.

మాకు నాన్న ద్వారా సంక్రమించిన స్థలము అమ్మాలని ప్రయత్నించగా మా ఇంటి ప్రక్కవారే రేటు సరిగ్గా రాకుండా ఆటంకపర్చగా తక్కువ విలువకు అమ్మి నా రెండు, మూడు స్థానంలో నా బిడ్డలకు వివాహం కట్నంతో చేశాను. మేము మరింత పేదవారమై అద్దె ఇంట్లో వుంటూ జీవనాన్ని గడిపేవారం. ఎప్పుజుడూ ప్రార్థనాత్మతోనున్న చిన్నమ్మాయి జయశీలపట్ల చదువు, ఉద్యోగము అద్భుతాలే. వివాహ ప్రయత్నాలు చేయ కుండానే నా దగ్గరకు వచ్చిన అమెరికా సంబంధం బట్టి ఆశ్చర్యపడ్డాను. మా పాప అత్తగారు విశ్వాసిగానున్నందున అమ్మా మా పాకలో పెండ్లి చేయాలి డబ్బు కట్నం ఇవ్వ లేమని ఒప్పుకోగా "క్రీస్తు ఎక్కడ పుట్టారండీ" పాకలోనేకదా, విశ్వాసిగా, గుణవతిగానున్న అమ్మాయి మాకు కావాలి. ఖర్చులన్నీ మేమే భరిస్తామన్నారు. ఇది దేవుని కృప. పాకలో నిశ్చితార్థం చేసుకుని పెండ్లి ఘనంగా కాంథారీ హోటల్‌లో 6 లక్షలు ఖర్చుతో చేశాను. పెండ్లిలో క్రీస్తు సన్నిధి వున్నట్లు మాకు దేవుడే తోడున్నారు.



కీర్తనలు 118 : 8, 9

"మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజును నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు. నా బిడ్డలకు నేనిచ్చిన విలువైన కోట్లు డబ్బుతో సమానమైనవి మూడున్నాయని నా బిడ్డలు నన్ను అభినందింగా దేవుని స్తుతిస్తాను. పెద్దమ్మాయి రమకింకా పెండ్లి లేదు. చెల్లిళ్ళందరి క్షేమము చూస్తానని తను ఆస్పత్రిలో రక్తపరీక్షా విభాగంలో పనిచేస్తూ నన్ను పోషిస్తుంది. ఇద్దరు అమ్మాయిల వివాహాలన్నీ ప్రభువే చూపి చేయించారు. క్రీస్తును నమ్మిన అల్లుళ్ళు దొరికారు. చివరి అమ్మాయి జయశీలకు అమెరికా అబ్బాయి కట్నం తీసుకోకుండా అన్నీ భరించి చేసు కొన్నారు. నేను ఎన్నిక లేకపోయి పేదరికంలో బ్రతికిన నేను అమెరికాలో ప్రవేశించాను. బిడ్డకు పాప పుట్టినపుడు సహాయపడుటకు వెళ్ళాను. అమెరికాలో ఎందరో తెలుగువారిని చూసి స్తుతించాను. సాక్షాలు సేకరించి పుస్తకాలు ముద్రించే మా వూరి వాస్తవ్యులు గ్రేస్ విజయ సిస్టరుగారిని కలిసాను. నా సాక్ష్యం నా బిడ్డ జయశీల సాక్ష్యం ఆమెకు చాలా నచ్చాయి.

నేను, నా కుమార్తె ఇద్దరము క్రీస్తు సాక్షులముగా మా అనుభవాలన్నీ పుస్తక రూపంలో మీముందుంచగల భాగ్యాన్నిచ్చిన ఆ దేవదేవునికి నా నిండు కృతజ్ఞతలు. నా బిడ్డలకు నేర్పిన అనుభవాలే చదువరులైన మీతో పంచుకొంటున్నాను. ప్రప్రథమంగా మనము ఆశ్రయించవలసిన ప్రథమ పెన్నిది దైవవాక్యము బైబిలు. రెండవది కన్నీటి ప్రార్థన. మూడవది దైవసన్నిధి. ఇది మీరంతా ఏనాడూ దూరం చేసుకోరాదని నా దీన మనవి. సీతారావమ్మగారి సలహామేరకు గతంలో అందరము బాప్తీస్మము తీసుకొని దైవారాధనలో పాల్గొని దేవునిలో ఆనందిస్తున్నాము. మా అందరి క్షేమం కొరకు భక్తిలో క్రీస్తును హత్తుకొనునట్లు ప్రార్థించండి. పావురాలవలె నిష్కల్మషంగా పాములవలె వివేకంగా ఉండాలన్న వాక్యం నాకిష్టం. ఈ సాక్ష్యము ప్రభువు కృపలో మీకు ఆత్మీయ మేలునివ్వాలని నా దీన ప్రార్థన.

ఆపదలు నన్ను వెన్నంటియున్నా
నా కాపరి నీవై నన్నాదుకొంటివి
లోకమంతయు నన్ను విడిచినా
నీ నుండి వేరుచేయవు. ఎన్ని తలచినా
ఏది జరిగినా జరిగేది నీ చిత్తమే ప్రభూ... ఆమెన్.



# 40. అడిగిన వన్నీ యిచ్చే నిజదేవుని తెలుసుకొన్నాను

**- శ్రీమతి శ్రీకుమారి**

కీర్తనలు – 4:4,5 ఆయుస్సు నిమ్మని నిన్ను వరమడుగగా నీవు దానిని అతని కనుగ్రహించి యున్నావు. నా పేరు శ్రీకుమారి. నేను హిందూ కుటుంబంలో జన్మించాను. దేవుడంటే బాల్యము నుండి చాలా యిష్టం. చాలా సన్నిహితంగా జీవించాలని చాల ఆశ ఉండేది. అందరూ యిష్టపడే "బ్రహ్మంగారి కాలజ్ఞానము" చదువుతూ ఉండేదాన్ని. మా బంధువులు, ముఖ్యంగా మా పెదనాన్న గారు నన్ను చూచి భగవంతుని ఆరాధించే భక్తురాలవి కాగలవు తల్లీ అని దీవించేవారు. నా పెండ్లి జరిగినపుడు నా వయస్సు 17 సంవత్సరాలు. కేవలము యస్. యస్. యల్. సి. మాత్రమే చదివాను. మా కాపురము హైదరాబాదులో కాలనీలో నుండగా ఆ కాలనీలో నివసించే ఒక ఆంటీగారు క్రీస్తు ప్రభువును నమ్మారు. ఆమె పూజలు చేసి వ్యర్ధమైన విగ్రహారాధన నుండి విడుదల పొంది సాక్షిగా నుండేది. నా పూజలు, గుళ్ళు చుట్టూ అవిరామంగా ప్రదక్షిణలు చేయుట గమనించి మా యింటికి వచ్చి ప్రభువు సువార్త చెప్పేది. క్రీస్తు ప్రేమ తొందర చేస్తే విశ్వాసులు నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా ఉండగలరా? ప్రతిచోట నీ సాక్షిగా సాగుతానయ్యా, నీ నామస్మరణ మాకు శాంతిని ప్రసాదిస్తుందని నమ్మి యింటింటి సువార్త బోధించేవారి పాదాలు నిజంగా అతి సుందరమైనవి కావా? ఆ రోజుల్లో నాకు ఆమె పద్ధతి నచ్చేది కాదు. లోన స్నానాల గదిలో దాక్కొని వుండేదాన్ని. ఆమె ఊరుకోకుండా నా భర్తకు సువార్త చెప్పి ప్రార్ధించి వెళ్ళేది. ఒకరోజు వినాయక చవితి పండుగ వేడుకల్లో నేను దీపారాధన చేస్తూ వుండగా విశ్వాసిగా నున్న ఆంటీ మా యింటిలోనికి ప్రవేశించింది. అంతగా కాంతిగా దీపాలు వెలుగుట లోపంగా నున్న పరిస్థితిని చూచింది. అమ్మా, కుమారీ, ఈ దీపం వెలుగు ఎంత సేపు ఉంటుంది? క్రీస్తే వెలుగు అని అన్నారు. మీరు ఉప్పులాగా వెలుగులాగా ఉండాలని కూడా చెప్పారు. ఆయనను నమ్మితే మీ సత్రియలనే వెలుగుగా ప్రకాశిస్తారని అన్నారు. నీవును నమ్ముకో తల్లీ అని చెప్పింది. నాకు చిన్నవయస్సులోనే నా భర్త ఆకస్మిక మరణము నన్ను వేదనకు గురి చేసింది. ఒకరోజు ఉద్యోగంలో బయటకు వెళ్ళాక భర్త తిరిగి శవముగా ఎదుర్కొన్నాను. గుండెబ్రద్దలై పోయిన సమయంలో నా బిడ్డల వయస్సు 12 సంవత్సరాలు 8 సంవత్సరాలు. నా భర్త నన్ను చాల అపురూపంగా చూచేవారు. ప్రేమతో నన్ను పనిచేసి కష్టపడనీయక మాసిన బట్టలు ఉతికితే అలసిపోతానని బయట డ్రైక్లీనింగునకిచ్చేవారు. నేను కూడ చిన్న ఉద్యోగంలో చేరినందున,



ఆ పని లేనప్పుడు వేరేపనులకు పనివారుండేవారు. అప్పట్లో విధవరాలిగా 30 సంవత్సరాల వయస్సులో దిక్కుతోచని స్థితిలో కారుచీకటి నిండిన ఒంటరి జీవితమారంభించాను. బయట ప్రపంచం పనేముంది? ఉద్యోగం చేయలేను అని నిర్ణయించుకున్నాను. ఇక నేను మరణిస్తే నా పిల్లలు అనాధలవుతారని పిల్లలను బావిలో పడవేసి నేను బావిలో దూకి చనిపోవాలని కోరుకున్నాను. నా అయోమయ పరిస్థితిల్లో మనస్సులో ఒక్కరి ఆలోచన పనిచేసింది. నా యీ దీనస్థితిని కటాక్షించేందుకు ఏ దేవుడైనా నా పట్ల దయచూపి తప్పించగలరా? అని ప్రార్ధించాను. ఒక్కసారిగా గదంతా గొప్ప వెలుగుతో నిండింది. ఆ వెలుగుచూడగానే గతంలో వెలుగు గూర్చి విశ్వాసి ఆంటీ చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చాయి. వెలుగు అనగా నేనే వెలుగును అన్న క్రీస్తును ఆమె నమ్మింది కదా! అని గ్రహించాను. నా గతంలో 10 సంవత్సరాయి వుంటుంది. యింటింటి సువార్త బోధించవారు మాకు బైబిళ్ళు పంచారు. నేను ఎన్నడూ బైబిలు చదవలేదు. అది పాతపుస్తకాల కట్టలో ఉంది. అది ఆసక్తితో తెరిచి చూడగానే ఎర్రదారము మధ్యపేజీలో నిలిచి ఉంది. మీ హృదయము కలవర పడనీయవద్దు. నేనుండే స్థలములోకి మిమ్ములను తీసుకొని వెళ్ళగలను. నేనే మార్గం, సత్యం, జీవం అని వ్రాసి ఉంది. యీ అనుభవాలన్నీ క్రీస్తును వెంబడించాలనే జిజ్ఞాసను పెంచగా చర్చికి వెళ్ళి క్రీస్తు గూర్చి తెలుసుకోదలచాను. నా భర్త అకాలమరణం ఎదుర్కొన్న అనుభవంలో నాకు నా బిడ్డలన్నా చాలాకాలము బ్రతకాలనే ఆశ మిగిలింది. నీవు దీర్ఘాయుష్మంతుడుగా మిగలాలంటే తల్లిదండ్రులను సన్మానించాలి. నా బిడ్డలు దుష్టుల ఆలోచన చొప్పున నడువరాదు. దుష్టసాంగత్యము మంచి నడవడిని చెడుపుతుందని వాక్యము చర్చి బోధల ద్వారా గ్రహించి మౌనంగా ప్రార్ధించాను. ఆరోజు పాస్టరుగారి బోధల్లో యోహాను 14 అధ్యాయము 27 వచనము వివరించారు. సరిగా మొదటిసారి బైబిలులో చదివిన వాక్యభాగము అదే అయినందున ఆశ్చర్యపడ్డాను. వెంటనే ప్రార్ధన తర్వాత ఎవరెవరు క్రీస్తును వెంబడించుటకిష్టపడుచున్నారో, చేతులెత్తి చూపండి అన్నారు. నేను నా పిల్లలు వెంటనే చేతులెత్తి సమ్మతిని తెలియజేశాను. యింటికి వచ్చాము. దీర్ఘాయువు కావాలని ప్రార్ధించలేదేనని బాధపడ్డాను. మరలా చర్చికి వెళ్ళగలమో లేదోనని కాస్త బాధపడ్డాను. మేము చర్చికి వెళ్ళిన తర్వాత సోమవారం మా బాబు టీచరు యింటికి వచ్చి పెద్ద బైబిలు బహుమతిగా యిచ్చి దేవునిపై నమ్మకము మంచిదని బోధించి, ప్రార్ధించి వెళ్ళింది. ఆ తర్వాత ఆ బైబిలులో ఏముందో చూడాలని ఒడిలో పెట్టుకొని ఉండగా కీర్తనలు 21 అధ్యాయము ప్రభువు స్పష్టంగా చూపారు.

"సదాకాలము నిలుచు దీర్ఘాయువు నీవు దయచేసి యున్నావు. నా పిల్లలు ఎక్కువకాలం

బ్రతుకుతారని దేవుని వాగ్దానము నాకిచ్చారని నమ్మాను." మరొకసారి నా ఒంటరి జీవితము. విధవగా వున్న దౌర్జన్యస్థితికై దుఃఖపడగా యెషయా 54 అధ్యాయము 4 నుండి 14 వచనాల వరకు దేవుడే ఆదరించి ఓదార్చినారు. ఇక చర్చి మానక వెళ్ళుచు బైబిలు క్రమముగా చదవాలని నిశ్చయించుకున్నాను. ఒక దినము పాస్టరు గారు సందేశములో పరిసయ్యుడు సుంకరి ప్రార్థనలను గూర్చి తెల్పారు. దేవా పాపినైన నన్ను కరుణించు అని దీనంగా ఒప్పుకోలులో ప్రాధేయపడి ప్రార్థించాలని నేర్పించారు. మన పాపాలు ఒప్పుకుంటే క్రీస్తు నమ్మదగిన దేవుడు క్షమించి రక్షిస్తారని తెల్పారు.

లెక్కించలేని అద్భుతాలు నా జీవితంలో జరిగాయి. నా చిన్న ఉద్యోగంలో నుంటూ ఉన్నత చదువు చదివితే పెద్ద జీతంలో బిడ్డలను పోషించాలని ఆశించి బి.యస్. తర్వాత ఎం.ఎస్సి చదివి నేను అదే డిపార్టుమెంటులో సైంటిస్తునకు సంబంధించిన ఆఫీసరుగా నిలిచి గొప్ప జీతం పొందుట దేవుని దీవెనయే. బిడ్డలకు ఉన్నతవిద్య ఇంజనీరింగు ద్వారా అమెరికా ప్రవేశము కల్గింది. వారిని దర్శించుటకై నన్ను అమెరికా చూచూ ధన్యురాలిగా నిలిపిన ప్రభునకెట్లు కృతజ్ఞత తెలుపగలను? వర్ణించతరమా?ప్రభు ప్రేమా? నాశనకరమైన గుంటలోనుండి లేపి క్రీస్తునే బండపై నా అడుగులు స్థిరపర్చారు. క్రొత్తగీతము నా నోటనుంచారు. యేసేబు పోతిఫరు యింటిలో నమ్మకంగా పనిచేసినట్లు అధికారుల వద్ద గణనీయ సేవలు విధేయతలో చేయగా మా బ్రాహ్మణ జాతికి చెందిన అధికారి భార్యకు ఆస్పత్రిలో తోడుగా నుండి సహకరించి ప్రమాదంలో ప్రార్థించగా ఆమె ప్రభును నమ్మి ప్రభువును ఆ తర్వాత తలస్తూ ప్రభుని చెంతకు చేరింది.

మా నాన్నగారి కోర్టు కేసులలో ప్రార్థించగా దేవుని అద్భుతక్రియలు చూచి నాన్నగారితో పాటు లాయరుగారు నా సాక్ష్యము ధైర్యం చూచి ప్రభువుని నమ్మి నేడు నాలో సహవాసిగా నుండుట నా భాగ్యం. గతంలో హెబ్రోను సంఘంలో వాక్యంలో బలపడి కొందరి విశ్వాసులలో యింటింటి ప్రార్థనలలో చిన్నగా స్వంత సహవాసమారంభించగా ప్రభువు నూతనాత్మలలో ఆనందపర్చుట ఆయన కృపయే.


సాక్షిగా నుండటను బట్టి సిబియన్ సంస్థవారు సాక్ష్యము వీడియో తీసి టివి ప్రసారాల్లో అందించగా అమెరికాలో నా బిడ్డలు చూచి దేవుని స్తుతించారు. వారమంతా క్రీస్తు పరిచర్యలో గడుపుట ఆనందంగా భావిస్తాను. సోమవారం నా యింటిలో 10 లేక 20 మందిలో ప్రార్థన సహవాసం, మంగళవారం నుండి ఆదివారం వరకు యవనస్తుల పరిచర్య, యింటింటికి వెళ్ళి సమస్యలలో కౌన్సిలింగ్, గుంపుగా ఆరాధనలు ఉపవాసాలు నిత్యకృత్యాలు ఉద్యోగం 6 గం॥లు చేసి వచ్చిన తర్వాత కొన్ని గంటలు ప్రభుసేవలో వ్వెంచుట నా దినచర్య. సాక్ష్యాలు సేకరింపజేసే విజయగారి చెల్లి కృపాసుందరరావు గారు సికిందరాబాద్ సఫిల్‌గూడా గృహకూడ



"కలలో నా సాక్ష్యం విని ప్రభావితమై అమెరికాలో అక్కగార్ని నన్ను పరిచయం చేయగా, వారిలో ఇ మెయిల్ ఫోనుల ద్వారా క్రీస్తు ప్రేమను పంచుకొని ఈ సాక్ష్యాన్ని మీతో పంచుకొనే భాగ్యం ప్రభువిచ్చినందుకు క్రీస్తుకే మహిమ యేసుని కొరకై యిల జీవించెద భాసురముగా నేననుదినము. ఆమెన్.

# 41. కన్నతల్లిని చంపిన తనయుడ్ని క్షమించిన తండ్రి

- మార్క్



"మా ఋణస్తులను మేము క్షమించిన ప్రకారము మా ఋణములను క్షమించుము". మత్తయి 6:12.

ఆది 2007వ సంవత్సరము. వేసలికాలం మార్క్ సుజీ దంపతులు తమ వివాహ జీవితంలో 24 వసంతాలు పూర్తి చేసికొనిన శుభదినాలు. అమెరికాలో ఒహాయి ప్రాంతంలో అందమైన 3 ఎకరాల స్థలంలో ఆదర్శ గృహం. ప్రకృతి అందాలతో పచ్చని బయళ్ళు, సుందరమైన తోట, గుర్రాలు, పోలాలుగల చిన్న డవి ప్రాంతంలో, లేళ్ళు, వేటాడే నిలయంగా నిలిచిన అందమైన పొదరిల్లు వంటి నివాసంలో సకుటుంబంగా సుఖ జీవనము చేస్తున్నారు.

మార్క్, సుజీలు గతంలో వారు విద్యాభ్యాసకాలంలో ప్రేమలో పడ్డారు. వారు క్రీస్తును నమ్మిన మంచి విశ్వాసులు. క్రీస్తు మెల్లని స్వరాలనికి విధేయులై దైవసేవకు అంకితమయ్యారు. ఒహాయివద్ద క్లీవ్‌లాండ్‌లో నివస్తున్న వీరి జీవితంలో చీకటి ఆవరించింది. న్యూలైఫ్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సేవలలో చిన్న పల్లెటూరి ప్రాంతంలో సంఘకాపరిగా వుంటున్నారు. ఆయన చేసిన మొదటి ప్రసంగము వారి సంఘస్తులనెంతో ఆకర్షించింది. సిలువలో క్రీస్తు పల్కిన అమూల్యమైన పలుకులు.

"వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు. వీరిని క్షమించు."

సుజి, మార్క్ గార్కి కూడా చాలా సమర్థులుగా గొప్ప రీతిగా స్త్రీల కార్యక్రమాలు ఆఫీసు పనులు, పిల్లల ప్రోగ్రాములలో సృజనాత్మక తలాంతులలో గణనీయమైన సేవలందిస్తూ ఎందరినో ఆత్మీయంగా ఉజ్జీవపర్చుటలో ఆనందించేది. పాస్టరుగారికి ముగ్గురు బిడ్డలు కల్గారు. వీరిని భక్తిలో పెంచుతూ, జీవిత విలువలనందించేవారు. వీరి వయస్సులు 16,17,21 సంవత్సరాలు, వారు ఎన్నడూ తల్లిదండ్రులను నొప్పించలేదు. సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. హైదీ (Heidi) అనే పెద్దమ్మాయి యవ్వనస్తులకు లీడరుగా, పసిపిల్లల

సంరక్షణా భారం వహించేది. రెండవ కుమార్తె హోలీ పాటలు పాడుతూ డ్రమ్ము వాయించేది. ఆరాధనల్లో చురుగ్గా పాల్గొని ఉజ్జీవంగా నిలిచేది. మూడవ సంతానమైన ఏకైక కుమారుడు డానీ, బైబిలు క్విజ్‌లో చురుగ్గ పాల్గొనేవాడు. వాయిద్యాలు కూడా వాయిస్తూ ఆరాధనలో పాల్గొనేవాడు. వీళ్ళ అమ్మ సుజీవలె హాస్యధోరణిలో మాట్లాడుతూ, అందరినీ ఆనందపరచేవాడు. వాళ్ల నాన్న గారి యిష్టాలపై ఆసక్తి కల్గియుండి, పాతవస్తువులన్నీ దాచుకునే నాన్న పనుల్ని చూస్తూ ఆనందపడేవాడు. చేపలు పట్టుట, వేటాడుట, బేస్‌బాల్ వంటి ఆటలపై ఆపేక్ష కల్గియుండేవాడు.

అకస్మాత్తుగా ప్రమాదంలో ఆటలలో గాయపడిన డానీ చాలా నిరాశపడి కృంగిపోయాడు. ఆటలలో ప్రవేశించరాదని డాక్టరు శాసించాడు. ఒకవేల ఆటలలో పాల్గొంటే పక్షవాతం వస్తుందని బెదిరించారు. నేనిక చేసేదేమీ లేక పడకలో నిలిచి వీడియో ఆటలు ఆడుతూ కాలం గడిపేరీతిగా తల్లిదండ్రులు శ్రద్ధవహించేవారు. వారు లేని సమయంలో క్రొత్త స్నేహితులను ఆహ్వానిస్తూ తన యిష్టము వచ్చిన ఆటలను ఆడుతూ సినిమాలు వీడియోల్లో చూస్తూ లోక బంధాలనాశించి మానసికంగా భక్తి జీవితానికి దూరమయ్యాడు. తన ప్రవర్తన తండ్రికి క్రొత్తగా తోచింది. క్రొత్త ఆటలు యింటిలోకి తేవద్దు అని తండ్రి గద్దించాడు. డేనీ తల్లిదండ్రులను ఎదరించి మాట్లాడసాగాడు. అతని స్నేహితుల తల్లిదండ్రులు కోరిన ఆటవస్తువులు, పిస్టలుతో సహా కొనుక్కోగల స్వేచ్ఛనిస్తున్నారని నిష్టూరంగా మాట్లాడసాగాడు. షూటింగ్‌గన్ అప్పు చేసయినా కొనాలని ఆశించాడు. ఆ రాత్రి 3 గంటల వేళలో నిద్రపోయే సమయంలో కిటికీ దూకి వెళ్ళాలని ప్రయత్నించాడు. తల్లి సుజీ అతని ప్రయత్నం కనిపెట్టింది. తల్లి దండ్రి యిద్దరూ డానీ, వింత ప్రవర్తనను గమనించి కోపపడిన వెంటనే ఆవేశంగా ఎదురు తిరిగాడు. “చూడండి, డాడీ, నన్ను క్రైస్తవ పద్ధతులలో నిర్భందించే జీవితము నాకు వద్దు. నేను మీరు కోరిన క్రైస్తవునిగా జీవించలేను.” అని చెప్పాడు.

నరకము కోరుకొనే డేనీకి దైవబోధలు సహించలేదు. ఉపవాసంతో కన్నీటితో ప్రార్థించారు. నిద్ర, ఆహారము మాని కుమారుని గూర్చి తపించేవారు. డానీ కళ్ళల్లో కళ కరువైంది. నల్లని వలయాలు ఆవరించాయి. ప్రేమతో పలుకరించే అమ్మమ్మ, తోబుట్టువులతో హాయ్, అనే మాటతో తప్పించుకొని తన లోకంలో ఒంటరిగా ఉండేవాడు. దేవుని సేవించే కుటుంబాల్లో బిడ్డలు ద్రోహులై నశించుట, ఆత్మహత్యలు జరుగునట్లు, హింసానుభవాలు ఎదుర్కొనుట కేవలము సైతాను పన్నాగమే.

సేవను విరమించాలని నిరుత్సాహపర్చాలని సైతాను దేవునిరాజ్య స్థాపనకు ఎదురై నిరాశకల్గించే ప్రయత్నాలలో బలహీనులైన కుటుంబీకులపై దాడి చేయుట తప్పదు. శోధనల నెదుర్కొనే పాస్టరు గృహంలో ఈ శ్రమలు గూర్చి దేవునికి తెలియదా? ఈ లోకంలో శ్రమ కల్గును. ధైర్యము తెచ్చుకోమని చెప్పే సందేశము వీరి కొరకేనా? డేనీ, దురుసు ప్రవర్తనలో ఏమీ మార్పు లేదు. డేనీ మారుమనస్సుకై తండ్రి విలపించుట విజ్ఞాపనా ప్రార్థనలు ఆపలేదు. డేనీ శారీరక గాయం మెల్లగా మానింది. ఒక రోజు ఆ గృహంలో ఘోరమైన సంఘటన హృదయవిదారకమైన ఘట్టంగా చరిత్రలో నిలిచింది. అది అక్టోబరు 20వ తేదీ సాయంత్రం సమయము. డేనీ తల్లిదండ్రులిద్దరూ డ్రాయింగు రూములో కూర్చొని మాట్లాడుకుంటున్న సమయలో కుమారుడు అకస్మాత్తుగా ప్రవేశించాడు. వీరి చూపంతా టీ.వి స్క్రీన్ పై ఉంది. డేనీ స్వరం విన్పించింది.

“మీతో నేను అర్జంటుగా మాట్లాడాలి. ఆశ్చర్యకరమైన సంఘటన చూపాలి. మీరిద్దరూ కళ్ళు మూసుకోవాలి” అన్నాడు. హఠాత్తుగా గన్ తండ్రి తలకు గురిపెట్టి పేల్చాడు. వెను వెంటనే తల్లి తలకు గురిపెట్టి నాలుగు సార్లు పేల్చాడు. డేనీ వాడిన గన్ తన తండ్రి మార్క్ తాళంపెట్టి దాచినదే. 9 మిల్లీమీటర్ల సె.మీ ఆటో మేటిక్ పిస్టలును డేనీ దొంగిలించాడు. సమీపంలో వేట కోసం దాచిన వస్తువును డేనీ చూచి తీసాడు. ఆ పిస్టలును తల్లి దండ్రి సమీపంలోనుంచి ఆత్మహత్యగా నిరూపించదలచాడు డేనీ అక్క అదే సమయంలో తల్లి దండ్రులను దర్శించాలనీ, టీ.వీలో ఆటను పరికించాలని వచ్చింది.

“అక్కా, అమ్మ నాన్నలిద్దరూ చాలా గొడవలో నున్నారు. విడాకులు తీసికోదలచారు. నీవు దరికి రావద్దు దూరంగా పారిపో” అంటూ అరిచాడు. ఆ క్షణంలో డేనీ కట్టుకథ నమ్మాలనిపించలేదు. ఆమె వెంటనే గదిలోకి దూకుడుగా ప్రవేశించింది. అమ్మ నాన్న యిద్దరూ రక్తపు మడుగులో దొర్లి వున్నారు. అది చూచి 911కు ఫోన్ చేసి పోలీసు బృందాన్ని పిలిచింది. హైదీ, పెద్దమ్మాయి నర్సు ట్రైనింగ్‌లో ఉంది. తల్లి చనిపోయిందని గ్రహించింది. తండ్రిలో యింకా జీవమున్నట్లు కనుగొని, తలపై గల గాయానికి ప్రధమ చికిత్స చేసి తువాలుతో రక్తాన్ని తుడిచింది. అప్పటికే బుల్లెట్ల ధాటికి దవడ ఎముకలు గాయపడ్డాయి. డేనీ ఆ ప్రాంతం నుండి చాలా త్వరగా బయటకు వచ్చేసి తన కారులో ఎక్కడికో వెళ్ళిపోయాడు. పాస్టరు మార్కు గారు రక్తము కారడంవల్ల నీరసపడి కోమాలోకి చేరుకుండా ఉండుటకు అల్లుడు విశ్వ ప్రయత్నాలు చేసాడు. డాక్టర్లు చేరేవరకు కుమార్తె అల్లుడు సపరిచర్యలు చేసారు. కుమార్తె తండ్రిని సమీపించి దీనంగా ప్రార్థించింది.

“ప్రభువా, అమ్మ నాకు లేదు. నాన్ననయినా బ్రతికించండి.” ఆ తర్వాత రెండు వారాలు


గడిచాయి. అదే ప్రాంతంలో క్లీవ్‌లాండ్ పాస్టరు మార్కుగారు ఆస్పత్రిలో చేరిన వార్త చాలామందికి చేరింది. మార్క్ తల్లి దండ్రులు, కుమార్తెలు, చర్చి సభ్యులు, స్నేహితులు సుదీర్ఘ ప్రార్థనలు విజ్ఞాపనలు చేయసాగారు. పాస్టరుగారు బ్రతకాలి అదే అందరి ఆశయము.

అద్భుత ప్రార్థనల ఫలితంగా కోమానుండి మార్కుగారు తేరుకున్నారు. తన భార్య సుజీ చనిపోయిందనియు, దానికి తన స్వంత కుమారుడే కారణమని గ్రహించి ఖిన్నుడయి కూలబడ్డాడు. ఉద్రేకంతో కంపించి పోయాడు. ప్రప్రథమంగా ఏకైక పుత్రుని అసహ్యించు కున్నాడు. చివరకు దేవునితో చెప్పుకున్నాడు. "ఈసారి డేనీ కన్పిస్తే బ్రతకనిచ్చేది లేదు." క్రమంగా ఆరోగ్యం పొందిన మార్కుగారు యిల్లు చేరారు. దైవధ్యానం చేస్తున్న సందర్భాల్లో ప్రభువు సూటిగా మాట్లాడారు. "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వీరిని క్షమించు." దేవుడు మార్కుగారితో సూటిగా మాట్లాడారు. తన కుమారుని క్షమించక తప్పదని గ్రహించారు. ఆయన తన కోపాన్ని దిగి మ్రింగి ప్రభువు చిత్తానికి తనను సమర్పించుకొనగా "మార్క్, నీ శక్తితో నీవు క్షమించలేవు. అది నీకు అసాధ్యమే నా శక్తిని నీకు నింపుతాను. మార్క్‌లో పెనుగులాట ఆరంభమయింది. మెల్లగా కరడు కట్టిన కోపం క్రమంగా కరిగిపోసాగింది. మౌనంగా దీనంగా దేవుని దగ్గర ఒప్పుకున్నాడు. "ప్రభువా నా కుమారుడ్ని ప్రేమించగలను." మార్క్‌గారి హృదయము కాస్త కుదుట పడింది. డేనీని పోలీసు అధికారులు నేరస్తులు నివసించు పునరావృత కేంద్రంలో చేర్పించారు. చర్చి వారంతా అతనిని దర్శించి ప్రేమించేవారు. అతని అసహాయత చూచి జాలిపడేవారు. అతనిని ఆప్యాయతతో హత్తుకొని ఓదార్చి తిరిగి దేవుని ప్రేమించుట ఉత్తమమని హెచ్చరించారు.

మార్కుగారు యిల్లు చేరినప్పుడు రక్తంతో తడిచిన సోఫా ఉంది. చర్చి బృందము సహకారంతో సోఫాలన్నీ మార్చారు. క్రొత్త వస్తువులు సమకూర్చారు. 100 మంది సభ్యులు గలవారంతా 1974 సంత్సరమునుండి స్థిరపడిన విశ్వాసులు ఎంతో సహకారంతో ఆదరణ చూపించారు. యవ్వనస్తుల పాస్టరు గారు క్రిస్టిగారు చనిపోయిన సుజికి సన్నిహితులు. ఆమె చేసిన పనులన్నీ స్వీకరించి ఆద్యాత్మికంగా సంఘసేవకు లోటు రాని రీతిలో నిలిచారు. అమెరికా అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ అధినేత జార్జిగారు స్వయంగా సుజి భూస్థాపనకు హాజరయ్యారు. ఆస్పత్రిలో నున్నప్పుడు మార్క్‌గార్ని ఓదార్చారు.

పాస్టరు మార్కు గారు యిల్లు చేరిన రెండు వారాలలో ఒకసారి తన కుమారునికి ఫోను చేసారు. చాలా దుఃఖముతో భారమైన హృదయంతో తన కుమారుని డేనీని పలుకరించి ఏడ్చారు. క్షమించానని తెల్పారు. కేవలం క్రీస్తు నేర్పిన ప్రేమను బట్టి ప్రేమించగలనని తెల్పారు.

"బాబూ డేనీ, నీవు స్వయంగా నీ తల్లిని చంపిన కిరాతక చర్య సహించరానిది. చాలా తప్పు చేశావు. కానీ నిన్ను క్షమించి ప్రేమించగలను." యీ మాటల్ని తండ్రి స్వయంగా పల్కిన మాటల్ని వింటూ డేనీ గుండెలు అవిసిపోయేరీతిగా విలపించసాగాడు. ఎలుగెత్తి ఏడ్చాడు. అవిరామంగా రోదించాడు. ఆ కన్నీటిలో తన పాపాలన్నీ దేవుని ముందు ఒప్పుకున్నాడు తనను క్షమించిన స్వంత తండ్రితోపాటు పరలోకపు తండ్రి క్షమించాడనే నిశ్చయత పొందాడు. అవధులు లేని క్రీస్తు ప్రేమను గ్రహించాడు. తన తండ్రి, తోబుట్టువులు సంఘస్తులు చూపించే ప్రేమ తన హృదయాన్ని మార్చివేసింది. ఎంత పాపినైనను క్రీస్తు క్షమించగలరన్న నిజమే తనను ఆశ్చర్యపర్చింది. తర్వాత చాలా ఉత్తరాలు డేనీ, వాళ్ళ నాన్నకు వ్రాసేవాడు. ఆవేశంతో చేసిన తప్పిదము చాలా ఘోరమైనదని దానికై చాలా దుఃఖిస్తున్నానని వ్రాసాడు.



"డాడీ, నేను నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాను. అది నన్ను నీవు క్షమించిన రీతిని బట్టి గ్రహిస్తున్నాను అంటూ" వాళ్ళ అమ్మకు కూడా క్షమాపణ తెల్పుచూ ఉత్తరాలు వ్రాసేవాడు.

"అమ్మా, నన్ను క్షమించవూ? నీవు యీ వుత్తరాన్ని చదవడానికి లోకంలోనే లేవు. నేను చేసిన ఈ పాపానికి ప్రతిగా తిరిగి నిన్ను పొందాలంటే ఏమి చేయగలను? నిన్ను మరలా బ్రతికించుకోవాలని వుంది. అది సాధ్యమా?" అంటూ దుఃఖించేవాడు. మార్కుగారు తనకు కల్గిన గాయము నుండి పూర్తిగా కోల్కోవాలంటే 5 నెలలు పట్టింది. తిరిగి తను పరిచ్య చేసిన సంఘంలోని వేదిక చేరారు. క్షమాపణ గూర్చి ప్రసంగాన్ని మరొక్కసారి ప్రసంగించారు. యీసారి అనుభవంద్వారా తెల్పిన సందేశమగుట వల్ల అనేక హృదయాలను కదిలించింది.

తల్లిని చంపిన తనయుడు అనే వార్తతో ఈ కేసు కోర్టుకు చేరింది. డిసెంబరు 2008లో అందరూ చర్చించేవారు.

1పేతురు 4:8 ప్రేమ అనేక దోషాల్ని కప్పుతుంది. డేనీ నానమ్మ, తాతగారు కోర్టు కేసులన్నీ భరించారు. మొదట్లో చాలా డేనీకి 23 సుదీర్ఘ సంవత్సరాల జైలు శిక్ష పొందునట్లుగా తీర్పు వచ్చింది. మార్కు గారి కుమార్తె, అల్లుడు తండ్రిని ఆదరించి సంరక్షించారు. 32 సంవత్సరంలో డేనీ బయట ప్రపంచాన్ని చూడగలడు. తండ్రి మార్కుగారు కుమారుని చూడడానికి జైలులో పర్మిషన్ దొరికింది. పెద్దమ్మాయి మాత్రము తమ్ముడిని చూడరాదని జైలు నిర్ణయించింది. తల్లిని

చంపిన సమయంలో ఆమె ప్రవేశం ఉందని వద్దని నిర్ణయించారు. డేనీ ఆమెను ఆవేశంతో గాయపర్చగలడని భయపడ్డారు. మార్కు తల్లి దండ్రులు తన కుమారునికి వచ్చిన కష్టంలో చూపిన క్షమ, ప్రేమని నిబ్బరాన్ని చూస్తూ గొప్పగా సాక్షం చెప్పారు. మార్కుగారు తనలో తాను బాధపడ్డారు.

“ప్రభువా, నా జీవితంలో యీ విషాదం ఎందుకు సంభవించింది? ప్రభూ నీ చిత్తానికి నేను అంగీకరిస్తున్నాను. నా భార్యను కోల్పోవుట నా కెంతో బాధగా ఉంది. ప్రేమ బంధంలో యిరవై నాలుగేళ్ళు ఆనందంగా గడిపాము నాలో అనురాగాన్ని పంచింది. నాతో స్నేహితురాలిగా గడిపి సేవలో సహకరించిన నాయిల్లాలు నా కిక లేదు. సైతాను నా సేవను దొంగిలించాలని నా కుటుంబంలో కీడును అనుమతించాడు. కాని దేవుడు మంచి పెంచుటకు నన్ను తిరిగి బ్రతికించారు. ప్రపంచ వ్యాప్తంగా క్షమను చూపుటకై నన్ను నిలిపాడు. నేడు నా సేవను దీవించి అభివృద్ధి చేస్తున్నారని మార్కుగారు దేవుని స్తుతిస్తున్నారు. ఎవరి హృదయంలో కక్ష, కోపం దాగి వున్ననూ, మార్కు జీవితం గొప్ప మేల్కొలుపు కల్గిస్తుంది. మార్కుగారి సందేశంలో మనమెన్నడూ యితరులను క్షమించడానికి ఎన్నడూ సిద్ధంగా ఉండాలి మనల్ని హృదయ గాయాల్ని చేసిన వారిని క్షమించడానికి, క్రీస్తు ప్రేమ కనపర్చుటకు సంసిద్ధపడాలి. యింత ప్రేమకు కారణము – ఎరుగనైతిని నా ప్రభువా, ఎన్నతరమా నీ ప్రేమా సన్నుతించుచు సాగిదను – నా ప్రాణ నాథుడా, నాకై ప్రాణమిచ్చితివి నేను నీ వాడను యేసయ్య – ఆమెన్!





# నిలువుదోపిడి కన్నా క్రీస్తుకు సమర్పించుకొనుట మిన్న

**-శ్రీమతి లూదియ**

రోమా 12:1పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన న జీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి” ప్రభువు దివ్య నామము బట్టి మీకు నా శుభాకాంక్షలు నేను నా సాక్షాన్ని మీ కందించుటకు ప్రభువు నన్ను విగ్రహాల శక్తినుండి విడిపించి, రక్షించి సేవకు సమర్పణ చేయు ధన్యతయే.

**పరిచయం.**

నా పేరు గతంలో వెంకటసుబ్బమ్మ. మంచి బంధువులున్న ఉన్నత విలువలున్న కుటుంబంలో జన్మించాను. ఒంగోలు దగ్గర కొప్పోలు అనే గ్రామంలో నా విద్యాభ్యాసం ముగించాను. మా తల్లి దండ్రులు వ్యవసాయం చేసేవారు. 1971 సంవత్సరములో ఎయిర్‌ఫోర్సు ఆఫీసరు గారితో హిందూ పద్ధతిలో వివాహము జరిగింది. ఉద్యోగరీత్యా చాలా రాష్ట్రాలు తిరిగేవారము. బెంగుళూరు, ఖరక్‌పూర్ చివరకు చండీఘర్‌లో ఆరు సంవత్సరాలు నివసించాము. ఆ ప్రాంతంలో హిందీ మాట్లాడేవారు. మేము క్యాటర్సులో నివసించేవారము. మా ప్రక్క యింట్లోనున్న ఆఫీసరుగారి కుటుంబము తెలుగు వారగుటచే చాలా స్నేహంగా ఉండేవారము జార్జిగారు అతని భార్య క్రైస్తవులు ఆచారంగా క్రీస్తును ప్రేమించుట కాదు గొప్ప విశ్వాసులు. నా బిడ్డలు చిన్నతనంలో నున్నప్పుడే ప్రభువు మమ్ములను తన వారిగా రక్షణ ానుభవాన్నిచ్చి ఆనారోగ్యము ద్వారా మేము క్రీస్తును ఆశ్రయించాము.

1. వ్యాధి ద్వారా క్రీస్తును నమ్ముట:– నా జీవితంలో భర్త ఆఫీసరుగా మంచి బిడ్డలతో స్నేహితులలో జీవించిననూ, ఏదో వెలితిగా నుండేది. మనస్సు అశాంతితో అలమటించేదాన్ని, కారణం గ్రహించలేకపోయాను. ఈ పరిస్థితులలో నా భర్తకు ఎముకలలో క్షయవ్యాధి సోకింది. చాలా బాధపడేవారు. ఆస్పత్రిలో చికిత్సలు ఆరంభించి, చివరకు ఆపరేషను ద్వారా జానెడు భాగాన్ని ఎముకలో తొలగించారు. మేము బాధలో నుండగా ప్రక్కనున్న క్రైస్తవులు క్రీస్తు సుబోధలు తెల్పేవారు, ప్రార్థించేవారు. క్రీస్తును అనుసరించేవారిపట్ల నాకు చిన్న చూపు వుండేది.

ఎప్పుడు మా క్రీస్తే గొప్ప దేవుడు, సజీవుడు అద్భుతాలు చేస్తాడని గొప్పలు చెప్పుకొనుట వారి పని. మాకు సాయిబాబా లేడా? ముక్కోటి దేవతలు బలగం అండగా లేదా? మా నానమ్మ ఎన్నో విగ్రహాలు అలంకరించి నిండుగా పూజలు చేసేదికదా! వారివలె నేను నా దేవుని భక్తితో పూజచేసికోగలను అనుకొనేదాన్ని. నా భర్తకు వ్యాది నయము కాగానే నిలువుదోపిడీతోపాటు తలవెంద్రుకలు వెంకటేశ్వరస్వామికి మ్రొక్కుబడిగా అర్పించాలని నిర్ణయించుకున్నాను. నిలువు దోపిడీ అనగా ఒంటిపై నున్న అన్ని బంగారు ఆభరణాలు పూర్తిగా హుండీలో వేసెయ్యాలి. అని దేవుని పటాలముందు నిలిచి భక్తితో ప్రార్ధించేదాన్ని. క్రొత్తగా క్రైస్తవుల దేవుడెందుకు అనుకున్నాను. మా వారికి వైద్యము చేయు డాక్టరు జానెడు ఎముక తీసివేసి ఒకటిన్నర సంవత్సరాలు కోర్సు మందులిచ్చారు. మూడు నెలలకొకసారి కన్పించమన్నారు. అద్భుతంగా మా దేవుడే బాగుచేసాడని తలంచి కాస్త ఆరోగ్యము కుదుటపడిన వెంటనే కుటుంబమంతా తలలో జుట్టు యిచ్చేసి బంగారము బదులు అంతఖరీదు చేసే సొమ్ము హుండీలో వేసాము. మా జీవితాలను క్రీస్తుకు అంకితము చేయాలని జగత్తు పునాది వేయబడకముందే మా కుటుంబాన్ని క్రీస్తు మహిమకై ఎన్నుకున్నారనియు, ఈ వ్యాధి కేవలము దేవుని మహిమపర్చుట కనియు మాకు అనుభవాలు ప్రార్ధన ఫలితాల ద్వారా గ్రహించగల్గాము. తిరుపతి వెళ్ళి వచ్చిన తర్వాత నా భర్త ఆరోగ్యంలో తేడా కన్పించింది. ఎముకలను తీసివేసిన వేరొక భాగములో విపరీతంగా నొప్పివల్ల చాలా బాధపడేవారు. డాక్టర్లు కూడా గ్రహించలేని రీతిగా పరిస్థితి మారింది. లోపలనుండి క్షయవ్యాది ఎములను తినివేస్తుందేమోననే భయం కల్గి, తిరిగి ఆస్పత్రికి వెళ్ళాలంటే చాలా బాధపడేవారము. ఈ పరిస్థితిలో మా ప్రక్కయింటి క్రైస్తవులు మా పరిస్థితి చూచి ఆదరించి క్రీస్తు స్వస్థత చేయు దేవుడనియు గొప్ప వైద్యుడని చెప్పి ప్రార్ధించుట కారంభించారు. గతంలో నాలోనున్న అహంకారము తగ్గింది. పలు విదములైన పధాలన్నీ వెదకి వేసారి చివరకు క్రీస్తు ఏమైనా సహాయం చేసి కనికరించగలడేమోనన్న ఆశ కల్గింది. నాలో ఒక అనుమానముండేది నిలువు దోపిడీ యివ్వడం అంటే ఒంటిమీద బంగారమేకదా, డబ్బులు వేసాను. గనుక స్వస్థత రాలేదేమోనని ఎవరికీ చెప్పకుండా రెండవసారి నా బంగారమంతా తిరుపతి దేవునికిచ్చేసాను. ఆస్థి పోయింది. ఆరోగ్యం లేదు. నిరాశలోనుండగా క్రీస్తును నమ్మి ప్రయత్నించి చూడాలనే ఆశ నాలో నా భర్తలో పూర్తిగా కలిగింది. అదే క్రీస్తు మాలో క్రియ జరిగించుట కారంబించిన తరుణము ఆసన్నమయింది.

**3. క్రీస్తును నమ్ముట – స్వస్థత పొందుట :-**

క్రీస్తు విశ్వాసులైన మా స్నేహితులు ఎంతో ఓర్పు ప్రేమతో క్రీస్తును గూర్చి వివరించారు. మాతో మా ప్రార్ధనలు చేసే దేవాలయానికి రండి అని ఆహ్వానించారు. క్రీస్తు తన శిష్యులతో మీరు మనుష్యులను పట్టు జాలరులుగా సర్వలోకంలో, భూదిగంతాలకు సాక్షులుగా నుండాలని హెచ్చరిక పాటించే క్రైస్తవులు కొందరైనా వున్నారని గ్రహించాము. అది ప్రప్రధమంగా క్రొత్త దేవుణ్ని ఆశ్రయించాలనే ఆశతో చర్చి ఆవరణంలో ప్రవేశించగానే, ఆప్యాయంగా అందరూ ఆహ్వానించారు. వారు ముఖంలో శాంతి ఆనందం పొంగిపొర్లుచున్న అనుభవం చూచి ఆశ్చర్యపడ్డాము. మా గుడిలో పూజారిలో పలు జపాలు చెప్తూ మంత్రించిన పలహారాలు పూలు గంటకొట్టుట, శరగోం వీటికి విభిన్నంగా ఆనందంతో అర్ధవంతమైన పాట లు శ్రావ్యంగాపాడారు. అది చండీఘర్ ప్రాంతము గనుక ఆరాధన అంతా హిందీలో సాగింది. మాకు హిందీ బాగా తెలుసు. పరమా జీవము నాకు నివ్వ తిరిగి లేచెను నాతోనుండన్, అనే పాట పాడారు. యేసు చాలును – యేసు చాలును యే సమయామైనా, ఏ స్థితికైనా, యేసు చాలును. వీరి నమ్మకము యిదేనా! ఈ దేవుడు చాలిన దేవుడగునా? అనే ఆలోచన వచ్చింది. నా భర్తకు చాలా ప్రశ్నలు మనస్సులో వేధించసాగాయి. ప్రార్ధన తర్వాత పాస్టరుగారు ప్రశాంతంగా బైబిలు తెరచి ప్రతి ప్రశ్నకు తగిన జవాబు చదివి చూపించగా చాలా ఆశ్చర్యపడ్డారు. నిజమైన దైవవాక్యము రెండంచుల ఖడ్గము. సత్యమైనది. వాడిగలది. ప్రతి హృదయంలో దూసుకుపోగల పదునైనది.

నా భర్త ఆలోచనలో "ఏమి యీ వింత? నా మనస్సులో మాటలకు జవాబులు ఎవరు ముందుగా పెద్ద పుస్తకంలో వ్రాసిపెట్టారు? మనుష్యుల ప్రశ్నలు సందేహాలకు జవాబులు ముందే దేవుడు బైబిలులో పదిలపర్చుట ఆశ్చర్యాన్ని కల్గించి నమ్ముట కారంభించారు. పాస్టరుగారి ధ్యాన వాక్యంగా 139 వ కీర్తనలో దేవుడు మనము గర్భంలో పిండముగా ఉండుట మొదలు ప్రతి అనుభవం గ్రహించగల్గినవాడు. కూర్చొనుట, లేచుట, ఎముకలు ఎదుగుట, తలవెంద్రుకలు సహా లెక్క తెలిసినవాడు దేవుడే అని చెప్పగా విన్నాము. నాకు నా భర్తకు ఆ మొదటిగా విన్న ప్రసంగ సారాంశము బాగా అర్ధమయింది. నచ్చింది. సరే, మన బాదలు ఎరిగినవాడు, మన జీవం మరణము గ్రహించినవాడు ఈ క్రీస్తే గనుక, బ్రతికినా చనిపోయినా మనము ఈ దేవునినే నమ్మాలి అని నిర్ణయానికి వచ్చేసాము ఈ సంఘ సేవకుల సమక్షంలో ఎల్లప్పుడూ మంచి మాట లు వింటూ, స్తుతి పాటలు నేర్చుకొని పాటలతో స్తుతిచేస్తూ ప్రవచనాల వరంగల భక్తుల మాట లు వింటూ, జీవితాంతం గడిపెయ్యాలని నాకు చాలా యిష్టత ఏర్పడగా ఆ రోజు నుండి క్రీస్తునే ప్రార్ధించుట నేర్చుకొని, వెంటనే ఒక వారము ఉపవాసంలో ఉండి ప్రార్ధించుట ఆరంభించేశాము. ఈ దేవుడు సజీవుడు. మాట్లాడతాడట, వినాలి అనే ఆశ కల్గింది. నా భర్త రాత్రివేళలో నాతో

ఏకీభవించి ప్రార్థించేవారు. ఎంతో దుఃఖంతో పశ్చాత్తాపంతో ప్రార్థన చేయుట ఆరంభించాము. ఒక రోజు దుఃఖభారంతో ప్రార్థించి దయచూపమని పరిశుద్ధపరచమని ప్రాధేయపడి దీనంగా ప్రార్థించి నిద్రపోయాము. ఆ రాత్రి ప్రభువు నా భర్తను దర్శించారు. ఉదయాన్నే లేచేసరికి చాలా నెమ్మది కల్గింది. నొప్పంతా మాయమయింది. కన్నీటి ప్రార్థన విలువను వాక్యభాగముద్వారా మా శ్రమకు జవాబుగా హిజ్కియా జీవితము గూర్చి వివరములున్న వాక్యభాగాన్ని స్పష్టంగా చూపించారు.

యెషయా 38వ అధ్యాయము. 38:5 నీవు కన్నీరు విడుచుట చూచితిని. నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను." హిజ్కియా ప్రార్థించినట్లే నా భర్త ప్రార్థించారు.

బైబిలులో ఎక్కడ యీ వాక్యమున్నదో మాకు తెలియని రోజుల్లో, ఈ వాక్యాన్ని బైబిలు తెరువగానే అదే దర్శనములో చూచిన హిజ్కియా గూర్చి కన్పించుట మాకు చాలా అద్భుతమైన అనుభవముగా తోచింది. చాలా సంతోషముతోపాటు ధైర్యము కల్గింది. దేవుడు అద్భుతంగా నా భర్తకు స్వస్థత నిచ్చారు. ఆస్పత్రికి వెళ్ళి డాక్టరు పరీక్షించగా ఏ విధమైన వ్యాధిలేదని తేల్చారు. హల్లెలూయా.

అపో. 2:42 "అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టెవిరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి."

మేము స్వస్థత తర్వాత వాక్యము, ప్రార్థన సహవాసంతోపాటు రొట్టె అనుభవం పొందాలని ఆరునెలలు వేచియుండి సమీపంలో జలంధర్‌లో ఉజ్జీవ సభలలో పాల్గొని ఆ రోజుల్లో 1981 సం॥లో నీటి బాప్తీస్మం పొంది, రొట్టె ద్రాక్షారసము కార్యక్రమములో పాల్గొని ఆనందించాము. ఈ ఆశ్చర్యకరమైన అనుభవం పొందాక ప్రభువు స్పష్టంగా నా భర్తకు కలలద్వారా దర్శనాల ద్వారా ఎన్నో అనుభవాలు బోధించారు. ఒకసారి ఆకాశంలో ప్రభువుతో విహరిస్తూ, అనేక జనులను చూపించారు.

అపో. 1:8 "మీరు శక్తి పొందెదరు. భూదిగంతాల వరకు సాక్షులై యుంటారు." యీ మాటలు నా కొరకేనని నా భర్త చెప్పి, ఎప్పుడైనా నేను సేవ చేయుట దేవుని సంపూర్ణ చిత్తమని ప్రభువు నాకు బోధిస్తున్నారన్నారు. ప్రభువు దర్శించిన రోజునుండి నా భర్తకు నేటి వరకు అనారోగ్యమేమి దరి చేరలేదు. మా బిడ్డలిద్దరూ ప్రభువు ప్రేమలో సాగిపోయారు. పాప యం.ఎ. చదివింది. బాబు ఇంజనీరింగు పూర్తిచేసాడు. 1984లో బ్యాంకు ఉద్యోగము చేయుచు ఒంగోలులో స్థిరపడిన మేము వాలంటరీ రిటైర్ మెంట్ తీసికొని సంపూర్ణ సేవ ఆరంభించదలచాము. కొంతకాలము ఉద్యోగం చేసినను తృప్తిలేదు. క్రీస్తు కొరకై జీవించాలనే



తపనతో విశాఖపట్నంలో బాబు చదువు నిమిత్తము అపార్టుమెంటు కొనుక్కొన్నాము. అదే స్థలంలో కొద్దిమంది సభ్యులతో ప్రార్థన కూటము ద్వారా సేవ ఆరంభించి నేడు 50 లేదా 60 మంది సభ్యులతో ప్రభువు పనిలో కొనసాగుచున్నాము. పిల్లల చదువు నిమిత్తము కొంతకాలము ఒంగోలులో బ్యాంకు ఉద్యోగం చేస్తూ నా భర్త సేవ చేసారు. నా తమ్ముళ్ళు, అమ్మ కుటుంబాలలో క్రీస్తును అంగీకరించారు. వారు మా సేవకు పూర్తి సహకారమిస్తున్నారు.

**4. సేవకు సిద్ధపాటు :-**

విశాకపట్నము చేరుటకు ముఖ్యకారణము మా తమ్ముడు బిల్డింగు నిర్మాణము చేయుటకై స్థిరపడుటను బట్టి. అంతేకాదు పిల్లల చదుదువు నిమిత్తం చేరాము. మా సేవలో ప్రోత్సాహాన్ని పొందుటకు ప్రేరణ నిచ్చింది. విశాఖలో గొప్ప విశ్వాసి రూత్ సిస్టరుగారు. వారు ఒకసారి వాక్యం చెబుతూ, నీవు రక్షణపొంది పరలోకానందంతో ఉండగా నీ స్వంతవారంతా నరకంలో నశించుట నీకు చింత కల్గించదా? ఆ మాటనుబట్టి బహు వేదనలో 40 రోజులు నా బంధువుల రక్షణకై దుఃఖంతో ప్రార్థించాను. ఒక తమ్ముడు రక్షణలోనికి రావడానికి చాలా వ్యతిరేకం చేశాడు. అతను సాయిబాబా భక్తుడు. పూజ చేయనిదే ఏమీ తినేవాడు కాదు. ఒక రోజు నా భర్త మా మందిరములో వాక్యం చెప్పుచుండగా విన్నాడు బయట కరెంటు వైర్లు ఉంట ాయి గాని మన యింటిలోనికి తెచ్చుకొని వాడితేనే వెలుగు వస్తుంది. మనము దేవుని స్వీకరిస్తే మనలో వెలుగై జీవించగలరు. అన్నారు. సరే, మీరు నమ్మిన దేవుడు నిజమైన దేవుడయితే నాతో మాట్లాడాలి. ఒక పంతంతో ఒక పూట భోజనం చేస్తూ 3గంటలు ఏ దేవుడు నిజమైన దేవుడో నాకు కనపర్చుకోవాలని చాలెంజ్‌తో ప్రార్థించగా యేసు దర్శనం ద్వారా మాట్లాడారు. దర్శనం ద్వారా మాట్లాడారు. రెండు దిక్కులలో సైతాను, యేసు నిలిచారు మధ్య భారముతో ఒక వ్యక్తి నడుస్తూ యేసు కన్పించగానే భారం పడిపోయిందట.

మత్తయి 11:28 ప్రయాసపడి భారము మోసుకొన్నవారికి విశ్రాంతి నిచ్చేది క్రీస్తేనని మేము వాక్యాలన్నీ చూపించి బోధించగా పూర్తిగా నమ్మాడు. అతని ద్వారా మరొక తమ్ముడు మారాడు. భార్యతో సహా నేడు సేవ చేయుచున్నాడు. ఎంతో ఆనందాన్నిస్తుంది. స్త్రీలపరిచర్యలలో అమ్మతోపాటు నా తమ్ముళ్ళ భార్యలు ఎంతో ఆసక్తితో ప్రభువుని సేవించుట క్రీస్తు కృపయే. మేము అమెరికాలో నున్నప్పుడు వారే సంఘ భారాన్ని భరిస్తున్నారు. నా భర్త కొందరు పాస్టర్లు అభిషేకమివ్వగా పాస్టరుగా నమోదు చేయబడి బాప్తీస్మము లిచ్చుట ఆరంభించారు. ఎంతో పెద్ద ఆఫీసరుగా ఎయిర్‌ఫోర్సులో పనిచేసిన నా భర్త, ఈ వ్యాధి ద్వారా ప్రభుని నమ్మి సంపూర్ణంగా దేవుని సేవకుడై వృద్ధుడైన 70 సంవత్సరముల నాన్న గారిని రక్షణలోనికి నడిపించారు. నేడు

97 సంవత్సరముల వయస్సులో మా మామగారు గొప్పగా దేవుని స్తుతించి ఆరాధించుట మా అన్యులైన బంధువులంతా ఆశ్చర్య చకితులౌతారు. మాకులస్తులు క్రీస్తును నమ్మినందున చాలా శ్రమలు, నిందలు, అవమానాలు వెలివేయుట అను బాధలు ఎదుర్కున్నాము.

**5. నా కుమార్తె వివాహము :-**

మా విశ్వాసాన్ని అపహాస్యము చేసేబంధువులంతా మా కుమార్తె వివాహాన్ని ఎలా చేస్తామోనని కనిపెట్టారు. మేము నమ్మిన మా ప్రభువు మా అవసరాలన్నీ అద్భుతంగా తీర్చునని మేమే నమ్మకంగా ప్రార్థించాము. మమ్ములను పిలిచిన మా క్రీస్తు నమ్మదగిన సహాయకుడై ఆశ్చర్యరీతిగా సమకూర్చిన వివాహం చూచి మీ దేవుడు గొప్పవాడని ఒప్పుకున్నారు. సరిగ్గా ఒక్క సంవత్సరము కన్నీటితో నా బిడ్డ వివాహంకై కనిపెట్టాము. భార్యభర్తలు ఏకీభవించి ప్రార్థించుట కుటుంబానికి గొప్ప దీవెన. ఏకత్వంలో ప్రార్థించాలి. అదేఘనవిజయాలనిచ్చి సాక్షంగా ఆదర్శంగా ప్రభువును మహిమపర్చు అవకాశం కల్గిస్తుంది. వార్తా పత్రికల్లో ప్రకటన నిచ్చాము. "రెడ్డి కులము నుండి క్రైస్తవ విశ్వాసములోనున్న యువకుడు కావలెను." యిద్దరు వృద్ధులు ప్రభువును నమ్ముకొన్నామని చెప్పి జవాబుగా ఫోనుచేసారు.

మా అల్లుడు చక్రధరరెడ్డి బాల్యము నుండి క్రీస్తు విశ్వాసిగా జీవించి, దైవాశీర్వాదముతో సాఫ్టవేర్ ఇంజనీరుగా అమెరికాలో స్థిరపడ్డాడు. వారి తల్లి దండ్రుల కన్నా, తాత నానమ్మగార్లు బాధ్యత వహించి క్రైస్తవ వివాహమునకు ఒప్పుకొనగా ఫోటో మాత్రమే చూచి సరాసరి పెండ్లి చేసికొనుట వింతగా అందరూ ఆశ్చర్యపడ్డారు. అబ్రహాము కుమారుని వివాహమునకై సేవకుడైన ఎలియాజరు రిబ్కాను కనుగొన్నట్లు వివాహము మధ్యవర్తుల ద్వారా జరిగింది. కానానులో అద్భుతం జరిగినట్లు క్రైస్తవ పద్ధతిలో వివాహం చేయగా మా బంధువులంతా వచ్చి మా దేవుని ఘనపర్చుట మా ప్రభువుని దయ. కుమారునికి కూడా గుంటూరు వాస్తవ్యురాలు ప్రభువుని ప్రేమించే భార్య లభించింది. దేవుని దీవెనతో ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. మా పాప భర్తతో అమెరికాలో నివసిస్తూ మంచి క్రైస్తవ విశ్వాసులుగా నుండుట మాకు ఆనందాన్ని కల్గిస్తుంది.

మాకు నిజమైన శాంతి, నెమ్మది, ఆనందం మేము నమ్మిన క్రీస్తులోనే లభించింది. అమెరికాలో నుండగా స్నేహితులద్వారా రావే సంఘమువారు నిర్వహించే సెల్‌ఫోను ప్రార్థనలలో పాల్గొని ఆత్మీయంగా ఆనందించు భాగ్యము లభించింది. ఒక రోజు సాక్ష్యము చెప్పుకొను రోజుగా నిర్ణయించగా అనేక విశ్వాసుల సాక్ష్యాలు నాకు ఆత్మీయంగా మేలు చేకూర్చాయి. సోదరి గ్రేస్ విజయగారు నా సాక్ష్యము వినిన వెంటనే ఫోను ద్వారా పరిచయం చేసికున్నారు. చికాగోలో మా ప్రాంతంవారైన శశికళ అజరయ్యగారు నిర్వహించే సెల్‌ఫోన్ ప్రార్థనలకు ఆహ్వానించారు. నా సాక్ష్యాన్ని వివరించాను. ఈ రీతిగా కొందరి విశ్వాసుల పరిచయము కల్గుట దేవుని కృప.

1కొరింథి 15:58 "మీ ప్రయాస ప్రభువునందు వ్యర్థము కాదని ఎరిగి స్థిరులు కదలనివారై క్రీస్తు సేవలో ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉండుట ప్రభువు కోరే సేవయని నేను నా భర్త నమ్మకంతో క్రీస్తును వెంబడిస్తున్నాము. యెహోషువావలె నేను నా యింటివారును యెహోవానే సేవిస్తామని ధైర్యంగా సాక్ష్యమిస్తున్నాను.

మా సేవ విశాఖపట్నంలో జరుగుచుండగా మీరు మాకై ప్రార్థించమని మనవి చేస్తున్నాను.

అనేకులు మావలె అజ్ఞానంలో విగ్రహాలను నమ్మి నిలువు దోపిడీగా ఆస్థినంతా విగ్రహాలకర్పించి నష్టపడక నిజదేవుని సేవించాలని మా ఆశయము. అట్టి కృపలో మా సేవ దుఃఖితులకు ఓదార్పుగా, బాధితులకు ఆదరణగా నుండాలని ఆ ప్రభుని వినయంతో ప్రార్థిస్తున్నాము. ప్రతి వ్యక్తి క్రీస్తు సాక్షిగా జీవించాలి. క్రీస్తే మార్గం, క్రీస్తే వెలుగు, క్రీస్తే జీవం అని అంతటా చాటాలి. హల్లెలూయ.

"ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా
నేనుండునట్లు ఆత్మాభిషేకము నిమ్ము -
ఆత్మీయరూపుండా"



Prais the Lord

# మరణము నుండి జీవమిచ్చిన యేసు సజీవసాక్షిగా నన్ను నిలిపారు.

### శ్రీమతి మేరీ ప్రకాశం గారి స్వస్థత సాక్ష్యము.

**పరిచయము – బాల్యం**

"నీకు వెలుగు వచ్చియున్నది లెమ్ము తేజరిల్లుము. యెహోవా మహిమ నీ మీద ఉదయించెను."

దేవుడు ప్రతి వ్యక్తిని రక్షించుటకు పిలిచే పిలుపు, ఆయన సువార్త సేవా ఫలితాలు నిశ్చయముగా అద్భుతాలు. క్రీస్తు సందేశాలు, ప్రశ్నించనలవిగాని అధికారముగలవి. దేవుని న్యాయతీర్పులు, ఆయన చేతిలో మలచిన జీవిత సాక్ష్యాలు, ఆయన నామాన్ని ఘనపరుస్తాయి. ఆయన సంపూర్ణ చిత్తాన్ని జరిగిస్తాయి.

నా పేరు మేరీ ప్రకాశము. మంచి క్రైస్తవ విలువలున్న క్రైస్తవ సాంప్రదాయాలు ప్రాధాన్యత గల తల్లిదండ్రులగు థామస్ సంతోషమ్మగార్లకు జన్మించాను. నా జీవిత సాక్ష్యము, దేవుని అద్భుత ప్రత్యేక సంకల్పము చొప్పున దేవుడే ఆజ్ఞాపించిన వ్యక్తుల ద్వారా ఆయన చిత్తము సంపూర్ణముగా భూమిమీద నెరవేరుట గమనిస్తాము.

నా బాల్యాన్ని నలుగురు సోదరులు ఒక సోదరితో కలిసి ఆహ్లాదంగా గడిపేసాను. మంచి క్రమశిక్షణ కల్గిన విద్యాలయమైన వెస్లీ బాలికల క్రైస్తవ పాఠశాలలో చదువుకున్నాను. అది మెదక్ విచారణలో సి.ఎస్.ఐ కు చెందినదై సికింద్రాబాదులో వుంది. (సి.యస్.ఐ) తర్వాత గాంధి నర్సింగు పాఠశాలలో నర్సుగా తర్ఫీదు పొందాను. వెను వెంటనే ఇ.యస్.ఐ. హైదరాబాదు ఆస్పత్రిలో ఉద్యోగంలో చేరాను.

**వివాహము – భర్తసేవ**

ప్రభుని ప్రేమించిన భక్తిగల వ్యక్తి జాన్ ప్రకాశంగార్ని వివాహమాడాను. మా వివాహ జీవితాన్ని ప్రభువు దీవించి ముగ్గురు బిడ్డలనిచ్చారు. హన్నా క్రిష్టీనా, హెప్సిబా కాథరిన్, మరియు జాన్‌థామనస్ ఎన్నడీ. మేమనంతా సామాన్య క్రైస్తవ కుటుంబంగా ఆచార సాంప్రదాయాలకు బద్ధులమై ఆశీర్వదింపబడడిన క్రైస్తవ జీవితాన్ని కొనసాగించాము. 1979వ సంవత్సరములో నా భర్త యేసు క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరించారు. దానికి కారణము, గొప్ప దైవజ్ఞులైన భక్తసింగు గారి ప్రసంగము యొక్క ప్రభావమే. నామకార్థజీవితములోనున్న నాకు నా భర్తలోతైన భక్తి, ముంచుట ద్వారా బాప్తీస్మఅనుభవాలన్నీ వ్యతిరేకించసాగాను. పరిశుద్ధాత్మతో నింపబడిన నిండైన భక్తి జీవిత ప్రభావమువల్ల నా భర్త అనుభవిస్తున్న నిజశాంతి, చెప్ప నశక్యము గాని ఆనందంతో రహస్యాన్ని గమనిస్తూ, నిజమైన క్రైస్తవ విలువలు, వాక్యధ్యానము, ఎడతెగని ప్రార్థన కన్నీరు, నిత్య సహవాసమని పూర్తిగా గ్రహించి 1982 లో నీటిలో ముంచుట ద్వారా బాప్తీస్మము సరైనదని నమ్మి, రక్షణ స్థిరత కల్గి, క్రీస్తును వెంబడించుట ఆనందాన్ని, మారుమనస్సు అనుభవాన్ని పొందాను. హల్లెలూయ. మా జీవితంలో ఆరాధన క్రమంలో విలువైన మార్పు కల్గింది. ఉజ్జీవము పరిశుద్ధాత్మ నింపుదల, భక్తుల సహవాసం క్రీస్తులో గడపాలని, ఆయన సన్నిధిలో సంపూర్ణ తృప్తిని పొందుచూ సాక్షి జీవితంలో సాగిపోయాను.

ఆ తర్వాత 1985వ సంవత్సరములో మా నివాసస్థలము మార్చాము. అదే నేడు మేము నివసిస్తున్న స్థలము. రోజులు గడిచేకొలది భక్తసింగు గారి పరిచర్యల సహవాసమందిరానికి అనుబంధంగా చిన్న సహవాసాన్ని ఆరంభించాము. 1993 సంవత్సరంలో మా యింట్లోనే సహవాస ఆరాధనను ఆరంభించాము. అదే స్థలంలో మరొక అంతస్తులో సంఘస్థాపన చేసి దేవుని సేవకు అంకితమయ్యాము. సంఘకార్యక్రమాలన్నీ హెబ్రీను పద్ధతిలోనె కొనసాగుధన్యత కల్గియున్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలగాణాలో పల్లెటూరి ప్రజల మధ్య సువార్త ప్రకటిస్తూ కొనసాగిస్తున్న సేవను దేవుని ఆదేశం ప్రకారము బేతనీ ప్రార్థనా మందిరముగా స్వతంత్రంగా సేవచేయించుటకు ఆరంభించాము. గవర్నమెంటులో కళలు, చేతిపనుల శాఖలో ప్రముఖ ఉద్యోగిగా నున్న నా భర్త తన ఉద్యోగాన్ని వదలి స్వచ్ఛందంగా సంపూర్ణ సేవ చేయుటకు దేవుని పిలుపుకు లోబడి రిజైను చేయుటకు యిష్టపడ్డారు. గొప్ప జీతాన్ని వదులుకొనుట వల్ల నేను చేస్తున్న ఆస్పత్రిలో నర్స్ పనివల్ల వచ్చు జీతము నా కుటుంబాన్ని పోషించుటకు ఆధారమంది. అదే దేవుని సేవార్థము ఆర్థికావసరాలు, యింటి ఖర్చుల భారం నాపై పడింది.

ఏది ఎట్లున్నా, 1997 సంవత్సరంలో అద్భుత రీతిగా నా ప్రథమ పుత్రిక హన్నా వివాహము ఆల్విన్‌లో జయకరంగా నిర్వహించాము. దానికి కావలసిన ఆర్థిక సహాయిన్న అద్భుతంగా ప్రభువే సమకూర్చారు. అన్నిటికన్నా మిన్నగా ప్రభువు సేవకు మేమిచ్చిన ప్రాధాన్యతను ప్రభువు గుర్తించారు.

కీర్తనలు 37:25

దావీదు పల్కిన మాటల్ని నమ్మాము. "నేను చిన్నవాడనైయుంటిని. ఇప్పుడు ముసలివాడనైయున్నాను. అయినను నీతిమంతులు విడువబడుట గానీ, వారి సంతానము బిక్షమెత్తుట గాని నేను చూచియుండలేదు. వెను వెంటనే రెండవ కుమార్తె హెప్సీబా వివావహము కూడా తిమోతితో జరిగించుటలో ప్రభువు తన అద్భుత హస్తంతో నడిపించారు. దేవుని స్తుతించి

ఘనపర్చాము. చిన్నవాడైన కుమారుడు జాన్ ఇంజనీరింగు కోర్సు చదువుట దేవుని కృపయే. నాకు హెడ్ నర్స్‌గా ప్రమోషను లభించింది. దేవునికే స్తుతి మహిమ చెల్లించాను. కేన్సరు వ్యాధి సంభవించుట

అప్పటివరకు నా జీవితము సవ్యంగా సాగింది. అనుకోని అవాంతరాలు ఆసన్నమయ్యాయి. అకస్మాత్తుగా వచ్చిన అనారోగ్యము భయంకర కేన్సరు వ్యాధి నా శరీరంలో రొమ్ము భాగాన కన్పించుట నన్ను కృంగదీసింది కుడిభాగాన రొమ్ముపై ఒక చిన్న ముక్కను బైయాప్సీ పరీక్షకై పంపగా, వైద్య విభాగ పరీక్షలలో కేన్సరు నిర్ధారణయింది. మేమంతా దిగ్భ్రాంతులమయ్యాము. అంత ఘోరమైన వ్యాధి నాకు సంభవించుటవల్ల అందరము నిశ్చేష్టులమై దుఃఖభారంతో కృంగిపోయాము. అది చాలా బాదను కల్గించే వ్యాధి మాత్రమే కాదు అధికమైన ఖర్చును ఎదుర్కొనవలసిన రోగమని తెలుసు వైద్యులు నాకు కుడిరొమ్మును తొలగించే ఆపరేషన్ నిర్వహించాలని నిర్ణయించారు. అంతమాత్రాన పూర్తిగా స్వస్థత లభిస్తుందని గ్యారంటా యివ్వలేదు, లేదా దీర్ఘాయువుతో బ్రతుకగలననే నమ్మకము లేదు. అప్పటికే నాలుగు పెద్ద ఆపరేషన్లు జరిగాయి. యిక జరిగేది ఐదవ ఆపరేషను గనుక జీవితము చాలా భయంగా ఎదుర్కొనవలసి వచ్చింది. బ్రతుకుతానన్న ఆశ ఏమారతము లేదు. చాలా షాక్ అయ్యాను. నాకు వైద్యరంగంలో ప్రవేశముంది. గనుక నాకు మరీ భీతిని కల్గించేది అంతేకాదు నా పరిధిలో నాతో పని చేసే యిదదరు స్నేహితులు కేన్సరు వ్యాధితో మరణించుట గమనించిన తర్వాత నాకు జీవితంలేదు అని భావించాను. నాకు జీవితంపై విరక్తి కల్గింది. నిరాశ ఆవరించింది. పెద్ద తుఫానులో నా కుటుంబమంతా చిక్కుకొని పోయామని భావించాము. ఆపరేషను బాధతో పాటు ఆర్థికంగా డబ్బు సమకూర్చు శ్రమలో నలిగిపోయాము ఎంత త్వరగా ఆపరేషను పూర్తయితే అంతగా కోలుకోగలనని ఆశించగా, వేసవి సెలవులలో తగిన వైద్యసిబ్బంది లోపం వల్ల ఆపరేషను చేయుటకు నిరాకరించారు. ప్రవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవలసినదని సలహాయిచ్చారు. పెద్ద అగాథంలో పడ పోతున్నానన్న భావంతో వణికిపోయాను. ఏది ఎట్లున్ననూ, మేము నమ్మిన సజీవుడైన దేవుడు అసహాయులుగా మమ్ములను వదిలిపెట్టలేదు. మాకోట, ఆశ్రయదుర్గము, గొప్ప అండగా, ఆధారమయిన బండగా నుండి ఆదుకున్నారు. కన్నీటిలోయలో కష్టాల నిశిలో సాగిపోవుచూ, మా జీవితాలు కోరిన మలుపులో నడిపింఉటకు సంసిద్ధమయ్యారు. అనుకొనిరీతిగా ఆపరేషన్ చేయుటకు అధికసంఖ్యలో వైద్య సిబ్బంది సమకూడి, నాకు ఆపరేషను చేయుటకు ప్రవేశము కల్గింది. నేను ఆపరేషను థియేటరులోనికి ప్రవేశించగా దేవుడు నాతో సూటిగా మాట్లాడారు.



కీర్తనలు 23:6

“నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను.”

క్రీస్తుకు బాప్తీస్మమిచ్చిన యోహాను తండ్రి జకర్యా యాజకునిగా దేవాలయంలో ఆరాధించు యాజకధర్మం జరిగించుచున్నప్పుడు లూకా 1:10 “ధూపసమయమందు ప్రజల సమూహమంతయు వెలుపల ప్రార్థన చేయుచుండగా ప్రభువు దూత దర్శనము పొందాడు. నాకు కూడా అదే అనుభవం కల్గింది. నా శ్రేయోభిలాషులు, సంఘస్తులు, స్వకీయులంతా విశ్వాసంతో వెలుపల దుఃఖభారంతో ప్రార్థనలు చేసారు. అతి భయంకరమైన వేడిమిగల వేసవి కాలము $45^{0}$C ఉంది. అది ఆపరేషనుకు అనుకూలసమయము కాదు. నా ఆపరేషను సమయము కేవలము 30 నిమిషాల వ్యవధిలో జరిగిపోయింది. రెండవ అద్భుతంగా చల్లని గాలి ఆవరించింది. సృష్టికర్త తన సృష్టిని నాకు అనుకూలంగా మార్చారు. మధ్య వేసవిలో వర్షము కురియుట అందర్ని ఆశ్చర్యపరచింది. వాతావరణమంత చల్లబడింది. ఈ అద్భుతమైన సూచకక్రియను బట్టి మేమంతా చాలా ప్రోత్సహింపబడ్డాము. అసాధ్యమైన పరిస్థితులను సుసాధ్యము చేయు అజేయుడగు శక్తిమంతుడుగా దేవుడు తనను నమ్మిన తన బిడ్డలను సంరక్షించునని అనుభవంను బట్టి దేవునికి కృతజ్ఞతతో స్తుతించాము. నేను ఆపరేషన్ బల్లపై మత్తుమందు ప్రభావంతో మగతలోనున్న సమయంలో రెండవసారి ప్రభువు నాతో స్వరంతో మాట్లాడారు. దేవుని స్వరము మధురస్వరము. మెల్లని తీయని మరపురాని స్వరమే.

యెషయా 58:8

“నీ వెలుగు వేకువ చుక్కవలెనుదయించును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీ ముందర నడచును నాతోపాటు అందరూ దేవుని పరిశుద్ధ సన్నిధి అనుభవించగల్గాము. మాలో దేవుని గూర్చిన నిరీక్షణతో ధైర్యపడ్డాము. హల్లెలూయ.

ఆపరేషన్ వెంటనే స్వస్థత లభించలేదు గాని అతఫాలు కేమోథెరపీతోపాటు రేడియేషన్ ట్రీట్‌మెంటు అవసరమయింది. ప్రతి రెండు రోజుల కోకసారి వైద్యము చేయించుకోవలసి వచ్చింది. వేడితాపము ఎక్కువయింది. నా తలలో వెంట్రుకలన్ని వూడ పోయాయి. మరణమగునంత నీర్సము ఆవరించింది. ప్రతిదినము అంతులేని బాధ శ్రమ భరించరానిదైంది. ఈ బాధ భరించుటకు బదులుగా మరణము ఎదుర్కొనుటే మేలని తలంపు కల్గింది. దేవుడెన్నడూ మన చేయి విడువడు. తలవెంట్రుకలను లెక్కించువాడు. పిచ్చుకలను కాయువాడు. మనము కూర్చుండుట, ఏచుట తలంపు పుట్టక మునుపే సర్వము ఎరిగిన

సృష్టికర్త మన దేవుడు. మేమంతా మరలా ప్రార్థనలో నుండగా ప్రభువు తిరిగి వాక్యం ద్వారా మాతో మాట్లాడాడు.

యెషయా 41:10."నీకు తోడైయున్నాను. భయపడకు సహాయము చేయువాడను - నీతియను దక్షణ హస్తముతో ఆదుకొనువాడను కన్నీటితో ప్రభువును వేడుకుంటే త్వరగా జవాబు వస్తుందని బైబీలు వాక్యంలో హిజ్కియా కన్నీరు హాగరు కన్నీరు చూచిన దేవుడు నా కన్నీరు తుడుస్తానన్న దేవుడు నాతో ఉన్నాడు అని తెలిసినను నేను

బాధలో దేవుని స్వరము వినుట

యిర్మియా 29:11 బాధో మొఱ్ఱపెట్టాను. విలువైన వాగ్ధానము యిర్మియాలో నాకు తెలియజేసి ఆదరించారు.

"నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు నీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవికావు"

ప్రభువా యింత బాధ భరించుటకెట్లు అనుమతించావయ్యా అని ఏడ్చాను. మరలా జవాబుగా ప్రభువే తిరిగి మాట్లాడారు.

రోమా 8:28"ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి సమస్తము మేలుకొరకై సమకూడి జరుగునన్న" వాక్యం నన్ను ఆదరించింది. నా శ్రమ వాక్యానుసారమైనదని అర్ధమయింది.

2 కొరింథి 1:4."దేవుడు మిమ్ములను ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆదరణతో ఎట్టి భ్రమలో నున్న వారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు". నా చికిత్స సమయంలో చీకటి వేళలో దుఃఖానుభయంలో ఒంటరినై బాధలో నున్నప్పుడు నాలోనున్న కేన్సరు కణాలను పదునైన రేడియేషన్ కాంతి కిరణాలతో కాల్చి వేయు సందర్భములో నాకు ఒక వెలుగు భక్తి గీతము. పూర్తిగా నగరంలో విన్నాను. ఆ మధురగానము నన్ను ఆదరించి బలపర్చింది.

"ప్రభువా నీవే నమ్మకమైన సామర్ధ్యుడవు"

మదురమైన మెల్లని స్వరంతో ఎవరో పాడినట్లుగా నా పడకపై నుండగా విన్పిం-చింది. యిది వింతైన అద్భుత అనుభవం.

ఈ రీతిగా శ్రమల లోయలోగుండా ఈ బాధ నొప్పితో కూడిన చికిత్స సమయం 6 నెలలుగా కొనసాగింది. క్రమంగా నా ఆరోగ్యము పుంజుకోగల్గాను. నా ఉద్యోగము కూఆ నాకు చేయు సమర్ధత కల్గిన స్థితికి రాగల్గాను. కాని నాకు మొదటి ఆనందము ఉత్సాహము నాకు లేదు. శాంతి అసలేలేదు. దేవుని మెల్లని పిలుపు నన్ను వుద్యోగము నుండి విరమించాలన్న భావాన్ని పదే పదే తలపెట్టసాగింది. దేవుని పిలుపును వ్యతిరేకిస్తూ ఉద్యోగము చేస్తున్న భావం కల్గింది. ఎందుకో దేవుని పిలుపుకు విధేయత చూపాలన్న ప్రేరణ బలము కాగా, దేవుని స్పష్టమైన పిలుపు నంగీకరించి చివరకు నా రాజీనామా పత్రాన్ని పై అధికారుల కందించాను. నా నమ్మకమైన సేవానుభవాన్ని బట్టి నా రాజీనామా స్వీకరించదలంచలేదు. నా ఉద్యోగము కొనసాగించమెటూ, తెలివిగా పనిచేసే రీతిగా సమయము సమకూర్చి సహకరించారు. అంతేకాదు నేను సంపాదించే జీతమును బట్టి సేవకై ఖర్చు, యింటిలో పని కూడా ఆధారపడియుందని నాకు తెలుసు. దేవునుఇ పిలుపు పొడిగించి కనిపెట్టాను. దైవసేవలో నాకుటుంబము సవ్యంగా సాగిపోతున్న రోజుల్లో ప్రభువు మరలా వాక్యం ద్వారా మాట్లాడారు.



లూకా 9:62 యేసు "నాగటి మీద చేయపెట్టి వెనుక తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వారితో చెప్పెను. అంతేకాదు, దేవుని స్వరము వినుటకు అలవాటుపడ్డాను. ప్రభువు మరలా సూటిగా మాట్లాడారు.

లూకా 17:17 పది మంది కుష్టురోగులు శుద్ధులైరి కారా? తొమ్మండుగురెక్కడ? నేను ఉద్యోగము చేస్తూ, ఆయన సేవ నిర్లక్షము చేస్తూ తొమ్మిది మంది కుష్టరోగుల వలె తగిన కృతజ్ఞత చూపనిస్థితి తెల్పారు. భవిష్యత్తులో ఆర్థిక స్థితిని బట్టి కుటుంబము స్నేహితులు, సన్నిహితులు ఒత్తిడి కూడా నన్ను ఉద్యోగముతో కొనసాగునట్లు ప్రోత్సహించింది. మరలా దేవుని స్వరం నాతో మాట్లాడింది. యెషయా 54:1.ఈ వాక్యంలో "గొడ్రాలా, జయగీతమెత్తుము. విడువబడిన దాని పిల్లలు విస్తారమగుదురు. గొడ్రాలా అని సంబోధన ఎందుకుంది?

నేను భయంతో కంపించాను గతంలో 5 సంవత్సరాల క్రితము ప్రభువు నాకు స్థిరమైన స్వరంతో పలికిన మాటల్ని జ్ఞాపకము చేసికున్నాను.

ఆది 24:60. "రిబ్కా, నీవు వేల వేలకు తల్లివగుదువు గాక" అని దీవెన పొందింది. గతంలో నన్ను వేల వేలకు తల్లి వగుదువన్నారు. అయితే ఈ సందర్భంలో గొడ్రాలా అని పిలుస్తున్నారు. ఈ వైపరీత్యమేమి? అని తలంచాను. ఆ తర్వాత యెషయా 54 అధ్యాయము అంతా చదవమని తెల్పారు. అంతేకాదు అనేక వాగ్దానాలు జ్ఞాపకము చేస్తూ మాట్లాడారు. మోకాళ్ళపై నుండి యెషయా 54 నుండి 60 అధ్యాయాలు వరకు చదివాను. ఆ తర్వాత లెమ్ము తేజరిల్లుము అనే వచనము వద్ద గాను. యెహోవా మహిమ నీపై ఉదయించును. అనే

వాగ్దానాన్ని నమ్మాను. ఆ తర్వాత దైవవాక్యంలో మనుష్యులను పట్టు జాలరిగా చేసాను. నన్ను వెంబడించుము అని శిష్యులతో చెప్పిన మాటలు నా ధ్యాన వాక్య సమయములో ప్రభువు తెలియేసారు. ఈ వాక్యాలన్నీ నా హృదయంలో పని చేసాయి. చెప్పనశక్యమైన ఉత్తేజము సత్తువ, ధైర్యముతో నింపాయి నా ఉద్యోగము మానివేసి సంపూర్ణ సేవలో నుండాలని దేవుని స్పష్టమైన పిలుపును నమ్మాను. ధైర్యంగా ఉద్యోగము విరమించాను.

**సంపూర్ణ సేవకైపిలుపు**

క్రీస్తు శిష్యులు వారి జీవనోపాదియైన చేపలుపట్టు వలలను తక్షణము క్రీస్తు పిలుపును బట్టి వదిలివేసిన రీతిగా క్రీస్తును వెంబడించుటకు నిర్ణయించుకున్నాను. వెంటనే ఉద్యోగం మానలేదు కాని కనిపెట్టాను. నా కుమారుని విద్యాభ్యాసం పూర్తగువరకు ఉద్యోగము చేయదలచాను. ఆ ఆర్థిక పరిస్థితులను బట్టి చాలా కలత చెందాను.

ప్రమాదము – సమర్పణ

2002 సంవత్సరము సెప్టెంబరు 27వ తేదీన నను రోడ్డు దాటుచుండగా కుడి మోకాలిలో చలనము ఆగిపోయి మొద్దుబారింది. ఎంతో బలంతో కదపాలని ప్రయత్నించాను. కాని క్రిందపడి కూలిపోయాను. అదే క్షణంలో వేగంతో ఎదురయ్యే లారీని చూచి భయపడ్డాను. తప్పక మరణము సంభవిస్తుందని గ్రహించాను. అంతలో నాకు సృహతప్పింది. కొన్ని క్షణాలాస్థితిలో నుండగా ఆ రోడ్డు ప్రక్కగా పడివున్న నేను సృహలోకి వచ్చినప్పుడు నా చుట్టూ జనాలు చేరియుండుట వల్ల వారు నన్ను మరణించానని తలంచినట్లు తెల్పారు. ప్రభువు మహా కృపవల్ల నా జీవితాన్ని సజీవంగా కాపాడారు. మోకాళ్లపై నలిచి స్తుతించాను. నా కాలి లోపల రక్త స్రావమయిందని వైద్య పరీక్షలలో తెలిసింది. రెండుసార్లు చిన్న ఆపరేషను జరిగింది. గడ్డకట్టిన రక్మఉను తొలగించారు. ఆ తర్వాత 6వారాలు మంచము మీద విశ్రాంతి తీసికొనవలసినదని డాక్టర్లు తెలిపారు ఒక వారం గడిచింది. పెద్ద బ్యాండేజీ కట్టు నా కాలికి కట్టారు. ప్రభువు నాకు దర్శనమిచ్చి నా గాయము పూర్తిగా స్వస్థత పొందునట్లుగా చూపించారు. ఆ తర్వాత రోజు డాక్టరు గారితో “అయ్యా నేను స్వస్థత పొందాను. నా ప్రభువు చెప్పారు” అని తెల్పారు. డాక్టరు నా మాటల్ని నమ్మలేకపోయారు. నా మాటనుబట్టి నా కాలి కట్లన్నీ విప్పి చూచి గాయము పొడిగా వుండి సంపూర్ణంగా నయమయినట్లు గమనించారు. చాలా ఆశ్చర్యపడ్డారు. అనేకులు వచ్చి నా గాయాన్ని చూచి దేవుడే అద్భుతము చేసారని నమ్మారు. అన్యుడైన డాక్టరు సాక్ష్యమునుబట్టి “అమ్మా, నీవునమ్మిన మీ దేవుడే ఈ వింతైన స్వస్థను జరిగించారు” అంటూ ఒప్పుకున్నారు. యిది, జరిగిన తర్వాత నా ఉద్యోగము వదిలి పెట్టాలని దృఢ నిశ్చయం చేసికున్నాను.

సంపూర్ణ సేవకై సమర్పణ

నేను ఏ తారీఖున ఉద్యోగము మానివేయాలో దేవుడే నిర్ణయించి తారీఖుతో సహా వివరాలు తెల్పారు. అది జనవరి 6వతేదీ 2003 వ సంవత్సరము. ఈ పర్యాయము అధికారులు నా రాజీనామాను ఒప్పుకున్నారు. చివరకు 2003, మార్చినెల 31తేది సంపూర్ణంగా ఉద్యగము మానవేసాను.

ఇక నా భర్తతో కలిసి సంపూర్ణంగా దైవ సేవలో నిమగ్నమయ్యాను. నాకు శాంతి, సంతోషమనే గిన్నె నిండి పొర్లి పొరుట కారంభమయింది. డబ్బులు సంపాదించే రోజులకన్న అధికమైన తృప్తిని పొందుచున్నాను. నా పరిస్థితులు తెలిసిన స్నేహితులు ప్రశ్నించేవారు. “నీ కుటుంబము పోసింపబడు విధమేమి?” అడిగినవాటిన్నా, ఊహించేవాటికన్నా ఎక్కువ సమృద్ధిగా నా ప్రభువు నా అవసరాలన్ని తీర్చగలరని ధైర్యంగా జవాబిస్తున్నాను.

నేను వాలంటరీ రిటైరుమెంటు తీసికున్నాను గనుక ఫెన్షను (పించను) సొమ్ముచాలా తక్కువగా వస్తున్నప్పటికీ 5 రొట్టెలు 2 చేపలను ఆశీర్వదించిన క్రీస్తు నా కొద్ది జీతాన్ని దీవిస్తున్నారు. ఈ భూమిపై దేవుడు నా జీవితముపట్ల తన చిత్తాన్ని నెరవ్చేచున్నారు. దూర ప్రయాణాలు చేయరాదని డాక్టర్లు సలహానిచ్చారు. కాని దేవుని కృపలో దూర ప్రయాణాలకూడా నా ప్రయానం సుఖమయము చేస్తూ.

**సేవా – ఫలితాలు**

అనేక గ్రామాలు దగ్గర, దూరం ప్రయాణించి, నా సాక్ష్యము చెప్తూ సువార్త ప్రకటిస్తున్నాను నా స్వస్థత సాక్ష్యము అనేకులకు ప్రేరణగా, ప్రోత్సాహంగా ఆత్మీయంగా అభివృద్ధి కల్గి విశ్వాసాన్ని అధికము చేయుటకు తోడ్పడుచున్నవి. ఎన్నో సమస్యలలో గలిబిలిగనున్న వారు, మానసిక ఒత్తిడులలో మనో వ్యధలో నలిగిపోవువారు. కేన్సరు వ్యాధి బాధితులు నా సాక్ష్యమును ఆసక్తితో స్వీకరించుచున్నారు. అన్ని సమయాలలో అనేకులు స్వస్థతపొందు నిరీక్షణను కల్గిన విశ్వాసంతో సాగిపోతున్నారు. వాక్యం విని దేవుని నమ్ముటకు ప్రోత్సహింపబడుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. వైద్యపరంగా నాకున్న అనుభవాన్ని బట్టి కూడా సలహాలు ఆసక్తిని కల్గించగా నామాటల్ని దేవునని సువార్తను వినే వారు మేలుపొందుచున్నారు. అనాథలను ఆదుకొనుట, స్త్రీలు సమాజాలు నిర్వహించుట మా కర్తవ్యము అనేకులు క్రీస్తును వెంబడించాలన్నదే మా ఆశయము. వేలకు తల్లివగుదువనే వాగ్దాన ప్రకారము నా పరిచర్యలో ఆ మాట నెరవేర్పు చూస్తున్నాను. ఇటీవల నా చెల్లి యేసు మణికి కూడా రొమ్ము కేన్సరుగా తెలిసింది. మా దగ్గర ప్రార్థనకై వ్చారు. ఆ రాత్రి సంపూర్ణ

రాత్రి ఉపవాసంతో ప్రార్థించాము. తెల్లవారేసరికి కేన్సరు గడ్డ పగిలింది స్వస్థత లభించింది. మరొక సోదరి అదే వ్యాదితో ప్రార్థన కోరినప్పుడు మరలా సంపూర్ణ ప్రార్థన నిర్వహించు సమయంలో కన్నీటితో చివరి ప్రార్థన ముగించు సమయములో ఆమె నిద్రలో నుండగా ఒకసారిగా ఉరుమువంటి స్వరం విన్పించింది. ఆమె మేల్కొని చూడగా గడ్డ పగిలి చీము రక్తము కారగా స్వస్థత పొందింది. అనేక వ్యాధులనుండి మానసికరోగులు బాగవుట ద్వారా ప్రభువు మా సేవను ఫలభరితము చేస్తున్నారు.

**ముగింపు :-**

క్రీస్తునందు ప్రియులారా, నీవు నేడు ఎదుర్కొనే శ్రమను బట్టి నిరుత్సాహపడుచున్నావా? ఖంగారుగా నుంటున్నావా? ఈ శ్రమలకన్నా మరణమే మేలని భావిస్తున్నావా? నీవు చేయు దేవుని వైపు చాచి సహాయము కోరేసమయమని గ్రహించు మన పాపరోగాలు భరించుటకై ఈ లోకంలోనికి మానవునిగ వచ్చాడు. ఆయన అమూల్యరక్తాన్ని మనకై చిందించారు. సిలువలో శ్రమలు పొంది మరణించి మూడవ దినాన్న తిరిగి లేచారు. అందరికీ విమోచనిచ్చుటకై నిలిచారు. మనము నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు. నిన్ను విడిపించలేని సమస్యంటూ దేవునికి లేదు. చివరకు నిత్య నరక శిక్ష నుండి తప్పించుసామర్థ్యముగల సర్వ శక్తిమంతుడు క్రీస్తే. ప్రతివిధమైన సమస్యనుండి విడుదల నివ్వగల్గినది క్రీస్తుపై నీకుగల విశ్వాసమే. ఆయనను పూర్తిగా నమ్ముకో సదా సంతోషము సమాధానము సర్వదా కల్గుతుందని నిశ్చయముగా నమ్ము.

అద్భుతంగా అమెరికాకు 2010లో ప్రయాణించు అవకాశము ప్రభువిచ్చారు. నా ఏకైక కుమారుడు జాన్ ఇంజనీరింగు విద్య పూర్తి చేసాక అమెరికాలో ఉద్యోగము, ప్రిస్కిల్లా అనే భక్తిగల వినయంగల అమ్మాయితో వివాహము, ఒక బాబుకు తండ్రగుట ఆశీర్వాదకంగా ప్రభువు దీవించారు. అమెరికాలో న్యూయార్కులో హిందూమతం నుండి క్రైస్తవ విశ్వాసంగల వ్యక్తులతో పరిచయం సేవ చేయు భాగ్యమిచ్చారు. సోదరి స్వర్ణకుమారి గారు పరిచయమయ్యారు. వారికి ప్రభువు వ్యక్తుల పేర్లు ఊరిపేర్లు తెలియజేస్తూ ప్రార్థన చేయమంటారు. సెలఫోన్ ప్రార్థనలలో ఏకీభవించగా సోదరి గ్రేస్‌విజయగారిని పరిచయం చేసారు. నా సాక్ష్యాన్ని అందించాను. ఈ రీతిగా వారి పుస్తకాలు WWW. Uecj net లో చేరుట Testimonies పేరున ఉన్నాయి. మా సాక్ష్యము ప్రభువు సంకల్పమని గ్రహించి దేవునికి స్తుతి చెల్లిస్తున్నాను.

చదువరులంతా ఆశీర్వదించబడాలని నా ప్రార్థన. మా సేవకై ప్రార్థించండి ప్రభువు రాకడ సమీపంగా ఉంది. ప్రభుని అపారప్రేమగల హస్తం మాపై నిరంతరము నిలిచి సమస్త దుర్నీతినుండి విడుదల నిచ్చి మీ ఆత్మలను రక్షించి నిత్య జీవవారసుల్ని చేయాలని నా నిత్యప్రార్థన. ఆమెన్. హల్లెలూయ.

"ప్రభూ, నీ ప్రేమ గాయమందూ
నే నుండి పోనా ........
నీ పేటు బీటల యందూ ........
నే దాగియుండనా .......
నీ ప్రేమ నీడలలోనా పయనించి
పోనా ......
నీ విందు శాలయందు
నే నుండి పోనా ......

# 42. నిజమైన ద్రాక్షవల్లిని నమ్మిన అంకుల్ రాల్ఫ్

- సేమ్



(యాకోబు 5 : 16) నీతిమంతుని ప్రార్థన బహు బలము గలది, శక్తియునుగలది.

విజ్ఞాపన ప్రార్థనలు చాలా శక్తిగలవి. నా పేరు సేమ్. అంకుల్ రాల్ఫ్ గారు రచించిన గొప్ప పుస్తకము (Passion for Prayers) ప్రార్థనలకై తపన, జిజ్ఞాస గూర్చి వ్రాయు ధన్యతకై దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. నేనొక ప్రత్యేక సంస్థకు ప్రతినిధిని. నిజమైన ద్రాక్షవల్లి అను సువార్త సంస్థలు (True Vine Gospel Ministries) కొన్నిసార్లు క్రీస్తు మనలను కత్తిరించి మరింత ఫలభరితమగుటకు సిద్ధపరుస్తారు. ఈ గొప్ప భక్తుడు అంకుల్ రాల్ఫ్‌గారి వయసు 91 సంవత్సరాలు. ప్రముఖ సంస్థలలో ఉద్యోగం చేశారు. ఆర్మీలో పనిచేశారు. సీనియర్ సిటిజన్ల మధ్య ప్రాజెక్ట్ మేనేజరుగా పనిచేసి విజ్ఞాపనా వీరునిగా నిలిచారు. ప్రార్థనలు పుస్తకరూపంలో ముద్రించారు. పరిశుద్ధాత్మ అగ్నితో రగిలే హృదయంగలవారు. ఎందరో స్వస్థతలు పొందారు. సమస్యలనుండి విడుదల పొందారు. అనేకుల అత్మీయాభివృద్ధికి తీవ్ర కృషి చేయు ప్రార్థనా యోధుడు. దేవుని సన్నిధిలో ఎక్కువ సమయాన్ని గడిపేవారు. గొప్ప కార్యాలు సాధిస్తారు. అనేక తరాలకు ఆశీర్వాదకరంగా నిలుస్తారు. ఆయన వ్రాసిన పుస్తం నుండి సాక్ష్యాన్ని సేకరించాము.

రాల్ఫ్‌గారి సాక్ష్యము :

నా పేరు రాల్ఫ్. నా భార్య పేరు ఆలీస్. నేను లాకావానాలో జన్మించాను. ఆ తర్వాత భార్యతో విలియమ్ విల్లీలో గడిపాను. బాల్యంలో ఆటల్లో ఆనందించు భాగ్యం లేని రీతిగా నాన్నగారితో షాపులో కష్టించేవాడిని. నా సోదరి మంచి విశ్వాసి. ఆమె నా కొరకెంతో ప్రయాసపడేది. నా రక్షణ కొరకు కన్నీటితో ప్రార్థించేది. క్రీస్తును నా రక్షకునిగా అంగీకరించువరకు ప్రార్థించింది. నా అంతరంగ పురుషుడు పరిశుద్ధాత్మ నింపుదలవల్ల చెప్పనశక్యమైన ఆనందంతో నిండి, ఆత్మీయ బాప్తీస్మ అనుభవాన్ని పొందాను. రక్షణాను భవానికి ముందుగా గంటకు 30 సెంటులు సంపాదించగా, ప్రభువు దయవల్ల రక్షణ పొందిన తర్వాత ఫోర్‌మెన్‌గా మంచి ఉద్యోగం పొందాను. దైవాశీర్వాదము వల్ల క్రొత్త ద్వారాలు తెరువబడ్డాయి. ఏనాడూ పని లేకుండా లేదు. చివరకు ప్రాజెక్టు మేనేజరుగా నన్ను దేవుడు దీవించారు. నా ఉద్యోగ ధర్మంలో కెమికల్ చెత్త ఉండే స్థలంలో నోటికి మాస్క్ వేసి పనిచేయవలసి వచ్చేది. నా సమీపంలో ఎవరూ లేరు. అద్భుతంగా దేవుడు నన్ను ఒకరోజు 25 అడుగులలోతులోనున్న ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో దేవుడే నన్ను లేపి నేలపై నిలిపారు. ఆర్మీ ఆఫీసులో పనిచేసే రోజుల్లో ఒకరోజు 35 టన్నుల చెర్రీలు సేకరించుయంత్రం వద్ద పనిచేయు సమయంలో, క్రేన్ వచ్చి ఆగింది. దగ్గరలో సహాయమెవరూ లేరు. రెండవసారి నన్ను ప్రభువే లేపి నిలిపారు. దేవునికే స్తుతి, స్తోత్రము. ఆ తర్వాత 1991లో నాకు గుండెపోటు సంభవించింది. నేను నిరంతరం ప్రార్థించే వ్యక్తిగానున్నందున దేవుని సన్నిధి చేరాను. వాక్యము ద్వారా ప్రభువే నన్ను బలపర్చారు.



యెహెజ్కేలు 36 : 26. "నూతన హృదయము మీకిచ్చెదను రాతి గుండె తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను"

దేవుని వాక్యం సజీవమై నాలో విశ్వాసాన్ని పెంచింది. డాక్టర్ల రిపోర్టు మంచిగా చేసిన దేవుని కృపనుబట్టి స్తుతించాను. నా స్వస్థత దేవుని అద్భుత క్రియ. ఆయన వాక్యము నిరర్థకము కానేరదు. దేవాలయములో నివసించుచు ప్రతి వ్యక్తిని దర్శించే దేవుడు మన హృదయ మందిరంలో నిలిచి ఉంటాడనేది నిత్య సత్యము.

నేను క్రీస్తును రక్షకునిగా స్వీకరించినది 1967 ఆగస్టు 12 వతేదీ. గత 23 సంవత్సరాలుగా ఎవంజిలికల్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘంలో సభ్యుడను. న్యూయార్క్‌లో నివసిస్తున్నాను. గత 20 సంవత్సరాలుగా విజ్ఞాపనా ప్రార్థనలు నిర్వహించు బాధ్యతని చ్చారు. ప్రతి మంగళవారం, శుక్రవారాలు ఈ ప్రార్థనలో పాల్గొంటాను. క్రీస్తు రక్తం ద్వారా, ఆ రక్త శక్తిద్వారా దేవుడు జరిగించు విజయాలను బట్టి స్తుతిస్తాను. మరలా 200 సంవత్సరము మార్చి 5వ తేదీ రాత్రి 8.30 గంటల వేళ నాకు మరలా గుండెపోటు వచ్చింది. అమెరికాలో 911 ఫోన్ ద్వారా మంచి వైద్య సదుపాయము అర్జంటుగా లభిస్తుంది. నేను అంబులెన్స్ సహాయంతో మిల్లర్ట్ సబర్‌బాన్ ఆస్పత్రి చేరాను. నలుగురు పాస్టర్లు విచ్చేసి ప్రార్థించుటనారంభించారు. దేవునికి నా పట్ల ప్రత్యేక ఉద్దేశ్యాలున్నాయి. మార్చి 10వ తేదీ మరొక ఆస్పత్రికి తరలించారు. నా గుండె నాళాలను సరిచేయాలని డాక్టరు మోరిస్‌గారు ప్రయత్నించి విఫలులయ్యారు. మార్చి 11వ తేదీ నన్ను ఆస్పత్రినుండి విడుదల చేశారు. మార్చి 18వ తేదీ రాత్రి 9 గంటలకు మరలా గుండె నొప్పి ఆరంభ మయింది. నాలుక క్రిందనుంచు నైట్రో గ్లిజరిన్ మాత్రలు మూడు వాడాను. నా మనస్సు దేవుని వాక్యంపై పూర్తిగా ఆనుకొని ఉంది. నాకు క్రొత్త హృదయాన్నిస్తానన్న దేవుని మాటపై పూర్తిగా ఆధారపడ్డాను. మే 11వ తేదీ మరొకసారి గుండె నొప్పి వచ్చింది. ఈసారి చాలా నొప్పి అధికంగా అనుభవించాను. ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ బ్లూమ్ గారు "నీ గుండె చాలా నీరసించిపోతుందండీ" అన్నారు. ఆతర్వాత బఫెలో ఆస్పత్రిలో ఎమర్జన్సీ

చికిత్సద్వారా గుండెలో రక్త నాళాలకు స్టంటు అమర్చారు. అది చాలా విజయవంతమగుట ప్రభుని కృప. డాక్టర్ మోరిస్‌గారి చికిత్స ద్వారా ప్రభువు నాకిచ్చిన వాగ్దానము ప్రకారము నూతన హృదయాన్నిచ్చారు. హల్లెలూయ. 2006 డిసెంబరు 31 నాటికి 89 సంవత్సరాల వయస్సుకు చేరాను. నేనెంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా వున్నాను. దేవుడు నా హృదయంలో నింపిన పరిశుద్ధాత్మ అగ్ని ఎన్నడూ ఆరిపోదు. నా సేవలో విరమణ అనేది లేదు. నా దేవుని నేను స్తుతిస్తాను. ఆయన నా తండ్రి, కుమార పరిశుద్ధాత్మల రూపంగా నమ్మకంగా ఆదరించు ఆదరణకర్తగానున్నారు.

ఆయన మనకు ప్రభువై యేసుక్రీస్తనే వనరుల ద్వారా ప్రేమజ్వాలను అత్యధిక శక్తితో పొంగిపొరలునట్లు ప్రతివ్యక్తిని అభిషేకంతో అలరించగలరని నమ్మాలి. క్రీస్తు రక్తము, సిలువ శక్తి మనలను విజేతలను చేస్తుంది. అదే శక్తి నిత్యత్వం కొరకు అనంత మైన ఆత్మీయ నింపుదలతో నిరంతరము నిండి మనలను నడిపిస్తుంది. నేను పరిచర్య చేస్తూ ప్రార్థించుచున్న వ్యక్తులంతా నీ జీవ గ్రంథంలో పేర్లు నిలిచేవరకు నన్ను విశ్రమించ నీయకు. నన్ను బ్రతికించు అని ప్రార్థిస్తున్నాను. ప్రతి వ్యక్తికి క్రీస్తు పునరుద్ధాన శక్తి ఆయన కార్చిన విలువైన రక్తమునుబట్టి సిలువను బట్టి, పరిశుద్ధాత్మాగ్ని అభిషేకము మీ అందరిపై ఉందుగాక. ఆమెన్.

**రాల్ఫ్‌గారి పరిచర్యలో మేలుపొందిన కొందరి సాక్ష్యానుభవాలు**

1. జో మరియు జోయిస్ భార్యాభర్తలుగా రాల్ఫ్‌గారి ప్రార్థనల ఫలితంగా కేన్సర్ నుండి సంపూర్ణ స్వస్థత పొందామనియు, ప్రత్యేక శాంతి, నెమ్మదిలో క్రీస్తును వెంబడిస్తు న్నామనియు ప్రార్థన ద్వారా స్వస్థత సాధ్యమని విశ్వసించారు.

2. క్రీస్తు ప్రేమ లోతుల్ని గ్రహించుటకు రాల్ఫ్‌గారి విజ్ఞాపనా ప్రార్థనలు చాలా శక్తివంత మైనవని సింధియా కోల్‌గారు తెలిపారు. ఆత్మీయతలో స్థిరపర్చినది ప్రార్థనయే. ఏ చోటనున్నను దేవుని సన్నిధి అనుభవించవచ్చునని ప్రార్థన ద్వారా గ్రహించానన్నారు. దేవుని ప్రేమలోనున్న వెచ్చని అనుభూతి అపురూపమైనది. ఇతర విశ్వాసులతో గల సహవాస బలం చాలా శక్తివంతమైనది, శాంతిని, ఆనందాన్నిస్తుందన్నారు.

3. మైఖేల్‌గారి అభిప్రాయంలో, రాల్ఫ్‌గారి ప్రార్థనలు చాలా ఆశీర్వాదకరంగా నిలిచాయి. దేవునికి అతి సన్నిహితంగా నిలుచుటకు సహకరిస్తున్నాయన్నారు.

(2 దినవృ 7 : 14) ప్రార్థన ద్వారా ఈ వాక్యము నాకు చాలా అర్థవంతంగా నిలిచి ఆశీర్వాదాన్నిచ్చిందన్నారు.

" నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ము తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గాలు విడిచిన యెడల ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును. విజ్ఞాపనా ప్రార్థనా శక్తిని బట్టి సైతాను తంత్రాలపై విజయాని ఓన పొందగలము. సైతానుద్వారా బలహీన మైన రోగులు స్వస్థత పొందుట, దేవుని ఉచిత ప్రేమ శ్రద్ధ గల సంరక్షణను బట్టి స్తుతి స్తున్నాను. దేవుడే సమస్త స్తుతికి ఆరాధనకు యోగ్యుడు. ఈ ఆత్మీయ యుద్ధంలో గొప్ప ప్రార్థనా వీరుడైన అంకుల్ రాల్ఫ్ గార్కి నా నిండు కృతజ్ఞతలు.

4. బిల్ మాటలో రాల్ఫ్‌గారిని గూర్చి మంచి సాక్ష్యం తెలిపారు. "నేను గత 14 సంవత్సరాలుగా దేవుని గూర్చిన విజ్ఞాపనా ప్రార్థనలకు విచ్చేస్తున్నాను. అనేకులకు లభించే ప్రార్థనా జవాబులను బట్టి చాలా ఆనందిస్తున్నాను. దేవునిలో అపజయం లేదు. అందరము కూడి ఆనందగానాలు చేస్తూ స్తుతించుట నాకిష్టం.



5. నోర్విన్ సాక్ష్యము : 2004లో ఒక సంవత్సరం రాల్ఫ్‌గారి ప్రార్థనలకు విచ్చేశాను. నా ఎడమ భాగం తుంటినొప్పి చాలా తీవ్రంగా వుండేది. అందరూ కలిసి చేసిన ప్రార్థనల ఫలితంగా నా నొప్పి పోయింది. డాక్టరు సరిచేశారు. ప్రభువు బాగు చేశారు. దేవునికే స్తుతి.

6. మేరీ గ్రేస్ గారు : అద్భుత దేవుని సన్నిధి ప్రార్థనలో అనుభవించాను. లోకాన్ని మరచి సందులో నిలిచి అవసరంలోనున్నవారికై గోజాడి చేసే ప్రార్థనలు శక్తిగలవి. దేవుని కృపాసనం ధైర్యంగా చేరే స్థలము విజ్ఞాపనా ప్రార్థనా స్థలమే.

(1తిమో 2 : 1-4) మన గృహాల్లో సంఘంలో దేశంలో ఉజ్జీవం జరిగించేది ప్రార్థన. జిమ్, రాల్ఫ్ అంకుల్ శక్తిగల ప్రార్థనలవల్ల నాలోనున్న సిగరెట్లు త్రాగే బలహీనత పోయింది. ఆత్మీయంగా తాజా ఉజ్జీవాన్ని ప్రేమను పొందాను. కలుషితమైన, దుఃఖపూరిత లోకంలో విజ్ఞాపనాపరులు కావాలి. లేవాలి. అనేకులు ఆత్మీయ మేలు పొందాలి. వందనాలు.

రాల్ఫ్ అంకుల్‌గారు అనేక అంశాలు తన పుస్తకంలో రచించారు. మన జీవితంలో ప్రాధాన్యతలేవి?

ప్రప్రథమంగా ఆయనకు క్రీస్తును రక్షకునిగా తెలుసుకొని స్వీకరించాలి. రక్షకా లెమ్ము, బాధలో వారిని రక్షించి స్వస్థపర్చు. దేవునిలో బలవంతతడవు కమ్ము. ఆత్మీయ అంతరంగ స్వస్థత. విజ్ఞాపనా ప్రార్థనలు, బిడ్డలకై ప్రార్థన. పవిత్రతగల ఆత్మద్వారా మొదటి ప్రేమను పొందగలము. పునరుద్ధాన శక్తిని పొందాలి.

సజీవయాగంగా మనలను సమర్పించుకోవాలి. నిత్యజీవము గురిగా చూడాలి. మనము దేవుని ప్రతినిధులముగా పోగొట్టుకున్న అనుభవాలు అందుకోవాలి. పర్వతాలు కదిలించే

విశ్వాసం కావాలి. సర్వాంగ కవచము నీకుందా? నీవు ఉపయోగిస్తున్నావా? సిలువను మోస్తూ నడుస్తున్నావా? ఆత్మద్వారా అబద్ధ ప్రవక్తలను దూరపర్చగలము. ఆత్మ ద్వారా విజేతలము కాగలము. నా సిలువను మోస్తూ నన్ను వెంబడిస్తున్నావా?

చదువరీ, నేను అంకుల్ పుస్తకము ద్వారా ఆత్మీయబలం పొందాను. వీరి సాక్ష్యము మనకు ఆదర్శం. నేనొక ప్రార్థనా సెల్ WWW. fbcts.org లో సభ్యునిగానుండుటకు స్ఫూర్తి అంకుల్‌గారే. అట్టి ధన్యత నీకు, నాకు దేవుడివ్వాలని ప్రార్థన. ఆమెన్.





# 43. స్వస్థతకన్నా మిన్నయైనది దేవుని కృప

**- డా॥ విజయసుధ**

"చూడుము గెత్సెమనే తోటలో నా ప్రభువు
పాపి నాకై విజ్ఞాపన చేసెడి ధ్వని వినబడుచున్నది" (లూకా 22 : 34).

ప్రభువు నామమున మీకు శుభములు. ఈ సాక్ష్యము మీకు ఆశీర్వాదం తేవాలని నా ఆశయము. మా నాన్నగారు డాక్టరుగా కరప అనే ఊరిలో తూర్పుగోదావరీ ప్రాంతంలో పనిచేశారు. పేరు డా. వి.ఎన్.రాజుగారు, శ్రీమతి ఎస్తేరు రాణి మా అమ్మ పేరు కలిగి చాలా భక్తిలో మమ్ములను పెంచారు. నేను వారి రెండవ అమ్మాయిని. నా 15వ ఏట క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. 1988, మే 13వ తేదీ నర్సాపూరులో యవ్వనస్తుల మీటింగులో రక్షణ పొందాను. పాటలు పాడుట నాకిష్టము. దేవుని నమ్మాక దేవుని పాటలే పాడసాగాను. నాకు విశాఖలో మెడికల్ కాలేజీలో సీటు లభించింది. సినిమా పాటలు, అన్ని పాటలూ పాడుటకు అలవాటయింది కానీ ఒక భక్తుని సందేశం విని మరలా నా తీయని గొంతును క్రీస్తుకై సమర్పించాను.

నేను డాక్టరు కోర్సులో నుండగానే రాజేంద్రబాబుగారితో వివాహం జరిగింది. బెంగుళూరులో ఇంజనీరుగా పనిచేస్తున్నాను. మాకు ఇద్దరు బిడ్డలున్నారు. ఎస్తేరు ప్రెయిసీ మరియు రాన్ శామ్యూల్. 2000వ సంవత్సరము తర్వాత నా జీవితం చాలా క్రొత్త మలుపు తిరిగింది. డాక్టరు కోర్సు పూర్తయిననాటికి కడుపు పైభాగంలో నొప్పి ఆరంభమయింది. 2002 జూలై నాటికి వాంతులు రూపంగా రక్తం పడేది. ఈ స్థితి చాలా చలనాన్ని కల్గించి డాక్టర్లంతా ఖంగారుపడ్డారు. రక్తసిక్తమయిన క్షణితి 10 సెం.మీ. సైజులో కనుగొన్నారు. డాక్టరు పాటిల్‌గారు చిన్న పిల్లవానివలె ఏడ్చారు. నా భర్తకు వ్యాధి తీవ్రత తెలిపారు. ఏడ్చుటవల్ల చాలా నీరసమయ్యాను. కేన్సరు వ్యాధితో అనేకులు మరణించుట గమనించిన నాకు ఆ వ్యాధి కల్గినందున ఆదరణ ఇచ్చేదాన్ని. నేను ఆదరణ కోరే స్థితికి చేరాను. (మీకా 7 : 7-11) ఆ దినాల్లో నేను యెహోవా కొరకు ఎదురుచూచెదను. ఆ వాక్యాలన్నీ నన్ను బలపర్చాయి. ఆ తర్వాత నాకు రక్తం ఎక్కించాలని డాక్టర్లు మాల్యా ఆస్పత్రికి తరలించారు. డాక్టరు గోపీనాథ్‌గారి ఆధ్వర్యాన ఐ.సి.యు.లో పెట్టారు. నా వద్ద తల్లిదండ్రులు లేరు. పిల్లలు చాలా చిన్నవారు. ప్రమాదకర మైన స్థితిలో కూడా నాలోనున్న ఆనందం నేటికీ తొలగిపోలేదు. నాకు ఆపరేషన్ చేసి తీసిన కణితి చాలా చెడిపోయిన స్థితిలోనున్నందున అది మరణానికి దారితీయవచ్చని

భావించారు. 24 రోజుల తర్వాత నేను ఇంటికి చేరాను. నా ఉద్యోగంలో తిరిగి చేరాను. దేవుని ప్రేమవల్ల ఆయన ప్రోత్సాహంవల్ల పాటలు రచించి, నా అనుభవాలన్నీ ఆ పాటల్లో పొందుపర్చాను. ఉద్యోగం మానేసి స్వంతంగా ఆస్పత్రి క్లినిక్ ఆరంభించి ఉచిత వైద్యం క్యాంపులు నిర్వహించసాగాను. 2005లో తిరిగి మా మాల్యా ఆస్పత్రి చేరాను. క్యాన్సరు తీవ్ర స్థితికి చేరినట్లుగను, కణితి ఏర్పడినట్లు డాక్టర్లు తెలిపారు. 10 రోజులు పరీక్షలు జరిపారు. నా జీవితముపట్ల దేవుని ఉద్దేశము గ్రహించుటకు ప్రార్థించసాగాను.

(2 పేతురు 1 : 13–18). దేవుడు నన్ను తన కృపలో గాయకురాలిగా వాడుకోగలరన్న ఆశావాదంతో ఆయన కృపలకు సాక్షిగా, సువార్త ప్రచారకురాలిగా నా అనుభవాల్ని చెప్పగలనన్న నిరీక్షణ కలిగింది. నావలె బాధలలోనున్నవారి పట్ల మరింత దయను, ప్రేమను చూపుట నా కర్తవ్యమని నాకు గ్రహింపు కలిగింది. నా పరిస్థితికి ఆపరేషన్ అవసరమని మా డాక్టర్లు చెప్పారు. నేను, మా నాన్న గారు డాక్టరు గనుక వద్దని భావించగా (యోబు 2 : 6)లో అతను నీ వశంలో ఉన్నాడు ముట్టవద్దని వుంది. ఆపరేషన్ చేయించుకోవాలని దేవుని చిత్తంగా గ్రహించి ఏ రకమైన అవరోధాలు రాకుండా దేవుడే కాపాడారు. కేన్సరుకు చికిత్స కీమోథెరఫీ ఆరంభించారు. చర్చి బృందము నా విశ్వాసం గూర్చి ఎన్నో విమర్శలు చేయసాగారు. నాకు బాధ కల్గింది. నేను పూర్తిగా 3 నెలలు వైద్యం చేయించుకొనే దినాల్లో నేనేమని నీగూర్చి సాక్షమివ్వగలను? నీవు ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త, అద్భుత వైద్యుడవే కదా!

(2 పేతురు 1 : 13–15) మరణము అందరికీ తప్పదు. నీతిమంతుల మరణం దేవునికి విలువైనదే.

నాకు దేవుడు చాలా విషయాలు బోధించారు. నా పట్ల దేవుని పిలుపు ఉంది. పాటల రూపంగా సాక్షిగా ఉండాలి. బాధల్లోనున్నవారిని ఆదరించాలి. నన్ను ఏయే స్థలాలకు నడిపిస్తారో అక్కడకు వెళ్ళగలను. ఆయన ఉచిత కృపను బట్టి ఆంధ్రప్రదేశ్, తమిళ ప్రాంతం కర్నాటకలలో సాక్ష్యము చెప్పాను. నా గూర్చి ఎవరెన్ని మాట్లాడినను నా సాక్ష్యము వివరించుట ఆపలేదు. 2006 జూన్‌లో 3 మీటింగులు నిర్వహించాను. మా పిన్ని నాకు వైద్యానికి సొమ్ము అందించి సహాయపడ్డారు. నేను మరింత శ్రమపొంది మరింతగా ఆత్మఫలాలు దీర్ఘశాంతము, ఓర్పు కనపర్చాలని నేర్పించారు. నాకెంతవరకు ఓర్పు అవసరమో తెల్పండని ప్రార్థించాను.

యోబు మాటలు జ్ఞాపకం చేశారు.

శ్రమపడువారు ధన్యులు. సైతానుతో దేవుని సంభాషణ వివరించారు.

2007 మే 27వ తేదీ అమలాపురం ప్రయాణంలో నా కుమారునితో సంభాషణ ఆరంభించి దేవునిలో నిరీక్షణ కలిగి వుండాలని నేర్పాను. ఆతర్వాత నాలో మరెన్నో కణితలున్నాయని ఆపరేషన్ చేయాలన్నారు. నేను హైదరాబాద్ వెళ్ళకముందుగానే నా సాక్ష్యాన్ని పాటల్ని రికార్డు చేసుకొని తిరిగి ఆస్పత్రిలో చేరాను.

నేను తిరిగి స్వస్థతతో ఇల్లు చేరగలనా? ప్రభువు నా వాక్యంద్వారా తిరిగి మాట్లా డారు. (2 థెస్స 1 : 3) నా బాధలో దేవుడు తోడుగానుంటానన్నారు. 2006 ఆగస్టులో ఆపరేషన్ పూర్తయింది. 15 రోజులు పేగులలో బాధవల్ల సైతాను బాధించింది. రక్తం క్రక్కుట, బలహీనత శరీరమంతా వ్యాపించింది. యోబు శ్రమలను ధ్యానించాలని ప్రభువు తెలిపారు. నా భర్త వాక్యం చదివి వినిపించారు. ఆరోజు రాత్రి కలను చూపించారు. నీటితొట్టి వద్ద నిలిచి, తర్వాత పడిపోతున్న నన్ను మా నాన్న ఆపారు. అట్లే 2 లేక 3 సార్లు పడిపోయిన నన్ను లేపారు. పెద్ద ఆకృతిగల వ్యక్తి శవంగా నన్ను తీసినట్లు చూడగా మా నాన్న ప్రార్థించారు. చావుపై జయమిస్తారు ప్రభువు అన్నారు. ఆతర్వాత స్పష్టంగా కోలుకొని ఇల్లు చేరాను. నా బిడ్డలిద్దరికీ ఒకవేళ నేను చనిపోతే జీవించుటకు ధైర్యం చెప్పి సిద్ధపర్చాను.

2007వ సంవత్సరంలో అనేక విచ్ఛిన్న కుటుంబాలు, గొడవలున్న కుటుంబాలకొరకు ప్రార్థించాలనే భారం ప్రభువిచ్చారు. ఎన్నో సమస్యల గూర్చి ప్రభువు నాకు స్పష్టంగా బయలుపర్చేవారు. యవ్వనస్తుల వివిధ సమస్యలలో నిర్ణయాలు చేసుకొనుటకు ప్రేమతో ప్రోత్సాహాన్నిచ్చి కౌన్సిల్ చేసేదాన్ని. శ్రమల కాలంలో క్రీస్తు గెత్సెమనెలో పడిన శారీరక బాధలన్నీ తెలియపర్చేవారు. ఎన్నో ప్రాంతాలలో మీ వెలుగులు నిలిచినందున చాలా బాధలోనున్నాను. వాంతులయ్యేవి ప్రభువు కృపకొరకు వేచియున్నాను. గెత్సెమనె బాధను తలస్తూ నా బాధను భరించాను.

నేనిపుడు కేన్సరు రోగినని చెప్తేగాని ఎవరికీ తెలియదు. డాక్టర్లు నేను బ్రతుకుట అసాధ్యమన్నారు కానీ నేడు నేను సజీవంగా నిలిచి ఆయన కృపలన్నీ ప్రచురించు ధన్యతనిస్తున్నారు. నాకీనాడు మరణమంటే భయంలేదు. గాఢాంధకారపు లోయలో, మరణ ఛాయలలోనుండి సంరక్షించువాడు నా రక్షకుడు. ఆయన సన్నిధిలో నేనుండగా నా ప్రతి బాష్పబిందువును తుడిచివేయగల గొప్ప ప్రేమమయుని నేను నమ్మి వెంబడిస్తు న్నాను. నా జీవితంలో నేనెన్నడూ సిగ్గుపడి దుఃఖపడే రోజు రాదు. నేను బ్రతికినను మరణించిననూ దేవుని ప్రియ బిడ్డగానే నిలుస్తాను. నా సాక్ష్యాన్ని చదివే మీరు నా పరిస్థితిని బట్టి ఒక డాక్టరుగా, రోగిగా, పసిబిడ్డల తల్లిగా నా బాధను చూసి బాధపడ వచ్చు. కానీ ఈ క్షణంలో నేను ప్రభువును విశ్వసించుటనుబట్టి ఆనందంగా ఉన్నాను. నా విచారమైన పడకమీదనుండి దేవుని సంపూర్ణ చిత్తాన్ని నెరవేర్చగలను. నా జీవితాన్ని అర్థవంతంగా రూపొందించు నేర్పరి క్రీస్తే. చదువరీ, చాలా

ఓర్పుతో నా కష్టాలన్నీ నా సాక్ష్యంలో చదువుచున్నందుకు నా నిండు కృతజ్ఞత. ఏ పరిస్థితుల్లోనూ కృంగిపోరాదు. తల పైకెత్తి క్రీస్తు శ్రమలు ధ్యానించండి. ఆయన నిండైన ప్రేమను గుర్తించండి. ఆయన ఇచ్చు సందేశాన్ని మెల్లని స్వరాన్ని వినుటకు తపించండి. మీరు కోరిన జవాబు మీకు నా ప్రభువు ఇస్తారు. క్రొత్త తలాంతులనిచ్చి కష్టాల వెనుక ఆయన చిత్తాన్ని సుస్పష్టంగా తెలిసి గంభీర సాక్ష్యాన్ని మీ నుండి అందుకుంటారు. అనేకులకు ధైర్యాన్ని, ఆనందాన్ని, సమస్యలలో పరిష్కారాన్ని తెలిపే గొప్ప విశ్వాసిగా నావలె మమ్ములను నిలిపి దీవిస్తారు. నా స్వానుభవం మీకు క్రొత్త విశ్వాసాన్నందిస్తుందని నా దేవుని ప్రార్థిస్తున్నాను.

చివరిగా నా హృదయాంతరంగాల్లోనున్న ప్రార్థనా భారాన్ని మీతో పంచుకోవాలని నా ఆశ.

1. చదువరీ మొదటిగా క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరించిన మారు మనస్సు అనుభవం నీకుందా? ఆయన ప్రేమను పూర్తిగా రుచి చూడగల్గావా?

2. నీ బిడ్డలను క్రీస్తును ఆరాధించుచూ వాక్యములు కంఠస్థము చేయించే సంఘా నికి పంపాలి. ఆ వాక్యం వారి హృదయంలో నిలిచి భావి జీవితంలో పాపం నుండి వారి తప్పించి సంరక్షిస్తుంది. జీవితం జయ జీవితంతో నడిపిస్తుంది.

3. నీ సమయము, సంపద, తలాంతులని సంపూర్ణంగా దేవునికే సమర్పించాలి. దేవుని సేవకు అంకితం కావాలి. ఆయనను ఘనపర్చుటకు ఆశించాలి. అప్పుడు నీకు ఘనత ప్రాప్తిస్తుంది. ఒకవేళ సామాన్య ఉద్యోగిగా వుండి నీవు పని చేయు స్థలాల్లో నీవు నమ్మకంగా జీవిస్తూ, నీ సాక్ష్యాన్ని తెలియపరుస్తూ వెలుగుగా చీకటి లోకంలో నిలవాలి. నీ సత్ప్రవర్తనా అనే సుగంధాన్ని విరజిమ్మాలి.


4. నీకు శ్రమలు, శోధనలు చివరకు స్వకీయుల ఎడబాటు మరణము సంభవించి నను, నీవు దేవుని బిడ్డవని మరువరాదు. నీవు ఒంటరివి ఎన్నడూ కాదు. నిన్ను విడువను. విడబాయను. నీకు నేను తోడైయుంటాను. భయపడకుమని 366 సార్లు నీకొరకై బైబిలులో వాగ్దానాలున్నాయని మరువకు.

5. ఎవరైనా బాధలోనున్నప్పుడు చెడు విమర్శలుగానీ, సూటిపోటి మాటలతో ఇతరులను బాధించుట తగదు. ఇతరులను ఆదరించుట తెలుసుకో. మనలను ఆదరిం చుటకు మనకు దేవుడున్నాడు. సమయోచిత సహాయము చేయగల సమర్థుడు మన క్రీస్తే.

6. కొన్నిసార్లు శ్రమానుభవాలన్నీ దేవుడు మనల్ని ఆయనను మహిమపరుచుటకు నేర్పించే సాధనాలు. బాధల్లో క్రీస్తును నిందించి, పాపపడరాదు. శ్రమలద్వారా దేవుడు తన ప్రత్యేక చిత్తాన్ని బయలుపర్చగలరు.



7. జీవిత సమస్యలన్నిటికీ క్రీస్తు పునరుద్ధాన శక్తిని ఆశ్రయించుట మరువరాదు. ప్రభూ, నీ మాట నా నోట పాడనా, ప్రభూ, నీ మాట నా బ్రతుకు బాటగా ప్రకటింతునయ్యా నీ సిలువ వార్త, నా ప్రాణమున్నంతవరకు నిన్నే సేవిస్తాను. ఈ పాట మనమంతా పాడాలని నా ప్రార్థన. ఆమెన్.




# 44. దారుణ హింసలలో దేవుని దాసులం

**- శ్రీమతి లలాని**

పరిచయము :

(మత్తయి 5 : 10) ‘‘నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు. పరలోక రాజ్యము వారిది”

నా పేరు లలాని. నా భర్త లియెనిల్ గారు బౌద్ధమతానికి చెందినవారు. బుద్ధుని గూర్చి ప్రచారం చేసేప్రీస్టుగా జీవించేవారు. శ్రీలంక (సింహళము) ఉత్తర ప్రాంతంలో నివసిస్తూ బౌద్ధమతంపై ప్రీతిగా సేవ చేయాలనే తపనతో ఉండేవారు. నా భర్తకు డచ్ దేశపు మిషనరీగారి పరిచయము కలిగినది. వాండర్ వూర్ట్ గారు తన పరిచర్యలో కరపత్రాలు దేవుని సువార్త యిమిడిన సత్యాల పత్రికలు పంచాలని, విశ్వాసులతో పాటలు పాడి స్తుతించి ఆరాధించి క్రీస్తును సేవించి తరించాలని ఆశతోనుండేవారు. ఆయన పంచిన కరపత్రం సరిగ్గా సూటిగా బౌద్ధమత పూజారి కాళ్ళను తాగింది. సువార్త సేవలో కరపత్రాలు పంచు పరిచర్యలోనున్న పాస్టరుగారు సైకిలుపై ప్రయాణిస్తూ వ్యక్తులపై విసిరాడు. అదే మంచి నేలపై పడిన విత్తనమై నూరంతలుగా ఫలించింది.

ఆ సమయంలో పరధ్యానంగా వెళ్తూ లియోనెల్ ఒక కరపత్రాన్ని అందుకున్నాడు. ఒక చేత్తో సిగరెట్టు త్రాగుచూ, మరొక చేత్తో కరపత్రం అందుకొని ఇల్లు చేరి తాపీగా చదవాలని ఆశించి క్రైస్తవ మతమునకు సంబంధించిందని తలంచి ప్రక్కన పెట్టేశాడు. కాసేపటికి రెండవ సిగరెట్టు అందుకున్నా ఎందుకనో మరొకసారి కరపత్రాన్ని పూర్తిగా చదవాలనే ఆశ కల్గింది. దైవ వాక్యము రెండంచులు గల ఖడ్గం. వాక్యము వెలుగై చీకట్లో ప్రకాశిస్తుంది. బండవలె కఠిన హృదయుల గుండెల్ని కదిలించు సుత్తి వంటిది. కఠిన హృదయులను సాత్వీకులను చేయగలదు. మంచి క్రీస్తు అనుచరులుగా మార్చగలదు. పాపమును ఎట్లు జయించాలో బోధించే విషయాలు ఆయనను ఆకర్షిం చాయి. దేవుడు శక్తిమంతుడు, పాప విముక్తి చేయు రక్షకునిగా నిలిచారని అర్థమైంది. తెలుసుకున్న సత్యాలన్నీ క్రీస్తును తెలుసుకోవాలన్న కలవరం కల్గించాయి. కరపత్రంపైనున్న పాస్టరు అడ్రస్ తీసుకుని ఉత్తరము వ్రాశాడు. చాలా విషయాలలో వాదించుటకు ఫోను చేయగా “బాబూ, నీవే స్వయంగా ఆ దేవునితో ప్రార్థనద్వారా మాట్లాడు” అని తెలిపాడు. చేసేదేమీ లేక తనకు తెలిసిన విధానంలో మౌనంగా ప్రార్థించాడు.

“దేవా, నీవు వాస్తవంగా నిజ దేవుడవైతే నిన్ను నీవు స్పష్టంగా కనపరచుకోవాలి. నిన్ను తెలుసుకోవాలని ఆశ ఉంది” అన్నాడు. ఈ మాటల్ని ఉచ్ఛరించగానే వింత శాంతి అలుముకుంది. సిగరెట్టు త్రాగాలన్న ఆశ సమసిపోయింది. బౌద్ధమత వస్త్రాలన్నీ వేసుకొనే వున్నాడు. బౌద్ధమతంలో ఒక కోర్సుకై పరీక్ష వ్రాయాలని సిద్ధపడియుండగా, అయిష్టం కలిగి పరీక్ష వ్రాయుటకు విరమించాడు. క్రీస్తును వెంబడిస్తే అన్యమతాన్ని స్వీకరించగా శ్రమలుంటాయి, నిందలు వస్తాయి. ప్రతి దినము సిలువ ఎత్తుకొనుట సామాన్యం కాదు. బైబిలు కాలేజీలో చేరి క్రీస్తును గూర్చిఎక్కువ తెలుసుకోవాలని క్రీస్తును గూర్చిన సత్యాలు అందరకూ బోధించాలని తలంచాడు. 1,50,000 మంది జనాభాగల శ్రీలంకలో ఒక ప్రాంతంలో సైకిల్‌పై ప్రయాణించి సేవ చేయాలని ఆశించి, సమయానికి భోజనం లేక, ఒంటరిగా సేవకై నిలిచాడు. దేవుని సంకల్పంతో లలాని అనే నన్ను వివాహం చేసుకొనుట దేవుని చిత్తమని మేమిద్దరమూ సంపూర్ణంగా గ్రహించాము.



## లలాని స్వీయ కథ

నా తండ్రి గొప్ప పోలీసు ఆఫీసరు. ఉద్యోగరీత్యా బదిలీలు తప్పేవి కాదు. శ్రీలంకలో దక్షిణ ప్రాంతం చేరారు. డాక్టరు చదవాలని ఆశించాను. సరియైన ఆర్థిక సహాయము లేక చిన్న చదువుతో చిన్న ఉద్యోగములో స్థిరపడ్డాను. దేవుడు నాకు చాలా అన్యాయము చేశాడని తలపోసేదాన్ని. మేము వెళ్ళే అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చికి వచ్చే పాస్టరుగారు సువార్త చాలా శక్తితో అందించేవారు. నా భవిష్యత్తు ఆందోళనతో నుండుటచే నేను భక్తివైపు మరలి ఆసక్తిగా వాక్యాన్ని వినసాగాను. మా ప్రాంతంలో కన్యక వివాహమునకు కట్నాలు చాలా చెల్లించాలి. దేవుడేదైనా దారి చూపించి నా వివాహం జరిగిస్తారని ఆశించాను. విజ్ఞాపన ప్రార్థనలు జరిగాయి. తనకు కాబోయే భర్త తనను కోరుకొని ముందుకు వస్తాడని స్నేహితులు చెప్పగా నేనుకూడా నమ్మాను. అనుకోని రీతిగా ఒక ప్రార్థనా సమావేశం ముగియగానే నా తండ్రి మరణించాడు. అంత్యక్రియలలో నా తండ్రిని సమాధి పెట్టెలోనుంచి ముందు గదిలోనుంచాము. మమ్ములను ఆదరించడా నికి వచ్చినవారిలో ఒక యవ్వనస్తుని క్రొత్తగా చూశాను. ఆయనే లియోనెల్. ఆ తర్వాత మమ్ములను ఆదరించాలని మరొకసారి మా ఇల్లు దర్శించారు. లలాని గూర్చి ఆత్మీయంగా బలపర్చిన డచ్ పాస్టరుగారి ద్వారా ఆయన నన్ను వివాహం చేసుకోవాలనే ఇష్టత తెలియచేశారు. అంతేకాదు ఉపవాస ప్రార్థనద్వారా దేవుని సమయానికి కనిపెట్టు గొప్ప విశ్వాసి గనుక నాకు కూడా ఆనందం కలిగింది. లియోనెల్‌గారు స్వయంగా ఒక చిన్న సంఘాన్ని ఆరంభించారు. 1984వ సంవత్సరంలో ఆరంభించిన ఆరాధనలకు అతి కష్టముమీద ఆత్మలు చేరేవారు. ఒక్కొక్క ఆత్మను వ్యక్తిగతంగా బలపర్చేవారు. క్రమంగా 30 మంది చేరారు. ఈ క్రైస్తవ



మతాన్ని వ్యతిరేకిస్తూ వారందర్నీ చంపుతామని బెదిరించారు.

**బాధల్ని ఎదుర్కొన్న లలాని వివాహం :**

1986లో నా ప్రార్థనా ఫలితంగా మా వివాహము జరిగింది. మా ఇద్దరి ఆత్మీయ పరిపక్వతను బట్టి చాలా అన్యోన్యంగా జీవిస్తూ సంఘాన్ని సంరక్షిస్తున్న రోజుల్లో మాకొక అందమైన బాబు పుట్టాడు. నా భర్తకు సేవపై అంకితభావముండేది. ఆత్మల సంపాదనే ధ్యేయంగా ఉండేది. చాలా దూరాలు ప్రయాణం చేసేవాడు. ప్రతి ఇంటికి వెళ్ళి వ్యక్తిగతంగా సువార్త అందించి ఆదరిస్తూ హెచ్చరించేవాడు. స్వయంగా నా ఇంటికి ఆహ్వానించి ఆసక్తిగా క్రీస్తు ప్రేమను వివరించేవాడు. చాలాసార్లు అతి త్వరలో నేను నా ప్రభువును చేరతానేమో అనేవాడు. ఆ ప్రశ్నకు జవాబుగా ఆ రీతిగా జరిగితే దేవుడే తగిన మనో బలాన్ని, సహనాన్ని భరించే శక్తినివ్వాలి అని తలంచేదాన్ని. ఈ సంభాషణ జరిగిన మరుసటి రోజు ఉపవాస ప్రార్థనలు సంఘస్తులతో నిర్వహించాము. అప్పట్లో నా బాబు వయస్సు 11 నెలలు మాత్రమే. నా భర్త మాట నిజమయింది.

**హత్య జరుగుట, ఒంటరి జీవితం**

అది నా జీవితంలో తీరని విషాదం ఆవరించిన రోజు. 1988 మార్చి 25 శుక్రవారం మా జీవితాలను కన్నీటిమయం చేసింది. ఆ శుక్రవారం నేను నా భర్త ఎంతో ఆనందంగా భోజనం ముగించిన సమయంలో ఎవరో మా ఇల్లు చేరారు. నా భర్త బయటకువెళ్ళి చూశాడు. నేను నా బిడ్డతో లోపల ఉన్నాను. బాబును చేతుల్లోకి తీసుకొని త్వరపడి తలుపు యొద్దకు చేరాను. ఒక్క క్షణం తుపాకీ శబ్దం నా చెవుల్ని తాకింది. ఇద్దరు ఆగంతకులు కత్తులు తుపాకీలతో మా ముందు నిలబడ్డారు. నా భర్తవైపు చూసేసరికి ఆయన ముఖం సగమే ఉంది. తుపాకీ తూట్లకు ముఖం తెగిపోయి చెదిరి పోయింది. నా పసిబిడ్డను కొంగుతో దాచుకున్నాను. నా భర్త మరణించేవరకూ పదే పదే తూటాలు పేల్చగా కొందరు గుండెల్లో పొడిచారు. మరణించేవరకూ వెంటాడదలచారు. నేను చేసిన ప్రార్థనలన్నీ వృధా అయ్యాయా అని భావించాను. కారు చీకట్లు ముసిరాయి. రక్తపుమడుగులో రూపులేని ముఖంతోనున్న భర్తను చూస్తూ బిగ్గరగా అరిచాను. ఎవరైనా వచ్చి నా భర్తను రక్షించగలరా? సహాయ పడగలరా అని అరిచాను. దగ్గరున్నవారంతా బెదిరిపోయి భయంగా పారిపోయారు.

ఆ సమయంలో ధైర్యంగల, ప్రేమ గల ఒక వృద్ధ స్త్రీ నాకు సమీపించగా, "అమ్మా నా పసిపాపను సంరక్షిస్తూ ఉండగలవా? నా భర్త బ్రతికి ఉన్నాడా లేదా ఏం చెయ్యాలో చూసుకోవాలమ్మా" అంటూ బిడ్డను ఆమె చేతుల్లో వదలి పరుగెత్తాను. పాస్టరుగారికి తుపాకీ గుండ్లు తగిలాయి. సహాయపడగలరా? అని అడిగాను. మరొక స్త్రీ కూడా నన్ను చేరగా నా భర్తను ఇద్దరమూ మోసి వ్యానులో పెట్టాము. నా భర్తకు స్పృహలేదు. నా ఒడిలో ఆస్పత్రికి తరలించే సమయంలో ఒక్క మాట కూడా మాట్లాడకుండా ప్రభువు చెంతకు చేరారు. నా భర్త శవాన్ని దుఃఖంతో ఇల్లు చేర్చాను. నా భర్త మృతదేహం ముందు ఒక నిబంధన ప్రార్థన చేశాను.

"ప్రభూ, ఈ పరిస్థితికి కారణం తెలీదు. నీ సేవ చేయుట నేను ఆపను. నా భర్త ఆరంభించిన సేవ కొనసాగించే కృపనీయండి. పరిశుద్ధాత్మ నాతోవున్నాడని గ్రహించాను. ఎందరో భక్తుల జీవిత గాథలు చదువుటనారంభించాను. చైనాలో సేవ చేసిన హడ్సన్ టైలర్‌గారి ఆదర్శము నాకు నచ్చింది. శ్రమలో ధైర్యంగా ఉండుట నాకు స్ఫూర్తినిచ్చింది.

ఒరిస్సాలో భక్తుని హత్య బిడ్డలుతో కలిసి మంటల్లో దహించబడిన గ్రెహం స్టెయిన్స్ గారి భార్య క్షమనా ముందు నిలిచింది. నా భర్త మరణం ముందు సన్నని గొంతుతో చేసిన ప్రార్థన నేను వినలేదు. నాలో వ్యాన్‌లో నిలిచిన స్త్రీ చెప్పిన మాట "అమ్మా, నీ భర్త చివరిగా చేసిన ప్రార్థన, ప్రభూ, వీరేమి చేశారో వారికి గ్రహింపు లేదు. క్షమించు" అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘ అధికారులు నా బాధ్యతను నా బిడ్డ బాధ్యతను స్వీకరించారు. శత్రువులు లేని క్షమకరమైన స్థలంలో మేము బ్రతకాలని ఆశించారు. చాలామంది ప్రశ్నించేవారు. "దేవుడు నీకు వైదవ్యాన్నిచ్చారు. నీకు బాధ లేదా?"

దేవుని నిందించరాదు. నా పట్ల దేవుని చిత్తము ఈ రీతిగా నెరవేరాలని ఉంది. యోబువలె నేను నిలుస్తాను. ఆయననే ప్రేమించి సేవిస్తానని తెలిపాను. నేటికీ నా భర్త మరణించి 12 సంవత్సరాలయింది. హింసకు అంతం లేదు. నేను ఎన్నో ఇళ్ళు మారవలసి వచ్చేది. సంఘం నేను వదులుకోవాలని లేదు. ఎన్నో బెదిరింపు ఉత్తరాలు వచ్చేవి. నన్ను కూడా చంపుతామనేవారు. నా ఇల్లు ఒకసారి తగులబెట్టారు. చాలాసార్లు నా ఇంటి చుట్టూ దట్టమైన వెలుగు ఆవరించియుండుట అనేకులు సాక్షమిచ్చేవారు. నేను అధి కంగా ప్రేమించి సేవించు నా ప్రభువే ఒంటరితనంలో నాకు తోడుగా, అండగా వెలుగునా యిమ్మానుయేలుగా నిలిచి ధైర్యమిస్తున్నారు. హల్లెలూయ. నా భర్త ఆశయా లన్నీ నా గుండెల్లో నిలుపుకొని క్రొత్త అద్భుతంగా సేవ చేస్తూ సాగిపోతున్నాను. ఎన్నో స్వస్థతలు జరుగుతున్నాయి. ఆర్థికంగా నాకు అధిక సొమ్ము లేదు. నేనెవరితో చెప్పుకోలేదు. స్త్రీ సంక్షేమ ఉద్యమాలు ముందుకు వచ్చి నాకు ఇల్లు సమకూర్చుటలో సహాయపడ్డారు.

దీనిని వ్యతిరేకిస్తూ 1990లో పై కప్పుగా నా ఇల్లు పూర్తి అవుతుండగా రేడికల్‌వారు మూడు బాంబులతో కూల్చాలని అమర్చగా అప్పటికే రెండు బాంబులు పేలాయి. చాలా నష్టం కల్గింది. పోలీసువారి సహకారంతో మూడవ బాంబును కాల్చుట ఆపగలిగారు. దేవుని

ప్రార్థించి మౌనం వహిచాను. గోజాడి ప్రార్థించిన విధవరాలి ప్రార్థన ఆలకించిన దేవుడు నా పట్ల కనికరించారు. 2001లో నా ఇల్లు తిరిగి పూర్తయింది. ఎవరూ ఎదురుగా రాలేదు. ఆ ఫలభరితమైన ప్రార్థనా ఫలితంగా సంఘాలు విస్తరించాయి. వేయి పైగా విశ్వాసులు నా సేవలో క్రీస్తును వెంబడించే గొప్ప భాగ్యమిచ్చారు. క్రీస్తును ప్రేమిస్తూ సాగిపోతున్నాను. నా జీవితం వివాహం ప్రభువు చిత్తంతో జరిగినా భర్త హత సాక్షిగా, యవ్వనంలో విధవనై బిడ్డను పోషిస్తూ, సవాళ్ళు ఎదుర్కొంటూ ఆత్మల పొలంలో సేవ చేయు ధన్యతనిచ్చిన క్రీస్తు నాకు గురువు. నా జీవితం ఇతరులకు ఆత్మీయ ఆశీర్వాదాలనందించుట నాకు ఆనందం కల్గిస్తుంది. నా భర్త వంటి అపురూప దైవ సేవకులు కారు చీకట్లో ప్రకాశాన్నిస్తూ ఎడారులను సస్యశ్యామలం చేయు సహకారులై అసహాయులకు శాంతి, స్వస్థత, ఆత్మీయ స్థైర్యాన్ని అందించగలరు. నేనీ గొప్ప సాక్షిగా నుండుటకు స్ఫూర్తినిచ్చిన ప్రభువు ప్రేమ, నా భర్త సహకారం ప్రభువిచ్చిన బహుమతులే.

చదువరీ, క్రీస్తు కొరకు సాక్షిగా సాగిపోగలవా? సాగిరా. బీడుభూములధికంగా చూచిన నీవు యేసును వారికి చూపించు. ప్రేమ వార్తను చాటించు. అట్టి ధన్యత మనకు కావాలి. అదే నా ప్రార్థన. ఆమెన్.



# 45. విభిన్నమతాలను ఏకంచేసి నేనే రక్షకుడనని తెల్పిన క్రీస్తు స్తుతిప్రాయము



**-శ్రీమతి రెబ్బక్కా జాన్‌సన్, అమెరికా**

నహుం 1 : 15 : "సువార్త ప్రకటించు సమాధాన వర్తమానము తెలియజేయు వారి పాదములు పర్వతముల మీద కనబడుచున్నవి." నా అసలు పేరు వేదవల్లి. మేము బంగారు పనులు కులవృత్తి చేయువారము. అద్భుతంగా క్రీస్తును నా భర్త ద్వారా పరిచయము చేసుకొని అంతులేని తపనలో క్రీస్తు పరిచర్య సాగించు ధన్యత నేడు మాకిచ్చారు.

విగ్రహారాధన కట్ల నుండి దేవుడే నన్ను ఆయన చిత్తంలో ఎన్నుకొన్నారు. అబ్రహాము చేసిన పని, ఆయన విశ్వాసం నాకందించారు. ఏదో ఒకరోజు నేలసాగు చేసి విత్తనము విత్తితే కొన్ని రోజులకు లోపలినుండి మొలక వస్తుంది. నాలో గొప్ప జీవాన్ని విత్తి గొప్ప సేవనే పంటనిచ్చారు. బాల్యంలో మా యింటికి వచ్చి క్రీస్తు గురించి సువార్త చెప్పిన మళయాళీ కుటుంబము మాటలన్నీ మా అమ్మానాన్నలు నిర్లక్ష్యం చేశారు. కానీ దాని ఫలితం నేను విశ్వాసినయ్యాను. నా తల్లిదండ్రులకు క్రైస్తవులంటే మంచి అభిప్రాయం లేదు. మతాన్ని మార్చివేయగలరనే భయం. "మీరు స్నేహితులుగా ఉండండి. అంతే" అని దూరంగా ఉంచేవారు. హిందూ మతాచారాలలో అతి బలమైన కాళీ పూజలు చేసేదాన్ని. పౌర్ణమినాడు ఉదయం ఆరంభించి రాత్రివరకు పూజలు చేసేవారము. లలితా సహస్రనామము మహాగణ పతి పూజలు దీక్షలలో ప్రత్యేక పూజా మందిరముండేది. నా తల్లిదండ్రులకు మేము ఏడుమంది సంతానము. నేను నాల్గవ అమ్మాయిని. 1989 సంవత్సరములో ఉద్యోగరీత్యా తిరుచి వెళ్ళాము. అక్కడ 60 సంవత్సరముల వయస్సులో చేసే వేరొక షష్టిపూర్తి ముగించాము. సరిగ్గా నెలరోజుల తర్వాత మా అమ్మకు గుండెజబ్బు వచ్చి మరణించారు. నాకు ఉన్నత విద్య చెప్పించగా నేను ఉద్యోగిగా నిలిచాను. బి.యస్.సి., పి.జి., డి.సి.ఎ., ఎం.ఎ., ఎం.ఇ.డి. చదువులో కంప్యూటరు టీచరుగా నిలిచాను. నా బాల్యం నుండి క్రైస్తవ సంస్థలలో చదువుటను బట్టి క్రీస్తు గురించి కొంచెము అవగాహన ఉంది. మా అన్నయ్యలు ముగ్గురు వివాహం చేసుకొని బాధ్యత లన్నీ నాకు విడిచిపెట్టారు. నాకు చెల్లెళ్ళ బాధ్యత మీద పడింది. నాన్న కూడా మరణిం చారు. ఒంటరి స్థితి. యవ్వనస్తులముగా వివాహం లేని స్థితిలో పోరాటం ఎదుర్కొన్నాను. ఒక ప్రక్క ఉద్యోగము మరొకప్రక్క ప్రైవేట్లు ద్వారా డబ్బు సంపాదించాను.

2. నా కాబోయే భర్త పరిచయము : నేను కంప్యూటరు టీచరుగా పనిచేసేసంస్థలో నాతో

పనిచేసే ఒక కాథలిక్ క్రైస్తవ యువకుడు రాజన్ గారితో పరిచయం కల్గింది. రాజన్‌గారి బాల్యంలో క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించి కాథలిక్ ఫాదర్‌గా అవివాహి తునిగా ఉండదలచారట. తన స్నేహితుడు హిందూమతం నుండి క్రీస్తును స్వీకరించి గొప్ప విశ్వాసిగా యిచ్చిన సాక్ష్యం, క్రీస్తును పోలిన జీవితం గమనించారు. ఒకప్పుడు విరక్తి భావంతో నున్నపుడే దేవుని శక్తి తాకింది. రాజన్‌గారు మంచి విశ్వాసిగా మారి పోయి నన్ను కూడా క్రీస్తును నమ్మాలని హెచ్చరించేవారు. నేను హిందూ మతగ్రంథాలు కాళికాదేవి పొత్తములను చదువుకొనేదాన్ని. రాజన్‌గారి మాటలు నచ్చేవి కావు. నా పదిమంది దేవుళ్లతో పాటు యేసు కూడ ఒక్కరేనని నమ్మాను. రాజన్‌గారి భక్తి జీవిత ప్రభావము సుగంధముగా నన్ను అతిగా ఆకర్షించింది. వింత ఆనందంకల్గింది. పూజలు మాని వేసి క్రీస్తు బోధల్ని వినుటకాసక్తి చూపాను. నా మార్పు జీవితాన్ని బట్టి నా స్వకీయులంతా చాల హేళన చేసేవారు. బాల్యంలో మా నాన్న నాకు జాతకము చూపిస్తే, నేను అవివాహితగానే ఉంటానన్నారు. నాకా విషయం దాచిపెట్టారు. నా దగ్గర విద్య నేర్చుకునే ముస్లిం కుర్రాడు నా భవిష్యత్తు గూర్చి ప్రవచనం తెల్పాడు. "వీరి ముత్తాత చేసిన పాప ఫలితంగా యీ శాపం కల్గిందని తెల్పారు." ఆయన చేసిన పాపం ఏదనగా బంగారం ఎవరి దగ్గరనుండి తీసుకొని తిరిగి యివ్వక మోసం చేశారు. దానికి ప్రాయశ్చిత్తంగా 65 కిలోల బంగారము దానం చేస్తే పాప విముక్తి కలదన్నారు.

వివాహము – దేవుని పిలుపు : నాకు నాతో పనిచేసే రాజన్ గారితో 1991 నుండి పరిచయం ఉంది. ఆయనకు నన్ను వివాహం చేసుకోవాలనే కోరిక కల్గింది. నాకు తల్లిదండ్రులు లేరు. అన్నయ్యలతో చెప్పాను. "వేదవల్లీ, దేవుని వాక్కు మారనిది. మూడు స్పష్టమైన నిదర్శనలు ద్వారా నీవే నా భార్యవని నాకు ప్రార్థన ద్వారా నమ్మకము కల్గాలి. కనిపెట్టి ప్రార్థించుదాము." అన్నారు.

1. మొదటి నిదర్శన సాక్ష్యము : రాజన్ జాన్‌సన్ గారి బంధువులకు ఒక దర్శనంలో వారి వివాహము రెబ్బక్క అనే అమ్మాయితో దేవుడే ఏర్పాటు చేశారనియు, యిది దేవుని చిత్తమనియ 4 పేజీలు ప్రవచనం వ్రాసి బైబిలులో దాచి భద్రపరిచారు. నాకీసంగతి రాజణ ్గారు చెప్పలేదు.

వెనువెంటనే రెండవ దర్శనము కల్గింది. నా పేరున వ్రాసిన ప్రవచనం గూర్చి ఆమెకు చెప్పాలి. దేవుని చిత్తమయితే రెబ్బక్కా కోడలు కావాలి. రెండవ నిదర్శనముగా నా భర్తకు వచ్చిన మొదటి జీతంలో చక్కని బంగారు గొలుసు చేయించి, లాకెట్టు నుంచి దానిలో "Jesus F G R" అని వ్రాసారు. యేసు ఓరిజిరీశి గా ఉండాలి. "G" అనగా నాన్న అమ్మకు రెండవ స్థానము అని వ్రాసారు. మూడవది నాకాబోయే భార్య. రెబ్బక్కా కావాలి అన్నారు. రాజన్‌గారి యింటివారు రెబ్బక్కా నీకెలా తెలుసు? అని ప్రశ్నించగా గత సంవత్సరంలో బాప్తీస్మము తీసుకొన్నపుడు వారి పేరు మార్చారు. రెబ్బక్కాగా నిలి చింది. వేదవల్లి మారిపోయింది. ఒకసారి నన్ను ఒక పాస్టరు దగ్గరకు వెళ్దామురా అని రాజన్‌గారు నన్ను తీసుకొని వెళ్ళి ప్రార్థన చేయించారు. (కొరింథి అది బెంగు ఊరులో ప్రార్థనా మందిరము 12) యీ ప్రవచన వరం గల భక్తుని మాటలు నన్ను విభ్రాంతురాల్ని చేసాయి. దేవుడు ఎలియా ఎలిషా దేవుడే కదా! అని నమ్మట రాజన్ గారు ఆ పాస్టరు గారితో చెప్పిన దేమనగా "అయ్యా, ఈ అమ్మాయి నాతో కలిసి పని చేస్తుంది. ఇంకా పెండ్లి కాలేదు. ప్రార్థించండి అని చెప్పారు. ఆయన ప్రార్థించగా విష యము దేవుడు బయలుపరచగా"బాబూ రాజన్, నీ మనస్సులో ఆ అమ్మాయిని పెండ్లి చేసుకోవాలని కోరుకుంటున్నావు కదా. నన్ను అభిప్రాయం అడుగుటేల? భయపడవద్దు. మీరు యిష్టపడిన మీ యిరుప్రక్క కుటుంబీకులు యిష్టపడేవారుగా లేరు గనుక దేవుడే నీ యిష్టం నెరవేర్చగలరు. దైవ సమూహంలో, దైవచిత్తానుసారంగా మీ వివాహం జరుగుతుంది. మీరిద్దరూ ఆత్మీయులుగా బలపడడానికే యీ వివాహం జరుగుతుంది. అని తెల్పారు.

3. మూడవ నిదర్శనము : మేము ఆత్మీయంగా క్రీస్తులో స్థిరపడి వాక్యపఠనంలో తర్ఫీదుకై ప్రతి మంగళవారము ఒక యింట్లో కూడుకొని ప్రార్థించి వాక్యధ్యానం చేసేవారం. (Bible Study) ఆ ప్రార్థనా గుంపులో ఒక ప్రవక్త ఉన్నారు. ప్రతివారం, మా ఫోటోలనిచ్చి ప్రార్థించి దేవునిచిత్తం అడిగేవారం. ఆ తర్వాత నాలుగు వారాల తర్వాత ప్రభువు బయలుపర్చిన రీతిగా తెలియజేశారు." ప్రభువు మీ యిద్దరికీ వివాహం నిర్ణయించారు. త్వరలో జరుగుతుంది." అన్నారు. ప్రభువు గొప్ప ప్రణాళిక చొప్పున 1999 జనవరి 20 తేదీ నిర్ణయించారు. కాని యిరుపక్షాల కుటుంబీకులకు ఏకత్వం లేదు కదా! రిజిష్టరు వివామము చేసుకుందా." అన్నాను. అది ఎన్నటికీ నాకిష్టం లేదు. పరిశుద్ధ వివాహము భక్తుల సమక్షంలో జరగాల్సిందే." అన్నారు. పెండ్లి సమయంలోను, సంతానము పొందు సమయంలో తల్లి అవసరత చాల ఎక్కువగా ఉంటుంది. నేను దీనంగా ప్రార్థించాను. "ఓ దేవా, నీవే నాకు తల్లిగా తండ్రిగా నిలిచి ఆదరించాలి. నేను గర్భవతిగా నున్నాను. ఫిబ్రవరిలో తెలిసిన తర్వాత ఏప్రిలు నెలలో అమెరికా ప్రవేశించు ధన్యత లభించింది.

అమెరికా జీవితం : ప్రభువు మహా కృపలో అమెరికా దేశంలో ఉద్యోగం లభిం చింది. దేవుడు తప్ప ఎవ్వరూ తెలియని ప్రాంతం. ఆర్థిక అవసరాలు, కారు, యిల్లు, పరుపులు, యివన్నీ అత్యవసరాలు. మేము కారు లేకుండా ప్రయాణించు సమయాల్లో దేవుని దూతలుగా ఎందరో స్నేహితులు సహాయపడేవారు. గర్భవతిగా నున్నపుడు మంచము లేనందున తివాచీపై నేలమీద నుండి లేచి బాత్‌రూమ్‌కై వెళ్ళుట చాల క్లిష్టంటా ఉండేది. నాకొక మంచము దయ

చేయి ప్రభువా." అని ప్రార్థించుకున్నాను. అద్భుతంగా మే 31 తారీఖున నా పుట్టిన రోజు సందర్భంగా ఒక అమెరికాకు చెందిన విశ్వాసి ఒక అరగంటలో వస్తాను అన్నారు. నలుగురు విశ్వాసులు క్రీస్తు స్వస్థపర్చగలరని యింటికప్పు తీసి పక్షవాతరోగిని మోసి క్రీస్తు ద్వారా స్వస్థతకై సహాయపడిన రీతిగా నాకు వారు తెచ్చిన బహుమతులను చూచి చాల ఆశ్చర్యపడి దేవుని స్తుతించాను.

ఫిలిప్పి 4 : 19 : ప్రభువు తన ఐశ్వర్యము చొప్పున ప్రతి అవసరము తీర్చును. హల్లెలూయ. వారు తెచ్చిన బహుమతుల వివరాలు (1) మంచంతో పాటు పరుపు, బల్లతో పాట నాలుగు కుర్చీలు మరికొన్ని సోఫాలు, వస్తువులు తెచ్చి యింట్లో పెట్టారు. అవి మాకు లేవు అని ఎవరు చెప్పారు? ఎందుకు తీసుకొని వచ్చారని వారిని మేము ప్రశ్నించాము. "అమ్మా, మీరు చాలా అవసరములలోనున్నారని మీరు దర్శించే సంఘంలో ఒక సోదరి తెల్పింది. అసహాయులకు సహాయపడమని మన ప్రభువు ఆజ్ఞగా స్వీకరించామండీ." అన్నారు. నాకు తల్లి లేదు. సీమంతం వేడుకలు తల్లితో పాటు పుట్టబోయే బిడ్డకు దీవెన గనుక నేను కొంచెం బాధపడ్డాను. నా దేవుడు నన్ను దుఃఖపెట్టలేదు. వరుసగా అనేకుల సమక్షంలో 5 సార్లు వేడుకలు ద్వారా నన్ను సంతోష పెట్టిన నా ప్రభునికి కృతజ్ఞతాస్తుతి చెల్లించాను. నాకు 1999లో ఒక పాప పుట్టింది. నాకు స్వదేశం రావాలని ఆశ ఉంది. పాపను అందరికీ చూపించాలని వచ్చి, ఆ తర్వాత దేవుని ప్రత్యేక దీవెనతో మద్రాసులో ఒక యిల్లు కొన్నాము. నేను ప్రప్రథమముగా క్రీస్తును అంగీకరించిన రోజుల్లో ఒక దర్శనము కల్గింది. అది కల కూడా కావచ్చు.

ప్రభువా యీ దర్శనం సరిగ్గా నీ నుండి లభించి నెరవేరితే నీకు సాక్ష్యమిస్తాను. లేనిచో అన్యజనుల ముందు నేను అపహాస్యం పాలవుతాను అని ప్రార్థించాను. యేసు నాకు కన్పించి ఒక పసిబాబును చేతిలో నుంచి డేవిడ్ అని పేరు పెట్టమన్నారు. దాని నెరవేర్పు 2002 సెప్టెంబర్ 26న నెరవేరింది. ఎన్నోసార్లు గర్భంతో నుండగా స్కేను చేయగా సెక్స్ తెలియలేదు. దేవుడు తన చిత్తం చొప్పున తన కాలంలో ప్రతి హృదయ వాంఛను తీర్చగలరు. మేము ఆడపిల్లలు గల కుటుంబీకులము గనుక నాకు మగపిల్లలు పుట్టరని మా అత్తగారు బంధువులు భయపెట్టారు. నా నింద తొలగించి మగబిడ్డ కావాలని హన్నా వలె ప్రార్థించాను. నా కోరిక మన్నించి నాకు దావీదు హృదయాను సారుడని పేరుతో సహా చెప్పారు. పితరులలో వాగ్దానమిచ్చి నెరవేర్చిన దేవుడు నీవు కాలుపెట్టిన స్థలము నీకిస్తాను అన్నట్లు అనేక దేశాలు తిరిగి సాక్ష్యమిచ్చే ధన్యతనిచ్చారు. 1999లో అమెరికాకు, 2000లో చిన్నాయ్, బెంగుళూరు, 2003లో సింగపూర్ దర్శించాము. లండన్‌లో కొంతకాలమున్నాము. తిరిగి 2006లో అమెరికా వచ్చాము. ప్రతి నిత్యమూ క్రీస్తుకు నమ్మకమైన సాక్షులముగా వుంటున్నాము. దేవుడు ప్రతి చిన్న కోరికలను ఆశ్చర్యంగా వ్రీ మనస్సు సంతోషాన్నిస్తారు. యిది నా అనుభవం. 1998లో ఒకసారి నా భర్త లండన్ వెళ్ళినపుడు ఒంటరివాడే. గ్రీన్‌విచ్ చూచి ఆనందించి భవిష్యత్తులో నేను నా భార్యతో నేను తిరిగి యిదే ప్రాంతం రావాలని కోరిక కూడా ఉంది. ప్రభువా అని ప్రార్థించారట. తిరిగి 2003లో మార్చి నెలలో ఉద్యోగరీత్యా వెళ్ళారు. నేను పిల్లలతో స్వంత ఖర్చుతో లండన్ చేరాను. వెంటనే సింగపూరులో ఉద్యోగం మారింది. నా భర్త దీన కోరికను మన్నించి లండనులో కుటుంబంతో దేవుని ప్రార్థించాలన్న కోరిక నెరవేర్చారు. ప్రేమగల దేవుడు మన ప్రతి ప్రార్థన ఆలకిస్తాడు.

మా దీన పరిచర్య : ఒకసారి మా అక్క 2003లో ప్రార్థనా సమావేశం మా యింట్లో జరుగగా వెనువెంటనే మా అక్కకు స్ట్రోకు వచ్చింది. మేము ఆవిడ తల మీద చేయిపెట్టి కన్నీటితో ప్రార్థించాము. వెంటనే స్వస్థత పొందింది. అక్కవలె అనారోగ్యం పొందినవారు మరణించగా, అక్క బ్రతుకుట గొప్ప దీవెన. హిజ్కియాకు ప్రభువు దయదలచి ఆయుష్షు పెంచినట్లుగా ప్రభువే 8 సంవత్సరాలు దీర్ఘాయువునిచ్చి పోషిస్తూ సంరక్షిస్తున్నారు. ఆ తర్వాత 2006లో డిసెంబరు 2వ తేదీ నేను పిల్లలు సింగపూరు నుండి అమెరికా చేరాము. ఒకసారి మెడికిల్ పరీక్షలలో నా భర్త గుండెలో లోపముం దని అనేక పరీక్షలు చేసారు. ఆపరీక్షల ఫలితంగా దేవుని స్తుతించుటకు నా కన్నీటి ప్రార్థన ప్రభువు ఆలకించారు. దేవుడిచ్చే సుఖము చాల పరిపూర్ణమైనది.

మరొక పర్యాయము నాకు వింత బాధ కల్గింది. నోటిలో ఉమ్మి మ్రింగలేని పరిస్థితి. ఒక ప్రార్థనా సమావేశంలో ప్రవచనం ద్వారా "ఒక స్త్రీ వింత బాధతో ఉమ్మి మ్రింగలేని స్థితిలో నున్నది. గొంతు బాధతో ఉన్నది. పూర్తి స్వస్థత నిస్తున్నారు. నాటినుండి నేటి వరకు ఏ సమస్యా రాలేదు. దేవునికే స్తుతి స్తోత్రము." నాకు గతంలో మారుమనస్సు పొందిన రోజుల్లో సరిగా 10 సంవత్సరాల క్రితము క్రీస్తు సువార్తను ప్రకటించాలని ఆసక్తి ఆశ ఉండేది. సాధారణంగా సువార్తను పాస్టర్లు ప్రకటిస్తారు. ప్రభువా, నేనొక స్త్రీని మాత్రమే కదా! ఎట్లు సువార్త ప్రకటించగలను? అంటూ బాధపడేదాన్ని. నా హృదయ వాంఛ తెలుసుకొన్న ప్రభువు టెలికాన్ఫరెన్సు ద్వారా ప్రతిదినము 10 నుండి 12 గంటలు ఫోనులో వివిధ ప్రాంతము వారు ఏకీభవించి సాక్ష్యాలు పంచుకొనుట, వాక్య పరిచర్య, విజ్ఞాపన ప్రార్థనల ద్వారా గణనీయమైన పరిచర్య జరుగుట గొప్ప ధన్యత. యింతవరకు 6 మంది క్రీస్తును నమ్మారు. ఎంతోమంది వ్యాధిగ్రస్తులకు స్వస్థత లభించింది. అమెరికాలో మా ప్రాంతంలో కొందరు త్రాగుబోతులను సరిచేయు ధన్యత కేవలము ప్రార్థన వలననే. వివిధ రోగాలు గల వారు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. నాస్తికులు దేవుని నమ్మువారిగా మారారు. దేవుని అనాది సంకల్పము చొప్పున మమ్ములను సేవకై స్థిరపరచారు. నా యీ సజీవ సాక్ష్యము మీ అందరినీ ప్రభావితం చేస్తూ

దేవుడు ఎన్నుకున్న వ్యక్తులుగా స్థిరపర్చాలని నా దీన ప్రార్థన.

ఎవరికి ఏ అవసరము కావాలో నిర్ణయించు. క్రీస్తు స్తుతికి పాత్రుడు. మీకు కూడా ప్రార్థన ఆ అవసరతలున్నచో మాకు తెలియజేసినచో విజ్ఞాపన చేయుటకు ప్రార్థనా వీరులున్నారు.

యాకోబు 5 : 15 : విశ్వాసుల ప్రార్థన బహుశక్తి గలది.

ఫోను నెంబర్లు 1) 267-652-0123

2) 215-760-1985

ప్రభు యేసుని శిష్యుడనై ప్రభుసేవలో పాదుకొని, ప్రకటింతును లోకములో ప్రభు యేసుని ప్రేమ కథ. ప్రియ చదువరీ, క్రీస్తు పరిచర్యలో సాగుటకు నిశ్చయత కల్గి క్రీస్తు ప్రేమలో సాగాలని ప్రార్థిస్తూ ప్రభువు పరిచర్యలో రెబ్బకా జాన్సన్. ఆమెన్.



## 46. ప్రభు సేవలో ఆనందముంది

**- పాస్టర్ ఆర్. రవిప్రకాష్, ఆర్.మెర్సీ ప్రకాష్.**



ప్రభువు నందు సహోదరి సహోదరులకు హృదయపూర్వకమైన వందనములు. మేము ఒక ఆత్మ సంబంధమైన ఆరాధన మందిరములో నమ్మకముగా మా వ్యక్తిగత జీవితాన్ని కొనసాగిస్తూ, గుంటూరు జిల్లా, తాడేపల్లి ప్రాంతములో నివసిస్తుండేవారము. అటువంటి సమయములో ప్రభు తన పరిశుద్ధమైన పిలుపుతో మమ్ములను పిలిచి, ఆశీర్వాదము లేని ప్రజలకు ఆశీర్వాదకరముగా ఉండునట్లు తన దయాసంకల్పమును తెలియజేసి, విజయవాడ కృష్ణాజిల్లాలోని, తులసీనగర్ అను ప్రాంతములలో మమ్ములను నడిపించి 2000 సం॥ జూన్ 4వ తేదీన 'ఎల్‌షద్దాయ్ మినిస్ట్రీస్" అను ఈ పరిచర్యను ప్రారంభింపజేసారు. అనేకమైన దినములు మేము ఇరువురము ఉపవాసములతో ప్రభు సన్నిధిలో పూర్ణ మనస్సుతో కన్నీరు విడుచుచూ అప్పగించిన పరిచర్య నిమిత్తము ప్రార్థించగా, ఒక పాప భయంకరమైన బలహీనత చేత బాధపడుచూ, స్వస్థత కొరకు ప్రార్థించమని సహాయం కోరగా, మేము దేవుని యొద్ద మనవి చేసాము. ఆ పాపకు గొప్ప విడుదలను ప్రభు అనుగ్రహించారు. తద్వారా ఆ కుటుంబమును, వారి ద్వారా అనేక ఆత్మలను ప్రభు తన సన్నిధికి నడిపించారు. ఈ విధముగా అనేకమంది జీవితాలలో ప్రభు తన ఆశ్చర్యకరమైన కార్యములు జరిగించుచూ ఈ పరిచర్యను అభివృద్ధి పరిచారు. సంఘమంతా ఏకీభవించి దేవుని మందిరము యొక్క ప్రత్యేక స్థలము కొరకు ప్రార్థించగా ఆశ్చర్యకరుడైన దేవుడు తన కృపామహదైశ్వర్యము చొప్పున 2002 సం॥ జనవరి 28వ తేదీన ఒక చక్కని స్థలమును ప్రభు సమకూర్చారు. మందిరము కట్టబడుచున్నప్పుడు అనేకమైన ఆటంకాలు ఇరుగుపొరుగు వారిని బట్టి, ఆర్థిక స్తోమతును బట్టి ఎదురౌతున్నప్పటికి క్రీస్తు ప్రేమను అనేకమైన ప్రాంతములలో సకల ప్రజలకు తెలియజేయుటకు అనేకమందిని క్రీస్తు వైపు ఆకర్షించి, రక్షించుటకు ప్రభు సహాయం చేస్తూ, తన కృపను ఈ పరిచర్య పక్షముగా విస్తరింపజేస్తూ 2003 సం॥ జూన్ 2వ తేదీన తాడిగడప, 2004 సం॥ ఆగస్టు 9న నాగార్జుననగర్, 2007 సం॥ డిసెంబర్ 30వ తేదీన కమలాపురం అను పరిసర ప్రాంతములలో సంఘాలను స్థాపింపజేసారు. తెలుగు ఆడియో పాటల సి.డి.లను విడుదల చేయుటకు, అనేకమంది యౌవనస్థులను ద్వితీయ శ్రేణి నాయకత్వం కొరకు సిద్ధపరచుటకు, వారిని సేవకులుగా ఖుదిద్దుటకు సహాయం చేస్తూ ప్రభు

తన కృపానుమహదైశ్వర్యము చొప్పున మాపరిచర్య యొక్క ప్రతి అవసరతను తీర్చుచున్నారు. ప్రభువు కృపలో అమెరికా దర్శించు ధన్యత ఇశ్రాయేలు దేశం భార్యతో దర్శనం చేసి స్తుతించు భాగ్యమిచ్చారు. మా పరిచర్యకై ప్రార్థించండి.



## 47. "నా విమోచకుడు సజీవుడు"

**-శ్రీమతి పరిశె యేసుమణి, నాగాయలంక**

"అన్యజనులతో సహవాసము చేసి వారి క్రియలు నేర్చుకొనిరి వారి విగ్రహములకు పూజచేసిరి. అవి వారికి ఉరి ఆయెను" కీర్తనలు 106:35,36.

దేవుని పరిశుద్ధ నామమునకు స్తుతి స్తోత్రములు చెల్లించుచూ మీ కందరికి ప్రభువు దివ్యనామములో నా వందనములు శుభములు తెలియజేయుచున్నాను. నాపేరు వెంకట రమణమ్మ నాతండ్రి పేరు మురాల భాస్కరరావు, నా తల్లి పేరు రాధమ్మ నాకు ఒక అన్నయ్య ఒక తమ్ముడు ఉన్నారు. మాది కృష్ణాజిల్లా ఉయ్యూరు సమీపంలోని హనుమంతపురం (గడ్డిపాడు) అనుగ్రామము. బాల్యము నుండి నేను చాలా నిష్టకలిగిన విగ్రహారాధనలో పెరిగాను. మా కులదైవం మురారీ దేవరలు. ఈ దేవరల జాతరలకు మాది మూలకుటుంబము నాతండ్రి మా గ్రామములోని రామాలయం యొక్క పూజారి నా తల్లి వెంకటేశ్వరుడి పూజలు చేసేది, మేము నివసిస్తున్న గ్రామములో యేసుప్రభువు గురించి తెలియదు. నిత్యము పూజలు విగ్రహారాధన చేస్తూ విగ్రహారాధన పాపములో జీవిస్తున్నాను. ఇలా జీవించుచున్న కాలములో నాకు తెలియకుండానే, నా తల్లిగారు మాకుల దేవరలకు నన్ను గూర్చి మంచి భర్తదొరికితే పసుపుబట్టల మీద నీదగ్గరకు తీసుకొచ్చి పండుగ చేస్తాము అని మ్రొక్కుకొంది. పరిశుద్ధ గ్రంథములో యెషయా 55:8లో "నా తలంపులు మీ తలంపులవంటివి కావు." అని వ్రాయబడినట్లు నాయొక్క వివాహము ప్రభువును ఎరిగిన, నమ్మిన వ్యక్తితో ఒక క్రైస్తవ సహోదరి దర్శన, ప్రవచన రీతిలో ప్రభువు ద్వారా తెలియపరిచినట్లు వివాహము జరిగింది. ఆశ్చర్యకరమైన రీతిలో ఇంత భయంకర విగ్రహారాధన పాపములో ఉన్న నన్ను ఒక రాత్రి కలలో యేసుమణి అనుపేరుతో కొన్ని పరియాయములు పరిశుద్ధుడగు దేవుడు నన్ను పిలిచాడు. నా భర్తపేరు పరిశె వెంకటేశ్వరరావు (యేసుదాసు) తన చిన్న తనం నుండి దేవుని భయభక్తులలో పెరిగాడు. ఆయన వడ్రంగిపని చేస్తుంటాడు. 1992లో నాకు అతిభయంకరమైన నరాలబలహీనత వచ్చి మూడునెలలు బహుబలహీనురాలిగా ఉన్నాను. ఎన్ని మందులు వాడినను ఎటువంటి స్వస్థత నాకు రాలేదు ఆ పరిస్థితిలో నా భర్తగారికి పరిచయమైన దైవ సేవకులు డేవిడ్‌గారు (గణపేశ్వరం గ్రామం) వారిని సంప్రదించినపుడు మీ ఇంటి దగ్గర ఉపవాస ప్రార్ధనలు కొన్ని దినాలు జరపాలి అని చెప్పి జరిగించినపుడు ఈ పాపినైన నన్ను వెలుగై ఉన్న దేవుడు నన్ను నాగదినంతటిని గొప్పవెలుగుతో దర్శించి నింపాడు. ఆ వెలుగును చూస్తున్నప్పుడు నేను చేసిన విగ్రహారాధన పాపమును ఒప్పుకొని పశ్చాతాపపడుతు నన్ను రక్షించు ప్రభువా అని ఏడ్చాను.

అద్భుతములు జరిగించు దేవుడు నా జీవితంలో అద్భుతము జరిగించుట. ప్రారంభమై మా గ్రామములో ఒక బలమైన సంఘము ప్రారంభమైంది. వెంటనే నాకు స్వస్థత కలిగింది. అప్పుడు ఉపవాసముండి కన్నీటితో ప్రార్థన చేయగా దేవుడు నా మనవి ఆలకించి నన్ను బలపరిచాడు. దేవుని సంఘంలో సహవాసము చేస్తూ జీవిస్తున్నపుడు. నాకు దేవుడు ఒక కుమారుని (నవీన్ శరణ్) ఒక కుమార్తెను (ప్రసన్న) బహుమానంగా ఇచ్చాడు. నాతల్లి నన్ను గూర్చి మ్రొక్కిన మ్రొక్కుబడి తీర్చలేదని సాతాను అనేకరకాలుగా శోదించాడు. దానికి కారణం దేవుని ప్రణాళిక ఇద్దరి పిల్లలమీద బలముగా ఉండి సాతాను మమ్ములను ఆర్థికంగా కూడా బలహీనపరిచాడు. మా బాబుకు పది సంవత్సరాల వయస్సులో భయంకరమైన శోదనతో బాధపడ్డాడు. విపరీతమైన తలనొప్పి, శ్వాస సరిగా ఆడేదికాదు. దీనికి ముందుగానే నేను దేవుని సన్నిదిలో సహవాసం చేస్తు 1997 అక్టోబర్ ఆకరి వారంలో ప్రభువునందు బాప్తిస్మము పొందితిని. ఇంకా శోదనలు ఎక్కువైనవి. ప్రార్థన ఎక్కువగానే చేస్తున్నాను బాబుగురించి ఎంతమంది డాక్టర్ల దగ్గరకు వెళ్ళిన మీ అబ్బాయికి ఏ వ్యాధిలేదు అంత నటన అనేవారు. ఎన్ని మందులు వాడిన ప్రయోజనం లేదు. అలాగున 6 నెలల పాటు రాత్రి పగళ్ళు చాలా బాధపడ్డాను. ఒక దైవ సేవకుడు అయితే అమ్మా! మీ అమ్మగారు నీ గురించి వాటికి మ్రొక్కిన మ్రొక్కుబడి మీరు వెళ్ళి చెల్లించి రండి. అప్పుడు నీ బాబు కుదుటపడతాడు. అన్నారు చాలా బాధపడ్డాను. ఈ పరిస్థితులలో నా ఒక్క అన్నయ్య చేతబడి శక్తులచేత పీడింపబడి చనిపోయాడు. దిక్కుతోచని పరిస్థితి ఆ స్థితిలో కీర్తనలు 34:5,6 ప్రకారము ఉపవాస ప్రార్థనతో దేవునికి మొరపెట్టగా దేవుడు దైవజనులద్వారా బాబు యెడల తన ప్రణాళికను బయలుపరిచాడు. దేవుని సేవకు మా బాబును ప్రతిష్ఠించిన వెంటనే బాబుకు స్వస్థత కలిగినది. ఈ విధమైన పరిస్థితులలో నేను శారీరకంగా, మానసికంగా బలహీనురాలైనప్పుడు దేవుని సేవకులు వై. జాన్‌వెస్లీగారిని దేవుడు మామధ్యకు నడిపించి ఆత్మీయ జీవితంలో అభివృద్ధి చెందడానికి సహాయం చేసాడు. పరిశుద్ధాత్మ దేవుడు నన్ను పేరుపెట్టి సేవచేయమని యెషయా 42:6,7 వచనముల నుండి పిలిచారు. నాటి నుంచి దేవుని పిలుపునకు లోబడి అన్యజనులకోసం ప్రార్థన చేయుచు దేవునిలో బలముగా వాడబడుతున్నాను. పరిశుద్ధాత్మ దేవుడు బయలుపరచగా "సీయోను ప్రార్థనా ధ్వని" అను పేరుతో 24 గంటలు ప్రార్థన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. ఇప్పటికి చాలామంది జీవితాలలో దేవుడు అనేక కార్యాలు చేసాడు. అనేక ఆత్మల సంపాదన కొరకైన ఈ పరిచర్యనిమిత్తము మీరును ప్రార్థన చేయవలెనని కోరుతున్నాను. నాజీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకొనుటకు ఈ రీతిలో నన్ను ప్రోత్సహించిన గ్రేస్ విజయ ఆంటిగారికి నా కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.



## 48. "తమ సోమాజ్యోతిర్గమయ"



సర్వలోకమునకు వెలుగైయున్న జీవాధిపతి యేసయ్య నామములో మీకందరికి నా వందనములు. శుభములు తెలుపు కొనుచున్నాను.

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకాలోని ఒక కుగ్రామములో హిందూ మతమునకు చెందిన నిష్టగలిగిన బ్రాహ్మణ కుటుంబములో జన్మించితిని. బాల్యదశ నుండి నన్ను మా తాతగార్లు అనగా మా అమ్మగారి తండ్రి మరియు నా తండ్రి గారి మేనమామ గారి దగ్గర నాకు విద్యా బుద్ధులు నేర్పించిరి. మాది భారద్వాజ గోత్రము. రమణ మహర్షి సిద్ధాంత అనుకరణ. వీరభద్రుడి పళ్ళెరము ఎత్తుట మా గోత్రదైవము మాకు 7 సంవత్సరముల వయస్సులోనే యజ్ఞోపవీతము ధరింపచేసి గాయత్రి మంత్రమును ఉపదేశించిరి. అందు మూలమున ఆచారములు మడి, అంటరాని తనము నాలో ఎక్కువగా ప్రబలినవి. నిత్యస్మరణగా – మనుస్మృతి ద్వితీయ అధ్యాయంలోని సంధ్యా వందన ప్రార్థనతో – "పాపోహం – పాపకర్మాహం పాపాత్మ – పాపసంభవః త్రాహిమాం – కృపాయాదేవశరణాగతవత్సల". ప్రతిక్షణము దైవభయము కలిగి ఉండునట్లు నేర్పితిరి. మాకు లోక రక్షకుడు ఒకడు ఉన్నాడనిగాని, ఆయనే ప్రభువైన యేసు క్రీస్తు అని మా కెంతమాత్రమును తెలియదు. కారణము నా మట్టునకు నేను బాల్యదశలో 4వ తరగతి చదువుచున్నపుడు తెలుగు పాఠంలో మతప్రవక్తలు అను ఒక పాఠములో యేసుక్రీస్తు గురించి సిలువపై వ్రేలాడు దృశ్యముతో వ్రాయబడింది. మా గురువులైన తాతగారు శ్రీ పులిపాక వెంకట ప్పయ్య శాస్త్రి గారిని ఆచార్య ఇతడు దేవుడైతే ఎందుకు ఇలా ఇక్కడ ఉంది? అని అడిగినపుడు ముందు విసుగుపడి తర్వాత – అతడు దేవుడుకాదు, ప్రవక్తకాదు అన్నారు. మరి ఎవరండి అని అడిగినపుడు ఆనాటి ప్రభుత్వముపై తిరుగుబాటు చేసిన బందిపోటు దొంగ. అందుకు ఆనాటి ప్రభుత్వం ఆ శిక్ష విధించింది. అని కఠినంగా చెప్పారు. అప్పటి నుంచి మా గ్రామములో ఎప్పు డైన యేసు క్రీస్తును గురించిన పాటలు వినపడిన, చర్చిమైకులో నుండి ప్రసంగాలు వినబడుతు న్నపుడు చాలా కోపము వచ్చేది. అప్పుడు నేను 7వ తరగతి చదువుచున్నాను. మా గ్రామములో రెండే చర్చిలున్నాయి. 1) ఆర్.సి.ఎమ్ చర్చి, 2) లూథరన్ చర్చి. ఈ రెండవ చర్చిలో నుండి అప్పుడప్పుడు గ్రామములో జనాన పంతులమ్మగార్ల ద్వారా గ్రామములో పాటలు పాడుతూ బోధ చెప్పేవారు. నేను మతాభిమానిని, కులాభిమానిని. మేము బ్రహ్మపుత్రులము కాగా వీరెవరు సృష్టికర్త అని మాట్లాడుతున్నారు అని వారిని అనగా చర్చి పాదిరిగార్లను హేళన చేయుటకు గాను

భోజనానంతరము తాంబూలము నమిలిన ఉమ్మి ఒక పేపర్లో వేసి అందులో ఇత్తడి 20పైసలు నాణెములు పెట్టి ప్యాక్ చేసి ఇది పంతులుగారి గురుదక్షిణ అని గుళ్ళోకి పంపేవాడిని. మొదటి సారి మోసపోయి తీసుకున్న తరువాత నన్ను గుర్తించి ప్రేమతో "ఏ రోజుకైనా నా వలెనే నీవును ప్రభువు దివ్య సేవ చేస్తావు" అని అన్నారు. నేనైతే యిది జరిగేది కాదు అని నవ్వాను. మా గ్రామంలో మాది ఒక్కటే బ్రాహ్మణ కుటుంబము. అందరూ కమ్మకుటుంబాలు. ఆ హేతువు చేత ఆలయము నందు నైవేధ్య కార్యక్రమములు జరిగించుటకు కాస్త వాక్చాతుర్యము కలవాడినని నాపై ఆ పూజా విధాన బాధ్యతలు మోపారు.

ఒక సంవత్సరము ధనుర్మాసములో వచ్చు మకర సంక్రాంతి పండుగకు జెండా ఊరేగింపు బండిపై నేను వెళ్ళలేదు. ఆ రాత్రి నాకు తెలియకుండా ఇంటిలోని అమ్మవారి పూజా పీఠము దగ్గర నాకు తెలియకుండానే పడిపోయాను. స్పృహలేదు. వెంటనే నన్ను బయటకు లాగి పరుండబెట్టి గ్రామములో తిరుగుతున్న బ్రహ్మంగారి జెండా బండిని తప్పిట వాయిద్యగాళ్ళను, గణాచారులను మా యింటి ఆవరణలోనికి రప్పించారు. ఇక నా వీపుపై గణాచారుల కొరడా దెబ్బలు మ్రోగుతున్నాయి. ఆ స్థితిలో మా నాన్నగారు, అమ్మగారు శాంతిచండి – శాంతిచండి దేవా అని ఆక్రందన చేస్తున్నారు. అదే సమయంలో నా అన్నయ్య వారిపై ఆగ్రహించి ఆ క్రియలు ఆపించి రెండు కడవల నీళ్ళు నా పై బాగా విసురుగా పోసాడు. నాకు కాస్త స్పృహకలిగింది. నేను కళ్ళు తెరచి ఇదంతా ఏమిటి అని అడిగితే అందరూ రకరకాలుగా మాట్లాడారు. అసలు ఇది ఏమిటంటే, నాకు ఆ రోజు నుండి చాంద్రరోగము ప్రాప్తించింది. దాని నివారణ కొరకు ఎన్నో పూజలు, రకరకాల వింతైన పూజలు, ప్రదక్షిణలు చేసాను. వైద్యపరంగా చాలా మందులు వాడాను. ఒక సారి ఆ రోగం వచ్చినపుడు మంటలలో పడిపోయే వాడిని జ్ఞాపక శక్తి ఉండేది కాదు. కొన్ని దేవతాశక్తులు నీవు మాకు కావాలి అని అమావాస్య సమయంలో ఎక్కడకో తీసుకువెళ్ళేవి నాకు అర్థమయ్యేవి కాదు. అలా చాలా బాధలు పడుతున్నా, యేసు ప్రభు ప్రేమ, స్వస్థతల గురించి ఎవరైనా పాటపాడినా, వివరిస్తున్నా అంగీకరించేవాడిని కాదు. వాళ్ళని రాళ్ళతో కొట్టాలని అనిపించేది. చివరకు నా జీవితంలో నేను చనిపోవాలని నిశ్చయించుకున్నాను. నేను తిరుగుబాటు చేసి చర్చి మీద మైకులు పగులగొట్టి , జనాన పంతులమ్మగార్లు మోకరించి ప్రార్థిస్తుంటే పిల్లల చేత బురద చల్లించి ఆయన సువార్త కాగితాలు చదువుతానని నమ్మపలికి వాటిని పోగుచేసి మంటపెట్టి కక్షతో కాఫీ పెట్టుకుని త్రాగిన నన్ను యేసు ఎంతగా ప్రేమించాడో నేను ఎన్నటికి మరువలేను. ఒకరోజు తన సేవకుల ద్వారా ముఖాముఖీగా ప్రవచనాత్మకంగా నా దీన దరిద్ర స్థితి గురించి ప్రభు మాట్లాడుతున్నారు, అయిననూ నేను నమ్మలేక ఒక సూచన అడిగాను. సేవకులను మీ చేతులోనిది ఏమిటి? అని అడిగాను ఇది మా దేవుని పరిశుద్ధ గ్రంథము అన్నారు. ఒకసారి ఇవ్వండి అని అడిగినప్పుడు, ఇవ్వము ఎందుకో చెప్పండి అనగా కొంచెం గట్టిగా అడిగి తీసుకొని అప్పుడు ఒక ప్రమాణము చేసాను "మీరు పరిచయం చేస్తున్న ఈయన నిజమైన దేవుడైతే మీరు ప్రార్థించిన వెంటనే నాలో గొప్ప మార్పు రావాలి అన్నాను అలా వస్తే నేను భూమిమీద బ్రతికున్నంతకాలము యేసే నిజమైన దేవుడు – ఆయన గాక వేరే ఎవ్వరు లేరని స్వయం సంపత్తితో చాటుతాను " అన్నాను. వారు చాలా ఆనందపడి కన్నీటితో నా తలపై చేతులుంచి ప్రార్థించారు.



ప్రభువు కార్యము:–

ప్రియ చదువరులారా! ఎవరూ బాగుచేయలేని నన్ను, నా మీద అన్ని ఆశలూ వదులుకున్న నా తల్లిదండ్రులు, బంధువులకు ఆశ్చర్యము కలిగేలా ప్రభువు నన్ను బాగుచేశారు. ఇది చూసిన, అనుభవించిన నా జీవితములో దేవుడు ఎవరు? ఎలా ఉంటాడు? వీరందరూ దేవుళ్ళేనా? అని సత్యాన్వేషణ ప్రారంభించాను. తుదకు సకల విధములుగా యేసుక్రీస్తు ఒక్కడే జన్మకర్మ పాపరహితుడని , మృత్యుంజయుడై యుగయుగములలో జీవించువాడని గ్రహించి 1979వ సంవత్సరం అక్టోబరు నెల 27వ తారీఖున ఉదయం 10 గంటలకు యల్లాప్రగడ నీలకంఠేశ్వర నాగమల్లేశ్వర శివసుబ్రమణ్య వరప్రసాద శర్మ (నాగేశ్వరరావు) చనిపోయి ప్రభువైన యేసుక్రీస్తు నందు జాన్‌వెస్లీ అను పేరున పునర్ జన్మించితిని. దేవుని సేవకు పిలుపందుకొని దైవదర్శనం కలిగిన నన్ను తల్లితండ్రి ( ఇది మంచిది కాదు, నీవు బయటకు వెళ్ళవచ్చు) నిరాక్షేపముగా బయటికి వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపించారు. కొంతకాలము తెనాలి రైల్వే స్టేషన్‌లో టీ క్యాంటిన్‌లో టీ కప్పులు శుభ్రం చేస్తూ సాయంకాల వేళలో చుట్టుప్రక్కల గ్రామాలలోనికి వెళ్ళి యేసుక్రీస్తు ప్రభువు నా పట్ల చేసిన అద్భుత కార్యాన్ని వివరిస్తున్నప్పుడు కొందరు చాంధస వాదులు తరిమేవారు. రోత చేష్టలు చేసారు. అప్పుడు నా మదిలో యేసు తిన్న కొరడాదెబ్బలు జ్ఞాపకానికి వచ్చేవి. ఆ సమయంలో మరలా నేను టీ క్యాంటిన్ దగ్గరకు వచ్చి రోజంతా టీ త్రాగి వెళ్ళిన కప్పులు శుభ్రం చేస్తూ టీ త్రాగిన వారి ఆత్మ రక్షణ కొరకు ప్రార్థిస్తూ ఉండేవాడిని.

కాలగమనంలో ప్రభువు నన్ను దర్శించి పేరు పెట్టి పిలిచి నా కిచ్చిన దర్శనము పిలుపును మా ఆత్మీయ తండ్రిగారైన దైవజనులు పట్టాపు అహరోను గారికి, సంఘమునకు బయలుపరచబడగా వారు నా కొరకు ప్రార్థించి బైబిలు తర్ఫీదు కొరకు మద్రాసునకు సిద్ధపరిచిరి. వార్తను తిరిగి నా తల్లిదండ్రులకు చెప్పినప్పుడు దానికిని వారు అంగీకరించలేదు. దేవుని

వాక్యాను సారముగా నన్ను ప్రేమించిన యేసును నేను తిరిగి ప్రేమించడం నేర్చుకున్నప్పుడు కేవలము కట్టుబట్టులతో 25 పైసలుతో మద్రాసు బైబిలు ట్రైనింగ్‌కి వెళ్ళాను. ఆ విధంగా దేవుడు క్రమముగా నన్ను పెంచి, పోషించి, పెద్దచేసి అనేక మారుమూల ప్రాంతాలలో తన పని కొరకు వాడుకుంటున్నారు.

నేను సువార్త అందని మారుమూల ప్రాంతాలైన తెలంగాణ అటవీ ప్రాంతాలలో సువార్త మిషనరీగా సేవచేస్తున్నాను. నాకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. ఈ పరిచర్య కోసం ఆసక్తితో ప్రార్థించండి. ఇదంతా మీతో పంచుకోవడానికి నాకు అనుకోకుండా పరిచయమైన "బలురక్కసి చెట్లలోని వల్లి పద్మము వంటి దేవుని ప్రియ కుమార్తె శ్రీమతి గ్రేస్ విజయ అక్కగారికి మరియు వారి కుటుంబమునకు" నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి ఘటిస్తున్నాను.

దేవునికి మహిమ కల్గునుగాక....ఆమెన్...ఆమెన్....ఆయన రాజ్య సువార్తసేవలో సర్వజన హితైషి

రెవ. జాన్‌వెస్లీ యల్లాప్రగడ సెల్ : 08019789170, 08008162657



# 51. క్రీస్తుతో నా పయనము

- స్వప్న



బాల్యము విద్యాభ్యాసము

నా పేరు స్వప్న నేను నల్గొండలో తిరుమలగిరిలో జన్మించాను. హిందూ సాంప్రదాయము గల కుటుంబమైనను దేవుడంటే అవగాహనలేదు ఎందుకు ఆరాధిస్తామో తెలిసేదికాదుగానీ పెద్ద వాళ్ళను గౌరవించదలచి విగ్రహారాధనలలో పాల్గొనేదాన్ని నాతల్లిదండ్రులు ఎవరి దేవుళ్ళనూ విమర్శించేవారు కాదు చాలమంది మనస్సుగలవారు. నా ఎనిమిదవ తరగతిలో మానాన్నగారితో దేవుడు లేనేలేడని వాదించేదాన్ని. యేసుక్రీస్తు క్రైస్తవుల దేవుడనియు దయ, కృప గలవాడని మా అక్కయ్య నాకు చెప్పేది. నేను 10వ తరగతిలో ఉండగా నాస్నేహితుల ప్రోద్భలంతో చర్చికి వెళ్ళాను. పాస్టరుగారు చెప్పేది వినుటకు బదులు చర్చిలో సభ్యులను గమనించేదాన్ని క్రీస్తు ప్రభువు దృష్టిలో నేనున్నానని తర్వాత గ్రహించాను.

1998వ సంవత్సరములో స్నేహితులతో క్రిస్మస్ వేడుకలు చూడాలని చర్చికి మరలా వెళ్ళాను. ఏదన్నా అడిగితే అనుగ్రహించే దేవుడని గ్రహించాను. 2001వ సంవత్సరంలో బైబీలులో నున్న క్రీస్తు సువార్త చదువుటకారంభించాను నేను దర్శించిన చర్చిలో రమణీయంగా పాటలు ఉత్సాహంతో పాడుట చూచి ఆనందించాను. క్రీస్తును నాహృదయంలో స్వీకరించదలంచలేదు. నేను చాలా అహంభావంతో స్వార్థంతో చాలా బలహీనతలను కల్గియున్నాను. తెలియని రీతిగా నాలో పాపాలన్నీ నాకుగ్రహిం కల్గసాగాయి దేవుని పరిశుద్ధ గ్రంథము నిజముగా నిజ స్వరూపాన్ని తెలిపే అద్దమువంటిది పాపాలను దహించే అగ్నివంటిది పవిత్రపరిచే చాకలి సబ్బు వంటిది అది 2003వ సంవత్సరము. నేను డిగ్రీ ఆఖరి సంవత్సరము చదువుచున్న రోజుల్లో (M.Sc. Bio Technology) సైన్సులో పెద్ద చదువుచదివి అమెరికా వీసాకై ప్రయత్నించింది. మా కుటుంబ  ఆర్థిక పరిస్థితి సరిలేదు.

అక్కకు వీసారావాలని అవసరములో క్రీస్తును ప్రార్థించాను. అది రాలేదు. అన్యదేవతలను కూడా పూజించాను. రెండు పడవలపై కాలు పెట్టుట అంటే నా నమ్మకము పరిస్థితి అదేస్థితిలో ఉండేది. చర్చిలో నాకు దేవభక్తిగల ఇద్దరు దంపతులతో పరిచయమేర్పరిచి నా అయోమయ స్థితిని గమనించి ప్రార్థనా పూర్వకంగా సహాయమందించేవారు. ఒకరోజు వారు నన్ను సూటిగా ప్రశ్నించారు. "స్వప్నా, నీవు క్రీస్తు సజీవుడని నమ్ముచున్నావా నాకు అర్థంకాకపోయినా

ఔనన్నాను. వారి మాటల్లో వింత ఆకర్షణ ఉంది. వారి మాటలు వినాలని ఆశకల్గేది" మీ అక్కయ్యకు వీసా ముఖ్యమా? దేవుని చిత్తములో మరొక ప్రత్యేక ప్రణాళిక ఉందేమో! చూడమ్మా, ఒకతండ్రి తన చిన్నబాబు తెలియక కరంటుస్విచ్ బోర్డుతాకి ప్రమాదము ఎదుర్కొబోతే అడ్డగించుట అవసరమేకద!

ప్రార్థించి వేచిచూద్దాము అన్నారు. అదే రోజు మా అక్క డాక్టరేటు చదివే ప్రోగ్రాముకై ప్రయత్నించగా సఫలత పొంది వీసా పిలుపు నందుకొనుట గొప్ప అద్భుతము వీసా సమయములో చాలా నమ్మకంతో క్రీస్తును ప్రార్థించాను. ఈ అనుభవము నా జీవితంలో విశ్వాసానికి మొదటిగా అద్భుతంగా భావిస్తాను. నీ చిత్తము జరిగించండి. ప్రభూ, అని దేవుని పాదాల వద్ద ఘనసమస్యలను ఉంచినపుడు జవాబు తప్పక పొందగలమని నమ్మాను మా కుటుంబములో అందరూ క్రీస్తుని ప్రార్థించుటకాసక్తి కల్గియుండుటకు ఈ సంఘటన ఆరంభమైంది. దేవుని చిత్తము ప్రతి వ్యక్తి పట్ల ప్రత్యేక పద్ధతిలో నిరూపించగలరు. ఉన్నత కులంలో జన్మించామన్న అహంభావమంతా తొలిగిపోయింది. కులముగానీ, ఆస్థి అంతస్తుగాని క్రీస్తు ప్రేమ ముందు వ్యర్థ భావాలుగా గ్రహించాను క్రీస్తు రక్తబంధమే బలీయమైన బలముగలది మా జీవితాలు క్రీస్తు నమ్మకంలో స్థిరపడుట కారంభమయ్యాక వింత శాంతి ఆనందము కల్గి నెమ్మదితో సాగిపోయాము.

1998వ సంవత్సరములో ప్రప్రథమంగా క్రీస్తుతో పరిచయం కల్గింది. కలలో క్రీస్తు దర్శించాడు. క్రీస్తు "నన్ను నమ్ముకో" అని కలలో చెప్పి విశ్వాసంలో నడిపించారు. 2000వ సంవత్సరంలో బైబిలు చదువుటకారంభించాను. 2004వ సంవత్సరంలో నాన్నగారి ఆరోగ్యము క్షీణించగా ఆర్థికంగా వెనుక బడుట సమస్యలు ద్వారా క్రీస్తు సహవాసాన్ని కోల్పోయాను. ఆస్తులను అమ్మకంలో పెట్టాము. శ్రమల ద్వారా మళ్ళీ క్రీస్తును ఆసక్తితో ఆశ్రయించాము. గొప్ప విశ్వాసుల పరిచయము ద్వారా ప్రార్థనాత్మను పుంజుకోగల్గాము కోల్పోయిన ఆరోగ్యము, ఆర్థిక స్థితిని పొందు కోగల్గాము దేవునికే నిండు కృతజ్ఞత తెల్పుకున్నాము.

నా విద్యాభ్యాసం కొనసాగుట, ప్రవేశ పరీక్షలు వ్రాయుట, ప్రార్థించుట ద్వారా ధైర్యంకల్గిన మా సోదరునికి మూడు పార్లు వీసానిరాకరణ నిరుత్సాహం కల్గిననూ మంచి ప్రార్థనా వీరులు ప్రార్థనలు, ఉపవాసము ద్వారా అడిగినవన్నీ పొందుకోగల ధన్యత కల్గి దేవుని ఘనపర్చాము. 2007వ సంవత్సరములో మంచి మనస్సున్న యోగ్యుడైన భర్త లభించుట, తమ్ముడికి ఉద్యోగం దొరుకుట కేవలము క్రీస్తు కృపవల్లనే అమెరికా ప్రవేశము : 2007వ సంవత్సరము డిసెంబరు 10వ తేది నేను పరీక్షలు వ్రాసిన ఫలితంగా అమెరికా చేరాను. అదే సమయంలో రక్షణ స్థిరతకల్గి



బాప్తీస్మము తీసికొని క్రీస్తు ప్రేమలో పరిపూర్ణంగా స్థిరపడ్డాను. 2008వ సంవత్సరము నుండి దేవుని సుదో వాత్సల్యమును బట్టి క్రీస్తును నమ్మిన సహవాసులు మంచి భక్తిగల సంబంధాలు నాకు లభించింది. నాకు విద్యాభ్యాసం అధికారిగా మంచి మనస్సుగల వ్యక్తిని ప్రభువు నిర్ణయించి సహాయము చేసారు. గతంలో నాకు ప్రవేశ పరీక్షలలో సరియైన మార్కులు రాలేదు. పై చదువులు చదువు భాగ్యము అసాధ్యమైనది. అసాధ్యాలను సుసాధ్యాలుగా మార్చగల అద్భుత ప్రభువు వినయంగా ప్రార్థించాను "ప్రభూ, నాకు నీవే నిరీక్షణ, బలము, ఆశ్రయము, గొప్ప కోటపై యున్నావు. ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడవు నీవే. నా భారమంతా నీకే అప్పగిస్తున్నాను. సహాయము చేయండి. ఆమెన్"

స్నేహితులు, సంఘస్తులంతా ఆశ్చర్యపడేవారు. శతాధిపతి తన సేవకుని కొరకు క్రీస్తును వేడుకొని, మాటమాత్రము సెలవిమ్ము అన్నాడు. అతని విశ్వాసము చూచి ఆశ్చర్యపడి క్రీస్తు అభినందించుట నన్ను ఆశ్చర్యపర్చేది. క్రీస్తు ఆశ్చర్యపర్చే విశ్వాసులకై కనిపెడ్తున్న ఏ సమస్యనైనా పరిస్థితినైనా ధైర్యంగా క్రీస్తు కృపాసనమునకు తెచ్చిప్రార్థించుటకు నేర్చుకున్నాను. బండపై నా అడుగులు స్థిరపరచి, నీ చిత్తము నా పట్ల నెరవేర్చు ప్రభువా అంటూ పదేపదే ప్రార్థించేదాన్ని అమెరికాలో ఫోను ద్వారా సహవాస ప్రార్థనలు ఆరంభించాము. ఆత్మలో ఏకత్వంలో ఎడతెగక ప్రార్థించు అనుభవం పొందు చున్నాను. అదే ఆత్మీయాభివృద్ధి కల్గిస్తుంది. క్రీస్తు నా పట్ల చూపించు ప్రేమకు స్తుతించుచున్నాను.

దేవుని జ్ఞానము అపరిమితమైనది. మనకై నిధులను సిద్ధపర్చువాడు. కన్పించని అమూల్యమైన పెన్నిధి మనకై దాచారు. అది యాంత్రికంగా నామకార్థ భక్తితో పొందుకోలేముగానీ, అతి సన్నిహిత బంధాన్ని పెంచుకోగల్గాలి. క్రీస్తులో చీకటితావు లేదు. ఆయన నీతిని ఆయన సత్యాన్ని వెదికితే సమస్తాన్ని పొందవచ్చును.

**క్రీస్తు కోరిన కోర్సు అందుకొనుట :**

నేను అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ కోర్సుని దివ్యంగా పూర్తి చేసాను. ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువగానున్నాయి. వివాహము ద్వారా స్థిరపడాలి, ఉద్యోగము కావాలి. అయినా నేను నమ్మిన నా ప్రభువు మహిమలో నా ప్రతి అవసరాన్ని తీర్చగలరనే నా నిండు నమ్మిక బలహీనులను, జ్ఞానహీనులను ఎన్నుకొనే నా ప్రభువు క్రీస్తు ద్వారా ఆయన లక్షణాలను అలవరచు కొవాలనే తపన ద్వారా నాలో దీనులనుద్ధరించు వాడుగనుక నాకు వృద్ధుల పట్ల, రోగులపట్ల, అవసరాల్లో నలిగిన వారిని దృఢపరిచే మనస్సు నాకిచ్చారు. నాకు ఇతరులకు సహపడాలనే కోరికను

నెరవేర్చిన తీరుచాలా ఆశ్చర్యం, ఆనందం కల్గించింది. బైబీలు చరిత్రలో పౌలు, సొలోమోను జీవితాల ఆరంభం గంభీరంగానున్నాను. సుఖపడ్డారు, ఒత్తిడికి గురికాలేదు. శ్రమానుభవాలు లేవు. వీరి జీవితం సుఖాంతంగా లేదు. నాశనమయ్యారు. విశ్వాసి జీవితము పూలపాన్పుకాదు. శ్రమానుభవం ద్వారా ప్రతిమెట్టుపైకి సాగిపోవాలి. మనుష్యులచే ద్వేషించ బడుట. జనుల నిందలు, అవమానాలు బాధలు, అనే సిలువను ప్రతి దినము మోయాలి. క్రీస్తును వెంబడ ించాలి. ఈ అనుభవాన్నీ నా జీవిత పాఠాలుగా నేర్చుకొని విజేతగా నిలిచి క్రీస్తుకు సాక్షిగా నుండు ధన్యత నిచ్చిన నా రక్షకుని కీర్తించి ఆరాధనను అట్టి ధన్యత మీరు పొందాలని నా ప్రార్థన "యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగెదము మనమందరమును ఆయనసేవ యేకమై సదా చేసెదము మన యేసుప్రభువు శీఘ్రముగా వచ్చును. విశ్వాసముతో సాగిపోవుదము. హల్లెలూయా

దేవుడు తన గుప్పిలి విప్పి సమస్త జీవులకును తీర్చువాడు ఆయన సమయంలోనే చేస్తారు. ముందుగా గానీ, ఆలస్యంగా గానీ పనులు జరుగవు సమస్త సృష్టిని తన మాటచేత సృష్టించి, నియంత్రించగల సార్వభౌముడు. ప్రతి నక్షత్రాలకు పేరు పెట్టగల మేధావి. ఆయన ప్రేమ సముద్రమంత లోతైనది. ఆకాశమంత ఎతైనది విశ్వమంత విశాలమయినది.

**సామెతలు 37:5**

"నీమార్గమును యెహోవాకు అప్పగించుము నీవు ఆయనను నమ్ముకొనుము. అప్పుడు నీమార్గములను నెరవేర్చేవాడు ఆదేవుడే. ఈ వాగ్దానమును నమ్మిన రోజుల్లో మా ఆంటీ ద్వారా CNA కోర్సులో ప్రవేశముకై ధరకాస్తు పెట్టమనే అవకాశం కల్గింది. (Certified Nursing Assistant) అంకుల్‌గారి సహకారంతో తీవ్ర ప్రయత్నాలు జరిగి ప్రవేశ అవకాశం పొందాను. నా ట్రయినింగ్ కాలంలో శరీర స్థితి బైబీలు గ్రంథంలో 139వ కీర్తనలో అంశాలు నాకో అర్థమయ్యాయి. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును పుట్టుచున్నవి. అందుకే నీకు కృతజ్ఞత చెల్లిస్తానని దావీదు మహారాజు తెల్పాడు.

మన శరీరంలో అవయవాల పొందికను గ్రహించు కొలదీ, కృతజ్ఞతకల్గి స్తుతించాను. క్రీస్తు శిరస్సుగా సంఘమనే శరీర భావాలు ఎంత క్రమంగా అమరి మహిమ పర్చాలని క్రీస్తు ఆదేశించారో అర్థం చేసికొని ఆరాధించాను. క్లినికల్ కోర్సు సమయంలో రోగులను దర్శించాను. దుఃఖితులకు ఓదార్పుగా బాధలో వారికి ఆదరణగా నుండు అవకాశము ప్రభువే నాకిచ్చి, నాహృదయవాంఛను తీర్చు నిర్ణయము చేసారు. ఎందరో భక్తి గల విశ్వాసుల సహకారంతో నాకు నర్సింగ్ కోర్సులో విద్యాభ్యాసం కొనసాగించు ధన్యతనిచ్చారు. అది బ్యాచిలర్స్ ఆఫ్. నర్సింగు కోర్సు గనుక విద్యావకాశాలు ఎక్కువగా ఉండుటయే కాదు గానీ రోగులమధ్య క్రీస్తు అందించిన అమూల్య సేవావకాశంగా భావించి స్తుతించుచున్నాను. నేను ప్రస్తుతం 2010వ సంవత్సరములో ఈ కోర్సు నేర్చుకొను ధన్యతను ప్రభువు ప్రసాదించారు. నా జీవితం దేవుని చేతిలో పెట్టి నిర్భయంగా జీవిస్తున్నాను.



## 52. అసాధారణ స్త్రీగా, సాక్షిగా క్రీస్తు నన్ను నిలిపారు

**-శ్రీమతి ప్రేమ**

యిర్మీయా 9 :20. స్త్రీలారా, యెహోవా మాట వినుడి.

నా జీవితం బాల్యమంతా హిందూ ఆచారాలతో గడిపాను. వివాహ జీవితం, కొన్ని చెప్పుకోలేని బాధలలో నలిగిపోతున్న రోజుల్లో మాకు సమీపంగా ఉండే హిందూ దేవాలయాలన్నీ దర్శించేదానిని. ఒకసారి నా భర్త సోదరి నాతో చెప్పిన మాటలు నాలో పనిచేసాయి. "వదినా, మన దేవుళ్ళు ఏమీ దయ చూపుట లేదు. నాకు తెలిసిన వారి మాటల్ని బట్టి క్రీస్తును నమ్మితే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని తెలిసింది. నీ యిష్టం నీవు నమ్మితే నీ యిష్టం మరి" అని తెల్పింది. మాట్లాడే దేవుడు, మనశ్శాంతి నిస్తాడని విన్న తర్వాత క్రీస్తును ఆశ్రయించాలని జ్ఞానం చదువు లేని నేను ప్రభువును ఆశ్రయించగా దుఃఖానికి కారణం కలలో చూపించారు.

3వ రోజు కలద్వారా వివరాలు చూచాను. నా బాధలు తీరాలంటే ఆత్మహత్య మేలని భావించాను. నరక భయం నన్ను ఆపింది. మేముండేది విశాఖపట్నము.

ఆత్మహత్య తలపెట్టదలచి దిగులులో నున్న వేళలో ప్రక్కగా ఒక వ్యక్తి కూర్చున్న స్పర్శ తెలిసింది. సినిమా రీలువలె నా పాపాలన్నీ కన్పించాయి. దేవుని దూతలు దర్శనము కల్గింది. అప్యాయముగా నా భుజాన్ని తాకారు. ప్రశాంతంగా నిద్రపో గల్గాను. నాలో గొప్ప శాంతి నెలకొంది సింహపు బోనులో వేయబడుట, అగ్నివంటి శ్రమల్లో నేనువెళ్ళుట జరిగింది. ప్రభువే నన్ను సమయోచితంగా జ్ఞానం బోధించి నన్ను నడిపిస్తూ క్రీస్తులో స్థిరపర్చరు. నాకు తెలిసిన క్రీస్తు విశ్వాసులలో పరిచయలు కల్గించుకొని, ఆత్మీయుగా బలపడి ప్రభువులో స్థిరపడి బాప్తీస్మం అనుభవంలో గొప్ప అనుభవాలు కల్గాయి.

రోమా 12:17 కీడుకు ప్రతిగా కీడు చేయరాదన్నారు. సమస్త ప్రజలతో సమాధానంగా ఉండాలన్నారు. పగతీర్చుకోరాదన్నారు. నన్ను నడిపించిన నా భర్త సోదరి యింకా బంధువుల ముందు నన్ను ఘనపరచి సాక్షిగా నిలిపారు. క్రీస్తు ప్రేమవల్ల శత్రువులను మిత్రులుగా చేయు

ప్రభువు నిత్యం ఆధారపడు దైవముగా నిలిచారు.

ప్రతి క్రైస్తవునికి శ్రమలు తప్పవు. సద్భక్తిలో బ్రతుక గోరువారు హింసపొందుతారు. మనల్ని దేవుడే తగిన కాలమందు హెచ్చిస్తారు. నన్ను చాలాహీనంగా మాట్లాడి అవమానపర్చేవారి మధ్య తలగానుంచారు. ఎందుకంత భక్తి? అని విమర్శలుండేవి. ఎందరో ఆత్మీయ బిడ్డల నిచ్చారు. కొన్ని వందల వ్యక్తులకు నా ఆత్మీయ అనుభవాలు చెప్పేదానిని. నా కింట్లో ఆట ంకం వుండేది, దయగల దేవుడే నా భర్తగా, నా సమీప బంధువుగా నున్నారు. నా యుద్ధాలన్నీ చేయువాడు క్రీస్తే. ఆయన చూపులోనె కనికరము నిండి ఉంటుంది. అందర్నీ క్షమించాలి, తగ్గించుకోవాలి అపుడే తన బిడ్డలను సిగ్గుపడ నీయడు .

యోవేలు 2:25.క్రీస్తును వెంబడిస్తే రక్త సంబంధీకులు, అన్యులు పొరుగువారి మధ్య ప్రభువు దీవిస్తారు. చాలాసార్లు ప్రభువు నన్ను దర్శించేవారు. వారి చూపునుబట్టి నాకు వారి భావం అర్థమయ్యేది.

నా బిడ్డల విద్యాభ్యాసంలో తోడుగా నుండి దీవించారు. మంచి స్కాలర్‌షిప్ పొంది అమెరికాలో ఖఖ చదివాడు. తమిళ భాష మాట్లాడే అమ్మాయిని యిష్టపడి భార్యగా పొందాడు. బాబుకూడా ప్రార్థించేవాడు. దైవజనులు దీవించి నీ నోరు నింపేదేవుడు గొప్పవాడు మీ ప్రభువున్నారు. నా మాటలలో గొప్ప శక్తినుంచాడు. బండలను పగులగొట్టు సుత్తిగా నన్ను మార్చారు. నా అనుభవంలో లోకభోగాలు త్యజించి, దేవుని వాక్యం ప్రార్థనలో జీవిస్తే, శ్రమలన్నీ ఎదుర్కొంటే క్రీస్తు కొరకు సజీవ సాక్షిగా నిలిచి, ఘనత పొందగలమని నా అనుభవం.

యెషయ 49=18.నా కుమారునికి వచ్చిన భార్యను నాకు ఆభరణముగా మార్చారు. పెండ్లి కుమార్తె ఒడ్డాణం ధరించు కొనునట్లు నీవు వారిని అలంకారముగా ధరించు కొందువు.

నా కోడలు నా రక్షణాను భవాన్ని గమనించి మంచి విశ్వాసిగా నేను నాకు ఆభరణముగా నిలచుట నా ధన్యత. దేవుడిచ్చిన వాగ్దానం నెరవేరింది. స్వయంగా మాట్లాడే దేవుని స్వరం వినండి. 10వ వంతు ధనాన్ని సేవకై వినియోగించాలి. అడ్డములు పడగొట్టువాడు నా ప్రభువు అసాధ్యాలు సుసాధ్యాలుగా మార్చువాడు.

నా భర్త మారనందున నాకెన్నో హేళనలు ఎదురయ్యాయి. వెక్కిరించారు. కానీ నా ఆత్మీయస్థితిని ఉజ్జీవింపజేసారు. పంతాలతో నా భర్త యిల్లు అమ్మేసారు.

యెషయ 43:1-4. "నిన్ను విమోచించాను. భయపడకు పేరు పెట్టి నిన్ను పిలిచాను". అన్నారు. నీవు నా సొత్తు అన్నారు. నేడు రెండు యిళ్ళు నా కిచ్చారు. ఎన్నో ఆత్మలను స్వాస్థ్యముగా యిచ్చారు. నా కోడలు పవిత్ర భక్తిలో స్థిరపడింది. తలాంతలను దాయరాదు. మంచంక్రింద వుంచరాదు. దేవుని మహిమార్థం వాడాలి అని గ్రహించండి.

రాజుల నడికట్లు విప్పుత నన్నారు. నా కోడలు అధికారులు ఆమెకు మంచి ఉద్యోగమిచ్చి ఘనపర్చారు. ద్వారాలు తెరిచి దీవించారు.

యెరుష 49=1."ఇత్తడి తలుపులు విడగొడ్తానన్నారు. ఆ ప్రార్థన ద్వారా గడ్డు సమస్యలన్నీ తీర్చారు." పిల్లలకై కన్నీరు కార్చాలని నేర్పారు.

యెషమ 41:17,18.చిన్న బాబు పట్ల వాగ్దానము చేసి నెరవేర్చాలి. లోయల మధ్య ఊటలను ఊబుక చేసెదను నా చిన్నబాబు పట్ల ఉద్యోగమిచ్చి ఆదరించారు.

రోమా 8:28 దేవుని చిత్తంలో సమస్తము సమకూడి జరుగుతుందని గ్రహించాను. నా రెండవ కోడలు గతంలో వ్యాధిగ్రస్తురాలైనపుడు క్రీస్తు ద్వారా స్వస్థత పొందినవై విశ్వాసిగా దొరుకుట నా భాగ్యము. ప్రభువు నా పట్ల నెరవేర్చిన వాగ్దానమునకు ఎల్లప్పుడూ స్తుతిస్తాను. రక్త సంబంధీకులందరికీ క్రీస్తును గూర్చి చెప్పాలనే భారం ఉందని ప్రభువు మాకు నేర్పించారు. అనేకుల ఆత్మల రక్షణ, ఉద్యోగాల కోసం ప్రార్థిస్తున్నాను. కొన్నిసార్లు కొన్ని నెలలు ప్రార్థనా అంశాల కొరకు నిద్రపోకుండా రాత్రి 10 నుండి 21/2 ఉదయం వరకు పెనుగులాడి ప్రార్థించేవారము. విడిపోయిన దంపతులు కలసిపోయేవారు. ఒక్కొక్క రోజు ప్రభువు నా భుజము తట్టి లేపి ప్రార్థించమని హెచ్చరించేవారు.

దేవుని సన్నిధిలో ఎంతో ఆనందం ఎంతో నెమ్మది మరి దేనిలోనూ లేదు. ప్రార్థన వాక్యానికి మించిన సంతృప్తి ఏదీ యివ్వలేదు. యితర సుందర దృశ్యాలు చూచుటలో లేని ఆనందం దేవుని బిడ్డల సహవాసంలో ఉంటుంది. ప్రతి క్షణం ప్రతి దినం ఆయన శక్తి మనకు చూపించు సమర్థుడు మనకు గాయాలు చేసి హింసించేవారుండాలి. అపుడు క్షమించగల్గిన పెద్ద మనస్సు మనలోకి వస్తుంది. ఆత్మీయంగా ఎదుగగలము. క్షమించుట, ప్రేమించుట క్రైస్తవ విశ్వాసుల కర్తవ్యము నేను ప్రేమించిన వారే గాయములు చేయగా నాయింటి వారి గాయాలును బట్టి విజ్ఞాపనలో ఎదుగుతాము. శ్రమల్లో దుఃఖాల్లో ఓదార్చు వాడు క్రీస్తే. ప్రసవ వేదన తర్వాత బిడ్డ పుట్టినపుడు పొందిన ఆనందం క్రీస్తు మనకిచ్చి ధన్యులను చేస్తారు. క్రీస్తు కొరకైన ఆకలి దాహం ఉంటే ప్రభువు దీవిస్తారు. తెలుగువారి ప్రార్థనా గుంపులు సెల్‌ఫోన్ ప్రార్థనలు నాకు మా కోడలికి ఎంతో ఆత్మీయంగా బలాన్నిస్తున్నాయి.

శశికళ నా సోదరి కుటుంబము గతంలో విశాఖలో సుపరిచితులు. నేడు అమెరికాలో ఎందరో విశ్వాసుల సహవాసంలో సాక్షాన్ని పంచుకొని అనుభవాలు క్రీస్తులో మెళుకువలన్నీ తెల్పుట నాకు దేవుడిచ్చిన ప్రత్యేక సమయం బట్టి దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను.

# నా ప్రభువు ముదిమి వరకు ఎత్తుకున్నారు.



– నాగమ్మ

నా ప్రభువు కృపవల్ల నేడు 100 సంవత్సరాలు పైగా జీవిస్తున్నాను. గొప్పింటిలో పుట్టి గారాబముగా పెరిగాను. అందరూ దయగలవారు అన్నదానాలు చేయువారు. దేవునియందు భయభక్తులు గలవారు. మా ప్రాంతంలో గొప్పపేరు సంపాదించాము. మాతల్లిదండ్రులకు 12 మంది కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. నేను చిన్నదాన్ని 10వ యేట వివాహం చేసారు. 7 సంవత్సరాల వ్యవధిలో ముగ్గురు ఆడపిల్లలు నాకు కల్గారు. పెద్దబిడ్డకు చిన్నపుడే పెండ్లి చేసాను. రెండవ బిడ్డను కనేరోజుల్లో తెల్లని వస్త్రాలతో ముసలివేషంలో దర్శనము ద్వారా నన్ను దర్శించారు. దైవభయము కల్గిన నేను నాకు పుట్టిన బిడ్డకు సత్య అని పేరు పెట్టు కొన్నాను. ఆమె తర్వాత మణి పుట్టింట్లో భర్త నిరాదరణ వల్ల మేము శ్రమల పాలయ్యాము. కట్టుబట్టలతో తెలియని ప్రాంత వెళ్ళి అష్టకష్టాలు పడ్డాము. చాలా దయ గల క్రీస్తు సేవకులు సత్యను ఆదరించగా ఆమె ద్వారా అమెరికా చేరు భాగ్యం లభించింది. క్రీస్తు ప్రేమతో భర్తను క్షమించాను. వూరివారందరికీ నాకు లభించే పెన్షన్‌తో కష్టములో నున్నవారిని నేటికి ఆదుకొనే భాగ్యం ప్రభువిచ్చారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి భక్తిజీవితం జీవిస్తే అన్ని కష్టాలలో ఆదుకొని ఆదరిస్తారన్నది దీర్ఘాయువుతో తృప్తిపర్చు రీతి దేవుని మహాకృపగా సాక్షమిస్తున్నాను. ఎన్నో వసతులతో ఆప్యాయలతో ఆ అల్లుళ్ళు, కుమార్తెలు నన్ను అతి గౌరవంగా చూచు భాగ్యము దేవుడే నాకిచ్చారు. దేవునికే స్తుతి. హల్లెలూయ.

<u>నా కుమార్తె సత్య సాక్ష్య జీవితము :</u> నా బాల్యం గొప్ప యింటిలో దయతో ప్రేమ కనపరిచే వ్యక్తుల మధ్య పెరిగాను. మా అమ్మమ్మ పేదలపట్ల చూపు నీ ప్రేమ గొప్పది. అన్నం కూడా ఆమె చేతితో తినిపించేది. ఎందుకింత దయ. ప్రేమ చూపగలవు అమ్మమ్మా, అని ప్రశ్నించిన యితరులకు చేసే సేవ దేవునికి చేసే పూజవంటిదమ్మా. మన తరంలో కాకపోయినా వేరే తరము వారు ఆశీర్వదించబడి దేవుని స్తుతిస్తారు అనేది. మా అమ్మ అన్నయ్య దేవుని పిలుపునందుకున్న దైవసేవకుడు. ఆయన చాల దైవభయంతో ఊరివారికి మంచి చేసేవారు. అమ్మమ్మ, అమ్మ, మామయ్యల ప్రార్ధనల వల్ల నేడు మేమంతా అమెరికాలో గొప్పస్థితిలో దీవించబడ్డాము. మా నాన్న బంధువులు ముగ్గురు ఆడపల్లిల చదువు అవసరం లేదనిచిన్నచూపు చూచేవారు. ఆస్తి పోయింది. అమ్మకు బాధలెక్కువయ్యాయి. రెండవపెండ్లి చేసుకోవాలని మగ బిడ్డ పొందాలని తలంచగా మా స్థితి చాలా బాధాకరంగా మారింది. ఆరోజుల్లో మిషనరీ బృందం ప్రతి గ్రామం దర్శించి పేదపిల్లలకు ఉచిత విద్యనిచ్చేవారు. నా ప్రభువు దృష్టి నాపై నుండగా, ఎన్నికలేని నన్ను వారే ఎన్నిక చేసి మరో హాస్టలు వసతినిచ్చి మంచి భక్తితో నన్ను పెంచారు. మా యింటిలో పేదరికము నన్ను చాలా కలత పెట్టేది. అంతా పొలము పనిచేసి కష్టం చేయగా నాన్న నిర్లక్ష్యము కూడా బాధించేది. మా అమ్మ అపారభక్తి ప్రేమలే మాకు దీవెనలు రోజుల్లో ఇశ్రాయేలీయుల పట్ల దేవుని దయ ఎట్లుందో అట్లే మా దుఃఖము మూల్గులతో చేయు ప్రార్ధనలన్నీ దేవుడు విన్నాడు. కన్నీటితో మోకాళ్ళ జీవితంతో గడిపాము. ఆ రోజుల్లో నన్ను జాన్ పీటరు గారు, రత్నమ్మగారు ఎంతో గణ నీయమైన సువార్త పరిచర్య చేసేవారు. మా వూరిలో పేదవారిని దయగా చూచూవారు. వేసవిలో నాకు సొమ్మిచ్చి మా వూరిలో చిన్న పిల్లలకు దైవభయం కల్గునట్లు బైబిలు క్లాసులు నిర్వహిస్తూ నెరవేర్చుకున్న పాటలన్నీ పాడుతూ దైవసేవ చేయు భాగ్యం లభించింది. నన్ను నర్సింగులో చేర్చి ప్రేమతో చూచిన వ్యక్తులను మరువలేను. నా తల్లి పేదస్థితి, నా చెల్లి అసహాయత వల్ల చాలా దుఃఖంతో ఉండేదాన్ని. కొందరి మిషనరీలు నా పరిచర్యను ప్రసంగిస్తూ అమెరికాలో ప్రవేశార్హత పొందు ధన్యత క్రీస్తు దయవల్లనేనని ఎల్లప్పుడూ కన్నీటితో స్తుతిస్తాను.

నాకు డేవిడ్ గారితో పెండ్లి నిశ్చయమైంది. కష్టదినాలను దేవుడే మార్చారు. అమెరికాలో డబ్బు సంపాదించి యిండియా వచ్చి అమ్మను, అక్కను, చెల్లిని సంతోషపెట టాలనే నా నిరంతర ధ్యాసగా ఉండేది. ఏ బండమీద నుండి పైకి వచ్చానో, నాశనకరమైన

గుంటలో నుండి ఉన్నతస్థితినిచ్చి స్థిరపరచారో అది ఎన్నడూ కనుమరువలేను. దేవుడే దీనులను సింహాసనముపై నిలిపి గర్విష్టులుగా కాక దీనమనస్సు గల వారిమధ్య జీవించే దేవుడే నా దేవుడని గ్రహించాను. చిన్నదాన్నయిన నేను అమెరికాలో ఉంటూ నా ప్రజలపై ఆసక్తితో డబ్బుతో వచ్చి అమ్మానాన్నలను కలిసి, ఆ వూరిలో పెద్ద సంఘము నిర్మించుటలో సహకరించాను. నేడు నేను చేసిన గొప్పపనులు దేవుని వల్ల సాధ్యమయ్యాయని అభినందిస్తారు. వినయంతో దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. నా వివాహాన్ని దీవించి యిద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయితో మంచి యిల్లు, సన్నిహితులు, సంపదతో దేవుడు దీవించారు. నేను దీనస్థితిలో దేవుని గౌరవించి ప్రేమించుటను బట్టి ఎందరో ప్రముఖులతో నన్ను పరిచయం చేసారు. నేను అల్పురాలినే కాని దీవించారు. దేవునికే ఘనత మహిమ కల్గాలి. నేను నా మిషనరీ దంపతుల భక్తితో పెంపకంలో రక్షణ పొంది క్రీస్తును ఎక్కువగా ప్రేమించుట నేర్చుకున్నాను. ఆ తర్వాత పెద్దక్క మరణించింది. ఆమె మరణవార్త 100 పైగా సంవత్సరాలు గల తల్లికి తెలుపలేదు. దేవుడు నన్ను అమెరికాలో నర్సుగా నిలుపుట, నేను పేదస్థితిలో ఉన్న తల్లిని, చెల్లిని ఆదుకొని ప్రేమించే ధన్యతనిచ్చారు. నాకు తోడుకొరకు చెల్లిని, ఆమె భర్త విశాల్‌ను, అమ్మను అమెరికా రప్పించుకొని స్థిరపడే వరకు తోడ్పాటునిచ్చాను. నీ రక్త బంధువులకు ముఖము త్రిప్పరాదు. నీవేస్థితిలో నుండి వచ్చావో దేవుడెట్లు దీవించారో మరువరాదు. పేదలను చాలా ప్రేమించాలి. దేవుని సేవకొరకు సహాయపడాలి. ఎల్లప్పుడు దేవునితో నడవాలి. యిదే మీకు తెల్పు సాక్ష్యము. మా చెల్లి మణికి తన భర్తకు కూడా నావంటి మనస్సుంది. పేదగా బాధల్లో అమ్మ, చెల్లిని కాపాడింది. నేను వరికి నిరంతరము అండగా ఉన్నాను. నా తల్లి నా దగ్గర ఆనందంగా జీవిస్తుంది. చెల్లి, భర్త నా యింటికి వచ్చి ఖాళీ సమయాల్లో అమ్మతో మాట్లాడి, ఆదరించి వెళ్తారు. నా బిడ్డలకు ఉన్నతవిద్యనిచ్చారు. నేను ఉద్యోగంలో ఉంటూ దేవునికి వారి సేవకుల పట్ల దయగా ఉంటూ దీవెనలు పొందుచున్నాను. నా యీ సాక్ష్యమును బట్టి దీనతతో వినయంతో రక్షణతో మీరంతా సాగిపోవాలి. అట్టి దీవెన కావాలని ప్రార్థిస్తూ దీనులకు అండ యేసే. ప్రభువు సోదరి సత్య సితారాలో దేవుని స్తుతులను అర్పించెదన్.

## 50. విశ్వాసి విజయ సోపానములు

**- శ్రీమతి గ్రేస్ విజయ గంట, న్యూజెర్సీ**



సాధారణ జీవితాలలో అసాధారణ విజయాలు చవిచూసిన విశ్వాస వీరులలో యెహోషువా ఒకరు. నేనును, నా ఇంటి వారును యెహోవాను సేవించెదము. (యెహోషువా 24 : 13) అని అలనాడు తన స్వీయ సాక్ష్యంగా పలికిన అమూల్య వాక్యాలు ప్రతి విశ్వాసి, తన కుటుంబముతో కలిసి ఆ రీతిగా ఉండాలని ఆశించి కోరుకునే నిత్య సత్యం. క్రీస్తు జన్మను, దేవుని ప్రణాళికగా నమ్మి ఆయన బోధలు, మరణం, రక్తధారల ప్రభావాన్ని నమ్మినవారు, "నేనును, నా ఇంటివారును యెహోవాను సేవించె దము" అని చెప్పగలరు.

**దేవుని సేవించువారి గుణ లక్షణాలు :**

దేవుని సేవించువారి గృహాలలో దేవుడు కేవలం అతిథిగానే కాక యజమానిగా, నాయకునిగా వుంటాడు. యెహోషువా మోషే పొందిన దీవెనలన్నీ పొందాడు. అబ్రహాము విశ్వాసులకు తండ్రిగా గౌరవించాడు. తన గృహస్తులతో దేవుని సేవిస్తానని ప్రజలందరి ఎదుట సవాలు చేశాడు.

నోవహు యదార్థత, నీతి, భక్తి ద్వారా తన కుటుంబీకులను ప్రళయం నుండి సంరక్షించుకుని అనేక జీవులను కాపాడాడు.

పౌలుకూడా తన విశ్వాసాన్ని కాపాడుకుంటూ అనేక కుటుంబాలకు సందేశాన్ని ఇచ్చి ఆత్మీయ బలాన్ని ప్రసాదించాడు. నాకు గురి వుంది. జీవ కిరీటమున్నది అన్నాడు. చెరసాలలో సీలతో కలిసి శ్రమలో కీర్తించాడు. అద్భుతాన్ని చూశాడు. చెరసాల యజమానికి సువార్త చెప్పి అతని కుటుంబమంతా రక్షణకు చేరువగుటకు ప్రోత్సహించాడు. ప్రభువైన ఏసునందు విశ్వాస ముంచుము. అప్పుడు నీవును, నీ ఇంటి వారును రక్షణ పొందుతారు. ప్రతి విశ్వాసి కుటుంబములో నేనును, నా ఇంటివారును యెహోవాను సేవించెదము అని చెప్పు గురి కలిగి వుండాలి. అన్యులకు సమయమనక, అసమయమనక క్రీస్తు సువార్త బోధించుటకు సంసిద్ధుడై వుండాలి అనే గురి కలిగి వుండాలి. జీవములేని విగ్రహాలు పూజించువారు నేడు విశ్వాసులైన క్రైస్తవుల జీవితాలు పత్రికలుగా వుండగా టీ.వీ.లద్వారా, కరపత్రికల ద్వారా ఉజ్జీవ సభలలో బోధనలైతేనేమి, స్వస్తత ప్రార్థనలవలననైతేనేమి ఏసుప్రభువును నిజ రక్షకునిగా అంగీకరించి వెంబడిస్తు న్నారు. ప్రతి దినము సిలువనెత్తుకుని వెంబడించే విశ్వాసులు కన్నీటి లోయలలో, కష్టాల నిశిలో కీర్తించి స్తుతి అరాధనలో తరించే విశ్వాసులు కావాలి, లేవాలి. కుటుంబాలలో క్రీస్తే నాయకుడై నిలవాలి. యెహోవా నా కాపరి, ఊపిరి, మేపరి. జీవపు మాటలు గల రక్షకుడని విశ్వసించి, అనుసరించాలి.

**దేవుని సేవించువారి ధర్మశాస్త్రాన్ని దివారాత్రులు ధ్యానిస్తారు.**

విశ్వాసులు దైవ వాక్య ధ్యానము ద్వారా వారి మార్గాలను వర్ధిల్లజేసుకుని చక్కగా ప్రవర్తించు నేర్పు పొందగలరు. ప్రతి కుటుంబము ఎదుర్కొనే సమస్యలు సవాళ్ళు తప్పవు గానీ, జీవిత సత్యాలను క్రీస్తు దృక్పథంలో గ్రహించు అవగాహన అనేకులలో కలిగించి వ్యక్తిగతంగా దైవ సేవ చేయటానికి ప్రభువు నాకు కృపనిచ్చారు. అకస్మాత్తుగా ప్రమాదంలో నా కాలు విరిగి మంచంపై గడిపాను. ఆ కష్ట సమయంలో వాక్యము ధ్యానిస్తూ దేవునితో సన్నిహితంగా గడిపి నా భర్త, బిడ్డల ప్రేమ, పరిచర్యల ద్వారా క్రీస్తును సంస్తుతించాను. సేవ చేయడంలో గల ఆనందం నా కుటుంబీకులు నేర్చుకున్నారు. అది దేవుడు నేర్పిన పాఠం.

నా కుమార్తె ఎలిజిబెత్ చిన్నప్పుడు తన స్నేహితురాలు బెక్కిని ద్వేషిస్తూ వుండేది. ఆమె గత జీవితానుభవాలు సేకరించగా ఇచ్చిన కుటుంబంలో, అశాంతితో, ఆర్థిక ఇబ్బందులలో ప్రేమ లేని నిరాధరణ గల కుటుంబంలో పెరిగిన బెక్కిని అర్థం చేసుకుని, ప్రేమించాలని వాక్యము ద్వారా హెచ్చరించాను. ఈనాడు సమర్ధవంతమైన సేవలో పేదలను దయతో ఆదరించే నా కుమార్తె దైవ సేవను బట్టి దేవుని మహిమపరుస్తున్నాను. బైబిల్ పఠనము, ప్రార్థనకు ప్రాధాన్యతను ఇవ్వడము, కుటుంబ ప్రార్థన మా ఇంటిలో తప్పనిసరి. రేయి మొదటి రామున లేచి వ్యక్తిగతంగా ప్రార్థన చేసుకుని నా భర్తను లేపి ఇద్దరము కలిసి ఆనాటి సమస్యలలో నడిపింపుకొరకు, నా పిల్లలు ఒకరికొకరు యోబువలె ప్రార్థించేవారము. ఇదే మా జీవితాల్లో విజయాలను ఇచ్చే అనుభవాలనియు, మేము, మా కుటుంబము దేవుని మాత్రమే సేవిస్తామని ధైర్యంగా సాక్ష్యమివ్వగలను.

దేవునిపై అచంచల విశ్వాస ప్రేమలు గూర్చి మొదటి పాఠశాల అయిన కుటుంబాల లోనే విలువైన పాఠాలు నేర్చుకోగలము. ఎన్నో ఘర్షణలలో, విభిన్న క్లిష్ట పరిస్థితులలో దీర్ఘ శాంతము అనే ఆత్మ ఫలాన్ని ఫలిస్తూ సౌమ్యంగా దయతో మెలిగే నేర్పును పొంద గలము.

**దేవుని సేవించువారు దీనులు, అభాగ్యుల పట్ల దయ కలిగి వుంటారు.**

శ్రమలు సహిస్తారు. పౌలువలె విశ్వాసాన్ని కడవరకు కాపాడుకుంటారు. అనేక క్రైస్తవ సంస్థలలో అనాథలను ఆదుకొనుట, ఆస్పత్రులలో రోగులకు పరిచర్య, వృద్ధులకు, పేదలకు, అంగవైకల్యము కలవారికి, మానసిక వికాసము లేనివారి పట్ల సేవచేయు వారంతా క్రీస్తు ప్రేమను అనుకరించినవారే! దైన స్థితిలోనున్న కుష్ఠురోగుల పట్ల అపార ప్రేమను చూపిన మథర్ థెరిస్సా గ్రెహం స్టెయిన్ కుటుంబం ప్రశంసయోగ్యం. స్టెయిన్ వంటి హతసాక్షుల రక్తం క్రైస్తవ సంఘానికి పునాది. వారు సైఫను సాక్ష్యాన్ని బలపరిచారు. పగను పగతో, ద్వేషాన్ని హింసా, రక్తపాతంతో కాకుండా ప్రేమతో జయించగలమని నిరూపించారు. దేవుని సేవించడమంటే ఇది! యెహోషువా నాయకత్వంలో అనేక యుద్ధాలు దేవునితో సంప్రదించి ప్రతి అడుగును వేస్తూ అద్భుతాలు చవిచూశారు. యొర్దాను రెండుపాయలయ్యింది. వడగండ్ల ద్వారా శత్రువులు నాశనమయ్యారు. ప్రజలు దేవుని ఘనపరిచి సేవించారు. యుద్ధము యెహోవాదే అంటూ నోరారా గానం చేశారు.

**దేవుని సేవించువారు వాగ్దానాలను నమ్మి విజయాలు సాధిస్తారు**

"నేను మోషేతో చెప్పినట్లు... నేను మోషేకు తోడైయుండునట్లు నీకునూ తోడై వుందును... నిన్ను విడువను... ఎడబాయను. నిబ్బరము కలిగి ధైర్యముగానుండుము... నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును" (యెహోషువా 1:3-9) దేవుడిచ్చిన వాగ్దానాన్ని సంపూర్తిగా నమ్మి యెహోషువా, ఇశ్రాయే లీయులకు నాయకుడై సమర్థవంతంగా నడిపించాడు. సూర్య చంద్రులను ఆపమని అతడు చేసిన ప్రార్థనను దేవుడు ఆలకించడం వింతలలోకెల్లా వింతకాదూ? నేటి తరానికి అద్భుతానుభవము సందేశాన్నిస్తుంది. తమ శక్తిని ఆశ్రయించక, దేవుని ఎరుగువారు గొప్ప కార్యాలు సాధిస్తారు. జోనీ ఎరిక్సన్ అందరిలా దైవభక్తి గల కుటుంబంలో పుట్టింది. తన 16వ ఏట ఈత ప్రమాదంలో వెన్నెముక గాయమై నడుమునుండి క్రిందికి అచేతనమైపోయింది. అయితే జరిగినదానికి చింతిస్తూ కూర్చోక నిరాశలో జీవించే అబాగ్యులెందరికో క్రీస్తు అద్భుత ప్రేమను చాటిస్తూ దేవేని సేవిస్తూ వుంది. మరొక దైవ సేవకుడు ఎమిల్, అతని భార్య రోస్ బనాస్ దేవుని బహుగా ప్రేమించిన కుటుంబం. అన్నీ సవ్యంగా సాగుతుండగా వారు ఎంతో ప్రేమించే చిన్న కుమారుడు మరణ ాపాయ కరమైన స్థితిలో వుండగా విశ్వాసముతో ప్రార్థించారు. కానీ ప్రభువు ఆ బిడ్డను తీసుకో బోతున్నాడని తెలిసి, "బాబూ, ప్రభువు నీ కొరకు వేచివున్నారు. ఆనందకరమైన శృంగార నగరంలో కన్నీరు, దుఃఖం, బాదలు లేని నిరంతర స్తుతి గానాలు చేసే తన రాజ్యానికి నిన్ను ఆహ్వానిస్తున్నారు" అని ధైర్యంగా సాగనంపారు. రోస్ బనాస్ ఒక సామాన్య స్త్రీ. సాధారణ గృహిణిగానున్న ఆమె ఉజ్జీవ సభలో రక్షణ, పరిశుద్ధాత్మాభిషేకము పొంది, తన భర్తను, కుటుంబాన్ని ప్రభువు దగ్గరకు నడిపించుకుని దేవుని సేవలో ఘణనీయమైన సేవ జరిగిస్తూ నేనును, నా కటుంబము దేవుని సేవిస్తామని సాగిపోతున్నారు.

**దేవుని సేవించు కుటుంబాలలో స్త్రీ జ్ఞానవంతురాలిగా తన ఇల్లు కట్టుకుంటుంది.**

తన కుటుంబంలో ప్రతివారి నడత గ్రహించి, గమనిస్తూ ఉజ్జీవపరుస్తుంది. నెనరు గల స్త్రీ ఘనతనొంది తన భర్త తనపై నమ్మికనుంచగా తన కుటుంబాన్ని భక్తితో ప్దిద్దు కుంటుంది. సిగ్గు తెచ్చు స్త్రీలు గృహ విశ్చిన్నతకు కారకులవుతారు. వ్యర్థ సంభాషణలతో, వాడిగల నాలుకతో అపవాదులు వింటూ, ప్రచారం చేస్తూ, నొప్పించు మాటలతో గాయపరచువారే వుంటారు. తిమోతి తల్లి, అమ్మమ్మ పెంపకంలో మంచి క్రైస్తవ విశ్వాస వీరుడయ్యాడు. అకుల, ప్రిస్కిల్ల కుటుంబం ఒకవంక జీవనోపాదిగా డేరాలు కుట్టే పని చేస్తూ, పౌలు జతపనివారిగా ఘనినీయమైన దేవుని సేవలో తరించారు. జెబదయి కుటుంబం తమ ఇద్దరి కుమారులను క్రీస్తుకు శిష్యులుగా అప్పగించారు. ఒకే కుటుంబంలో మోషే, అహరోను, మిరియం దేవుని సేవలో ఇశ్రాయేలీయులకు ఆదర్శంగా నిలిచారు. వీరి తల్లి యోకెబెతు భక్తి ప్రభావమే వీరి విజయాలకు పునాది. దానియేలు, షద్రక్, మేషాకు, అబెద్నగో యవ్వనంలో చూపిన వీరభక్తి, చావుకు జడియని సవాలు ఎదుర్కొన్న రీతినిబట్టి వారి కుటుంబాలలో నేర్చుకున్న భక్తి పాఠాలు, దేవుని సేవలో ఆనందం గ్రహించగలం.

**దేవుని సేవించువారు దైవ సేవకులపట్ల దాతృత్వం కలిగి ధ్యానిస్తారు**

నేనును, నా ఇంటివారును దేవుని సేవించెదమని చెప్పు విశ్వాసులు, దైవ సేవకుల పట్ల దాతృత్వం కలిగి ధ్యానిస్తారు. దైవ సేవకులను ఆదరించి, ప్రోత్సహించి, ఆర్థిక సహాయం అందించే క్రైస్తవ విశ్వాసులు ముందుకు రావాలి. అంతేగాక వారికి తమ ఇంటిలో ఆతిథ్యం ఇచ్చేవారిగా వుండాలి. షూనేమియురాలు ఏలీయా ప్రవక్తకు మేడగది నిచ్చి గౌరవించింది. దేవునిపై ప్రేమతో సేవించింది. సారెపతు విధవరాలు తనకున్న ఆహారాన్ని ప్రవక్తకు అందించి దీవెన పొందింది. లూదియ తన హృదయాన్ని దేవునికి అర్పించి, తన గృహాన్ని భక్తుడైన పౌలుకు, అతని వెంట వున్న దైవ సేవకులకు తెరచి సేవ చేసింది. కురేనీయుడైన సీమోను సిలువను మోయుటకు సాహసించి చేసిన సేవను బట్టి తన కుటుంబీకులు పౌలు సేవకు సహకరించగా

“సీమోను కుమారుడైన రూపు తల్లి నాకును తల్లి” అని పౌలు సాక్ష్యమిచ్చాడు. దైవసేవకుని ఆదరించే కుటుంబంగా పేరు పొందారు. క్రీస్తు సేవలో ఆదరణ, ఆప్యాయత అపారంగా అందించిన మరియ, మార్త, లాజరు కుటుంబం నేనును, నా ఇంటి వారును యెహోవాను సేవించెదమని చెప్పి పాటించిన వారే! నాటినుండి నేటివరకు విశ్వాస యాత్రలో విజేతలంతా పలికే నినాదమే నేనును, నా ఇంటివారును యెహోవాను సేవించెందము.

ఈ మాట పలికే విశ్వాసుల విజయరహస్యం ఏమిటంటే, రహస్య ప్రార్థన, ఏకాంత ప్రార్థన, కన్నీటి ప్రార్థన, కుటుంబ ప్రార్థన, సంఘ ప్రార్థన, విజ్ఞాపన ప్రార్థనలే ఆధారమని గ్రహించగలం. ఆత్మతో, సత్యంతో దేవుని ఆరాధిస్తూ స్తుతిస్తూ పరమ కానాను చేరి దేవుని నిత్య రాజ్య వారసులగుటకు యెహోషువ పలికిన మాట నేనును, నా ఇంటివారును యెహోవాను సేవించెద మని గొంతు కలుపుదాము. ప్రభువైనే యేసూ రమ్ము! ఆమేన్!